
నివేదన



శ్రీరస్తు.



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ వైశాఖమాస పండిత పరిషత్సభల ఆహ్వాన పత్రిక.

శ్రీ ఎంబెరుమానారు సన్నిధి.
నరసాపురము. ప. గోదావరి.

స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర వైశాఖ శు. ౩ ఆదివారము (ది 1-5-1949 తేది) నుండి వరుసగ మూడు దినములు పశ్చిమగోదావరిజిల్లా నరసాపురము నందలి శ్రీ ఎంబెరుమానారు సన్నిధియందు కోరుకొండ వాస్తవ్యులగు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శాంతలూరు వెంకటాచార్య స్వామివారి అధ్యక్షత క్రింద శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ వైశాఖమాస పండిత పరిషత్సభలు జరుపబడును. గాన తామెల్లరు తప్పక విచ్చేసి యిందుపాల్గొన గోరుచున్నారము.

కేంద్ర సంఘ కార్యదర్శులు.
శెం. కం. గోపాలాచార్యులు.
ఇ. చి. శ్రీమన్నారాయణాచార్యులు.

ఇట్లు
ఆహ్వానసంఘము.

శాస్త్రరు. చిలకమర్రి అప్పలాచార్యులు.
తె. కం. వాసుదేవాచార్యులు.
ఎ. సత్యనారాయణ.
తె. కం. నరసింహాచార్యులు.
తె. కం. శ్రీమన్నారాయణాచార్యులు.
గో. సత్యనారాయణ.
కందాళ విజయసారథి.
కోమాండూరి శేషాద్రిఅయ్యంగారు.
పుప్పాల భాష్యకారులునాయుడు.
మంగిన శ్రీనివాసులనాయుడు.
శాస్త్రరు. కో. శేషాచార్యులు.
ఆత్మూరి. నరసింహం.
శ్రీయతిరాజసేవాశ్రమము. నరసాపురము.

కార్యక్రమము

1. 5. 1949 ఆదివారం— మొదటిరోజు.

ఉదయం గం 6. 0 లనుండి గం 8. 30 ల వరకు — స్వాముల తిరువీధి ఉత్సవము.

గం 8. 30 లకు. — ఆహ్వానసంఘ స్వాగతోపన్యాసము.

అధ్యక్షవరణము. కార్యదర్శినివేదిక. అధ్యక్షభాషణము.

గం9.0 శ్రీ.ఉ.వే. శ్రీమాన్ గు. వెంకట నరసింహాచార్యులుగారు. వేదపఠనము.

శ్రీమాన్ తె. కం. రామానుజాచార్య స్వామిగారు. శ్రీరామానుజ సిద్ధాంతము.

శ్రీమాన్ తి. పు. వెంకటాచార్యులుగారు. శ్రీరామానుజులఆచార్యత్వం

శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు. కప్యాస శ్రుత్యర్థము.

శ్రీమాన్ అ. చి. శ్రీమన్నారాయణాచార్యులుగారు. శ్రీరామానుజుల శ్రీ భాష్యరచన.

శ్రీమాన్ స. గోపాలకృష్ణమాచార్యులుగారు. ఢిల్లీవిజయము.

2. 5 1949 సోమవారం— రెండవరోజు.

శ్రీమాన్ కో. యి. వెంకటాచార్యులుగారు. శ్రీరామానుజుల మంత్రార్థప్రకాశము.

శ్రీమాన్ శ్రీ. తి. పు. ధర్మాచార్యులుగారు. శ్రీరామానుజుల పంచాచార్యసమాశ్రయణము.

శ్రీ అధ్యక్షులు. శ్రీరామానుజ వైభవము.

శ్రీమాన్ ఈయుణ్ణి సింగరాచార్యులుగారు. శ్రీరామానుజుల వైదుష్యము.

శ్రీమాన్ వంగిపురం బుచ్చయ్య వార్లంగారు. శ్రీరామానుజుల దివ్యప్రబంధప్రావణ్యం.

శ్రీమాన్ ఈయుణ్ణి రాఘవాచార్యులుగారు. శ్రీరామానుజుల చరమోపదేశము.

3. 5. 1949 మంగవారం— మూడవరోజు.

శ్రీమాన్ తూపురాణి వెంకటాచార్యులుగారు. శ్రీరామానుజుల అవతారము.

శ్రీమాన్ తట్టా వీరరాఘవాచార్యులుగారు. శ్రీరామానుజుల విద్యాభ్యాసము.

శ్రీమాన్ తె. కం. కుమార రామానుజాచార్యులుగారు. శ్రీరామానుజుల సంఘసేవ.

శ్రీమాన్ ఆరవిల్లి సింగరాచార్యులుగారు. శ్రీరామానుజుల శిష్యశిక్షణము.

శ్రీమాన్ కలవగుంట శేషాచార్యులుగారు. శ్రీరామానుజ తిరునామవైభవము.

ప్రతిదినము మధ్యాహ్నము గం 2. 0 లగాయతు గం 4. 0 వరకు యీ దిగువ విదుషీమణులచే ప్రత్యేకము స్త్రీలకు మాత్రమే శ్రీరామానుజులవారిని గూర్చి ఉపన్యసింప బడుచుండును.

శ్రీ అ. వెం. లక్ష్మీనరసమ్మగారు.

శ్రీ మ. రంగనాయకమ్మగారు.

శ్రీ క్రరాతా సారమ్మగారు.

శ్రీ కొండ్యూరి నరసమ్మగారు.

శ్రీ రామినీడి రాపయ్యమ్మగారు.

శ్రీ నండూరి ఆనందమ్మగారు.

శ్రీ శాతలూరి చూడికుడుతమ్మగారు.

శ్రీ గూపాలి శేషమ్మగారు.

భక్తినివేదన.

———(:)———

విషయసూచిక.

నారీవిభాగము.

విషయసూచిక.

శ్రీ ర స్తు.



శ్రీమతే రామానుజాయ నమః

సుభాషితములు - నిత్యానుసంధేయములు.

1. శ్రీమన్నారాయణుడే సృష్టి-స్థితి-లయ కారకుడు.
2. శ్రీమన్నారాయణుడే మోక్షప్రదాత.
3. శ్రీమన్నారాయణుడే పరతత్వము. పరమాత్మ.
4. శ్రీమన్నారాయణుడే అఖిల హేయ ప్రత్యనీకుడు, నిఖిల కల్యాణ గుణాకరుడు.
5. జీవుడు శ్రీమన్నారాయణునికి శరీరభూతుడు, శేషభూతుడు, పరతంత్రుడు, నియామ్యుడు.
6. జీవులు జ్ఞానైకాకారులు.
7. జీవులు అనంతములు.
8. జీవులు పరమాత్మునికంటె భిన్నులు. ఈభేదము సత్యమైనది, నిత్యమైనది.
9. ప్రకృతి జీవ, పరమాత్ములకు శరీరభూతమైనది; శేషభూతమైనది; పరతంత్రమైనది; నియామ్యమైనది.
10. ప్రకృతి వికారాస్పదమైనది; జీవ, పరమాత్మలకంటె భిన్నమైనది. ఈ భేదము సత్యమైనది, నిత్యమైనది.
11. జీవుడు ప్రకృతి వియుక్తుడై పునరావృత్తి రహితమైన పరమాత్మ సాన్నిధ్యమగు పరమపదమును పొందుటయే మోక్షము.
12. భక్తి ఒక్కటియే మోక్షసాధనము.
13. భక్తియన తైలధారవలె అవిచ్ఛిన్నమైన స్మృతిపరంపర.
14. వివేక, విమోక, అభ్యాస, క్రియా, కల్యాణ, అనవసాద, అనుద్ధర్షలు భక్తికంగములు.
15. ఇవి సదాచార్య సమాశ్రయణ లభ్యములు.
16. జగద్గురువగు శ్రీరామానుజాచార్యులు వారున్ను, వారి యనుయాయులున్ను సదాచార్యులు.

శ్రీ. శ్రీ. శ్రీ.

" నగురుః వైష్ణవాత్ పరః. "

భారద్వాజ సంహిత.

శ్రీరస్తు.



శ్రీమతే రామానుజాయనమః.

భక్తి నివేదన.

(వేదాంత మాస పత్రిక.)

సంపాదక వర్గము.

1. న్యాయ వేదాంత వాచస్పతి. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తె. కం. రామానుజాచార్య స్వామిగారు – (నరసాపురం.)

2. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ పండిత చక్రవర్తి – శ్రీనివాస రంగాచార్యులు గారు. మద్రాసు.

3. వ్యాకరణ శిరోమణి – వ్యాకరణస్థాపక. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కోయిల్ కందాళై వేంకట రామాచార్యులుగారు. P. O. L. రిటైర్డు వ్యాకరణ పండితులు. శ్రీ. మహారాజా సంస్కృత కళాశాల. విజయనగరం.

4. వేదాంత శిరోమణి – శ్రీ ఉ. వే. శ్రీమాన్. పరవస్తు గోవిందాచార్యులు గారు రిటైర్డు పండిట్ – మహారాజా సంస్కృత కళాశాల, విజయనగరం.

5. మహోపాధ్యాయ. విద్యానిధి – పండిత – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. తి. వ. రామానుజస్వామిగారు, శ్రీరామతీర్థం.

6. శ్రీ. ఉ. వే. శ్రీమాన్. తం. కం. గోపాలాచార్యులగారు. కోడుకొండ.

7. వ్యాకరణ శిరోమణి. చిలుకూరి నాడభూమి వెంకట రాఘవాచార్యులు గారు, పరీక్షాధికారి – కార్యకర్త – శ్రీఅహోబలమఠం. హైదరాబాద్.

8. విమర్శక శిరోమణి. కవిత్రయ మిత్ర – అష్టావధాని శ్రీ. ఉ. వే. శ్రీమాన్. గొట్టుముక్కల రమాకాంతాచార్యులుగారు. రిటైర్డు. తహసీల్దారు – బాపట్ల.

9. శ్రీ. ఉ. వే. శ్రీమాన్. గుదిమెళ్ల తిరుమల అంతర్వేది నరసింహాచార్యులుగారు. పెద్దనరం అగ్రహారం.

10. ఉపన్యాస భూషణ. సుబోధకసుధా మణి. శ్రీ. ఉ. వే. శ్రీమాన్. కో. కం. రంగాచార్యులు గారు. [illegible]

11. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ యమ్. వి. వి. కె. రంగాచార్యులుగారు. ప్లీడరు. కాకినాడ.

స్త్రీ విభాగము.

1. శ్రీమతి. శ్రీమత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు, మద్రాసు.
2. శ్రీమతి, అమరవాది వెంకట లక్ష్మీనరసమ్మగారు. నరసాపురం.
3. శ్రీమతి, మరంగంటి రంగనాయకమ్మగారు. కోటకొండ.
4. శ్రీమతి, శారంగారి శిరాడికమత్తమ్మగారు, మద్రాసు.

కార్యాలయము:—
"భక్తి నివేదన"
అర్థమూరు — (వయా,) ద్వారపూడి.
తూర్పు గోదావరిజిల్లా. ఎమ్. ఎస్. ఎమ్. ప్రెస్.

ప్రధాన సంపాదకులు — ప్రమాణకర్త,
శ్రీ మన్నారాయణ,
అర్థమూరు.

మద్రాసులో స్థాపించబడిన శ్రీ విశిష్టాద్వైత ప్రచారక శాఖాసంఘ కార్యనిర్వాహక వర్గము.

అధ్యక్షులు — శ్రీమాన్ కొన్నూరు అప్పయ్య శ్రేష్ఠిగారు
గౌరవాధ్యక్షులు — ,, కొండేటి సుబ్బారాయులు శ్రేష్ఠిగారు.
గౌరవాధ్యక్షులు — ,, కె. వెంకట స్వామినాయుడుగారు.
ఉపాధ్యక్షులు — ,, రామానుజకూటం రామానుజయ్యగారు.
,, — ,, మల్లెపల్లి రంగనాథయ్యగారు.
కార్యదర్శులు } కోశాధికారులు } — ,, సామి చెన్న కేశవులు శ్రేష్ఠిగారు.
సహాయకార్యదర్శులు— ,, కరాల పాటి రాధాకృష్ణయ్యగారు.
,, — ,, పంచాంగం లక్ష్మీనరసింహాచార్యులుగారు.

కార్యనిర్వాహక సభ్యులు:—

శ్రీమాన్ జలగం సుబ్రహ్మణ్యం నాయుడుగారు.
,, పసుమర్తి నరసింహులు శ్రేష్ఠిగారు.
,, వూటుకూరి పిచ్చయ్య శ్రేష్ఠిగారు.
,, మాదిరెడ్డి విరూపాక్ష రావుగారు.
,, మణిపూడి వెంకటనరసింహులు నాయుడుగారు.

స్వస్తిశ్రీ సర్వధారినామ సంవత్సర చైత్ర శు 12 గురువారం 5-5-48 వ తేదీని మద్రాసునగరమున శ్రీ. ఉ. వే. శ్రీమాన్ మెలుగు రామానుజాచార్యులుగారి అధ్యక్షత క్రింద సమావేశమై యీ సంఘము చేసిన

—: తీర్మానములు :—

1. భారతదేశ సంస్కారమునకు అనుగుణమైనదియును, ప్రపంచ భాషలలో అత్యుత్తమ స్థానమును వహించియున్న సంస్కృత భాషయే యీదేశమునకు రాజభాషగా నుండునట్టుల భావిరాజ్యాంగ ప్రణాళికలో నిర్ణయింప వలసినదిగా భారతప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

2. భవిష్యద్రాజ్యాంగ విధానమున 'మతవిషయములో ప్రభుత్వము జోక్యము కలుగ జేసుకొనరాదని' యున్న ప్రతిజ్ఞానుసారముగ మత విషయములలో ప్రభుత్వమేమియు సాక్షాత్తుగ కలుగజేసికొనకుండగ యుండవలెననియు, మతవిషయమై ఎప్పుడు ఏ విధమైన ఏర్పాటులను గాని చట్టములనుగాని ప్రభుత్వము చేయవలసి వచ్చినను వైదిక మతోద్ధారణకై ఏర్పడియున్న మఠాధిపతులను, పీఠాధిపతులను, మరియు వైదిక సుప్రసిద్ధమత సంస్థలను కలపి ఒక పరిషత్తుగా ఏర్పాటుచేసి వారిసలహాల ననుసరించి మాత్రమే ఏర్పాటులను చట్టములను చేయవలయుననియు ఈ సభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

3. కేవలము హిందూమతమునకున్నూ, వర్ణాశ్రమాచారవ్యవస్థలకున్ను సంబంధించి నంతవరకు ఎట్టిశాసనములను ప్రభుత్వము చేయకూడదనియు అట్టివైనను చేయవలసివచ్చినచో ఆయా మతస్థుల యొక్కయు, ధర్మజ్ఞులయొక్కయు, పండితుల సమ్మతిని తీసికొనిన పిమ్మటనే అట్లు చేయబడవలయుననియు భావిరాజ్యాంగ విధానములో స్పష్టముగా లిఖించబడవలయునని ప్రభుత్వమును ఈ సంఘము వారు కోరుచున్నారు.

4. దేవాలయాదాయములను పాశ్చాత్య విద్యావిధానాదుల కుపయోగించుచున్నట్టి ప్రస్తుత ప్రభుత్వ విధానమునకు యీ సంఘమువారు తమ విచారమును తెలియజేయుచు ఆయాదాయములను హైందవాభ్యుదయమునకును, హైందవ సంస్కృతికిన్ని ఆటపట్టై, మన పూర్వుల నాగరికాధిక్యమును నిలబెట్టుటయేగాక, దేశ దేశములందును ప్రఖ్యాతిని వహించినట్టియు, అత్యంతము ఆవశ్యకమైనట్టి ఆగమాది విషయములను బోధించునట్టి పాఠశాలలను స్థాపించి పనిచేయవలసినదిగను జీర్ణమైనట్టి దేవాలయముల జీర్ణోద్ధరణ చేసి వాటి సక్రమ పరిపాలన నిర్వహణ నిమిత్తము మాత్రమే ఈ ద్రవ్యమును వినియోగించుచుండవలయుననియు ఈసంఘము వారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

5. ప్రతి దేవాలయమునకున్ను దేవుని ఆరాధన కాలమనియు, భక్తులకు దర్శన కాలమనియు, ప్రత్యేక కాల నిర్ణయమును చేయవలయును. ఆరాధన కాలములో అందుల కవసరమగు కైంకర్య పరులు తప్ప తదితరు లెవ్వరును లోపలికి వెళ్ళకూడదు. ఆరాధన పూర్తియైన పిమ్మటనే భక్తులకు దేవుని దర్శనావకాశము యివ్వవలయును. ఏ కాలమందైనను ఆ దేవాలయముయొక్క అర్చక, పరిచారక, అధ్యాపక, స్థానాచార్య, పాచక కైంకర్య పరులు తప్ప తదితరు లెవ్వరుకూడ దేవాలయ గర్భాలయములోనికిగాని, అంతరాళములోనికిగాని వెళ్ళకూడదు. దేవుని ఉత్సవ కాలములోకూడ పై కైంకర్య పరులకు వారివారి కైంకర్యములు నెరవే

ర్పుటకు యితర సంపర్కము లేకుండ దేశ కాల నిర్ణయముల చేయవలయునని ప్రభుత్వమును ఈ సంఘము వారు కోరుచున్నారు.


6. పండిత పరిషత్తులకు జరుపు నిమిత్తమై సాక్షాత్తుగా ఈ సంఘముచేగాని లేక ఆయా ఆహ్వాన సంఘముల వారిచేగాని సమకూర్పబడిన ధనములో మొదటి వెయ్యి రూపాయలలోను 100 కి 10-0-0 చొప్పునను ఆపైన 100 కి 5-0-0 చొప్పునను వేరుగా తీసి సంఘమునకు మూలధనముగా నుంచి దానిపైవచ్చు ఆదాయముతో ఈ పండిత పరిషత్తును ఏర్పాటు చేయుచుండవలయుననియు తీర్మానించడమైనది.

7. ఈ సంఘము తరుపున జరుపబడుచున్న పరీక్షలను రికగ్నైజుచేసి యికముందునుంచి దేవాలయములలో ఏర్పాటు చేయబోవు అర్చక పరిచారక అధ్యాపక పురాణ పాఠక ప్రచారకులు మొదలగు వారిని ఈ సంఘముచే జరుపబడుచున్న ఆయా శాఖా పరీక్షలయందు ఉత్తీర్ణులైనవారినే ఏర్పాటు చేయుచుండవలెనని ప్రభుత్వమువారిని ఈ సంఘము వారు కోరుచున్నారు.




శ్రీమజీవి ప్రెస్ లిమిటెడ్ మదరాస్.

శ్రీమతే రామానుజాయ నమః



సత్యం వద ధర్మం

అగ్నే నయ సుపథా రాయే అస్మాన్ విశ్వాని దేవ వయునాని విద్వాన్।
యుయోధ్యస్మ జ్జుహురాణ మేనో భూయిష్ఠాం తే నమ ఉక్తిం విధేమ॥



శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ శ్రీ సర్వధారి నామ సంవత్సర పండిత పరిషత్తు
వసంతర్తు సమ్మేళనాహ్వాన సంఘము
మదరాసు

జమా ఖర్చులు

దాతల తిరు నామములు

1948-4-29 మొదలు 1948-5-6

శుభమస్తు.



సాం హి పాత్రం [illegible]

స్త్రియో [illegible]





శ్రీయతిరాజసేనా మహిళా సమ్మేళన సభ్యురాండ్రు - ఆహ్వాన సంఘము.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయ నమః

మదరాసు.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ పండిత పరిషత్తు వసంతర్తు సమ్మేళనముయొక్కయు ఈః సంఘ యాజమాన్యమున జరుపబడిన శ్రీ యతిరాజసేవా మహాసమ్మేళనము యొక్క


--:ఖర్చులు:--

1948-4-29 మొదలు **1948-5-6** వరకు.

		ఖర్చులు మొత్తం.
సభాభవన అలంకారములకు		144—0—0
సభావిషయం ప్రచురణకు, పత్రికలకిచ్చినది.	114—6—0	
గుడ్డలమీద, బోర్డులమీద వ్రాసి ప్రచురించినందులకు.	118—9—3	232—15—3
ఆహ్వాన పత్రికలు, ప్రచురణకాగితములు, సభాప్రవేశపు కార్డులు, ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసములు వగైరా అచ్చుపనులకొరకై యిచ్చినవి.		539—8—0
పోస్టేజికి (ఆహ్వానపత్రికల సందర్భ పంపుట వగైరాలకై.		67—0—0
స్టేషనరి. (కాగితం. కలం. పెన్సిళ్ళు. కాలింగుబెల్లు. లెక్కపుస్తకములు వగైరా)		16—11—9
విద్యుద్దీప ఏర్పాటులకు.		80—0—0
చందా వసూళ్ళకు, పండితులరాకపోకలకు సభాఏర్పాటులకు.		87—14—0
పండితుల, విమర్శకుల రాకపోకాది వ్యయములు.		1339—11—0
టెలిఫోను పిలుపులకు		2—10—0
ఉత్సవములకు.		39—0—0
శబ్దవిస్తీర్ణయంత్రమునకు 8 రోజులకు.		125—0—0
పండితుల ఆతిథ్యమునకు.		1656—3—6
అతిథులకు చందనపుష్ప ఫల తాంబూలములకు.		66—3—0
ఫోటోలకు పంపినవి, ఆహ్వాన సంఘమువారికి యతిరాజ సేవా మహాసమ్మేళనమువారికి.		80—0—0
పండితులకు, విమర్శకులకు, సత్కరించినందులకు. (బట్టలకు)		616—11—6
మందులకు.		3—0—3
"నివేదిక" ప్రచురణకు.		500—0—0
మద్రాసు శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము వారికి అచ్చట ప్రచారము నిమిత్తమై మద్రాసు స్థానిక కార్యదర్శిగారివద్ద నిల్వయుంచినవి.		171—7—9
జమయు మొత్తం.	5768—0—0	ఖర్చు మొత్తం 5768—0—0

కార్యాలయము:
19. అప్పుముత్తు నాయుడు వీధి.
జి. టి. మదరాసు. 1

కార్యదర్శులు:
శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.



శ్రీమతే రామానుజాయ నమః

హరిః ఓం

[illegible]

[illegible]

శ్రీరస్తు



శ్రీమతే రామానుజాయనమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ
పండిత పరిషత్తు వసంతర్తు సమ్మేళనము

మదరాసు.



★ ప్రార్థన ★

శ్లో॥ శ్రీలక్ష్మీ స్తన కుంకుమారుణ రుచా విభ్రాజితోర స్థలః
గీర్వాణార్య సువాత జాత హరణ వ్యాళాయితో ద్యద్భుజః
నిత్యం పాద సరోరుహాశ్రిత జన త్రాణే విబద్ధ స్పృహః
దాతా శ్రీ సుఖ సంప దాయు రధికం నారాయణః పాతు నః॥

శ్లో॥ నమో నమో వాఙ్మనసాతి భూమయే
నమో నమో వాఙ్మనసైక భూమయే
నమో నమోఽనన్త మహా విభూతయే
నమో నమోఽనన్త దయైక సింధవే॥

శ్లో॥ భూతం సరస్య మహదాహ్వయ భట్టనాథ
శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్
భక్తాంఘ్రిరేణు పరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశ మునిం ప్రణతోస్మి నిత్యం॥

చ॥ ఎవ్వనిచే జనించు జగ మెవ్వని లోపలనుండు లీనమై
ఎవ్వనియందు డిందు పరమేశ్వరు డెవ్వడు మూలకారణం
బెవ్వ డనాది మధ్య లయు డెవ్వడు సర్వము తానయైన వా
డెవ్వడు వాని నాత్మభవు నీశ్వరునే శరణంబు వేడెదన్॥

సర్వధారి సం॥రం.
చైత్ర బ॥ ఆదివారం.
ది 2-5-1948.

ఇట్లు,
భగవద్భాగవత దాసుడు.
మట్టపల్లి రామకృష్ణ.

భక్తినివేదన.

ఆశీస్సు.

ఉ॥ శ్రీదయితాంఘ్రియుగ్మ సరసీజ మరందము గ్రోలగల్గు మ,
ర్యాద సమస్త చేతనుల కందగ జేసెడు దీక్షతో జతు,
ర్వేద రహస్యముల్ సులభరీతిని బోధయొనర్చి తన్మనో
వేదన దీర్ప వెల్వడు "నివేదన" వర్ధిలుతన్ జిరాయువై.

మ॥ పరమ ఋషుల్ మునులుం బ్రపన్నులును నాళ్వారుల్ శ్రుతిప్రోక్త, భా
స్వర మార్గంబును జూప, నాథమును లాళ్వందారు లామార్గమే
తరణోపాయము గాగ నమ్మిరదియే స్థాపించి పాలించె నెం
బెరుమానార్ కృప "శ్రీనివేదన" యిదే మీకెల్ల బోధించెడిన్.

చం॥ హృదయ గుహన్ ముకుందుడు వసించు దదీయ ప్రపత్తిచే బరం
పదమును జేరు జ్ఞాని హృది బాసి, సుషుమ్నను దాటి సూర్య కాం
తి దవిలి యర్చిరాదిగతి ; దీని గ్రహింపగ "శ్రీనివేదనన్"
జదువుడు లక్ష్మణార్య మత సారమెఱింగి ప్రజల్ తరింపుడీ.

శ్రీమతే రామానుజాయనమః.

మంగళాశాసనమ్.

శ్రీశాంఘ్రియుగ పీయూషం, ముముక్షూణాం ప్రయచ్ఛతు :
సంసారగ్రీష్మ తప్తానాం, "శ్రీనివేదన" పత్రికా॥ 1.

శ్రీభాష్యకార కరుణా, రసగర్భ దృగంచలాః ।
క్షీరాంబుధే స్సమాయాతాః, ప్రసరం తు "నివేదనే." 2.

ఆమ్నాయోద్యాన పుష్పోద్యత్. పరిమళ మిళన్మధు ।
సంపద్యతాం ప్రపన్నానాం, "శ్రీనివేదన" దర్శనాత్॥ 3.

"నివేదనేన" చైతేన, భవంతు చ్ఛిన్నసంశయాః ।
జిజ్ఞాసవశ్చ సర్వేఽపి, నశ్యం తు సకలామయాః॥ 4.


పత్రికానాం సంఘటేషు, దదాత్యేత "న్ని వేదనమ్ ।
శ్రీమన్నారాయణ స్తస్మాత్, సంతోగృహ్ణంతు సర్వదా॥ 5.

ఇతి

గొ. రమాకాంతాచార్యః,
కవిత్రయ మిత్రం, విమర్శక శిరోమణిః, విద్యారత్నం.
విజయవాడ.



శ్రీమతే రామానుజాయనమః





సంపాదకీయ నివేదన.

ఈ కాలమున వివిధ విజ్ఞాన సాధనములగు పత్రికలెన్నియో వెలువడుచున్నవి. కొన్ని సారస్వతమునకును, కొన్ని కళలకును, మరికొన్ని వివిధ వ్యాపారములకును, కొన్ని రాజకీయములకును, మరికొన్ని హాస్యరసమునకును ప్రాధాన్యము నొసంగుచున్నవి. కాని ఆముష్మిక జిజ్ఞాసువుల కుపకరించు వేదాంత పత్రికలు బహువిరళముగా నున్నవి. అదియునుగాక ఒక ధర్మసందేహము కలిగినచో తగిన సమాధానము నొసంగు పండిత సందర్శన మగువరకు కింకర్తవ్యతా విమూఢులమై కూర్చొనవలసి వచ్చుచున్నది. ఉభయ వేదాంతగ్రంథ విషయము లా చిన్న పత్రికలో సమగ్రముగా ప్రకటింపబడుట కంతగా కాన్పించుట లేదు: మరియు ప్రతికుటుంబమున నెందరెందరో మహనీయులుదయించి తమ వైదిక విజ్ఞానముచే మహత్తరమగు మతసేవను గావించి అస్తమించిరి. వారి చరిత్ర లచ్చటచ్చటనే విలీనమై యగోచరము లగుచున్నవి.

ఇంతియగాక స్త్రీలకు ప్రత్యేకము ప్రాముఖ్యము నొసంగి వారికి సంబంధించిన విషయములు బొత్తిగ నెచ్చటను ప్రకటింపబడుట లేదు. గృహలక్ష్మి, ఆంధ్రమహిళ మొదలగు పత్రికలు కేవలము ఆధునిక లౌకిక విషయ విశిష్టములై వెలయుచున్నవి. గాని ఆధ్యాత్మిక విషయములందు ప్రచురింపబడక యున్నవి.

ఇట్టి లోటులను తీర్చుటకై అనేకమంది భాగవతోత్తముల నియమనానుసారముగ "భక్తి నివేదన" యను పేరుతో నీ మాసపత్రికను ఒక సంవత్సరమునుండి ప్రకటించుచున్నాము. ఇది రెండవ సంవత్సరము. ఇందు ప్రచార విభాగము, గీతావిభాగము, ఉపనిషద్విభాగము, ఉభయ వేదాంత విభాగము, శ్రీరామాయణాది ఇతిహాస విభాగము, ప్రశ్నోత్తర విభాగము, శ్రీసూక్తి విభాగము, కవిత్వ విభాగము, పూర్వాచార్య విభాగము, నారీ విభాగము మొదలగు విభాగములుండును. ప్రచార విభాగమున వేదాంత ప్రచార విషయమై ఆ యా ప్రాంతములయందు జరుగు ప్రచార విశేషములు ప్రచురింపబడుచుండును. ఒక్కొక్క విభాగమును గూర్చి ప్రసిద్ధమగు పండితులచే పండిత పరిషత్తులం దుపన్యసింపబడి వారిచే వ్రాయబడిన వ్యాసములు క్రమముగా ప్రకటింపబడును. ఇందు వ్యాసము లన్నియు యితరమత విద్వేషము లేకుండగ స్వమత ప్రకాశకములై మాత్రమే యుండును. అన్ని విషయములలోను నిశితమైన చక్కని విమర్శన లుండున ట్లేర్పాట్లు చేయబడినవి.

శ్రీసూక్తి విభాగమునందు మన సాంప్రదాయ గ్రంథములలోని ఆ యా సందర్భములయందు పెద్దలు సాయించిన విషయములు ప్రకటింపబడును.

ప్రశ్నోత్తర విభాగమున ప్రాయశః ఆచారకాండకు, ధర్మశాస్త్రమునకు, శిష్టాచారమునకు సంబంధించిన విషయము లుండును. వేదాంత జిజ్ఞాసువులు తమకు సందేహముగానుండు విషయములను తెలిపినచో యుక్తమైనవాటికి జవాబులు ప్రచురింపబడగలవు.

పూర్వాచార్య విభాగమున మన పెద్దల చరిత్రలు వంశావళులు ప్రకాశింపచేయ బడుచుండును.

ఇక నారీవిభాగమున స్త్రీలచే గావింపబడిన సభల యొక్క వృత్తాంతములును, ముందు జరుపబడు సభా కార్యక్రమములును, ఆ యా సభలలో విదుషీమణులచే నుపన్యసింపబడి యుత్తమములుగా పరిగణింపబడిన ఉపన్యాస విషయములును, స్త్రీల కావశ్యకమగు ధర్మములున్ను, గురుపరంపరాది సాంప్రదాయ గ్రంథములలో నుదహరింపబడిన ప్రపన్న స్త్రీరత్నముల చరిత్రలును మొదలగు విషయములు ప్రకటింపబడును.

ప్రస్తుత ఆర్థికస్థితి ననుసరించి క్రౌన్ 1/4 సైజులో ఇరువదినాలుగు పేజీలకు తక్కువ గాకుండునట్లు ప్రతినెల 10 వ తేదీని వెలువరుచు చుండుటకు నిశ్చయింపబడినది.

ప్రజలకు దీని యుపయోగమును బట్టియు వారి ఆదరణను బట్టియు ముందు ముందు అన్నివిధముల నభివృద్ధిని గావింప యత్నింతుము.

వేదాంతాభిమానులగు ప్రతి కుటుంబమును, ప్రతి వ్యక్తియు, ఈ పత్రికకు చందాదారులై దీనిని ప్రోత్సహించ వలెనని మా యాశయము.

ఇది యందరి యందుబాటులో నుండుటకుగాను యీ క్రింది విధముగ చందాలు నిర్ణయింపబడినవి :-


సంవత్సరము 1 కి విరాళములు :

మహారాజ పోషకులు	రు 116-0-0
రాజపోషకులు	58-0-0
పోషకులు	25-0-0
సహాయ చందా	10-0-0
సాధారణ చందా	5-0-0
అశక్తులకు మాత్రం	3-0-0

ప్రస్తుత మీ క్రింది చిరునామాస్థలమున ప్రధాన కార్యాలయము ఏర్పాటు చేయబడినది.

"భక్తి నివేదన" కార్యాలయము,
అర్తమూరు, (వయా) ద్వారపూడి,
తూర్పుగోదావరి జిల్లా.

శ్రీ హయగ్రీవాయనమః
శ్రీమతే రామానుజాయనమః



(శ్రీ ఉ. వే. శ్రీమాన్ న. చ. సంపత్కుమార తిరువేఙ్కట జగన్నాథాచార్యులుగారు, జగ్గయ్యపేట)

అనాది వైదిక సిద్ధాన్తము.

ఈ మతము అనాది పరంపరా ప్రాప్తమైనది. శ్రియఃపతి ముఖోద్గతమగు శ్రీపాంచరాత్ర దివ్యశాస్త్ర ప్రతిపాదితము, చతుర్వేద మూలకము, స్మృతీతిహాస పురాణోపబృంహితము. ఈ మత సిద్ధాంతమునే శ్రీవ్యాస మహర్షి బ్రహ్మసూత్ర రూపమున విశదీకరించి యుండెను. ఇయ్యది దుర్వ్యాఖ్యానములచే దూషితము కాగా శ్రీమద్రామానుజులు తమ శ్రీసూక్తి ప్రాగల్భ్యముచే దీనిని పునరుజ్జీవింప చేసిరి. దీనికి టంక, ద్రమిళ, బోధాయనాదులు గావించిన వ్యాఖ్యలు సహాయము జేసినవి. భగవద్యామునార్య శ్రీసూక్తి మార్గదర్శకమైనది. శ్రీశఠగోపాది దివ్యసూరి ప్రబంధములు ఉపష్టంభకము లైనవి.

తత్వములు.

ఇట్టి యీ మతమునందు చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు అని మూడు తత్వములు. చిత్తనగా జీవాత్మ. అచిత్తనగా ప్రకృతి. ఈశ్వరుడనగా శ్రీమన్నారాయణుడు.

జీవస్వరూపము :- ఇందు జీవాత్మ జ్ఞాన స్వరూపుడు, జ్ఞాన గణకుడు. భగవచ్ఛేష భూతుడు. ఇతనికి స్వతంత్రత యున్నది గాని అది భగవదాయత్తమైనది. ఇతనికి అనాదియగు ప్రకృతి సంబంధముచే సంసారము కలుగుచుండును. సంసారము సుఖ దుఃఖ మిశ్రమైనది. భగవత్సాన్నిధ్యమునకు దూరము చేయునది. స్వస్వరూప స్వభావములను కప్పిపుచ్చునది.

ఇట్టి సంసారమునం దనేక జన్మలను, మరణముల

నందుచు అనేక సుకృత దుష్కృతముల జేయుచు వాటి ఫలములగు స్వర్గ నరక ప్రవేశములను దారపుత్రాది కుటుంబ సంకోచ వికాసములను భోగభాగ్యాది తారతమ్యముల నందుచు నడువగా నడువగా యాదృచ్ఛిక భగవత్కటాక్ష విశేషముచే భగవద్విషయమునం దద్వేషమును ఆభిముఖ్యమును కలిగి అందుమూలమున ఆస్తికత్వము ముదరగనే సదాచార్య సమాశ్రయణ మొనర్చి యుపదేశమున భగవత్తత్వమును తెలిసికొని ముముక్షకలిగి సంసారమునవైరాగ్యముదయించి ప్రాప్యమున త్వరయు సంసారులయం దుపేక్షయు, బంధువులయందు భయమును సజ్జనులయందు సహవాసవాంఛయు కలిగి క్రమశః కర్మ జ్ఞాన భక్తి ప్రపత్తుల ననుష్ఠించి బంధచ్ఛేదన మొంది పరమాత్మ సాన్నిధ్యమును పొందును.

ఇట్టి జీవాత్మలు అనేకులు. వీరు బద్ధులు. ముక్తులు, నిత్యులు నని మూడు విధములు.

బద్ధులనగా - సంసారమునందే యుండునట్టి బ్రహ్మ మొదలు గడ్డిపరకవరకు గల చేతనజాతము.

ముక్తులనగా - పైన జెప్పబడిన విధముగ సంసారము నందుండియు చివరకు జ్ఞాన విశేషముచే మోక్షమును పొందినవారు.

నిత్యులనగా - ఏ కాలమందైనను ప్రకృతి సంబంధముగాని, సంసారమున జనన మరణములుగాని లేక భగవత్సాన్నిధ్యమున సకలవిధ కైంకర్యములను జేయుచు సదా భగవత్సందర్శనము చేయుచుండువారు. వారే యనంత గరుడ విష్వక్సేనాదులు.

ఈ మూడు విధములగు చేతనులకును జ్ఞానైకాకారత్వము, జ్ఞాన గుణకత్వము, భగవచ్ఛేషత్వము సమానములేయైనను ప్రకృతి సంబంధ తారతమ్యమును బట్టి బొత్తుగ నాచ్ఛాదింపబడియును, ఆచ్ఛాదింపబడి వ్యక్తమగుచును, ఆచ్ఛాదనమే లేకుండగ నుండును.

వీరి స్వరూపము "ధర్మిభూత జ్ఞాన"మనియు, స్వభావము 'ధర్మభూత జ్ఞాన' మనియు వ్యవహరింప బడుచున్నది. ధర్మియనగా వస్తువు. ధర్మమనగా గుణము. ఇందు మొదటిది దీపమువంటిది. రెండవది దాని కాంతివంటిది. ఇట్టి జ్ఞానస్వరూపత్వ జ్ఞాన గుణకత్వములు బాహ్య లక్షణములగుటచే నివి యప్రధానములు. ఆంతర్య లక్షణము భగవచ్ఛేషత్వము. ఇది ఉజ్జీవన హేతు వగుటచే ప్రధాన లక్షణముగ పరిగణింప బడుచున్నది.

అచిత్తత్వము :- ఇట్టిత్రివిధ చేతనులకును భోగ్యమైనదియే అచిత్తు. ఇయ్యది గృహారామ క్షేత్ర విత్తాది బహురూపముల బరిణమించి యుండును. ఇది శుద్ధసత్వము, మిశ్రసత్వము, సత్వశూన్యము అని మూడు విధములుగ నుండును.

ఇందు శుద్ధసత్వము రజస్తమోగుణ సంపర్కము లేక కేవల సత్వమయమై మోక్షస్థానమగు పరమపదంబున విమాన, మంటప, గోపుర, ప్రాకారాది రూపముగను, ఛత్ర చామర ధ్వజాది రూపముగను పరిణమించి భగవత్సాన్నిధ్యమున నిత్యులకును, ముక్తులకును కైంకర్యోపకరణములుగ నేర్పడి వర్తించుచుండును.

మిశ్రసత్వ మనునది యీ లోకమునందే సుఖాభాసములగు స్వర్గాది లోకప్రాప్తికిని, పుత్రపశ్వన్నాది ఐహిక భోగములకును ఉపయుక్తమై యుండును.

ఇక సత్వసూన్య మనునది గుణత్రయ విముక్తమగు కాలము. ఇది క్షణ దిన పక్ష మాస వర్షాదిరూపముగ బహువిధములై లీలావిభూతి యందంతటను రాజ్యమేలుచుండును.

ఈ యచిత్తు జ్ఞానశూన్య మగుటచే జడము. ఇది కేవలముపరతంత్రమే. దీనికి స్వాతంత్ర్యము లేకయు. జీవునకది యుండియు నొక్కటియే. ఏలయన? జీవున కాస్వాతంత్ర్యము పరమాత్మాయత్తము.

జీవాత్మ పరతంత్రుడు గాన తనకు తా నుపయోగపడడు, ప్రకృతి వశుడగుటచే ఇతరున కుపయోగ పడడు. కనుక నీతనిస్థితి కడు శోచనీయము. ఇట్టి విషయమును గమనించి ప్రకృతి వశ్యతను మాన్పుకొని భగవద్విషయమునం దుపయోగపడునట్లు చేసుకొనువాని జన్మమే సార్థకమగును,

ఈశ్వర తత్వము :- ఇట్లు చైతన్యము లేకయు, ఉన్నను దానికి సార్థక్యము లేకయు నుండిన యీ చిదచిత్తులకు స్థితి ప్రవృత్త్యాదు లెట్లుకలుగును? కలగనిచో వీటి ప్రయోజనమేమి? యనినచో - అందులకే ఈశ్వరు డీ ఉభయ తత్వముల నధిష్ఠించి సృష్టి స్థితి సంహారముల నడపుచున్నాడని శాస్త్రవిదులు బల్కుచున్నారు. ఇందువలననే చిదచిత్తులు రెండును ఈశ్వర శరీరములని చెప్పబడినవి. ఈశ్వరుడు సర్వశక్తులు గలవాడు, సర్వజ్ఞుడు, సర్వేశ్వరుడు, అప్రా

కృత దివ్యమంగళ విగ్రహ విశిష్టుడు. అవాఙ్మానస గోచరుడు. అపరిచ్ఛేద్య మహిమాన్వితుడు, అఖిలారాధ్యుడు. హేయగుణ రహితుడు. సకల కల్యాణ గుణాన్వితుడును సృష్టి, స్థితి, సంహారాదు లీతనికి లీలమాత్రమే ఇతనికి చేయశక్యము కాని పని లేదు

ఈ మూడు తత్వములను భిన్నభిన్న స్వరూప స్వభావములు కలిగియుండుటచే వేరువేరగు తత్వములని శ్రుతులే చెప్పుచున్నవి తత్వమనగా యథార్థమైనది. కాబట్టి యీ మూడు తత్వములను యథార్థములేగాన లేవన వీలు లేదు. భిన్న లక్షణములచే నీ మూడు తత్వములు వేరువేరైనను ఇందీశ్వరుడు ప్రధానమై చిదచిత్తు లాతనికి శరీర భూతములగుటచే శరీరాత్మభావ సంబంధమున ఆత్మయే ముఖ్యతత్వమగుటచే నొకటియే తత్వమని శ్రుతులు చెప్పుచున్నవి. శరీరాత్మభావ సంబంధమును పురస్కరించుకొని యేకతత్వమనియు, లక్షణ భేదములచే భిన్నతత్వము లనియు చెప్పబడుచున్నవి. జీవుని దృష్టిచే అచిత్తు భోగ్యమైనది. అచిత్తు దృష్టిచే జీవుడు భోక్తయైనాడు. ఇది ప్రథమ సోపానము. ఇక ద్వితీయ సోపాన మెట్లనిన అచిత్తు దృష్టిచే భోక్తయగు జీవుడు పరమాత్మ దృష్టిచే భోగ్య మగుచున్నాడు. అట్లు పరమాత్మ దృష్టిచే భోగ్యమైన జీవుని దృష్టిచే పరమాత్మ భోక్తయైనాడు. ఆత్మాత్మీయములను పరమాత్మకు సమర్పణము చేయవలయుననిన తనకు భోగ్యమగు నచిత్తును, తద్భోక్తయగు తననుగూడ భగవదర్పణము చేయవలయునని సిద్ధాంతము. ఇట్లు చేసినవాడే తరించును.

ఇట్టి పరమాత్మ పరము, వ్యూహము, విభవము, అంతర్యామి, అర్చావతారము లనెడు ౫ విధములుగ నగుచున్నాడు. అం దన్నిటికంటెను అర్చావతారమున వాత్సల్య, సౌశీల్య, సౌలభ్యాది గుణగణములు హెచ్చుగ ప్రకాశించుచున్నవి. ఈ రహస్యమును గుర్తెరింగిన కొందరు మహాభక్తులా యర్చావతారమున ప్రపత్తిజేసి పురుషార్థముల బడయుచున్నారు.

మోక్ష సాధనములు :- అట్టివారికి ప్రసన్నుడైన సర్వేశ్వరుడు తనను పొందుటకు కారణములగు కర్మజ్ఞానము లంగములుగా గల భక్తిని, ప్రపత్తిని ప్రసాదించుచున్నాడు. కర్మలాచరించుట చిరకాలము నుండియు అలవడిన విషయమగుటచే కర్మయోగమునే సాధనముగా చేసి తన్మూలకముగా కొందరిని తరింపజేసెను. అయ్యది శ్రౌత, స్మార్త, నిత్య నైమిత్తిక కామ్యభేదములచే బహువిధములగుటచేతను, ప్రత్యవాయ బహుళమగుటచేతను, చిరకాల మాచరించ దగినదగుటచేతను సాక్షాత్తుగా ఫలము నిచ్చెడిది గాక జ్ఞానమును బుట్టించి తద్వారా ఫలము నిచ్చున దగుటచేతను ఇంతకంటె సులభతరమైన జ్ఞానయోగము నుపదేశించి తన్మూలమున కొందరిని తరింపజేసెను. అట్టి జ్ఞానమే పరిపాకము నొంది భక్తిరూప మయ్యెను. తన్మూలమున ప్రహ్లాదాది కొందరు భక్తులను తరింపజేసెను.

ప్రపత్తి :- ఈ మూడు సాధనములును స్వశక్తిచే సాధింపదగియుండుటచే అతి దుర్లభమై అత్యంత పరతంత్రుడగు జీవుని స్వరూపమునకు విరుద్ధములై యుండుటను గాంచి సుకరోపాయమగు ప్రపత్తి నుపదేశించెను. ఇందు నిత్య కర్మలగు స్నాన సంధ్యాదులు భగవదారాధన రూపముగ ననుష్ఠింప బడుచుండుటచే కర్మయోగము కైంకర్య రూపము నందన్వితమైనది. స్వస్వరూప, పరస్వరూప, పురుషార్థ స్వరూప, ఉపాయస్వరూప, విరోధి స్వరూపము లనెడు అర్థపంచకమును యదార్థముగ తెలిసికొని యిందు ప్రవర్తించుటచే జ్ఞానయోగము అర్థపంచక జ్ఞానమునం దన్వయించినది. భగవద్విగ్రహ సందర్శనమునందు ఆనందమును తదనుభవము లభించని తరి దుఃఖమును కలిగియుండుటచే భక్తియోగము ప్రేమరూపమున చేరినది. ఇట్టి ప్రపత్తి ఒక్కసారి మాత్రమే చేయదగినది. ఇతర సాధన సహాయము నపేక్షింపక స్వయముగ మోక్షప్రదము. స్వరూపమునకు చక్కగ తగినది. వెంటనే ఫలము నిచ్చునది. ఇందుచే నిది ఇతరోపాయములకంటె విలక్షణమైనది. సంసారబంధ వర్ధకములగు అహంకార మమకారముల విసర్జించుటయే ప్రపత్తి యొక్క అధ్యవసాయము. అవి యున్నచో ఆత్మాపహారమగును. అది సకలపాప నిదానము. ఈ అహంకార మమకారముల విడుచుట యనగా 'నేను పరమాత్మకు పరతంత్రుడను. నా సర్వస్వమునకు ఆయనయే ప్రభువు' అని నిశ్చయించుకొనుట. 'పరమాత్మ తన యిచ్ఛచే నన్నెచ్చట నుంచినను సంతసమే' అనునిశ్చయ ముండవలయును. కర్మజ్ఞాన భక్తి యోగములవలె దీనికి అధికారి నియమముగాని, వర్ణాశ్రమ నియమముగాని, స్త్రీ పురుషాది విభేదముగాని లేదు. దీనికి అంతిమస్మృతి యవసరము లేదు.

ఇయ్యది ఆర్తప్రపత్తి, దృప్తప్రపత్తి యనియు, స్వగత స్వీకారము, పరగత స్వీకార మనియు కొలది భేదములతో నొప్పుచున్నది. భక్తియోగమునందువలె దీనియందు ప్రారబ్ధము ననుభవించియే తీరవలెననెడు నియమము లేదు. దీనికి న్యాసమని నామాంతరము. దీని నవలంబించు వానికి సర్వానుష్ఠానములును పూర్తియైనట్లేయని చెప్పబడుచున్నది. ఇదియే సకలశాస్త్ర సారము.

ఇట్లు శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతము నాథయామునపూర్వాచార్యుల చేతను వ్యాసాది మహర్షుల చేతను నిరపించబడి భగవద్రామానుజుల వారిచే స్థాపించబడి అర్వాచీ ఆచార్యులచే రక్షింపబడుచు రాజిల్లుచున్నది. గాన యింద యాథార్థ్యమును గ్రహించి యందరును తరింతురుగాక యు యింతటితో ముగించుచున్నాను.



* భాగవత వైభవము *

వ్యాకరణ స్థాపక, వ్యాకరణ శిరోమణి

శ్రీ ఉ.వే. శ్రీమాన్ కందాళై వెంకట రామాచార్యులుగారు, విజయనగరం

భాగవత శబ్దార్థము.

భాగవత వైభవమను పదమునకు శ్రీవైష్ణవ ప్రభావమని యర్థము. "భగవతి భక్తాః - భాగవతాః, భాగవతానాం వైభవం = భాగవత వైభవం" అనెడు విగ్రహ వాక్యము ననుసరించి నీయర్థములభించును. భగవచ్ఛబ్దమునకు ముఖ్యార్థము పురుషోత్తముడని 'తత్రపూజ్య పదార్థోక్తి పరిభాషా సమన్వితః। శబ్దోఽయం నోపచారేణ అన్యత్ర హ్యుపచారతః॥' అనెడు శ్రీ విష్ణుపురాణ శ్లోకము నిష్కర్షించుచున్నది. ఇచ్చట 'పూజ్య పదార్థోక్తి' యనగా యోగము. "పరిభాష" యనగా రూఢియును.

జ్ఞానశక్తి బలైశ్వర్య వీర్య తేజాం స్యశేషతః।
భగవచ్ఛబ్ద వాచ్యాని వినా హేయై ర్గుణాదిభిః॥

అను ప్రమాణ సిద్ధమైన గుణయోగము యోగప్రవృత్తి నిమిత్తము, పురుషోత్తమత్వము రూఢిప్రవృత్తి నిమిత్తము. వీనితో గూడిన భవచ్ఛబ్దము పురుషోత్తమునియందు యోగరూఢము, తదిత రార్థములయం దౌపచారికమని తాత్పర్యము కావున పురుషోత్తముని భక్తులగు శ్రీవైష్ణవుల ప్రభావప భాగవత వైభవమను పదముచే చెప్పబడుచున్నది.

భాగవత స్వరూపము.

అర్థపంచక తత్వజ్ఞాః పంచ సంస్కార సంస్కృతాః
ఆకారత్రయ సంపన్నాః మహాభాగవతా స్మృతాః॥

అను నీ ప్రమాణము భాగవతుల స్వరూపమును ప్రపాదించుచున్నది. ఆత్మ, పరమాత్మ, ఉపాయ, పురుషార్థ, విరోధులను అర్థము లైదింటియొక్క యథార్థ స్వరూపమును తెలుసుకొని :

తాపః పుండ్ర స్తథానామ మన్త్రో యాగశ్చ పంచమః।
అమీతు పంచ సంస్కారాః పరమైకాంతి హేతవః॥

అను ప్రమాణ ప్రసిద్ధమైన తాపాది సంస్కారముల నొంది అనన్యార్హ శేషత్వ, అనన్య శరణత్వ, అనన్య భోగ్యత్వములను నాకార త్రయముతో భాసిల్లు మహనీయులే మహాభాగవతులని వారి స్వరూపము తేల్చుచున్నది.

భాగవత గౌరవము.

ఏకాన్తీ వ్యపదేష్టవ్యః నైవగ్రామ కులాదిభిః ।
విష్ణునా వ్యపదేష్టవ్యః తస్య సర్వం సఏవ హి ॥

అను ప్రమాణము 'భాగవతులు శ్రీవైష్ణవులనియే వ్యవహరింపబడవలెను గాని జాతివిశిష్టతా నిరూపకములగు శబ్దములచే వ్యవహరింపబడరాదని నిష్కర్షించుచున్నది. వీరు జ్ఞానానుభవ నిష్ఠులు, కైంకర్య నిష్ఠులని రెండు తెగలుగ నుందురు. భాగవతులయడల జాతిప్రయుక్తములగు ఉత్కర్షాపకర్షలు పాటించరాదు. అందరు నుత్కృష్టులేయనియు, భగవద్భక్తులు కానివారు అపకృష్టులనియు :

న శూద్రా భగవద్భక్తాః విప్రా భాగవతా స్మృతాః ।
సర్వవర్ణేషు తే శూద్రాః యే హ్యభక్తా జనార్దనే ॥

యను వచనము నిష్కర్షించుచున్నది.

దురాచారోఽపి సర్వాశీ కృతఘ్నో నాస్తికః పురా ।
సమాశ్రయే దాదిదేవం శ్రద్ధయా శరణం యది ॥
నిర్దోషం విద్ధితం జంతుం ప్రభావాత్పరమాత్మనః ॥

అనెడు సాత్వత వచనము పరమపురుషు నాశ్రయించుటచే భాగవతులు పరమ పావను లగుదురు. దీనికి పరమపురుష ప్రభావమే కారణమని స్పష్టపరచుచున్నది.

భాగవతులయడల ఆళ్వారుల ఆదరము.

ద్విజకుల తిలకులగు శ్రీభట్టనాథులు, చతుష్కవి శిఖామణియగు శ్రీపరకాల మునీంద్రులు, ప్రపన్నజన కూటస్థులగు శ్రీశఠకోప మునీంద్రులును తమ తమ దివ్య ప్రబంధములలో భాగవతులు తమకు పరమ ప్రాప్యులని విపులముగా ననుసంధించి యున్నారు.

"మహా దుర్భిక్ష కాలమునందైనను వెనుదీయక ప్రత్యుపకారాపేక్ష లేకయే నన్నదానముచే కీర్తిని బడసిన మహోదారులు నివసించుచున్న తిరుక్కోట్టియూరను దివ్యదేశమున కేశవా: పురుషోత్తమా । సమృద్ధ తేజస్కుడా । వామనమూర్తీ । యని యనుభవించు భాగవతుల దాసులు 'తద్భక్తిఘ్న మనసాం క్రయ విక్రయార్హాః'అనునట్లు నన్ను క్రయవిక్రయార్హునిగా నేలుకొను మహనీయులు" అని పెరియాళ్వార్ తిరుమొళియను దివ్య ప్రబంధములో శ్రీభట్టనాథులు 'కాశినే వాయే కరం నిల్కిఎం" అనెడు పాశురమున గాయించియున్నారు.

శ్రీ పరకాల మునీన్ద్రులు తిరుమొళియను దివ్య ప్రబంధములో తిరుక్కణ్ణపురమందు వేంచేసియున్న పెరుమాళ్ళనుద్దేశించి "స్వామీ । దేవరవారు కృపచేసిన తిరువష్టాక్షరీ మంత్రము నధికరించి దేవతాంతర స్పర్శ కలవారితో సంబంధము లేనివాడ నైతిని. ఎన్ని చెప్పినను భాగవత శేషత్వమును లభించితిని. ఇదియే నేను లభించినదని "మత్తంగురే" అను పాశురములో సాయించి యున్నారు.

శ్రీపరాంకుశ మునీంద్రులు తమ తిరువాయ్మొళి దివ్య ప్రబంధములో "సకల కులములకు నాధారభూతమైన నాలుగు జాతులలోను అతి నికృష్ట జాతివారైనను చక్రధరుడును, నీలమణి వర్ణుడును నగు స్వామికి అంతరంగ దాసులైన వారికి చరమావధి దాసులు నాకు పరమ ప్రాప్యులని పలన్దాంగు శాతికళ్ అనుపాశురముచే సాయించియున్నారు.

ఇతిహాసములలో భాగవతవైభవము.

ఆచార ప్రధానావతారమైన శ్రీచక్రవర్తి తిరుమకన్ (రామ) అవతారములో స్వయముగ సాధారణాసాధారణ ధర్మముల నాచరించి పరోపదేశము చేసియున్నారు. శ్రీరామ పిరాన్ జటాయు మహారాజునకు బ్రహ్మమేధ సంస్కారమును చేసియున్నారు. శ్రీశత్రుఘ్నాళ్వాన్ పరమకాష్ఠయైన భాగవతశేషత్వమును స్వయముగనాచరించి యుపదేశించిరి.

భీష్మలవారిని నకులుడు కర్మానుభవమునుగూర్చి ప్రశ్నించగా జాతిస్మరుడు కాళింగకునికి దీని విషయములో సమాధానముగా జెప్పిన యమకింకర సంవాదము దీనికి సమాధానముగా వివరింపబడినది. యముడు తన కింకరులతో "నేను శ్రీవైష్ణవులకు ప్రభువు కాను. వారిని మీరేమీ చేయరాదు. నేను లోక హితాఽహితముల జూచుటకు నియమింపబడితిని. నాకును శ్రీమన్నారాయణుడే నియామకుడు" అని యము డనగా విష్ణుభక్తు లెట్టివారని కింకరులు ప్రశ్నింపగా యముడు :

న చలతి నిజవర్ణధర్మతో యస్సమమతిరాత్మ సుహృద్విపక్షపక్షే ।
న హరతి న చ హన్తి కించిదుచ్చైః స్సితమనసం తమవేహి విష్ణుభక్తమ్॥
కనకమపి రహస్య వేక్ష్య బుద్ధ్యా తృణమివ యస్సమవైతి వై పరస్వం ।
భవతి చ భగవత్యనన్యచేతాః పురుష వరమ్ తమవేహి విష్ణుభక్తమ్.

అను నీ మొదలగు శ్లోకములతో భాగవత స్వరూపమును వివరించి యున్నాడు. ఈ భాగవత లక్షణములలో వర్ణాశ్రమ ధర్మసంపత్తు ఆత్మగుణ సంపత్తు ఆకారత్రయ సంపత్తు మొదలగు మన పూర్వాచార్యులు రహస్య గ్రంధములలో సాధించిన ముఖ్య విషయము లన్నియు క్రోడీకరింప బడినవి.

సారాంశము.

భాగవతోత్తములారా! మీద వివరించిన ప్రమాణములు, ఆచారములు, శ్రీవైష్ణవ ప్రభావమును సుస్పష్టముగా ప్రతిపాదించుచున్నవి. భగవద్భక్తులకు యోగ్యతలోను పురుషార్థములోను సామ్యమేగాని జాతిప్రయుక్తమైన తారతమ్యము ఎంతమాత్రము పాటింపబడరాదని విస్పష్టముగా తేలుచున్నది. వేదాధ్యయనము, వేదవిహిత కర్మానుష్ఠానము మొదలగు వైదికకృత్యములలో దీనివలన సాంకర్యముగాని త్యాగముగాని యూహింపరాదు. సంఘసంస్కరణ ప్రియు లట్లూహించి "శ్రీరామానుజాచార్యులవారు జాతిభేదమును పాటించలేదు. వారే ప్రప్రథమ సంస్కర్తలు" అనుట వేద వేదాంతములను సర్వాత్మనా యనుసరించి ప్రవర్తింపజేయ బడిన శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతమునకు అవైదికత్వాపాదన మూలమున నవద్యము తటస్థించునని విన్నవించుచు విరమించుచున్నాను.

★ ద్రౌపదీ శరణాగతి ★

ఉపన్యాస కేసరి, సుబోధక సుధీమణి

శ్రీ ఉ.వే. శ్రీమాన్ కో. కం. రంగాచార్యులుగారు, వరంగల్లు.



పరమ కారుణికుడగు సర్వేశ్వరునిచే సకల చేతనోజ్జీవనార్థంబుగా నొసంగబడిన శాస్త్రంబులచే ప్రతిపాదింపబడిన విషయము 'తత్వ'మనియు, 'ఉపాయ'మనియు, రెండు విధములుగా నున్నది. అందు తత్వమన చిదచిద్విశిష్ట లక్ష్మీశ్వరుండగు నారాయణుండు. ఉపాయమన యీ చేతనునకు బంధ నివృత్తి పూర్వకముగా భగవత్ప్రాప్తిని కలిగింపజేయు సాధనము.

అట్టిసాధనము కర్మయోగము, జ్ఞానయోగము, భక్తి యోగము, ప్రపత్తి యోగమని నాలుగు విధములై యున్నది. అందు కర్మయోగాద్యుపాయ త్రయము స్వస్వరూప సిద్ధి యందు చేతన ప్రయత్న సాపేక్షితమయ్యు, ఫలప్రదానమందు ఈశ్వర సాపేక్షితమయ్యు నుండుటచే ఆలస్యముగ ఫలము నిచ్చునదియై అనేక ఆటంకములు కలదై చేతనస్వరూప విరుద్ధమై యుండును. ఇట్లుగాక "ప్రపత్తి" యనబడు "శరణాగతి" సుకరమై స్వరూపానురూపమై శీఘ్రఫలప్రదమై యున్నది గావున అన్ని ఉపాయముల కంటెను శ్రేష్ఠముగా పరిగణింప బడుచున్నది.

ఇట్టి ప్రపత్తి "తస్మాన్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుః" మొదలగు శ్రుతివాక్యంబులచే ప్రతిపాదింప బడుచున్నది. దీని స్వరూపమున్ను అనుష్ఠాన ప్రకారమున్ను ఫలప్రదత్వ శక్తియు మొదలగునవి శ్రీరామాయణ, భారతాది గ్రంధములయందు తేటతెల్లమగుచున్నది.

అది ఎట్లనగా దుర్యోధనునిచే ధర్మజుడు కపట ద్యూతమున పరాజితుడు కాగా ద్రౌపది నన్యాయముగ పణము

బెట్టించి యోడించబడెను. ఈ మిషచే దుర్యోధనుడు దుశ్శాసనుని మూలమున ద్రౌపతిని సభకు ప్రవేశించుటకు వీలులేని దశయందుగూడ నిశ్శంకగా నీడ్చి తెప్పించి కట్టుబట్టలను విప్పించు సందర్భమున ద్రౌపతి ఇతర రక్షకులను గానక యీ "శరణాగతి" యోగము ననుష్ఠించి భగవదనుగ్రహముచే తత్కాలమందు గల్గిన ఆపత్తునుండి విముక్తయయ్యెను.

అనుకూల్యస్య సంకల్పః, ప్రాతికూల్యస్య వర్జనం।
రక్షిష్యతీతి విశ్వాసః, గోప్తృత్వవరణం తథా।
ఆత్మ నిక్షేప కార్పణ్యే, షడ్విధా శరణాగతిః॥

అనెడు అంగము లారున్ను యీ ద్రౌపతీ శరణాగతిలో గాన్పించుచున్నవి. ఎట్లనగా :-

"బ్రూత దాసీ మదాసీం వా కరిష్యే వచనం వః" మొదలగు వాక్యములచే ఆనుకూల్య సంకల్పమున్ను,

"భీష్మస్య ద్రోణస్య చ నాస్తి సత్వం" అనుటచే ప్రాతికూల్య వర్జనమున్ను, లజ్జా పరిత్యాగముచే రక్షణ యందలి విశ్వాసమున్ను,

"రక్షమాం శరణాగతాం" అనుటచే గోప్తృత్వ వరణమును, "అనాథాం కిముపేక్షసే" అనుటచేత ఆత్మనిక్షేప కార్పణ్యములున్ను కనబడుచున్నవి.

ఇంతియగాక శరణాగతి కవశ్యముగానుండదగు "ఆకించిన్య అనన్య గతిత్వములు" స్వప్రయత్న నివృత్తిచేతను సర్వబంధు పరిత్యాగ పూర్వక భగవచ్ఛరణ వరణముచేతను స్పష్టీకరింప బడినది.

"శంఖచక్ర గదాపాణే। ద్వారకానిలయాచ్యుత।
గోవిన్ద। పుణ్డరీకాక్ష। రక్ష మాం శరణాగతాం॥

అను శ్లోకమున "శంఖ చక్ర గదాపాణే!—శంఖ చక్రాద్యాయుధముల ధరించినవాడా। ద్వారకానిలయ—ద్వారకా వాసా। అచ్యుత—ఆశ్రితులను విడువక రక్షించువాడా। గోవింద—గోపాలా। పుణ్డరీకాక్షా—తామరలవంటి నేత్రములు కలవాడా అను నీ విశేషణములు భావగర్భితములై యున్నవి. ఎట్లనగా :-

శంఖచక్ర గదాపాణే—నేను ఆయుధ రహితుని ఆశ్రయించుట లేదుగదా! ఆశ్రిత రక్షణార్థంబులగు ఆయుధములు నీచేత నుండగనే నేను బాధపడదగునా? వాటివలన కాదగు పనులు కానప్పుడు వాటిని ఆయుధము లనవచ్చునా? కావున తప్పక రక్షింపుమా!

ద్వారకానిలయ!— నావలె పదభ్రష్టుల నాశ్రయించ లేదు గదా! పరమపదమునుండి నిరపేక్షుడవగు నిన్నాశ్రయించుట లేదుకదా! ఆశ్రిత సంశ్లేష రసోత్సుకుడవై అబలలతో కలసియుండి సులభుడవగు నీవు అబలనైన నన్ను రక్షించవలదా?

అచ్యుత!— ఆశ్రితులచే బూజింపబడి వారి కార్యకాలమందు భక్తులను పరిత్యజించు దేవతాంతరమువంటి వాడవు కావుగదా!

నీ యచ్యుత నామమును సార్థక పరచుకొనుము.

గోవింద!— స్వాశ్రిత వర్గమును పోషించనిది తమరు సుఖించజాలని జాతియం దవతరించి స్వాశ్రితురాలనగు నన్ను ఉపేక్షింపదగునా?

పుణ్డరీకాక్ష!— విశాల నేత్రము లున్నందుకు ఫలము భక్త పరాభవ సందర్శనమేనా?

రక్ష, మాం!— నీవు ఆలస్యము చేయుటకు నాకు "రక్షాపేక్ష" లేదని కాదు గదా!

శరణా గతాం— నీ రక్షణ ప్రతిబంధక ప్రవృత్తులు లేనిదానను గదా! ఈ రీతి భావగర్భితంబులగు విశేషణంబులచే శరణాగతి చేసి యట్టి మహాసభయందు "ధర్మముజయించు" నని పాండవాదులును, "ధర్మము" లేదని దుర్యోధనాదులును, ధర్మాఽధర్మ వివక్షణ చేయ నశక్తులగు భీష్మాదుల యంతటి మహాజన సంపూరితమగు సభామధ్యమందు ఆపదలను పోగొట్టి యిష్టములగు ఫలము లొసంగుటకు సాధనము భగవంతుని పాదారవిందములయందు గావించు శరణాగతియే యను పరమ ధర్మము తప్ప మరియొక సాధనంబు లేదని సుప్రసిద్ధముగా ప్రకాశింపజేసిన మహానుభావురాలు ద్రౌపతియే.

మరియు "సమర్థవిషయా శరణాగతిః ఫలప్రదాయినీ" అను న్యాయముచే నిట్టి శరణాగతి విషయమగు తత్వమందు రక్షించుటకు సమర్థమైన జ్ఞానశక్తి బలైశ్వర్యాది గుణములు కూడ యీ విశేషణంబుల చేతనే ప్రకాశింప బడుచున్నవి. ఎట్లనగా :-

"శంఖ........"అనుటచే జ్ఞానశక్తులు.
"ద్వారకావాస" యనుటచే సౌలభ్యాదులు.
"గోవింద" యనుటచే సౌశీల్యాదులు.

పుణ్డరీకాక్ష" యనుటచే జాయమానకాల కటాక్ష విశేష హేతుకంబగు కారుణికత్వాది గుణంబులు సుస్పష్ట మగు చున్నవి.

కాన నిట్టి శరణాగతియే సకలాత్మోజ్జీవన హేతుభూత బగు ఉచితోపాయంబుగా సకల శాస్త్రంబులచే విధింపబడ చున్నదని విన్నవించుచు విరమించుచున్నాడ.



వేదప్రామాణ్యము

విద్యానిధి, మహోపాధ్యాయ,
శ్రీ ఉ.వే. శ్రీమాన్ శ్రీమత్తిరుమల పల్లెర్లమూడి రామానుజస్వామిగారు,
శ్రీరామతీర్థం.


ఆస్తికాగ్రేసరులగు ప్రాచీన శాస్త్రకారులు సర్వేశ్వరునికి తప్ప మిగిలినవారికి తెలియ జాలని సువిశాల తత్త్వములు గల ప్రపంచమును తమయొక్క సూక్ష్మ మేధాశక్తి చేతను, ప్రతిభావిశేషము చేతను విచారించి ప్రమాణ ప్రమేయ రూప ముగా నున్నట్లు నిశ్చయించిరి. సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడు తప్ప మిగిలిన వారందరును ప్రమాణమువల్లనే ప్రమేయ స్వరూపమును నిశ్చయింప గలుగుదురని కూడ తెలిసికొనిరి. ఆ ప్రమాణ మెట్టిదని విచారించి "దేనినైనను ఉన్న దున్నట్లు తెలియదగు సాధనము"ని దాని స్వరూపమును నిశ్చయించిరి. అట్టి ప్రమాణము ప్రత్యక్షము, అనుమానము, శబ్దము, ఉపమానము, అర్థాపత్తి, యోగ్యానుపలబ్ధి (అభావము), స్మృతి (సంభవము), ఐతిహ్యము అని ఎనిమిది విధ ముల మన్నట్లు ఆ యా శాస్త్రకారులు నిశ్చయించిరి.

మన విశిష్టాద్వైత సిద్ధాంతమునందు "ప్రత్యక్షానుమాన శబ్దములు" అను మూడే ప్రమాణముల నంగీకరించి మిగిలిన వాటిని యిందే చేర్చివేసిరి.

ఇందు ప్రత్యక్షము అనుమానముకూడ ఇంద్రియాధీనము లగుటచే నతీంద్రియ విషయమును తెలుసుకొని నిశ్చయిం చుటకు శబ్దము తప్ప వేరు ప్రమాణము లేదు. అట్టి శబ్ద మెట్టిదని విచారించి "అనాప్తానుక్త వాక్య"మ్మని నిర్ణయిం చిరి. దీనివలన వేదము లపౌరుషేయములని పలువురు శాస్త్రకారులు నిర్ధారణ చేసియుండుటచేత వేదము శబ్దప్రమా ణమని నిశ్చయింప బడినది. కేవలము ప్రమాణమే గాక స్వతంత్ర ప్రమాణమనిగూడ అనేక యుక్తులను బట్టి నిశ్చ యింపబడెను. ఇది ప్రమాణ తమమగుటకు వచ్చు ప్రతి బంధకములను (అనగా) ప్రమాణాంతర బాధ, స్వవచన వ్యాఘాతము, స్మృతి విరోధము, లోకవిరోధము అను వానిని సయుక్తికముగా పరిహరించిరి.

వేద ప్రమాణము తప్ప ఈశ్వర స్వరూపమును తెలుపు సాధనాంతరము లేదనికూడ నిర్ణయించిరి. వేదము నిత్యము అపౌరుషేయము అని నిర్ణయించుటకు కూడ వేదమే స్వతం త్రముగా ప్రమాణ మగుననిరి. వేదమునందొక వాక్యమైనను అప్రమాణము కాదని నిర్ణయించుచు పరస్పర విరుద్ధవాక్య ములుగా పైకి దోచువానినిగూడ సర్వశాఖాప్రత్యయ న్యాయ ముచేత సమన్వయించిరి.

ఈ విషయము నంతను క్రోడీకరించుచు శ్రీపరాశర భట్టారకులు శ్రీరంగరాజ స్తవములో "ఆదౌవేదాః ప్రమాణం స్మృతి రుప కురుతే సేతిహాసైః పురాణైః న్యాయైస్సార్ధం" అని సాయించిరి. కాబట్టి వేదబాహ్యులును కుదృష్టులును వేద విషయమున జేయు నాక్షేపములకు పూర్వాచార్యులే సమాధాన మిచ్చియుండిరి. మరియు నవీన శాస్త్రజ్ఞులు ప్రత్య క్షానుసారులై యున్నను క్రమముగా వేదమందలి సారమును గ్రహింతురు. కాని సగము తెలిసి పూర్తిగా తెలియని దుర్వి దగ్ధులకు బాగుగా బోధించి వేద ప్రాశస్త్యమును తెలుపు భారము యీ పండిత మండలియం దున్నదని విన్నవించు చున్నాను.



[శ్రీ ఉ వే. శ్రీమాన్ శ్రీమత్తిరుమల పల్లెర్లమూడి రామానుజస్వామిగారు, శ్రీరామతీర్థం.]

వేదశాస్త్రావిరోధియగు నాచారము, నవీనశాస్త్రకారులు 'సైన్సు' అని వాడుచున్న సహేతుక శాస్త్రమునకు సరిపడునా యని యొక శంకను మూలము చేసుకొని ఆచారమునకును ఆరోగ్యమునకును గల సంబంధమును చర్చించుచు 1946 వ సంవత్సరమున హేమంతఋతు సమావేశములో విజయనగరమందు కొంత ప్రసంగించి యుంటిని. ఇప్పుడీ సమావేశములో వ్రతముల ఉద్దేశ్యములు వాని లక్ష్యములను గూర్చి మాట్లాడవలసినదిగా నియమింపబడి మాటలాడుచున్నాను.

త్రికాలజ్ఞులై ఆస్తికాగ్రేసరులైన మన ప్రాచీన ఋషిపుంగవులు దేహముకంటె అతిరిక్తముగా నాత్మ యున్నదనియు దానికీ శరీరముతో నుండగా కలుగు కష్టసుఖముల్గాక తదనంతరమందు గూడ కష్ట-సుఖానుభవమున్నదని తెలుసుకొని ప్రతివారికిని దానిని బోధించుచు, భావి కష్టసుఖములకు, ఈ శరీరముతో నుండి చేయు సదసత్కార్మలే కారణములని నమ్మించిరి. ఇహలోకము నందలి కష్టసుఖములకంటె పరలోకమున వచ్చు కష్టసుఖములు ప్రబలములని కూడ నచ్చజెప్పి దానికీ శరీరముతో నుండునప్పుడు కట్టుబాట్లవసరమనియు, అందుకు కొన్ని ధర్మముల నాచరింపవలెననియు ప్రజలకు శాసించిరి. ప్రజాసామాన్యములో నీభావము సుస్థిరముగా నాటుకొని పోవుటచేత శరీరారోగ్యమునకు సంబంధించు బ్రాహ్మీముహూర్తోత్థానము (తెల్లవారుసమయమునకు ముందు లేచుట) మొదలుకొని అన్ని సత్కార్మలును పరలోక సుఖహేతువులని నమ్ముచుందురు. కాని మూఢవిశ్వాసముగా నిట్లు నమ్మవలసినదే గాక సమస్త సత్కార్మలకు గూడ నీ శరీరములో కలుగు ప్రత్యక్షమైన ఫలము లేకపోలేదు. కాబట్టి ఆచారవిధులన్నియు ఆరోగ్యమునకు తోడ్పడుచు సహేతుకములై యుండుటచే నిప్పటి సైన్సుప్రకారము కూడ నంగీకరింపవలసి యున్నవి.

వ్రతము లనగా నియమముతో కూడినట్టియు తప్పిపోవుటకు వీలు కానట్టియు నాహార విహారములయొక్క మితచర్యయే. పతివ్రతము, తపస్సు, గార్హ్యకర్మలు మొదలగు వాటియందును ఈ నియమముండుట మనము గుర్తించుచున్నాము. ఇదిగాక ఇట్టివానిలో నగ్నిలో నాజ్యము (నెయ్యి) పోసి హోమముల చేయుచుండుట గలదు. దీనికి దృష్టఫలమేమనగా - నేతివలన కలుగు ధూమమును ఆఘ్రాణించినందున శిరస్సునందలి వాతదోషము పోయి జ్ఞానేంద్రియమునకు ప్రసన్నత కలుగును. మరియు నగ్నిసాన్నిధ్యమున పరిమితకాలముండుట, హృదయ మందుండు మేధాబుద్ధులకు మూలమైన సాధకపిత్తమునకు అవలంబకమగు కఫముయొక్క ఉద్రేకమువలన కలుగు ప్రతిరోధము తగ్గుటకు చేయవలసిన స్వేదకర్మగా నేర్పడి మేదాబుద్ధులధికమగును.

వ్రతములందు తేలికయగు (సులభముగా జీర్ణమగు) ఆహారముగాని ఉపవాసములుగాని చేయుట విధియగుటచేత తమోగుణ ప్రధానమగు శ్లేష్మదోషముపోయి శరీరమునకు చులకన, పనిచేయుటకు తగిన చురుకు కలుగును. వీనిలో తేలికగా జీర్ణమగు ఆహారమును స్వీకరించునప్పుడుగాని లంఘనమనదగు నుపవాసము జేయునపుడుగాని రజోగుణాధిక్యముగల వాతమొకప్పుడుద్రేకించి మనస్సును చెరుపకుండుటకై స్నిగ్ధమధురాహారములు, లఘ్వాశనములోగాని ఉపవాసానంతర పారణలోగాని తీసుకొనవలసినట్లు విధింపబడినది. మరియు వ్రతములలో పాయసము (అనగా క్షీరపక్వమగు పదార్థము) మొక్కలువచ్చిన పెసలు, శెనగలు మొదలైనవి భుజించుటవలన శీతవీర్యములై లఘువులుగా నుండు ఆ పదార్థముల వలన చిత్తముద్రేకింపక త్రిదోషసామ్య మేర్పడును.

ఏకాదశీ వ్రతము సామాన్యముగా ప్రతినెలలో రెండు పక్షముల యందును పక్షముయొక్క మూడవభాగ మారంభ

మున చేయవలసియుండును. అమావాస్య పూర్ణిమల యందు చంద్ర సూర్యులయొక్క కిరణప్రసారములలో నుండు వ్యత్యాసమునుబట్టి తరుచు మానసదోషములగు రజస్తమస్సుల కుద్రేకము కలుగుటచే వాతకఫములు కూడ వ్యత్యస్తములగును. కాబట్టి అట్టి దినములకు పూర్వము ఉపవాసాదులచేత శరీరమును శుద్ధపరచుకొనవలసి యుండును. అందులకే వ్రతమేర్పడినదని ప్రత్యక్షఫలమును గ్రహింపవలెను.

ధనుర్మాసమునందు ప్రత్యుషస్సునందే (బ్రాహ్మముహూర్తమునందే) నిద్రమేల్కొని స్నానాదికృత్యములను నిర్వర్తించుకొని ప్రాతఃకాలమునందే స్నిగ్ధములున్ను (నేతితో కలసినవి) మధుర, ఆమ్ల లవణ, రసప్రధానములును నగు నాహారములను భుజించునట్లు ఏర్పరచిన విధి ఆరోగ్యశాస్త్ర ప్రకారము హేమంతఋతు చర్య కెంతయో సరిపడి ఆరోగ్యకారణమై యున్నది.

సప్తవిధానుపపత్తులు

శ్రీ ఉ.వే. శ్రీమాన్ మొలుగు రామానుజాచార్యులుగారు,
ముగ్గళ్ళ అగ్రహారం.



ఈ సంసారమున ప్రతి ప్రాణియు రాత్రింబవలు దుఃఖము పోవుటకొరకు గాని సుఖము లభించుటకు గాని, కొన్ని కర్మల నాచరించుచుండును. కాని ఆకర్మలు ఆఫలమును సాధించలేకపోవుటయే గాక దుఃఖ సాధనములు మాత్ర మగుచున్నవి. లౌకిక పదార్థములవలన దుఃఖము నందుచు ఆ దుఃఖనివృత్తికై వాటినే ఉపాయముగ స్వీకరించుట విషముచే మూర్ఛ నొందినవాడు తెలివినొందుటకు మూర్ఛకు హేతువగు ఆ విషమునే సాధనముగ స్వీకరించుట వంటిది. కనుకనే లౌకిక కర్మలును, ఫలకామనగల వైదికకర్మలును, దుఃఖసాధనములును నశించునట్టి స్వర్గాది సాధనములు నగుటచే వానివలన దుఃఖనివృత్తి సంభవించదు. భక్తిరూప పరమాత్మ జ్ఞానము వలననే నది సంభవించును. ఇట్టి విజ్ఞానమునకు జీవస్వరూప జ్ఞానము హేతువని "అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వాధీరో హర్షశోకౌ జహాతి" ఇత్యాది శ్రుతులలో చెప్పబడినది. ఇట్టి జీవబ్రహ్మల విషయమై కొందరి అభిప్రాయ మీ దిగువ నుదహరింపబడుచున్నది.

సృష్టికి పూర్వకాలమున బ్రహ్మస్వరూప మొక్కటియే కలదు. ఈ బ్రహ్మస్వరూపము స్వయంప్రకాశము. దేహేన్ద్రియాది శూన్యము. నిర్గుణము. బ్రహ్మ వ్యతిరిక్తమంతయు అసత్యము. బ్రహ్మ మొక్కటియే సత్యము. సత్స్వరూపము అసత్స్వరూపము కూడ కానిదగు అనాది మాయవలన బ్రహ్మ మనేక రూపముల నందుచున్నది. బ్రహ్మాత్మైకత్వ జ్ఞానము వలన జీవునికి బంధనివృత్తి కలుగును. 'అవిద్యా' 'తమస్సు' మొదలగు శబ్దములు యీ మాయనే చెప్పుచున్నవి. స్వయంప్రకాశ రూపమగు బ్రహ్మ స్వరూపమును ఆచ్ఛాదించుటచే "ఆచ్ఛాదక" మనియు జగద్రూపమున పరిణమింపజేయుటచే "విక్షేపక" మనియు అవిద్య రెండు విధములుగా చెప్పబడుచున్నది. ఇది అద్వైత సిద్ధాంతము

ఇందు (1) ఆశ్రయానుపపత్తి, (2) తిరోధానానుపపత్తి, (3) స్వరూపా నుపపత్తి, (4) అనిర్వచనీయత్వా నుపపత్తి, (5) ప్రమాణానుపపత్తి, (6) నివర్తకానుపపత్తి, (7) నివృత్త్యనుపపత్తి అను సప్తవిధములగు అనుపపత్తులు కలవు.

ఆశ్రయానుపపత్తి.

అనంత భేదాస్పదమగు యీజగము అవిద్యా కల్పితము. మనకు కలుగుచున్న భేద భ్రమకు కారణము అవిద్యయే యనిగదా వారి యాశయము. ఈ యవిద్య జీవునాశ్రయించి భ్రమను కలుగజేయునా? బ్రహ్మము నాశ్రయించియా? జీవ భావము అవిద్యా కల్పితము. అనగా అవిద్యాశ్రయమగు బ్రహ్మమే జీవరూపమున పరిణమించును. గాన అవిద్య లేనిది జీవుడు లేడు. ఆధారము లేనిదే ఆధేయ ముండదు గాన జీవుడు లేనిచో జీవాశ్రితమగు అవిద్య యుండదు. గాన అన్యోన్యాశ్రయమనుదోషము సంభవించును. ఆయవిద్య బ్రహ్మాశ్రిత మనినచో అవిద్య అజ్ఞానరూప మైనది. బ్రహ్మ యన్ననో జ్ఞానస్వరూప మైనది. జ్ఞానాఽజ్ఞానములకు విరోధము సహజము. అట్టితరి నివర్తకమగు బ్రహ్మ స్వరూపమును నివర్త్యమగు అజ్ఞాన మెటు లాశ్రయించును? చీకటిని పోగొట్టునట్టి తేజమును చీకటి ఆశ్రయించునా? ఒక వేళ బ్రహ్మను అవిద్య ఆశ్రయించునని అంగీకరించినను అట్టి అవిద్యకు నివర్తక మేది? బ్రహ్మ స్వరూపమును అవిద్య ఆచ్ఛాదించినచో దానికి నివర్తకము బ్రహ్మము కానేరదు. ఐనచో నాచ్ఛాదించుటయే సంభవించదు. 'బ్రహ్మ జ్ఞానస్వరూపము' అనే జ్ఞానము నివర్తక మనినచో బ్రహ్మ జ్ఞానముకూడ బ్రహ్మస్వరూపమువలె స్వయంప్రకాశ మగుటచే బ్రహ్మ అవిద్యా నివర్తకము కానిచో యీ జ్ఞానము మాత్ర మెట్లు అవిద్యా నివర్తక మగును? బ్రహ్మ జ్ఞానవిషయమని అంగీకరించినచో 'ఏది జ్ఞానవిషయమో అది జ్ఞానరూపము కాదు' అని ద్వైతులచేతనే చెప్పబడుటచే బ్రహ్మ జ్ఞాన స్వరూపము కాకపోవలయును. కనుక జీవుడుగాని బ్రహ్మముగాని అవిద్యాశ్రయమన వీలు లేదు.

తిరోధానానుపపత్తి.

ప్రకాశైక స్వరూపమగు బ్రహ్మకు అవిద్యచే తిరోధానమును జెప్పుదురు. ప్రకాశ తిరోధాన మన— పుట్టబోవు ప్రకాశమును పుట్టకుండ చేయుట గాని, ఉన్న ప్రకాశమును నశింపచేయుట గాని యగును. ప్రకాశ రూపమగు బ్రహ్మ పుట్టుకలేని దగుటచే తిరోధానమనగా నాశమనియే చెప్పవలెను. బ్రహ్మస్వరూప నాశమును అద్వైతులుకూడ నంగీకరింపక పోవుటచే అవిద్యవలన బ్రహ్మస్వరూప తిరోధానమును జెప్పుట యుక్తము కాదు. జ్ఞానమునకు కర్మచే తిరోధానము నంగీకరించినను "సంకోచము, వికాసము" అను అవస్థాద్వయము నంగీకరించుటచే తిరోధానమన జ్ఞాన సంకోచము. ఆ సంకోచ నివృత్తియే జ్ఞానవికాసము. ఇదియే ప్రకాశమని చెప్పబడును. జ్ఞానమునకుగల యీ ప్రకాశ అనిత్యము. అయినను స్వప్రకాశన రూప ప్రసరణార్హ మగుటచే జ్ఞానము స్వప్రకాశమను ప్రవాద. అవస్థా ద్వయమునకే సంభవ వినాశములు గాన జ్ఞానముయొక్క నిత్యత్వమునకు భంగము లేదు. బ్రహ్మ స్వరూపాతిరిక్తమగు ప్రకాశ తిరోధాన రూపావస్థాద్వయము నంగీకరింపకపోవుటచే స్వరూప నాశనమే తిరోధానమని చెప్పవలసి యున్నది. బ్రహ్మ స్వరూప నాశనము అనభిమత మగుటచే బ్రహ్మస్వరూప తిరోధానము సంభవించదు.

స్వరూపానుపపత్తి.

అవిద్యా దోష సంబంధము వలన బ్రహ్మము బహురూప మగుచున్నదనిగదా వారి అభిప్రాయము. ఈదోషము యథార్థమా? కాదా? యథార్థ మనినచో బ్రహ్మాతిరిక్తమగు యథార్థ వస్తువు నొకదాని నంగీకరించుటచే అద్వైతమునకే హాని వాటిల్లును. అయథార్థ మనినచో మిథ్యారూపమగు అవిద్యారూపదోషము కల్పితమగుటచే కల్పనా హేతువగు మరియొక దోషము నంగీకరించవలెను. ఇట్లనవస్థ సంభవించును. గాన అవిద్యా స్వరూప మనుపపన్నము.

అనిర్వచనీయత్వానుపపత్తి.

అవిద్య సదసద్విలక్షణము. దీనినే "సదసద నిర్వచనీయ" మందురు. లోకమున ప్రతి వస్తువున్నూ ప్రతీతివలన సాధించ దగినది. ఘటాదులయందు 'సత్త'ను ప్రతీతియు కుందేటి కొమ్మునందు 'అసత్త'ను ప్రతీతియు కలదు. ఇట్టి ప్రతీతులయందు సత్పదార్థముగాని అసత్పదార్థము గాని విషయమగును. గాని సదసద్విలక్షణ మెట్లు విషయమగును?

అట్లైనచో అన్ని ప్రతీతుల యందును అన్నియు విషయము కావలసి వచ్చును గదా। అనగా ఘట ప్రతీతియందు పటము విషయము కావలసి వచ్చును. లోకమునగల పదార్థములు కొన్ని సద్రూపములున్ను, కొన్ని అసద్రూపములున్ను. గనుక ఏపదార్థమైనను సద్రూపమో అసద్రూపమో అగును, గాని సదసద్విలక్షణము కాదు. కావున సదసద నిర్వచనీయత అవిద్యకు సంభవించదు.



ఆళ్వారుల భక్తి

శ్రీ ఉ. వే. శ్రీమాన్ కొమాండూరి యిళైవిల్లి శ్రీనివాసరామానుజాచార్యులుగారు
బాపట్ల.

శ్లో॥ పత్యుశ్శ్రియః ప్రసాదేన, ప్రాప్తసార్వజ్ఞ సంపదం।
ప్రపన్న జన కూటస్థం, ప్రపద్యే శ్రీపరాంకుశమ్॥

తా. శ్రీరమారమణుని యనుగ్రహముచే పొందబడిన సర్వేశ్వరునియొక్క సర్వజ్ఞత్వ, సర్వ శక్తిత్వాది సకలైశ్వర్యములు కలవారును, ప్రపన్న జనులకు మూలపురుషులును నగు శ్రీపరాంకుశులను ఆశ్రయించుచున్నాను. వీరికి కలిగిన మాహాత్మ్యమంతయు శ్రీబృందావనమును "ఉత్పన్న నవ శష్పాఢ్యం" అనునట్లు కటాక్షించినటుల శ్రియఃపతి వీరిని కటాక్షించుటచే కలిగినదని 'ఈడు' అనబడు తిరువాయ్మొడి వ్యాఖ్యానమునందు చూడనగును. ఈ నమ్మాళ్వారులకు కల్గిన భగవత్ప్రేమను సాధనసప్తకముచేపుట్టిన భక్తియనియు కావుననే "ఒరునాయకమాయ్" మొదలగు తిరువాయ్మొడులయందు విషయాంతర వైతృష్ణ్యముతో కూడియు, శమ దమాదుల సంగముగా కలిగియుండు భక్తియని తెలియుచున్నది. కాన వీడుమిన్ ముత్తవుం అను తిరువాయ్మొడి వ్యాఖ్యానమగు ఈడునందు తిరువాయ్మొడిని ప్రపత్తి విషయముగా ఆళ్వందారు సాయించినట్లు తిరుమాలైయాండాన్ ప్రపత్తి పరముగనే దీనిని సాయించుచు వచ్చిరి. ఎంబెరుమానారులు కూడ ఈ విధముగనే సాయించుచుండిరి గాని శ్రీభాష్యమును రచించినపిదప మాత్రము దీనిని భక్తిపరముగనే సాయించుచుండిరి. ఇట్లే ఎంబార్లుకూడా సాయించిరి. దీనిని జూచి కొందరు వివేక, విమోకాది సాధన సప్తకముచే నిష్పన్నమగు భక్తియోగమే యిందు ప్రతిపాదింపబడినదని తలంచిరి. కాని తిరువాయ్మొడి అట్టి భక్తిని ప్రతిపాదించునది కాదు. "వణ్పుకళ్ నారణన్ తిణ్కళల్ సేరే" (విలక్షణమైన కళ్యాణ గుణములు కల తిరునారాయణునియొక్క ఆశ్రితులను విడువజాలని పాదములను చేరుము) అనియు "వీడు మిన్ముత్తవుం" (అన్నిటిని విడుడు) అను పదములచే "సర్వధర్మాన్ పరిత్యజ్య" అనియు "ఉమ్ముయిర్ వీడుడైయానిడై వీడుశెయ్మినే"(మీయాత్మలకు శరీరముగా గల శ్రీయఃపతియందు సమర్పింపుడు) అను శ్రీసూక్తిచే ఆర్థికముగ నేర్పడు పథమాంత యుష్మచ్ఛబ్దము మును "మామేకం శరణం వ్రజ" అను పదముల యర్థము మును సూచించుటచే చరమశ్లోకమునందు చెప్పబడిన ప్రపత్తియే యిందు బోధింపబడుచున్నది.

భక్తివిధాయక శాస్త్రముల యందంతటను సాధన భక్తి కర్మజ్ఞానముల సంగముగా కలదని చెప్పబడియున్నది. అట్టి కర్మజ్ఞానములు యీ నమ్మాళ్వారులకు లేవని తామే "ఇడకి లేన్, నోత్తనోంబిలేన్" మొదలగు తిరువాయి మొడులయందు సాయించిరి. కాని అట్టి కర్మజ్ఞానముల స్థానే భగ

దనుగ్రహమే కలిగియుండి దానిచే వీరికి భగవత్స్వరూప రూపగుణ విభూత్యనుభవములయందు రుచికల్గెను. ఆరుచినే భక్తియని వ్యవహరించిరి. దానికి పరవశులై వీరు ప్రపత్తిని జేసిరి. కావుననే శ్రీపిళ్ళై లోకాచార్యులవారు శ్రీవచన భూషణమునందు భక్తిపారవశ్యత్తాలే ప్రపన్నర్ ఆళ్వార్గళ్" అని యానతిచ్చిరి. భగవత్స్వరూపా ద్యనుభవ సహకారి యగు రుచియను భక్తినే సంసారి చేతనుల కుపదేశించిరి. ఇట్టి భక్తిచే కలుగునది ప్రపత్తిగాన కార్యకారణములకు నభేదోపచారముచే సాధ్యభక్తియని ప్రపత్తిని వ్యవహరించుచుండిరి.


ఉపాయ భక్తిః ప్రారబ్ధ వ్యతిరిక్తాఘనాశినీ।
సాధ్య భక్తిస్తు సాహన్త్రీ ప్రారబ్ధస్యాపి భూయసీ॥

అని ఉపాయ భక్తికంటె సాధ్యభక్తికి(ప్రపత్తికి) గొప్పతనము చెప్పబడెను. శ్రీభాష్యకారులును భక్తిపరమని సాయించుటయును సాధ్యభక్తిని మనస్సునందుంచికొనియే. ఏందులకన ప్రపత్తి వేద గోప్య రహస్య మగుటచే శీఘ్రముగ తత్ప్రకాశన మనుచితమని తలచి ఆస్తికాగ్రేసరులును పరాంకుశ పాద భక్తులును నగు శ్రీభాష్యకారులు ప్రపత్త్యపపర్యాయమగు సాధ్యభక్తిని చెప్పెడు భక్తిశబ్దముచే ప్రపత్తినికప్పిపుచ్చి సాయించిరి. తాము అనుష్ఠించునదొకటియు ఇతరులకు ఉపదేశించునది మరియొకటియు నైనచో మన పరాంకుశులు వంచకులలో చేరుదురు కదా।

నమ్మాళ్వారుల భక్తి వేదాంతములో చెప్పబడిన సాధన భక్తియే యైనచో అపశూద్రాధికరణ న్యాయమునకు విరోధము గల్గును. ఈ నమ్మాళ్వారులకు విదుర ధర్మవ్యాధులకు వలె జన్మాంతరమున లభింపబడిన జ్ఞానము నశించనందున ఆ సాధనభక్తి కలదన్నచో "మయర్వర మతినల మరుళినన్" అనునట్లు అజ్ఞానము నశించునటుల భక్తిరూపాపన్న జ్ఞానమును ప్రసాదించిరను భగవత్కటాక్ష ప్రభావమే సంకుచితమగును. ఇదియునుగాక పూర్వము ఎంబారును కొందరు "ఆళ్వార్లు ప్రపన్నులా? భక్తినిష్ఠులా?" యని ప్రశ్నించగా వారు "ఆళ్వారులు ప్రపన్నులు. భక్తి వీరికి దేహయాత్రా శేషము" అని సాయించిరట.

అపశూద్రాధికరణ న్యాయమనగా ఆయధికరణమందు శూద్రునకు బ్రహ్మ విద్యాధికారము లేదని నిష్కర్షింపబడెను. అట్టి శాస్త్ర నిర్ణీతాంశము వీరియందు విరోధించును గాన నమ్మాళ్వారులకు గల భక్తి భగవంతుని కటాక్షముచే లబ్ధమైన భగవత్స్వరూపాద్యనుభవము సాధనముగా గల "భగవద్విషయ రుచి" యనబడు భక్తియే యనియు దానిచే ఆళ్వారులు ప్రపత్తినే యనుష్ఠించిరనియు తెలుచున్నది. కావున ఆళ్వారులు ప్రపన్నులేయనియు సాధన భక్తి నిష్ఠులు కారనియు, వీరు భక్తులని చెప్పబడిన స్థలముల యందంతటను సాధ్యభక్తి నిష్ఠులని సమర్థించ వలయుననియు, సాధ్య భక్తియన ప్రపత్తియే యనియు అస్మదాచార్యోపదేశ లబ్ధాంశము.

శ్రీమతే రామానుజాయ నమః





శ్రీ యతిరాజసేవా మహిళా సమ్మేళనము

(శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యమున)

స్వస్తిశ్రీ సర్వధారినామ సంవత్సర చైత్రబహుళ౬ గురువారము (అనగా29-4-1948) మొదలు వరుసగా మూడుదినములు మద్రాసు నగరమున 48. గోవిందప్ప నాయకన్ వీధిలోని శ్రీ ఉప్పుటూరి ఆళ్వార్ శ్రేష్ఠిగారి రామానుజ కూటములో ముదునూరుపాడు అగ్రహారదారు లగు శ్రీమతి శ్రీమత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతక్రింద శ్రీ శ్రీ శ్రీ మీర్జాపురం రాణీగారిచే ప్రారంభింపబడి శ్రీ యతిరాజసేవా మహిళా సమ్మేళనము అతివైభవముగా జరుపబడెను.

అనేకమంది సుప్రసిద్ధ విదుషీమణులు ప్రతిదినము మధ్యాహ్నము గం 3-30 మొదలు గం 8-0 ల వరకు వేదాంత విషయముల నుపన్యసించిరి. వేలకొలది స్త్రీలు విచ్చేసి యిందు పాల్గొనిరి. ఉపన్యాసములు వినుటకు విచ్చేసిన నారీమణులందరుకు ఆహ్వానసంఘమువారు ప్రతి దినము చందన, తాంబూల, ఫల, పుష్పములచే బహూకరించిరి.

శ్రీమతి వరలక్ష్మమ్మగారు	ఆహ్వాన సంఘాధ్యక్షురాలు
శ్రీమతి పువ్వాడ మంగమ్మగారు	ఆహ్వాన సంఘోపాధ్యక్షురాలు
శ్రీమతి పోలేపల్లి శకుంతలమ్మగారు	ఆహ్వానసంఘ కార్యదర్శి
శ్రీమతి మట్టపల్లి చంద్రమ్మగారు	ఆహ్వానసంఘ సభ్యురాలు
శ్రీమతి మాదిరెడ్డి రుక్మిణమ్మగారు	,,
శ్రీమతి కూరపాటి శమంతకమణిగారు	,,
శ్రీమతి సూరాయమ్మగారు	,,

ఇంకను మరికొందరున్ను ఆహ్వానసంఘముగా నేర్పడి కార్యక్రమమునంతను కడునైపు

ప్రతిదినము సభాప్రారంభమున శ్రీమతి పువ్వాడ మంగమ్మగారు మొదలగువారిచే దైవప్రార్థన గావింపబడినపిమ్మట క్రమముగా భగవద్గీతలోని 9, 12, 15 అధ్యాయములు రోజున కొక్కటిచొప్పున అందరిచేతను ఏకకంఠముగా పారాయణ చేయబడెను. ప్రతిదినము సభావసానమందు శ్రీమతి పోలేపల్లి శకుంతలమ్మగారు వారిసంబంధులు మరికొందరితో కలసి వీణాది వాద్య పరికరములతో భగవద్భజన మొనర్చిరి.

● ఈసభలో యీక్రింది విదుషీ మణులచే యీక్రింది విధముగా నుపన్యసింపబడెను ●

*** మొదటి రోజున ***

శ్రీ పువ్వాడ మంగమ్మగారు	భగవత్ప్రార్థన
శ్రీ కె. వరలక్ష్మమ్మగారు	ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము
శ్రీ మీర్జాపురం రాణీగారు	సభాప్రారంభోప న్యాసము
శ్రీ శ్రీమత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు	అధ్యక్షోప న్యాసము
శ్రీ పండిత కృష్ణవేణమ్మగారు	ఆళ్వార్ అముదు
శ్రీ ఆసూరి రామానుజమ్మగారు	సప్తర్షి స్తోత్రము.

రెండవ రోజున

శ్రీ ముడుంబై రామానుజమ్మగారు	మధుర కవులు
శ్రీ విద్వాన్ కె. లక్ష్మీతాయారమ్మగారు	తిరుప్పాణి యాళ్వార్
శ్రీ ఎన్. కృష్ణవేణిగారు	కులశేఖ రాళ్వార్
శ్రీ అ. వెం. లక్ష్మీనరసమ్మగారు	శ్రీరామాయణ సారము
శ్రీ శాఠలూరిచూడి కొడుత్తమ్మగారు	భాగవత వైభవము
శ్రీ విల్లిభుత్తూరు చూడికొడుత్తమ్మగారు	తత్వత్రయము
శ్రీ కె. లక్ష్మమ్మగారు	భగవద్విషయము
శ్రీ మాదిరెడ్డి రుక్మిణమ్మగారు	గజేంద్ర మోక్షము.

మూడవ రోజున

శ్రీ కర్రా తాయారమ్మగారు	స్త్రీవిజ్ఞానము
శ్రీ మరంగంటి రంగనాయకమ్మగారు	ఆళ్వారుల తాయిమారవస్థ
శ్రీ పి. సి. పద్మావతమ్మగారు	తిరుమంగై యాళ్వార్
శ్రీ పత్తి యతిరాజమ్మగారు	ఆచార్య హృదయం
శ్రీ పువ్వాడ మంగమ్మగారు	ఆచార్య కృత్యాం
శ్రీ యమ్. రుక్మిణమ్మగారు	తిరుమాలై.

ఈవిషయములు శ్రోత్రపేయముగా నుపన్యసింప బడెను.

ఆహ్వాన సంఘమువారు ఉపన్యాసకులగు విదుషీమణులను నూతన వస్త్రమాలాలంకృతుల గావించి గౌరవించిరి.

ఈసంఘ కార్యక్రమము యికముందునుండియు ఈపట్టణమున అవిచ్ఛిన్నముగ సాగుటకు ఒకసంఘ మేర్పాటు చేయబడి అందిక్రిందివారితో నొక కార్యనిర్వాహకవర్గ మేర్పరచబడినది.

శ్రీ శ్రీమత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు		అధ్యక్షురాలు
శ్రీ మీర్జాపురం రాణీ	,,	గౌరవాధ్యక్షురాలు
శ్రీ పువ్వాడ మంగమ్మ	,,	ఉపాధ్యక్షురాలు
శ్రీ ఎ. లక్షలమ్మ	,,	కార్యదర్శి
శ్రీ మట్టపల్లి చంద్రమ్మ	,,	సహాయకార్యదర్శి-కోశాధికారిణి
శ్రీ చుండూరి అమ్మణమ్మ	,,	కార్యనిర్వాహక సభ్యురాలు
శ్రీ మట్టపల్లి యతిరాజనాథమ్మ	,,	కార్యనిర్వాహక సభ్యురాలు
శ్రీ మాదిరెడ్డి రుక్మిణమ్మ	,,	కార్యనిర్వాహక సభ్యురాలు
శ్రీ పోలేపల్లి శకుంతలమ్మ	,,	కార్యనిర్వాహక సభ్యురాలు

కార్యాలయం:— 33 రెడ్డిరామన్నవీధి, జి. టి. మద్రాసు I.

శ్రీ యతిరాజసేవా మహిళా సమావేశము

[శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యమున]

మద్రాసు.

★ ఉద్దేశ్యములు ★



1 శ్రీ విశిష్టాద్వైత సాంప్రదాయాభిమానులైన వారలందరను ఒకచోటజేర్చి ఈ సాంప్రదాయమునందు వారలకు ఇతోధికముగా ప్రోత్సాహ మొసంగుట.

2. ప్రజాసామాన్యమునందీ సాంప్రదాయాభిమానమును విరివిగా నభివృద్ధిపరచి ఆస్తికత— సమన్వయము— ఐకమత్యము— వీనిని పెంపొందించుట.

3. జిజ్ఞాసుల సంశయములను సాధ్యమైనంతవరకు నివారింప యత్నించుట.

4. ఈ సంప్రదాయాభిమానులందరు పరస్పర పరిచయము కలిగి ఆనందించుట.

5. ఈ సంప్రదాయాభివృద్ధికి ముఖ్యముగ వలయు స్థిరమైనట్టి ప్రచారకుల నేర్పరచుట, పాఠశాలల నేర్పరచుట, కాలక్షేప కూటముల నెలకొల్పుట, అనాథాశ్రమముల నిర్మించుట, ఆధ్యాత్మిక శాంతినికేతనముల నిర్మించుట, పత్రికలను పుస్తకములను ప్రచురించుట, సంప్రదాయ గ్రంథములలో పరీక్షల నేర్పరచి అందు బిరుదములు, ధృవపత్రములు బహుమతుల నిచ్చుట మున్నగు సర్వజనోపయుక్తములైన స్థిరమగు కార్యములను జరుపుటకై తగుప్రయత్నములను చేయుట.

6. ఈ సంప్రదాయ విషయపరిజ్ఞాతలను, పండితురాండ్రను సత్కరించి గౌరవించుట.

7. విశ్వ కల్యాణప్రదమైన శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతములను విరివిగప్రచారముచేయుట.

8. స్త్రీలయందు వేదాంత విజ్ఞానమును అనుష్ఠాన పర్యవసాయి యగునటుల విరివిగ ప్రచారము చేయుట మొదలైనవి.

శ్రీరస్తు











శ్రీ యతిరాజ సేవా
మహిళా సమ్మేళనము, మద్రాసు.

★ అభినందనము ★

★★★

శా. ఈదృక్ శ్రీమహిళామణీ సభలతా నెంతోమహాసక్తితో॥
ప్రాదుర్భూత మత ప్రచారకరుచిన్ ప్రారంభమున్ జేసి శ్రీ।
భూదేవమ్మసతీ మతల్లి విదుషీముఖ్యైక గేయాత్మల
క్ష్మీదివ్యత్కృపలుండుగాత నెపుడీ మీర్జాపురీ రాణికిన్ ॥

గీ. పరిష దధ్యక్షుపీఠ సౌభాగ్యలక్ష్మి
యనగ వెంచేసె భాగ్యలక్ష్మమ్మగారు।
భళిర! శ్రీభూకటాక్ష శోభావిశేష।
మబ్బె నీనాటిసభకు శ్లాఘ్యంబుగాదె॥

గీ. శారదా దేవి యిచట సాక్షాత్కరించె।
ననగ నరసమ్మగారు వేదాంత విషయ।
విదుషి నేడిట్టి సభల గల్పించుకొనుట।
మంచిసుకృతంబు సు మీది మహిళలార!!

గీ. ఇచట సభలకు చేయూత నిచ్చిమిగుల।
హర్షమొనగూర్చె మనకు చంద్రమ్మగారు।
స్ఫార వేదాంత మత సభాహారమునకు।
కొన్నిరత్నంబు లీరీతి గూర్పబడియె॥

గీ. స్వీయజీవిత మిట్లు రంగమ్మగారు।
ధారబోయుచు నుండె వేదాంత సభకు।
మహిళలీరీతి ముందు మేమనగవచ్చి।
సభలుజరుపుటె సంతోష జనకమగును॥

గీ. తత్వమాలింప వచ్చిన తల్లులార!
విద్యలన్నియు నేర్చిన విదుషులార!
స్వస్తియగుగాక మీకింక స్వామికరుణ!
నాయురారోగ్య భాగ్యంబు లందుడమ్మ॥—

మద్రాసు } ఇట్లు,
1—5—1948 } 'కవిరత్న' గుదిమెళ్ల రామానుజాచార్యులు, మాక్తిపల్లిఅగ్రహారం.



దివ్యప్రబంధములు

శ్రీమతి

నట్టుపల్లి చంద్రమ్మగారు. మదరాసు.



సామాన్యముగా సత్కవి ప్రణీతములగు గ్రంథములన్నియు ప్రబంధము లనబడును: అవి తరుచుగా పద్యములుగనే యుండును. అవి మిక్కిలి ఆదరించ దగినవ నుటలో సంశయములేదు. అట్లుండగా మన నాలాయిర ప్రబంధములు – కేవలప్రబంధ ములు మాత్రమేగాక దివ్యములుకూడ నగుచున్నవి. ఈ ప్రబంధములకీ దివ్యత్వ మెట్టిది ? అదివీటికెట్లు వచ్చినది ? అని మన మొకింత విమర్శింతము.

గ్రంథమునకు గౌరవము అందున్న విషయమును బట్టియు దానిని రచించిన కవిని బట్టియు వచ్చును. ఇది సర్వసాధారణము. ఇది గాక కొన్ని గ్రంథములకు సహ జముగు నొక విలక్షణగౌరవముండును. చూడుడు–

వేద వేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే।
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షాత్ రామాయణాత్మనా॥

అను నట్లు వేద వేద్యుడగు శ్రీమన్నారాయణుడు శ్రీరామచంద్రుడై యవ తరింప వేదముకూడా వాల్మీకి ముఖమునుండి శ్రీమద్రామాయణముగా నవతరించెనట. అది యునుగాక రామాయణాది కొన్ని ప్రబంధములు చతుర్ముఖుని ప్రేరణచే నవతరించి నవట. అది ఆ గ్రంథములకొక అసాధారణ గౌరవము. ఇంతకంటెను వెయ్యిముఖములు

గల సర్వేశ్వరుని ప్రేరణచే తద్భక్తముఖమునుండి వెలువడిన ప్రబంధములు నిజముగ దివ్య తమములనుట కేమి సంశయము ? అట్టివే మన ద్రావిడ ప్రబంధములు. దీని కొక ఐతి హ్యము గలదు. విన్నవింతును సావధానముగ వినుడు.

పూర్వ మొకప్పుడు పార్వతీ పరమేశ్వరుల వివాహమును విలకింప దేవత లందరును కైలాసగిరికే తెంచిరి. దక్షిణ దిక్కునలంకరించు అగస్త్యమహర్షియు నచట కువచ్చియుండెను. అంత నాకైలాసగిరి భారాతిశయమున సముద్రములో క్రుంగ నారం భించెను. అంత విశ్వకర్మ సూచనపై దేవతలందరును సమభారమునకై అగస్త్యుని దక్షిణ దిక్కునకేగ నియమించిరి. అతడది గ్రహించి విశ్వకర్మను శపించెను. అత డును అగస్త్యుని, ఆతని భాషయగు ద్రావిడమును, ఆతని దేశమును, అందలి మనుష్యు లను తీవ్రముగ శపించెను. ఆదోషమును పోగొట్టుకొను తలంపుతో నగస్త్యుడు తీవ్ర మగు తపస్సు నారంభించెను. భగవంతుడు ప్రత్యక్షమై విశ్వకర్మ శాపమునంతను పరి హరించెను. అంతియగాక అగస్త్యునకును, ఆతని దేశమునకును, ఆతనిభాషకును, లోకాతీతమగు గౌరవ ప్రతిష్ఠలు కలుగజేతుననియు వరమొసంగెను. అందు నిమిత్తమే శ్రియఃపతి 'సులభోఽహ్యుత్తరోత్తరః' యనబడు అర్చారూపముగ దక్షిణ దేశమున నవ తరించి నిత్యసూరి పరిషత్తులోచేరిన తన ఆయుధ ఆభరణాదులను లోకోజ్జీవనార్థము ఆళ్వా రులుగ నవతరింపజేసి వారిని నిమిత్తముగ జేసుకొని కేవల భగవద్విషయములు మాత్రమే నగు నాలుగువేల పాశురములుగల దివ్యప్రబంధములను తానే యవతరింపజేసి వాటి ననుసంధించి తన అర్చామూర్తుల నారాధించుట కంటె తనకు ప్రియతమ కైంకర్యము వేరొండు లేదనియు అట్లను సంధించువాడే తగిన మోక్షాధికారియనియు లోకమునకు సాటి ఆ వరమును సఫలపరచెను.

ఇట్లు భగవత్ప్రణీతమై భగవదేక విషయములైన రసవత్తరకావ్యములు గను కనే వాటికి దివ్యత్వతము వచ్చినది. నిమిత్త మాత్రులగు వ్యక్తులైనను లోకోత్తర మహత్తర పురుష పుంగవులగుటచేతను గూడ నీ ప్రబంధము లింతవన్నె కెక్కినవి.

——(:)——

ప్రశ్నోత్తరములు.

తిరువారాధన.



1 ప్ర. ప్రపన్నునకు తిరువారాధన యాచరించుట అవసరమా ?

ఉ. మానవ మాత్రులకెల్ల తిరువారాధన మాచరించుచుండుట ముఖ్యావసరమై యున్నది. తిరువారాధనము నాచరించనిచో మానవత్వ సిద్ధియే లేదు. అందును ప్రపన్నునకు అర్చావతారారాధనమే పరమ ప్రాప్యము. తిరువారాధనలేని భవనము వనమేయగును. తిరువారాధన చేయనిమానవుడు రాక్షసుడే యగును.

2 ప్ర. స్వామీ! తిరువారాధన చేయుటకు వర్ణాశ్రమ ధర్మములుగాని, వయోనియమములుగానికలవా ?

ఉ. పంచ సంస్కారపరులైన మానవ మాత్రులందరును వర్ణ, ఆశ్రమ, జాతి, లింగ, వయోభేదములు లేకుండగ భగవదారాధనను ప్రతినిత్యము తమతమ గృహములలో చేసుకొనవచ్చును.

3 ప్ర. పూజాగృహము, యింటికేవైపున నుండవలెను ?

ఉ. ఇంటికి వాయవ్యభాగమున నుండుట శ్రేయస్కరమని ఆగమములు చెప్పుచున్నవి.

4 ప్ర. తిరువారాధనలో యే యేవిగ్రహములు ముఖ్యముగా నుండవలెను ?

ఉ. మధ్యభాగమున నారాయణ ప్రతిమయు, దక్షిణ భాగమున శ్రీదేవి, ఎడమవైపున భూదేవి, నీళాదేవి, గోదాదేవియు ఎదురుగ నమ్మాళ్వారులు ఉడయవరులును, వాటికి క్రిందుగా స్వాచార్యతిరువడిఘళ్ళును తప్పక యుండవలయును.

5 ప్ర. శ్రీ భూదేవులు లేకయే స్వామిని పూజింపవచ్చునా ?

ఉ. శ్రీకృష్ణ విగ్రహమును తప్ప ఇతరమూర్తులను పిరాట్టిలేకుండా పూజించకూడదు.

6 ప్ర. గృహమునందుంచుకొను విగ్రహమెట్లుండవలెను ? ఎంత ప్రమాణము కలిగియుండవలెను ?

ఉ. శయనించియున్న మూర్తిగాని, మట్టితో చేయబడినమూర్తిగాని, గృహములో నారాధనకు యోగ్యముకాదు. మరియు యజమానుని జేనకంటె అధిక ప్రమాణముగల విగ్రహములను గృహముల యందుంచుట సాంప్రదాయ విరుద్ధము.

7 ప్ర. శిథిలమైన విగ్రహములు ఆరాధనకు పయోగించునా ?

ఉ. శిథిలమైనవియును, భిన్నములైనవియును, అవయవములు ప్రమాణాతీతమైనవియును, వికృతరూపములుగల మూర్తులును ఆరాధనకు పనికిరావు.

8 ప్ర. పురుషులుగాని, వితంతువులుగాని శిరస్స్నానము చేయకయే ఆరాధనను, వంటను చేయవచ్చునా ?

ఉ. పురుషులుగాని, పూర్వసువాసినులుగాని శిరస్స్నానము చేయకయే వంటగాని ఆరాధనగాని చేయరాదు. కాని సుమంగళీస్త్రీలు మాత్రము ఏకాదశి, అమావాస్య, తిరునక్షత్రములు, సంక్రమణశాంతి పర్వ దినములు, పైత్రుకదినములు మొదలగు వాటియందు తప్ప ఇతర నిత్యకృత్యములలో ముడివిప్పకొని దులిపి శిరస్సున పసుపునీళ్ళను చల్లుకొని కంఠస్నానముచేసి ఆరవైచిన మడిబట్టలను కట్టుకొని వంటను, ఆరాధనమును చేయవచ్చును. పైన తెలిపిన విశేషదినములలో మాత్రము సుమంగళి స్త్రీలు కూడ శిరస్స్నానమాచరించియే వంటగాని, ఆరాధనగాని చేయవలెను.

9 ప్ర. తడివస్త్రములను ధరించియు, ఏకవస్త్రముతోను ఆరాధన చేయవచ్చునా ?

ఉ. తడివస్త్రములను భగవదారాధనకుగాని మరియే ఇతర శుభకార్యములకుగాని ఉపయోగించరాదు. తడిపి ఆరవేసిన వస్త్రములనే ధరించవలెను. ఏకవస్త్రధారణము శిష్టాచార విరుద్ధము.

10 ప్ర. ఆరాధనను కూర్చుని చేయవలెనా ?

ఉ. కోవిలాళ్వారులకు (దేవుని పెట్టెకు) దక్షిణ భాగమున స్థిరాసనమునగాని, స్వస్తికాసనమునగాని కూర్చుని తిరువారాధన సమర్పించుట కొందరి యాచారము. ఆరగింపు, మంగళాశాసనము, మంత్రపుష్పము, శాత్తుముఱైమాత్రము నిలచియే చేయుట వీరి విధానము.

అన్ని ఉపచారములును మొదటినుండి చివరవరకును నిలబడియే చేయుట మరికొందరి యాచారము. తమతమ పూర్వాచార్యుల ననుసరించి ఎటులచేసినను తప్పులేదు.

కాని తలవిరియబోసికొని గాని, కాళ్ళు చాపిగాని, ఒక చేతిని నేలపై మోపిగాని చతికలబడి కూర్చునిగాని గొంతుక కూర్చునిగాని ఆరాధన చేయరాదు.

11 ప్ర. పురుషులు లేనిసమయమున స్త్రీలు ఆరాధన చేయవచ్చునా ? చేయవలసిన ఎట్లు చేయవలెను ?

ఉ. పురుషులారాధించు సాలగ్రామములను స్త్రీలు తాకరాదు. గాన వారు ఆరాధన చేయకూడదు. కాని సాలగ్రామాభిషేకము మాని మిగిలిన ఉపచారములను యథారీతిగా చేయుచుండుట ఆచారమై యున్నది.

12 ప్ర. చంటిబిడ్డలుగల స్త్రీలు వంటచేయవలసి వచ్చినచో ఎట్లుచేయవలెను ?

ఉ. వారు మడి గట్టుకొనినతరువాత తిరువారాధన పూర్తియగువరకు 5 సంవత్సరములు దాటినపిల్లలను తాకరాదు. ఇంతకులోపు వయస్సుగల పిల్లలను అత్యవసర పరిస్థితులలో మాత్రము తడిబట్టధరించి స్పృశించవచ్చును. పిమ్మట తిరిగి మడిబట్టను ధరించి వంటపనులనుగాని, ఆరాధనానుగాని చేయవచ్చును. గానిమలమూత్రాదుల స్పర్శకలిగినచో తిరిగి కంఠస్నాన మాచరింపవలెను.

13 ప్ర. ఆరాధనకై పుష్పములులేనిచో అక్షతల నుపయోగించవచ్చునా ?

ఉ. ఎట్టిపరిస్థితులలోను కూడ శ్రీ విష్ణువును అక్షతలతో పూజించరాదు.


శ్రీ రస్తు.



శ్రీమతేరామానుజాయనమః

భక్తి నివేదన.

పత్రికాప్రచారమునకు రు. 116-0-0 లు విరాళములు సమర్పించిన భక్తరాంద్రు.





శ్రీ మత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు.

ముదునూరుపాడు అగ్రహారీకులు,

శ్రీ వైష్ణవ పత్రికా సంస్థాపకులు,

మద్రాసులో 29-4-48 వ తేదీనుండి జరిగిన

శ్రీ యతిరాజసేవా మహిళా సమా

వేశమునకు అధ్యక్షపీఠము నలంకరించిరి.

శ్రీమతి మట్టపల్లి చంద్రమ్మగారు.

మద్రాసులో 29-4-48 తేదీ నుండి

జరిగిన శ్రీయతిరాజసేవా మహిళా

సమావేశమునకు ఆహ్వానసంఘ

సహాయ కార్యదర్శిని-కోశాధి

కారిణిగా పనిచేసిరి.

భక్తనివేదన పత్రికకు రు. 116-0-0 లు విరాళములు సమర్పించిన భక్తులు,



మాదిరెడ్డి విరూపాక్షరావు నాయుడుగారు బి. యస్. సి. మద్రాసు.





శ్రీమాన్ రామానుజకూటం రామానుజయ్యరుగారు. మదరాసు.

ఓం.



శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీ రామచంద్ర పరబ్రహ్మణే నమః.

అష్టోత్తరశత { శ్రీ సీతా కల్యాణ / శ్రీ రామ పట్టాభిషేక / శ్రీ రామ పారాయణ } శ్రీ రామక్రతువు

కార్యక్రమ వివరములు

29 మార్చి 1949 మంగళవారము

స్వస్తిశ్రీ సర్వధారినామ సంవత్సర ఫాల్గుణ బ॥ అమావాస్య (పంగుని 16 వ) మంగళవారం సాయంకాలం 6 గంటలకు కన్యాలగ్నమున ప్రారంభము. భగవత్ప్రార్థన, విష్వక్సేనారాధనము, ఋత్విగ్వరణము, దేవతాహ్వానము, దేవతాప్రార్థనము, మృత్సంగ్రహణము. అంకురార్పణము. పాలికాస్థాపనము. కుంభస్థాపనము వాస్తుపూజ. వాస్తుహోమము. బలిప్రదానం. ద్వాత్రింశత్కలశావాహనం.

నవగ్రహ క్షేత్రపాలక సర్వతోభద్రాదిమండలారాధనం.

దిక్పాలక పూజ, ధ్వజ, గరుడ ప్రతిష్ట, శ్రీరామయంత్ర స్థాపనం.

30 మార్చి 1949 బుధవారం.

ఉదయం 5-గం. లకు తిరువారాధనము (శ్రీరామానుజ కూటములో)

గం. 5-5 తిరుప్పళ్ళి సేవాకాలం గోష్ఠి. గం. 6-0 శ్రీరామానుజ కూటం నుండి తిరువీధి ఉత్సవము బయలుదేరును. 7-గం. లకు యాగశాలచేరి మహాశాంతి ఆరంభము. 7-30 గం. లకు కలశార్చన, యంత్రములకర్చన, చతుర్దశకలశతిరుమంజనం ధ్వజా,

రోహణము, రక్షాబంధనారాధనము క్రతుదీక్షితులకు రక్షాబంధనము. హారతి, మంత్ర పుష్పం శ్రీ కోశాది ఆరాధనము, శ్రీ కోశాది సమర్పణము.

గం. 9-30 శ్రీ రామ మంత్రాది జప ప్రారంభము.

108. శ్రీ రామాయణ పారాయణముల ప్రారంభము.

ఉభయ వేదాన్త, భారత, భాగవత, విష్ణుపురాణ, విరాటపర్వ శ్రీ విష్ణుసహస్ర నామ, రామాయణపారాయణముల ప్రారంభము. లక్షతులసి అర్చనప్రారంభము. హోమము. ఉపన్యాస మండపమున శ్రీ రామాయణోపన్యాస ప్రారంభము. ప్రతిదినము ఉదయం గం. 7-30 నుండి గం. 10-30 వరకు పండితులచే ఉపన్యాసములు జరుపబడుచుండును.

ప్రతినిత్యము జరుగు హోమ విషయములు.

ఉదయమున 7-30 గం. లకు ప్రారంభము. 10-30 గం. ల వరకు.

చతుర్వింశతినామ హోమము,	నారాయణాష్టాక్షరి హోమము,	సంగ్రహరామాయణ శ్లోక హోమము,
పురుష సూక్త హోమము,	నారాయణ గాయిత్రీ హోమము,	హనుమన్మంత్ర హోమము,
విష్ణుసూక్త హోమము,	శ్రీరామ షడక్షరి హోమము,	హనుమద్గాయత్రీ హోమము,
శ్రీ సూక్త హోమము,	శ్రీరామదశాక్షరి హోమము,	జపాదులు
గాయిత్రీ హోమము,	శ్రీరామ గాయత్రీ హోమము.	

సాయంకాలమున 5-30 గం. లకు ప్రారంభము. 8-30 గం. ల వరకు.

తిరిగి యాగారంభము,

పారమాత్మ్య హోమము,

తదంగవేద ప్రబంధ పారాయణ సేవాకాలములు,

పూర్ణాహుతి

నివేదనం చాత్తుముఱై

ఇవిగాక ఆయా రోజులలో జరుగు ప్రత్యేక విశేష హోమములు.

మొదటి రోజున :— 30–3–49 ఉదయం.	పుత్రకామేష్టి హోమము
రెండవ రోజున :— 31–3–49 ఉదయం.	శ్రీ సీతారామ కల్యాణ హోమము (శ్రీ సీతా కల్యాణము)
మూడవ రోజున :— 1–4–49 ఉదయం.	పాదుకా పట్టాభిషేక హోమము
నాలుగవ రోజున :— 2–4–49 ఉదయం.	చిత్తిప్రశ్న హోమము (జటాయు మోక్షము)
అయిదవ రోజున :— 3–4–49 ఉదయం.	సఖ్య హోమము (సుగ్రీవ సఖ్యము).
ఆరవ రోజున :— 4–4–49 ఉదయం.	పంచ సంస్కార హోమము సుదర్శన హోమము (అంగుళీ ప్రదానము)
ఏడవ రోజున :— 5–4–49 ఉదయం.	శరణాగతి హోమము (విభీషణ శరణాగతి)
ఎనిమిదవ రోజున :— 6–4–49 ఉదయం.	బ్రహ్మాస్త్ర హోమము
తొమ్మిదవ రోజున :— 7–4–49 ఉదయం.	కల్యాణ హోమము
పదవ రోజున :— 8–4–49 ఉదయం.	శ్రీరామ పట్టాభిషేక హోమము (శ్రీరామ పట్టాభిషేకము) శతకలశ తిరుమంజనము

పూర్ణాహుతి.

ప్రతినిత్యము జపించబడు మంత్రములు :—

శ్రీరామ షడక్షరి మంత్రము	ఆంజనేయ గాయత్రీ మంత్రము.	విష్ణు సహస్రనామ మంత్రము
శ్రీరామ దశాక్షరి మంత్రము.	నారాయణ అష్టాక్షరి మంత్రము.	శ్రీరామ సహస్రనామము
శ్రీరామ గాయత్రి మంత్రము.	నారాయణ గాయత్రీ మంత్రము.	శ్రీలక్ష్మీ సహస్రనామము
ఆంజనేయ మంత్రము.	గాయత్రీ మంత్రము.	శ్రీలక్ష్మీ అష్టోత్తరము.

– పండితుల ఉపన్యాసములు. –

ప్రతి దినము ఉపన్యాస మంటపమున ఉదయం గం 7-30 లు మొదలు గం 10-30 వరకు ఒక్కొక్క ఉపన్యాసము యించుమించు అరగంట కాలము చొప్పున॥ జరుగుచుండును.

విరోధి నామ సం॥ ర॥ చైత్ర శు ౧. 30-3-49 బుధవారము (మొదటిరోజు.)

కార్యదర్శినివేదిక.

అధ్యక్షులు .– శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ప్ర. భ. అణ్ణంగ రాచార్యులుగారు.

పుత్రకామేష్టి; పాయస విభాగము; శ్రీ రామజననము.

31-3-49 గురువారము. (రెండవ రోజు.)

అధ్యక్షులు .– శ్రీ. ఉ. వే. శ్రీమాన్. పండిత చక్రవర్తి శ్రీనివాస రంగాచార్యులుగారు. మద్రాసు.

అహల్యా– శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తి. ప. లక్ష్మీనరసింహా చార్యులుగారు; పెంటపాడు.

సీతాకల్యాణము– శ్రీ అధ్యక్షులవారు.

శ్రీరామావతారతత్వము– రావుబహద్దూర్. శ్రీ వేమూరి రంగనాథశ్రేష్ఠి గారు. మద్రాసు.

రామగుహ సమావేశము.

1-4-49 శుక్రవారము. (మూడవరోజు.)

అధ్యక్షులు. శ్రీ. ఉ. వే శ్రీమాన్ పండిత పురిసై కృష్ణమాచార్యులు గారు. మద్రాసు.

సభాప్రారంభకులు – శ్రీ. ఉ. వే. శ్రీమాన్ విద్వాన్ పైయూర్ శ్రీ. రంగాచార్యులు గారు. తిరువళ్ళూరు.

భరద్వాజాతిథ్యము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్ బెల్లపుకొండ రాఘవాచార్యులుగారు. గుంటూరు.

భరత భక్తి –మీమాంసా విశారద. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ వంగీపురం రంగనాథాచార్యులుగారు. మద్రాసు.

లంకాపురి [illegible] – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. టి. ఎ. వరదాచార్యులుగారు.
హనుమదాలింగనము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కో. కం. వెంకటేశ్వర్లుగారు. శ్రీరామతీర్థం.

5-4-49 మంగళవారం (ఏడవ రోజు.)

అధ్యక్షులు – ఉపన్యాసభూషణ, [illegible] శ్రీ. ఉ. వే. శ్రీమాన్. కో. కం. రంగాచార్యులుగారు. వరంగల్లు.

విభీషణ శరణాగతి – శ్రీ అధ్యక్షులు.
సేతు బంధనము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. కే. యు. వెంకటాచార్యులుగారు. [illegible].
సుగ్రీవభక్తి – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. ని. కం. గో. శ్రీ భాష్యకారాచార్యులుగారు.

6-4-49. బుధవారం. (ఎనిమిదవ రోజు.)

అధ్యక్షులు – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. ఆళ్వార్ తిరునగరి రామకృష్ణ అయ్యంగారు.
సభాప్రారంభకులు – ఆయుర్వేదాచార్య శ్రీ. ఉ. వే. శ్రీమాన్. తి. ప. [illegible] రామానుజస్వామిగారు.
అంగదరాయభారం – శ్రీ అధ్యక్షులు.
నాగపాశ విమోచనం. శ్రీ సభాప్రారంభకులు.
,, ,, శ్రీ. ఉ. వే. శ్రీమాన్ టి. శ్రీనివాస రాఘవాచార్యులుగారు,
ఇంద్రజిత్తు – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. న. చ. రంగాచార్యులుగారు ([illegible])
కుంభకర్ణుని మోక్షము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. కె. శఠగోపాచార్యులుగారు.
బ్రహ్మాస్త్రనిరసనము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. న. గోపాలకృష్ణమాచార్యులుగారు,

7-4-49. గురువారం (తొమ్మిదవ రోజు.)

అధ్యక్షులు – ఉపన్యాసభూషణ, విద్వాన్. శ్రీ. ఉ. వే. శ్రీమాన్, కాండ్యూరి రామానుజాచార్యులుగారు; మద్రాసు.
సభాప్రారంభకులు – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. కార్పంగాడు వెంకటాచార్యులుగారు. మద్రాసు.
సంజీవినీకైంకర్యము – శ్రీ సభాప్రారంభకులు.
లక్ష్మణ విజయము – శ్రీ అధ్యక్షులు,
రామానుజ[illegible]ము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. శ్రీ. తి. పు. వెంకటాచార్యులుగారు.
శ్రీరామ విజయము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. శ్రీ. తి. మా. సంపత్కుమారాచార్యులుగారు.
సీతాపాతివ్రత్యము – శ్రీ. ఉ. వే. శ్రీమాన్. అచ్చి వెంకట నరసింహాచార్యులుగారు.
ప్రతినిత్యము సభాంతమున 15 ని॥ కాలము శ్రీమాన్. కాండ్యూరి రామానుజాచార్యులు గారు ఉపన్యసింతురు.

విదుషీమణుల ఉపన్యాసములు.

ప్రతిదినము మధ్యాహ్నము గం 2-0 లు మొదలు గం 4-0 లవరకు ఉపన్యాస మండపమునందు శ్రీ యతిరాజ సేవామహిళాసంఘము విదుషీమణులచే ప్రత్యేకము స్త్రీలకు మాత్రమే ఈ క్రింది ఉపన్యాసములు గావింపబడును.

30-3-49 బుధవారం. (మొదటిరోజు)

పుత్రకామేష్టి - కౌసల్యాదేవి- శ్రీ. వ. చ. వేదం దేవతాయారమ్మగారు—
రాజమండ్రీ.

పాయసవిభాగము-

శ్రీరామజననం- శ్రీ. యమ్. రుక్మిణి అమ్మాళ్- మదరాసు-(అడ్వకేటు)

31-3-49 గురువారం. (రెండవరోజు)

సీతాకల్యాణం- శ్రీ. యమ్. ఏ. జానికమ్మాళ్- అడ్వకేటు. మద్రాసు.
పరశురామ గర్వభంగము- శ్రీ సందూరి ఆనందమ్మగారు. ఏలూరు.
రామగుహ సమావేశము. శ్రీ రాజ్యలక్ష్మమ్మ అమ్మాళ్- ప్రొఫెసర్. క్వీన్
మేరీస్ కాలేజీ, మద్రాసు.

1-4-49. శుక్రవారం. (మూడవరోజు)

భరద్వాజాతిథ్యం-శ్రీ పువ్వాడ మంగమ్మగారు.
పాదుకాపట్టాభిషేకం. శ్రీ కాండ్యూరి వెంకటమ్మగారు.
అత్రి ఆశ్రమ ప్రవేశము-

2.4.49 శనివారం (నాలుగవరోజు)

సీతావియోగము- శ్రీ ముదుంబై రామానుజమ్మగారు. శ్రీరామతీర్థం.
కబంధమోక్షము.

శబర్యారాధనము—శ్రీ మరంగంటి రంగనాయకమ్మగారు-కోరుకొండ.

3-4-49 ఆదివారం. (ఐదవ రోజు.)

అధ్యక్షురాలు – శ్రీమతి, రుక్మిణి లక్ష్మీపతిగారు ఎక్స్‌మినిష్టరు ఆఫ్ మద్రాసు.

హనుమత్ప్రభావము. శ్రీ. కర్రి లక్ష్మీనరసమ్మగారు. పుంజావలం.

సుగ్రీవపట్టాభిషేకం. —

సంపాతి శాపవిమోచనము, —

4-4-49. సోమవారం. (ఆరవరోజు.)

అంగుళీప్రదానము – శ్రీ పండిత. సు. కృష్ణవేణమ్మగారు. మద్రాసు.

చూడామణి సమర్పణము – శ్రీమతి [illegible] పద్మావతమ్మగారు. మద్రాసు.

హనుమదాలింగనము – —

5-4-49. మంగళ వారం. (ఏడవరోజు.)

విభీషణ శరణాగతి – శ్రీ. ఆ. పం. లక్ష్మీనరసమ్మగారు. నరసాపురం.

సేతుబంధనం – —

సుగ్రీవభక్తి – శ్రీమతి స్త్రీరమాల భాగ్యలక్ష్మమ్మగారు. మద్రాసు.

6-4-49. బుధవారం. (ఎనిమిదవరోజు)

అంగద రాయబారము – శ్రీ. నండూరి ఆనందమ్మగారు. ఏలూరు.

నాగపాశవిమోచనము. —

బ్రహ్మాస్త్ర నిరసనము. —

7-4-49. గురువారం (తొమ్మిదవరోజు.)

లక్ష్మణ విజయము – శ్రీ. శా. చూడికుస్తామ్మగారు. గుడివాడ.

రావణమోక్షము – —

సీతాపాతివ్రత్యం – శ్రీ. యం. ఎ. కృష్ణస్వామి – అడ్వకేటు. మద్రాసు.

8-4-49. శుక్రవారం. (పదియవ రోజు.)

శ్రీరామ పట్టాభిషేకం – —

రామరాజ్య ఉపన్యాసములు.

ప్రతిదినము ఉపన్యాసమండపమున సాయంకాలము గం. 6 – 0 లు మొదలు గం. 8 – 0 లు వరకు ప్రముఖులచే శ్రీరామరాజ్యమునుగురించి ఉపన్యాసములు సాగింపబడుచుండును.

ప్రతిదినము అంతమందు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ప్ర. భ. అణ్ణంగరాచార్యులుగారు 45 నిమిషములు ఉపన్యసింతురు.

30–3–1949 బుధవారం – మొదటిరోజు.

కార్యదర్శిని వేదిక—

అధ్యక్షులు—శ్రీ. వి. వి. శ్రీనివాసఅయ్యంగారు — అడ్వకేటు.

ప్రారంభకులు—శ్రీ. గౌరవనీయులగు ప్రధానామాత్యులైన

శ్రీ ఒమండూరిరామస్వామి రెడ్డియార్ గారు.

ఉపన్యాసకులు— శ్రీ ఆ. చి. శ్రీ మన్నారాయణాచార్యగాలురు.

శ్రీ. వి. ప్రచారక సంఘకార్యదర్శి.

అగులిచ్చెయల్ మయం, — ఉపన్యాస విద్వాన్

కోయిల్ తిరువేంగడ రామానుజదాసుగారు,

31–3–1949 గురువారం – రెండవరో

అధ్యక్షులు—శ్రీబులుసు సాంబమూర్తిగారు.

ఉపన్యాసకులు—శ్రీ. పి. యతిరాజరామానుజ దాసుగారు.

శ్రీ పైసాని కృష్ణయ్యశ్రేష్ఠిగారు.

శ్రీ రామనాథశాస్త్రిగారు.

1-4-1949 శుక్రవారం, మూడవరోజు.

అధ్యక్షులు—శ్రీ, సి, నరసింహంగారు. కమీషనరు ఆఫ్ కార్పొరేషన్.

ప్రారంభకులు—శ్రీ సీతాగోవింద రత్నాకర, కే. రాజగోపాలరావుగారు, బి. ఎ.

ఉపన్యాసకులు—శ్రీ, జి. మణవాళ రామానుజదాసుగారు.

శ్రీ బ్రహ్మశ్రీ వాచస్పతి, కపిలవంగుడి సి. కేశవశాస్త్రి గారు,

2-4-49. శనివారం. నాలుగవరోజు.

అధ్యక్షులు - శ్రీ ఆనరబుల్ జస్టిస్ సి. హెచ్. రాఘవరావుగారు. హైకోర్టు జడ్జి.

ప్రారంభకులు - రావుబహదూర్ శ్రీ. వి. భాష్యం అయ్యంగారు. రిటైర్డు హైకోర్టు జడ్జి.

ఉపన్యాసకులు - శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రులుగారు.

,, శ్రీ సి. నరసింహాచార్యులుగారు, అడ్వకేటు.

3-4-49. ఆదివారము. ఐదవరోజు.

అధ్యక్షులు - శ్రీ డాక్టరు. కె. రంగాచార్యులుగారు. ఎమ్. బి. బి. ఎస్. హైదరాబాద్.

ఉపన్యాసకులు - శ్రీ. బి. ఆర్. పురుషోత్తమ నాయుడుగారు. టమిల్ ప్రొఫెసర్

మద్రాసు యూనివర్సిటీ.

,, శ్రీ. పి. ఆర్. వరదాచార్యులుగారు. మదరాసు.

4-4-49. సోమవారము. ఆరవరోజు.

అధ్యక్షులు — శ్రీ ఆనరబుల్ H. సీతారామ రెడ్డిగారు. మినిష్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్. మద్రాసు.

ప్రారంభకులు - శ్రీ. కె. వెంకటస్వామి నాయుడుగారు ఎమ్. ఎల్. సి.

ఉపన్యాసకులు - శ్రీ. కె. యం. సుబ్రహ్మణ్యంగారు కౌన్సిలర్. మద్రాసు.

,, ,, శ్రీ. యన్. వేణుగోపాల్ నాయగర్ గారు బి. ఎ. బి. యల్ అడ్వకేటు.

5-4-49. మంగళవారము. ఏడవరోజు.

అధ్యక్షులు-ఆనరబుల్ శ్రీ. యం. భక్తవత్సలంగారు. పబ్లిక్ వర్క్సుమినిష్టర్. మద్రాసు.

ప్రారంభకులు - శ్రీ. పి. కామేశ్వరరావుగారు ఎమ్. ఎ. ఎమ్. ఎల్. హిం. దే. బోర్డు కమీషనర్.
ఉపన్యాసకులు - శ్రీ. కృష్ణరావు నాయుడుగారు. మదరాసు.
శ్రీ. చంద్రశేఖరయ్యరుగారు. రిటైర్డు హైకోర్టు జడ్జి.
శ్రీ. కె. నరసింహాచారియర్ గారు.
శ్రీ యస్. బాలకృష్ణజోషి, బి. ఎ. బి. యల్ ప్రధానోపాధ్యాయులు. హిందూథియలాజికల్ హైస్కూలు—మద్రాసు.

6-4-1949 బుధవారం. ఎనిమిదవరోజు.

అధ్యక్షులు—జస్టిస్ శ్రీ. ఎ. విశ్వనాధ శాస్త్రి అవరగళ్
ప్రారంభలుకు— తిరుపుగళ్ మణి శ్రీ. టి. యం. కృష్ణస్వామి అయ్యర్—అడ్వకేటు-మదరాసు.
ఉపన్యాసకులు— శ్రీ పండితశాస్త్రిజీ (హిందీభాషలో)
,, శ్రీ ముడుంబై వరాహ నరసింహాచార్యులుగారు బి. ఎ. రాజమండ్రీ.
ప్రతిదినము వీరేగాక ఇంకను ఇతరులుకూడా మాట్లాడుదురు—

గానకైంకర్యములు.

ప్రతి దినము రాత్రి గం 9 మొదలు గం. 11-0 ల వరకు-ఈ క్రిందివిధముగా గానకైంకర్యములు జరుగును. పిమ్మట శ్రీరామ సంకీర్తనము భజనరూపముగా జరుగును.

30-3-49. బుధవారము. మొదటిరోజు.

శ్రీరామన్ కుట్టీగారు.	గాత్రము.
శ్రీచిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్ళైగారు.	ఫిడేలు.
శ్రీ గోవిందస్వామి నాయుడుగారు.	మృదంగము.
శ్రీ దొరై బాబు నాయుడుగారు.	కంజిర.

31-3-49. గురువారము. రెండవరోజు.

శ్రీ ఎస్. వి. పార్థసారథిగారు.	గాత్రము.
శ్రీ మద్రాసు బాలకృష్ణయ్యర్ గారు.	ఫిడేలు.
శ్రీ దొరై బాబు నాయుడుగారు.	మృదంగం.
శ్రీ నరసింహులు నాయుడుగారు.	కంజిర.

1-4-49. శుక్రవారము. మూడవరోజు.

శ్రీ వీణ సుబ్బన్న అండ్ పార్టీ. గాత్రము ఫిడేలు సహా

2-4-49. శనివారము. నాల్గవరోజు.

శ్రీ. యస్. వి. బాలసుబ్రహ్మణ్యం అయ్యరుగారు అండ్ పార్టీ ఫిడేలు.
శ్రీ. ఆర్. యస్. గోపాలకృష్ణగారు — ఫిడేలు.

3-4-49 ఆదివారము. ఐదవరోజు.

శ్రీ ఆర్. యస్. శ్రీనివాసన్ గారిబృందము.
శ్రీ ఆర్. యస్. గోపాలకృష్ణన్ గారు. — ఫిడేలు.

4-4-49. సోమవారము. ఆరవరోజు.

శ్రీ సంగీతాచార్య - స్వామి శ్రీవల్లభదాస్ మహారాజుగారు.

5-4-49. మంగళవారము. ఏడవరోజు.

శ్రీ గోపాలస్వామి శెట్టిగారు వారిపార్టీ.
శ్రీ పిచ్చుహరి సూర్యనారాయణగారు వారి బృందము. (బందరు -) నాగస్వరము.

6-4-49. బుధవారము. ఎనిమిదవరోజు.

శ్రీ సత్యనారాయణ అండ్ పార్టీ. (అత్తమూరు) నాగస్వరము.
శ్రీమాన్ కరి నారాయణాచార్య భాగవతార్ గారు. } హరికధా కాలక్షేపము.
(శ్రీ రామతీర్థం.)

— భజన —

ప్రతి దినము రాత్రి గం 11-0 లు మొదలు భజనచేయు భక్తబృందము.
శ్రీ అల్లూరి వెంకటాద్రి స్వామిగారు. శిష్యులు.
శ్రీ కట్టా రామదాసుగారి శిష్యులు.
శ్రీ సిద్ధాంతం సం॥ స్వామివారి శిష్యులు.
చాత్తాద శ్రీవైష్ణవ భక్తసభాధ్యక్షులు.
శ్రీ బి. తిరువెంగళత్తయ్యగారు. వారిబృందము.
శ్రీ గుజరాత్ భక్తబృందము.
శ్రీ విష్ణుచిత్త భక్తజన సభవారు.

★ ఆహ్వాన సంఘము ★

—: అధ్యక్షులు :—

శ్రీ యస్. గోవిందరాజులనాయుడు వైస్ ప్రిన్సిపాల్. లా కాలేజి; (ఆక్టింగు) వైస్ ఛాన్సిలర్ మద్రాసు విశ్వవిద్యాలయము.

కార్యదర్శులు-

శ్రీ మాదిరెడ్డి విరూపాక్షరావునాయుడు బి. యస్. సి.

శ్రీ సామిచెన్న కేశవులు శ్రేష్ఠి-కేశవరాం కంపెనీ

శ్రీ కరాలపాటి రాధాకృష్ణయ్య—

కోశాధికారులు.

శ్రీ మట్టపల్లి రంగనాథయ్య

శ్రీ యం. వి. నరసింహులునాయుడు

సభ్యులు.

శ్రీ మెసర్సు అమిన్‌చంద్ అండ్ కో.

శ్రీ కొత్తూరు అప్పయ్య శ్రేష్ఠి

శ్రీ ముడుంబై వెంకటరంగ అణహరాచార్యులు.

శ్రీ అల్లత్తూరు కణ్ణన్ శ్రేష్ఠి.

శ్రీ యం. ఎ. కృపమాచార్యులు.

శ్రీ కొత్తూరు గోవిందరాజులు శ్రేష్ఠి.

శ్రీ కె. యస్. చంపకేశ అయ్యంగారు.

శ్రీ ధరంసీ ఆనందజీ.

శ్రీ వి. దేవరాజులు శ్రేష్ఠి.

శ్రీ పసుమర్తి నరసింహులు శ్రేష్ఠి.

శ్రీ కొప్పరం సతేశం శ్రేష్ఠి.

శ్రీ ఆర్. వి. నారాయణస్వామి శ్రేష్ఠి.

శ్రీ నారాయణదాసు ధులియా.

శ్రీ ముక్కాల నమాళ్వారు శ్రేష్ఠి.

శ్రీ రావుబహద్దూర్, అల్లత్తూరు నాథముని శ్రేష్ఠి.

శ్రీ సి. నరసింహాచార్యులు. అడ్వకేటు.

శ్రీ గుంటూరు నరసింహరావు. యం. యల్. ఎ.

శ్రీ నర్బత్ శంకరభట్టు

శ్రీ ఊటుకూరి పిచ్చయ్య శ్రేష్ఠి.

శ్రీ రేపూరి పద్మనాభం శ్రేష్ఠి.

శ్రీ ఉమ్మిడి పాండురంగం శ్రేష్ఠి.

శ్రీ పి. యస్. భాష్యం శ్రేష్ఠి. (కౌన్సిలర్)

శ్రీ సాని యతిరాజసంపత్తు శ్రేష్ఠి.

శ్రీ కంకిపాటి రామానుజం శ్రేష్ఠి.

శ్రీ రావుబహదూర్ వేమూరిరంగనాథం శ్రేష్ఠి.

శ్రీ రామానుజకూటం రామానుజయ్య.

శ్రీ మందారం రంగనాథ శ్రేష్ఠి.

శ్రీ చెవుల రామానుజయ్య శ్రేష్ఠి.

శ్రీ సి. ఆర్. రాజగోపాలాచార్యులు.

శ్రీ సామిరాధాకృష్ణ శ్రేష్ఠి.

శ్రీ జె. రంగయ్య శ్రేష్ఠి.

శ్రీ పోలేపల్లిరామానుజయ్య . బి . ఎ.

శ్రీ జె. రంగమన్నారు శ్రేష్ఠి.

శ్రీ కొత్తూరు రంగనాయకుల శ్రేష్ఠి.

శ్రీ కొప్పరం రాజాబాదరు శ్రేష్ఠి.

శ్రీ పి. వి. రాధాకృష్ణ శ్రేష్ఠి.

శ్రీ పంచాంగం లక్ష్మీనరశింహాచార్యులు.

శ్రీ కె. వెంకట స్వామినాయుడు ఎం. ఎల్. సి. మద్రాసు కౌన్సిల్ ఉపాధ్యక్షులు.

శ్రీ కొప్పరం వీరరాఘవులు శ్రేష్ఠి.

శ్రీ యిస్సా వెంకటరామయ్య శ్రేష్ఠి.

శ్రీ పాతాళం వీరరాఘవులు శ్రేష్ఠి.

శ్రీ తాటికొండల వెంకటరాఘవులు శ్రేష్ఠి.

శ్రీ సత్రసాల వెంకటరంగం శ్రేష్ఠి.

శ్రీ సత్రసాల వెంకట్రాములు. కౌన్సిలర్

శ్రీ చిమటా శేషాచలం శ్రేష్ఠి.

శ్రీ ఉమ్మిడి శ్రీరాములు శ్రేష్ఠి.

శ్రీ కుంజేటి సుబ్బరాయులు శ్రేష్ఠి.

శ్రీ జలగం సుబ్రమణ్యంనాయుడు

శ్రీ గాదెళ్ళసంపతు శ్రేష్ఠి.

శ్రీ గొల్లపూడి సూర్యనారాయణ శ్రేష్ఠి.

శ్రీ చీకిరాల సుబ్రమణ్యం శ్రేష్ఠి.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక కేంద్రసంఘ కార్యదర్శులు:—

తే. కం. గోపాలాచార్యులు.

ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు.


శ్రీ మజీవి ప్రెస్ లిమిటెడ్, మదరాసు,

రిజిస్టరు. నెం. 5049. వేదాంత మాసపత్రిక.






ముద్రాపకులు; ప్రచురణకర్తలు. ఉ. వే. శ్రీమన్నారాయణాచార్యులు,
ముద్రణ శ్రీమాన్ ప్రెస్‌లో అర్తమూరు. (*Via*) ద్వారపూడి. తూర్పుగోదావరిజిల్లా.
లైటిలు శ్రమజీవి ప్రెస్ లిమిటెడ్, మదరాసు-1



శ్రీ





శ్రీరస్తు.





శ్రీమతే రామానుజాయనమః

సుభాషితములు.

1. ఎల్లవేళల భగవద్భాగవతాజ్ఞను శిరసావహించవలెను.

2. ఊర్ధ్వపుండ్రమును ధరించకయు (చక్రాంకితులైనచో గురుపరంపరతో మంత్రత్రయమును అనుసంధింపకయు) భుజింపరాదు.

3. ఊర్ధ్వపుండ్రాంకితులగు పెద్దలకు అన్నివేళల సాగిలి మ్రొక్కవలెను.

4. విష్ణుభక్తులను వంచింపక దూషింపక వారికి జేయగలిగినంత సహాయమును చేయుచుండవలెను.

5. వైష్ణవమత ప్రచారమునకు జేయగలిగినంత సహాయమును చేయుచుండవలెను.

6. ఏకాదశి యందు శక్తికొలది ఉపవాసమునుగాని అధమపక్షము ఏకభుక్తమునుగాని చేయవలెను.

7. పుణ్యదినముల యందైనను శుచిగా విష్ణ్వాలయముల కేగి స్వామిని సేవించవలెను.

8. దినమునకొక్క నిమిషమైనను శుచియై భగవద్ధ్యానమును తప్పక గావించవలెను.

9. భగవన్మందిరములుగాని భాగవత బృందములుగాని తటస్థించిన మ్రొక్కకయే ముందునకు సాగరాదు.

10. చేయరాని పనులను, ఆడరాని మాటలను, తినరాని వస్తువులను వర్జించుటకు ప్రయత్నించవలెను.

11. ఇంతవరకు చక్రాంకితులు కానిచో త్వరలో పంచసంస్కారపరులై తమవారలను కూడ [illegible] వారినిగా చేయ యత్నించవలెను.

12. తానున్న గ్రామములోగాని సమీపగ్రామములోగాని ఉన్నట్టి దివ్యదేశముల యందలి స్వామి యొక్కయు ఆళ్వారాదుల యొక్కయు ఉత్సవములలో యథాశక్తి పాల్గొనవలెను.



శ్రీమతే రామానుజాయ నమః

ఆహ్వాన పత్రిక.

ముక్తిపల్లి అగ్రహారం

—:o:—


స్వస్తిశ్రీ విరోధి నామ సం॥రం జ్యేష్ఠ శుద్ధ విదియా ఆదివారం (29 మే) మొదలు 3 దినములు ముక్తిపల్లి అగ్రహారమునందు పీఠికా పుర సంస్థాన పండితులుగాను వేదాంత పరీక్షాధికారులుగాను విరాజిల్లి అనేకమంది శిష్యకోటికి శ్రీ భాష్య భగవద్విషయాది కాలక్షేపముల సాయించి పరమపదము నలంకరించిన శ్రీశ్రీశ్రీ ఉ. వే. శ్రీమాన్ తిరుమల గుడిమెళ్ల వెంకట రంగాచార్య స్వామివారి తిరునక్షత్ర మహోత్సవసందర్భమున వారి పుత్రరత్నమగు శ్రీ ఉ. వే. శ్రీమాన్ తి. గు. అంతర్వేది నరసింహాచార్యుల గారిచే శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘం పండిత సభా సమావేశము జరుపబడును. ఎల్లరు విచ్చేసి యిందు పాల్గొన ప్రార్థన.

ముక్తిపల్లి అగ్రహారం.
కూచిపూడి పోష్టు,
రేపల్లె తాలూకా,
గుంటూరు జిల్లా.

ఇట్లు,

ఆహ్వాన సంఘము.

శ్రీ





రామ క్రతు చరితం

శ్రీముద్రిత మద్రపురే క్షేమద్రుమ రామభద్ర సామ్రాజ్యే ।
క్రతురతులాహ్లాదకరః కృతిభిః క్రియతేచ రామమతిభిశ్చ ॥ 1 ॥

ఉన్నతజనచెన్నపురే సన్నుత రఘువంశ రామసామ్రాజ్యే ।
సంపన్నః క్రతురతులో హ్యన్నయనానందదాయకో రేజే ॥ 2 ॥

కేశవశివతను భవనే దాశరథేః క్రతురయంచదృశ్యోఽభూత్ ।
అకృశాశః వస్త్రాదిది క్షేమాయాస్తాంచ సర్వదేవేషు ॥ 3 ॥

దుర్జనదురిత విరోధే ప్రథమేఽయనమాస పక్షదివసానాం ।
శివత్యాం బుధవారే క్రతురయమారభ్యతేచ బుధవర్యైః ॥ 4 ॥

సువిశిష్టాద్వైత సభా భువిశిష్టైరావృతా చ సంతుష్టైః ।
తత్రత్యప్రచారకాధ్యాపివిద్వద్విభవైః న దుష్టనిష్పాద్యా ॥ 5 ॥

రామానుజజయపిహితా క్షేమాయేయం సభాత్రచానీతా ।
తేషాం గోపాలార్యస్సాకం నారాయణార్యవర్యేణ ॥ 6 ॥

కేశవశివతమశాలా దాశరథేః క్రతువిశేష విధిలోలా ।
మణివిపణి హేమమాలా పరిమళమాలాభిరస్తి ఫలవిపులా ॥ 7 ॥

గోవిందరాజనామా నయశాలీ నాయకశ్చకనయదర్శీ ।
నందతిసర్వాధ్యక్షః రక్షార్యైచ క్రతోశ్చ పరిపూర్త్యై ॥ 8 ॥

ప్రవిన్యాససభాయాః నాథః శ్రీరంగనాథనామాస్తే ।
నరసింహనాయకోన్యః చిత్రశ్రీదర్శకోఽత్ర సన్నాత్మన్యః ॥ 9 ॥

ఆదాయవ్యయదర్శీ కార్య క్రమదర్శకోఽత్ర మఖదేశే ।
శ్రేష్ఠీ కేశవనామా రాధాకృష్ణోఽర్యవర్యోఽయం ॥ 10 ॥

రామాయణ పఠనార్థం నిష్కామాశ్రితబుధాశ్చ వసుముఖ్యాః ।
ప్రాచీనాచారపరాః నిస్సంకోచాః పఠన్తి దృఢనయనాః ॥ 11 ॥

అధ్వేతారా ద్వేద్వే యజుషి చ శుక్లే చ సామ్ని ఋచి వర్యాః ।
వినియోగమంత్రసూత్రప్రవణాస్సన్తి ప్రయోగపారీణాః ॥ 12 ॥

కేచిద్ఘనకంఠాస్స్యుః పజటాః కేచిత్ క్రమాంత విద్వాంసః ।
కేచిల్లాక్షణికావా కేచిత్తద్భాష్యతత్త్వవక్తారః ॥ 13 ॥

నానాభాష్య సుభాష్య శ్రీభాష్యాధ్యయన సాధువదనోన్యః ।
నానావిషయవిరక్తం భగవద్విషయంచ వక్తి శక్తోన్యః ॥ 14 ॥

భాగవతగీతాధ్యయనే షట్సంఖ్యాకాః ప్రభాన్తి చతురాస్తే ।
నానాపర్వవిభాగైః సర్వే సంపూరయన్తి పర్వాణి ॥ 15 ॥

నానావృత్తవిశేష శ్రీభాగవతాధ్యయనభూరిపారీణః 16 ॥

వైరాటాధ్యయనేన్యో నామ్నాం సాహస్రజాల పఠితాన్యః ।
సుందరకాండాధ్యయనే మందరవర్ఘుషతి పాఠకోప్యన్యః ॥ 17 ॥

ద్రవిడాధ్యయనే కేచిత్ నానాసూక్తభూరివచనాస్తే ।
బహవో మనుజప్తారః ధ్యాయంతోధ్యాయ బింబలగ్నాస్తే ॥ 18 ॥

రామాయణాదిసర్గం ప్రత్యహమాఖ్యాః పఠన్తి సర్వత్ర ।
తారకమంత్రప్రజ్ఞాః గాయత్ర్యాస్తత్సహస్ర మనుదివసం ॥ 19 ॥

నిత్యంసముపన్యాసాః సంశ్రావయన్తి దివాచరాత్రౌచ ।
సదసః సదసోధ్యక్షాః నియతోపన్యాసదక్షిణాస్సర్వే ॥ 20 ॥

రామాయణవిషయాంస్తే జాడ్యస్తే దక్షిణోపదాస్సర్వే ।
చరితేషు పూరయంతే వేదాంతార్థాన్ శ్రుతిస్మృతి ప్రజ్ఞాః ॥ 21 ॥

శ్రీరామక్రతుతత్త్వం పుత్రేష్టిం పాయసస్య దానంచ ।
శ్రీరామభద్రజననం కేచిద్బ్రువతే ప్రచారకాజ్ఞప్తాః ॥ 22 ॥

శ్రీరామభద్రజననం తిథితారాలగ్నతత్త్వసంకలనం ।
ఆశ్రితజనిమృతిమథనం స్వేచ్ఛాగ్రహయోగభోగసంసదనం ॥ 23 ॥

ఉపలాబలాత్వసుకథాం గనుపః ప్రణవస్య భేదనం బ్రూతే ।
పరిణయమవదత్కశ్చిత్ సీతాయా యోగః భూమిజాతాయాః ॥ 24 ॥

రాఘవసుగుణాన్ కశ్చిత్ దశరథసుతరామదాశసహయోగం ।
గుర్వాతిథ్యం కశ్చిత్ భక్తిం భరతస్య కశ్చిదాహైవ ॥ 25 ॥

శ్రీపాదుకాభిషేకం సత్రిప్రథమాత్రిణాచసహవాసం ।
సీతాపహారమన్యః కాబంధం మోక్షమాహ ధీమాన్యః ॥ 26 ॥

గృధ్రస్య మోక్షమన్యః శబరీఫలభక్షణంచ తన్మోక్షం ।
పావని రాఘవయోగం వాల్యాక్షేపం తదుత్తరం బ్రూతే ॥ 27 ॥

సుగళస్యాప్యభిషేకం సీతాయాః మార్గణంచ సంపాతిం ।
త్రిజటాస్వప్నంకశ్చిత్ శ్రీరామస్యాంగ సౌష్ఠవవక్తిం ॥ 28 ॥
రామాంగుళీయదానం చూడామణిదానమత్రథీర్గోన్యః ।
లంకాశుద్ధింబ్రూతే రామేణాలింగనంచ దూతస్య ॥ 29 ॥
శరణాగతిమథకశ్చిత్ సేతోర్బంధించ కశ్చిదాచార్యః ।
అహిపాశమోచనంవా దేవేంద్రద్వేషిణంచ విధ్యస్త్రం ॥ 30 ॥
సుగ్రీవభక్తిమన్యో వాలిజడౌత్యంచ వక్తివాగ్మీచ ।
సంజీవినికాదానం లక్ష్మణవిజయంచ కశ్చిదాచార్యః ॥ 31 ॥
రామానుజవిభవంవా శ్రీరామస్యాబ్రవీచ్చ భువివిజయం ।
సీతాపాతివ్రత్యం కశ్చిద్బ్రూతేనినేని నేతత్వం ॥ 22 ॥
కేశవదేవాయతనే సారూప్యాకాంక్షిణశ్చసర్వేతే ।
పీతాంబరధర్తారః ఆసతే చక్రవర్తిసత్రత ॥ 33 ॥
కుశలవకుశలాగానే వశవక్త్రాదీనపీనసయనాంతాః ।
పటవోపటవః కేచిత్ పఠన సౌరిడాశ్చ గృహిణోన్యే ॥ 34 ॥
నియతాధీత గ్రంథ శ్లోకాధారాణ ప్రౌఢపండితః ఖ్యాతే ।
నానాభాషాభిజ్ఞః శ్రోతౄణాం శ్రుతిహితాయ తచ్చరితం ॥ 35 ॥
పతితుఃపతితుః పరతః పంచాంగం తాళవృంత ఫలవస్త్రైః ।
సుముదామృదందత్తే శ్రీచూర్ణంవాసనీచ ఫలపుష్పైః ॥ 36 ॥
అష్టాబ్రుత్విగ్వర్యాః ప్రజ్ఞావంతశ్చపారమాత్మీరయు ।
వైఖానససూత్రజ్ఞాః గుండేగుండేచ పండితా భాన్తి ॥ 37 ॥
కలశాలంకృతవేద్యః నానాతీర్థైశ్చభాంతికలశాశ్చ ।
ద్వారధ్వజవత్సంభైః కుంభైరన్యైశ్చధూపదీపాద్యైః ॥ 38 ॥
సఫలైరరంభాస్తంభైక్రముకైర్వాతోరణైశ్చపత్రైశ్చ ।
ఛత్రైశ్చామరయుగ్మైః పరిచారైర్బాంతివల్లిభీః ॥ 39 ॥
ప్రస్తుతమండితగుండం మండలమాసీచ్చపండితైగుణాంశం ।
ప్రాక్ర్స్వదారవపాత్రైః సమిధవ్యాజ్యాత్తకైశ్చ పావీధిః ॥ 40 ॥
శంక్వరణిభ్యాంశుచరౌ ధమనీకమనీయ రామసత్రేత్ర ।
నానామనుభిస్సవనం స్వాహాంతాజ్యైకభూరిధారాభిః ॥ 41 ॥
పంచభిరతులత్వగ్భి పల్లవగత్నైశ్చ మృత్తికాభిశ్చ ।
గంధైశ్చ పంచభిర్వాధాన్యైర్వస్త్రైశ్చకలశాస్తే ॥ 42 ॥

స్వాహాంతాజ్యసుధారాస్నహోమాలంవిరాజతే కుండం ।
అగ్నిః సంతాధీనః సమధనాన్నైర్జ్యైః విరాజతేక్షీనః ॥ 43 ॥

ఆతిథ్యంకలత్రత్యంభారద్వాజీయతో మహత్యం ।
చిత్రాన్నచోష్యలేహ్యైః పానీయైః పాయసైశ్చ భక్ష్యైశ్చ ॥ 44 ॥

సీతాపైకాచరితే సాకేతేరాఘవశ్చభువిచైకః ।
మద్రేనగరేతుతయోరుద్వాహే భాంతిచాత్రబహుజనకాః ॥ 45 ॥

కనకాభరణైః జనకాః ధనికాస్సత్యత్ర నామపత్నీకాః ।
దార్వ్యౌచపాదుకేద్వే భరతాయతు రాఘవేణదత్తేతే ॥ 46 ॥

అత్రత్యపాదుకానాం సౌవర్ణానాం బహూనిభాసస్తే ॥
సర్వేపిసిత్సవోస్మిన్ సర్వేసంపత్ప్రసిత్సవః పశ్చాత్ ।
ఉత్సాహోత్సవవిపులాః సత్సభ్యాస్తత్సభాసుభూరిభాస్వః ॥ 47 ॥

ఖిలబుద్గురుచిగచరిత్రః ఖలకృద్ధత్యాఘహారిగాత్రాఖ్యః ।
సకలాభిరామరామః సాక్షాత్సాక్షీచవీక్ష్యతేక్షిభ్యాం ॥ 48 ॥

ఉత్సవతుకోరామః సత్సవసేజాసకీచరాజేతే ।
బహ్వాభిషేకాన్ భూమాచోరీకుర్యాచ్చభూరికృపయైనాన్ ॥ 49 ॥

అత్తూర్గ్రామనివాసీనాత్త్యాగరాగచ్ఛరామకరుణాయై ।
రాగానురాగభోగః గాతేసీతాప్రియస్యసుప్రీత్యై ॥ 50 ॥

గాయత్రీప్రవణోభ్యః గాయత్రీసంఖ్యయామురభ్యస్తాః ।
ఉపరిచధనికారాయః గాయత్ర్యార్యస్తుపాదమనుస్పృశ్య ॥ 51 ॥

ఇత్థంనవదివసాన్తం ధీరోపన్యాసభాసురంకాన్తం ।
భూమావమోఘకృత్యం సత్యంమేఘాకృతిశ్చమేఘైస్స్యాత్ ॥ 52 ॥
విదుషీజనతాగాతేనిర్ద్వోషాప్రతాపమిళితానా ।
రసయారమయాచ సమాసీతాంగితాంచ భారతాధీతాం ॥ 53 ॥
యాత్రానుమహోత్సవోభూత్ వీథ్యాంవీథ్యాంచ మద్రనగరేస్మిన్ ।
సర్వేషామపిపదుషాముస్యేషాంగాన భజనసంపన్నః ॥ 54 ॥

దీక్షావన్తస్సన్తః సాధుప్రవచరన్తి సర్వహీధీషు ।
ఛత్రైశ్చామరయుగ్మైః వాద్యైర్వివిధోపచార సంపన్నాః ॥ 55 ॥

స్నాన్తిచసర్వేవిబుధాః అవభృథరీత్యైవ సాగరేతీర్థే ।
దీక్షాంత్యజన్తివిబుధాః రక్షాంకుర్యాచ్చ రాఘవస్సత్యం ॥ 56 ॥

రామానుజకవినేదం భాగద్వాజేన కీర్తితం పూర్త్యై
సత్యంచక్రకథుచరితం శ్రీమాన్ నారాయణస్తుసాత్వ్యస్తాం ॥ 57 ॥

THE ANTISEPTIC PRESS, MADRAS—P.I.C. NO. M.S. 106—2000—7-4-'49



అధునాతనాచారములు

★

వ్యాకరణ శిరోమణి

శ్రీ ఉ.వే. శ్రీమాన్ కద్రి రామానుజాచార్యులుగారు,

విజయనగరం.

ఈభరతఖండమునందు నివసించు మనము ధర్మార్థ కామమోక్షములు అను చతుర్విధపురుషార్థములను అంగీకరించి యున్నాము. ఇతర ఖండవాసులగు కొందరు అర్థకామములు రెండే పురుషార్థములందురు. కొందరు మోక్షము నంగీకరింతురుగాని యది మన మంగీకరించునట్టిదికాదు. ఇక ధర్మమనునది వారికి నీతి. అనగా కాలానుగుణముగా నెప్పటి కప్పుడు మారుచుండునది. మన ధర్మమట్టిదికాదు గదా! త్రికాలములయందును ఏకరీతిగా నుండునది మన ధర్మము. ఆధర్మములను వేదమువలన తెలుసుకొని స్మృతికర్తలు గ్రంథములుగా రచించియున్నారు. మనము ఆచరణచే ఆధర్మమును రక్షించి జగత్తును రక్షించవలసియున్నది. అవి మనచే నాచరింపబడునవి గాన ఆచారము లనబడుచున్నవి. అవి ఆయా వర్ణములకును, ఆశ్రమములకును వేరు వేరుగా నేర్పడి యున్నవి. భగవంతుని ఆనందపరచవలెనే గాని అంతకంటె మార్గాంతరములేదు. వర్ణాశ్రమాచారవంతులమై తదారాధన చేయవలసి యుండును. ఈవిషయమే,

"వర్ణాశ్రమాచారవతా పురుషేణ పరఃపుమాన్
విష్ణు రారాధ్యతే పన్థాః నాన్య స్తత్తోషకారకః"

అను శ్లోకమందు చెప్పబడుచున్నది.

అభ్యుదయ, మోక్షములకు సాధనమైనదే ధర్మము, అని వైశేషికులు చెప్పుచున్నారు. మోక్ష సాధనమగు ధర్మము ఇంద్రియములకు గోచరించునది కాకపోవుటచే నాధర్మజ్ఞానము శబ్దప్రమాణము మాత్రముచేతనే తెలియదగి యున్నది. శబ్దమనగా శ్రుతియును తన్మూలకమగు స్మృతియును. శ్రుతిస్మృతులకు విరోధము తటస్థించినప్పుడు స్మృతి కంటె శ్రుతియే ప్రబల ప్రమాణముగా పరిగణింపబడుచుండుటచే శ్రుతియే ధర్మనిర్ణయమునకు ముఖ్యప్రమాణము. పిమ్మట ఆయర్థమునకు విరుద్ధముకాని స్మృతి ప్రమాణము. సదాచారమును నిట్టిదియే.

ఆచారములేల ధర్మనిర్ణయ ప్రమాణము లగుచున్నవి?

ఏవిషయమందైనను ధర్మసందేహము కలిగినప్పుడు నిర్ణాయకములగు శ్రుతులుగాని, స్మృతులుగాని లభించనిచో శిష్టుల యాచారమే ఆవిషయమున ప్రమాణముగా పరిగ్రహించ తగినదనియు. శాస్త్ర మొకే యాచారమును రెండు విధములుగా బోధించునప్పుడును తనపూర్వుల యాచారము చొప్పున నడచుకొనవలెనసియు, నిర్ణయింపబడుటచే శిష్టాచారము ప్రమాణమైనది. అదియును అనిష్టమును తెచ్చిపెట్టునది కాకున్నంతవరకే ప్రమాణము. 'ధర్మజ్ఞసమయః ప్రమాణం' 'సమయశ్చాపి

సాధూనాం' ఇత్యాదులచే స్పష్టముగా సదాచార మునకు ప్రామాణ్య మొసంగబడుచున్నది.

ధర్మము పరివృత్తి సహముకాదు

అపౌరుషేయమగు వేదముచే బోధింపబడు ధర్మమును వేదమువలె నతీంద్రియమగుటచే దానిని బోధించుటకు అతీంద్రియార్థములను సాక్షాత్కరించు సమర్థులగు ఋషులే సమర్థులు. అట్టివా రెవరును ధర్మము మార్పుచెందుటకు అంగీకరించి యుండ లేదు. స్మృతులయందు పరస్పరవిరుద్ధముగ నుండు నట్లు కనపడు అంశములు, ప్రాయశ్చిత్తములు, వ్యవహారము, నీసికిసంబంధించినవిగాని, ధర్మమునకు సంబంధించినవి కావు. ధర్మశాస్త్రగ్రంథములయందు ప్రధానముగ ధర్మమును అప్రధానముగ వ్యవహారాదులనుగూడ బోధింపబడి యుండుట సకలానుభవవిషయము. కావున 'నానృతం వదేత్' 'నపరదారాన్గచ్ఛేత్' ఇత్యాది ధర్మముల కెప్పుడును నే యాచారమువలనను మార్పుండరాదు.

ఆచారమునకు ప్రామాణ్యము నంగీకరించినను యెయ్యది సదాచారమగునప్పుడే ధర్మప్రమాణమగు నను సంగతులు గౌతమధర్మసూత్రమునందు విశదీకరింపబడి యున్నవి. "దృష్టో ధర్మవ్యతిక్రమః సాహసంచమహతాం" అను సూత్రముచే ప్రజాపతియొక్క స్వదుహితృగమనము, పరశురాముని మాతృవధ యును జూపి 'ఇట్టి శిష్టాచారములు ప్రమాణము లగునా?' యని శంకించి వారుచెప్పినట్లు చేసినను చేసినట్లు చేయరాదని బుధులు చెప్పబడి యుండుటచే శిష్టాచారమైనను దురాచారము ప్రమాణముకాదని స్పష్టపరుచబడినది.

ఏకాలమునందైనను సౌఖ్యాపేక్షులును, స్వతంత్రులును ఆచారోల్లంఘన జేయుచుండుట సహజము. అందును పాశ్చాత్యనాగరికతా వ్యాప్తిగల ప్రస్తుత కాలమందును సదాచారములెన్నియో దురాచారములుగ పరిగణింపబడుచున్నవి. ఇట్టి యుపద్రవములను వారించుటకే పూర్వపురుషులు మన యాచారముల నన్నింటిని మతమునకు సంబంధించిన వాటినిగ జేసి బోధించుచుండిరి. ఇతరఖండవాసుల యాచారములన్నియు ప్రత్యక్షఫలములు గలవిగనుండి, అట్టి ప్రయోజన మగపడకుండినచో వాటి నాచరింపకుండుట మనము చూచుచున్నాము. అట్లుగాక ఆరోగ్యము, సముదాయోన్నతి, ముష్మిగుఫలములను మనమున నిడికొనియే మన యాచారములన్నియు కల్పింపబడినవై వాటి నతిక్రమించిన మహాపాపముగా పరిగణింపబడుచుండుటచే మన ఖండమున నింతవరకు ఆ యాచారములు అవిచ్ఛిన్నముగా సాగుచున్నవి. ఉదయము నిద్ర మేల్కాంచినది మొదలు రాత్రి నిద్రించువరకును శ్రుతిస్మృతులలో చెప్పబడిన ధర్మము లెట్లు దృష్టప్రయోజన భూయిష్ఠమై యున్నవో గాంచుడు.

మన శాస్త్రములు ప్రతివ్యక్తియు అరుణోదయకాలమున నిద్రనుండి మేల్కొనవలెనని బోధించుచున్నవి. పాశ్చాత్యులను ఆసమయమున జీవులకు కావలసిన ప్రాణవాయువు పరిశుభ్రమై యుండును గాన ఆసమయమున మేల్కొనుట ఆవశ్యకమని పరిశోధించి యీ నడుమనే ప్రకటించి యున్నారు.

ఇక దన్తధావనము - దన్తకాష్టములతోనే చేయుట ఆరోగ్యప్రదమనియు రోమకూర్చల (బ్రష్షుల) నుపయోగించుటవలన క్రిములుత్పన్నమై యాకూర్చల నాశ్రయించి యుండి మరల మరల దానినే ఉపయోగించుటవలన అనేకములగు దంత రోగములు పుట్టునని ఆ పాశ్చాత్యవైద్యులే వ్రాసి యున్నారు.

మరియు నిద్రించునపుడు ఉత్తరదిక్కున తల నుంచి నిద్రింపరాదని మన ప్రాచీనయాచారము. అదియు విజ్ఞానశాస్త్రరీతిగ సుసమంజసమని యీ నడుమ నొక వైజ్ఞానికుడు సహేతుకముగ నిరూపించి యున్నాడు.

ఇట్లెన్నియో ఉదాహరణములు జూడవచ్చును. కావున, ఓ! మహాశయులారా! ఈ విధముగ సత్తమోత్తమములనదగిన మన యాచారముల వీడి పాశ్చాత్య వ్యామోహమునబడి దురాచారముల నాచరించదగదని నా ప్రార్థన. మనకు పాశ్చాత్య విద్యాభ్యాసము జీవికార్థమై యనివార్యమగుటచే కొన్ని యాచారములను బలవంతముగ విడువవలసి వచ్చిన మాట నిజము. కాని నేటి పరిస్థితి మారినది. మనకు స్వపరిపాలన లభించినది. భారతీయ సాంప్రదాయజ్ఞులే నేటి మన పాలకులు. కావున నేడెట్టి నిర్బంధము లేకయే మన వేషభాషలను మనము స్వసాంప్రదాయానుగుణముగ మార్చుకొనవచ్చును. కావలసినది మనకట్టి దృఢేచ్ఛ మాత్రమే. మన స్వదేశీయ దుస్తులతో నేలపైననే కూర్చొని మన విద్యార్థులకు గురుకులము లందువలె పాఠముల జెప్పుకొనవచ్చునుగాదా! మనది చల్లిప్రదేశముకాదే మనకీజుత్తుక తిరింపులేల? కావున మనమందరమును బద్ధదీక్షులమై మన ప్రాచీన భారతీయ నాగరికత పునరుద్ధరింపబడునట్లును ఆయా వర్ణాశ్రమోచిత ఆచారములు ఆచరింపబడునట్లును ప్రచారముచే సాధించవలెను. అదియేమన విశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు ముఖ్యకర్తవ్యమని నా విన్నపము.

ఇంకొక చిన్న విన్నపముతో ముగింతును. మన యాచారములు లోపించుటకు సంస్కృతభాషా ప్రచార లోపమొక ముఖ్యకారణము. మన ధర్మము లన్నియు ఆ భాషయందే నిబంధించబడినవి. వాటిని తర్జుమాచేసిన గ్రంథముల మూలమున యదార్థము తెలియుట దుర్లభమైనది. దానిచేతనే మన సాంప్రదాయోన్నతి మాయమైనది. ప్రస్తుత విద్యావిధానమున ప్రతివ్యక్తికిని సంస్కృత భాషాభ్యాసమును విధింపబడినచో యీ యనర్థము తొలగును. కావున మన సంఘమువారు పరిపాలకుల నొత్తిడిచేసి సంస్కృతభాషయే రాష్ట్రభాషగా నుండునట్లు తీర్మానించవలెను. ఒక రాష్ట్రగవర్నరు, ఒక ప్రధాన ప్రాడ్వివాకులు, ఒక విశ్వవిద్యాలయాధ్యక్షులును నీనడుమ నిట్టి యుదారాశయములను ప్రకటించి యుండుటయు నీవిషయమున కొంత యాశను గల్పించుచున్నది. కావున నీవిషయమునను తీవ్ర ప్రచారమును మన సంఘము ఆచరింపదగునని విన్నవించి విరమించుచున్నాను.

మతత్రయ సారము



వ్యాకరణ శిరోమణి, అహోబిలమఠం కార్యకర్త.
శ్రీ ఉ. వే. శ్రీమాన్ చిలుకూరి మాడభూషి
వెంకట రాఘవాచార్యులుగారు.

శ్రీమన్నారాయణమూర్తి మహాప్రళయములో వట పత్రశాయియై జీవరాసులను తమో రూపముగా తనయందు లయింపజేసుకొని వారు శరీరములు లేక యుండుటను జూచి వారియందు దయకలిగి వారికి తత్తత్కర్మానుగుణముగా శరీరేంద్రియ సంబంధమును కలుగజేయుటకు సంకల్పించెను. ఆ జీవరాసులు హితాహితముల నెరింగి వర్తించుటకై అపౌరుషేయమైన వేదమును చతుర్ముఖ బ్రహ్మకుపదేశించి తద్వారా లోకమున ప్రవర్తింపజేసి ఆ శ్రుతియొక్క యాథార్థ్యమును జీవరాశులు తెలుసుకొనుటకై తద్వ్యాఖ్యాన రూపమైన ఇతిహాస పురాణములను తానే వ్యాసులై యవతరించి లోకమున ప్రవర్తింప జేసెను. జీవరాసులు చిదచిదీశ్వర తత్వములను సులభముగా తెలిసికొని మోక్షమును పొందుటకై 'అథాతో బ్రహ్మ జిజ్ఞాసా' యనెడు సూత్రము మొదలుకొని 'అనావృత్తిశ్శబ్దాత్' అనెడు సూత్రమువరకు 156 అధికరణముల, 545 బ్రహ్మ సూత్రముల రచించెను.

ఇందు శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతము ప్రమాణ వైలక్షణ్య, ప్రమేయవైలక్షణ్య,ప్రమాతృవైలక్షణ్యములతో కూడుకొనినదై ప్రత్యక్ష, అనుమాన, శబ్దప్రమాణములగలదై ప్రకాశించుచున్నది. ఈ సిద్ధాంత సిద్ధములైన అర్థములు తత్త్వము, హితము, పురుషార్థములని మూడు విధములు. ప్రమాణములచే నెరుంగదగిన తత్వములు = చిత్తు అచిత్తు ఈశ్వరుడు అని మూడు విధములు. అచేతనము=త్రిగుణము కాలము శుద్ధసత్త్వము అని మూడు విధములు. త్రిగుణము=ప్రకృతి, మహత్తు, అహంకారము, జ్ఞానేంద్రియములైదు, కర్మేంద్రియములైదు, మనస్సు, తన్మాత్రలైదు, ఆకాశాది భూతములైదు అని యిట్లు ప్రాకృత తత్త్వములు 24 విధములు. కాలము=ఘటిక, నాడి మొదలుగా 8 విధములు. శుద్ధసత్త్వము—ప్రాకృత తత్త్వములవలె 24 విధములని కొందరు, 16 విధములని కొందరు ఆచార్యులు అభిప్రాయ పడుచున్నారు. జీవాత్మలు=బద్ధులు, ముక్తులు, నిత్యులు అని మూడు విధములు. హితమనబడు ఐశ్వర్య, కైవల్య, మోక్ష రూపమైన పురుషార్థములకు సాధనము భక్తి ప్రపత్తులు. పురుషార్థము ప్రధాన ఫలమైన మోక్షము మాత్రమే. ఈ తత్వములలో పంచభూతములు, జీవాత్మ, కాలము ఇవి ప్రత్యక్షసిద్ధములు. తక్కినవి వేదైక వేద్యములు.

అద్వైత మతస్థులు తత్త్వత్రయము నంగీకరించి 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ' 'నేహ నానాస్తి కించన' ఇత్యాద్యభేదశ్రుతులను మాత్రమంగీకరించి శ్రుతి సిద్ధమైన జీవానేకత్వమును, తన్నిత్యత్వమును, జీవ పర భేదమునున్నూ ఘటకశ్రుతి సిద్ధమైన భగవత్సర్వ శరీరిత్వమును, కల్యాణ గుణాకరత్వమునున్నూ నిరాకరించుచున్నారు. ఈ మతములో బ్రహ్మ యొకటియే సత్యము, దీనికి అనాదికాలమునుండి మాయా సంబంధము కలదు. కంటిలోనున్న దోషముచేత త్రాడును చూచి ఇది సర్పమను భ్రమకలిగి ఎట్లు భయాదులు కలుగుచున్నవో అదేరీతిగ మాయా సంబంధమువలన బ్రహ్మచరాచర రూపముగ కన్పడుచున్నది. మాయకు స్వాధారభూతమైన బ్రహ్మస్వరూపమును కప్పిపుచ్చెడు శక్తి కలదు. అట్టి మాయచేత తిరోహితమైన బ్రహ్మరూపము ప్రకాశించుటలేదు. త్రాడును సర్పమనెడి భ్రాంతిచేత తెలుసుకొన్న పురుషుడు దగ్గరకుపోయి చూచుటచేతనో ఆప్తోపదేశము వల్లనో ఇది సర్పముకాదు త్రాడేయని తెలుసుకొని భయాది కార్యములను విడుచునట్లు ఆచార్యోపదేశము వలన శాస్త్రజ్ఞానమును సంపాదించి మాయా సంబంధమును బాపుకొని బ్రహ్మయందు తనకుగల ప్రపంచభ్రమను రూపుమాపి యదార్థమైన బ్రహ్మస్వరూపమును తెలుసుకొని బ్రహ్మతో నైక్యమును పొందుచున్నాడు. ఈ బ్రహ్మకు 'సత్, చిత్, ఆనందము' అని మూడు ఆకారములు కలవు. ఇట్టి బ్రహ్మస్వరూపమున గుణమొక్కటియు లేదు. గనుకనే బ్రహ్మ నిర్గుణమని చెప్పబడుచున్నది. కావుననే బ్రహ్మయందు స్వగతభేదము లేదందురు. బహ్మయందు సజాతీయ విజాతీయ భేదములును లేవు. ఈ ప్రపంచభ్రమకు అధిష్ఠానముగా ఒకవస్తువు నంగీకరించవలెను. అది సత్యము కాదన్నచో దానికి అధిష్ఠానాంతరమును ఒప్పుకొనవలయును. అదియు సత్యము కాదన్నచో ఆధారపరంపర నంగీకరింపవలసి వచ్చుటచే అనవస్థాదోషము సంభవించును. కనుక ప్రపంచభ్రమకు ఆధారమైన వస్తువు సత్యమని ఒప్పుకొనవలయును. అదియే బ్రహ్మయనబడును. ఈ ప్రపంచము సత్యముకాదు. ఏలయన సత్యవస్తువు ఏ కాలమునందును బాధింపబడరాదు. ప్రపంచము అసత్యమగు మాయ వలన పుట్టిన దగుటచే అసత్యమే యగును. సత్తు అనునది ప్రాతిభాసికము, వ్యావహారికము, పారమార్థికము అని మూడు విధములు. త్రాడునందు తోచుచున్న వస్తువు ప్రాతిభాసిక సత్తని చెప్పబడుచున్నది. బ్రహ్మస్వరూపము మాయా సంబంధముచేత తిరోహితమై అందు ఆకాశాది ప్రపంచభ్రమ కలుగుచున్నది. 'తత్త్వమస్యాది' వాక్యార్థజ్ఞానముచేత బ్రహ్మ సాక్షాత్కారము కలిగిన తర్వాత ఆకాశాది ప్రపంచము నశించుచున్నది. గనుక బహ్మ స్వరూపతత్త్వజ్ఞాన మాత్రముచేత నశించదగిన వస్తువు వ్యావహారిక సత్తని చెప్పబడుచున్నది. త్రికాలమునందు అనువృత్తమై ఏవస్తుజ్ఞానముచేతను నశించనిదే పరమార్థసత్తు. ఇదియే నిర్గుణ బహ్మయని చెప్పబడుచున్నది. మాయ సత్త్వరజస్తమోరూప గుణత్రయాత్మకమైనది. ఈ మాయకు అవిద్యయని కూడా ఒక యంశముకలదు. మాయ అధికమైన సత్త్వగుణముకలది. అవిద్య కొంచెమైన సత్త్వగుణముకలది. మాయలో ప్రతిఫలించు వస్తువు బ్రహ్మయనియు, అవిద్యాకార్యమగు అంతఃకరణమున ప్రతిఫలించు వస్తువు జీవుడనియు చెప్పబడుచున్నది. అధికసత్త్వము గల మాయా సంబంధముచే బ్రహ్మ సర్వజ్ఞము, సర్వశక్తి, సర్వఫలప్రదము, కల్యాణ గుణాకరమనియు చెప్పబడుచున్నది. అవిద్యాసంబంధముచే జీవుడు అల్పజ్ఞుడును, అల్పశక్తియు కలవాడగుచున్నాడు. ఇట్టి జీవుడు

ఈశ్వరుని ఉపాసించుటచేత చిత్తశుద్ధి కలిగి వేదాంత శ్రవణమునకు అధికారి యగుచున్నాడు. అంతట గురూపదేశముచేత 'తత్త్వమస్యాది' వాక్యార్థజ్ఞానమును దెలుసుకొని నిర్విశేషచిన్మాత్ర బ్రహ్మైక్యజ్ఞానము కలవాడై గురూపదిష్టార్థమును అనవరతమును అనుసంధించుట వలన బ్రహ్మ సాక్షాత్కారము కలవాడగుచున్నాడు. అప్పుడు సకల భ్రాంతియు నివృత్తమై తన్మూలమైన వాసనయు కొంతకాలమైన తరువాత తనంతటతానే నశించి పోవును. అంతవరకుండు స్థితికే జీవన్ముక్తియని పేరు. తరువాత ప్రారబ్ధకర్మావసానమున శరీరము నశించును. అంతట అవిద్యారూపమగు ఆవరణ నిశ్శేషముగా నశించును. గావున 'అఖండానంద బ్రహ్మస్వరూపా విర్భావమనేడు మోక్షము లభించును. ఇట్టి మోక్షమును పొందుటకు లోకాంతరములకు పోనక్కరలేదు. ఈ సిద్ధాంతములో జీవబ్రహ్మలకభేదము గనుక ఇది అద్వైతమతమని చెప్పబడుచున్నది. ఈ మత ప్రవర్తకులు శ్రీశంకరాచార్యులు.

—: శ్రీమన్మధ్వమతసారము :—

ఈ మతమున శ్రీమన్నారాయణమూర్తియే పరతత్త్వము. ఆయన సమస్త కల్యాణగుణ పరిపూర్ణుడు. వీరును తత్త్వత్రయము నంగీకరించినవారే. పరబ్రహ్మకు అప్రాకృతమైనశరీరము కలదు. ఈతని ఇంద్రియములు విషయగ్రహణ సమర్థములు. ఈయన భార్య లక్ష్మీదేవి. ఈమె సకల జీవులకంటెను ఉత్తమురాలు. సర్వవ్యాపిని. ఈమెకును జ్ఞానానందరూపమగు అప్రాకృత శరీరము కలదు. వీరుభయులును నిత్యముక్తులనబడుదురు. జీవులలో నిత్యముక్తులులేరు. చరాచరాత్మక ప్రపంచమంతయు సత్యమైనది. జీవులు పరమాత్మకంటె అత్యంతభిన్నులు. జీవులు స్త్రీలు, పురుషులను విభాగమును కలిగియున్నారు. పురుషజీవులు కర్మమూలమున స్త్రీ శరీరమును పొందినను మోక్షదశలో పురుషులుగనే యుండగలరు. స్త్రీజీవులు సంసారమోక్ష దశలలో స్త్రీ రూపముగనే యుందురు. ఈ జీవులందరును ముక్తియోగ్యులు నిత్యసంసారులు, తమోయోగ్యులు, అని మూడు విధములు. మొదటివారు దేవగణాది భేదములచే ఐదు విధములుగ నున్నారు. వీరు ముక్తిదశలో ఆ యా స్థానములను పొందగలరు. మనుష్యోత్తములలో తృణజీవులనియు, తద్భిన్నజీవులనియు రెండు రకములు కలరు. తృణజీవులు అపరోక్షజ్ఞానమును పొంది దేహావసానమున యిచ్చటనే మోక్షమును పొందుదురు. రెండవవారు బ్రహ్మనుపాసించి మోక్షసాధనానుష్ఠానముచేత మోక్షమునకు తగినవారై యుందురు. తమోయోగ్యులు, అసురులు, పిశాచములు మొదలగు రూపములను పొంది దురాచారసంపన్నులై నరకమునే పొందుచుందురు. నిత్యసంసారులు పుణ్యపాపములకు ఫలములనుగా స్వర్గనరకాదులకు పోవుచుందురు. జీవులు స్వతస్సిద్ధముగా జ్ఞానానందస్వరూపులు. అణుపరిమాణవంతులు. భగవచ్ఛేషభూతులు. మనుష్యులు, మనుష్యోత్తములు, గంధర్వులు ఈ రీతిగా బ్రహ్మవరకు జీవులలో తారతమ్యముగలదు. ఈ తారతమ్యము మోక్షానందమందును కలదు. ఇది యీ సిద్ధాంతమునకు ముఖ్యతమాంశము. భేదశ్రుతులను ప్రమాణముగాగొని జీవపరమాత్మలకు అత్యన్తభేదమును చెప్పుచున్నారు. మోక్షమనగా స్వరూపానందానుభవము. ఈ యనుభవము సంసారదశలో కర్మవలన కలిగిన శరీరసంబంధముచే ప్రతిషిద్ధమై తిరిగి భగవదనుగ్రహముచే ప్రతిబంధకము నివర్తించి ఆస్వరూపానందానుభవము మోక్షదశలో వైకుంఠలోకమున కలుగును. ఈ జీవులు మోక్షమున వారివారికి తగినట్లు సాలోక్య, సారూప్య, సామీప్య, సాయుజ్యములను పొందుదురు. 'తత్త్వమసి' యను వాక్యమునకు అభేద

మర్థముకాదు. ఒకరాజ్యమును జూపి ఇదియంతయు యీ రాజుదని చెప్పుటకు బదులుగా ఇదియంతయు రాజు అని సమానాధికరణముగా ప్రయోగించినట్లు నీవు ఆ బ్రహ్మకు అధీనుడవని చెప్పుటకు బదులుగా నీవు ఆ బ్రహ్మవే అనిచెప్పుటలో విరోధములేదు. అనేక శ్రుతి,స్మృతి సూత్రాది విరోధ పరిహారార్థమ యీ యర్థము నంగీకరించవలెను అని చెప్పుదురు ఈ మతప్రవర్తకులు ఆనందతీర్థాచార్యులువారు. వీరు రజతపీఠమనెడు ఉడిపిలో నవతరించిరి. ఈ సిద్ధాంతమునకు ద్వైతమని పేరు.

అర్చిరాది  మార్గము

శ్రీ ఉ.వే. శ్రీమాన్ బెల్లంకొండ రాఘవాచార్యులుగారు,
గుంటూరు.



శ్లో. దుర్లభో మానుషో దేహః దేహినాం క్షణభంగురః
తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠ ప్రియదర్శనమ్.

అన్నట్లు మనుష్యదేహము మిక్కిలి దుర్లభము. అది లభించినను చిరకాలము జీవించి యుండుట అంతకంటె దుర్లభము. అట్లు జీవించినను శ్రీవైకుంఠ నాథునియందు భక్తి కలిగి యుండుట చాల దుస్తరము. అది కల్గినను పరమభాగవతోత్తములే ప్రాప్య ప్రాపకభూతులనెడు చరమపర్వనిష్ఠులైన పరమ భాగవతులయందు ప్రాప్యప్రాపకత్వ ప్రతిపత్తి కలిగి యుండుటయే మిక్కిలి దుర్లభమని శాస్త్రములు ప్రతిపాదించుచున్నవి. కాబట్టి చేతనులందరును భగవద్భాగవతాచార్య పర్యంతమును పరమభక్తినిష్ఠులై యుండవలెను. ఇట్టి యధికారులు కర్మ, జ్ఞాన, భక్తియోగాది నిష్ఠులై శరణాగతికి సర్వేశ్వరుని యొక్క అపరావతారమైన ఆచార్యవిషయమున ప్రపత్తిచేసియున్న పరమైకాంతికి ఈశరీరావసానము నందే అర్చిరాదిగతి తప్పక కలుగునని శాస్త్రములు బోధించుచున్నవి.

అర్చిరాది గమనమనగా :—

శ్లో. సత్సంగా ద్భవనిస్పృహో గురుముఖాచ్ఛ్రీశం ప్రపద్యాత్మవాన్
ప్రారబ్ధం పరిభుజ్యకర్మశకలం ప్రక్షీణకర్మాన్తరః
న్యాసా దేవ నిరంకుశేశ్వరదయా నిర్లూన మాయాన్వయో
హార్దానుగ్రహ లబ్ధమధ్యధమని ద్వారా ద్బహిర్నిర్గతః.

అని సత్పురుష సహవాసమువలన సంసారము నందు నిస్పృహకలిగి ఆచార్యుల నాశ్రయించి వారిచే నుపదేశింపబడిన సర్వవేదసారమగు మహామంత్రముయొక్క అర్థపరిజ్ఞానముచే శ్రియఃపతియే పరమప్రాప్యమనెడు జ్ఞానముకలవాడై అర్థపంచ

ముల నెరింగి ఈ శరణాగతి ప్రభావముచే పూర్వో త్తరపాపములచే విడిపించబడి శరీరావసానపర్యంతము ప్రారబ్ధలేశమును మాత్ర మనుభవించుచు అవిద్యాదుల నశింపజేసుకొనును. ఈ చేతనుడు న్యాస (ప్రపత్తి) విద్యా నిష్ఠుడగుటచే సర్వేశ్వరు డీతని కొరకు యీవిభూతి మొదలు పరమపద పర్యంతము అర్చిరాది మార్గమునగల సకలలోకముల నలంకరింపజేయును. అంత హృదంతర్యామియగు సర్వేశ్వరుని అనుగ్రహముచేత 'సుషుమ్న' యను పేరుగల నాడి నుండి నిష్క్రమించును. అంత,

శ్లో. ముక్తోఽర్చి ర్దిన పూర్వపక్ష షడుదఙ్మాసాబ్దవాతాంశుమ
ద్గ్లౌర్విద్యుద్వరుణేన్ద్రధాతృమహిత స్సీమాన్త స్స్వాప్లుతః
శ్రీవైకుంఠముపేత్య నిత్య మజడం తస్మిన్ పరబ్రహ్మణ
స్సాయుజ్యం సమవాప్య నందతి సమం తేనైవ ధన్యఃపుమాన్.

అని యీశరీరమునుండి సర్వేశ్వరుడు తానే యీ ముక్తపురుషుని బయలుదేరదీసి సూక్ష్మశరీరముగల యీముక్తుని అర్చిస్సునందు ప్రవేశింపజేసి అర్చిల్లోకాధిపతుల సత్కారముల స్వీకరింపజేసి, పగటి లోకాధిపతులచేతను, శుక్లపక్ష లోకాధిపతులచేతను, ఉత్తరాయణ, సంవత్సర, వాయు, సూర్య, చంద్ర, విద్యుత్, వరుణ, ఇంద్ర, బ్రహ్మలోకాధిపతులచే సత్కరింపజేయుచు ఈ బ్రహ్మాండమును దాటి విరజానదియందు ప్రవేశపెట్టును. అంతట యీ సూక్ష్మశరీరమున్ను, వాసనారేణువులున్ను నశించును. అంతట అమానవకరస్పర్శ కలుగును. వెంటనే ఈ శుద్ధాత్మకు సర్వేశ్వరునితో సమానమగు ఆకారము సిద్ధించును. ఈతని శరీరమును దేహాలంకారనిపుణులగు అనేకాప్సరస్త్రీలు అలంకరింతురు. వారీ ముక్తపురుషుని తిల్యకాంతారమున ప్రవేశింపజేతురు. అప్పు డీతనికి సర్వగంధత్వ, సర్వరసత్వములు కల్గును. అచ్చట పరమపదనాథుని యాజ్ఞచే అనేక నిత్యసూరులతోకూడ గరుడాళ్వార్ దివ్యవిమానమును తెచ్చి యీముక్తపురుషునందు గూర్చుండబెట్టి పరమపదమున ప్రవేశబెట్టును. అచ్చట నిత్యసూరులు తమతమ వాకిండ్లయందు యీతనిని అర్ఘ్యపాద్యాదులతో నారాధింతురు. పిమ్మట తిరుమామణి మంటపమునకు చేర్చబడును. ఇట్లు పరమపదనాథుని సారూప్యమును పొందిన పిమ్మట యాతని సామీప్యమును పొందును. అటు పిమ్మట యాతని సాయుజ్యమును పొంది శయ్యారూపియగు శ్రీశేషులను త్రొక్కుచు వెళ్ళి శ్రీవైకుంఠనాథుని ఒడిలో కూర్చుండును. ఆత డీముక్తునికొరకు మిక్కిలి కృషిచేసి రప్పించుకొనెను. గాన ఆనందముతో నీతని గాఢాలింగనము చేసికొని 'కోఽసి' ఇత్యాది వాక్యములచే బహుప్రకారముల నూరడించి, ఇతడు కోరినప్రకారము నిత్యసూరుల గోష్ఠిలో ప్రవేశింపజేయును. ఇట్లు పరమపదమున నిత్యసూరులతోకూడ చేరి యావదాత్మభావిగ ఈబ్రహ్మానందమును అనుభవించును. ఇదియే యీచేతనునికి పరమపురుషార్థము. ఇట్టి యానందము న్యాసవిద్యానిష్ఠులగు పరమభాగవతోత్తములకు ఈశరీరావసానమున సర్వేశ్వరుడు తప్పక కృపచేయును. గనుక యీ యర్చిరాదిమార్గమును విశదముగ ప్రతిపాదించుచున్న ఛాందోగ్యోపనిషత్తు, 'శూళ్ విశుంపణిముగిల్' అను తిరువాయ్ మొళియు, పై శ్లోకద్వయము మొదలగునవి ముముక్షువులకు సదా అనుసంధేయములు.

ప్రణవ మాహాత్మ్యము

న్యాయమీమాంసా శిరోమణి

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ క. శఠకోపాచార్యులుగారు

తిరుపతి.

ఓమ్ కారము ప్రణవమని చెప్పబడుచున్నది. ప్ర=ప్రకర్షేణ=అధికముగా, నూయతే=స్తూయతే=స్వేష్టదేవః అనేన ఇతి స్తోత్రము చేయబడుచున్నాడు గాన ప్రణవము అని దీనికి వ్యుత్పత్తిని చూపెదరు. తమ ఇష్టదేవత దీనిచే స్తుతింపబడునని అర్థము.

ఈ ప్రణవ మాహాత్మ్యము తరచుగా అన్ని ఉపనిషత్తులయందును, తదుపబృంహణములగు ముఖ్యమైన స్మృతి పురాణాదులయందును, ప్రతిపాదింపబడియున్నది. అదియెట్లనగా:

సర్వే వేదా యత్పదమామనంతి। తపాంసి సర్వాణిచ యద్వదన్తి।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యంచరన్తి తత్తే పదం సంగ్రహేణ బ్రవీమి
ఓ మిత్యేతత్॥ [కఠ] ఇత్యాదులు

అనగా– సమస్తవేదములున్ను ఏ వస్తువును పరమ ప్రాప్యముగా నిర్దేశించుచున్నవో సర్వతపస్సులున్ను ఏవస్తువు కొరకై యాచరింపబడుచున్నవో, ఏప్రాప్యము కొరకు మహర్షులు బ్రహ్మచర్యాది వ్రతముల ననుష్ఠించుచున్నారో అది ఓమ్కారమే. అనగా తత్ప్రతిపాద్యమైన పరబ్రహ్మమే.



ఇట్లే 'సయద్యేకమాత్రమభిధ్యాయీత' ఇత్యాదులచే ప్రశ్నోపనిషత్తు నందును 'ఓమితి బ్రహ్మ' 'యద్వేదాదౌ స్వరః ప్రోక్త...', ఇత్యాదులచే తైత్తిరీయోపనిషత్తునందును 'ఓమ్కార ఏవేదం సర్వ' మ్మని ఛాందోగ్యోపనిషత్తునందును, 'య ఓంకారస్స ప్రణవః' ఇత్యాది అథర్వశిరోపనిషత్తునందును, తస్మాచ్ఛనిస్సృతాస్సర్వే ఇత్యాదులచే యోగయాజ్ఞవల్క్యస్మృతియందును, ఇంకను హరివంశము మొదలగు వాటియందును ప్రణవము సర్వపాపహరమనియు, పరమాత్మోపాసన సాధనమనియు, సర్వఫలప్రదమనియు, సర్వవేదమూలమనియు, సర్వమంత్ర శ్రేష్ఠమనియు, పరబ్రహ్మమగు శ్రీమన్నారాయణ వాచకమనియు, సుస్పష్టముగా నిరూపించబడినది.

— ప్రణవార్థము —

అశ్చ ఉశ్చమ్చ ఏషాంసమాహారః ఓమ్. అని అకార ఉకార మకారములయొక్క సమాహారమే ఓమ్కారము. బ్రహ్మ విష్ణు మహేశ్వరులను దేవతాత్రయము ప్రణవముచే చెప్పబడుచున్నారని కొన్ని పురాణములు నుడువుచున్నవి.

ఓమ్కారశ్చాథ శబ్దశ్చ ద్వావేతౌ బ్రహ్మణః పురా।
కంఠం భిత్త్వా వినిర్యాతౌ తస్మాన్మాంగళికా వుభౌ॥

అని మగ్ధబోధ టీకలో మంగళార్థకముగా యీ ప్రణవము నిర్దేశింపబడియున్నది.

విశిష్టాద్వైత సాంప్రదాయమున పూర్వాచార్యప్రముఖులగు శ్రీ భట్టరువారు 'అకారార్థో విష్ణుః—ప్రణవ ఇమమర్థం ప్రాదిశత్' అను అష్టశ్లోకీ మొదటి శ్లోకమున అకారము విష్ణువాచకమనియు, మకారము జీవవాచకమనియు, ఉకారము ఏవకారార్థకమై వారిద్దరియొక్క శేషశేషిభావ సంబంధమును తెలియపరచుచున్నదనియు ప్రతిపాదించుచున్నారు.

మరికొందరు మధ్యమాక్షరమగు ఉకారముచేత లక్ష్మి ప్రతిపాదింపబడుచున్నదనియు, ఆ లక్ష్మీనారాయణుల యొక్క శేషత్వము మకారవాచ్యమైన జీవునకు చెప్పబడుచున్నదనియు చెప్పెదరు.

సర్వశబ్దములకు మూలభూతమగు అకారము, సర్వవస్తువులకు మూలభూతమగు బ్రహ్మను కారణత్వాకారముతో చెప్పుచు కారణత్వమున్నచో తప్పకయుండునట్టి సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాది కల్యాణ గుణములనుకూడ ఆ బ్రహ్మయందు ప్రతిపాదించుచున్నదని 'అష్టాక్షరశరీరాంగ ప్రణవాద్యక్షరేణతు' ఇత్యాది వామనపురాణమునందును, 'క్లేశ కర్మవిపాకాశయైరపరామృష్టః పురుష విశేష ఈశ్వరః తస్యవాచకః ప్రణవః' అని పాతంజలయోగ సూత్రములోను విశదముగా ప్రతిపాదింపబడియున్నది. ఉకారము లక్ష్మీవాచకమని 'అకారేణోచ్యతే విష్ణుస్సర్వలోకేశ్వరోహరిః। ఉద్ధృతా విష్ణునా లక్ష్మీః ఉకారేణోచ్యతే తథా'। అని కఠశ్రుతియందును చెప్పబడియున్నది.

ఇరువదియైదవ తత్త్వమగు జీవుడు ఇరువదియైదవ వ్యంజనమగు మకారముచేత చెప్పబడుచున్నాడని ఆత్మాతు

సమకాలోజయం 'పంచవింశః ప్రకృతిః' అని తత్వసాగర సంహితలో నిరూపింపబడియున్నది.

— ప్రణవ వినియోగ ప్రకారము —

ఈ మహా మంత్రమునకు శ్రుతి స్మృత్యాదులచే బహు ప్రకారముగ వినియోగము ప్రదర్శింపబడియున్నది. అందు కొన్నిటినిచ్చట నుదహరింతును.

1. వేదారంభావసానములలో యీప్రణవము తప్పక ఉచ్చరింపబడవలయుననియు, అట్లు చేయనిచో మహాహాని కలుగుననియు మనుస్మృతిలో చెప్పబడుచున్నది.
2. దీనిని మంగళార్థమునకూడా నుపయోగించుట శిష్టాచారము కలదు.
3. సమస్త యజ్ఞదానతపః ప్రభృతులు యీప్రణవోచ్చారణ పురస్సరముగనే నాచరించవలయుననియు, అట్లే బ్రహ్మవాదులనుష్ఠించుచున్నారనియు గీతలో చెప్పబడుచున్నది.
4. శ్రీవిశిష్టాద్వైతసాంప్రదాయమున మోక్షోపాయములగు భక్తిప్రపత్తులలో యీప్రణవమంత్రమునకు ఉపయోగముకలదని యీక్రింద కనుపరచబడిన ప్రమాణములచే నేర్పడుచున్నది.

'ఆత్మాన మరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిం।
ధ్యాననిర్మథనాభ్యాసాత్పశ్యేద్బ్రహ్మగ్నిగూఢవత్॥'
[ధ్యానబిందూపనిషత్]

ఇట్లే 'స్వదేహమరణిం కృత్వా' ఇత్యాదులచే శ్వేతాశ్వతరోపనిషత్తునందును, 'ఏతదాలంబనం శ్రేష్ఠ' మిత్యాది కఠోపనిషత్తునందునుకూడ భక్తియోగమున ప్రణవప్రాధాన్యము తెలుపబడినది.

'ప్రణవోధనుశ్శరో హ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే।
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్॥'
[ముండకోపనిషత్]


'ఓమిత్యాత్మానం యుంజీత' [తైత్తిరీయోపనిషత్] మొదలగు వచనములచే ప్రపత్తియందు ప్రణవోపయోగము తెలుపబడినది.

5. ఇదిగాక యోగులకు నుత్క్రమణకాలమున ప్రణవోచ్చారణ పురస్సరముగా భగవత్స్మరణమును విధించి తన్మూలముగా మోక్షప్రాప్తిని యీక్రింది వాక్యములు విధించుచున్నవి.

"అథ యత్రైతస్మాచ్ఛరీరా దుత్క్రామతి ఓమితి వాహోద్వామీయతే" [అనిఛాందోగ్యము]

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మామనుస్మరన్। యః ప్రయాతిత్యజన్ దేహం సయాతి పరమాంగతిమ్॥ అనిగీత.

ఇట్లు ప్రణవమాహాత్మ్యము తదర్థ తద్వినియోగములు సంగ్రహముగా ప్రతిపాదింప బడినవి.



శ్రీరామానుజ దర్శనము (వైదికము) ★

శిరోమణి-శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తిరుమల నల్లాన్ టి. రామకృష్ణఅయ్యంగారు
బి. టి. మద్రాసు.

శ్రీరామానుజ సిద్ధాంతమున ప్రత్యక్షము, అనుమానము, శబ్దములని మూడే ప్రమాణములంగీకరింపబడినవి. ఇంద్రియములకు గోచరించని వస్తువువిషయమై శబ్దమే మనకు ప్రమాణము. వేదము అపౌరుషేయమగుటచే భ్రమ ప్రమాదాది పౌరుషేయ ప్రబంధములకుండదగు దోషములు దానికి లేమింజేసి అది ప్రబల ప్రమాణమగుట నిర్వివాదము. అది ప్రమాణము కాదనువారు నశించుట నిశ్చయము, కొందరు ప్రమాణముగ నంగీకరించినను అల్పశ్రుతులై అపార్థముల కల్పించి తాము నశించుటయేగాక ఇతరులనుకూడ నశింపజేయుచున్నారు. పూజ్యులగు శ్రీభాష్యకారులు శ్రుతులయపార్థముల నిరసించి వేదమాతయొక్క అంతర్జ్వరమును నివారించుటకే మనపుణ్యావిశేషమున యీభూలోకములో నవతరించిరి. వీరు స్థాపించిన శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంతము నవవైదికత్వ మెట్లుసిద్ధించుచున్నదో నిరూపించుచున్నాము. సావధానముగ గ్రహింపుడు:-

— అద్వైతమతము —

'నేహ నానాస్తికించన' 'సర్వంఖల్విదం బ్రహ్మ' "ఐతదాత్మ్యమిదం సర్వ"మిత్యాది ప్రమాణ వాక్యముల పర్యాలోచనవలన సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేని శుద్ధబ్రహ్మమొక్కటియే పరమార్థమని తేలుచున్నది. ఘటము మృదాత్మకమునట్లే ప్రపంచము ఐతదాత్మ్యమని చెప్పబడుచున్నది. అంతియే. శుక్తియందురజతము, తాడునందుపాము అధ్యస్తమైనట్లే బ్రహ్మయందు ప్రపంచమధ్యస్తమగుచున్నది. జ్ఞాతృత్వ జ్ఞేయత్వాదులును భ్రమరూపములే. భ్రమ యథార్థజ్ఞానముచే నివర్తించును. 'తత్త్వమసి' యనెడు వాక్యమువలన సిద్ధించు అభేదజ్ఞానమే అట్టి యథార్థజ్ఞానము. అదియే మోక్షోపాయము. అజ్ఞానము వలన అధిష్ఠానమగు బ్రహ్మయొక్క సాక్షాత్కారము జనించును. శబ్దమువలన సాక్షాత్కారము జనించుట 'దశమస్త్వమసి' యనుచో అనుభవసిద్ధము. అట్టి అధిష్ఠాన సాక్షాత్కారమే మోక్షము. అప్పుడు భేదమంతయు నివర్తించును. అంతఃకరణావచ్ఛిన్న చైతన్య స్వరూపుడగు జీవుడు నిరవచ్ఛిన్నము నిర్విశేషమునగు బ్రహ్మమగును. ఇందులకు 'బ్రహ్మవేదబ్రహ్మైవభవతి' యనెడుశ్రుతివాక్యము ప్రమాణము. అంతటను వ్యాపించి బ్రహ్మయుండుటచేత వెళ్ళి పొందవలసిన ఒక ప్రదేశముండుట అసంభవమగుటచే ఇదియే ప్రమాణసిద్ధమగు సిద్ధాంతము.

శ్రీ విశిష్టాద్వైతమే వైదికము.

ఇందులకుభగవద్రామానుజార్యులిట్లు సెలవిచ్చుచున్నారు. 'సర్వంఖల్విదంబ్రహ్మ' యనెడు వాక్యములో అద్వైతము ప్రతిపాదింపబడుచున్నదన్నమాట సత్యమే. కాని ఆ యద్వైతమెట్టిదో విచారించవలెను. అచ్చట ప్రతిపాదింపబడునది మీరంగీకరించు శుద్ధాద్వైతము మాత్రము కాదు. ఇక విశిష్టాద్వైతమే ప్రతిపాదింపబడుచున్నది. ఈవాక్యమున 'తజ్జలాన్' అనుటచే బ్రహ్మస్వరూపమునకు ఉపాదానత్వమును, లయస్థానత్వమును చెప్పబడుచున్నవి. నిర్వికారమగు నిష్కృష్టబ్రహ్మ స్వరూపమునకిది యెట్లు పొసగును. కావున 'సర్వంఖల్విదంబ్రహ్మ' యనుచోట సర్వశబ్దమునకు కార్యావస్థలోనున్న చిదచిచ్ఛరీరక పరమాత్మ పరత్వమును, బ్రహ్మశబ్దమునకు కారణావస్థయందున్న చిదచిచ్ఛరీరక పరమాత్మ పరత్వమును అంగీకరించవలెను. ఇట్లు ఉభయావస్థలలోనున్న చిదచిద్విశిష్టబ్రహ్మకిచ్చట అద్వైతము చెప్పబడుచున్నది. మరియు ఈవాక్యమునకు 'ఐతదాత్మ్యమిదం సర్వం' అనెడు వాక్యముతో సమానార్థకత్వముకలదు. అందు శరీరప్రతి సంబంధియగు ఆత్మశబ్దముండుటచే సర్వమును బ్రహ్మకు శరీరమగుట స్పష్టముగా విధించబడుచునేయున్నది. ఇచ్చట 'సన్మూలా' అనెడు పూర్వవాక్యమున 'సర్వాః ప్రజాః' అని సర్వశబ్దము ప్రజలకు విశేషణమగుటచే ఐదాత్మ్య మనుచో సర్వశబ్దమున్ను సజీవజగత్పరమని చెప్పకతప్పదు. ఇట్లుసర్వమును పరమాత్మాత్మకమగుటకు కారణమేమనగా సదాయతనత్వమే సత్ప్రతిష్ఠితత్వమే యని చెప్పబడెను. 'సన్మూలాః' యనుటచే 'తజ్జలాన్' అనువాక్యమందలి 'తజ్జత్వ' మున్ను, 'సత్ప్రతిష్ఠా' అని తల్లత్వమును 'సదాయతనా' అని తదనత్వమున్ను చెప్పబడుచున్నవి' పరకాలసూరి యీయర్థమునే 'ఇన్దిరర్కుం పిరమర్కుం ముదల్వన్ తన్నై.........' మొదలైన గ్రంథముచే సాయించిరి. అందు 'ఇన్దిరర్కు...' అనుటచేత తజ్జత్వమును జెప్పి 'ఇరునిలం' అనుగ్రంథముచే సర్వం బ్రహ్మఅనిచెప్పబడుచున్నది, ఇక నేహనానాస్తీత్యాది వాక్యములు పరమాత్మాత్మకములుకాకుండా స్వతంత్రముగా ఏవస్తువగాని ఉండదని చెప్పుటకే బైలుదేరినవి. 'శారీరక మీమాంసా' యనెడు వ్యవహారముకూడా శరీరికి అద్వైతము చెప్పెడు విశిష్టాద్వైతులకే అనుకూలపడుచున్నది. ఏతావతా శ్రీ విశిష్టాద్వైతమే వేదప్రతిపాదితమని చెప్పబడినది.

మోక్ష విచారము.

అంతఃకరణావచ్ఛిన్న చైతన్య స్వరూపుడగు జీవుడు ముక్తియందు పరబ్రహ్మయే అగుచున్నాడనుట అసమంజసము. "నిత్యోనిత్యానాం" య ఆత్మనితిష్ఠన్, ఇత్యాది జీవబ్రహ్మలకు భేదమును బోధించు శ్రుతులకు విరోధము వాటిల్లును. ఇక 'బ్రహ్మైవభవతి' యనుచోట, విష్ణురేవ భూత్వా యనుచోట ఏవకారమునకు సాదృశ్యార్థమును చెప్పినట్లే 'బ్రహ్మసదృశుడగుచున్నాడు' అని అర్థమును చెప్పవలెనుకాని అభేదమును చెప్పరాదు. కావుననె నిరంజనః పరమం సామ్యముపైతి అనుశ్రుతియు, 'మమసాధర్మ్యమాగతాః' అను స్మృతియు సమన్వితములగుచున్నవి. సామ్యమనగా ఐక్యమే యన్నచో 'ఏకోఘటః' [ఒక కుండ] అనుటకు బదులుగా 'సమోఘటః' [సమమగు కుండ] అనుట ప్రసరము కావలసివచ్చును. 'స్వేనరూపేణాభి నిష్పద్యతే' అనుచోట తన అపహతపాప్మత్వాది

అష్టగుణావిర్భావమే చెప్పబడుచున్నది. 'శతంచైకాచ' యను శ్రుతిబలముచే దేశవిశేషమందే బ్రహ్మప్రాప్తియని తెలియ బడుచున్నది. అయినచో 'అత్ర బ్రహ్మ సమశ్నుతే' అను శ్రుతి కేమిగతి? యన్నచో నయ్యది భగవద్గుణానుసంధానానుభవమని చెప్పవలెను. నిరాటంకముగా తానొక నియమమును కల్పించి దానిని బట్టి క్రొత్త యర్థములను కల్పించుట టోపీకి తగినట్లు తలను చెక్కినట్లుండును. వాక్యార్థజ్ఞానము వలన సాక్షాత్కారము జనించుట యెచ్చటను గానము, 'దశమస్త్వమసి' యనుచో గాన్పించుచున్న దందురా యచ్చట 'త్వమర్థము' మాత్రమే కానిచో 'ధర్మవాన్ త్వమసి' [నీవు ధార్మికుడవు] అనినప్పుడు ధర్మముకూడా ప్రత్యక్షము కావలసియుండును.

విశిష్టాద్వైతమున విశిష్టపదముచే చిదచిద్విశిష్టుడగు నారాయణుడే చెప్పబడుచున్నాడు. ఎవరు విశిష్టాద్వైతము నంగీకరించి విశిష్టత్వము నారాయణున కంగీకరింతురో వారికి వైదికత్వమే లేదు 'వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః' యని సకలవేద ప్రతిపాద్యుడాతడేగదా! "బ్రహ్మశబ్దము సామాన్యవాచకమగుటచే సామాన్యమునకు విశేషమందు పర్యవసానముండవలెననెడు నియమమునుబట్టి విశేషమగు నారాయణునియందు పర్యవసించుచున్నది అని ఆచార్యులు సాధించిరి. 'ఋగ్వేదాదౌ' అనెడు వాక్యము అకారవాచ్యుడగు నారాయణునకే వేదప్రతిపాద్యత్వమును పారమ్యమును చెప్పుచున్నది. ఆశ్రుతి వాక్యమందలి 'స్వరః' శబ్దమునకు 'ప్రణవ' మర్థము. 'ప్రకృతి' యనగా 'కారణము'! కారణత్వమనగా సమస్త వేదములకును తాత్పర్యభూతమగు అర్థమును చెప్పుటయును, సమస్త శబ్దములకును కారణమగుటయును అంతియకాని ఉపాదానత్వము మాత్రముకాదు. ద్రవ్యముకాని శబ్దమున కది పొసగదు కదా! ప్రకృతి లీనత్వమనగా అకారత్వావస్థాపన్నత్వము. 'యఃపరః' అనగా ఎవడు ప్రధానప్రతిపాద్యుడో ఇచ్చట యచ్ఛబ్దముచే ప్రసిద్ధిప్రాచుర్యము సూచింపబడినది గాన అకారవాచ్యుడుగా ప్రమాణాంతరములయందు ప్రసిద్ధుడగు నారాయణుడే అనువదింపబడుచున్నాడు. ఆతని ననువదించి 'మహేశ్వరః' అని పరత్వము విధింపబడుచున్నది. మహేశ్వరుడనగా రుద్రుడని రూఢమైనను నారాయణునకు రుద్రత్వమును విధించుట అసంగతముగాన రూఢి క్షీణించును. యోగముకంటె రూఢి బలవత్తరము గాన మహేశ్వరునకు అకార వాచ్యత్వ మీశ్రుతిచే విధింపబడుచున్న దనరాదా అన్నచో, 'మహేశ్వరః సః' అని ఉద్దేశ్యవిధేయములకు వ్యత్యాస కలుగవలసి వచ్చును. కాబట్టి వేదాత్మకమగు ప్రణవమునకు కారణమైన వర్ణముచే చెప్పబడు నారాయణునకే 'మూలమూలినోరేకార్థత్వమను' నియమమునుబట్టి సకలవేద ప్రతిపాద్యత్వము నంగీకరించి తీరవలెను. గాన చిదచిద్విశిష్ట నారాయణాద్వైతమే వైదికమని సిద్ధాంతము.

ఉభయవేదాంతసమన్వయము

శ్రీ ఉ. వే. శ్రీమాన్ తి. అ. పురిశకృష్ణమాచార్యులుగారు,

—మద్రాసు—

శ్రీపరాంకుశ మునీంద్రులు సాధించిన తిరువాయ్ మొళి దివ్యప్రబంధము యొక్క ఆద్యదశకము శారీరక మీమాంసా భాష్యమందలి ఆద్యచతుస్సూత్ర్యర్థము ననుకరించుచున్నదనెడు అర్థమునుగూర్చి వివరింపబడుచున్నది.

చతుస్సూత్రియందు మొదటిదియగు జిజ్ఞాసాసూత్రమున, సాంగవేదాధ్యయనముచేసి పూర్వమీమాంస నధిగమించిన పురుషుడు, ఒకే అధికారికి ఒకేఫలము చిరకాలమనుభవింప బడవలెనని, ఒకే విధమగు కర్మ అనేక పర్యాయములు చేయవలెనని విధింపబడుటను, విలక్షణమగు అనేకఫలముల ననుభవించవలెనని కోరిక కలవానికి విలక్షణమగు అనేకకర్మలు విధింపబడుటను గాంచి, కర్మలవలన సిద్ధించు ఫలములు అల్పములు అస్థిరములు అని నిశ్చయించి ఆ కర్మలయందసహ్యము జనింపగా కర్మలు బ్రహ్మవిద్యకు ఉపకరించున వగుటచే వాటిని లెస్సగా ననుష్ఠించుటకు మాత్రము వాటి యదార్థస్వరూపమును

గుర్తెరిగి, సాంగాధ్యయనము గావించిన వాడగుటచే వేదాంతవాక్యములయందు విధింపబడిన బ్రహ్మోపాసన అనంతము, స్థిరమునగు ఫలము నొసంగునని ఆపాతముగా నెరింగి, బ్రహ్మస్వరూప, ఉపాసన, పరమపురుషార్థముల నిర్ధారణను గావించుకొనవలెనని శబ్దములకు పరినిష్పన్నముగు వస్తువును బోధించుటలో శక్తికలదని తెలిసిన వాడగుటచే వేదాంత వాక్యార్థనిర్ధారణకు గడంగి దానికి ఆరాదుపకారకమగు శారీరక మీమాంసా శాస్త్రమును ప్రారంభించుచున్నాడనియు స్వరూపమువలనను, గుణములవలనను నిరతిశయ బృహత్త్వమును, తన పాదారవిందముల నాశ్రయించిన వారి మోక్షదశలో జ్ఞానాదులను బృహత్పరిమాణవంతములుగా చేయుటయనెడు బృంహణత్వమును బ్రహ్మపదముచే చెప్పబడుటకు నిమిత్తములని తెలుసుకొని ఇట్లు చేతనాచేతన విలక్షణుడగు పరతత్త్వమైన శ్రియఃపతిని గూర్చినట్టి భక్త్యనుష్ఠాన పర్యవసాయియును జిజ్ఞాసాపదవాచ్యమును నగుజ్ఞానమే తాపత్రయములను బోగొట్టునది గాన అదియే సంసారులచే సంపాదించదగినదనియు ప్రతిపాదింపబడినది.

తిరువాయ్ మొళియందలి మొదటితిరువాయ్ మొళిలోని మొదటి పాశురమందును 'ఉయర్వఱ' అను ఖండముచే 'జ్యాయాన్ పృథివ్యాః, జ్యాయాన్ అంతరిక్షాత్' అనెడు శ్రుతిచే చెప్పబడిన, [ఇతరులయందలి అతిశయమునుపోగొట్టి పరమపురుషునియందలి యతిశయమును ప్రతిపాదించునట్టి] స్వరూపమునకు బృహత్త్వము నిరూపింప బడినది. ఇట్లే 'ఉయర్ నలముడైయవన్' అను ఖండచే గుణములవలన బృహత్త్వము చెప్పబడినది, 'మయర్వఱమదినల మరుళినన్' అను ఖండముచే చేతనుల గుణములకు బృహత్త్వమును కలిగించుట యనెడు బృంహణత్వము స్పష్టముగా ప్రతిపాదింప బడినది, 'అయర్వఱుమమరర్గళదిపతి' యనుఖండముచే శ్రియఃపతికి సర్వాధిక్యమును జెప్పి నాల్గవ పాదముచే తాపత్రయ నివృత్తికై సంసారులచే గావింపదగిన భక్తిపర్యవసాయిని యను జిజ్ఞాస ప్రతిపాదింప బడినది.


జన్మాద్యధికరణముచే అనంతవిచిత్ర నిఖిలజగత్తుల యొక్క పుట్టుకకు, రక్షణకు, వినాశమునకును కారణమైనట్టియు మోక్షప్రదుడైనట్టియు బ్రహ్మకు వాటినే లక్షణములుగా నంగీకరించి 'యతో వా ఇమాని...' ఇత్యాది తైత్తిరీయ వాక్యము బోధించుచున్నదని బ్రహ్మజిజ్ఞాస సిద్ధించుటకై విశేషముగను, ఉపలక్షణములుగను లక్షణము చెప్పబడినది, ఇచ్చట తిరువాయ్ మొళియందలి మొదటిదశకమందును నాలుగు ఆరు ఎనిమిదవ పాశురములచే పరబ్రహ్మకు సకల చేతనాచేతనాత్మకమగు కార్యవర్గ స్వరూపత్వమును, ఆతనికే స్వామియగను, బ్రహ్మాదిద్వారకముగను సృష్టి సంహార కారణత్వమును చెప్పబడినవి. అందు ఎనిమిదవ పాశురముయొక్క పూర్వార్థముచే సాక్షాత్తుగా స్రష్టృత్వ, సంహర్తృత్వములును ఉత్తరార్థమందలి నాల్గవ పాదముచే హర చతుర్ముఖాదుల రూపముగా సద్వారక సృష్టిసంహార కార్యత్వమును స్పష్టముగా నిరూపించబడినది. ఈవిధమగు జగత్కారణత్వాది లక్షణము జిజ్ఞాస్యుడగు బ్రహ్మకు ఉపపన్నమగునని సమర్థించుటచే దీనిచే జన్మాద్యధికారణార్థము ఉపపాదింప బడినది.

ఇట్లే 'తిడవిశుమ్బెరివళి......' యనెడు ఏడవ పాశురమునందలి 'శుడర్మికు శురుదియుళ్ ఇవైయుణ్ణశురనే' యను నాల్గవ పాదముచే అపౌరుషేయమగుటచే నిర్దుష్టమును, తేజిష్ఠమును నగు వేదముచే ప్రతిపాదింపబడువాడని చెప్పబడుటచే మూడవదియగు శాస్త్రయోనిత్వాధికరణమునందు చెప్పబడిన-ఇతర ప్రమాణములకును గోచరించడు గాన కేవల శాస్త్రముచేత మాత్రమే తెలియబడునెడు అర్థము అనువదించ బడినది.

బ్రహ్మసిద్ధవస్తువగుటచే ప్రవృత్తి-నివృత్తులతో అన్వయించకపోయినను స్వతస్సిద్ధముగ పరమపురుషార్థ స్వరూపుడగుటచే ఫలముగనే లెస్సగా నన్వయించును గాన శాస్త్రప్రమాణకత్వమునకు భంగము లేదు. పరబ్రహ్మకు స్వరూపతః పురుషార్థత్వమెట్లనిన-'నీయింట నిధియున్నది' అనెడు ఆప్తవచనము వలెను, భ్రష్టుడై కనిపించకుండపోయి దైవవశమున నొక బ్రాహ్మణునిచే పెంచబడుచు సకలార్థముల నెరింగిన నొక రాజకుమారునితో 'నీతండ్రి సకలలోకాధీశ్వరుడు, నిన్ను చూడగోరుచు పురవరమున నున్నాడు' అనెడు ఆప్తవచనమువలెనున్ను, నిర్దోష సమస్తకల్యాణ గుణాకరుడును, నిరతిశయానంద స్వరూపుడునగు పరబ్రహ్మను బోధించు వేదాంత వాక్య సమూహమునకున్ను ప్రవృత్తినివృత్తిపరత్వము లేకున్నను ప్రయోజనపర్యవసాయియగుట కభ్యంతరము లేదు. ఈవిషయమంతయు మొదటి దశకమందలి రెండవపాశురముచే చేతనాచేతన వైలక్షణ్యమున్ను, పరిపూర్ణ జ్ఞానానంద స్వరూపత్వమున్ను, సముడు అధికుడు లేకుండుటయు, ప్రతిపాదింపబడెను. మూడవ పాశురముచే సర్వైశ్వర్య సంపన్నత్వమును ఐదవ పాశు

రముచే శ్రియఃపతి, ఆయా ఉపాస్యులగు దేవతాంతరములకు అంతర్యామిగానుండి ఆయా ఉపాసకుల యభీష్టముల నిచ్చుచుండుటయును అత్యాదరముతో యీ ప్రబంధమునందు ప్రతిపాదింపబడి యుండుటచే శారీరక మీమాంసార్థ సమానార్థకత్వము సుస్పష్టము.

శబ్దమునకు సిద్ధవస్తుబోధకత్వ సామర్థ్యమున్ను, లక్షణముచే బ్రహ్మ బోధింపబడుటయున్ను, శాస్త్రముకంటె ఇతర ప్రమాణములచే బ్రహ్మబోధింపబడ కుండుటయును, స్వరూపతః పురుషార్థమగుటయున్ను క్రమముగా చతుస్సూత్రిచే బోధింపబడి శారీరక మీమాంసా రూపమగు శాస్త్రారంభము సమర్థింపబడినదో అట్లేయీ మొదటి దశకముచే గూడ బ్రహ్మవిచార రూపమగు ద్రావిడ వేదాంత శాస్త్రారంభమున్ను సమర్థించ బడుచున్నది.



చరమోపాయము

శ్రీ ఉ. వే. శ్రీమాన్ శాంతలూరి వేంకటాచార్యులుగారు
— పాలకొల్లు —

మోక్షము లభించుటకు శాస్త్రమున కర్మజ్ఞాన భక్తి ప్రపత్తి ఆచార్యాభిమానములనెడి ఉపాయములైదు చెప్పబడినవి. మొదటిమూడును చిరకాల సాధ్యములు, దుశ్శకములు, అపాయబహుళములు, స్వరూపవిరుద్ధములును అగుటచే వాటి నాచరించి మనము తరించజాలము. ఇక ప్రపత్తియన్ననో పూర్వోపాయ దోషములు కలదిగాకపోయినను అధ్యవసాయ జ్ఞానరూపమైన దగుటచే మహావిశ్వాసముండుట దుర్లభము. అదియును గాక బంధమోక్ష ఉభయనిర్వాహకుడైన భగవంతుడు తన స్వాతంత్ర్యము చేమరలకర్మానుగుణముగ సంసరింపజేసినచో నేమిచేయనగుననెడి మహాభయముచే మనకుపాయము గాకుండ పోవును. ఇట్టితరి పిళ్లలోకాచార్యులవారు 'ఆచార్యాభిమానమే ఉత్తారకం' అని సాయించినట్టుల ఆచార్యాభిమానమనెడి చరమోపాయమే మనకు ఉపాయమగును. అనగా నిరతిశయకృపావంతులై తనను నిర్హేతుకముగా అంగీకరించి కృపచేసి నిరపాయముగా రక్షించుచు పోవుచున్న ఆచార్యులకు "ఇతడు నావాడు" అని కలిగియుండు అభిమానమే మనలను సంసారమునుండి యుద్ధరించును 'గురునాయోఽభిమన్యేత గురుంవాయోఽభిమన్యతే। తావుభౌపరమాం సిద్ధిం నియమా దుపగచ్ఛతః' అనెడి భరద్వాజ సంహితావచనానుసారము ఆచార్యులకు మన యందభిమానమున్ననను, లేక ఆచార్యులయందు మన కభిమానమున్నను తప్పక పరమపురుషార్థము లభించును. 'చరమస్యావతారస్య గురురూపస్య మేసదా' అనెడి భగవచ్ఛాస్త్రానుసారము ఆచార్యులన భగవంతుని చరమావతారమే. ఈ విషయమున అళగియ పెరుమాళ్ నాయనార్లు ఇట్లు సాయించిరి. 'తేనార్ కమల త్తిరుమామగళ్ కొళునన్, తానే గురువాగి తన్నరుళాల్ మానిడర్కా ఇన్నిలత్తే తోన్నుదలాల్ యార్క్కు-మవన్తాళిణైయై యున్నువదేశాల వుఱుమ్' అనగా శ్రియఃపతియే ఈ భూమియందలి చేతనుల కొరకై ఆచార్యులై యవతరించుటచే ఆ యాచార్య శ్రీపాదధ్యానమే అందరికిని స్వరూపానుగుణమైనది. 'సిద్ధిర్భవతి వా నేతి సంశయోఽచ్యుతసేవినాం। న సంశయోఽస్తి తద్భక్త పరిచర్యారతాత్మనాం' అని నటుల భగవంతు నాశ్రయించు వారలకు మోక్షము సిద్ధించునా? సిద్ధించదా? యని సంశయముండును. ఆచార్యుల నాశ్రయించు వారలకట్టి సంశయముండదు. ఆచార్యత్వ మెట్టి దనినచో సర్వేశ్వరుడే ఉపదేశించునప్పుడు ఆచార్యత్వమనునది నిష్కృష్టభగవత్స్వరూప ధర్మమై యుండును.

పరంపరయా ఉపదేశించు నప్పుడు విలక్షణాత్మ విశిష్టభగ వత్స్వరూపధర్మమై యుండును. గురుపరంపర యందలి ఆచార్యత్వము లోహముల వ్యాప్తివలె విశేషముగా నధిష్ఠించి విభజించుటకు వీలులేకుండగా నున్న భగవద్గుణమని గ్రహించవలెను. ఇట్లు విశేషముగా నధిష్ఠించి రక్షించు చున్న ఆకారమును పుచ్చుకొని 'గురురేవ పరం బ్రహ్మ' మొదలగు సామానాధి కరణ్యజ్ఞానముకల్గి ఆచార్యులనగా ఈశ్వరుడే యను నధ్యవసాయము పుట్టుటకు లోటులేదు. అట్టి యధ్యవసాయములేని వారికుండు చేటును కలవారి కుండులాభమును అరుళాళప్పెరుమానా రెంబెరుమానార్లీ విధముగ సాయించిరి. 'తత్తమిఱైయిన్ వడివెన్ను తాళి ణరై, వైత్తవరైవణఙ్గి యురాపిత్తరాయ్, శిన్దిప్పారుక్కళ్ తెకా నీణిరయుం, నీదియాల్ వన్దిప్పారుక్కళ్ ణళి యావాన్' అనగా స్వాచార్యులను తనకు దైవస్వరూపమని పూజింప కచపలచిత్తులై దూషించువారికి ఏనాటికిని సద్గతికి దారి లేని రౌరవనరకము సంభవించును. సక్రమముగా సేవించు వారికి పునరావృత్తిలేని పరమపదము కలుగును.

ఈ ఆచార్యత్వమనునది 'తస్మిన్ రామానుజార్యే గురురితి చ పదం భాతి నాన్యత్ర' అని ఆచ్చాన్‌పిళ్ళై సాయించినట్లు ఎంబెరుమానార్ల యందే వర్తించును. 'కర్మ జ్ఞానంచ భక్తిః ప్రపదనమితిచ ప్రాప్యసిద్ధ్యర్థమేతా నాలోచ్యాలోచ్య హేతూన్ పునరిహనుతరాం దోష దృష్టిం విధాయ । కృత్యం శక్తా నపూర్వేయతివరచరణ ద్వంద్వ మూర్థాభియుక్తాః తత్కారుణ్యాభిమానా త్తదను చ గురవో ముక్తి మాప్తామహే న్తః' అనియెడి అభియుక్త వచ నానుసారము కర్మజ్ఞానభక్తి ప్రపత్తులనెడి యుపాయచతు ష్టయమునున్ను పురుషార్థలాభమునకు ఉపయుక్తముగా పట్టవచ్చునా? కూడదా? యని యాలోచించి చూడగా స్వరూపవిరుద్ధత్వ, దుశ్శకత్వవిశ్వాస భూయస్త్వాది దోష ములు కనబడుటచే ఇవి యన్నియు దుర్లభమార్గములని యెంచి పరిత్యజించి ఎంబెరుమానార్లకు పూర్వమునందలి యాచార్యులును దరిమిలా యాచార్యులును తమరు ప్రామా ణికులై జ్ఞానాధికులై యుండుటచే పరమకారుణికులగు ఎం బెరుమానార్లయొక్క శిరస్సు, పాదముల సంబంధము గలిగి వారినే ఉపాయోపేయముగా నాశ్రయించి తరిం చిరిగదా! ఎంబెరుమానార్ల ఉపాయోపేయత్వమును గూర్చి అముదనారిట్లు సాయించిరి. 'పేరొన్ఱుమత్తిల్లై నిన్ శరణన్ఱి యప్పేఱళిత్తఱ్కు ఆరొన్ఱుమిల్లై మత్తచ్చరణన్ఱి ఎన్ఱిప్పొరుళ్ తేర్ను మవర్కళ్ మెనక్కుమునై తన్దశెమ్మై శోల్లాల్ కూరుం వరుమనే ఇరామానుశ మెయ్‌మై కూరిడిరే' అనగా ఓ ఎంబెరుమానారే! మీ పాదారవిందములే ప్రాప్యప్రాపకములనియును సకల పురు షార్థముల నిచ్చుటకు మీ శ్రీపాదములు తప్ప వేరొకటి లేదనియెడు దృఢమైన విశ్వాసముగల జ్ఞానులకును అట్టి జ్ఞానములేని నాకును ఒకేవిధముగా మిమ్ములనుకృప చేయు చున్నారు. ఇట్టి దేవరవారి సర్వభూత సమస్వభావము వాచామగోచరమైనది. అని—

ఇట్లు ఆచార్యత్వము ఎంబెరు మానారులయందే వర్తించుచున్నది. అట్లగుచో వారిప్పుడు లేరుగదా! వారి నాశ్రయించుట ఎట్లన్నచో "స్వాచార్యేణత్వన్వయో౽స్తి సగురుస్సశ్రేయసాం సాధనం" అని సాయించినటుల స్వాచార్యసమాశ్రయణముచే ఉడైయవరుల సంబంధము లభించును. అందుచేతనే సమాశ్రయణ కాలమున శిష్యు నిచే "అడియేన్ రామానుజదాసన్" అని దాసోహమును సమర్పింపజేతురు. ఆచార్యులు ఉడయవరులకు తిరువడి స్థానీయులగుటచే స్వాచార్యుల నాశ్రయించినచో ఉడ యవరుల నాశ్రయించి నట్లగును. కాన ఆచార్యాభిమా నమే ఉత్తారకము, ఇదియే సకల శ్రుతిస్మృతీతిహాసపు రాణసారము. ఈ విషయమున అరుళాళపెరుమాళెంబెరు మానార్లు ఇట్లు సాయించిరి,

'వేదమొన్ఱు నాన్గినుళ్ పాదినన్ మెయ్ప్పొరుళుం కోదిల్ మనుముదల్ నూల్ కూఱుపదుం తీదిల్ శరణాగతి తందతన్నిఱైయవన్ తాళేయరణాగుమెన్ను మదు' అనగా దోషములేని శరణాగతిని కృపచేసిన ఆచార్యులయొక్క తిరువడియే రక్షకమగును. ఇదియే నాలుగువేదముల యొక్కయు మన్వాది శాస్త్రములయొక్క సారభూత మైన యర్థము. కావుననే మణవాళమామును లిట్లు సాయించిరి. 'ఉయ్యనినైవుండాగిల్ ఉన్ గురుక్కళ్ తన్పదత్తేవైయుం, అంబుదన్నై యిందమానిలత్తీర్, మెయ్ యురైక్కేన్ పైయరవిల్ మాయన్ పరమపద ముంగ ళుక్కాం కైయిలంగు నెల్లిక్కని' అనగా ఓ లోకులారా! ఉజ్జీవింప మీకు ఇచ్ఛయుండెనేని మీ యాచార్యులపట్ల ప్రావణ్యము కలిగియుండుడు, వాస్తవముగ జెప్పు చున్నాను. ఆదిశేషునిమీద శయనించియుండు అతిమా నుష చేష్టితముగల సర్వేశ్వరునియొక్క సర్వోత్తమమైన స్థానము మీకు చేతియందలి ఉసిరిక పండువలె సులభ మగును, కాన ఆచార్యాభిమానమనెడు చరమోపాయమే సులభతమోపాయము, ఆచార్యరుచి పరిగృహీతము.

అట్లయినచో చరమోపాయమును విధించు చరమ శ్లోకమందేల చెప్పబడ లేదనినచో చరమశ్లోకమున పైకి కనబడునట్లు ప్రథమపర్వోపాయమును, గూఢముగా నాచార్యోపాయత్వమును ప్రతిపాదింపబడినవి. ఎట్లన— సర్వధర్మాన్ పరిత్యజ్య = స్వాతంత్ర్యభయహేతువగు సర్వధర్మములతోపాటు సర్వస్వాతంత్ర్య భయహేతుభూతమైన 'కృష్ణం ధర్మం సనాతన' మ్మనెడి ధర్మమునుకూడ విడచి, మేకం=మ్ + ఏకం. మకారవాచ్యుడైన జీవునితో నేకమైన [తప్తాయః పిండమువలె అభిన్నమైన] మా=యీ రూపముగనున్న నన్ను. శరణంవ్రజ=ఉపాయమని తెలుసుకొనుము. మా అనెడు యీపదము సౌలభ్యప్రాధాన్యమును చూపించును. ఇది సులభతమోపాయము. పరవ్యూహ విభవాంతర్యామి అర్చాచార్యులనెడి భగవదవతారములయందు సులభతమ పర్వభూతులు ఆచార్యులని సూచింపబడుచున్నదిగాన 'మా, మేకం' అను పదవి భాగముయొక్క అవసరము లేదనరాదు. శ్రీభాష్యమున భాష్యకారులచే షష్ఠ్యర్థవిచారావసరమున 'అశ్లేషతః ప్రాప్త్యాదాభిధానికస్యైవ గ్రాహ్యత్వాత్' అని వ్రాయించబడి యున్నదికదా! వాచకశబ్దములేనప్పుడు ఆక్షిప్తార్థమును స్వీకరించుట సమంజసము. వాచకశబ్ద సాన్నిధ్యమందు వాచనికార్థమే స్వీకరింపతగినది. అహం=విలక్షణాత్మ విశిష్టుడైన నేను, త్వా=విలక్షణాత్మ విశిష్టుడైన నాయందున్యస్తభరుడైన నిన్ను, సర్వపాపేభ్యో మోక్షయిష్యామి=మోక్షప్రతిబంధకములైన పాపములతోపాటు ప్రథమపర్వభక్తియనెడి యత్నములేని వానినిగా చేసెదను. "భరతేన తదానఘః" అను తావున గోవిందరాజాచార్యులవారు 'అఘ' శబ్దమున కర్థము 'రామభక్తి'యని చెప్పిరిగదా! చరమపర్వనిష్ఠునకు ప్రథమపర్వనిష్ఠవిరుద్ధమని లోకాచార్య శ్రీసూక్తి గూడ సూచించుచున్నది. కాన అజ్ఞులమై అశక్తులమైయున్న మనకు ఆచార్యాభిమానమనెడు చరమోపాయమే ఉపాయమనుటకు సంశయములేదు.



శ్రీమతే రామానుజాయ నమః





భక్తినివేదన

* నారీవిభాగము *

★ మధురకవుల వైభవము ★

(తిరుక్కావేరీ సమానులగు ముడుంబై రామానుజమ్మగారు రాజమహేంద్రవరం)

మోక్షానికి అవైదిక మతస్థులు కొన్ని దార్లను వైదిక మతస్థులు కొన్ని దార్లను చెప్పారు. అవైదికులంటే పాషండులు. వాళ్ళ మోక్షమే వేరు. అందుకుతగ్గ ఆదార్లూ వేరే. అవన్నీ మనకెందుకుగాని మన ఆస్తికులైన వైదికులు చెప్పిన దార్లేవో ఆలోచిద్దాం. జనకాదులు కర్మయోగంవల్లే మోక్షంపొందారట. శుక వామదేవాదులు జ్ఞానయోగం వల్ల మోక్షంపొందారట. ప్రహ్లాద నారదాదులు భక్తివల్లనే మోక్షంపొందాదట. ఇవే మార్గాలా? ఇంకా ఏమైనా సులభమైనవి సరియైనవీ ఉన్నాయా? అని ఆలోచిస్తే గీతలో భగవంతుని అవతార రహస్య యోగమని పురుషోత్తమ ప్రాప్తియోగమని ఏ వేవో చాలా చెప్పబడ్డాయి. అయితే అవన్నీ మోక్షానికి దార్లేనా? అయితేఇన్నిట్ని చెంప్పడం ఎందుకు అంటే- అవన్నీ దార్లే గాని వీటిలో చేయడానికి సుళువు బరువులనుబట్టి కొన్ని తేడాలున్నాయి. అందుకే శ్రీకృష్ణుడు చివరకి వీటినన్నిటినిగూర్చి అర్జునునితో “ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా” అన్నాడు. అంటే ఇదంతా ఉత్తమమైందికాదు. ఒకమెట్టుక్రిందదిసుమా అన్నమాట. అయితే మరి సర్వోత్తమమైన దారి ఏదంటే దానినే మళ్ళీ “సర్వ గుహ్యతమం భూయః శృణు మే పరమం వచః” అని ఉత్తమోత్తమ రహస్యం చెపుతున్నాను వినమని “సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ” అని ఉపదేశించాడు. దానితో అర్జునుడు నిశ్చింతకలవాడైనాడు. దాన్నే ప్రపత్తని, శరణాగతని పిలుస్తారు. ఐతే పైవన్నీ పనికిరానివేనా అంటే- చూడండి మన భజయతిరాజం ఏమంటూందో “మంత్ర ద్రవ్య విశుద్ధ్యోయాగః సర్వాంగం భవిరాగ స్త్యాగః, కర్తుం శక్యోవ కలౌ యోగః, కింతు యతీశగుణామృతభోగః” అంటే- యాగం అంటే కర్మయోగం. దానికి ద్రవ్యశుద్ధి, మంత్రశుద్ధి ముఖ్యం. అవి దుర్లభం. త్యాగం అంటే సన్యాసం. అదే జ్ఞానయోగం. దానికి అన్ని పనులను విడిచిపెట్టుకొని కూర్చోవాలి. అది సంభవమా? మనకి దేహసంబంధం ఉన్నవాళ్లూకర్మ త్యాగం అసంభవం. నీండి భక్తియోగ మంటారా? నిరంతరం ధ్యానించేదే భక్తిఅంటే అల్లాగ ఇతర చింతలు దరిజేరకుండా ఒకే మూర్తినిధ్యానించడం కలియుగంలో అన్నిటికంటెకష్టం. అయితే ఇంకేం చేయాలి? ఉడయవరుల కల్యాణగుణాల్ని అనుసంధించడమే. అంటేఏంతేలింది. కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తులను అటుంచి ఆచార్య తిరువడిఘళ్ళే ఉపాయంగా నమ్మిఉండడమే సులభమైన మోక్షమార్గం అన్నమాట.

అయితే ప్రపత్తికంటె ఇది గొప్పమార్గమా అంటే, ఔను. అది చేతులు పట్టుకొని పనిచేయించుకోడం లాం

టిది, ఇది కాళ్ళుపట్టుకొని పనిచేయించుకోడం లాంటిది, అది మొదటిమెట్టు, ఇది చివరమెట్టు, ఆభగవంతుడు ఇష్టమైంది చేసినా, అయిష్టమైందిచేసినా ఒకలాగ ఉంటాడు, ఉలకడు, పలకడు, ఈయనో ఇష్టమైందిచేస్తే సంతోషించి ఆశీర్వదించి ఇంకా రహస్యాల్ని ఉపదేశిస్తారు. అనిష్టాల్ని చేస్తే కోప్పడి శిక్షిస్తారు. అందుకేగా ఉపదేశరత్నమాలలో మణవాళమహామునులు 'తన్ గురువిన్ తాళిణైగళ్' అనే పాశురంలో 'తన ఆచార్యునియందు ప్రావణ్యంలేనివారు పెరుమాళ్ళయందు ఎంతభక్తికలిగిఉన్నా పరమపదం పొందలేరు. ఆయన ఇవ్వడు,' అని సాయించారు. గీతలో మాత్రం చరమశ్లోకం ఉపదేశించి చివరకు శ్రీకృష్ణుడేమన్నాడు? "య ఇదం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి। భక్తింమయి పరాంకృత్వా మామేవైష్యత్యసంశయః'– 'నచతస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః। భవితానచమే తస్మాత్ అన్యః ప్రియతరోభువి' అన్నాడు. అంటే నేను నీకు ఉపదేశించిన యీ పరమ రహస్యాన్ని అర్థంతో భక్తులకు ఉపదేశించేవాడికంటె ప్రియమైనవాడు ఈ సంసారంలో లేడన్నాడు. అల్లా ఉపదేశించేవారు ఆచార్యులనేగదా మన సంప్రదాయం ఆచార్యులే భగవంతునికి మిక్కిలి ప్రియమైన వారన్నమాటే గదా !

ఇదిగో యీ అంతిమోపాయ నిష్ఠను తామాచరించి లోకాన్ని ఆచరింపచేయడానికే శత్రుఘ్నాళ్వార్లు అవతరించారు. ఇట్టి ఉత్తమధికార్లు కాబట్టే వీర్ని రామాయణంలో వాల్మీకిమహర్షి అయోధ్యాకాండ ప్రారంభంలో "గచ్ఛతా మాతులకులం" అనే శ్లోకంలో 'అనఘః–నిత్యశత్రుఘ్నః' అని పొగిడారు. 'అనఘః' అంటే మన పూర్వాచార్యులు ఎంతచక్కగా అర్థం సాయించారో చూశారా? రామభక్తికలసిన పాపంలేనివారట. రామభక్తి కూడా పాపమట. అదేం–అంటే– భగవద్భక్తి మొదటిమెట్టున్ను భాగవతభక్తి చివరమెట్టున్నూ అని మనసిద్ధాంతం. రామభక్తిఉంటే మొదటిమెట్టులోపడి కూర్చోవలసిందే, అది చివరమెట్టు ఎక్కనివ్వదు. ఆయన సౌందర్యం కల్యాణగుణాలు అల్లాంటివి. అందుచేత, శత్రుఘ్నుడు నిత్యశత్రుఘ్నుడట. అంటే, తన అవయవాలు, వాటివల్ల పుట్టే కామక్రోధాలే తనకు శత్రువులు. వాటినిఇష్టంవచ్చినట్లు శ్రీరాముని మీదకు పోకుండా జయించి భరతునకు ఒప్పగించాడు. ఇది ఎంతకష్టం. అందుకే వాల్మీకికి అయనఅంటే అంత ఆనందం. ఇల్లాంటి నిష్ఠనే మన మధురకవులు పట్టుకున్నారు.

వీరు పాండ్యదేశంలో చేరిన తిరుక్కోళూరిలో కాపరంగా ఉండే సామవేదీయులను పురశ్శూడులైన బ్రాహ్మణవర్ణంలో ద్వాపరయుగంలో ఈశ్వర సంవత్సర చైత్రశుద్ధ పూర్ణిమనాడు చిత్తానక్షత్రంలో అవతరించారు. వీరది గరుడాళ్వారులఅంశ, వీరికి ఎనిమిదవఏట పదుగైంది. అప్పట్నుంచీ చిన్నతనంలోనే వేదాలు అంగాలు శాస్త్రాలు అన్నిచదువుకున్నారు. చిన్నతనంలోనే వైరాగ్యం కుదిరి ఉత్తరదేశాటనకై బయలుదేరారు, అక్కడ ఉండగానే నమ్మాళ్వార్లు పుట్టడం ఎవరితో మాట్లాడకుండా ఆహారం ఏమీ లేకుండా పెరుమాళ్ళను ధ్యానిస్తూ చింతతొర్రలో కూర్చోడం విన్నారు. ఇదేచిత్రమాఅని ఆలోచిస్తూండగనే ఆవేళరాత్రి దక్షిణదిక్కున ఒక పెద్దవెలుగు కనిపించింది. రెండుమూడురోజులు ఇల్లాగేచూచి అదేమో తెలిసికోవాలని రాత్రల్లే ఆతేజస్సును చూస్తూ వచ్చివచ్చి ఆళ్వార్ తిరునగరిచేర వీరిసంగతి తెలుసుకొని వీరికి శిష్యులయ్యారు. నమ్మాళ్వారికికూడ వీరియందు ప్రేమకలిగి వీరిని చూచి వీరితో మాటాడారు. పెరుమాళ్ళ కటాక్షంవల్ల నమ్మాళ్వారికి భక్తిలభించగానే వారు నాలుగు వేదాలికి నాలుగు ఆరవ ప్రబంధాలుచెప్పి మధుర కవులకు ఉపదేశించారు. అదే మధురకవులు తాము వ్రాసిన కణ్ణినుణ్ శిరుత్తాంబులో 'మిక్క వేదియర్ వేదత్తినుళ్ పొరుళ్ నిర్కప్పాడి ఎన్నెంజిల్ నిరుత్తినాన్' అని చెప్పారు. అప్పట్నుంచి మధురకవులు 'బుద్ధిమంతుడు తన గురువును ప్రకాశింప చేయాలి' అనే ధర్మాన్నిబట్టి నమ్మాళ్వార్ల గొప్పని చాటుతూంటే శంగత్తార్ అనే ఒక దక్షిణాది గొప్పపండితుని శిష్యులు వచ్చి 'మాగురువుగారికంటెగొప్పవారా? వచ్చి వాదించమనండి' అని తగాదాపెట్టారు. అప్పుడు మధురకవులు ఇదిగో, మాగురువుగారు వ్రాసిన ఒక పుస్తకంలో ఒక చిన్నపాట దీనిని మీశంగప్పలక మీదపెట్టి పరీక్షచేయండి. మీకేతెలుస్తుంది. మాగురువుగారు ఎక్కడికీ రారు? అని తిరువాయ్ మొడిలోని 'కణ్ణన్ కళలిణై' అనే చిన్నపాశురాన్ని చిన్నతాటాకుముక్కమీద వ్రాసియిచ్చారు. దాన్ని తీసుకొనివెళ్ళి ఆ పలకమీద పెట్టేటప్పటికి ఆపలక ఇదివరకు తనమీదనున్న మూడువందల కవుల గ్రంథాల్ని క్రిందకు త్రోసివేసి నమ్మా

ళ్వార్ల యీ పాశురాన్ని మాత్రం ధరించిందట అదిచూచి వాళ్లంతా ఆశ్చర్యపడి నమ్మాళ్వారిని తమ కవిత్వంతో ఎంతో పొగిడి వారికి శిష్యులయారట.

అయితే నాలాయిర ప్రబంధాలు వ్రాసిన వారికిలేని కవిత్వమాధుర్యం వీరికేం ఉంది? వీరికీపేరు ఎందుకువచ్చింది. వీరు వ్రాసింది ఇదొక్కటేనా? అదేనా పదిపాశురాలు. దీనికే యింత పేరొచ్చిందా? అంటే వీరి కవిత్వంలో ఒకవిశేషం ఉంది. ఏమంటారా? నాలాయిరంలో ఎక్కడ చూడండి. 'నంబి' అనే శబ్దానికి 'పూర్ణుడు' అని అర్థం కాబట్టి భగవంతు డొక్కడే పూర్ణుడని ఆయనకే ఆపేరు వాడారు. కాని అంతకంటె గొప్పవారు ఆచార్యులు కదా! కాబట్టి వారే అన్నివిధాల పూర్ణులు. అందువల్ల ఆచార్యులన్నే పూర్ణులనాలి అని వీరు తమ కవిత్వంలో అంతటా "కురుగూర్ నంబి" "శఠగోపనెన్నంబియే" అని చాలా సార్లు వాడారు. ఇందువల్ల వీరికీ బిరుదువచ్చింది. అదీగాక అంతిమోపాయ నిష్ఠకు పూర్తిగా యిదే ప్రమాణగ్రంథం. వీరి అనుష్ఠానకు ప్రమాణం, అందుచేతకూడా వీరికీ బిరుదు వచ్చివుంటుంది.

అయితే వీరి ఆచార్యులైన నమ్మాళ్వారులు భగవన్నిష్ఠ కలిగియుండగా వీరు తమ ఆచార్యులబాటన్నపోక ఆచార్య నిష్ఠనుపట్టుకొని పాశురాలాడారెందుచేత? అంటే- అదికాదు. నమ్మాళ్వార్లకి ఆచార్యులు పెరుమాళ్ళే. ఏమంటే- "మయర్వఅమతి నలమరుళినన్" అని మొదట్లనే సాయించారు. అందుచేత వారు తమ ఆచార్యులన్నే ఆశ్రయించారు. అదే వారికి అంతిమోపాయ నిష్ఠ. అయితే లోకుల కీరహస్యం తెలియక తమలాగ భగవన్నిష్ఠలో పడి ఉండాలనుకుంటారని 'పయిలుం శుడరడి' 'నెడుమార్కడిమై' 'పొలిగ పొలిగ' మొదలైన తిరువాయిమొళులలో ఆచార్యనిష్ఠనే మనకోసం ఉపదేశించారు. ఆ రహస్యం మధురకవులకు తెలుసు.





ఆళ్వారుల తాయిమార్ అవస్థ

శ్రీమతి

మరంగంటి రంగనాయకమ్మగారు,

కోరుకొండ.

'మయర్వఅ మతినల మరుళినన్' అని తామే సాయించినట్లు భగవన్నిర్హేతుక కటాక్షముచే ఆళ్వారులకు భక్తిరూపాపన్నమైన జ్ఞానము లభించెను. దానిని భగవంతుడే తన సంశ్లేష విశ్లేషలచే వృద్ధిపొందెను. ఇట్టిస్థితిలో ఆళ్వారులు తల్లి, నాయిక, సఖి మొదలగు స్త్రీ అవస్థలను పొందుచున్నారు. భర్తనుబట్టి పతివ్రతయగు భార్యకు ఎట్లు అనన్యార్హత్వము, అనన్యగతిత్వము, అనన్యభోగ్యత్వము మొదలగు ధర్మములు సిద్ధించుచున్నవో అట్లే ప్రపన్నుడగు చేతనునికి పరమాత్మనుబట్టి యీ యవస్థలు తటస్థించుచున్నవి. కావున నే శాస్త్రమున

సఏవ వాసుదేవోఽసౌ, సాక్షాత్పురుష ఉచ్యతే।
స్త్రీప్రాయ మితరత్సర్వం జగద్బ్రహ్మ పురస్సరమ్॥

అను ప్రమాణము గాన్పించు చున్నది.

ఇందు తోళిమారవస్థ అనగా సఖియొక్క అవస్థ. స్వాపదేశమున ప్రణవమున ప్రతిపాదింపబడిన అనన్యార్హ సంబంధజ్ఞానము. ఇయ్యది సఖి నాయికను నాయకునితో కూర్చునట్లు చేతనుని సర్వేశ్వరునితో కూర్చును.

తన్వైమకళ్ (?)నాయకీ అవస్థ. స్వాపదేశమున ప్రాప్య త్వర! శకుంతలవలె పెంచిన వారినికూడ లక్ష్యపెట్టక నాయకునితో చేరవలెననెడు తొందర. ఇయ్యది ఉపాయాధ్యవసాయమును చెడగొట్టును.

ఇక మూడవదియగు తాయ్‌మారవస్థ— స్వాపదేశమున నమః పదమందు ప్రతిపాదింపబడిన ఉపాయాధ్యవసాయ జ్ఞానము. ఇయ్యది తల్లివలె నాయికియొక్క స్వప్రవృత్తిని నివారించును.

ఈమూడు అవస్థలును ఆళ్వారులకు ఆ యా సమయములలో కలిగినట్లు తిరువాయ్ మొళిలోని ఆ యా దశకములలో వర్ణింపబడినవి. అందు తాయిమారవస్థ 'మణ్ణై యిరుందు తుళావి' అనెడు తిరువాయ్ మొళిలోని 'అఅయుం శెంతీయొత్తళిలి' అనే పాశురమునందు ఎంతచక్కగ వర్ణింపబడినదో దానిని యథామతి విన్నవింతును.

ఆళ్వారుల ధర్మములన్నియు లోకవిలక్షణములైనట్లే వారి భ్రమయు లోకవిలక్షణమే అది యీ పాశురమున చమత్కారముగ వర్ణింపబడినది.

౧ 'అతినుమ్ శెంతీయొత్తళివి అచ్యుత నెన్నుం మెయ్‌వేవాళ్'

భ్రమతేనితెరి ఇవికాలునని బాగుగా నెరుంగబడిన ఎఱ్ఱని నిప్పునే యీ యవస్థలో అచ్యుతుడని భ్రమించి కౌగలించుకొనును. కాని, అదేమిచిత్రమో శరీరము మాత్రము లేశమైనను కందదట.

నిప్పునుచూచి అచ్యుతుడని భ్రమించుట ఒక చిత్రము. అదికౌగలించినను కాలకుండుట మరియొక మహాచిత్రము.

భ్రమించుటకు సామ్యముండవలెను గదా అగ్ని అచ్యుతులకేమి సామ్యము కలదు. అనగా దానినిచ్చట ముత్తెరంగుల వివరించిరి.

1. విష్ణుపురాణమున ఋషులందరును శ్రీమహావరాహమును దర్శించి

'తం దృష్ట్వా తే తదా దేవాః। శంఖచక్రగదాధరం।
అపూర్వ రూపసంస్థానం। తేజసాం రాశి మూర్జితమ్॥'

అని తేజోరాశినిగా వర్ణించిరి. అది సామ్యముండుటచేతనే గదా!

2. తిరువాయ్ మొడిరివది. 9 తి. 3 పాశురమున

'పొరునీర్ కడల్ తీప్పట్టెంగుం తికడిమెరియొడు శెల్వదొప్ప'

అనగా "యుద్ధము చేయుచున్న నీరుగల సముద్రము నిప్పంటుకొని అంతటను మండుచున్న జ్వాలలలో నడచిపోవుచున్నట్లున్నాడు స్వామి' యని వర్ణింపబడినది.

3. "ఇపోపతు తనకాగ వోరుమాణిక్కప్పడి (రత్నాంగి) శాత్తి యణైక్కకాగవందాన్ ఎన్నారుక్కరాళ్" అనగా ఇప్పుడు తనను కౌగలించుకొనుటకొరకు ఒక రత్నాంగిని ధరించి వచ్చినట్లు ఆళ్వారనాయిక భావించిరి. మాణిక్య కాంతికి అగ్నికాంతితో సామ్యము కలదు.

నిజముగ సంశ్లేషింపబడినది నిప్పేగదా! కాలకుండుటకు కారణమేమనగా ఆ యాశంక నాలుగువిధముల పరిహరించు చున్నారు.

1. 'ముఖాదింద్రశ్చాగ్నిశ్చ' యన పురుషసూక్తి ననుసరించి అచ్యుతుని ముఖమునుండే యీ యగ్ని యుద్భవించినది గాన ఆయన ప్రియతమ నెట్లుకాల్చ సాహసించును.

2. 'షవళుడయ అగ్ని స్తంభనమంత్ర మిరుక్కఅపడి' అనగా కాలకుండుటకు శబ్దమేచాలును. ఇందులకు ప్రమాణము ప్రహ్లాదుడే

3. భగవత్స్మరణ మహిమ కాలకుండ చేయజాలదా! చూడుడు ప్రహ్లాదోఖ్యాను సాయించిన విధానము.

తాతైషవహ్నిః పవనేరితోఽపిన మాందహత్యత్రసమంతతోఽహం।
పశ్యామి పద్మాస్తరణాస్తృతాని, శీతాని సర్వాణి దిశాంముఖాని।"

4. తనశక్తిచేతనే కాల్చబడలేదు- ఎట్లన—

యద్యస్తి పతి శుశ్రూషా। యద్యస్తిచరితం తపః।
యదివాస్త్యేక పత్నీత్వం। శీతో భవ హనూమతః॥

అని మారుతి తోక కాలకుండ చేసిన యీ నాయిక తనను కాల్చకుండ చేయ జాలదా!

౨ 'ఎఱియుంతణ్ కాత్తై త్తడివి ఎన్నుడై కోవిందనెన్నుమ్'

'వీచుచున్న చల్లని గాలిని కౌగలించుకొని నా గోవిందుడనును.'

గాలికిని గోవిందునకును గల సామ్యమేమనగా:—

1. గోవిందుడనగా శ్రీకృష్ణుడు. ఈతడు గోవిందుడుగాన పశువులనే రక్షించు పరోపకారశీలుడు. వాయువువలెనే పరోపకార శీలగదా!

2. 'కాత్తుతాన్ పుణుది యశైన్దుకొణ్డిరే ఇరుప్పదు' ఇవన్దానుం 'పూణిత్తొజివినిల్ పుకుక్క పుజుది యశైన్ద పొన్మేని త్తే—

గాలిదుమ్ముతో నిండియుండును. ఈతడును పశువుల కొట్టమునమారి ధూళి దూసరి తాంగుడగును.

'ప్రాణానేవహరన్తి హన్తనికరా మారామ మన్దానిలాః' అనునట్లు గాలి విరహిణుల వేధించునే ఈనాయిక నేల అట్లు వేధించలేదన్నచో—

ఇదియే ఇచ్చటి వైలక్షణ్యము. ఈవాయువా నాయకుని ప్రాణభూతమైనదే గదా. ఎట్లు వేధించును? "భూః పాదౌయస్య నాభిర్వియత్ అసురనిలః"... [వి స. స్తో] చూడుడీ చిత్రము లౌకికులవిధమును గానరాదు. అట్లగుచో నిప్పు కాల్చవలదా? విరహిణుల విధమును గానరాదు. అట్లగుచో గాలి వేధించవలదా?

3 'వెఱికొళ్ తుడాయ్మలర్ నాఱుం'...

'సువాసనగల తులసిపువ్వులను పరిమళించుచున్నది.

ఇదియొక అద్భుతము. విశ్లేషదశలో శరీరమెట్లు తిరుత్తుజాయిని పరిమళించును? ఈ సందేహమును మూడు కారణములతో పరిహరించుచున్నారు.

1. కోవైవాయాళ్ అనే తిరువాయ్మొడిలో భగవంతుడీ నాయికతో సంశ్లేషించుటచే లగ్నమైన తిరుత్తుజాయి పరిమళము, శ్రీరంగచందన పరిమళమువలె పదినెనిమిది స్నానములవరకు వదలదు.

2. స్వాపదేశార్థము— ఆత్మస్వరూపమును విమర్శించినచో నది భగవంతునకు మాత్రమే అర్హమైనదని తెలియును. అట్టి భగవత్సంబంధజ్ఞానమే ఇచ్చట పరిమళము. కావున అవిద్యాదులు పోయినచో ఆత్మస్వరూపము భగవదర్హమయియే యుండును గదా!

3. పొగనుచూచి నిప్పున్నదని ఊహించుకొనునట్లే కార్యమునుబట్టి కారణమును ఊహించుకొనవలెను. అట్లే ఇచ్చటను తిరుత్తుజాయి పరిమళించుటచే "సర్వేశ్వరన్ కాత్తోడే కలందువందు పుగుందాన్ ఎన్నుకారియత్తై కాణ్డు కల్పిక్కలామ్"—"అవన్ సంబంధమున్నికేయ్ వేరోరు ఉపాయమేతు ఇవళ్ అజికియతాయ్ కుళిర్న్ద తిరుత్తుజాయ్ కమజ్కైక్కు—


సర్వేశ్వరుడు గాలితో కలిసివచ్చి ప్రవేశించి యీ నాయికను ఆలింగనము చేసుకొనియుండి యుండవలెను. కార్యమును బట్టి కారణమును కల్పించవచ్చును. ఈమె సుందరమగు చల్లని తిరుత్తుజాయిని పరిమళించుటకు ఆయన సంబంధముగాక మరియొక ఉపాయమేమి కలదు?

'విసైయుడైయాట్టి యేన్పెత్త......'
'పాపాత్మురాలనగు నేనుకన్న [బిడ్డ]'...


ఇదియొక ప్రబల పుణ్యకార్యమే యైనను బిడ్డయనుభవించుచున్న దుఃఖమును చూచి సహించలేని తల్లికిది తన పాపముగా తోచుచున్నది.

ర శెఱివళైముంగైచ్చిఱుమాన్ శెయ్గిన్నతు ఎన్నుకణ్ణుకొన్నే?"

సరిపడిన కంకణమాలతో కూడుకొనిన ముంజేయిగల యీచిన్నది చేయుచేష్టలు నాకంటె కొక్కటేయా? అయ్యో !!







శ్లో. విద్యాదదాతి వినయం వినయా ద్యాతి పాత్రతాం
పాత్రత్వాద్ధనమాప్నోతి ధనాద్ధర్మం తతస్సుఖమ్.

మానవమాత్రులు ముఖ్యముగ కోరునది సుఖము. అది ధర్మసాధ్యము. ఆధర్మము ధనమువలన లభించును. ఆధనము పాత్రతవలన పొందబడును. పాత్రత వినయైక లభ్యము. ఇట్టి వినయము నిచ్చునదియే విద్య యనబడును. ఇందువలన విద్య యనునది మానవమాత్రులకెల్ల అత్యంతము అవసరమైనదని తేలుచున్నది.

'జ్ఞానేన హీనాః పశుభి స్సమానాః'

జ్ఞానమేకదా మానవులకును పశువులకును భేదమును తెలుపునది. స్త్రీలను పశుజాతిలో చేర్చు పశువులుండరు.


గదా! మానవజాతీయులగు స్త్రీలకు జ్ఞానము అనావశ్యకమను మూర్ఖులుందురా?

అందుచే స్త్రీలకు విద్య అవసరమా? అనవసరమా? యను చర్చ అనవసరము. ఇక మన కిప్పటి చర్చనీయాంశము స్త్రీలకెట్టి విద్య యవసరము. తద్బోధనా విధాన మెట్టిది యని మాత్రమే.

సృష్టి నిర్మాణములోనే స్త్రీ పురుషులలో భేద మున్నది. ప్రకృతిలో స్త్రీల విధులు పురుషుల విధులకు భిన్నములు. కాన పురుషులు నేర్చుకొనవలసిన విద్యావిధానము స్త్రీలకనవసరము. తనయొక్కయు, తనకుటుంబము యొక్కయు, తన దేశముయొక్కయు రక్షణ కవసరమగునంత ఆరోగ్య శాస్త్రము, భూగోళశాస్త్రము, గణితశాస్త్రము, ఇతిహాసము, గృహనిర్వహణశాస్త్రము మాత్రము అవసరము.

ఇంతకంటె ముఖ్యమైనది ఆధ్యాత్మిక విద్య. నిజముగ ఆధ్యాత్మికవిద్యయొక్క అనుష్ఠానరూపులగు మతప్రవక్తలు, మతప్రవర్తకులు స్త్రీలే. ఇందులకు వేదములోని మైత్రేయి, గార్గి మున్నగువారును, సీత, రుక్మిణి, అనసూయ, దమయంతి, చంద్రమతి మొదలగు చారిత్రక నారీమణులును నిదర్శనములు.

అందులోను భక్తిప్రధానమైన మన సంప్రదాయమున సహజ-స్వాభావిక ప్రేమమూర్తులైన స్త్రీలే అత్యధిక విద్యావంతులుగ విరాజిల్లిరి. ఋషులకంటెను, ఆళ్వారులకంటెను, కూడ జ్ఞానాధికురాలైన శ్రీ ఆండాళ్ల యొక్క చరిత్రయే మనకు మహాప్రమాణము. ఆమె పదునాల్గవయేట ముప్పది తొమ్మిది పాశురములుగల 'తిరుప్పావై' యను అమూల్యప్రబంధరత్నమును రచించి [illegible] నధిష్ఠించిన శ్రీ యాండాళ్ల యనుష్ఠానమే మన కత్యంతము ననుష్ఠేయము. ఆమెవలెనే మన సోదరీమణులు కూడ విద్యావతులమై మనము తరించి ఇతరులను తరింపజేయుటకు సహాయపడవలెనని ప్రార్థించుచున్నాను.



భాగవతవైభవము

శ్రీ. స. శాతలూరి చూడికుడుతమ్మగారు


— గుడివాడ —

భాగవతులనగా భగవద్భక్తులు. భగవంతుని నిర్హేతుక కటాక్షముచే జీవునకు కరణకళేబరములు కలిగినట్లు భాగవతసహవాసముకూడ లభించును, తనకే యోగ్యత లేకున్నను ఒక భాగవతుని అభిమానము లభించుకొన్నచో దానిమూలముననే వీడు తరించగలడు. వీరి అభిమాన మెట్లు ఉజ్జీవనసాధనమో నిగ్రహమంతే వినాశసాధన మగుచున్నది. శ్రీకృష్ణపరమాత్మ గీతయందు అర్జునునకు భాగవతుల లక్షణము నుపదేశించెను 'మచ్చిత్తాః మద్గత ప్రాణాః బోధయన్తః పరస్పరం' అని చెప్పెను. అనగా నాయందుంచిన మనస్సు కలవారై నన్ను విడచి బ్రతకజాలనివారై తామనుభవించిన నా గుణములను నా రమణీయ దివ్యకర్మలను ఒకరికొకరు చెప్పుకొనుచుండువారు. నాభక్తులు. ఇంకను వీరిలక్షణము గ్రంథాంతరముల యందీవిధముగా వర్ణింపబడియుండెను, 'ఆహ్లాదశీత నేత్రాంబుః, పులకీకృతగాత్రవాక్ సదాపరగుణావిష్టః ద్రష్టవ్యస్సర్వదేహిభిః' అనునట్లు భగవద్గుణానందముచే కలిగిన చల్లని భాష్పధారలు కలవాడును, భగవదాలింగనానుభవముచే కలిగిన గగుర్పాటు సర్వాంగములయందును కలవాడును, సర్వకాల సర్వావస్థలయందును భగవత్కల్యాణ గుణములయందు నీడుపడువాడును భాగవతోత్తముడు. ఇట్టివారిని సేవించుటకు ఈశ్వరుడే సర్వదా ఆశపడుచుండును. ఈశ్వరుడు తనసృష్టి కిదియే ఫలముగా భావించును. అందువల్లనే 'ఆత్మలాభాత్...

రం కించి దన్యన్నాస్తీతి నిశ్చయాత్' అనగా భగవద్భక్తుడగు పై లక్షణములుగల పురుషుడొక్కడు లభించుటకంటె వేరు ప్రయోజనము లేదని చెప్పబడినది. చేతను డుజ్జీవించుటకు సజ్జన సాంగత్య మొక్కటియే. అనగా యిట్టి భాగవత సహవాసమే కారణమని 'సత్సంగాద్భవ నిస్పృహో' యనెడు పూర్వాచార్య శ్రీసూక్తి సాటుచున్నది. శ్రీవైకుంఠము 'పేత్య...' అనెడు ఫలప్రాప్తి కిదియేగాక ప్రథమసోపానముగా వర్ణింపబడినది. దోషములు కలుగుటకుగాని సద్గుణములు కలుగుటకుగాని సహవాసమే ముఖ్యకారణము.

ఈ విషయమును భగవానుడే 'మమ మద్భక్తేషు ప్రీతిరభ్యధికా భవే' త్తని సాయించి యున్నాడు. ఇట్టి భాగవతోత్తముల వైభవమును నమ్మాళ్వారు తిరువాయ్ మొళి దివ్యప్రబంధమున 'పయిలుంశుడరొళి' నెడు మార్కండిమై' యనెడు దశకములలో చక్కగ సాయించి యున్నారు. వారు 'ఎం బెరుమాన్ తాళ్ తొళువార్ కాణ్మిన్ ఎన్ తలై మేలారే' అనగా 'శ్రియః పతిచరణారవిందముల సేవించువారు నాతలమీదవారునుండి' యని సాయించిరి. వేయేల 'వదంతి సకలా వేదాస్సేతిహాస పురాణకాః' ఇత్యాది ప్రమాణముచే సకలశాస్త్ర తాత్పర్యముగా వర్ణింపబడిన అర్థపంచక సారముకూడ నిదియే. 'శ్రీభాష్యం ద్రవిడాగమ ప్రవచనం' అనెడు ఉడయవరులచరమోపదేశములో యీ భాగవతాభిమానము శ్రీభాష్య భగవద్విషయాధ్యాయములతో తుల్యకోటిగా వర్ణింపబడినది. శ్రీ పిరాట్టి రావణాన్తఃపురమున రాక్షసస్త్రీమధ్య పదిమాసములైనను ఉండలేనిది శ్రీవాల్మీకి మహర్షి ఆశ్రమములో కొన్ని సంవత్సరము లుండగలుగుటకే భాగవత సహవాసమే గదా మూలము. అందువల్లనే 'వరం హుతవహజ్వాలా పంజరాంత ర్వ్యవస్థితిః నశౌరి చింతావిముఖ జనసంవాస వైశసి' మ్మని ఆరోక్తి యావిర్భవించినది. భగవంతుడవతరించి గావించిన అతిమానుష చేష్టలన్నియు భాగవతాపచారమును సహించలేక గావించబడినవే యని పూర్వాచార్య సమర్థన. భాగవత వైభవమింత యుత్కృష్టమైనది కాబట్టనే ఆళ్వందారు 'తావదాస్యసుఖైకసంగినాం భవనేష్వస్త్వపి కీటజన్మమే' స్వామి! నన్ను నీదాసుల యిండ్లలో నొక క్షుద్రపురుగునైనా పుట్టింపుము గాని అహంకార మమకార భూయిష్ఠులగు రజస్తమో ప్రచురుల లోకములలో బ్రహ్మరుద్రాది రూపముగా జనింప జేయకుమని ప్రార్థించిరి. సర్వేశ్వరుడు దేహధారియై యవతరించుటయు ఇట్టి భాగవతాభిమానము నార్జించి ఆత్మలాభము లభించుకొనుటకే కావుననే శ్రీకృష్ణావతారమున బలరాములవారి పాదసంవాహనము కుచేలుని పాదప్రక్షాళనాదికము గావించినది. దండకారణ్యమున శ్రమపడి వెతకివెతకి శబరి యాశ్రమము జేరుటయు 'సుదూరమపిగంతవ్యం యత్ర భాగవతా స్థితాః' అనెడు శ్రీ సూక్తిని సఫలపరచుటకే "అడియారడియార" నెడు ఆళ్వారుల యనుష్ఠానమును, 'త్వద్భృత్యభృత్య' యనెడు కులశేఖరాళ్వారుల యనుష్ఠానమును 'యద్యదాచరతి' న్యాయముగా మనముకూడ ఆట్లాచరించి తరించుట కొరకే గదా! 'స్వయంతీర్ణాః పరాన్ తారయంతి' కోటిలోనివారీ పూర్వాచార్యులగుటచే అట్లు సాయించిరిగాన మనమీ సులభమార్గమునవలంబించి తరింతుము గాక —



తిరుక్కావేరీ సమానులైన
కాంద్యూరి లక్ష్మమ్మగారు,
— సేలం —

మనపూర్వాచార్యులు మన సిద్ధాంతమునకు చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు అని మూడుతత్వములు గలవని సాయించిరి. అందు ఈశ్వరుడు దివ్యమంగళ విగ్రహమును అనంత కల్యాణ గుణములును కలవాడు. జీవుడీపరమాత్మకు దాసభూతుడు. దాసుడనగా అమ్మకొనుటకును కొదువపెట్టుటకును స్వాధీనముగా నుండువాడని యర్థము. కావుననే నమ్మాళ్వారులు భగవంతుడు 'ఉయర్వఱ ఉయర్నలముడయవన్' అనగా ఇతరుల యతిశయము నశించునట్టి నిరతిశయానందాది కల్యాణ గుణములు కలవాడనియు, కావున "తుయరఱుశుడరడి తొడుదెళ ఎన్మనమే" ఓమనస్సా!

ఆశ్రితుల దుఃఖములబాపు నట్టియు వికస్వర తేజోరూపము లగునట్టి అతని పాదారవిందములను సేవించి ఉజ్జీవింపుమా' యని సంబోధించి జీవుల * ర్తవ్యనిర్ణయమును అర్థోక్తిగా వించిరి. ఈవిషయమునే ఇంకను స్పష్టముగా 'ఒళివిల్ కాలమెల్లామ్ ఉడనాయ్ మన్ని, ఒళివిలా వడిమైశెయ్ వేణ్డుంనామ్' అనగా సర్వకాల సర్వావస్థలయందును స్థిరచిత్తులమై నిలచి నిరవచ్ఛిన్నముగా శ్రియఃపతిసేవ చేయవలెను' అని సాయించియున్నారు. ఇందుచే స్వామితిరువడిగళ్ళు [శ్రీపాదములు] నిస్సంకోచముగా సర్వచేతన సంసేవ్యములనెడు వైభవము సిద్ధమగుచున్నది.

ఉడయవరులుకూడ శరణాగతి గద్యయందు 'అఖిల హేయ ప్రత్యనీక కల్యాణైకతాన' యని మొదలుబెట్టి 'భగవచ్చరణారవిన్ద యుగళై కాన్తికపరభక్తి......... భగవచ్చరణారవిన్ద శరణాగతిర్యథావస్థితా ఽవిరతా ఽస్తుమే' అని భగవత్పాదార పాదములయందలి శరణాగతినే యర్థించి భగవత్పాద పద్మవైభవమును ప్రకాశింపజేసిరి.

ఇట్టి శ్రీపాద కైంకర్యమునైనను దానినే ప్రయోజనముగా నపేక్షించి చేయవలెనేగాని దానిని వేరొక ప్రయోజనమునకు సాధనముగా భావింపరాదనియు, ఆ సేవనాతడే మనచే చేయించుకొనుచున్నాడని భావించవలెననియు 'ఎరున్దిరప్పురుణ్డువాళీ' త్యాది తిరుచ్చంద విరుత్తమువందలి నూటయొకటవ పాశురమున సాయించిరి.

పురాణములకంటె ఇతిహాసములును అంతకంటె చతుర్వేదములును అంతకంటె వేదాంతములును ఉత్తరోత్తర ఉత్కృష్టతరములుగా పరిగణింపబడుచుండుటచే ఆ తారతమ్యమును తత్తద్దేశికులలోకూడ పాటించవలెను గావ వేదాంతదేశికులు సర్వాధికులని నిర్వివాదముగా తేలుచున్నది. అట్టి వేదాంతదేశికులు తాము సాయించిన 'నవరత్నమాల' యను గ్రంథము నందలి మొదటి పాశరములో యీ తిరువడి వైభవమును చక్కగ వర్ణించియున్నారు. ఆభావమును విన్నవించుచున్నాను.

1. మహాత్ముల హృదయముల నెన్నడును విడువనిది. పిరాట్టియు పెరుమాళ్ళును మనలను విడిచినను ఆ తిరువడిగళ్ళుమాత్రము మనలను విడువవు.

2. త్రివిక్రమావతారమున జగత్తులనెల్ల స్వాధీనముగ కొలుచుకొన్నది.

3. ఏక జటాధారియగు శివునిచే శిరసాధరింపబడు గంగకు జన్మస్థానమైనది.

4. శ్రీకృష్ణావతారమున కాళియుని తలలను నాట్యరంగముగా చేసినది.

5. ధర్మములలో సాక్షాద్ధర్మము తానేయైనది.

6. ధర్మరాజాదులు దూతగా బంపగా దుర్యోధనాదుల కడకు ముందుగా నడిచినది.

7. శకటాసురుని సంహారించినది.

8. భక్తులకు ఔషధమైనది.


9. నవరత్నఖచిత ఆభరణాదులతో ప్రకాశించునది

10. శ్రీరామావతారమున రాతిని నాతిగా నొకరించినది.


11. శ్రీమహాలక్ష్మియును తన సుకుమారమైన చేతులతో స్పృశించిన కందిపోవునది.

12. సర్వకాలముల యందును తిరుత్తుళాయిని పరిమళించునది. అని సాయించిరి.

ఇంకను యీ భగవత్పాదమహిమను సమగ్రముగా వ్రాయదలచినచో సముద్రజలమును సిరాగాను, ఆకసమును కాగితముగను, చేసుకొని బ్రహ్మాండాధిపతు లందరును ఏకమై వ్రాయుటకు ప్రారంభించి వారిజీవితమంతయు ఇదేపనిగా వ్రాసినను సమాప్తికాదని చెప్పుచుండగా నేననగ నెంత? కావున ఇంతటితో విరమించుచున్నాను.



అన్ని రకములైన శ్రీ వైష్ణవ సాంప్రదాయ గ్రంథములు మావద్ద దొరకును.



జవాబు కోరువారు రిప్లయి కార్డు వ్రాయవలెను.

1.	తిరువారాధన క్రమము (లఘు విధానము)	...	0-6-0
2.	తిరువారాధన క్రమము (లఘుతర విధానము)	...	0-2-0
3	ప్రపన్న సంధ్యానుష్ఠానము	...	0-3-0
4.	గురుపరంపరాది	...	0-½-0
5	[illegible] రాజ స్తోత్రము (తాత్పర్యముతో)	...	0-4-0
6	[illegible]	...	0-4-0
7.	[illegible]	...	0-4-0
8	శ్రీ [illegible]	...	0-2-0
9.	శ్రీ లక్ష్మీ స్తోత్రము	...	0-2-0
10.	శ్రీ విశిష్టాద్వైత మత దీపికము	...	0-8-0
11.	శ్రీ విష్ణు పారమ్య దీపికము	...	0-8-0
12.	శ్రీ రామానుజ సహస్ర నామము	...	0-8-0
13	[illegible] దీపకము	...	0-4-0
14.	స్తోత్ర పాఠములు	...	0-4-0
15.	ద్రావిడ ప్రబంధ నిత్యానుసంధానము	...	2-8-0
16.	శ్రీ రామానుజ శతము	...	0-8-0
17.	ముముక్షుప్పడి (వ్యాఖ్యానముతో)	...	3-8-0
18.	శ్రీ వచన భూషణము	...	3-0-0
19.	తత్త్వత్రయము	...	1-8-0
20.	భగవద్గీత (తాత్పర్యముతో)	...	1-0-0
21.	మురళీధర విలాసము	...	0-12-0
22.	[illegible] విలాసము	...	1-0-0
23.	శ్రీ రామానుజ గ్రంథమాల	...	7-0-0
24.	వరవరముని గ్రంథమాల	...	7-0-0

(పోష్టు ఖర్చులు వేరు)

 దొరకు స్థలము,

ఆ. చి. శ్రీ మన్నారాయణాచార్య

కార్యదర్శి; — శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

అర్తమూరు. (వయా) ద్వారపూడి

తూర్పు గోదావరి జిల్లా.

మహారాజపోషకులు.

1. శ్రీ రామానుజకూటం రామానుజయ్యగారు. — మదరాసు
2. శ్రీ మాదిరెడ్డి [illegible] నాయుడుగారు. — మదరాసు
3. శ్రీ శ్రీ కం. కుమార రామానుజాచార్యులగారు. — తాటిపర్తి

రాజపోషకులు.

1. శ్రీ [illegible] గారు. — మదరాసు

సహాయులు.

1. శ్రీ కాండూరి జగన్నాథాచార్యులుగారు. — ఒంగోలు
2. శ్రీ అనుగంటి వెంకటరావుగారు. — కొవ్వూరు
3. శ్రీ యం. వి. సీతారామానుజాచార్యులుగారు. — నందిగామ
4. శ్రీ ద్వారం బాలభద్రరావుగారు. — విశాఖపట్టణము

స్త్రీవిభాగమునకు.

మహారాజపోషకులు.

1. శ్రీ శ్రీమతి తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు. — [illegible]
2. శ్రీ [illegible] చంద్రమ్మగారు — మదరాసు

సహాయులు.

1. శ్రీ ఉదయగిరి సుబ్బమ్మగారు. — [illegible]

కట్నములు.

విశాఖపట్టణ [illegible] (శ్రీ)రస్తు చిరంజీవి దాసరి ఆనందమోహన్ రావు ([illegible] గారి కుమారుడు) [illegible] సహాయమైన [illegible] నివేదించిన రూ 10-0-0 లు ఆనందముతో స్వీకరించి ఆశీస్సులందజేయుడమైనది

పడిదగ్రామకాపురస్థులు శ్రీ [illegible] గౌడవర్తి [illegible] తమకుమారుని వివాహసమయమందు శ్రీ [illegible] సంఘమువారికి [illegible] సమర్పించిన కట్నం రూ 2-0-0 లు ఆనందముతో స్వీకరించి [illegible] ఆశీర్వదించడమైనది.

కట్నములు

కృష్ణాజిల్లా పెద్దవరం అగ్రహారం వాస్తవ్యులగు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ గుదిమెళ్ల తిరుమల అంతర్వేది నరసింహాచార్యులు గారు 30-5-49వ తేదీ మొదలు 3 దినములు ముక్త్యాల అగ్రహారమున [illegible] కొల్లాపూర్ సంస్థాన విద్వాంసులును, శ్రీ విశిష్టాద్వైత వేదాంత [illegible], [illegible] వేదాంత ధర్మశాస్త్ర పారంగతులును, [illegible] నలంకరించియున్న శ్రీ ఉ. వే. శ్రీమాన్ [illegible] గుదిమెళ్ల తిరుమల [illegible] స్వామిగారి తిరునక్షత్రమహోత్సవములు అతివైభవముగా జరిపిరి.

వారు ఆసందర్భమున [illegible] మన భక్తినివేదనపత్రిక నాశీర్వదించి దీని ప్రారంభనిధికై రు 116-0-0 లను కట్నముగా ప్రసాదించిరి.

వీరికి శ్రీయఃపతిసమస్త సన్మంగళములను ప్రసాదించుగాక యనిప్రార్థించుచున్నాము.

కృష్ణాజిల్లా పెద్దవర అగ్రహారం వాస్తవ్యులైన శ్రీ ఉ. వే. శ్రీమాన్ వేదాల లక్ష్మీనరసింహాచార్యులుగారు తమద్వితీయ పుత్రరత్నమగు చిరంజీవి దేవరాజాచార్యుల వివాహసందర్భమున మన పత్రికను ఆశీర్వదించి దీని ప్రారంభనిధికై రు 58-0-0 లను కట్నముగా ప్రసాదించిరి.

వీరి కుటుంబమునకును, చిరంజీవులగు వధూవరులకును శ్రీయఃపతి సమస్త సన్మంగళములను ప్రసాదించుగాక.

ముక్త్యాల అగ్రహారం వాస్తవ్యులును పూర్వమఠాధిపతులు నగు శ్రీ ఉ వే శ్రీమాన్ [illegible] నరసింహాచార్యులు గారు మన పత్రిక నాశీర్వదించి దీని ప్రారంభనిధికై రు 58-0-0 ప్రసాదించిరి

వీరికి శ్రీయఃపతి సమస్త సన్మంగళములను ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాము.

ఇట్లు
సంపాదకవర్గము



శ్రీ మతే రామానుజాయ నమః

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ జ్యేష్ఠమాస పండిత పరిషత్సభల ఆహ్వానము.

—: శ్రీకొత్తమాసు రంగనాయకులుగుప్తగారి తోటలో :—

(చీరాల, బాపట్ల తా॥ గుంటూరు జిల్లా)

స్వస్తిశ్రీ విరోధినామ సం॥రం॥ జ్యేష్ఠ బ॥ ౧౩కి శుక్రవారం (24-6-1949) మొదలు వరుసగా 3 రోజులు బాపట్ల తాలూకా చీరాల నగరమునందలి శ్రీకొత్తమాసు రంగనాయకులు గుప్తగారి తోటలో శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘజ్యేష్ఠమాస పండితసభలు వరంగలువాస్తవ్యులగు ఉపన్యాసకేసరి, సుబోధకసుధీమణి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కోయిల్ కందాడై రంగాచార్యులు గారి అధ్యక్షతను జరుపబడి పెక్కురు పండితులచే శ్రుతిస్మృతీతిహాస పురాణాగమాది పెక్కు ప్రమాణగ్రంథములనుండి వివిధ వేదాంతవిషయములు ఉదయమున గం॥ 7-0 లగాయతు 10-0 వరకు సాయంకాలమున గం॥ 5-0 లగాయతు 8-0 ల వరకు ఉపన్యసింపబడును.

మధ్యాహ్నకాలమున శ్రీ, ఉ వే. శ్రీమాన్ శ్రీమదష్టాంకి తిరుమల సమపెద్దండకోలాహల లక్ష్మీనరసింహకుమారతిరువేంగడ తాత దేశికాచార్యులఅయ్యవార్లంగారి ధర్మపత్నిగారైన శ్రీ శ్రీ శ్రీమతి రంగనాయకమ్మ అమ్మవార్లంగారి అధ్యక్షతక్రిందవారి తిరుమాళిగలోనే స్త్రీలకు ప్రత్యేకముగా విదుషీమణులచే ప్రతిదినము వేదాంతోపన్యాసములుగావింపబడును.

ప్రతిదినము రాత్రి గం॥ 9-0 లగాయతు గం॥ 10-0 వరకు ఆ తోటయందే పురాణ కాలక్షేపముగావింపబడుచుండును.

ప్రతిదినము మధ్యాహ్నమున ద్రావిడ వేదాంత పరీక్షలు జరుపబడి అంకుట్ల [illegible] వారి “శ్రీ పెరుందేవిస్మారక బహుమతులు” బిరుదులు ఇయ్యబడును.

కావున భక్తులెల్లరు విచ్చేసి యుండ ప్రార్థించుచున్నారము.


తె. రం. గోపాలాచార్యులు.

అ. చి. శ్రీమన్నారాయణాచార్యులు.

కార్యదర్శులు.
కేంద్రసంఘము.

ఇట్లు
ఆహ్వానసంఘము

శ్రీమతే రామానుజాయ నమః



ఉభయవేదాంత ప్రవర్ధనీ (?) కళాశాల

ముక్తిపల్లి అగ్రహారం. రేపల్లె తా॥

స్వస్తిశ్రీ విరోధినామ సం॥రం॥ జ్యేష్ఠ శు॥ 3 బుధవారము 1-6-49ని గుంటూరుజిల్లా రేపల్లె తా॥ ముక్తిపల్లి అగ్రహారమునందు శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ ఆధ్వర్యమున ఉభయవేదాంత కాలక్షేపములు గావించుట కొరకు కళాశాల స్థాపింపబడినది.

ఇందు ప్రస్తుతము శ్రీ. ఉ. వే. శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులుగారు సంస్కృత వేదాంతమునకును, శ్రీ. ఉ. వే. శ్రీమాన్ గుదిమెళ్ల తిరుమల అంతర్వేది నరసింహాచార్యులుగారు ద్రావిడవేదాంతమునకును ఉచిత అధ్యాపకులుగానుండి పాఠప్రవచనము గావించుట కంగీకరించిరి,

భగవద్భాగవత కైంకర్యశీలురును, [illegible] విరతులును, అపార సిద్ధాంత ప్రచార బద్ధాదరులును, శ్రీవైష్ణవసముదాయ హితకాములును నగు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కొల్లకొండ (?) రామానుజాచార్యస్వామిగారు కళాశాలాభివృద్ధికై [illegible] శ్రీ కొల్లకొండ రామానుజాచార్య స్మారకముగా నెల 1కి రు 5-0-0లు ఇచ్చుచుండుటకు వ్రాసియిచ్చిరి,

[illegible] కాపురస్థులును, అగ్రహారీకులును, సంప్రదాయపాలకులును నగు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఉప్పల రామానుజాచార్యులుగారు యీ కళాశాలలో చదువు విద్యార్థులలో నొక విద్యార్థికి శాశ్వతముగా సాపాటు జరుపుటకు [illegible] 10 బస్తాల ధాన్యము రాబడిగల ఒక యకరము పల్లంభూమిని శ్రీమంతెన గు. తి. రంగాచార్యస్వామిగారి స్మారకముగా సమర్పించిరి,

పెద్దవరం కాపురస్థులును సాత్వికులును, ఉభయవేదాంత ప్రవీణులును, శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ ప్రధాన పోషకులును శ్రీమంతెన రంగాచార్యస్వామివారి పుత్రరత్నమును నగు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ గు. తి. అంతర్వేది నరసింహాచార్యులుగారు యీ కళాశాలకు ఉచిత అధ్యాపకులుగా నుండుట కంగీకరించుటయేగాక [illegible] స్మారకముగా ఈ కళాశాల ఉన్నంతవరకు ఒక విద్యార్థికి సాపాటు వసతిని కల్పించుటకు వాగ్దానము చేసిరి.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమువారు ఈ కళాశాలలో భగవద్విషయ కాలక్షేపమును గావించుటకు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులుగారికి యీ జూన్ మాసము మొదలు 8 మాసములవరకు నెల 1కి రు 50-0-0 లు చొ॥న విద్యాసమ్మానమును సమర్పించుటకు తీర్మానించిరి,

ఇట్లు:

కార్యదర్శి.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

ప్రచార విభాగము.

ఈనెలలో జరిగిన ప్రచార విశేషములు.

శ్రీ రామానుజ తిరునక్షత్ర మహోత్సవము.

శ్రీ పెరుంబూదూరు.

శ్రీరామానుజుల అవతారస్థలమగు శ్రీపెరుంబూదూరునందు శ్రీ ఉడయవరుల తిరునక్షత్ర సమయమున మదరాసు శ్రీవిశిష్టాద్వైతప్రచారక శాఖాసంఘమువారి యాజమాన్యమున పండితులచే శ్రీ ఉడయవరుల దివ్య చరిత్రను గూర్చి ఉపన్యాసములు గావింపబడెను. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ సి. నరసింహాచార్యులుగారు (మదరాసు) ప్రతిదినము శ్రీభాష్యకారుల వైభవమును, వారి ప్రబంధములను గూర్చి ఉపన్యసించిరి.

—: నరసాపురము. :—

పశ్చిమ గోదావరిజిల్లాలోని (అభినవ భూతపురి) యని ప్రసిద్ధిగాంచిన నరసాపురం గ్రామమునందు వేంచేసియున్న శ్రీ ఎంబెరుమానార్ల తిరునక్షత్ర మహోత్సవ సందర్భమున చివర 3 రోజులలోను (అనగా) ట 1-5-49 మొదలు 3-5-49 వరకు, 3 దినములు శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘపు శాఖ పండిత పరిషత్సభలు జరుపబడి కేవలము యతివరుల దివ్యచరిత్రను సంబంధించిన వివిధవిషయములు ఉపన్యసించబడెను. అనేక స్త్రీ, పురుషులు వివిధ గ్రామములనుండి వచ్చి యుందు పాల్గొనిరి.

శ్రీమతి శ్రీ తాయారమ్మగారిచే నిర్మించబడిన శ్రీయతిరాజ మందిరమునందు శ్రీయతిరాజ సేవామహోత్సవములు 3 దినములు అతివైభవముగా జరుపబడెను. అనేకపండితు [illegible] శ్రీరామానుజుల చరిత్రను గూర్చి ఉపన్యసించిరి.

—: కళింగపట్నం. :—

ఈగ్రామములో వేంచేసియున్న శ్రీకోదండ రామస్వామివారి సన్నిధిలో [illegible] శ్రీరామానుజ తిరునక్షత్రమహోత్సవము ప్రప్రథమముగా జరుపబడినది, ఉపన్యాసము, [illegible] భజనము, [illegible] శ్రీవారి వైభవమును గూర్చియు, శ్రీవిశిష్టాద్వైతమును గూర్చియు పండితులచే నుపన్యసింపబడెను. ఇక ముందు ఆప్రాంతములో విశేషముగా ప్రచారము జరుపుటకు కేంద్రసంఘమునకు సంబంధించి ఒక శాఖాసంఘము నెలకొల్పబడినది. ఈ ఉద్యమమునకు వేదాంతభూషణ శ్రీ. ఉ. వే. శ్రీమాన్ మ. వెంకటరామనరసింహాచార్యులుగారు [illegible] వహించి [illegible] చేసిరి.

—: మదరాసు. :—

మదరాసులో నెలకొల్పబడిన శ్రీవిశిష్టాద్వైతప్రచారక శాఖాసంఘమువారి యాజమాన్యమున అష్టోత్తరశత శ్రీమద్రామాయణాది పారాయణలతో అపూర్వవైభవముగా శ్రీరామక్రతువు జరుపబడెను, ఇందు రెండువందలమంది వివిధప్రాంతీయ పండితులు పాల్గొనిరి, ఇందుకు 40 వేల రూపాయలు విరాళముగా వసూలుచేసి ఖర్చుపెట్టబడెను, దీనికి సంబంధించిన నివేదిక ప్రత్యేకముగ త్వరలో ప్రచురించ బడగలదు,

హరిః ఓం

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ రామానుజ స్తోత్రం

(సప్తాహ్నికము, అష్టాక్షరి, ద్వాదశాక్షరీ మహామంత్రములతో)

నమః ప్రణత కోటీరం నవకషాయ ఖండాంబరం ।
త్రిదండ పరిమండితం త్రివిధ తత్త్వ నిర్వాహకం ।
దయాంచిత దృగంచలం దళితవాది వాగ్వైభవం ।
శమాదిగుణ సాగరం శరణమేమి రామానుజం ।

శ్రీ రామానుజాచార్య దివ్యాజ్ఞ వర్ధతా మభి వర్ధతాం.

భగవంతుడు కూడ తన యవతారములచేతను సాధింపలేని కార్యమును శేషావతారులగు శ్రీ రామానుజాచార్యులు తాము సాధించుటకై సుక్షేత్ర విగ్రహారాధన కైంకర్యముతో ప్రపత్తియందు తలెత్తిన తాండవిస్తున్న ప్రపత్తి దండిత శ్రీకాంతులకు, శ్రీభూత భావనా ప్రపత్తి శ్రీభూతిలీలా విభూతులను తిరిగి తమవతారముచే శ్రీవైష్ణవులని, నిరతమనిరతమై మానవ సాభ్రాతృత్వముచే విభిన్నమానవులను, సర్వజనుత్వముచే సర్వజనులను శరణించుకొని జాతి, కుల, వయో లింగాది భేదములు లేకుండగ ఆర్తిగల జనులకెల్ల హరిసాన్నిధ్యమును అష్టాక్షరిచే అందజేసి పరమ పావనులై పతితజనోద్ధారకులై, పరమకారుణ్యమూర్తులై ప్రకాశించినట్టి శ్రీభాష్యకారులు శ్రీరామానుజాచార్యులు భగవద్రామానుజులు.

త్యాగము సేవ వినయము పవిత్రత ఇవియే అనుష్ఠేయములు,
కర్మజ్ఞానాంగక భక్తియే భగవత్ప్రాప్తికి ప్రధానసాధనము.
నిత్య - నిరవద్య - నిరతిశయ, నిరవధిక - నిరుపాధిక
భగవద్భాగవతాచార్య కైంకర్యమే జీవిత శాశ్వతానందకర మార్గము,
సర్వ శ్రీమ ధర్మములున్న జాతి - మత - కుల - వయో లింగ భేదములున్న
ప్రాణికిని ప్రవృత్తి మార్గాన్వయులు - లోక ప్రవృత్తి సానుకూల్యకములున్న,
ఆధ్యాత్మిక జ్ఞానమునకు గాని లౌకిక జీవనమునకు గాని
హరిసాన్నిధ్యప్రాప్తికి గాని ఇవి అనివార్యకములు

ఆహార శుద్ధిలేనివానికి ఆత్మశుద్ధి లేదు. ఆత్మ శుద్ధిలేనివానికి హరి కటాక్షము లేదు.
శరీరబలము లేనివానికి ఆత్మ బలము లేదు. ఆత్మ బలములేనివానికి హరిబలము లేదు.
చిత్త శాంతిలేనివానికి ఆత్మశాంతి లేదు. ఆత్మశాంతిలేనివానికి హరిసాన్నిధ్యము లేదు.
అహింసలేనివానికి ఆత్మసత్త లేదు. ఆత్మసత్త లేనివానికి హరిపదవి లేదు
భక్తి లేనివానికి భక్తినిష్ఠ లేదు భక్తినిష్ఠ లేనివానికి భగవంతుడు లేడు.
సత్యము లేనివానికి ధర్మము లేదు. ధర్మము లేనివానికి మోక్షము లేదు.

అనుసత్తి నిత్యసత్యములను చాటి చూపి శ్రీవిష్ణుసాన్నిధ్యమును నిరవధికముగ నిశాల హృదయములు శ్రీమద్రామానుజులు, ఇట్టిలోకోద్ధారకులకు పదేశముల స్మరించుకొనుటకున్ను, అనుష్ఠానముల ఆచరణయందుంచుకొనుటకున్ను, విశ్వ సౌభ్రాతృత్వనిమిత్తమై లోకకల్యాణార్థమై, సర్వసస్యంగళావాప్తికొరకై శ్రీశాంతగాత్ర శైఖానసాది ఆగమ ప్రసిద్ధమైన శ్రీరామానుజ క్రతువును, అద్భుత మహాశాంతి విధానముతో సప్తాహ్నిక దీక్షతో అష్టాక్షరీ జప హోమ తర్పణములతో నవాగ్ని కుండములతో) స్వస్తి శ్రీ విరోధి నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి శుక్రవారం (తేది 28—10—1949) లగాయతు కృష్ణాజిల్లాలోని విజయవాడ పట్టణమున శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘంవారి యాజమాన్యమున కొత్తగుళ్ళలో జరుపుటకు పెద్దలునిశ్చయించిరి.

శ్రీమాన్ పాలేపల్లి శ్రీరాములుగారి ధర్మ రామానుజకూటం వారున్ను (కార్యదర్శి శ్రీమాన్ పాలేపల్లి సీతారామయ్యగారు) శ్రీమాన్ విడుముక్కల సుబ్బారాయుడు గారున్ను శ్రీ కన్యకాపరమేశ్వరీ ధర్మసంస్థవారున్ను యింకా కొందరు భక్త శిఖామణులున్ను అతిథులకు ఆతిథ్యమివ్వ సంకల్పించిరి.

ఇందు ప్రతిదినము సామాన్యముగ అనుసరించబడు కార్యక్రమము.

ఉదయం.

గం.—ని.

5-0 తిరువారాధనము.

5-15 తిరుప్పావైగోష్ఠి.

6-0 7-0 తిరువీధి ఉత్సవము.

కోవెలలో- ఏకాంత తిరుమంజనము.

7-30 10-30 యాగ మంటపమున.

జపహోమ- తర్పణములు.

పారాయణ మంటపమున

శ్రీభాష్యాది పారాయణములు.

పెరుమాళ్ల సన్నిధిని. అర్చన.

శ్రీ రామానుజ సహస్ర నామార్చన.

10-30 12-0 ఉపన్యాసమంటపమున.

శ్రీరామానుజచరిత్రోపన్యాసములు (హిందీ)

10-30 5-30 పెరుమాళ్ల సన్నిధిని

తీరంగాది గాన గోష్ఠి.

సాయంకాలము.

గం—ని

3-0 4-0 పారాయణ మంటపమున.

సదాగోష్ఠి.

3-0 4-0 ఉపన్యాసమంటపమున,

స్త్రీలకు మాత్రము ప్రత్యేకము

విదుషీమణులచే శ్రీరామానుజ

చరిత్రోపన్యాసములు.

4-0 5-30 స్త్రీలచే గానవినోదము

5-30 6-30 ఉపన్యాసమంటపమున,

పండితులచే ఉపన్యాసములు.

యాగమంటపమున

హోమములు,

పెరుమాళ్ల సన్నిధిని. అర్చన.

శ్రీరామానుజ సహస్ర నామార్చన

పారాయణమంటపమున

వేదధ్వని.

దివ్యప్రబంధ పారాయణము.

8-30 1-0 నామసంకీర్తనము.

హరికథా కాలక్షేపములు

ప్రసంగములు.

రాత్రి గం 11-0 లగాయతు — ఉదయం గం 5-30 వరకు. తిరునామ సంకీర్తనము.

పారాయణాదికులు 120 మంది. (వివరములు)

		పఠింపబడు స్తోత్రములు.
పూర్వాచార్య స్తోత్రపాఠకులు	12	[illegible]
శ్రీభాష్య పారాయణపరులు.	7	యతిరాజవింశతి.
వేదాంతదీప పారాయణపరులు.	7	యతిరాజసప్తతి.
శ్రీవేదాంతసార పారాయణపరులు.	7	యతీంద్రప్రవణప్రభావం.
వేదార్థసంగ్రహ పారాయణపరులు.	7	[illegible]
గీతాభాష్య పారాయణపరులు.	7	ధాటీపంచకం
గద్యత్రయ పారాయణపరులు.	7	యతిరాజమంగళం.
నిత్యగ్రంథ పారాయణపరులు.	7	భాష్యకారపత్రిక.
శ్రీరామానుజనూత్తందాది అధ్యాపకులు	30	శ్రీరామానుజాష్టపది.
నాలాయిరదివ్యప్రబంధాధ్యాపకులు	8	శ్రీరామానుజపత్రిక.
సామవేద పారాయణపరులు.	8	శ్రీరామానుజచతుశ్లోకీ.
యోగాభ్యాసకులు.	8	భాష్యకారమంగళాశాసనం.
పరిచారకులు.	8	శ్రీరామానుజసుప్రభాతం.
మంత్రపాఠకులు	8	శ్రీరామానుజఅష్టోత్తరశతనామస్తోత్రం.
అర్చకులు.	4	శ్రీరామానుజసహస్రనామస్తోత్రం.
మొత్తము	120	శ్రీరామానుజ అవతారాభివర్ణనం.

జపింపబడు మంత్రములు

1. మంత్రరాజము.
2. మంత్రరత్నము.
3. మంత్రచరమము.

వేదోక్తహోమము, [illegible] తర్పణము, పుష్పాంజలులు, [illegible]

ఉత్సవపు 8 దివసముల కార్యక్రమము.

రోజుల పేర్లు.	ఉపన్యాస విషయములు
1 వ రోజు [illegible] దినము	[illegible] – [illegible] [illegible]. [illegible]
2 వ రోజు వేదాంత [illegible] దినము.	[illegible]
3 వ రోజు [illegible] దినము.	[illegible]
4 వ రోజు శ్రీభాష్య దినము.	[illegible]
5 వ రోజు గీతాభాష్య దినము.	[illegible] భాష్యకారవైదుష్యము. [illegible]
6 వ రోజు గద్యత్రయ దినము.	[illegible] భగవదారాధనము
7 వ రోజు నిత్యగ్రంథ దినము.	భగవదారాధనావిధానము [illegible]
8 వ రోజు అవభృథ తీర్థవారి దినము.	[illegible] అవభృథతీర్థవారి [illegible]

మరా :— ప్రతిదినము కొంతకొంతగా శ్రీరామానుజుల చరిత్ర సమగ్రము గాను పన్యసింపబడును

శ్రీ

పారాయణాదిపదుల యోగ్యతలు

1. శ్రీభాష్య భగవద్విషయములను ఆచార్యముఖతః సంపూర్ణముగా కాలక్షేపము చేసియుండవలెను.
2. శాస్త్రీయ్యయుత సంపన్నులై ఆచార్యముఖతః శ్రీభాష్యమును సంపూర్ణముగా ఉపదేశమును పొంది యుండవలెను.
3. పాటకాలంకారాది సాహిత్యవంతులై ఆచార్యముఖతః సంపూర్ణముగ భగవద్విషయమును ఉపదేశమును పొంది యుండవలయును.
4. పుస్తకాపేక్ష లేకుండ నాలాయిర దివ్యప్రబంధములను సేవాకాలము చేయగలవారై యుండవలయును.
5. తమ తమ వేదములయొక్క మంత్ర బ్రాహ్మణ భాగములను సంపూర్ణముగ పుస్తకాపేక్ష లేకుండగ అధ్యయనము చేయగలవారై యుండవలయును.

ఆర్థికము

ఈ శ్రీతువిద్యాపీఠమునకు తదీయారాధనకు రోజు 1కి రూ 800 చొ॥, అన్నదానమునకు రూ 200 చొ॥ మొత్తము రోజు 1కి రూ 1000 చొ॥ పదిరోజులకు రూ 10000 లున్నూ మిగత ఖర్చులకు కనీసము రూ 10000 న్నూ మొత్తము రూ 20000 ఖర్చు అంచనా వేయబడినది.

ఉదారులగు భక్తులు విరివిగ విరాళముల సమర్పించ ప్రార్థన.

౧. సామాన్య విరాళము.	రూ 120-0-0	వీనిలో ఏదైనగాని విరాళము సమర్పించి నప్పటికిన్ని వారివారి గోత్రనామములతో ఒకపారాయణ ఏర్పాటు చేయబడును. వారి గోత్రనామములు ప్రతివత్సరము శ్రీస్వామివారి సన్నిధిని స్మరించబడును
౨. పోషక సభ్యత్వము.	రూ 250-0-0	
3. రాజపోషక సభ్యత్వము.	రూ 500-0-0	
4. మహారాజపోషక సభ్యత్వము.	రూ 1000-0-0	

(తమతమ శక్త్యనుసారము ఎవరెంతెంత విరాళము సమర్పించినను స్వీకరించబడును) ఇచ్చినదానికి అచ్చురశీదును మాత్రము పొంద గోరెదము.

ఇట్లు

శ్రీ. కం. గోపాలాచార్యులు
అ. చి. శ్రీమన్నారాయణాచార్యులు } కార్యదర్శులు

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము. అత్తమూరు (వయా) ద్వారపూడి తూ॥గో॥జిల్లా

విరాళముల పంపవలసిన చిరునామా

శ్రీమాన్ నండపాటి రామయ్యగారు, కార్యదర్శి శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘముశాఖ, పాతబజారు విజయవాడ

శ్రీమాన్ ప్రెస్, అత్తమూరు. 14-6-49. (5000)



కవులకు
హెచ్చరిక

(1) నవీన భజన పద్ధతులతో శ్రీమద్రామానుజుల వారి విషయమై పల్లవి, అను పల్లవి, ఒక్క చరణము మాత్రము గల 25 కీర్తనలు కూర్చి యీ దిగువ అడ్రసుకు పంపవలెను. వాటి నన్నిటిని సంఘ పండిత పరిషత్తువారు విమర్శించి ఉత్తమము నిర్ణయింపబడిన కీర్తనలను రచియించిన యిద్దరు కవులకు ఒకటి బంగారు పతకము, ఒకటి వెండి పతకమును యోగ్యతానుసారముగా బహూకరింతురు, అట్టి బహుమతులను బడసినవారు నిర్ణీత సమయమునకు నిర్ణీత స్థలమునకు వచ్చి ఆ కీర్తనలను పాడి వినిపించి ఆ బహుమతులను గ్రహించవలెను. వారికి రాకపోకల ఖర్చులు సంఘమే భరించును.

(2) శ్రీ రామానుజుల విశాల భావపూరిత సంఘసేవా విశేషములను, [illegible] మహోన్నత త్యాగ కృత్యములను, సర్వ [illegible] యుక్త విశిష్ట [illegible] సంకల్పములను, సర్వసమత్వ దృష్టియు, పతిత జనోద్ధరణకై సాధించిన [illegible] మున్నగు వానిని గురించి తెలుగు, సంస్కృత, హిందీ, ఇంగ్లీషు భాషలలో చిన్న చిన్న కథలుగాను, వ్యాసములుగాను, పాటలుగాను, నాటకములుగాను, బొబ్బిలి పాటలుగాను, బుర్రకథలుగాను, గ్రంథములుగాను వ్రాసి తీసుకొనివచ్చి చదివి పాడి వినిపించుట గాని ప్రదర్శించుట గాని చేసిన వారికి వాటిని పండిత పరిషత్తు విమర్శించి యథోచితముగా తగిన ధన సహాయమును, సన్మానమును చేయును.

ఇట్లు— కార్యదర్శి,

వివరములకు అడ్రసు:— శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ కార్యాలయము,
అర్తమూరు. (వయా) ద్వారపూడి
తూర్పు గోదావరి జిల్లా.



విజ్ఞప్తి

మతాభిమానులారా!

సుమారు 8 సంవత్సరములనుండియు శ్రీ విశిష్టాద్వైత [illegible]

[illegible]

విరాళములవివరము:— మహారాజపోషకులు రు 100-0-0 లు రాజపోషకులు రు 50-0-0 లు పోషకులు రు 25-0-0 లు.

ఈ విరాళములు [illegible] రు 10-0-0 లు సాధారణ చందాదారులు రు 5-0-0 లు [illegible]

[illegible]

[illegible]

[illegible]

ఇట్లు విధేయులు

సంపాదకవర్గము.

[illegible]



గీతాశిక్ష

శ్రీ ఉ. వె. శ్రీమాన్ కోడకొండ
భట్టరు వెంకటకృష్ణమాచార్యులుగారు
బెజవాడ

లోకములో మానవులు మూఁడు తెగలు. కొందఱు మనుష్య ప్రకృతులు మఱికొందఱు రాక్షసులు, ఇంకకొందఱు దేవతలు. వీరందఱును భగవంతుని యొద్దకు వెళ్లిరి. అతడు "ద. ద. ద" అని బోధించెను. మనుష్యులు లోభులు కావున 'దాన'మనియు రాక్షసులు నిర్దయులు అనఁగా క్రూరులు కాన 'దయ' యనియు దేవతలు ఇంద్రియలోలురు కాన 'దమ' మని దానియర్థమును తెలిసికొనిరి. కావున 'దాన, దయా, దమములు' కలవారే నిజమైన మనుష్యులు.

కొంత కాలమునకు మానవ ప్రకృతి మాఱినది. స్వార్థపరత్వము ప్రబలినది. జ్ఞానేంద్రియములతో జీవించు బ్రాహ్మణ వైశ్యులకును, కర్మేంద్రియముల, (చేతులు-కాళ్లు)తో జీవించు క్షత్రియ శూద్రులకును విభేదముకలిగినది. బ్రాహ్మణ వైశ్యుల శాంతిక- పౌష్టికములును- క్షత్రియ శూద్రుల శాంతిక- పౌష్టికములును వేఱైనవి. ఎవరికి తెలిసినది వారే కాని సామరస్యములేదు. ఈ విషయము ఛాందోగ్య బృహదారణ్యకములలోని పంచాగ్ని విద్యయందును "ఇమం వివస్వతే......ఏవం పరం పరాప్రాప్త మిమం రాజర్షయోవిదుః" అను గీతచేతను సూచింపఁబడినది.

ఇట్టి సమయమున క్షత్రియస్త్రీ సత్యవతికిని బ్రాహ్మణుఁడగు పరాశరునకును వ్యాసుఁడు జన్మించెను. ఈమహనీయుడే వేదములను విభజించి 18 పురాణములను రచించి భారత సంహితను సంధించి బ్రహ్మ సూత్రములను రచించెను. ఋషివర్గము చాలవఱకు ఈతని శిష్య ప్రశిష్యకోటి. నేటి హిందూమతము నిజమున కీతనిమతమే. ఈతఁడు జ్ఞాన-కర్మములను కలిపెను. ఈతఁడు గ్రంథరచనముచే విధానమును (Theory) తెలిపెను. ఈకాలముననే బ్రాహ్మణస్త్రీ దేవయానియు క్షత్రియుఁడు యయాతియు దంపతులయిరి. ఆవంశమున(అనఁగా యదువంశమున) శ్రీకృష్ణభగవానుఁడు అవతరించెను. ఈతఁడు వ్యాసుని విధానమును ప్రయోగించి చూపించెను. కావున వ్యాసభారతములో— కృష్ణప్రబోధమగు భగవద్గీత జ్ఞానముతోఁడి కర్మమును నిరూపించు చున్నది. అనఁగా ఆకాలమున బ్రాహ్మణజాతి కేవలకర్మములవల్లనేమోక్షమని తలంచినది. దేవుఁడక్కఱలేదు, లేఁడు; ఈవాదమే శబరస్వామి సూ


టికి నూఱుపాళ్ళు ననుసరించెను. కుమారిలుఁడు కూడ కొంతవఱ కనుగమించెను 'కర్మభ్యో ముక్తిరిష్టా' అని యీమతము. ఇది పూర్వకాండతత్త్వము. రెండవకాండ అనగా ఉపనిషత్తులు దీనికి వ్యతిరేకమైనవి. జ్ఞానము (ఆత్మతత్త్వము నెఱుంగుట) వలననే మోక్షమని రెండవ పక్షమువారి వాదము ప్రబలినది. ఇది వేదవిభక్తయగు వ్యాసునియొక్కగాని తత్త్వబోధకుఁడగు శ్రీకృష్ణభగవానుని మతమునకుఁగాని జన్మమునకుగాని విరుద్ధము. సూత్రములకర్థము చెప్పిన శంకరాచార్యులవారు కేవల జ్ఞానమతము ననుసరించి గీతలకర్థము వ్రాసిరి. అది యన్యాయము.

నిజమునకు భగవద్గీతయు వ్యాసగ్రంథములును ఉపనిషత్తులును కర్మ—జ్ఞానములను కలిపినవి. అనగా దేవుఁడుకలఁడనియు వాఁడుఫలమునిచ్చుననియు కర్మములు సాధనములనియు బోధించినవి. దీనికే భక్తియని నామాంతరము.

కర్మమనఁగా యజ్ఞమనియే తలంపరాదు. "ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే ॥ స్వాధ్యాయజప యజ్ఞాశ్చయతయస్సం శ్రితవ్రతా" అని దానము మొదలగునవికూడా యజ్ఞములే. వేదములో "ఋతంతపస్సత్యం తపః శ్రుతం తపశ్శాంతం తపో దమస్తపశ్శ మస్తపోదానం తపోయజ్ఞం తపో భూర్భువస్సువర్బ్రహ్మైత దుపాస్స్వైత త్తపః" అని కలదు. భూర్భువస్సువర్ రూపము బ్రహ్మము. ఈబ్రహ్మమును ఉపాసింపుము. ఇదియే తపస్సు అని కలదు. కావున తానుచేయుచున్న ప్రతిపనియు "భూర్భువస్స్వర్" సేవ యనియు అదియే భగవత్సేవ యనియు తలంపవలెను. ఇదియే ఆత్మయజ్ఞము. "యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం విష్ణో! తవారాధనం" అని శంకరాచార్యోక్తి. ఇదియే గీత బోధించు పరమార్థము. కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు, లభతేచతతః కామాన్ మయైవలహితాన్, మత్కర్మకృత్ మత్పరమో మద్భక్తస్సంగ వర్జితః। శ్రేయాన్ స్వధర్మోవిగుణః" ఇవి గీతలోని అమృత వాక్కులు.







ఉయర్వఱ పాశురార్థము

శ్రీ ఉ. వే. శ్రీమాన్ న. చ. సం. వెం.
పార్థసారథి అయ్యంగారు. తుని.

వకుళాభరణం వందే జగదాభరణం మునిం।
యశ్శ్రుతే ఉత్తరం భాగం చక్రే ద్రావిడ
భాషయా॥

ఆస్తిక సిద్ధాంతములకు ఆలవాలమైనది మన భరతదేశము. అందు 'శ్రీవైష్ణవము, విశిష్టాద్వైతము, రామానుజము, భాగవతము, అను పర్యాయపదములతో విలసిల్లుచున్న మన సిద్ధాంత మతివిస్తృతమైనదనియు, చిదచిదీశ్వరభేదములచే మూడుతత్త్వములు కలదనియు, శ్రీమద్రామానుజ యతిసార్వభౌములు ఈసిద్ధాంతమున కెంతయో దోహదమొసంగిరనియు, ఇదియే భగవదభిమతమగు ప్రధానసిద్ధాంతమనియు సార్థకనామములచేతనే తెలియుచున్నది.

ఇట్లనాది సిద్ధమైన మన సిద్ధాంతమును కొందరజ్ఞులు సుమారు 800 సంవత్సరముల క్రితము రామానుజులీసిద్ధాంతమును నెలకొల్పి దానికీ విశేష నామముల జతపరచిరనియు నంతకుపూర్వమీమతములేదనియు ప్రలపించుచున్నారు. ఇందువలన మనకేలోటునులేదు సరిగదా గౌరవమే కలుగుచున్నది. కాని యంతకు పూర్వ మీ సిద్ధాంతము లేదనుట బాలిశభాషిత మనకతీరదు.

అట్టి ప్రలాపముల నిరసించుటకే ఉయర్వఱ పాశురార్థ మొక నిదర్శనము. ఇది కలియుగాదిని, అనగా—శ్రీకృష్ణపరమాత్మనిర్యాణమొందిన నలుబది మూడవరోజున నవతరించి కలికాలదోషముల నేవగించి యాహారాదుల వర్జించి పదునారువత్సరములు యోగాభ్యాసమునందున్న శ్రీ శఠగోపసూరులు చేతనోజ్జీవనార్థము సాయించిన దివ్యప్రబంధములో నుత్తమమైన తిరువాయ్ మొళికిది ప్రథమ పాశురము. వేదార్థములన్నియు తదాదియైన ఓంకారముచే సంగ్రహముగా జెప్పబడినటుల తిరువాయ్ మొళియందుపపాదింపబడిన సకలశ్రుతి స్మృతి పురాణేతిహాస లబ్ధమగు నర్థపంచకస్వరూపమున్ను ద్వయమంత్రార్థమున్ను, ప్రణవార్థమున్ను యిందు సంగ్రహముగా బోధింపబడినవి ఎట్లనిన:—

ఉయర్వఱవుయర్నలముడైయవన్ యవనవన్।
అయర్వఱుమమరర్గళదిపతి యవనవన్॥

అనగా— ఇతరాతిశయమున్ను, క్షయమును లేకుండా కాలతత్త్వమున్నంత పర్యంతము వృద్ధిని పొందుచున్న ఆనంద గుణము కలిగి, మిథ్యాజ్ఞానము, అన్యథా జ్ఞానము, విప

రీత జ్ఞానము నను త్రివిధాజ్ఞానములులేని నిత్య సూరుల కధిపతియైన వాడనుటవలన అఖిల హేయ ప్రత్యనీకానంత కల్యాణ గుణైకతాను డగు శ్రీమన్నారాయణుడే ప్రాప్యస్వరూప మనిన్నీ, 'తొళుదెళ ఎన్మననే' అనగా— ఓ! నామనసా! సేవించి యుజ్జీవించుమా, యనుట వలన 'దాస భూతా స్స్వతస్సర్వే హ్యాత్మానః పరమాత్మనః' అనురీతి తచ్ఛేష భూతత్వమే జీవాత్మ స్వరూపమనియు, 'మయర్వఱు మతి నల మరుళినన్' అనగా మరుపులేనిభక్తి రూపానంద జ్ఞానమును కృపచేసిన వాడనుటవలన 'దివ్యందదామి తేచక్షుః' అనునట్లు ఉపాయ స్వరూపము ఆపరమాత్మయే యనియు మరపు విరోధి స్వరూపమనియు, 'తుయరఱు శుడ రడి తొళుదెళ ఎన్మననే' అనగా— దుఃఖమును పోగొట్టు తిరువడిగళ్ళను (పాదములను) సేవించి యుజ్జీవించు మనుటవలన ఫలస్వరూపము నున్ను బోధించుటచే యర్థపంచక మిందుపపాదింప బడినది.

శ్రీమన్నారాయణ చరనౌ శరణం ప్రపద్యే—
శ్రీమతే నారాయణాయ నమః॥


అను ద్వయమంత్రమందలి తొలిపాదము— ఈపాశురముయొక్క చతుర్థపాదము నందును ద్వితీయ పాదము మొదటి మూడు చరణముల యందును ప్రతిపాదింప బడుటచే ద్వయ మంత్రార్థ మిందు పొందుపరుపబడినది. ప్రణవాక్షరములగు అకార, ఉకార, మకారములిందు, తృతీయ, ప్రథమ, ద్వితీయ చరణ ఆద్యక్షరములుగా నుపాత్తము లైనవి. అందు మున్ను, 'మాతా పితా గురుః' అని ఇతిహాసాదులున్ను పేర్కొన్న విధమున సకల జగజ్జననియు పురుష కారభూతురాలును నగు లక్ష్మీదేవికి ప్రాధాన్య మివ్వబడినది. చేతన వాచకమైన మకారము లక్ష్మీవిష్ణు వాచకములగు ఉకార, అకారములకు నడుమ నిడుటవలన చేతను డాయిద్దరిచేర్తిని విడువకుండ సేవింపవలెననియు, లేనిచో రావణ శూర్పణఖలగతి యే తటస్థించుననియు సూచితమగు చున్నది.

'ఓ!నామనసా! సేవించియుజ్జీవించుమా' యని తొలుత స్వాత్మావబోధన మొనర్చుకొని పిదప 'వీడుమిన్ ముత్తమం' అని పరావబోధన మొనర్చుట వలన తొలుత స్వాత్మదోషముల సరిజేసుకొని పిదప పరదోషముల సరిజేయ ప్రవర్తింపవలెనని ద్యోతకమగుచున్నది.

ఇట్లిన్ని విషయములతో నలరారుచున్న ఈపాశురము వంటివి నాల్గువేలు సృష్ట్యాది నుండియు ప్రవర్తిల్లియుండి నాలాయిర దివ్య ప్రబంధములనెడి పేరుతో నారాధింప బడుచున్నవి. వీటినే శ్రీ భాష్యకారులు తమసిద్ధాంత సంస్థాపనకై శ్రీభాష్యమును కృపజేయుచు తదాదియందు 'పూర్వాచార్య సురక్షితాం బహుమతి వ్యాఘాత దూరస్థితాం' అని పూర్వాచార్యులు మన సిద్ధాంతమును భద్రపరచిరి— కుదృష్టులు దీనిని మూల మూలలకు తరిమివేసిరని సాయించుచు నీ దివ్యప్రబంధ ధరులను స్మరించిరి. వారి శ్రీభాష్యము శ్రీ తిరువాయ్ మొళి మార్గముననే నడిపించిరనుట కనేక నిదర్శనములు గలవు. అందు ప్రధాన

మని పైన పేర్కొనిన యీపాశురమునే నాల్గు చరణముల యర్థతౌల్యముతో బింబప్రతిబింబ భావమున నలరారుచుండుట గ్రహించతగినది. ఈవిషయమునే వ్యాఖ్యాన కారులు అరుంబద ములో 'ఇష్టైకటాక్షిత్రిరే శేముషీభక్తిరూపా ఎన్నదు, అని సాయించిరి.

కనుక మనసిద్ధాంతము అధునికముగాక అనాదిసిద్ధమైయున్నదనియు, శిష్టులచే పరిగ్రహింపబడి భద్రపరుచబడిన దనియు, ఇట్టి పాశురములు నాల్గువేలు గలవనియు, వాటిని మనము అనాయాసముగ నేర్చుకొన శక్యమ నియు, అందలి ఏయొక్క పాశురార్థమైనను చేతనోజ్జీవనమునకు ప్రబల సంజీవిని యగున నియు దానిఫలితమునెల్లరు పొందవలసినదనియు విన్నవించుచు 'పితామహం నాథమునిం విలోక్య ప్రసీదమద్వృత్త మచింతయిత్వా' అని భాగవతోత్తములను వేడుకొనుచున్నాను.



శ్రీ ఉ. వే. శ్రీమాన్ కుమాండూరి యిళైవిల్లి వెంకటాచార్యులుగారు (కాళ్లకూరు)

భగవంతుడన షడ్గుణైశ్వర్య సంపన్నుడని యర్థము. షడ్గుణములనగా దోషగుణ సంపర్క ములేని జ్ఞానశక్తిబలైశ్వర్య వీర్యతేజస్సులు. అయినచో భగవంతుడు అనంత కల్యాణ గుణ ములు కలవాడని 'యస్సర్వజ్ఞస్సర్వవిత్, సత్య కామ స్సత్యసంకల్పః' 'సర్వాన్ కామాన్' సమస్తకల్యాణ గుణాత్మకోఽసౌ, బహవోనృప! కల్యాణ గుణాఃపుత్రస్య సంతితే! ఇత్యాది శ్రుతి స్మృతులచే దెలియబడుచుండగా ఆరుగుణములు కలవాడని నిర్ణయించుటకు కారణమేమనగా:- 'షడేతే ప్రథమేగుణాః' యనునట్లు సమస్త కల్యాణగుణములలో సర్వకారణత్వ సర్వేశ్వ, రత్వ సర్వశేషిత్వ, సర్వశరణ్యత్వ, సర్వ రక్షకత్వ, సర్వఫలప్రదత్వములను వెల్లడిచేయు

నవి యీయీయీరు గుణములుమాత్రమే అయి యున్నందున నివియే ప్రధానములుగ పరిగ ణింపబడినవి.

ఇట్టి శ్రియఃపతియొక్క సౌలభ్యము అనగా సుఖముగ పొందదగినవాడై యుండుట, అనగా— 'ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' తమసః పరమో ధాతా: తద్విష్ణోఃపరమంపదం, అనునట్లు ఈ ప్రకృతి కవ్వలనున్న పరమపదస్థానమునందు వెలుంగుచుండి 'నమాంసచక్షు రభివీక్షతేతం, నచక్షుషాగృహ్యతే, అచింత్యమవ్యక్తం' అని చెప్పబడినటుల ఇంద్రియముల కతీతమైయుండు తన అప్రాకృత దివ్యమంగళ విగ్రహమును సర్వజనులకును చక్షుర్గోచరమగు నటుల సుర నరతిర్యగాది రూపములతో నవతరించుటయే పైన చెప్పబడిన పరత్వముయొక్క పరాకాష్ట యగు సౌలభ్యము. తన యిచ్ఛకు వచ్చినట్లు చేయు శక్తిగలవాడేగదా పరాత్పరుడు.

ఈవిషయమును ప్రపన్నజనకూటస్థులగు శ్రీ నమ్మాళ్వారులు విశదముగసాయించియున్నారు. ఎట్లన:— తిరువాయ్‌మొళిలోని మొదటి తిరు వాయ్‌మొళియందు శ్రియః పతియొక్క సర్వ స్మాత్పరత్వమునుచెప్పి రెండవ తిరువాయ్‌మొళి యందు అట్టి సర్వస్మాత్పరుని ఆశ్రయించవల సిన దనియు ఆతడు నారాయణుడే యనియు లోకుల కుపదేశించిరి.

ఇచ్చట యొక ఆశంక కలుగుచున్నది. ఏమనగా:— రెండుచేతులు లేనివానిని ఏనుగు నెక్కుమని ప్రోత్సహించినట్లు అతిక్షుద్రులగు సంసారి చేతనుల నిరవధికైశ్వర్యాది యుక్తు డగు సర్వేశ్వరుని సమీపింపుడని ప్రేరేపించిన ఎటులు పొసగును? అని అట్టియాశంక కలుగ కుండుటకును కలగినచో వెంటనే నివారణ మగుటకును పరమకృపాళులగు శ్రీ నమ్మా ళ్వారులు మూడవ తిరువాయ్‌మొళియందు అవ తార ప్రయుక్తమగు భగవత్సౌలభ్యమును నీక్రింది విధముగ వర్ణించియున్నారు.

పత్తుడై యడియవర్కెళియవన్ పిరర్‌గళు క్కరియ। విత్తగన్‌మలర్మగళ్ విరుంబునమ రుం పెఱలడిగళ్। మత్తుఱుకడై వెణ్ణెయ్ కళ విని లురవిడై యాప్పుండు।ఎత్తిఱమురలినోడిణైం దిరుం దేంగియ వెళి వే॥

అనగా— సర్వేశ్వరుడు భక్తిగలవారలకు సులభముగ పొందదగినవాడు. భక్తియననిక్క డ చెప్పబడినది వివేకాది సాధనసప్తక సహిత ముగు సాధనభక్తిగాని, ఆనుకూల్య సంకల్ప త్వాది లక్షణోపేతమగు సాధ్యభక్తిగానికాదు. భగవత్ప్రీతిని మాత్రమే ఈప్రదేశమందు భక్తి శబ్దముతో ఆళ్వారులు నిర్దేశించిరి. కారణ మేమనగా— సర్వేశ్వరుడు 'మిత్రభావేనసంప్రా ప్తం; కింకరౌ సముపస్థితౌ, కింకార్యం సీత యామమ; యను స్వభావము గలవాడగుట చేతనే. ఇంతియగాక సాధనసాధ్యభక్త్యాచరణ యోగ్యులకేగాక సంసారి సాధారణముగా నాళ్వారు లుపదేశించిన ప్రకరణ మగుటచేత నున్ను, ఇట్టి ప్రేమలేశమున్ను లేనివారికి అల భ్యుడు. 'అడియవర్కుఎళియవన్' అనుటచే పాదముల నాశ్రయించుపూరని యొకవిశేషము సూచింపబడుచున్నది. అహంకార మమకార ములను మాత్రము విడువవలెను. ఈవిషయము యుద్ధ సహాయార్థులై ద్వారకకువెళ్లిన అర్జున దుర్యోధనుల వృత్తాంతమునుబట్టి తెలియబడు చున్నది. ప్రేమగలవారికి సులభుడు, ప్రేమలేని

వారికి దుర్లభుడు అనుటచే ఒకడే సౌలభ్య-దౌర్లభ్యగుణముల కాశ్రయుడగుడచే ఆశ్చర్య భూతుడు. ఇది వస్తుస్వభావమేకాని ఇటుల నుండ వలెనని భగవత్సంకల్పము కాదను విష యము లక్ష్మణస్వామి మూర్ఛాగతుడైనపుడు రావణుడెత్తుకొనిపోదలచి ఎత్తలేక విచారించు టయు, ఆంజనేయులు శ్రీరామచంద్ర సాన్నిధ్య మునకు ఆయనను సులభముగా గొనిపోవుటయు ననెడి వృత్తాంతమువలన వ్యక్తమగుచున్నది.

పుష్పపుత్రియగు పిరాట్టిచే ప్రేమింపబడు వాడును, దుర్లభుడునునగు మనస్వామి కష్టపడి చిలికినవెన్నయొక్క దొంగతనమందు వక్షస్థల మున త్రాటితో కట్టబడి వెక్కివెక్కి యేడ్చిన యేడ్పు ఏమియాశ్చర్యము. ఒక దినమందు యశోదాదేవి తానే స్వయముగా పెరుగును తరవవలసివచ్చి శ్రమతో తరచుచుండగా శ్రీకృష్ణుడువచ్చి పెరుగు తరచుట నాటంక పరచి స్తన్యమునిమ్మని నిర్బంధింప యశోద ప్రేమతో తొడపైనిడుకొని పాలిచ్చుచుండెను. కుమారుడు స్తన్యపానతృప్తుడు కాకుండగనే పొయ్యిమీదపాలు పొంగురాగాపొంగుచల్లార్చి రావలెనని కడుపునిండని బిడ్డని పీఠంబుపై కూర్చుండబెట్టి వెడలెను. అందులకాబిడ్డ కుపి తుడై యాభాండమందున్న వెన్ననుతిని భాండ మును పగులగొట్టి పోయెను. పిమ్మట యశోద వచ్చిచూచి కోపగించి కుమారుని వెదకుచు వెళ్లి యొకయింట నుట్టిక్రింద రోలుపైనెక్కి కుండలోని వెన్నను కోతిపాలుజేయుచుండగ జూచెను. తల్లినిజూచి కృష్ణుడు రోటినుండి యురికి పారిపోవ యశోద వెన్నంటి యెట్టకేల కాతనిని బట్టికొని భయపెట్టుటకు రోటగట్ట యత్నింప కృష్ణుడేడ్చుచు చేతులతో కన్నుల నులుముకొనుచు మధ్యమధ్య జాలిగొలుపు చూపుల తల్లిని జూచుచుండ నామెత్రమపడి త్రాటితో బిడ్డయుదరమునకును రోటికిని నంట గట్టెను. బిడ్డయేడ్చుచుండ 'నోరుమూయుము, నోరు మూయుము' అని తర్జింప భయముచే కృష్ణుడు పైకి వినబడకుండునటుల వెక్కివెక్కి ఏడ్చెను. ఈ సందర్భమును శ్రీపరాశరమహర్షి యిట్లు జెప్పెను—

దామ్నాచైవోదరే బద్ధ్వాప్రత్య బధ్నాదు లూఖలే। కృష్ణమక్లిష్టకర్మాణంఆహాచేద మమ ర్షితా। యది శక్నోషిగచ్ఛత్వ మతిచంచల చేష్టిత। ఇత్యుక్త్వాథ, నిజంకర్మ సాచకార కుటుంబినీ॥

చూచితిరా!! సంకల్పమాత్రముచే సకల జగత్సృష్టి, స్థితి, లయములనుజేయు సర్వశక్తి యగువాడొక గోపికకు వశ్యుడై రోట గట్ట బడి యుండెను. ఇటుల స్వాధీనుడగుటకు ఆమె భక్తియే కారణము. ఇదియే భగవంతుని సౌలభ్యగుణము.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతి;—







శ్రీకులశేఖరాళ్వారుల చరిత్ర


శ్రీ. ఉ. వే. శ్రీమాన్
కోయిల్ కందాడై వేంకటేశ్వర్లుగారు
శ్రీ రా మ తీ ర్థ ం.


శ్రీ కులశేఖరాళ్వారులు కేరళదేశము నందలి చోళనగరమున కుంభమాసమందలి పునర్వసు నక్షత్రమందు కౌస్తుభాంశతో నవతరించిన మహానుభావులు. వీరికి భగవంతుని యందును భాగవతుల యందునుగల భక్తిప్రావణ్యమునకు మేరలేదు. వీరు చక్రవర్తిగా నుండుటచేత చతురంగ బలసమేతులై శత్రువుల నందర జయించి దేశమునందంతటను తమ యాజ్ఞయే నడుచునట్లు మిక్కిలి యుదారులై రాజ్యమునేలుచుండగా తమరుస్వతంత్రులనియు, నిర్వాహకులనియు గర్వించియున్న వీరిని, ఉభయవిభూతి నాయకుడగు సర్వేశ్వరుడు తన నిర్హేతుక కృపచేత ఆయభిమానమునువీడి సత్వగుణప్రచురులగు విధమున కటాక్షించి వీరికి భక్తిరూపాపన్న జ్ఞానమును కృపచేసి తనయొక్క స్వరూప రూపగుణచేష్టితముల నన్నిటిని మిక్కిలివిశదముగా సాక్షాత్కరించునటుల కటాక్షించగా వాటినన్నిటిని సాక్షాత్కరించి లోకమునందు దేహాత్మాభిమానులై భోగముల ననుభవించుచు భగవద్విముఖులైన యీ సంసారులమధ్య తమకునికి అసహ్యముకాగా రాజ్యానుభవమును ఐశ్వర్యమును పూర్తిగావిడిచి భగవద్గుణానుభవము, దివ్యదేశయాత్ర, భాగవత సహవాసముల యందు మిక్కిలి ప్రావణ్యము గలవారై పురాణేతి హాసాదుల కటాక్షించి వాటి సారమగు ముకుందమాలను సాయించి శ్రీరామాయణ శ్రవణమే తమ కమృతమువలె పరమభోగ్యమగుటచే సతతము దానినే శ్రవణము చేయు చుండిరి.

అట్టితరి వీరికి చక్రవర్తి తిరుమగన్ (శ్రీరామచంద్రుల) యందలి భక్త్యతి శయముచేత పూర్వము జరిగిపోయిన వృత్తాంతము లన్నియును అప్పుడు తమయెదుట జరుగుచున్నట్లుగా యనుభవించు చుండిరి.

ఇంతట 'చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమకర్మణాం। ఏకశ్చరామో ధర్మాత్మాకథం యుద్ధంభవిష్యతి' అనెడు శ్లోకము పురాణము జరుగుచుండగా భావనా ప్రకర్షచేత అప్పుడు జరుగుచున్నట్లుగాతోచి 'పెరుమాళ్ ఖరదూషణాదులనెడు పదునాల్గువేల దుష్టరాక్షసుల తో తామొక్కరే యుద్ధమునకు తలబడిరా! ఎంతసాహసము! ఏమి ప్రమాదము వచ్చునో కదా! సహాయులులేరే! ఇకమన ముపేక్షింప







'సంసారమొక మహాసముద్రము. సముద్రమందున్న వస్తుసముదాయము మీసంసారమున సుపుష్కలముగా నున్నది ఇందు అపారమును ఆనందమునునగు తృష్ణయే నీరు. మన్మథుడను గాలిచే కలవరపెట్టబడుచున్న మోహమే తరంగపరంపర: భాగ్యయే సుడిగుండము. బిడ్డలు, సోదరులును మొసలి మూకలు' అని శ్రీకులశేఖరులు ఆనతిచ్చిరి. పరమపురుషుని చరణారవింద సేవను నిత్యసూరులవలె నిరంతరము చేసుకొను యోగ్యతగల చేతను డీసముద్రమునబడి మకరిచే గ్రసింపబడిన గజేంద్రునివలె తల్లడిల్లుచున్నాడు. ఏండ్లును పూండ్లును గడచుచున్నవిగాని విముక్తిసాధనము గాన్పించుటలేదు. ఇట్టి చెరను గజేంద్రుడెట్లు మాన్పుకొనెనో అరసి అట్లు ప్రవర్తింతము. ఆతడును మనవలెనే 'అయ్యో! దీని నేరీతి జయింతు? దేవుని ప్రార్థింతు? ఎవరి నాశ్రయింతు? నా ఆపత్తున కెవ్వరడ్డు పడువారు? అనాథుడనగు నా మొరాలకించు పుణ్యాత్ములు లేరా? ఓ దైవమా! లెక్కలేని ఏనుగుల గుంపులకు నాథుడనై అతి గౌరవముగా అడవిలో ఆపుష్పిత చందన లతా ఛాయల యందుండక నే నీ మడుగునకేల వచ్చితిని దైవమా!' యని పశ్చాత్తాపముతో పరిపరివిధముల విలపించి తుదకు క్షుద్ర దేవతాంతరముల నాశ్రయించి మరింత ఆపదను తెచ్చిపెట్టుకొనుటకంటె సర్వాధికుడగు శ్రీమన్నారాయణునే యాశ్రయించి తరింతునని నిశ్చయించుకొని 'ఈప్రపంచ మెవ్వనిచే సృజింపబడి, ప్రళయావస్థలో నెవ్వనిచే గర్భము నందిడుకొని కాపాడబడుచున్నదో? ఆదిమధ్యాంతములులేని సర్వకారణు డెవ్వడో? సమస్త చరాచరముల కంతరాత్మ యెవ్వడో అట్టి సర్వేశ్వరుడగు వానిని శరణ జొచ్చుచున్నాను. ఆతడు దీనులపట్లనుండును, అంతటను నిండియుండు నందురుగదా నా మొఱ నాలకించడా? నాపాటు నారయడా? రాడా? రక్షించడా! అయ్యో! తండ్రీ! బలము సన్నగిల్లినది, సాహసము క్షీణించినది, ప్రాణములు తలడిల్లుచున్నవి. స్మృతి తప్పుచున్నది, స్వామీ! నీకంటె నాకు వేరే దిక్కులేదు. నిన్నే నమ్మియున్నాను. త్వరగవచ్చి రక్షింపవే' యని మొరబెట్టెను. దేవతాంతరములందరును యీ మొరవిని కూడ తమకట్టియోగ్యతలు లేకుండుటచే విరమించియుండ శ్రీవైకుంఠనాథుడు యీ మొర నాలకించి లక్ష్మికైనను జెప్పక, శంఖచక్రముల నైన ధరింపక, నౌకరుల నాహ్వానించక, గరుడు నధిరోహించక, వైకుంఠమందలి ఆబాల గోపాలమును తమంతట తామే వెంటరాగా మార్గమధ్యమున దేవతలు గావించు ప్రార్థనలు సరకుగొనక మడుగు కడ్డునవాలి మహోజ్వలమగు తనచేతి చక్రాయుధమును ఆ గజేంద్ర శత్రువగు మొసలిని సంహరింపబంపి వానిని కాపాడెను.

కావున మనముకూడ కర్మబంధమునుండి విముక్తులము కావలెనన్నచో దేవతాంతరములపైడి మనసర్వప్రయత్నములను విరమించి పరమాత్ముడగు శ్రీమన్నారాయణునియందు దృఢతర విశ్వాసముతో ప్రార్థించిన ఆయన తనదర్శనమొసంగి మన కర్మబంధమును ఛేదించి పరమపదము నొసంగి తన నిత్యసేవా కైంకర్యాది మహాభాగ్యముల నొసంగి ఇక నెన్నడు నిట్టి సముద్రమునబడకుండ రక్షించునని మనకు భాగవతమందలి యీ కథాభాగము బోధించుచున్నది.

ఈ కథాభాగమున శ్రీ బమ్మెర పోతన్న మహాకవి తన ఆంధ్రభాగవతమున మూలసంస్కృత భాగవతమందులేని కొన్ని విషయములను అతి రసవత్తరముగు పద్యములతో కూర్చి చమత్కరించెను. అవి యన్నియు టీకాతాత్పర్యములతో నచ్చువేయించబడి పాఠశాలలలో పాఠ్యగ్రంథములుగా నేర్పరచబడి బహుళ వ్యాపకము గావింపబడియే యుండుటచే పిష్టపేషణభయము వలన ఆపద్యరత్నముల నుద్ఘాటించుటను విరమించితిని,



★ సీతాదేవి ★

(శ్రీమతి
వింజమూరి కృష్ణవేణమ్మ, మద్రాసు.)

సీతాదేవినిగురించి తెలియనివారు మనదేశమున నుండరు. ఆమె రామాయణమునకు ప్రధానపాత్ర. గనుకనే పెద్దలు 'శ్రీమద్రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్' అని సెలవిచ్చిరి. రావణాసురుడు దేవ-మనుష్య స్త్రీలను చెరబెట్టి హింసించుచుండ శ్రీమహాలక్ష్మి సహింపజాలక అయోనిజయై జన్మించి రావణుని జంపుటకు కారణము గల్పించి జింకనుబట్టి తెచ్చుటకు భర్తను పంపి తాను రావణునకు జిక్కి, చెఱననుభవించి, స్వయముగ రావణుని భస్మీభూతుని చేయగలిగియు అట్లు చేయనొల్లక తనభర్తచే నతనిని పుత్రమిత్ర బంధుజనములతో జంపించి లోకముల కానందమును గలిగించెను. ఎంత దయామయురాలు గాకున్న తానిట్లు కష్టముల ననుభవించి పరులకష్టములు తొలగించును? లోకమున తండ్రికంటె తల్లి దయావతిగదా! ఇక జగన్మాత విషయమేమి జెప్పవలెను? ఎవరు చెప్పగలరు?

కనుకనే జనకమహారాజు సీతాకల్యాణ సమయమున శ్రీరామునితో నిట్లు చెప్పియున్నారు.

"ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ
ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా॥

ఇయంసీతా=ఈసీత మితిలేని సౌందర్య సౌకుమార్య లావణ్యములు కలిగియున్న యీమె అనగా కేవలము సౌందర్యాతిశయమే కాదు. "సీత" యను పేరునుబట్టి అయోనిజత్వమునుకూడా సూచించినారు నాగటిచాలులో పుట్టినది గావున సీత యనబడినది. కావుననే మిక్కిలి పూజనీయురాలు. ఇంతియగాక ఆభిజాత్యముకూడ కలిగియున్నది. ఎట్లన—

మమసుతా=నాకుమార్తె అనుటయే ప్రధానము నాగల జనక కుటుంబమునందు పుట్టిన దానికి వేరుగానాభిజాత్యము జెప్పనేల? అని భావము.

'మహాతాతపసారామః' అనునట్లు నీవెట్లు దశరథ మహారాజునకు మహాతపస్సుచే కలిగితివో అట్లే నీకునిచ్చి వివాహము చేయుటకై అనేక వ్రతోపవాసాదులచే నాకీ కన్య లభించినది.

సహధర్మచరీ తవ=ఈమె నీకు భోగము కొరకే గాక ధర్మపత్నియు నగును. లోకమున ఒకరినిపోలి యొకరుండరు. ఈమె యట్లుగాక నీవలెనే యుండుటంజేసి నీకు యీమెయే తగినది. ఈమె తప్ప వేరొకర్తు నీకు పత్నిగా దగదు. అనెను.

మహాత్మ్యమునకు గుణసంపదకు మాత్రమే జనకమహారాజు పోలిక తెచ్చినారు కాని వర్ణమునకు కాదు. ఈ విషయమునే మన పోతన్నగారు శ్రీ భాగవతమున—

"ఎరుపు చెంగటనున్న మేఘంబుకైవడి నువిద చెంగటనుండ నొప్పువాడు" అని సీతాదేవిని మెరుపుతీగతోను శ్రీరామచంద్రుని నీలమేఘముతోను పోల్చినాడు.

ప్రతీచ్ఛ చైనాం=ఈమెను పరిగ్రహింపుము.

భద్రం తే=నీకు శుభంబగుగాక! ఎనలేని కల్యాణ లక్షణములతో నొప్పుచున్న ఈమెను పరిగ్రహించుటచే నీకు సర్వమంగళములును కలుగును. అనురూపులైన వధూవరుల సంయోగముచే దృష్టిదోషము కలుగునని 'భద్రం తే' యని మంగళాశాసనము చేసెను.

పాణిం గృహ్ణీష్వ పాణినా = 'పాణిగ్రహణమును చేయుము' అనుచున్నారు.

ఆదంపతుల కూడికచే కలుగు శోభాతిశయమును చూడగోరి ఆప్రకారముగా చెప్పినారని మన మెఱుంగవలెను.

ఇట్టి గుణసంపదలతో తులదూగిన సీతాదేవియొక్క మాహాత్మ్యమును తెలిసికొనుటకు జ్ఞానాధికుడై కర్మిష్ఠియగు జనక చక్రవర్తికే తగును.

సీతాదేవియొక్క కృపాగుణమునుగూర్చి శ్రీమద్రామాయణములో నెట్లు చెప్పబడినదో చూడుడు. ఆమె అశోకవనమున నుండగా రావణుడామెవద్దకువచ్చి దుర్భా

షలాడినపుడు అట్టి దుర్మార్గునికూడా సన్మార్గునిగా త్రిప్పుటకు అనేకనీతుల బోధించెను. పరపురుషునితో మాట్లాడ తగదని గడ్డిపరకను మధ్య యందుంచుకొని "నానుండి నీ మనస్సు మరల్చుకొనుము. పాపాత్ముడు మోక్షమును కోరదగనట్లు నీవు నన్ను కోరతగదు. వెలుగు, సూర్యుని విడిచియుండనట్లు నేను రాముని విడిచియుండను. రాముని బాసిదుఃఖించుచున్న నన్ను శ్రీరామునకు సమర్పింపుము. ఆతడు శరణాగతవత్సలుడు, నిన్ను తప్పక కాపాడును అని హితమును బోధించెను. దానిని వాడు సరకు గొననితరి భయపెట్టి బెదరించెను. కావుననే సీతాదేవి పురుషకార భూతురాలయ్యెను.

—♦ సీత పాతివ్రత్యము ♦—

హనుమంతుడు సీతాదేవికి తనయందు నమ్మకముపుట్టించిన పిదప ఆమెను తన వీపుపై నెక్కించుకొని రాముని వద్దకు చేర్చెదనని చెప్పగా ఆమె యందుల కంగీకరించక యనేక హేతువులను జెప్పి చివరకు తాను పరపురుషుని తాకనని చెప్పెను. ఇంతియుగాక శ్రీరామచంద్రుడు లంకకు విచ్చేసి రావణుని సంహరించి తనను తీసుకొనుపోవుట తమ ఉభయులకును యశస్కరమని చెప్పెను. తనకు రావణుని భస్మముచేయుశక్తి యున్నను తనభర్తకు కీర్తి రావలయునని తానావని చేయక శ్రీరాముడు విచ్చేసి రావణుని సంహరించి తనను తీసుకొనిపోవు వరకు తాను బాధల ననుభవించు చుండెను.

కనుకనే రామదాసు తన కారాగార విముక్తికి శ్రీరాముని భజించి విసిగి—

"నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి!" అని ఆమెను ప్రార్థించెను. త్యాగరాజున్నూ—

"మా జానకి చెట్టబట్టగా మహారాజువైతివి అని సీత ఘనతనే కొనియాడెను.

దీనినిబట్టి సీతాదేవియొక్క మహత్తు మనకు సువ్యక్తమగుచున్నది గాన మనము శక్తికొలది సీతాదేవివలె నడచుకొన యత్నించవలెను.

భక్తి

● శ్రీమతి వింజమూరి సుశీలాదేవి, మద్రాసు ●

ప్రతివారికిని పుట్టుకతోనే హృదయమున స్థానమేర్పరచుకొన్నది భక్తి దానికి పెద్దగ్రంథములతో పనిలేదు.

మనము చేయునట్టి ప్రతికార్యము, ప్రతిదానము, ప్రతిపూజ, అన్నియు మోక్షానంద సంపాదనకే గదా!



అట్టి మోక్షమునకు సులభమైన మార్గమును మన రామాయణ, భారత, భగవద్గీత, భాగవతాది గ్రంథములన్నియు ఉపదేశించుచునే యున్నవి. అదియే 'భక్తిమార్గము'. ప్రతివారును అడవికేగి తపస్సు చేయవలెనని యే భగవత్సంకల్పమగుచో అతడిన్ని సుఖముల నేల సృష్టింపవలయు? అందరును సర్వసంగ సన్యాసులే కావలెనని యా మహానుభావుని సంకల్పమైనచో గృహస్థాశ్రమ మనియు, స్త్రీ పురుషులనియు, మొదలగు యిన్ని భేదముల నేల సృజించున? మన దృష్టినికాని మనస్సునుకాని ఆకర్షించు శక్తులులేని నిర్జనారణ్యమునకుపోయి సుఖమయ ప్రపంచమునకు దూరమై తపస్సుచేసి మోక్షమును సంపాదించుట గొప్పయా? లేక గృహస్థాశ్రమమున నుండియే సుఖముల ననుభవించుచు వానికి లొంగి అందే ప్రపంచమున్నదని తలంచక ప్రతిదినము నియతముగ భక్తితో భగవంతు నారాధించుచు, పెద్దల సత్కరించుచు, సప్త వ్యసనములకు తావీయక, గర్వమునకు గురిగాక, కష్టసుఖములను సమదృష్టితో నారయుచు, అవిఘ్నముగ మోక్షమునందుట గొప్పయా? మానవుని మనస్సు దృఢమైనదా? భక్తినిజమైనదా? అని పరీక్షించునవి ఆతని నావరించుకొనియున్న ఆకర్షణశక్తులే. ఎందువల్లననగా ఈశక్తుల లేనప్పుడు మనుష్యుడు గొప్పయోగివలెను, న్యాయబుద్ధి కలవానివలెను, సుగుణ పుంజమువలెను, నుండును ఆతని నైజగుణము తేటతెల్లము కాదు.

ఇంతియగాక ప్రతిభక్తునకును మంచి మనస్సును, ఉత్తమస్వభావమును ప్రధానములు. అంబరీషోపాఖ్యానము మన మెరింగినదియే. మునిశ్రేష్ఠుడైనను క్రోధమనెడి వ్యసనమువలన దుర్వాసమహాముని, భక్తశిఖామణియు, ఉత్తమోత్తముడును, సాధువునగు అంబరీష మహారాజుపై తన శక్తిని ప్రయోగింపంజాలక పోయెను. ఇందొక విషయమును మనము గ్రహింపవలెను. అంబరీషుడు సర్వమును సన్యసించి అరణ్యమునకుపోయి తపస్సు చేయలేదు, కాని రాజ్యమును నేర్పుతో నేలుచు నియమముగా నిష్ఠతో విష్ణుమూర్తిని ఉపాసన చేయుచుండెడివాడు.

ఇట్టివెన్నియో యుదాహరణలు గలవు. కుచేలుడు భక్త్యాదరములతో శ్రీకృష్ణునకు అటుకులిచ్చి సకలసంపదల నొందగలిగెను. పాండవులు తమ ఉత్తమగుణములతో శ్రీకృష్ణుని తమకు తోడునీడగా చేసుకొని చివరకుసారధిగాకూడ చేసుకొని విజయము నందగలిగిరి. శబరి ఎంగిలి ఫలముల నొసంగి రామునిచే ప్రశంసించబడినట్లు రామాయణమునకలదు.

"నన్నే మనస్ఫూర్తితో నమ్మి ఫలము నాశించక విధ్యుక్తధర్మమను బుద్ధితో కోరికలను మమకారమును విసర్జించి నాయారాధన యనుతలంపుతో కర్మల నాచరించుచు నన్ను శరణవేడుకొనుము. నేను నిన్ను నీపాపములనుండి విముక్తిని చేసి మోక్షము నొసంగెదను" అని శ్రీకృష్ణుడు భగవద్గీతయందు అర్జునునితో జెప్పెను.


ఎన్ని పుణ్యనదులలో స్నానమాచరించినను, ఎన్ని దానములు చేసినను, ఎంత తపస్సు చేసినను మంచి చెడుగులు నిత్యానిత్యముల మొదలగు వాటియందు విమర్శనాజ్ఞానము లేనిచో, నైవన్నియు వ్యర్థములే. మోక్ష సంపాదనకు ఇట్టి సులభతమమార్గమైన 'భక్తిమార్గము' నుపదేశించుటలో మన శ్రీవిశిష్టాద్వైతమతముయొక్క విశిష్టత స్పష్టమగుచున్నది.



శ్రీ రామాయణసారము

శ్రీ తి. స. అమరవాది వెంకటలక్ష్మీనరసమ్మ

నరసాపురం.



వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే।
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షాద్రామాయణాత్మనా॥

పరవ్యూహాదులయందు క్రమముగా మారినవేదము విభవములో శ్రీరామాయణమైనది, "రామాదివద్వర్తితవ్యం. నతు రావణాదివత్" అనుదాని సారమును గ్రహించుటకే ఎంబెరుమనార్లు పదునెనిమిదిసార్లు పెరియ తిరుమలై నంబిగారి సన్నిధికి సేవచేసినదిన్ని, దానికే పూర్వాచార్యులు మనమాజ్ఞింపుటకై సంగ్రహముగా నొక్కశ్లోకము ననుగ్రహించినదియును. ఆశ్లోక మెద్దియన?

శిరోప్పద్రగ్ దశేన్ద్రియానన మనోనక్తం చరాధిష్ఠితే
దేహే స్మిన్ భవసింధునా పరివృతేదీనాం దశామాస్థితః।
అద్య త్వేహను మత్సమేనగురుణా ప్రఖ్యాపితార్థః పుమాన్,
లంకారుద్ధ విదేహరాజతనయా న్యాయేన లాలప్యతే॥

అకృత్యకరణ కృత్యాకరణ నిరతుడై పదియింద్రియములనెడు తలలతో, మహాగర్విష్ఠుడైన మనస్సు అనెడు రావణునకు, నవద్వారపు రమనులంకవలె నుండునట్టియు, సముద్రమువంటి సంసారముచే చుట్టుకొనబడియున్న యీదేహములో మనోరావణునిచే దైన్యదశను పొందింపబడిన యీ జీవాత్మను 'పరిదీనమానసాం' 'అనిందితాం' అనునట్లు అట్టి దీనస్థితిని జెందిననాడే వీడును అనిందితుడగును. ఆశపడిన్న వాటిని తక్షణమే తీర్చు ఈశ్వరునిగూర్చి యితరములను ప్రార్థించిన అకోర్కెలుకూడ తీర్చును. కాని వాటివలన వీడు ధరించడు. తనకొరకే ఆశపడువారికి ఆనాడు సముద్రమును దాటసమర్థుడైన తిరువడినివలె ఈనాడు మన సమకాలమునందున్నట్టియు, అనంతక్లేశభాజనమైనట్టియు యీ సంసార సాగరమును దాటగలవారైన ఆచార్యులమపంపి

ఆనాడు వెతకించి సీతాదేవిని తెలిసికొనినట్లు యీనాడు మనలను వెతకించి తెలుసుకొనును. ఆనాడామెకు భగవత్స్వరూప రూపగుణ విభూతులను దెల్పువారి చిహ్నమగు అంగుళిప్రదానమువలెనే మనకును ఆచార్యులు సర్వేశ్వరుని గూర్చి తెలిపి ఆతని చిహ్నములను ధరింపజేయుదురు, మన యాత్మకు భగవదాశ్రయణము కలుగజేయుట చూడామణిని సమర్పించుట వంటిది. తిరువడి(ఆంజనేయులు) పిరాట్టికిని [సీతాదేవికిని] పెరుమాళ్ళకును [శ్రీరామచంద్రులకును] ప్రోత్సాహకులైనట్లే ఆచార్యులున్ను జీవాత్మ పరమాత్మలకు పూజ్యులు. పిమ్మట తిరువడి వారికి అనిష్టములనుపోగొట్టి ఇష్టములనుగూర్చినట్లే జీవునకును ఆచార్యులు భగవత్ప్రాప్తికి విరోధులను పోగొట్టి ఫలప్రాప్తి కలుగజేయును. అచ్చట 'మమైవ దుష్కృతం కించిత్ మహదస్తి నసంశయః' అనగా సమర్థులయ్యును రాఘవులు నన్నుపేక్షించుటకు కారణము నాయొక్క భగవద్భాగవతాపచారములేయని పిరాట్టియనిరి, వాటిని పెరుమాళ్ళు అగ్నిప్రవేశాదులచే పోగొట్టి చేర్చుకొని పట్టాభిషేక మొనర్చినట్లు వీనినిగూడా ప్రారబ్ధశరీరములో నుండునప్పుడే తనదోషము వలనవచ్చిన అపచారములను 'శిక్షయాప్యనఘయన్ క్రోడీకరోతి ప్రభుః' అన్నట్లు వాటికై శిక్షించి నిర్దోషునిగా నొనరించి చేర్చుకొనును. కావుననే వీనికి శరీరావసానమువరకు కలుగు అనిష్టములు ఈశ్వరుడు చేయు మహోపకారములని జ్ఞానులు తలంతురు. 'ప్రియోహి జ్ఞానినోత్యర్థమహం' అనునట్లు ప్రియమైన ఆత్మకు పిరాట్టివలెనే యోగ్యత కలిగించిన పిమ్మట యీ యాత్మ యిచ్చటనుండు వరకు "నాట్టారోడు ఇయల్వొజిత్తు నారణనై నణ్ణినిత్తు, ఇరుప్పుంనాళ్ ఉళ్ళ తునై యాయ్ పిన్ను అడియార్గళ్ కుడాంగళుడన్ కూట్టి" అనగా ప్రకృతి ప్రాకృత సంబంధములను పోగొట్టి భగవత్సంబంధమును గట్టిపరచి వీడు ఉండు నంతకాలము సత్సహవాసముగలిగి పిమ్మట నిత్యసంసారియగు వీనిని నిత్యసూరిగోష్ఠిలో చేర్చుదురు. కావున భాగవతోత్తముల సహవాసముతోనే వీనిజన్మ గడుపవలెను. ఇట్టి శాస్త్రసారమును వెల్లడించిన పిరాట్టియనుష్ఠానమే రక్షకమని వాల్మీకి మహర్షి 'కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్' అనగా రామాయణకావ్యమంతయు పిరాట్టియనుష్ఠానమే యనిరి. అట్లుకానిచో పదిమాసములే భగవద్విశ్లేషమును సహింపలేనిది యనేక సంవత్సరములు వాల్మీకి ఆశ్రమములో గడుపగలుగునా? కాన విలక్షణభాగవత సహవాసముకన్న మరియొక రక్షకములేదు. అట్టివాడు బ్రహ్మరంధ్రమును భేదించుకొని ముక్తినొందగలడు. ఈవిషయమునుకూడ అనన్యార్హత్వమును తెలియజేయుట యనెడు వ్యాజముతో భూమిని భేదించుకొని పరిమాణపూర్వకముగా పెరుమాళ్ళను జేరుకొనిరి. దీనినే పెద్దలు 'సంసారార్ణవవేగ' యనుశ్లోకములో 'స్వామీ! సంసారసాగరమును శమింపజేయు ఆచార్యకటాక్షముచే మీపాదములయందు ఆత్మనుంచి 'నిర్భరో నిర్భయోఽస్మి' భారము భయము లేకుండగ నున్నాను' అనిరి.

అట్లే "కిళిమొళియాళ్ [illegible] తియక్కోల్" అనగా చిలుకపలుకులవంటి మాటలుగల పిరాట్టివంటి యీ యాళ్వారు నాయకి దుఃఖించిన వాక్యము..' అన్నట్లు పెరుమాళ్ళు నమ్మాళ్వారుల కొసంగిన భాగ్యముకూడు ఇదియే. శబరి, విదుర, ఋషిపత్నులవలె బద్ధసంసారులగు వీరినికటాక్షించి సర్వలోకులను సర్వేశ్వరునిగూడ దిద్దియెల్ల ఆత్మలను తమవలె జేయసమర్థులైరి ఒకడీ [illegible] సిద్ధాంతమును లేకుండ జేయుటకు కోవిళ్ళ [illegible] కుమారుడు విని అట్లు కాదు శ్రీరామాయణభగవద్విషయములు లేకుండా జేసిన చాలును. నీవు చెప్పినట్లు చేసినచో జీర్ణోద్ధారణమును చేసి ఇంకను వాటిని వృద్ధిపరచినట్లగు ననెను. అట్టి తిరువాయ్ మొళియు శ్రీరామాయణావతారమే యగుటచే అయర్థములనే తెలుపుచున్నది, ఎట్లనగా:—

నూరు తిరువాయ్మొళిలలో తొంబది నాలుగు నాలుగు ముఖ్యముగా భగవద్వైభవమును జెప్పునవి. నాలుగు ఆచార్యవైభవమును జెప్పునవి, రెండు భాగవతవైభవమును దెల్పునవిగాను ఉన్నవి. ఎట్లనగా పాలయొక్కసారము వెన్నయును, వెన్నసారము నెయ్యియు వలెనే భాగవతోత్తముల నారాధించిన వారికి ముక్తి నిస్సంశయము. అంజనము కలవాడు పేదకు పెన్నిధిని జూప దానివలన సకల భోగములనున్న వాడనుభవించునట్లు భక్తిసిద్ధాంజనముగల భాగవతోత్తముల సహవాసమువలన జ్ఞానదరిద్రులమగు మనము ఆచార్యులనెడు పెన్నిధిని లభించి సర్వేశ్వరుడనెడు బ్రహ్మానందమును బొందుచున్నాము. అచ్చట నిధిని లభించిన పేద గడచినకాలములో తనశ్రమల దలచుకొని అప్పుడే యిది లభించిన ఎంత బాగుండెడిదని యనుకొనునట్లే "ఇజన్దునాళుక్కు కూప్పిడు గిరవనుక్కు ఊరంగ విరగిల్లా" అని పోయిన కాలము వ్యర్థముగా పోయినదే అప్పటినుండియు యిది యుండకూడదాయని మనము దుఃఖింతుము. ధనము కలవాడే గదా ధన్యుడు, కావున మనమీధనమును లభించి ధన్యులమైతిమి. మనకిక భయము లేదని యానందించుచున్నాము.



ఆచార్యకృత్యం

శ్రీమతి
పువ్వాడ మంగమ్మగారు, మద్రాసు.

ఆచార్యులనగా మనకు మంత్ర, మంత్రార్థములను ప్రసాదించిన సదసద్వివేక చతురులగు భాగవతోత్తములు. వీరు ఒకమంచి వైద్యునివంటివారు. వైద్యుడు రోగనిదానమును రోగతత్త్వమును కనిబెట్టి సరియగు మందునిచ్చి రోగమును బాపును. అట్లే వీరును సంసారము అనే ప్రబల వ్యాధికి నిదానమగు ప్రకృతిసంబంధమును, దానికి కారణమగు కర్మను సులభముగా నశింపజేయునట్టియు 'శేషత్వమే ఆత్మవుక్కు స్వరూపం' అనునట్లు శేషత్వపారతంత్ర్యములే నిరూపకములుగా గల మనకు తగిన మంత్రౌషధమును గుణపరంపరానుసంధానమనెడు అనుపానముతో ప్రసాదించి సుఖముగా బంధవిముక్తులను గావించుచున్నారు. ఔషధములో ప్రధానాంశము ప్రణవము. అది సకలవేదసారము, ఎట్లనగా:—ఋక్కు, యజుస్సు, సామము అని మూడు వేదములనుండియు భగవంతుడు మూడక్షరముల నెత్తి వాటిని ఏకముగా చేర్చి యీ ప్రణవమును చేసెను. ఆ యక్షరములో త్రయీసారములగు అకార ఉకార మకారములు ఈ ప్రణవమునందే సకల శాస్త్రార్థసారభూతమైన అర్థపంచకము ఇమిడియున్నది. దీని యర్థమతి గంభీరమైనది. పెద్ద వ్యాఖ్యానము లుండవలెను. అందులో మొదటి వ్యాఖ్యానము మంత్రశేషమైన నమఃపద నారాయణపదములు. తదుపరి వ్యాఖ్యానము ద్వయమంత్రము. ఆటు పిమ్మట చరమమంత్రము. అందువల్లనే ఇవి ఆక్రమములోనే ఉపదేశింపబడి అనుసంధించ బడుచున్నవి. "త్రైగుణ్యవిషయావేదా" యనునట్లు సాత్వికులకే గాక రాజస తామసులకు కూడా ఉపయోగించే విషయాలు వేదములలో గలవు. ఆ వేదముల త్రైవర్ణికాధి కారకములు. మన ఆళ్వారులచే ప్రసాదింపబడిన నాలాయిరదివ్యప్రబంధము లట్లుగాక మేఘము ప్రసాదించిన మంచి తియ్యని స్వచ్ఛమైన నీటివంటివి. కేవలసాత్వికులై పంచసంస్కార సంపన్నులగు వైష్ణవాగ్రేసరులకు జాతివయోలింగాది భేదములులేక ఉపయోగించదగినవి. ఇందు ముఖ్యమైనది. శ్రీనమ్మాళ్వారులచే ప్రసాదింపబడిన సామవేద సారమగు తిరువాయ్ మొడి. ఇది ప్రణవమునకు నాల్గవ వ్యాఖ్యాన గ్రంథము. దీనికిగూడ మూలభూతమై బ్రహ్మవర ప్రసాదముచే నిర్దుష్టముగా వాల్మీకి మహర్షిచే రచింపబడిన శ్రీరామాయణము ప్రణవమునకు ఐదవ వ్యాఖ్యానము. ఈ వ్యాఖ్యానగ్రంథములన్నియు ప్రాయశః ఇదే క్రమములో ఉపదేశింపబడుచున్నవి. ఇట్టి రహస్య గ్రంథార్థములను అన్నిటిని మథించి తీసిన సారతమార్థములను ప్రసాదించు ఆచార్యులే కృపామాత్ర ప్రసన్నాచార్యులు. అట్టివారు మన ఎంబరుమానారులే, కావుననే 'తస్మిన్ రామానుజార్యే గురురితిచపదం భాతినాన్యత్ర తస్మాత్' అని పాయింతురు. కానిచో పరసమృద్ధ్యేయిక ప్రయోజనపరులై తమకు చిరతర నరకవాసము నంగీకరించియైనను రహస్యార్థములను గోపురమెక్కి ఎవరు చాటుదురు? మనది ఎంబెరుమానార్ దరిశనమెన్నె యిదుక్కు నంబెరుమాళ్ పేరిట్టు నాట్టివైత్తార్ అని పాయించినట్లు వారి దివ్యతిరునామముచే నలరారుచున్న సాంప్రదాయము గావున యీ సంఘమువారు చేయుచున్న యీ ప్రచారము అమూల్యమై సాంప్రదాయ సిద్ధమైనదని నా విశ్వాసము. కావున మనమీ సంఘమున కన్నివిధముల చేదోడు వాదోడు అయి వీరి ఆదేశముల నన్నిటిని శిరసావహించుట మనకు జన్మసాఫల్యము.



ప్రశ్నోత్తరములు.

తిరువారాధనం.

ప్ర. భగవంతుని పూజించుటకు ప్రధానమగు పూజాద్రవ్యమేది. దానినెట్లు సేకరించవలెను ?

ఉ. పూజకు తులసి ప్రధానమగు ద్రవ్యము.

ఇది తాను వేసి పెంచిన తులసి మొక్కలనుండి స్వయముగా కోసి తెచ్చినచో ఉత్తమము. తమంతటనే మొలచిన మొక్కలనుండి తెచ్చినచో మధ్యమము, కొనితెచ్చినచో అధమము

తులసిని కోయునపుడు మొదట మొక్కవద్దకు వెళ్లి నమస్కరించి "తులస్యమృత జన్మాసి సదా త్వం కేశవ ప్రియే । కేశవార్థం లునామి త్వాం వరదా భవ శోభనే" (శ్రియఃపతికి మిక్కిలి యిష్టమగు ఓ తులసీ! నీవు నాశనము లేనిదానవు. విష్ణు సర్వేశ్వరుని ఆరాధన కొరకై కోయుచున్నాను. నీవు వరముల నొసంగుము) అని ప్రార్థించి చెట్టునకు [illegible] దళములుగా కోయవలయును. వాటిని పరిశుభ్రమగు [illegible]లోగాని బుట్టలోగాని యుంచవలెను. చేతిలోగాని, వడిలోగాని, వస్త్రములో గాని క్రిందగాని యుంచరాదు. దళముగా - మూడాకులతో [illegible] చిగుళ్ళు పుష్పించి గల తులసి కొమ్మ పూజకు ముఖ్యమైనది. అశుచులు అపవిత్రులు కోసిన తులసి పూజకు తగదు.

ప్ర. వాడిన తులసినిగాని పుష్పములనుగాని వాడవచ్చునా ?

ఉ. తులసిని ఎండినదానినిగాని, నిలవయున్నదానినిగాని వాడవచ్చును. ఇదిగాక తులసి[illegible] దానినైనను కూడా వాడవచ్చును. కాని ఇతర పుష్పములను మాత్రము అట్లు [illegible] [illegible] పూజకుపయోగించవలెను. తులసినైనను ఒకసారి పూజకు ఉపయోగించినచో [illegible]

పనికిరాదు. భగవదారాధనకు తప్ప ఇతర ఉపయోగార్థమైగాని దేవతాంతర పూజకుగాని నిర్దేశించబడిన పూజాద్రవ్యములు ఎట్టిపరిస్థితిలోను భగవంతుని కుపయోగించరాదు. కోసినతులసిని, అవసరమునుబట్టి ఒక సంవత్సరమువరకు, ఉపయోగించవచ్చునని ఆగమ- సంహితలయందున్నది.

16 ప్ర. భగవంతుని కుపయోగించిన తులసిని పుష్పములను మనమెట్లు వినియోగించు కొనవలెను?

ఉ. భగవన్నిర్మాల్యమగు తులసిని కండ్లకద్దుకొని వాసనచూచి భుజించవలెను. పుష్పములు శిరస్సునందు ధరించవలెను. చందనమును వక్షస్థలమున పూసుకొనుటగాని బొట్టుగా ధరించుటగాని, చేయవచ్చును. అంతియేగాని తలలో తులసిని, చెవులో పుష్పమును, మెడకు గంధమును ధరించరాదు.

17 ప్ర. ఎట్టి పూవులు పూజకనర్హములు?

ఉ. తలవెంట్రుకలు కలసియున్నట్టియు, పురుగులచే తినబడినట్టియు, క్రిందపడినట్టియు, క్రిందటిదినమున కోయబడినట్టియు, పాలిపోయి కలిగియున్నట్టియు, వాడినట్టియు, బాగుగా వికసించనట్టియు, ఇతర ఉపయోగార్థము తేబడినట్టియు, వాసనచూడబడినట్టియు, ఇతరులచేవాడబడినట్టియు పువ్వులు భగవదారాధనకు పనికిరావు.

18 ప్ర. ఏజాతి పువ్వులు భగవదారాధనకు వాడవచ్చును? ఏజాతివి వాడరాదు?

ఉ. జాజి, సంపెంగ, మల్లి, మాలతి, తులసి, తామర, ఎఱ్ఱకలువ, నల్లకలువ, తెల్లకలువ, గన్నేరు, గరుడవర్ధనము, కొండగోగు, మందారము, అవిసె, పొగడ, కడిమి, పున్నాగ, చామంతి, మొదలగు సౌమ్యములైన సుగంధములగు పూలు భగవంతునికి పూజార్హములు, సంపెంగ పువ్వులకు నిర్మాల్య దోషములేదు. అదియుక్తి లేని శ్లోకము.

[illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible] పుష్పములున్ను, [illegible] పూజకు పనికిరావు,


కాని భగవద్గీతయందు 'పత్రం పుష్పం ఫలం తోయం' అన్నట్లు [illegible] శ్రద్ధతో సమర్పించబడిన [illegible] పూజాద్రవ్యములు [illegible] కావునట [illegible] భగవంతుని కేమియు భేదము లేదని [illegible] [illegible] [illegible]. ఇది పరమ భక్తులగు ప్రపన్నుల విషయమునకు మాత్రమే. సర్వ సామాన్యుల విషయమున కాదు.

19 ప్ర. స్త్రీలకును శూద్రులకును ఆరాధన చేయుట కధికారము కలదా?

ఉ. భర్తల అనుమతి పొందిన స్త్రీలును, తమ ఆచార్యుల అనుమతి పొందిన శూద్రులును పూర్తి [illegible] తప్పక తిరువారాధనను చేయవలెనని భారద్వాజ సంహితలో కలదు. ఇది శిష్టాచార సిద్ధమై యున్నది. కాని వీరు పంచసంస్కార సంపన్నులై యుండవలెను.

అన్ని రకములైన శ్రీవైష్ణవ సాంప్రదాయ

గ్రంథములు మావద్ద దొరకును.



[illegible]

1.	తిరువారాధన క్రమము (అష్టమ విధానము)	0-6-0	13	[illegible]	0-4-0
2.	డిటో (అభిషేక విధానము)	0-2-0	14.	[illegible]	0-4-0
3.	ప్రపన్న సంధ్యావందనము	0-[illegible]	15	[illegible]	2-8-0
4.	గురుపరంపరాది	0-3-0	16.	[illegible]	0-8-0
5.	[illegible] స్తోత్రము (తాత్పర్యముతో)	0-4-0	17.	[illegible] (వ్యాఖ్యానముతో)	3-8-0
6.	భక్తి పదవి	0-4-0	18.	శ్రీ [illegible] ,,	3-0-0
7.	ద్వయ మంత్రార్థము	0-4-0	19	[illegible] ,,	1-8-0
8.	శ్రీ రామానుజ చరిత్ర	0-[illegible]-0	20.	[illegible] (తాత్పర్యముతో)	1-0-0
9.	శ్రీ లక్ష్మీ స్తోత్రము	0-2-0	21.	[illegible]	0-12-0
10.	శ్రీ విశిష్టాద్వైత [illegible]	0-8-0	22.	[illegible]	1-0-0
11.	[illegible]	0-[illegible]-0	23.	[illegible]	7-0-0
12	శ్రీ రామానుజ సహస్రనామము	0-8-0	24.	[illegible]	7-0-0

(పోష్టు ఖర్చులు వేరు)

 దొరకు స్థలము,

ఆ. చి. శ్రీమన్నారాయణాచార్య

కార్యదర్శి: [illegible] విశిష్టాద్వైత ప్రచారిణి సంఘము.

[illegible] (వయా) [illegible]

తూర్పుగోదావరిజిల్లా

మహారాజపోషకులు.

1. శ్రీ రామానుజకూటం రామానుజయ్యగారు. — మద్రాసు
2. శ్రీ మాదిరెడ్డి విరూపాక్షరావు నాయుడుగారు. — మద్రాసు
3. శ్రీ తే. కం. కుమార రామానుజాచార్యులుగారు. — తాటిపర్తి

రాజపోషకులు.

1. శ్రీ పబ్బిశెట్టి పాపయ్య [illegible]గారు. — మద్రాసు

సహాయు[illegible]

1. శ్రీ కాండూరి జగన్నాథాచార్యులుగారు. — ఒంగోలు
2. శ్రీ ఇనగంటి వెంకటరావుగారు. — కొవ్వూరు
3. శ్రీ యమ్ వి. సీతారామానుజాచార్యులుగారు — నందిగ్రామం
4. శ్రీ ద్వారం బలభద్రరావుగారు — విశాఖపట్టణం

నారీవిభాగమునకు.

మహారాజపోషకులు.


1. శ్రీ మత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు. — ముదునూరుపాడు
2. శ్రీ మట్టపల్లి చంద్రమ్మగారు. — మద్రాసు

సహాయులు.

1. శ్రీ ఉదయగిరి సుబ్బమ్మగారు. — బెజవాడ



శ్రీ. ఉ. వే. శ్రీమాన్, తే. కం. రామానుజాచార్యులు గారు. ఈ పత్రికకు 116 రూప్యములు విరాళముగా సమర్పించినారు.



కృతజ్ఞత

శ్రీవిశిష్టాద్వైతప్రచారకసంఘము తరపున కోదకొండలో నూతనముగా నిర్మించబడిన రామానుజకూటములో కే॥శే॥రిటైర్డు డిప్యూటి కలెక్టర్ శ్రీమాన్ ముడుంబైరామానుజాచార్యులు వారి జ్ఞాపకార్థము వారి ధర్మపత్ని శ్రీరంగనాయికమ్మగారు సుమారు రు 500–0–0 లు వెచ్చించి ఒక బావిని ధర్మముగా నిర్మించిరి, వారికి మాసభతరపున కృతజ్ఞత తెలియజేయుచూ వారివంశము ఆచంద్రార్కముగా అష్టైశ్వర్యములతో వర్ధిల్లుగాక యని శ్రీయఃపతిని ప్రార్థించుచున్నారము.

—:సవినయమనవి:—

౧. మాస్వంత ప్రచురణములనుతప్ప యితర ప్రకటనలను వేటిని ఈపత్రికలో ప్రచురించజాలము.

౨ గ్రంథవిమర్శనలను గాని సమీక్షలను గాని అభిప్రాయ ప్రకటనలను గాని యిందు చేయజాలము గాన గ్రంథకర్తలందు నిమిత్తమై తమ గ్రంథముల పంపవలదని మనవి.

3. భక్తి ప్రచారమున కుపయోగించు వ్యాసములనే గాని తదితర వ్యాసములను పుస్తకములను యిందు ప్రచురించజాలము.

ఇట్టి వ్యాసములైనను రెండుపేజీలకు మించకుండగ విడివిడి అక్షరములతో వ్రాయబడి యుండవలయును. గ్రామ్య, అశ్లీల, వ్యక్తిదూషణాదులు లేకుండగా జ్ఞాన, భక్తివైరాగ్య పూరితములై సహనము, సమత్వము, సత్యము, సవినయము, సదాచారము, వీటిని,ప్రబోధించు నవై సంపాదక,వర్గ సమ్మతిని పొందినవాటిని మాత్రమే,ప్రచురించగలము. శతకములు, ప్రబంధములు, నాటకములు, మున్నగు, గ్రంథములను, సామాన్యముగ,, రెండుపేజీలకు, మించియుండు వ్యాసముల ప్రచురించజాలము, ఏవ్యాసములు, ఎపుడు ఎటుల, ప్రచురించుట, యనునదియు, లేక, మాని వేయునదియు వ్యాసములోతీసివేయుట, కలుపుట, లేక, సవరణలుచేయుట, మున్నగు, అధికారమున్ను, సంపాదకవర్గ

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము.

(మదరాసుశాఖ)

ఈసంఘమువారు చాలనుదుకుగా, స్థిరమును సర్వ జనోపయోగకరమును అగు పెక్కు కార్యములను మిక్కిలి ఉత్సాహముతో జరిపించుచు సంఘోద్దేశముల నమలు జరుపుచున్నారు-

1—7—49 తేదిశుక్రవారం ఉదయం గం 7-0లకు బాలబాలికలకు సదాచారసంపన్నులును సత్ప్రవర్తకులును, సంప్రదాయ పరిజ్ఞానులును అగునట్లు శిక్షింపబడుటకై చెన్నపురిలో మింటు స్ట్రీటులోని నెం 407 న శ్రీమాన్ సింగంశెట్టి యతీంద్రుల శ్రేష్ఠిఛారిటీసు వారి భవనమున ఉపన్యాస భూషణ శ్రీ.ఉ.వే-శ్రీమాన్ కాండూరి రామానుజాచార్యులవారి అధ్యక్షత క్రింద. శ్రీ. ఉ. వే శ్రీమాన్ పండిత చక్రవర్తి శ్రీనివాస రంగాచార్యులుగారిచే ప్రారంభింపచేయబడెను. ప్రస్తుతం 10మందిపిల్లలు మాత్రమే యిందుశిక్షణ బడయుచున్నారు. క్రమముగ పెక్కురీ పాఠశాల వలన లాభమును పొందు సూచనలుగలవు. ఈ ఉత్సవములో అచ్చటి కార్యనిర్వాహక వర్గసభ్యులందరును అత్యుత్సాహముతో పాల్గొనిరి-

చెన్నపురియందే, వరాహముత్తుయప్పన్ వీధిలోనున్న శ్రీ వరదరాజ పెరుమాళ్ళ సన్నిధిలో శ్రీమాన్ మొగిళ్ళ పురుషోత్తంగారిచే జరిపించబడుచున్న శ్రీ పెరియాళ్వారుల తిరునక్షత్రమహోత్సవ సందర్భములో ఈ సంఘమూ జమాన్యము: శ్రీ పెరియాళ్వారు వైభవము ప్రతిదినము ఒక్కొక్క పండితునిచే ఉపన్యాసము గావింపబడుచున్నది.

ఇంకను ఈసంఘమువారు పెక్కు ప్రచారకార్యక్రమములను నిర్వహించ సంకల్పించియున్నారు.

చీరాల

క్రిందటి పత్రికలో ప్రకటించినరీతిగా యీగ్రామమున జ్యేష్ఠమాస సభ అతివైభవముగానిర్వహింపబడెను. పురవాసులు చూపిన శ్రద్ధాభక్తులు వర్ణనాతీతము- అత్యుత్సాహముతో అన్ని సమయములలోను స్త్రీలు పురుషులును 5,6 వందల మంది పాల్గొనుచుండిరి. జిజ్ఞాసువులగు పెక్కురు భక్తులుసభలో పాల్గొనితమసంశయములనుపండితులకు తెలియపరచి సరియైన సమాధానములను బడసి సంతుష్టాంతరంగులై సంఘసేవను ప్రశంసించిరి. ప్రతిసంవత్సరము ఇట్టి సభనీ నగరమున జరుపుటకు ఉత్సాహమునుసూచించిరి. ఇట్లు నిర్విఘ్నముగా జరుపుటకు తోడ్పడిన అచ్చటి ఆహ్వానసంఘ సభ్యులకు శ్రీఃపతి సకలవిధసమృద్ధులను సమకూర్చుగాక.

ఇచ్చట ఈక్రింది సభ్యులతో ఒక శాఖాసంఘము ఏర్పరచబడినది

శ్రీ ముదద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనరసింహ కుమార తిరువేంగడ తాత దేశికాచార్యులు అయ్యవార్లంగారు అధ్యక్షులు.

శ్రీ కుంటూరు శేషయ్యగారు. ఉపాధ్యక్షులు

శ్రీ పద్మనాభుని బాపనయ్యగారు.

శ్రీ గొల్లపూడి నారాయణగుప్తగారు

గౌరవాధ్యక్షులు.

శ్రీ పువ్వాడ గోపాల స్వామిగారు.

శ్రీ ముప్పాల నాగభూషణం గారు.

సంయుక్త కార్యదర్శులు

శ్రీ ముప్పాల లక్ష్మయ్యగారు సహాయ కార్యదర్శి

శ్రీ పూటకూరి ఆంజనేయులుగారు కోశాధికారి

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ ఆషాఢమాస పండిత పరిషత్

ఆహ్వానపత్రిక.

(గుంటూరుజిల్లా) ఒంగోలు శ్రీ కోదండరామస్వామివారి కోవెలలో.

స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర ఆషాఢ బ|| 1 శుక్రవారము. (ది 15-7-49 తేదీ) మొదలు వరుసగా 3 రోజులు గుంటూరుజిల్లా ఒంగోలు నగరమందలి శ్రీ కోదండరామస్వామివారి కోవెలలో శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ ఆషాఢమాసపండిత పరిషత్ సభలు మహాకవి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శ్రీమద[illegible] సమయోద్దండ కోలాహల లక్ష్మీనరసింహ కుమార తిరువెంకట తాత దేశికాచార్యులయ్యవార్లంగారి (తక్కెళ్ళపాడు) యొక్క అధ్యక్షతక్రింద జరుపబడి పెక్కురు పండితులచే వివిధవేదాంత విషయములు ఉపన్యసింపబడును.

ప్రతిదినము ఉదయమున గం|| 8-0 లగాయతు 10-0 వరకున్ను; సాయంకాలము గం|| 4-0 లగాయతు 7-0 వరకు పండితులచే వేదాంతోపన్యాసములివ్వబడును.

ప్రతిదినము మధ్యాహ్నమున గం|| 3-0 లగాయతు 4-0 వరకు స్త్రీలకు ప్రత్యేకము. విదుషీమణులచే వేదాంతోపన్యాసము లివ్వబడును.

ప్రతిదినము ఉదయమున పండితులవిడిదిలో గం|| 5-30 మొ|| గం|| 6-30 వరకు తిరువారాధన, తీర్థప్రసాదగోష్ఠియును, పిమ్మట గం|| 6-30 లగాయతు గం|| 7-30 వరకు భాగవతబృందము తిరువీథ్యుత్సవమున్ను జరుగును.

కావున ఆస్తికులు ఈ కార్యక్రమమునందు పాల్గొని ఆనందించ కోరుచున్నారము

ఇట్లు

ఆహ్వాన సంఘాధ్యక్షులు [illegible] సుబ్రహ్మణ్యం.

ఉపాధ్యక్షులు దేసు సుబ్రహ్మణ్యం.
" " " పిచ్చిశెట్టి వెంకటసుబ్బారావు.
సహాయకార్యదర్శి గొల్లపల్లి లక్ష్మీనరసింహం.
" " " ఉత్పల శ్రీనివాసాచార్యులు.
సహాయకార్యదర్శులు పొత్తూరు వరదరాజం.
" " " సూరి వెంకటేశ్వర్లు.
" " " కాండూరి భగవన్నాథాచార్యులు.
" " " ఉత్పలతిరువెంగళాచార్యులు,
" " " కాండూరి కస్తూరిరంగాచార్యులు.
కోశాధికారి ముప్పాల సుబ్బారావు.

కేంద్రసంఘ కార్యదర్శులు:-
తె. కం. గోపాలాచార్యులు.
ఉ. వి. శ్రీమన్నారాయణాచార్యులు

పండితుల విడిది:- [illegible]

[illegible] వద్ద [illegible]

ప్రతిదినము మధ్యాహ్నమున సంస్కృత ద్రావిడ వేదాంత పరీక్షలు జరుపబడును. శ్రీ పెరుందేవి స్మారక బహుమతులు, బిరుదములు యివ్వబడును.

కారణాత్మకుఁడగు పరమపురుషునిచే నిర్మితము లగుటచే జాతులతనిచే సృజింపబడిన వనుటయు సమంజసము. మానవశక్తి భగవదధీన మగుటచే సంకేతమాధునిక మైనను నీశ్వరపర్యాంతమది కారణత్వమును జాటుచున్నది. దీనికొక దృష్టాంతమర యుదము. లోకమందు ఫలవృక్షములకు సంబంధించిన ఫలములను కాలక్రమమున నందలి గుణాకార పరిణామ విశేషములను బట్టి "పిందె, యనియు, కాయ యనియు, పండనియు వ్యవహరించుచున్నారు. చెట్టునబయలుదేరిన కాయలీవిధమున వివిధనామముల నొందుటకుగారణమందలి పరిణామమే. ఆమార్పే యాపదార్థమందు లేనిచో నామకరణమే జరుగదు గదా. కాన జాతులు జన్మసిద్ధములని చెప్పవలయును.

మరియు భూలోకమందన్నిటిలోను గుణకర్మము లణు సంయోగసంఘాతములచే భిన్నభిన్న రూపములను దాల్చుట మనము చూచుచున్నాము. పాకవిశేషమునననుసరించి యొకేవస్తు వొకగుణము నందే తారతమ్యమునొందుటగలదు. వృక్షాదులకు సహితము పృథ్వీజలసంయోగాదు లొకేవిధముగా నున్నను భేద మవగతమగుచున్నది. అందుకుగారణ మణుసంయోగవిశేషమే. లేనిచో నీభూమియందిన్ని జాతుల వృక్షములు, లతలు మున్నగునవి యుండ వలసినబనిలేదు. వానియందలి గుణకర్మ తారతమ్యామునననుసరించియేగదా వృక్షాదులకు వివిధనామము లుత్పన్న మయినవి. నామమునుగూర్చి వస్తుగుణాదులు, మానవుని బుద్ధివిశేషము గారణములు. అందేకారణములేకున్నను నామకరణము సున్న. గుణాది వైషమ్యముచేతనే సృష్టియేర్పడును. గాన బ్రాహ్మణాది జాతులును పుట్టుకతోడనేగల్గుచున్నవి కానితరువాత వచ్చినవికావు. గుణకర్మల ననుసరించి యాయా జాతులు పోల్చుకొనఁబడుటచే వానికి వర్ణములని పేరుగలిగినది. వర్ణశబ్దము 'వృఞ్ వరణే' అను ధాతువు వలనబుట్టినది. దీనివలన వర్ణించుకొనునది వర్ణమని దేలినది. అజాతులు దేశకాల భేదములనంది యనేక విధములుగా బరిగణింపబడుచున్నవి.

ఈజాతులకు పుట్టుకతోడనే వాటిశక్తినననుసరించి కొన్నిధర్మములు విహితములయి యున్నవి. అందు సామాన్య ధర్మములుకొన్ని, విశేషధర్మములు కొన్నిగలవు.

దయ, సత్యము, శౌచము, సంతానము గనుట, సవర్ణవివాహము మున్నగునవి వర్ణ ధర్మములు.

సత్వగుణప్రధానమైన బ్రాహ్మణజాతికి దానివలన గలిగిన బుద్ధిబలముచే వేదాదివిద్య లభ్యసించుట, ఇతరులకు చెప్పుట, యజ్ఞములు చేయుట, చేయించుట, దానముచేయుట, స్వీకరించుట మున్నగునవి బ్రాహ్మణజాతి ధర్మములు.

క్షత్రియునకు బాహుజలక్షణమైన బలముచే ప్రజారక్షణముచేయుట, చదువుకొనుట, యజనము, దానముమున్నగునవి ప్రత్యేక ధర్మములు.

వైశ్యునకు అధ్యయనము, యజనము, దానము, కృషి, పశుసంరక్షణము, వాణిజ్యము, వడ్డీ వ్యాపారము మున్నగునవి ప్రత్యేక ధర్మములు.

శూద్రునకు కష్టసహిష్ణుత, మానవసేవ, పురాణేతిహాస పఠనము, వృత్తులను పోషించుట మున్నగునవి ప్రత్యేక ధర్మములు. శరీరము నిలుచుటకు శిరము, బాహువులు, తొడలు, పాదములు పరస్పర మెట్లవసరములో యట్లే బ్రాహ్మణాది వర్ణములుపరస్పర సహకారమున గాని నిలువజాలవని దీనిచే విదితమగుచున్నది.

ఈపైజాతులు తమ జీవితములను బాగుగా నడుపుకొనుటకుగాను జీవితకాలభాగములకు సంబంధించి ఆశ్రమములేర్పరుపఁబడినవి. అవి బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము అని నాల్గువిధములు. ఈనాల్గాశ్రమములు మానవ జీవితపరమావధిని నాల్గు భాగములుగా జేసి యందొక్కొక్క భాగమందొక యాశ్రమము నాశ్రయించుటుచితము.

-:బ్రహ్మచర్యాశ్రమ ధర్మములు:-

ద్విజులు తమకు విహితమైన ప్రకారము ఉపనీతులై వేదాభ్యాసముచేయుట, ఇతరులు పురాణేతిహాసపఠనముచేయుట, ఇంద్రియ నిగ్రహము నలవఱచుకొని మనస్సును పారమార్థిక జీవనమున కనుకూలముగావించుకొనుట, శరీరము భోగపరముగాకుండ చూచికొనుట, బ్రహ్మతేజస్సును వృద్ధినొందించుకొని దీర్ఘాయువునకుఁదగిన యవకాశమును గల్పించుకొనుట, ఇంద్రియనిగ్రహము మున్నగు నానికొఱకు వాఙ్నియమము, చేష్టానియమము, గలిగియుండుట,విలాసవస్తువులనుగోరకుండుట.మత్తు పదార్థములను స్వీకరించకుండుట, స్త్రీలతో మాటలాడకుండుట మున్నగునవి, బ్రహ్మచారిలక్షణములు

-: గృహస్థాశ్రమ ధర్మములు :-

సంసారవాంఛను సాధారణముగానుంచుట. అతిథిపూజ, నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానము, పంచమహాయజ్ఞానుష్ఠానము. క్రతువులొనర్చుట, వంట చేసికొనలేనివారికి సహాయముచేయుట, ఋతుకాలమందే స్వభార్యతో గలయుట, పర్వములసతిని గవయకుండుట, పరస్త్రీ సోదరత్వము మున్నగునవి గృహస్థాశ్రమ ధర్మములు.

-: వానప్రస్థ ధర్మములు :-

వానప్రస్థాశ్రమము సంతానముగలిగినపిమ్మట చిత్తశాంత్యర్థము స్వీకరింపవలయును. శాకఫల భోజనము, అకామత్వము, మహాపురుష సంసేవనము మున్నగునవి.

-: సన్న్యాస ధర్మములు :-

మోక్షేచ్ఛతోనుండుట, భిక్షాచరణము, ఏకవారాశనము, పరిమితభోజనము, కాషాయవస్త్ర ధారణము, త్రిదండధారణము మున్నగునవి.

మానవుడీవిధముగా నాశ్రమధర్మముల నాచరించి మోక్షేచ్ఛగలవాడై పరమపురుష శరణాగతినిచేసి పరంధామమున పరమానందము ననుభవించుటే పరమప్రయోజనము. అందుకు ప్రయుక్తమగు ప్రతిపత్తియే సన్న్యాసము. దానిని దెలిసికొనుటకు విశిష్టాద్వైత మతమే శరణ్యము.కనుక ప్రజానీకము దానినే యాశ్రయించుగాత.

శ్రీ కృష్ణార్పణమస్తు.



శ్రీమాన్

ని. కం. శ్రీ భాష్యకారాచార్యులుగారు

శ్రీరామతీర్థం.

తం దృష్ట్వా శ్లోకార్థము.

శ్రీమద్రామాయణము "కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం" అనురీతిగ పిరాట్టిదివ్యచరితమును ప్రతిపాదించునదిగ పూర్వాచార్యనిర్వాహము. శ్రీపిళ్ళైలోకాచార్యులువారు; "ఇతిహాస శ్రేష్ఠమాన శ్రీరామాయణత్తాల్ శిఱైయిరుందవళేత్తమ్ శొల్లుగిఱదు" అనిపిరాట్టియొక్క దయాగుణము

ముఖ్యముగా తీసుకొని శ్రీ రామాయణముచే పిరాట్టియొక్క ప్రభావమే ప్రతిపాదించ బడుచున్నట్లు సాయించిరి. శ్రీభట్టరులు. "ఉద్బాహుస్త్వము పనిషదసావాహ్నైకానియస్త్రీ, శ్రీమద్రామాయణమపిపరం ప్రాణితి త్వచ్చరిత్రే" అని సాయించిరి. "శ్రీమద్రామాయణం త్వచ్చరిత్రే పరంప్రాణితి;" అనిపిరాట్టి వైభవముందే ప్రధానోద్దేశముగల దగుటచే యీరీతిగ యింతకాలము ప్రచురించబడుచున్నది. ఇట్లు పిరాట్టివైభవమును ప్రతిపాదించుచున్న శ్రీరామాయణములో "ఏకైకమక్షరం ప్రోక్తం." అనునట్లు అత్యన్తసారతరార్థ భోధకము, వ్యాంగ్య ప్రధానమగుటచే నుత్తమకావ్యమగు నీప్రబంధమున, పిరాట్టిపెరుమాళ్లను యనుభవించిన యీ విషయము విన్నవించుచున్నాడ. ఇయంసీతా కింత్వా మన్యత అను నీరెంపు సమయములందలి యపరాధమును క్షమాపణ చేయుచున్నారు. మొదట నీశ్లోకము శ్రీ రామాయణములో చూచెదము. తంచృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహం, బభూవహృష్టా వైదేహీభర్తారం పరిషస్వజే.

తందృష్ట్వేత్యాది. "చతుర్దశసహస్రాణి రక్షసాం భీమ. కర్మణాం। ఖరదూషణముఖ్యానాం నిహతాని మహామృధే॥ అర్ధాధిక ముహూర్తేన రామేణనిశితైశ్శరైః,అహోబతమహత్కర్మరామస్య విదితాత్మనః. అహోవీర్యం అహోదాక్ష్యం విష్ణోరివ హిదృశ్యతే॥ ఇత్యేవముక్త్వాతేసర్వేయయుర్దేవా యధాగతం". అన్నరీతిగా పదునాలుగు వేల రాక్షసులను క్షుద్రమృగములను వేటాడినట్లు, ధనుర్మాత్రసహాయులై సంహరించి దేవతలచేకొనియాడబడి, "ఏతస్మిన్నంతరే వీరోలక్ష్మణస్సహసీతయా, గిరిదుర్గా ద్వినిష్క్రమ్య సంవివేశాశ్రమంసుఖీ. తతోరామస్తువిజయీ పూజ్యమానోమహర్షిభిః, ప్రవివేశాశ్రమం వీరోలక్ష్మణేనాపి పూజితః," అనురీతిగా మహర్షులచే పూజించబడుచున్నవారై గిరిదుర్గమునుంచి పిరాట్టినివేంచేపుచేసుకొని వేంచేసిన లక్ష్మణుల (ఇళైయపెరుమాళ్లు) చే పూజించబడుచు నాశ్రమమును ప్రవేశించిన పెరుమాళ్లను సేవించి పిరాట్టి యుద్ధాయాసముచే శ్రమచెంది యున్న పెరుమాళ్ల సుకుమారశరీరమునకు, స్తనతటములచే వేడిగల్గించి వ్రణబాధను తొలగించుచున్నారు.

1తం. కింత్వామన్యత అనెడు శ్లోకమున "స్త్రియం పురుష విగ్రహాం" అని పిరాట్టిసాయించెట్లుగా పిరాట్టిని యరణ్యమునకు తీసుకొని వెళ్లుటకు జంకిన పెరుమాళ్లను

కిం,త్వామన్య తేత్యాది.

తండ్రిగారియాజ్ఞను పాలించుటకు రాజ్యం వావనవాసోవా, యని సమకోటిగా రాజ్యమునకు తలంచిన వనవాసమును, "వనవాసోమహోదయః" అని వనవాసమందు సౌముఖ్యముకనపరచి, "వనవాససుముఖులను" తిరునామముంచదగిన రీతిగా వనవాససుముఖులై పిరాట్టియొక్క సౌకుమార్యాదుల ను తిరువుళ్లమందుంచుకొని "మేము తిరిగివేంచేయువరకు తిరువయోధ్యలో మామగారు అత్తగార్ల పరిచర్యచేయుచు నుండవలెనని కోరిన పెరుమాళ్ల వాక్యములను, వ్రణముపై క్షారముజల్లిన రీతిగ ననహ్యించుకొని ప్రేమాభిమానములచే నిందించుచున్నారు. (సాంత్వ్యమానాతురామేణ మైథిలీ జనకాత్మజా, వనవాస నిమిత్తాయ భర్తారమిదమబ్రవీత్. సాతముత్తమసంలిగ్నాసీతా విపులవక్షసం, ప్రణయాచ్చాభిమానాచ్చ పరిచిక్షేప రాఘవమ్.)

కింత్వామన్యతవైదేహః, మిమ్ముల్లను మా తండ్రిగా రేమనితలంచిరి. చక్రవర్తి చేతులోగాని అత్తగారైన కౌసల్యైయార్ చేతులోగాని మమ్ముల నప్పచెప్పలేదే. "ఇయంసీతామమసుతా" అని మీచేతులోగదా మమ్ములనుంచినది. పూర్ణస్త్రీత్వముగల స్త్రీభర్తృవిరహమందెట్లుండగలదు. ఆర్తార్తే ముదితే హృష్టా ప్రోషితే మలినీ కృశా, మృతే

మి)యేతవాపత్యౌ సా(స్త్రీ)క్షేయా పతివ్రతా. అను శాస్త్రము చెప్పినది, భర్తృభార్యలు వేర అను వారికిగదా. నాకుశరీరము ఆత్మ మీారేయని మా తండ్రిగారు చెప్పినారుగదా.

1 తం రాక్షస భూయిష్టమైన ప్రదేశమునకు సీతాదేవిని తీసుకొని వెళ్లుటకు భయపడినవారు. (పూర్వోక్త పరామర్శ)

2 తం. పిరాట్టి స్త్రీయం పురుషవిగ్రహం అని యధిక్షేపించగా కోపముచెంది పదునాలుగు వేల రాక్షసులను చంపి పిరాట్టిచేయిపట్టి చూపినవారు. (ప్రసిద్ధి).

3 తం. పడుకసైపడినపుష్పమునకూడ శ్రమ చెందెడి సౌకుమార్యముగలవారు.

4 తం. ప్రీతితో చూచినచో శ్లేష్మమైన తేజస్సుగల తిరుమేనిగలవారు,

5 తం. ఋషులనుగురించి చేసినప్రతిజ్ఞను సముద్రఘోషకాకుండా నిర్వహించుటచే పూర్ణులు.

6 తం. శత్రువుల బాణములచే పుండ్లమచ్చలు కాయలుగలిగి రత్నఖచిత స్వర్ణాభరణమువంటి దివ్య మజ్గళవిగ్రహము గలవారు.

1 దృష్ట్వా. సంపెంగపూలమాలికను పన్నీరుతో తడిపివేయువారువలె, యుద్ధాయాసము చేచమర్చిన తిరుమేనిని తమ మాపుయను పన్నీరుచే తడపి.

2 ఎండచే శ్రమపడినవారికి తటాకప్రవేశము వలె రాక్షస బాణములను కిరణములచే పీడితమైన తిరుమేనిని తనకటాక్షమనెడి పూర్ణతటాకములో స్నానము చేయించి.

శత్రుహన్తారం:-శత్రు నిరసనముచే వచ్చిన శ్రైష్ఠ్యము. "సమోహంసర్వభూతేషు" అను పెరుమాళ్లకు శత్రువులు కలరాయన, జ్ఞానీత్వాత్మైవ, మమప్రాణాః ఇత్యాదులచే నాశ్రితవిరోధులే తమకు విరోధులు.

మహర్షీణాం సుఖావహం:- 1 యుద్ధారంభమునుండి యేమగునోయను భయముగల మహర్షులభయము తీర్చి వారికి సుఖమును కలుగజేసినవారు.

2 తమ పోష్యకుటుంబమును సుఖముగలదిగా జేసి తమ సత్తనుకాపాడినవారు.

బభూవ:- మాల, పరిమళము, వలె యత్యన్తసుకుమారమైన దివ్యమజ్గళ విగ్రహము, దివ్యస్వభావముగల పెరుమాళ్లు కఠిన ప్రకృతులగురాక్షసులతో యుద్ధముప్రారంభించినది మొదలు ప్రేమాతిశయముచే సత్తనుచెడగొట్టుకున్న పిరాట్టి తమశరీరమున నొకింతయు శ్రమలేక వేంచేసియున్న పెరుమాళ్లను సేవించి సత్తలభించిరి.

హృష్టా:- "సతిధర్మిణిధర్మాః" యనునట్లు ఆమె సత్తలభించినది మొదలు హర్షముచెందుట. రామ సౌన్దర్యము పూర్తిగసేవించి మనస్సు వారియెడల ప్రవణముచెందినరీతి.

వైదేహీ:- 1. జనకమహారాజు గర్భమందు జన్మించకపోయినచో నాకీఫలము లేదుగదా.

2. ఈకులములో జన్మించకపోతే పెరుమాళ్లు వివాహమాడరు గదా.

3. ఈకులములో జన్మించనిచో యీవిల్లుకు చెల్లెలును కాజాలను. విల్లుతో సంబన్ధములేనిచో పెరుమాళ్లు పరిగ్రహించరు.

4. ధనుర్భంగమాత్రముచే తమను తమ వంశమును పెరుమాళ్లకు సమర్పించిన జనకమహారాజీయాకారమును చూచినచో నేమగునురో.

5. "పుంసాందృష్టి చిత్తాపహారిణం" అనునట్లు సమస్తమైనవారి నాకర్షించునట్లు స్థ యీా స్థితి నాతండ్రి లేకుండానే నొక్కరితనే చూచుచున్నానే యని పితృస్మృతిచేయుచున్నారు.

భర్తారం:- 1 నాచెయ్యిపట్టిన నాటినుండిపతి యని మాత్రమనుకొనుచున్నారు. యిప్పుడుగదా

ఞుధృషా ధారణ పోషణయోః	ధృషా ధాత్వర్థమైన ధారణ పోషణములు రెండును నిల చినవి.

పరిషస్వజే:-1 ఆలిఙ్గనముచేసుకున్నారు. 2 పూర్తిగతడవినారు. 3 చాలినంతగా తడవినారు. 4 తేట్లు తీసినట్లు తడవినారు. శరములచే తగిలిన దెబ్బలన్నియు మాయువరకు స్తనతటముతో వెచ్చచేసినారు. శరవ్రణముల కాలిఙ్గనమే మందైనపుడు శరవ్రణములెన్నైనను సరే.

అన్తరంగమందు కలిగిన పుండుకు కూడమందైన యీయాలిఙ్గనము చర్మగతమైన వ్రణములను మాదగుట కింపునర్న్యాయసిద్ధము. ఒకలతయొక వృక్షమునాశ్రయించిగదా యుండును. "భర్తారమవలం బ్యైవభార్యాయాస్థితిరిష్యతే." అవలమ్బ్యద్రుమంవల్లీ స్థీయతే నవినాద్రుమ"మ్మనునట్లు, నిత్యసంయోగస్థితిరూపమైన భర్తృత్వాకార మొక వృక్షమునకున్నపుడు లతకు భార్యాత్వాకారముండదా.

తం అనుపదము పెరుమాళ్ల దివ్యమఙ్గళవిగ్రహముయొక్క సర్వాకారములను చెప్పుచున్నది. (దృష్ట్వా యనునది, ఆసర్వాకారములను చూచుటకు తగినకన్నులుగలవారుపిరాట్టి. (శత్రుహన్తారం మహర్షీణాంసుఖావహం) అనుటచే నాశ్రితుల కార్యములచేసిన నాడు తప్ప వీరిని చూడకన్నులేదనుట. (బభూవ) ఆసర్వేశ్వరునకు అతిశయము కలుగచేసి సత్తలభించినది. (హృష్టా) సతిధర్మిణి. ధర్మాః. (వైదేహీ) ఉపకారస్మృతిచేయుచున్నారు. (భర్తారం) పితుర్దశగుణం మాతా అనునట్లు తన కార్యము చేసుకున్నారు. (పరిషస్వజే) ఆశ్రిత సంరక్షణమువల్ల కలిగినగర్వమునకు పారుతూము పెట్టినారు.



భగవద్రామానుజులు—శ్రీకంఠులు

న్యాయశిరోమణి శ్రీ ఉ॥ వే॥ శ్రీమాన్

వేదాల తిరువెంగళాచార్యులుగారు

గుంటూరు.

భగవద్రామానుజులు శ్రీకంఠ భాష్యము నపహరించి తనభాష్యమును నిర్మించిరని ఒకరు వ్రాసిరట. అది అయుక్తము. ఉభయగ్రన్థములను పరిశీలించిన సకలవిద్వాంసులకును వీరిరువురిప్రతిభా తారతమ్యము స్పష్టపడగలదు. అదిఅటుండనిండు. అప్పయ్య దీక్షితులు శ్రీకంఠభాష్యమునకు శివా

ర్క—మణి దీపికయను వ్యాఖ్యవ్రాసెను. అతడు "వ్యాససూత్రమిదంనేత్రం విదుషాంబ్రహ్మదర్శనే, పూర్వాచార్యైః కలుషితం శ్రీకంఠేన ప్రసాద్యతే" అను శ్రీకంఠశ్లోక వ్యాఖ్యానములో "పూర్వాచార్యైః" అనుపదమునకు అర్థముగా భగవద్రామానుజులను వ్రాసియుండెను. అదియుగాక శ్రీ రామానుజులు 1150 క్రీస్తుశకముననుండెను.

శ్రీకంఠుడు 1385 లోని శ్రీవల్లభాచార్యుల తరువాతవాడు. ఎట్లనగా శ్రీవల్లభాచార్యులు తన భాష్యములో "అంతస్తద్ధర్మోపదేశాత్" అను అంత అధికరణఆదిమసూత్ర భాష్యమున బ్రహ్మకు శరీరము లేదనియు హిరణ్య మనగా ఆనందమనియు కారణము కార్యలక్షణమనియు, కావున హిరణ్యశ్మశ్రుః ఇత్యాదిశ్రుతి వాక్యమునకు ఆనందస్వరూపుడర్థమని చెప్పి "ధ్యేయస్సదా సవితృమండల మధ్యవర్తి నారాయణః" అను శ్లోకము నుదహరించియుండు "హిరణ్మయవపుః" అను చోటివపుః పదము స్వరూపమునే బోధించుననియు, శరీరము బ్రహ్మకున్నదనుచో నతడు జీవుడే అగుననియు వ్రాసిరి. ఇంతమాత్రమున నిట వల్లభాచార్యులు నారాయణపరత్వము నుడివెనని యసూయపడి శ్రీకంఠుడు ప్రకృతాధ్యాయమున గాని పాదమున గాని సంగతముగానున్నను నారాయణపరత్వమును పూర్వపక్షమొనర్చి రుద్రపర్వతమును నిరూపించెను. యిందువలన శ్రీకంఠుడు వల్లభాచార్యుల భాష్యము నెరిగినవాడనియు సతనితరువాత వాడనియు స్పష్టము. అంతేగాక శ్రీ వల్లభాచార్యుని అను భాష్యమునకు వ్యాఖ్యచేసిన పురుషోత్తమజీ మహారాజు తన ప్రకాశవ్యాఖ్యలోని పలుతావుల "శ్రీరామానుజ భాష్యచోరః శైవః" అని స్పష్టముగా శ్రీకంఠుడు రామానుజభాష్యము నపహరించెను. అనగా భగవద్రామానుజుల శ్రీ భాష్యమును జూచియే తనభాష్యమును నిర్మించుకొనెనని స్పష్టపఱచెను. అంతేగాక అతని గ్రంథమును జూచినను అతడు చాలా అప్రౌఢుడగుట స్పష్టముగానే తెలియవచ్చును. కావున యిట్లు పైన జెప్పిన ప్రమాణముల వలన భగవద్రామానుజులకు రెండువందల సంవత్సరముల తరువాత యుదయించిన శ్రీవల్లభాచార్యులకు తరువాతవాడు శ్రీకంఠుడని నిర్వివాదముగా స్పష్టపడుచున్నది. అంతేగాక శ్రీభాష్యమును జూచియే శ్రీకంఠుడు తనభాష్యమును వ్రాసెనని స్పష్టము. ఈవిషయము పూర్వపక్షులు ఉభయ భాష్యములకు సమానవిషయము లున్నవను నిరూపణమువలనను గూడ ప్రమాణితము. శ్రీకంఠుడు భాష్యకారులకు చాలాతరువాత వాడగుటఅత్యంతనిర్వివాదముగా పైనజూపిన ప్రమాణములవల్ల స్పష్టపడినదిగదా. యిపుడు తనభాష్యమునందు గన్పడు శ్రీభాష్యస్థ విషయములు ఆ. శ్రీకంఠుని చౌర్యమును స్పష్టపఱచునేగదా. శ్రీపురుషోత్తమజీ మహారాజు వాక్యముగూడా ఘంటాఘోషముగ చెప్పుచున్నదిగదా. శ్రీకంఠుడు 15వ శతాబ్దములోను భగవద్రామానుజులు 12వ శతాబ్దములోనూ యుండిరి. కావున రామానుజుల భాష్యమునే శ్రీకంఠుడు దొంగిలించెననుట స్పష్టము. అయితే శంకరునితో నీతనివాదము మాధవ కృత శంకరవిజయమున గన్పట్టుటలేదా అందువలన శంకరుని సమకాలికుడగునితడు భగవద్రామానుజులకు పూర్వుడు కాదగునుగదా యని యొక అనాలోచిత ఖండన యున్నది. అదిపొరపాటు. శంకరునితో వివాదపడినది నీలకంఠుడు. శ్రీకంఠుడుకాడు సర్వత్ర శ్రీకంఠుడనియే యీ భాష్యకర్తకు వాడుక. శ్రీకంఠేన ప్రసాద్యతే అనియు "మధురో భాష్య సందర్భః శ్రీకంఠీయః ప్రసాద్యతే" యని రెండవసారియు వ్రాసిరి. కావున శంకరుని వాదము నీలకంఠునితో గాని శ్రీకంఠునితో గాదు. శితికంఠుడు తనభాష్యము శంకరునకు ఓడినవెంటనే

తగులబెట్టెను. "దదాహభాష్యం సహిశైవ వర్యః" అని యిందులకు ప్రమాణము. ఈకారణములన్నియు చక్కగా పరిశీలించి సమన్వయించుకొన్న విద్వాంసులు ఈక్రిందినిర్ణయమునకు రాకపోరు.

శ్రీకంఠుడువేరు. శితికంఠుడు వేరు. శంకరునితో వివాదపడినది శితికంఠుడు గాని శ్రీకంఠుడు గాదు. 1385 లోని శ్రీవల్లభాచార్యుల భాష్యము లోని అంతరధికరణమును పరామర్శించిన శ్రీకంఠుడు 1150 లోని భగవద్రామానుజులకన్న చాలా అర్వాచీనుడు. యీవిషయము శ్రీకంఠభాష్యవ్యాఖ్యాతయగు నప్పయ దీక్షితుడు "పూర్వాచార్యైః అను శ్రీకంఠశ్లోకస్థపదవ్యాఖ్యానమున రామానుజులను గ్రహించి స్పష్టపఱచెను. భగవద్రామానుజుల భాష్యమును దొంగిలించి తన భాష్యమును శ్రీకంఠుడు నిర్మించుకొనెను. ఈ వి ష య ము పురుషోత్తమజీ మహారాజు శ్రీవల్లభకృత అను భాష్యవ్యాఖ్యానమున "శ్రీరామానుజ భాష్యచోరః శైవః" అని స్పష్టముగా చెప్పియున్నాడు.

శ్రీ పరాశరసుదర్శన భట్టర్ స్వామి.

శ్రీరంగం. ప్రస్తుతం కోరుకొండ.

భ ర తా ళ్వా ౯.

ఇతిహాసములలో శ్రీరామాయణము శ్రేష్ఠమైనది. రామాయణకాలమునాటి అవతరించిన పురుషులలో భరతుడు శ్రేష్ఠుడు. భరతునియొక్క గుణాతిశయములు వాల్మీకి మహర్షిచేతను ధశరధుని చేతను, గుహునిచేతను, భరద్వాజమహర్షి చేతను, శ్రీరామచంద్రునిచేతను యెక్కువగా వర్ణింపబడినది. వసిష్టమహర్షి దశరధ చక్రవర్తికి కుమారులు కలుగగానే నామకరణము చేయునప్పుడు భవిష్యత్తులో వారుచేయబోయెడు కార్యములను బట్టి సార్థకములగు పేర్లను పెట్టెను.

శ్లో॥ భరతోనామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః।
సాక్షాద్విష్ణోశ్చతుర్భాగః సర్వైస్సముదితోగుణైః॥

భరతుడు విష్ణువుయొక్క యెనిమిదవ అంశతో జన్మించెను. భరతః అనుటచే భారమువహించువాడు అని అర్థము. శ్రీరామచంద్రుడు వనవాసములో నున్నప్పుడు రాజ్యభారమును వహించుటచే భరతుడనియు, సౌభ్రాతృత్వమనే భారమును వహించుటచే భరతుడనియు, శ్రీరామచంద్రుని పాదుకలను శిరస్సుతో భరించుటచే భరతుడనియు, పేరుగలిగెను. పెరుమాళ్లకున్ను, ఆచార్యులకున్ను ప్రతినిధిగా పాదుకలను వేంచేపుచేసుకొను ఆచారము మనకు భరతునికాలమునుండియే ఏర్పడినది.

భరతాళ్వాన్ విషయవైరాగ్యము, భూతదయ, సర్వేశ్వరుని విషయమై అత్యంత భక్తి పారతంత్ర్యము గలవారు.

దశరథవాక్యం:- శ్లో॥ కామంఖలు సతాం వృత్తే భ్రాతా తే భరతస్థితః। జ్యేష్ఠానువర్తీ ధర్మాత్మా సానుక్రోశో, జితేంద్రియః॥ జ్యేష్ఠానువర్తీ అనుటచే

జ్యేష్ఠశబ్దము సర్వేశ్వరుని చెప్పుచున్నది. ఎట్లనగా వేదములో "బ్రహ్మజ్యేష్ఠముపాసతే" అనివాక్యముండుటవల్లను, సహస్రనామములో "జ్యేష్ఠశ్శ్రేష్ఠః ప్రజాపతిః" అనివుండుటవల్లను జ్యేష్ఠశబ్దము చేతను పరమాత్మనుచెప్పి, పరమాత్మను అనువర్తించువాడు అని అర్థము. ధర్మాత్మా అను పదముచే పారతంత్ర్యమునే స్వరూపముగా (ధర్మముగా) గలవాడు అని అర్థము. యిందువలన, చేతనునకు కావలసిన సామాన్యగుణములు, ధర్మములున్ను, విశేషగుణములు ధర్మములున్ను భరతునకు గలవని ధృవపడినది. భరతుడు స్వాతంత్ర్యలేశమును సహించడు. పారతంత్ర్యమునే స్వరూపముగా గలవాడు. ఉదాహరణ:- దశరథుడు మరణించిన తరువాత విచారించుచున్న భరతునిగూర్చి కైకేయీ పల్కిన మాట "ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే రాజన్నత్రమహాయశః। త్వద్విధానహి శోచంతి సంతస్సదసి సమ్మతాః॥ త్వయాత్విదానీం ధర్మజ్ఞ రాజత్వ మవలంబ్యతాం। త్వత్కృతేహి మయాసర్వమిదమేవం విధంకృతం" కైకేయీ భరతుని రాజన్! అని సంబోధించి, రాజ్యమును స్వీకరించవలసినదని చెప్పినప్పుడు భరతుడు తనపై స్వాతంత్ర్యమును ఆరోపింప చూచుచున్నందుకు మిక్కిలిదుఃఖించి తనతల్లియైన కైకేయిని తనకులగురువైన వసిష్ఠమహాఋషిని నిందించెను. ఉదాహర:—కైకేయినుగూర్చి భరత వాక్యం:— "కులస్య త్వమభావాయ కాళరాత్రిరివాగతా," అనియు, " హన్యామహమిమాం పాపాం కైకేయీం దుష్టచారిణీం। యది మాం ధార్మికో రామః నాసూయేన్మాతృఘాతుకం"॥అనియుపలికెను. (కులస్యఅను శబ్దమునకు ఇక్ష్వాకు వంశమును అనియు, దాస్యకులమునకు (అనగా సర్వేశ్వరునికి కైంకర్యాం చేయుకులమునకు) అనియు అర్థం చెప్పవచ్చును. మఱియు, "విలలాప సభామధ్యేజగర్హేచ పురోహితం." అని సభామధ్యమునందు విలపించుటయేగాక, తనకులగురువైన పురోహితుని నిందించెను. దీనివల్ల భరతుడు స్వాతంత్ర్యలేశమును సహించనివాడని తేటతెల్లమయినది. నేనురాజ్యమును స్వీకరించకపోవుటయేగాక, ఆ శ్రీరామచంద్రునికే సేవకుడగుదును అని పలికినాడు. శ్లో॥ నివర్తయిత్వా రామంచ తస్యాహం దీప్తతేజసః। దాసభూతో భవిష్యామి సుస్థితే నాంతరాత్మనా॥" అటుపిమ్మట శ్రీరామచంద్రుని తీసుకువచ్చేనిమిత్తమై చిత్రకూట పర్వతమునుగూర్చి వెళ్లునప్పుడు మొదట శృంగిబేరపురములో గుహుని కలుసుకొనగా నతడు భరతుని, ఆసేనాసమూహమును చూచి శంకించి భరతుని దగ్గరకురాగానే అతనిముఖమునుచూచి ఇటులచెప్పెను. కంబరామాయణం గుహప్పడలం గుహవాక్యం:- తాయురైకొండు తానైయుదవియ తరణితన్నై। తీవినైయెన్న నీక్కిచ్చిందనై ముకత్తిలు తెక్కి। పోయినవెన్ర పోదుపుకళినోయ్ తన్మైకండాల్। ఆయిరమిరామర్ నిన్ కేళావరో తెరియిలమ్మా॥ తాత్పర్యం:- తల్లిమాటవిని తండ్రిగారైన దశరథుడిచ్చిన రాజ్యమును చెడ్డదిగా నలచి, రామునిగూర్చిన విచారముతో వచ్చిన భరతునిస్వభావమును చూచినయెడల వెయ్యిరాములు అతనితో (భరతునితో) సమానము కారు. ఇటుల గుహునిచేత కొనియాడబడినాడు భరతుడు.

తరువాత భరద్వాజమహాఋషిని సందర్శించినప్పుడు భరతునిచూడగానే మొదట భరతుని "పాపంకర్తుమిహేచ్ఛసి" అని రామునికి ఏమియపకారము చేయుటకు వచ్చితివి అని శంకించిప్రశ్నించిన మహాఋషి భరతుని స్వభావమును తెలుసుకొనిన పిమ్మట బ్రహ్మాండమైన విందునుచేసెను. అటువంటి విందు రాములవార్కికూడ చేయలేదు. విందును చేసిన పిమ్మట భరతునికొరకు ఒకశయనగృహమును ఏర్పాటుచేసి రత్నమయమైన సింహ


సనమును వేసి దానియందు ఆసీనుడగుముని భరతుని
తో చెప్పగా భరతుడు శ్లో॥ తతోరాజాసనం దివ్యం
వ్యజనం ఛత్రమేవచ । భరతోమంత్రిభి స్సార్థం
అభ్యవర్తత రాజవత్॥ ఆసనం పూజయామాస
రామాయాభిప్రణమ్యచ । వాలవ్యజన మాదాయ
న్యషీదత్ సచివాసనే॥ ఆసింహాసనమును మంత్రుల
తోకూడ ప్రదక్షిణ నమస్కారములుచేసి, సింహా
సనమున శ్రీరామచంద్రుడు వేంచేసియున్నట్టుగానే
భావించి చామరముతో వీచుచూ దానికంటె చిన్న
దైన మంత్రులు కూర్చొనదగు ఆసనమందు కూర్చొ
నెను. సింహాసనమును చూడగానే రాములవారు
జ్ఞాపకమునకు వచ్చిరి. అందు రాముడున్నట్లే భావిం
చెను. దీనివల్ల భరతునికి రామునియందున్న అత్యం
తభక్తి తెలియుచున్నది.

నమ్మాళ్వార్లు ఏవిధముగా సర్వేశ్వరుడు విశ్లేషించి
నప్పుడు, సదృశపదార్థములన్నిటిని సర్వేశ్వరునిగా
నే భావించెనో ఆవిధముగానే భరతుడు భావించెను.
తిరువాయ్ మొళి:- మణ్ణైయిరుందు తుళావివామన
నన్మణ్ణిదు వెన్నుం, విణ్ణైత్తొళుదు అవన్ మేవు వైకుం
దమెన్ను కైకూప్పుం, కోమళవాన్ కన్ఱైప్పుల్గి
గోవిందన్ మేయ్‌తనవెన్నుం. తాత్పర్యం. కనబడే
మట్టినిచూచి త్రివిక్రమావతారమునందు సర్వే
శ్వరుడు కొలిచినమన్ను అనియు, ఆకాశమునుజూచి.
సర్వేశ్వరుడుండే పరమపదమనియు, చక్కనిలేగ
దూడనుచూచి కృష్ణునిచే పెంచబడినదూడయనియు,
యీప్రకారముగా అనేకవిధములుగా చెప్పెను. తిరు
వాయ్‌మొళిలో ప్రవేశమునందే నమ్మాళ్వార్లను
పోల్చేటప్పుడు భరతునితో పోల్చెను. నమ్మాళ్వార్లు
"ఎమ్మామ్మైవీట్టు" అనేతిరువాయ్ మొళిలో ప్రార్థించిన
ట్టుగానే భరతుడుకూడ ప్రార్థించెను. శ్లో॥ యావన్న
చరణౌ భ్రాతుః పార్థివవ్యంజనాన్వితౌ। శిరసాధార
యిష్యామి నమేశాంతిర్భవిష్యతి. తా॥ శ్రీరామచం
ద్రునియొక్క పాదపద్మములు నాశిరస్సును అలంక
రించునంతవరకు నాకుశాంతిలేదుఅనెను. చిత్రకూట
మునందు పాదుకలను పొందిన తరువాత ఆరురోహ
రథంహృష్టః సంతోషముతో రథమునెక్కెను.
దీనివల్ల తెలియునదేమనగా భరతుడు సర్వేశ్వరుని
విషయమై అత్యంతభక్తిగలవాడనే విషయము
సుస్పష్టము.

నందిగ్రామమునందు, కందమూలఫలములను
భుజించుచూ జటావల్కలను ధరించుచూనుండు
టచేభరతునియొక్క యింద్రియనిగ్రహము, యితర
విషయవైరాగ్యము బోధపడుచున్నది.

పైహేతువులచే జీవాత్మయొక్క ధర్మముల
నుభరతుడు ఆచరించి చూపించెననుట స్పష్టము.
అనగా యింద్రియనిగ్రహము, విషయవైరాగ్యము,
సౌభ్రాతృత్వము మొదలగు సామాన్య ధర్మములు
న్ను, సర్వేశ్వరుని విషయమై అత్యంతభక్తి, శేషత్వ
పారతంత్ర్యములు మొదలగు విశేషధర్మములున్ను
గలవాడు భరతుడు. యివియే మనకు ముఖ్యముగా
కావలసినవి.

భరతాళ్వార్ వైభవము సమాప్తము.





శ్రీవైష్ణవ పండిత కర్తవ్యము.

శ్రీ ఉ. వే. శ్రీమాన్ ప్ర. భ. అణ్ణంగరాచార్యస్వామిగారు,

కాంచీవరం.

ఈలోకమునందు సమదృష్టిగ జూచునపుడు శ్రీవైష్ణవ సంప్రదాయము నవలంబించిన వారల యొక్క సంఖ్య మిక్కిలి స్వల్పముగనే కాన్పించుచున్నది. ఒకయూరిలో నితరమతస్థులు వేలకొలది కలిగియుండినను ఆయూరిలోనే శ్రీవైష్ణవ మతస్థు లొకరిద్దరుండుట దుర్లభమన్నచో నతిశయోక్తిగా నేరదు. అట్టివారు బొత్తుగ లేరనియే చెప్పదగిన గ్రామములుకూడా పెక్కులున్నవి.

ఇట్లు మనసంప్రదాయము స్వల్పప్రచారము కలదై యున్నను దీనిగౌరవమునకు మనకొక కొఱంతయు దలంపకుండుటకు వేదాంతదేశికులు మనలనొక శ్లోకముచే నూఱడించుచున్నారు.

సర్వతః కరవీరాదీన్ సూతే సాగర మేఖలా।
మృత సంజీవినీ యత్ర మృగ్యమాణ దశాంగతా॥

అని సంకల్పసూర్యోదయమందు గలదు. దీని తాత్పర్యమేమనగా విషమువలె ప్రాణమును దీయదగిన గన్నేరు మొదలగు చెట్లు భూమి యందంతటను నిండియున్నవి. కాని పోయినప్రాణమును మరల్పించదగిన ఓషధివిశేషము దుర్లభముగనున్నది.

ఇట్టి మృత సంజీవినినిబోలిన మన శ్రీవైష్ణవ సంప్రదాయమనునది ఈ భూలోకమునందుకొద్ది ప్రచారము గలదిగనున్నను ఒక కొఱంతయు లేదని మనము ఒకరీతిగ శాంతించి యుండదగియున్నను, విశ్వహితమును, యదార్థమునైన యీసంప్రదాయము లోకమునందంతటను వ్యాపించ వలయు ననెడి యపేక్ష ప్రతివైష్ణవునకును తప్పక యుండదగినదియే యౌను. కొందరు చెప్పునది ఏమనగా:-

"వణఙ్గుమ్ తుఱైకళ్ పలపలవాక్కి-
మదివికఱ్పాల్ పిణఙ్గుమ్ శమయం పలపలవాక్కి-
అవైయవైదోఱు అణఙ్గుమ్ పలపలవాక్కి-
నిన్మూర్త్తి పరప్పివైత్తాయ్ — (తిరువిరుత్తమ్)

అని నమ్మాళ్వారులే అనుగ్రహించియుండుటచే ప్రతి మతమున్ను శ్రియఃపతిచేతనే ఏర్పరచబడినటుల తెలుచుండుటచే నేమతము ప్రచారములో నున్న నేమి? భగవంతు డేర్పఱచిన మతములలో నొకదానిని గూడ మనము ఖండింపజూచుట తగదుగదా! అనుచున్నారు. లోకమునందున్న సకల పదార్థములున్ను సర్వేశ్వరునిచేతనే సృజించబడినవి. కాబట్టి పాము తేలు మొదలైనవి గూడ ధారాళముగ ప్రచారములోనికి రావచ్చునని దలంప వచ్చునా? దారిద్ర్యమున్ను ఐశ్వర్యమున్ను సమముగ భావించు వారెవరైన నుందురా? విషమును అమృతమును ఒక్కరీతిగ తలంచుట సమంజసమా?

"ఇద మఖిలతమః కర్శనం దర్శనం నః."

అని మహాత్ములచే గొనియాడంబడిన మన శ్రీవైష్ణవదర్శనమును మనము పడరాని పాట్లను పడియైనను అభివృద్ధికి తేవలసిన బాధ్యతమనయందున్న దనుట నిర్వివాదము.

ఇతరమతస్థులు తమతమ మతముల నభివృద్ధి నొందింప పడుచున్న పాట్లను మనము ప్రత్యక్షముగ జూచుచునే యున్నాము. కాంచీపురమునందు తేవప్పెరుమాళ్లయొక్క బ్రహ్మోత్సవమునందును, శ్రీపెరుంబూదూరులో ఎంబెరుమానారుల మహోత్సవమునందును క్రైస్తవులు పెక్కుమంది ప్రజలను పోగుజేసి తమమతము నుపన్యసించి తమమతగ్రంధముల నుచితముగ వారికిపంచి కరపత్రికల వెదజల్లుచు తమమతప్రచారమునెంత ఆడంబరముగా జేయుచున్నారో గాంచుడు.

మనలోనట్టి మతప్రచారకైంకర్యమునందన్వయించు వారెవరున్నారు? ఇదికర్తవ్యమనియు నొకరికైనా తోచుటలేదు.

శ్రీవైష్ణవులలో వేదాంత తత్వజ్ఞానమున్నా సంప్రదాయజ్ఞానమున్నా కలవారు స్వల్పముగానున్నారు. ప్రాచీనపద్ధతిలో విద్యాభ్యాసమే మృగ్యము. శిరోమణిపట్టభద్రులగుటతో వారియుద్యమము పర్యవసించుచున్నది. తదుపరి ఉదరపోషణకై ఉపాధ్యాయవృత్తి. దానితో వారిజీవయాత్ర ముగించును. ఆంగ్లవిద్యాభ్యాసమువలె నిదియుఉదరపోషణమునకే ఏర్పడినది. అంతియగాని ఆముష్మికశ్రేయస్సాధనముగ నదియభ్యసింపబడుట లేదు.

ఇందుచే శిరోమణులను దూషించుట తాత్పర్యము కాదు. దర్శనప్రవర్తకులగుటలేదేయని మా పరితాపమును వెల్లడిచేసుకొనుచున్నాము. సంస్కృతభాషలో మంచిజ్ఞానము కలవారు మనవేదాంత సంప్రదాయగ్రంధములలో కొన్నిసంవత్సరములు కృషిజేసి జ్ఞానమునార్జించి ఉపన్యాసధోరణితో బోధించదగిన సామర్ధ్యమును పొందిరేని లోకమునకెంత ఉపకారకులగుదురు! అట్టివారికి దేహయాత్రతో పాటుఆత్మయాత్రయును నెరవేరునుగదా!

మనసంప్రదాయము నెరుంగవలెనని యాశించువారచ్చటచ్చట బహుళముగనున్నారు. వారియాశ లీడేఱక మిక్కిలి విలపించుచున్నారు. పూర్వకాలమున కొందరాచార్య పురుషులు సంచారములుగ బైలుదేరి అచ్చటచ్చట శిష్యులనుజేర్చుకొని వారికి పంచసంస్కారములు ప్రసాదించి సంప్రదాయరహస్యముల నుపదేశించుచుండిరి కావుననే ఇతరప్రాంతములలో కూడ తిరుమణ్ కాప్పు గాన్పించుచున్నది. కానివారి వంశీయులట్టి జ్ఞానముకలవారుగా బయలుదేరకపోవుటచే వారుశిష్యులను సమీపించుటకే భయపడుచున్నారు.

శ్లో॥ బహవో గురవస్సన్తి శిష్య విత్తాపహారకాః।
సహకోదుర్లభోనూనం శిష్యహృత్తాపహారకః॥

అనగా శిష్యుని ధనాపహరణజేయు గురువులు పెక్కుమందికలరు. గానివారి హృదయతాపమును శమింపజేయదగినవారు మృగ్యము. పూర్వకాలమునకొందరట్టిమహానీయులున్న చాలియుండెడిది గాని ఇప్పుడట్టివారు వేలకొలదియున్నను చాలరనియే చెప్పవలెను.

రామానుజార్య దివ్యాజ్ఞా ప్రతివాసర ముజ్వలా।
దిగన్తవ్యాపినీ భూయాత్ సాహిలోక హితైషిణీ॥

అని మనమనుదినమును కోరుచున్నట్లుయధాశక్తి అనుష్ఠించవలెను.

మఠాధిపతులగు మహాత్ములు ముఖ్యముగ నీవిషయమును గమనించి పండితులను ప్రోత్సాహపరచి, తీర్త్థకరరామిన్ తీన్ద్ర" అనెడు శ్రీపూదత్తాళ్వారుల శ్రీసూక్తిని సఫలపరచవలెను. ఈమఠాధిపతులన్ని భాషలలోను సంప్రదాయవిషయములను పుస్తక రూపములుగ ప్రచురించి ఉచితముగా పంచిపెట్టించుచుండవలెను. ద్వైతాద్వైతమతప్రచారకులు నుఇతరబాహ్యమతప్రవర్తకుల పద్ధతులనుగ్రహించి శ్రీవైష్ణవ పండితులందరును స్వార్ధమునుత్యజించి నిరంతర ప్రచారమునకు నడుము బిగించవలెను.

ఉత్తిష్ఠత! జాగ్రత!!



ఆళ్వారముదు



శ్రీమతి పండిత: కృష్ణవేణియమ్మాళ్ ద్రావిడ ప్రధానాధ్యాపకురాలు,
లేడీస్ విల్లింగ్టన్ కళాశాల, మద్రాసు.

శ్రీవైష్ణవ సిద్ధాంతముయొక్క సారాంశములను శ్రావ్యములు ద్రావిడ ప్రబంధములుగా ప్రకాశపరిచిన మహాత్ములే ఆళ్వారులనబడువారు. ఆళ్వారులనగా తమంతట భక్తిప్రవాహమున మగ్నులై యుండుటమాత్రమేగాక సంసారనిమగ్నులగు మనబోంట్లను ఒడ్డునకు చేర్చి ఆనంద రసప్రవాహములనుగా చేయువారు. అట్టి యాళ్వారులు పదుగురని ప్రసిద్ధి కాని నిజపదమగు ఆళ్వారులను తిరునామము కేవలము నమ్మాళ్వారులకే వాచకమగును. ఏమనగా ఇతర ఆళ్వారులను అనుసంధించునప్పుడు వారివారి తిరునామములను ముందుజేర్చి కులశేఖరాళ్వారులు, తిరుమంగై యాళ్వారులు అని యీ విధముగా వ్యవహరించవలసి యున్నది. అట్లుగాక కేవలము "ఆళ్వార్" అన్నచో ఆతిరునామము వీరినే చూపును. నాలాయిర ప్రబంధములను పదుగురాళ్వారులు సాయించినను ఒకతరి ఇవి యన్నియు ఖిలములు కాగా శ్రీనాథమునులకు ఈనమ్మాళ్వారే తమ శ్రీసూక్తులతో యీనాలాయిర పాశురములను ప్రసాదించి యుండుటచేతను ఇంకను పెక్కు ఇతర కారణముల చేతను ఈనమ్మాళ్వారులను అంగియనియు, ఇతరాళ్వారులను వీరి కంగమనియు వ్యవహరించుట వాడుక.

కోవిళ్ళయందు ప్రతినిత్యము భక్తులతలల నలంకరించునదేదియో దానిని పెరుమాళ్ళ తిరువడిగళ్ అనియు, శ్రీశఠకోపమనియు పేర్కొనుచున్నాము. ఈ క్రమమును బట్టి చూడగా శ్రీనమ్మాళ్వారు, జీవాత్మలకు పరమోద్దేశ్యమైన పెరుమాళ్ళ తిరువడిగళ్ళు గానయి [పాదములగానై] యున్నారని తెలుసుకొనుచున్నాము. ఇదియును గాక వాక్యగురుపరంపరలో ఆచార్య కోవయందు మొదట నిలచువారీ యాళ్వారులే గాన వారే మనకు ప్రథమాచార్యులన సంశయములేదు.

ఇట్టి ఆళ్వారులకు ఏది అమృతమో మన మొకింత నరయుదము.

మనకు రసవంతమగు పదార్థమే అమృతము. దేవతలకు పాలసముద్రమధ్యమునుండి ఉద్ధరింపబడినదియే అమృతము. కాని 'ఉణ్ణుం శోఱు పరుగు నీర్ తిన్నుం వెత్తిలైయుమెల్లాం కణ్ణన్' అనగా ధారక పోషక భోగ్యములన్నియు సర్వేశ్వరుడుగానే భావించునట్టి శ్రీ నమ్మాళ్వారుల కమృతము శ్రియఃపతియే. వీరు తమ దివ్యప్రబంధమున పలుచోట్ల పెరుమాళ్ళను అమృతమని వ్యవహరించిరి. చూడుడు.

'ఎంబెరుమానే! నీ యెనక్కు తేకట్టాద అయిదమాగ విరుక్కిరాయ్.

'ఆరావముదే యడియేనుడలం నిన్పాలన్పాయే.


'ఎనదగవుయర్క్కముదాగియ అండు యెన్నదవై మట్టుమా!

"ఎనదు అగవుయిరుక్కు అముదే ఎన్నుమ్ ఉళ్ళం ఉగఉరిగి..." ఇత్యాదులు.

ఎంతకాల మనుభవించినను తనివిదీరక మొగము మొత్తక అప్పటికప్పుడు నూతనమైన అమృతమై యుండునుగదా! అని యీ ఆళ్వారు లవ్విస్మయారు చుందురు. ఈ యమృతము నా ప్రాణమును విడిచి క్షణమైనను యుండజాలదనుట నిశ్చయమందురు. ఈ యమృతము నాకు దుర్లభమగు పురుషార్థము. ఇట్టి అమృతమున కమృతమగు నాయమృతము సర్వవ్యాపకమందురు.

ఇట్టి యనుభవ పరీవాహములోని తరాళ్వారులకీ నమ్మాళ్వారులు శిరోమణులు. వీరు శ్రియఃపతిని అమృతముగాను, కాదు! ఘనీభవించిన అమృతరసముగాను, కాదు! కాదు! ఆ రసాస్వాదమునకు ఫలముగాను యనుసంధించి ఆనందరసాంబుధిలో మునిగి ఉక్కిరిబిక్కిరి యగుచున్నట్లు వారి దివ్యప్రబంధములవలన తెలుసుకొనుచున్నాము.

ఈ విషయమునే తేనుంపాలుం కన్నలు మముదుమాగి తిత్తిత్తు, ఎన్నానిల్, ఉయిరిల్ ఉణర్విల్ నిన్న ఒన్రై ఉణరుద్దేనే—అని సాయించిరి.



ఆచార్యహృదయం

శ్రీమతి యం. ఎ. రుక్మిణమ్మగారు—అడ్వకేటు, మద్రాసు.

ఆచార్య హృదయమనెడు దివ్యప్రబంధమును పరమ కారుణికులును ప్రపన్నజనాగ్రేసరులునగు శ్రీ అజగియ మనవాళ పెరుమాళ్ నాయనార్ సాయించిరి. వీరు శ్రీరంగనాధుని ఆజ్ఞచే నవతరించిన మహానుభావులు. వీరు దేశికులతో వాదించునప్పుడు వీరి తిరుముఖమండలమునుండి నాలుగు ప్రకరణములుగా యీగ్రంథము వెలువడినది. వీరి ప్రబంధముయొక్క ఒక్కొక్క ప్రకరణమున నవతరింపజేసి నపుడెల్ల శ్రీరంగనాధుడు ధరించిన ఒక్కొక్క పూమాల వీరి కంఠము నలంకరించుటగాంచి దేశికులాశ్చర్యపడి 'ద్రావిడామ్నాయ హృదయం గురుపర్వక్రమాగతం రమ్యజామాతృదేవేన దర్శితం కృష్ణసూనునా.

[అనగా గురుపరంపరగా నెరుంగతగిన యీ ద్రావిడ వేద తాత్పర్యమును శ్రీకృష్ణపిళ్లల పుత్రరత్నమగు శ్రీ అజగియ మనవాళ నాయనార్ వారిచే ప్రకాశింపజేయబడెను.]

అని వీరినిగూర్చి ఒక తనియను సాయించిరనెడు అతిశయ మీదివ్య ప్రబంధమునకు గలదు.

'ఆద్యస్యనః కులపతేః' అనినట్లు పరమవైదిక సంతానమునకు ప్రథమాచార్యులైన నమ్మాళ్వారు సాయించిన తిరువాయ్‌మొళి దివ్యప్రబంధముయొక్క తాత్పర్యాంశములను యీగ్రంథము ప్రకాశపరుటచే దీనికి 'ఆచార్య హృదయము' అని పేరుంచబడినది.

తిరువాయ్‌మొళి ప్రబంధము, భగవంతుని నిర్హేతుక కృపాప్రభావముచే దివ్యజ్ఞానమును బడసిన నమ్మాళ్వారుల యొక్క అనుభవ పరీవాహముగా నావిర్భవించిన పాశురములగుటచే, బ్రహ్మయొక్క అనుగ్రహముచే "శోకః శ్లోకత్వమాగతః" యనునట్లు ఆవిర్భవించిన శ్రీరామాయణమునకు సాటియగును. దీనికి కొన్ని విషయములలో భగవద్గీతకంటెను అతిశయము కలదని శ్రీనాయనార్ వివరించిరి. అది ఎట్లనగా:— గీత మోక్షశాస్త్రమే యైనను అనుభవించి నప్పుడు కేవలమర్జునుని మాత్రమే యుద్దేశించి ప్రకాశింపజేయబడెను. అర్జునుడైనను యుద్ధోన్ముఖుడగుటచే తన్ను ఉపదేశములనెల్ల మరచి 'మూఢు' డని పేరు బడసెను. తిరువాయ్‌మొళి ప్రబంధమట్లుగాక ఇంటివారి ధర్మప్రయత్నము ఫలించినది. విధ్యనుష్ఠానములు రెండును చక్కగ నుపదేశించబడినవి. మరియు గీతలో నుపదేశింపబడినవి తత్త్వవేత్తల యుపదేశములు కావనియు వాటిని 'ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వ దర్శినః' అని తత్త్వవేత్తలగు ఆళ్వారులు వాటి నుపదేశించగలరని ఆళ్వారుల పరత్వమే యందు సూచింపబడియె.

ఇంతియగాక యీప్రబంధమునందు [ఆచార్యహృదయమునందు] సహస్రనామ పాఠములో జెప్పబడిన 'సర్వాసాం నిలయః' అనగా అందరి ప్రాణములను తనయధీనమున నుంచుకొనువాడు] అనువిషయమును దాసులకు ఎంతెంత ఉపకారములు చేసినను తనివి తీరక భగవంతుడు ఉత్తరోత్తరవారి నుద్ధరించుటయందే యుత్సాహమైయుండు ననువిషయమును, చేతనుని పరమభక్తిపరవశుని, ఈశ్వరుని కటాక్ష విశేషమును, సుస్పష్టముగా నాలుగు ప్రకరణములచే అనేక చూర్ణికలతో శబ్దస్వారస్యమును, అర్థపూర్తియు సమకూరియుండునట్లు పరమభోగ్యముగా నాయనారు సాయించిరి. అందొక చూర్ణికను స్థాలీపులాకన్యాయముగ విన్నవింతురు.

'ఆదిత్యరామదివాకర అచ్యుత భానుక్కళుక్కుపోగాద ఉళ్ళిరుళ్ నీంగి, శోషియాపిరవిక్కడల్ వత్తి' వికసియాద పోదిల్కమల మలరున్ద వకుళభూషణభాస్కరోదయత్తిలే॥

అనగా— బాహ్యాంధకారమును బాపుచు నుదయించు భాస్కరునకును పోగొట్టనలవిగాని అంతరాంధకారమగు నజ్ఞానమును 'తమో బాహ్యంవినశ్యేత్తుపావకాదిత్యసన్నిధౌ బాహ్యమాభ్యంతరం చైవ విష్ణుభక్తస్యసన్నిధౌ,॥ అనియు, 'శరజాలాంశుమాన్ శూరః కపేరామదివాకరః। శత్రురక్షోమయం సైన్యముపశోషంనయిష్యతి॥ అనగా రాక్షససముద్రమును యింకింపచేసిన రామదివాకరునకును శోషింపజేయ శక్యముగాని జననమరణ రూపమగు సంసారసముద్రమును ఎండింపజేసి, 'తతోఽఖిల జగత్పద్మ బోధాయాచ్యుత భానునా। దేవకీ పూర్వ సంధ్యాయా మావిర్భూతం

మహాత్మనా॥' అనునట్లు జగత్తనెడు పద్మమువికసించునట్లు దేవకి యనెడు తూర్పుదిక్కునందు ఆవిర్భవించిన అమ్మాను డను సూర్యుడైన శ్రీకృష్ణపరమాత్మను వికసింపజేయ నలవి గానిహృదయ మనెడు పద్మమువికసించినది, ఈనమ్మాళ్వారు లనెడివకుళభూషణభాస్కరోదయమువల్లనే అవిషయమునే.

యద్గోసహస్ర మపహన్తి తమాంసి పుంసాం
నారాయణో వసతి యత్ర సశంఖచక్రః।
యన్మండలం శ్రుతిగతం ప్రణమంతి విప్రాః
తస్మైనమో వకుళభూషణభాస్కరాయ॥

అనుశ్లోకమున సాయించిరి.

అనగా వేయికిరణములుగలిగి, శ్రీమన్నారాయణుని 'కణ్ణ్ శివన్దు' లో చెప్పబడిన విధముగా హృదయకుహరమందు వహించి, వేదవేత్తలును, శిష్టాగ్రేసరులును తామున్న ప్రదేశమునే సేవించునట్లు వేంచేసియున్న వైభవముగల వకుళభూషణ భాస్కరులగు నమ్మాళ్వారుల వైభవము "పొలిగ పొలిగ పొలిగ" యనునట్లున్నది. భాస్కరశబ్దముయొక్క స్వారస్యము 'ఞానం నాడుం' తమసంబంధముగల సర్వప్రాణులకును ప్రకాశమును ప్రసాదించునని భావము.

ఇట్లీ ప్రబంధముచే సర్వేశ్వరుడు అజ్ఞులగు చేతనులకు సారాసార వివేచనకుపకరించు శాస్త్రమును ప్రసాదించిన ప్రకారమున్ను, ఆశాస్త్రముచే తత్త్వజ్ఞానము లభించుటకు గర్భశయను కటాక్షించి తత్త్వత్రయమును తిరుమంత్రమున్ను తనపరమకృపచే ప్రకాశింపజేసినవిధమున్ను, దానితాత్పర్యవర్ణనలోగల భేదాభిప్రాయములను, అమితతో ప్రాసంగికముగా తిరువాయ్మొడి వైభవమును, దీనిప్రభావమునకు మూలమగు భగవన్నిర్హేతుక కటాక్షమున్ను, దానిమూలమున ఆళ్వార్లకుగల జ్ఞానభక్తులను జెప్పెడు శ్రీసూక్తులను, అట్టి భక్తిదశలో భగవత్ప్రేమగల వారందరితోను వీరికిగల సామ్యమున్ను, అట్టిభక్తిదశలో వీరుసాయించిన అన్యాప దేశములకు స్వాపదేశములను, భక్తివిషయమైన దివ్యదేశములలో వేంచేసియున్న ఈశ్వరునియొక్క గుణవిశేషములను అట్టి గుణములుగల వస్తువునుగూర్చిన ప్రేమాతిశయముచే ప్రేరితులై ఈతిరువాయ్మొడి ప్రబంధమును సాయించిన ప్రకారమును, ప్రతిపాదింపబడు అర్థములో సామ్యముండుటంజేసి గీతతో తిరువాయ్మొడికిగల సామ్యమును, తారతమ్యమును, ఆయా విషయములలో వీరుపదేశించిన మార్గములను, అవ్యాజముతో ఉపదేశింపబడుచున్న శిష్యుని లక్షణమున్ను, అట్టిలక్షణములు లేనివారికికూడ వీరుపదేశించుటకు కారణములున్ను, పేరుపొందవలెనని గాక భగవత్కైంకర్యమనెడు బుద్ధితో నుపదేశించుటచే ఉపదేశము సఫలమగువిధమున్ను, రహస్య గ్రంథములందున్న అర్థపంచకమీగ్రంథమున సంగ్రహముగను విస్తారముగను చెప్పబడువిధమున్ను, ప్రబంధమునకు ప్రారంభమందుండవలసిన మంగళము లీప్రబంధమునందున్న విధమున్ను, సాధుజన రక్షణాది ప్రధానోద్దేశములతో సర్వేశ్వరుడవతరించినట్లే ఈప్రబంధమున్ను అవతరించెననియు, పదిపదులలోను చెప్పబడిన పరత్వాదిగుణములనున్ను, వాటిగుణములుగల శ్రియఃపతి పదిపదులయందును ఈఆళ్వారులు తత్త్వజ్ఞానము మొదలు ప్రాప్తివరకు పుట్టించిన అవస్థావిశేషములను. వీరికి మొదటనే ఆర్తి జనయించియుండగా వీరిని పరమపదమునకు జేర్చుకొనక సంసారమునందే యుంచుటకు ముఖ్య గౌణకారణములున్ను, అవస్థావిశేషములను, స్థితిభేదములను, భగవత్కటాక్షమే సంసారవృక్షమును ఛేదించి అభీష్టమగు మోక్షము నొసంగునదియు, పరభక్తి, పరజ్ఞాన, పరమభక్తి దశలనున్ను, ఆళ్వారుల అభిమాన వాస్తులై వారి దివ్యప్రబంధముల యందాదరము గలిగి ఆనందించి సుఖించు విధమున్ను అతిస్పష్టముగా సాయించిరి.





శ్రీ సూక్తిమాల





శ్రీమతి
చుండూరి అమ్మాణమ్మగారు, మద్రాసు.

1 ఆచార్య కైంకర్యము తన ఆకలిని శమింపచేయుటకు భుజించుట వంటిది. భాగవత కైంకర్యము తల్లికన్నము పెట్టుటవంటిది. భగవత్కైంకర్యము అందరితోపాటు అన్నము తినుటవంటిదియు, రుచి లేకున్నను బలమునకై అన్నము తినుట వంటిదనియును.

2. శ్రీవైష్ణవులు తనను స్తోత్రము చేసినయెడల తనకున్న గుణములు చెప్పినారని సంతోషించుటగాని లేని వాటిని కల్పించి చెప్పినారని కోపించుటగాని కూడదు. వారు నిగ్రహానుగ్రహ సమర్థులైన, మనలను నిర్హేతుకముగా అనుగ్రహించుటకై సంతోషపడినవారు సెలవిచ్చిన గుణములు యిదివరలో లేకున్నను యికముందు వారి యనుగ్రహము వలన మనకు కలుగగలవని నమ్మియుండవలెను.

3. జీవాత్మయను కన్యకను ఆచార్యులనెడి తండ్రి సర్వేశ్వరుడను వరునకు గురుపరంపర యనెడు పురుషకారమును పురస్కరించుకొని ద్వయమను మంత్రమనను సంధించి ఉదకముతో సమర్పించిరి.

4. ఆచార్యుల విషయమున అపచారపడిన, నాలూరాన్ అనువారు తరించిరి. భగవద్విషయమున అపరాధమును గావించిన శిశుపాలుడును కడతేరెను. కాని భాగవతుల కపచారము గావించిన ఫలానివారు తరించిరని యింతవరకెన్నడు వినియుండలేదు.

5 నమ్మాళ్వారను కాలమేఘము, భగవంతుడను సముద్రములో మునిగి కారుణ్యమను జలమును త్రావి, సర్వేశ్వరుని కళ్యాణగుణములను తిరువాయ్ మొళిని నాథమునులను పర్వతమునందు వర్షించి శ్రీ పుండరీకాక్షులు శ్రీ రామమిశ్రులనెడు కాలువలగుండా యామునాచార్యులనెడు నదిలో చేరి, ఎంబెరుమానార్లనెడు చెరువును నింపి డెబ్బదిరెండు సింహాసనాధిపతులనెడు తూములద్వారా ప్రవహించి శ్రీవైష్ణవ సిద్ధాంతమనెడు పొలములలో ప్రాణులనెడు సస్యములను వృద్ధి పొందించెను.

6. మత్స్యము యొక్క ఆకారమంతయు జలమయమైయున్నట్లే పిరాట్టి పెరుమాళ్లయొక్క రూపాదులకు నిరూపకురాలగుటచే ఆయన అవయవములన్నియు శ్రీమయములైయుండును.

7. పెట్టునది ఒకపణము. చేయునది ఒక ప్రపత్తి. పోవునది హేయమగు సంసారము, లభించునది విలక్షణమగు మోక్షము.

8. శ్రీవైష్ణవుడు సంసారము నందుండు ఉనికిని సీతాపిరాట్టి రావణ భవనమునందుండి చూపించిరి. ఎట్లనగా ఆమె లక్ష్మణుని దూషించుట, యీమె పెరుమాళ్ళను విడిచి దూరముగా నుండునట్లు చేసిన విధమున చేతనుడొనర్చిన భాగవతాపచారము యీతనిని పెరుమాళ్ళను విడిచి దూరముగా నుండునట్లు చేయును. పిరాట్టికి రావణుని స్పర్శవంటిది, శ్రీవైష్ణవునికి దేహసంబంధము. పిరాట్టికి తర్జనభర్జనాదులు గావించు రాక్షసస్త్రీసహవాసము వంటిది. శ్రీవైష్ణవునకు కళత్రపుత్ర సహవాసము. ఆమెకు మారీచదర్శనమువంటిది, యీతనికి విషయప్రావణ్యము. ఆమెకు రావణ దర్శనమువంటిది యీతనికి యింద్రియ సంబంధము. ఆమెకు తిరువడి సేవవంటిది యీతనికి ఆచార్య సేవ. ఆమెకు తిరువడి గావించిన శ్రీరామ వంశకీర్తనము వంటిది యీతనికి ఆళ్వారుల ప్రబంధములు. ఆమెకు తిరువడి చెప్పిన అంగుళీయక వృత్తాంతము వంటిది, యీతనికి ఆచార్యులుపదేశించిన గురుపరంపర. ఆమెకు తిరువడి యొసంగిన అంగుళీయకమువంటిది, యీతనికి ఆచార్యులుపదేశించిన తిరుమంత్రము. పిరాట్టికి విభీషణుని భార్యాపుత్రికలు సహాయపడుట వంటిది, యీతనికి శ్రీవైష్ణవులు సహాయపడుట. పిరాట్టియొక్క విరోధులను వధించి పెరుమాళ్ళామెను గొనిపోవుట వంటిది, పెరుమాళ్లు ఇతనికి ప్రకృతి సంబంధమును పోగొట్టి పరమపదమును ప్రసాదించుట.

ఈ వార్తలను అనుష్ఠానములో నుంచుకొను భక్తులు సుఖముగ జీవించి తుదకు పరమపదము నధిరోహింతురు.

శ్రీవిల్లి పుత్తూరు రంగనాయకమ్మగారు, మద్రాసు.

★ తత్త్వత్రయం

జీవుడు దేహేంద్రియాదుల కంటె వేరుగా నేను నేనని చెప్పబడు సుఖానందాజడ స్వరూపుడు. అణుపరిమాణుడు. ఆత్మకు, గుణములు, శరీరములెట్లు శేషభూతములో అట్లే ఆత్మయు పరమాత్మకు శేషభూతుడు. శేషభూతుడనగా ఆయనకు యుద్దేష్టముగా వినియోగించుకొనుటకు తగినవాడు. వీనికి చావు పుట్టుకలు లేవు. శరీరముతో క్రొత్తగా సంబంధము కలిగెనా పుట్టెనందురు. అది విడిపోయెనా చచ్చెనందురు. జ్ఞానమీ యాత్మకు ధర్మము. అజ్ఞానముచే నీయాత్మ అన్నిటిని తెలుసుకొనుచుండును. కేవల జ్ఞానమునకా శక్తిలేదు కావున జ్ఞానమే ఆత్మయనరాదు. ఆ జ్ఞానముగల ఆత్మను జ్ఞాతయందురు, జ్ఞాతయగుటచేతనే కర్తకూడా యగుచున్నాడు. కొందరు [సాంఖ్యులు] గుణములకు కర్తృత్వమున్నదనియందురు. అటులైనచో ఆత్మకు కర్తృత్వములేకపోగా శాస్త్రవశ్యత్వముకూడా లేకపోవును. ఈతనికి కర్తృత్వము భగవంతుడు ప్రసాదించినదియే, భార్యకు భర్తయు, మంత్రికి రాజున్ను యిచ్చిన అధికారమువంటిదే ఇయ్యది దానికెటుల పారతంత్ర్యము వెన్నంటియుండునో అట్లే యీజీవునకును ఉండును. జీవునకు ముఖ్య కర్తృత్వములేకున్న పరస్పరోపకారాపకారాదుల వలన రాగద్వేషాదులెట్లు జనించుచున్నవనిన గుర్రము కొరడామీద కోపించినట్లు అజ్ఞాని ఈశ్వరప్రేరణచే తనకపకారముచేయు నితరులపై కోపించును. ఈశ్వరుడీతని కర్మచే ప్రేరితుడగును. ఇందు దోషమెవరిది? కావున చేతనాచేతనముల కర్తృత్వములన్నియు పరతంత్రములే. ఈయాత్మ భగవంతున కనుకూలుడే, అన్నివస్తువులున్ను భగవదాత్మకములే కావున జ్ఞానమంతయు అనుకూలముగానున్నా ఆనందముగానున్నా ఉండును. ప్రతికూలముగా దోచుట ప్రకృతి సంబంధ మూలకమైన అజ్ఞానముచేతనే. ఇట్టి ఆత్మలు అనంతములు. దేవాద్యాకారములను వీడి ముక్తినొందిన పిమ్మటనుండు వీటి సమానాకారము శ్రుతి వలన తెలియనగును.

అచిత్తు జ్ఞానములేని ఒక పదార్థము, అది పరమ పదమనెడు శుద్ధసత్త్వముగలదై స్వయంప్రకాశమై ఈశ్వర సంకల్పముచే అనంత పరిణామములుగలదై ఈశ్వరునికికూడ దాని అంతము తెలియ శక్యము కానిదైయుండును. ప్రకృతి యను పేరుతోనుండు నచిత్తు లీలావిభూతిలో [ఈలోకములో ఈశ్వరునకు క్రీడాపకరణమై త్రిగుణములుకలదై దీపమునుకూడ కప్పినట్లు చేతనుని యథార్థజ్ఞానమును కప్పిపుచ్చి దేహాకారముగా పరిణమించునదై యుండును. సృష్టికిపూర్వము వటబీజమందు వృక్షశక్తి యిమిడియుండినటుల తనలో యిమిడియుండు పంచభూతములనున్ను బ్రహ్మాండములనున్ను బ్రహ్మనున్ను ఈశ్వరుడు తన సంకల్పముచే సృజించి యితర దేవాది పదార్థములను బ్రహ్మద్వారా సృజించును. దావాగ్ని మధ్యయందుండు వానికి నీరు అపేక్షితమైనట్లు ప్రకృతిబద్ధునకు భగవచ్ఛరణాగతిచే మోక్షమపేక్షితమైయుండును.

ఈశ్వరుడు 'నతే రూపం' అనునట్లు ఎవరికేమి కావలెనో వారికి అధికారానుగుణముగా చతుర్విధ ఫలప్రదుడై తననూ తన సర్వస్వమును ఇచ్చియును, లేనివాటిని కల్పించియిచ్చియును, భక్తుని దోషమును గుణములుగా తలంచియును కృపాసముద్రుడై కాపాడు సృష్టిస్థితిప్రళయ కర్తయైన జగత్కారణుడు 'కారణన్తు ధ్యేయః' అనియుండుటవలన ఒకనిని అన్త్యకాలములో జగత్కారణమును ధ్యానింపుమనిన "పీలవః, పీలవః పీలవః" అనెనట. చైతన్యములేని ప్రకృతికిన్ని దుఃఖియైన జీవునకున్ను జగత్కారణత్వాదులెట్లు సంభవించును? పరవ్యూహవిభవాన్తర్యామ్యర్చాదిరూపుడై సర్వత్రనిండియుండి రక్షనేయు సర్వేశ్వరుని ఆచార్యకటాక్షముద్వారా యారాధించి ఉజ్జీవించుటయే చేతనునియొక్క తత్త్వత్రయ జ్ఞానమునకు ఫలము.

గీత ఐహికాముష్మిక ఫలప్రదము

శ్రీమతి పోలేపల్లి శకుంతలమ్మగారు, మద్రాసు.

అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్,
[గీత 9 అ.]


సద్విషయమునందుండు విశ్వాసము సర్వశ్రేయో మూలము. అందు సంశయము సర్వానర్థదాయకము. శ్రియః పతికంటె ఆప్తతముడును శ్రేయోదాయకుడును, తదుప



దిష్టమగు గీతకంటె ఆప్తవచనమును వేరొండు గానరాదు. అట్టి గీతను విశ్వసించిన ప్రతి మనుజుడును సకల శ్రేయముల నందితీరును. ఇది కేవల ఆముష్మికములనే గాక ఐహికముల ప్రసాదించుటలోను మేటి యనక తప్పదు. కావుననే చతుర్విధాభజన్తే మాంజనాస్సుకృతినోర్జున, ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ అని గీతాచార్యుడు సెలవిచ్చియున్నాడు.

ఇందులకు పూర్వకాలపు దృష్టాంతమొకటి మనకు నమ్మకముగా కాన్పించుచున్నది. కాంచీపురమున శ్రీవరదాచార్యులనెడు నొక పరమభాగవతోత్తములు శ్రీ గీత యందలిమాత్ర విశ్వాసముతో నిరంతరము తత్పారాయణానుసంధానములతో ప్రొద్దుపుచ్చుచు ఐహికము నుపేక్షించియే యుండిరట. ఆగీతలోని నవమాధ్యాయమందలి 'అనన్యాశ్చింతయంత' యనెడు పై శ్లోకార్థమునందాయనకు గట్టి నమ్మకము. "ఆహా! యోగక్షేమముల తానే వహించునట అందులకే కానోపు కుచేలున కచ్చటనే ప్రసాదించక మోసితెచ్చి ఆతనికంటె ముందు ఆతనియింట చేర్చివేసెను. అని ఆనందించి పరమ విశ్వాసముతో నుండగా నొక సమయమున తన భార్యాపుత్రాదులతో మూడుదినములు ఉపవసించ వలసివచ్చెను. ఇదియొక పరీక్షగా భావించక చివర దినమున విసిగి యొక మసిబొగ్గుతో తన గ్రంథమునందలి ఆశ్లోకమును కనబడకుండగ గీచివైచెను. ఆనాడే నిరాశతో ఆలయమునకేగి భగవద్దర్శనము గావించుతరి ఆ విగ్రహముఖమున మసిగీతను గాంచి అందరితోపాటు నివ్వెరబోయెను. ఎంత తుడిచినను ఆ గీటు మాయదయ్యె. అంత నాతడీ సంఘటననే తలంచుచు యిల్లు చేరుసరికి అచ్చటనొక సంవత్సర గ్రాసములో తనయిల్లు కాలుబెట్టుటకు చోటు లేక నిండియుండెను. విమర్శింపనది యెట్లువచ్చెనో తెలియ శక్యముకాలేదు. మరుక్షణముననే అంతర్ధానమైన నొక వ్యక్తి తెచ్చి సమర్పించినట్లు మాత్రము గ్రహించి భగవన్నిర్హేతుక కటాక్షమునకును, గీతార్థసత్యతకును ఆశ్చర్యపడి తన యవివేకమునకు నిర్విణ్ణుడై మిక్కిలి సిగ్గుపడెను. అంత నొక తడిగుడ్డతో తన పుస్తకమందలి ఆశ్లోకముపై నున్న గీతల చెరిపివేయగా నదేసమయమున ఆలయము నందలి భగవానుని ముఖకమలము నందాగీతలుమాయ మయ్యెనట. చూచితిరా! గీతయందలి విశ్వాస మెట్లు ఫలదాయకమైనదో?





ప్రశ్నోత్తరములు.

తిరువారాధన.

ప్ర. స్త్రీలు సాలగ్రామములను ముట్టుకొనవచ్చునా?

ఉ. ప్రాయికముగా నట్లాచరించుట ఎచ్చటను ఆచారములో కాన్పించదు. కాని రజోదోషదూషితులుగాని వయస్సులో నున్న స్త్రీలు శిరస్స్నానము చేసి ఆరాధించ వచ్చునని కొందరు పెద్దలు చెప్పుదురు. కేవలవిగ్రహములను మాత్రము ఆరాధించుటలో అందరకు సమ్మతమే.

ప్ర. అట్లు స్త్రీలచే నారాధింపబడు స్వామినిసేవించి శిష్యులాతీర్థప్రసాదములను స్వీకరించవచ్చునా?

ఉ. శిష్యులగు పురుషులు స్త్రీలచే నారాధింపబడిన ఆ స్వామిని నమస్కరించుట గాని ఆ తీర్థప్రసాదములను పరిగ్రహించుట గాని చేయరాదు.

ప్ర. వంశ పరంపరగా వచ్చుచున్న భగవద్విగ్రహములకు అవలక్షణములున్నచో పరిశీలించి పరిత్యజించవచ్చునా?

ఉ. అట్టివాటికి నూతనముగ ప్రతిష్ఠయనవసరము. గట్టిపరిత్యాజ్య విశిష్టములై యున్నచో మాత్రము పెద్దల యాజ్ఞనుపొంది పరిహరించవచ్చునందురు.

ప్ర. భగవంతుని సన్నిధిలో దీపారాధనకు ఏ తైలము ప్రసిద్ధమైనది?

ఉ. ఆవునెయ్యి దీపారాధనకు శ్రేష్ఠతమము. అదిలభించనిచో గేదెనెయ్యితోను, అదియులభించనిచో మేకనెయ్యితోను అదియు లభించనిచో కేవలము నువ్వుల నూనెతోను దీపారాధన చేయవలెను. కొందరు కొబ్బరి నూనెతో కూడా దీపారాధన చేయవచ్చునందురు.

24. ప్ర. భగవదారాధనము ప్రబలమైన ప్రతి బంధకములవలన పగటివేళనే చేయుటకు అవకాశము లేనిచో ఏమి చేయవలెను?

ఉ. ఆపగలంతయు ఉపవాసముండి రాత్రియందైనను యథాప్రకారముఆరాధన గావించవచ్చును.

25. ప్ర. ఎప్పుడైనను భగవదారాధనను మానవచ్చునా?

ఉ. ఎట్టి పరిస్థితులలోనైనను భగవదారాధనను మానరాదు.

అశౌచము, అనారోగ్యము, మొదలగు ప్రతిబంధకములవలన తాను స్వయముగా భగవదారాధనను చేయజాలనిచో యోగ్యులగు తన బంధు మిత్ర శిష్యాదులచే చేయించవలెను. అవకాశమున్నంతవరకు స్వయముగా యథాశక్తి భగవదారాధన చేసుకొనుటయే శ్రేష్ఠము. ఇందులకై ఈసంఘమువారు స్త్రీలకు శూద్రులకు కూడ నుపయోగించు భగవదారాధన క్రమము నొకదానిని ఇతరులకు అతి తక్కువకాలములో సూక్ష్మముగా తిరువారాధన చేసుకొనువిధానము నొకదానిని ప్రచురించియున్నారు; (ఖరీదు మొదటిది 0-2-0, రెండవది 0-6-0లున్ను మాత్రమే).

26. ప్ర. భగవంతుని తీర్థము ఎట్లుపరిగ్రహించవలెను?

ఉ. తీర్థమును గోకర్ణాకృతిగల హస్తముతో నిలచుండి పుచ్చుకొనవలెను.

తీర్థమును పుచ్చుకొనునప్పుడు పైబట్టను మడిచి ఎడమచేతులో నుంచుకొని పైన కుడిచేతి నుంచి ఒక్క బొట్టైనను క్రింద పడకుండ పుచ్చుకొనవలయును. క్రిందపడినచో మహాపాపము లభించును. గోకర్ణాకారమనగా:— బొటకనవ్రేలును వంచి నడిమివ్రేలు నడిమిగణుపుమీద నుంచి తీర్థమును గ్రహించవలెను. ఈతీర్థమొక్కొక్కసారి మినుపగింజ మునుగునంతకంటె హెచ్చుగా నుండరాదు. తీర్థమును పుచ్చుకొనునప్పుడు చప్పుడగునట్లు జుర్రరాదు.

27. ప్ర. భగవత్తీర్థమును ఎన్నిసారులు పుచ్చుకొనవలెను?

ఉ. తీర్థమును వేరువేరుగా మూడు సారులు పుచ్చుకొనవలెను. మొదటిది శరీరశుద్ధికిన్ని, రెండవది ధర్మసాధనకును, మూడవది మోక్షసిద్ధికిని ఏర్పడినది. ఆచేతిని తలకు తుడుచుకొనుట దురాచారము. మూడుసారులును పుచ్చుకొన్న పిమ్మట ఒకటిరెండుబొట్లు శిరస్సున బడునట్లు జలుకొనిఆచేతితో కండ్లనుతుడుచుకొనవలెను. శిరస్సునకుమిగిలినతీర్థమును జల్లుకొనునప్పుడు అవిక్రిందపడునటులగాని లేక ఆచుట్టు ప్రక్కల వారిమీద పడునటులగాని విదలించిజల్లుకొనరాదు. అతినెమ్మదిగను జాగ్రత్తగను జల్లుకొనవలెను.

(ప్ర.) శ్రీపాద తీర్థమును ఎన్నిసార్లు పుచ్చుకొనవలెను?

[illegible] శ్రీ [illegible] త్రిః [illegible] పిబేత్ [illegible], అని యుండుటచే మూడుపర్యాయములు చేతిలో ఒకదానికి [illegible] తీర్థమును [illegible] పుచ్చుకొనవలయును.

కాని కొందరు భక్తుల సంబంధముల వలన రెండు పర్యాయములును, [illegible] మూడు [illegible] పుచ్చుకొను ఆచారము కూడా కలదు. [illegible] వారలలో [illegible] తీసుకొను చుండుటయే [illegible] కనబడుచున్నది.

[illegible] భాగవత తీర్థమునుగాని భగవత్ప్రసాదమునుగాని పుచ్చుకొని చేతులు [illegible] కొనవచ్చునా?

[illegible] తీర్థప్రసాదములను పుచ్చుకొని అంటు ఎంగిలిఅను బుద్ధితో చేతులు కడుగుకొనరాదు.

ప్ర. ఆరాధన సమయమందు మంత్రములను అందరు వినునట్లు అనుసంధించవచ్చునా?

ఉ. ఆరాధనమును మౌనముతో చేయవలయును. కాని పురుష సూక్తాదులను స్తోత్రములను, దివ్యప్రబంధమును గట్టిగా అనుసంధించ వచ్చును. ఆరాధన చేయువారలే గాక తదితర భక్తులుకూడా వారితో కలసి అనుసంధించవచ్చును. కాని ఇతరవిషయములను వేటిని మాట్లాడరాదు.

ప్ర. ఆరగింపు నెటుల చేయవలెను?

ఉ. ఆరగింపు చేయునప్పుడు అన్నపానాదులను తానుగాని ఇతరులుగాని చూడరాదు. [illegible] కన్నులు మూసుకొని వాటిని భగవంతుడారగించుచున్నట్లు భావించుచు వాటిని [illegible] ఆరగింపు చేయవలెను.

[illegible] ప్ర. స్త్రీలును శూద్రులును పురుష సూక్తాది వేదమంత్రములను అనుసంధించరాదుగదా వారా ఉపచారముల నెట్లు గావించవలెను?

ఉ. వారు మూలమంత్రము (అష్టాక్షరి) తోను, ద్వయ మంత్రముతోను, శ్లోకములు, పాశుర ములతోను షోడశోపచారములను చేయవచ్చును.

[illegible] ప్ర. ఆలయములో స్వామికి నివేదించిన ప్రసాదమును తెచ్చి గృహ తిరువారాధనకు నివేదించ వచ్చునా?

ఉ. ఆ ప్రసాదమును శుచిగా మూతపెట్టి వెంటనే తెచ్చి ఆరగింపు సమర్పించుట శిష్టసమ్మతము.

3[illegible]. ప్ర. సాలగ్రామములకు ఆవాహన కలదా?

24. ప్ర. భగవదారాధనము ప్రబలమైన ప్రతి బాధకములవలన పగటివేళనే చేయుటకు అవకాశము లేనిచో ఏమి చేయవలెను?

ఉ. అట్టిగలంతయు ఉపవాసముండి రాత్రియందైనను యథాప్రకారముఆరాధన గావించవచ్చును.

25. ప్ర. ఎప్పుడైనను భగవదారాధనను మానవచ్చునా?

ఉ. ఎట్టి పరిస్థితులలోనైనను భగవదారాధనను మానరాదు.

అశౌచము, అనారోగ్యము, మొదలగు ప్రతిబంధకములవలన తాను స్వయముగా భగవదారాధనను చేయజాలనిచో యోగ్యులగు తన బంధు మిత్ర శిష్యాదులచే చేయించవలెను. అవకాశము న్నంతవరకు స్వయముగా యథాశక్తి భగవదారాధన చేసుకొనుటయే శ్రేష్ఠము. ఇందుల కై ఈసంఘమువారు స్త్రీలకు శూద్రులకు కూడ నుపయోగించు భగవదారాధన క్రమము నొకదానిని ఇతరులకు అతి తక్కువకాలములో సూక్ష్మముగా తిరువారాధన చేసుకొనువిధానము నొకదానిని ప్రచురించియున్నారు. (ఖరీదు మొదటిది 0—8—0, రెండవది 0—6—0లున్ను మాత్రమే).

26. ప్ర. భగవంతుని తీర్థము ఎట్లుపరిగ్రహించవలెను?

ఉ తీర్థమును గోకర్ణాకృతిగల హస్తముతో నిలచుండి పుచ్చుకొనవలెను.

తీర్థమును పుచ్చుకొనునప్పుడు పైబట్టను మడిచి ఎడమచేతులో నుంచుకొని పైన కుడిచేతి నుంచి ఒక్క బొట్టైనను క్రింద పడకుండ పుచ్చుకొనవలయును. క్రిందపడినచో మహాపాపము లభించును. గోకర్ణాకారమనగా:— బొటకనవ్రేలును వంచి నడిమివ్రేలు నడిమిగణుపుమీద నుంచి తీర్థమును గ్రహించవలెను. ఆతీర్థమొక్కొక్కసారి మినుపగింజ మునుగునంతకంటె హెచ్చుగా నుండరాదు. తీర్థమును పుచ్చుకొనునప్పుడు చప్పుడగునట్లు జుర్రరాదు.

27. ప్ర. భగవత్తీర్థమును ఎన్నిసారులు పుచ్చుకొనవలెను?

ఉ. తీర్థమును వేరువేరుగా మూడు సారులు పుచ్చుకొనవలెను. మొదటిది శరీరశుద్ధికిన్ని, రెండవది ధర్మసాధనకును, మూడవది మోక్షసిద్ధికిని ఏర్పడినది. ఆచేతిని తలకు తుడుచుకొనుట దురాచారము. మూడుసారులును పుచ్చుకొన్న పిమ్మట ఒకటిరెండుబొట్లు శిరస్సున బడునట్లు జలుకొనిఆ చేతితో కండ్లనుతుడుచుకొనవలెను. శిరస్సునకుమిగిలినతీర్థమును జల్లుకొనునప్పుడు అవిక్రిందపడునటులగానిలేకఆచుట్టుప్రక్కల వారిమీద పడునటులగాని విదలించిజల్లుకొనరాదు. అతినెమ్మదిగను జాగ్రత్తగను జల్లుకొనవలెను.

ప్ర. శ్రీపాద తీర్థమును ఎన్నిసార్లు పుచ్చుకొనవలెను?

ఉ. "ఏకం విష్ణోః ప్రీత్యర్థం త్రిః పిబేత్ పంచ వర్జయేత్" అని యుండుటచే మూడుపర్యాయములు చేతులో ఒకమారు తీర్థమును మిగులకుండా పుచ్చుకొనవలయును.

కాని కొందరు భక్తుల సంబంధములైనవో రెండుసార్లును, కర్మకాలసంబంధములైనచో మూడు సార్లును పుచ్చుకొను ఆచారముకూడా కలదు. స్వయమాచార్య పురుషులైన వారలలో మూడుపర్యాయములు తీసుకొను చుండుటయే హెచ్చు పరిపాటుగనున్నది.

ప్ర. భగవన్నైవేద్యములు గాని భాగవత తీర్థమునుగాని భగవత్ప్రసాదమునుగాని పుచ్చుకొని చేతులు కడుగుకొనవచ్చునా?

ఉ. పెద్ద తీర్థప్రసాదములను పుచ్చుకొని అంట్లు ఎంగిలిఅను బుద్ధితో చేతుల కడుగుకొనరాదు.

ప్ర. ఆరాధన సమయమునందు మంత్రములను అందరు వినునట్లు అనుసంధించవచ్చునా?

ఉ. ఆరాధనమును మౌనముతో చేయవలయును. కాని పురుష సూక్తాదులను స్తోత్రములను, దివ్యప్రబంధమును గట్టిగా అనుసంధించ వచ్చును. ఆరాధన చేయువారలే గాక తదితర భక్తులుకూడా వారితో కలసి అనుసంధించవచ్చును. కాని ఇతరవిషయములను వేటిని మాట్లాడరాదు.

ప్ర. ఆరగింపు నెటుల చేయవలెను?

ఉ. ఆరగింపు చేయునప్పుడు ఆహారపదార్థములను తానుగాని ఇతరులుగాని చూడరాదు. ఆఘ్రాణించరాదు. కన్నులుమూసుకొని వాటిని భగవంతుడారగించుచున్నట్లు భావించుచు వాటిని భక్తితో చూపుచు ఆరగింపుచేయవలెను.

ప్ర. స్త్రీలును శూద్రులును పురుష సూక్తాది వేదమంత్రములను అనుసంధించరాదుగదా వారా ఉపచారముల నెట్లుగావించవలెను?

ఉ. వారు మూలమంత్రము (అష్టాక్షరి) తోను, ద్వయ మంత్రముతోను, శ్లోకములు, పాశుర ములతోను షోడశోపచారములను చేయవచ్చును.

ప్ర. ఆలయములో స్వామికి నివేదించిన ప్రసాదమును తెచ్చి గృహ తిరువారాధనకు నివేదించ వచ్చునా?

ఉ. అట్టి ప్రసాదమును శుచిగా మూతవైచి వెంటనే తెచ్చి ఆరగింపు సమర్పించుట శిష్టసమ్మతము.

3౪. ప్ర. సాలగ్రామములకు ఆవాహన కలదా?

ఉ. సాలగ్రామములకు ఆవాహనముగాని, జపము, అధివాసము మొదలగునవి అక్కరలేదు. విగ్రహమునందు వలెగాక సాలగ్రామమునందు ఏమూర్తియైనను పూజించవచ్చును. దానియందు ఎల్లప్పుడును శ్రీ మహావిష్ణువుసన్నిహితుడైయుండి ఆరాధించిన వారలకు భుక్తిముక్తుల నిచ్చుచుండును.

35 ప్ర. గృహార్చనకు ప్రసాదమును నివేదన చేయకుండగ నుండవచ్చునా?

ఉ. విగ్రహములకు ఎట్టి సందర్భములలోను ప్రసాదమును అరగింపు చేయక నుండరాదు, కాని సాలగ్రామములకు మాత్రము అవకాశము లేనప్పుడు తాను ఆహారముగా తీసుకొన దలంచిన ఫలాదులను మాత్రము అరగింపు సమర్పించ వచ్చును.

36 ప్ర. పూర్వదిన నిర్మాల్యము, తీర్థశేషము ఏమిచేయవలయును?

ఉ. పూర్వదిన నిర్మాల్యమగు చందనమును తానుగాని తనవారలుగాని వంటికి వ్రాసుకొనుట లేక బొట్టున ధరించుట మున్నగురీతులుగ ఉపయోగించుకొనవచ్చును. తులసిపుష్పములు మున్నగు వాటిని శిరస్సునగాని కంఠమునగాని ధరించ వచ్చును, తులసిని భుజించవచ్చును. మర్నాటికిదుర్గంధమును కొట్టుపువ్వులను, అసలు పెరుమాళ్ళకు సమర్పించనేకూడదు. తీర్థశేషమును తాను పుచ్చుకొనవచ్చును. లేదా తులసి చెట్టుమొదలు నందు గాని లేక, ఎవరు తొక్కనటువంటి స్థలమునందు గాని నదీ తటాకాదులు మున్నగు వాటియందుగాని పరిహరించవలెను.

37 ప్ర. పంచసంస్కార పరులందరును ప్రతినిత్యము తిరువారాధనము చేసుకొనుచుండవలయును గదా ఒకే యింటిలో కొంతమంది ఏక కుటుంబముగా యున్నట్టి పంచసంస్కారపరులగు వారు ఎవరి మట్టుకు వారే ప్రత్యేక ప్రత్యేక తిరువారాధనలు చేసుకొన వలెనా? లేక మరొక విధానమేదైన కలదా?

ఉ. పంచసంస్కార పరులందరు ప్రతినిత్యము తప్పక తిరువారాధనము చేసుకొనుచుండ వలయునన్నట నిజమే. కాని ఎవరిమట్టుకు వారికి ప్రత్యేక ప్రత్యేకముగ కోవిలాళ్వార్లు ప్రత్యేక ప్రత్యేక వంటలు యుండ నవసరములేదు. అచ్చట ఉన్నవారిలో కొందరు స్థలసమ్మార్జనాదులను, మరికొందరు పాత్రశోధనమును, మరికొందరు తులసీ పుష్పాహరణాదులను మరికొందరు తళిహై కైంకర్యమును, మరికొందరు దూపదీపాది ఏర్పాటులనుచేయగా ఒకరు మాత్రము పెరుమాళ్ళకుపచారముల సమర్పించవలెను. అందరూ కలసి సుప్రభాతముల పఠనము, పురుషసూక్తాదులు, నీరాట్టాముల పఠనము, కేశవాది నామముల చెప్పుట, వేద పారాయణము, ద్రావిడ ప్రబంధ సేవాకాలము, మంత్రపుష్ప మంగళాశాసన, శాత్తుముఱై స్తోత్రపాఠ, ఉపచారసమర్పణ, క్షమాప్రార్థనాదికముల పఠనము చేయవలయును. యిట్లు అర్చక కైంకర్యము కొందరు పరిచారక కైంకర్యము కొందరు పాచక కైంకర్యము కొందరు అందరూ కలసి అధ్యాపకఆచార్య కైంకర్యములు చేసినచో అందరూ తిరువారాధన చేసుకొనినట్లే అగును.

అన్ని రకములైన శ్రీవైష్ణవ సాంప్రదాయ గ్రంథములు మావద్ద దొరకును.



జవాబు కోరువారు రిప్లయి కార్డు వ్రాయవలెను.

1.	తిరువారాధన క్రమము (లఘు విధానము)	0-6-0	21	[illegible]	0-4-
2.	డిటో (లఘుతర విధానము)	0-2-0	22.	స్తోత్ర పాఠములు	0-4-
3.	ప్రశస్త సంధ్యానుష్ఠానము	0-2-0	23	ద్రావిడ ప్రబంధ నిత్యానుసంధానము	2-8-0
4.	గురుపరంపరాది	0-3-0	24.	శ్రీ రామానుజ శతము	0-8-0
5.	భజయతి రాజ స్తోత్రము (తాత్పర్యముతో)	0-4-0	25	ముముక్షుప్పడి (వ్యాఖ్యానముతో)	3-8-0
6.	భ[illegible] పదవి	0-4-0	26.	శ్రీ వచన భూషణము ,,	3-0-0
7.	ద్వయ మంత్రార్థము	0-4-0	27.	తత్త్వత్రయము ,,	2-0-0
8.	శ్రీ రామానుజ చరిత్ర	0-2-0	28.	భగవద్గీత (తాత్పర్యముతో)	1-0-0
9.	శ్రీ లక్ష్మీ స్తోత్రము	0-2-0	29.	మురళీధర విలాసము	0-12-0
10.	శ్రీ విశిష్టాద్వైత మత వైభవము	0-8-0	30.	విద్యా విలాసము	1-0-0
11.	శ్రీ విష్ణు పారమ్య వైభవము	0-8-6	31.	శ్రీ రామానుజ గ్రంథమాల	7-0-0
12.	శ్రీ రామానుజ సహస్రనామము	0-8-0	32.	వరవరముని గ్రంథమాల	7-0-0
13,	ఇయద్పా	1-4-0	33.	శ్రీపరమపురుషసంహితా	2-0-0
14,	ముదలాయిరం	1-4-0	34.	సీతారామప్రభావం	1-0-0
15,	చరమార్థదీపిక	0-4-0	35.	వరవరమునిహృదయం	0-8-0
16.	యతీంద్రప్రవణప్రభావం	2-0-0	36,	భాగవతసురభూజము	0-4-0
17.	అచ్యుతనంతగోవిందశతకములు	0-8-0	37.	లక్ష్మీస్తవము	1-0-0
18.	స్తుతిమాలికాయాంతృతీయసర్గః	0-8-0	38.	గోపికావిలాసం	1-4-0
19.	శ్రీకపింజలసంహితా	2-0-0	39.	పరంజ్యోతి	1-0-0
20.	శ్రీపురుషోత్తమసంహితా	1-8-0	30,	పెరియాళ్వార్ తిరుమొడి	2-8-0

(పోష్టు ఖర్చులు వేరు)

దొరుకు స్థలము,

ఆ. చి. శ్రీమన్నారాయణాచార్య

కార్యదర్శి;— శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

ఆర్తమూరు. (వయా) ద్వా॥పూడి

తూ॥గో॥ జిల్లా

భక్తి
నివేదన

వేదాంత పత్రిక.

ప్రతి మాసమునందును శ్రీ[illegible] పండిత పరిషత్సమావేశములు వివిధ ప్రాంతములయందును జరుగుచుండును. అందు [illegible] విద్యార్థులచేతను [illegible] [illegible] ననువదింపబడుచుండును.

మరియు శ్రీ వివిధ విషయములను గురించి పండితులచే ప్రశ్నింపబడి [illegible] చేయబడుచుండును.

ఈ ఉపన్యాససంగ్రహములును, [illegible] పద్యలయొక్క [illegible]లును [illegible] పత్రికలు [illegible] ప్రకటింపబడుచుండును.

చందాలు.

పోషకులకు సంవత్సరమునకు 1కి	రూ	5—0—0
సహాయ ధనము	,,	10—0—0


విరాళములు.

పోషకులు	,,	25—0—0
రాజపోషకులు	,,	58—0—0
మహారాజపోషకులు	,,	116—0—0

బ్ర. శ్రీ. శ్రీమన్నారాయణాచార్యులు. కార్యదర్శి. [illegible].
(వయా) ద్వారపూడి. తూర్పుగోదావరిజిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు. అ బి. శ్రీమన్నారాయణాచార్యులు.
ముద్రిత శ్రీమాన్ ప్రెస్‌లో అర్తమూరు, (వయా) ద్వారపూడి, తూర్పు గోదావరిజిల్లా.

నివేదన



మహారాజపోషకులు.

1 శ్రీమాన్ మట్టపల్లి రంగనాథయ్యగారు — మద్రాసు

రాజపోషకులు.

1 శ్రీ ఉ వే శ్రీమాన్ ఉత్పల రామానుజాచార్యులుగారు. — అల్లూరు

2 శ్రీ ఉ వే శ్రీమాన్ కాండూరి కస్తూరి రంగాచార్యులుగారు. — అల్లూరు

3 శ్రీ ఉ వే శ్రీమాన్ వేదాల రామానుజాచార్యులుగారు. — పెద్దవరం

కట్నములు.

ఈదిగువ మతాభిమానులగు భాగవతోత్తములు తమ తిరుమాళిగలలో జరిగిన శుభకార్యముల సందర్భమున మసంఘమునకు యీదిగువ కట్నముల సమర్పించి తమ మతాభిమానమును ప్రకటించిరి.

	రు.	అ.	పై.
1 శ్రీ ఉ వే శ్రీమాన్ శ్రీమత్తిరుమలఘనపల్లి రామానుజాచార్యులుగారు. (మాధవరం)	2	0	0
2 శ్రీ ఉ వే శ్రీమాన్ కూరాంతూరి శ్రీవేంకటప్పలజగన్నాథాచార్యులుగారు (కొప్పనపూడి)	1	0	0
3 శ్రీ ఉ వే శ్రీమాన్ గోడవర్తి వేంకటాచార్యులుగారు (సింహాచలం)	1	0	0

ఈపై మతాభిమానులందరకును శ్రీయః పతిసమస్త సన్మంగళములను ప్రసాదించుగాక

సవరణ.

విజయవాడలో రాబోవు ఆశ్వీజ శు ౧ మొ శుక్రవారము నుండి జరుపబడు శ్రీరామానుజ క్రతువు యొక్క ఇంగ్లీషు తేదీ 23—10—1949 అని పొరపాటు పడినది. దానిని 23—9—194 అని సవరించుకొనవలెను.

శ్రీ రామానుజ క్రతువు.

ఆహ్వాన పత్రిక.

విజయవాడ : కొత్తగుళ్ళలో

సత్యము | సహనము | సమత్వము | సమన్వయము

అహింస | ఆస్తిక్యము | ఆదరణము | అనుష్ఠానము

శ్రీరామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతాం అభివర్ధతాం

స్వస్తి శ్రీ విరోధినామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి శుక్రవారం (ది 22-9-49 తేదీ లగాయతు) కృష్ణాజిల్లాలోని విజయవాడ పట్టణమున కొత్తగుళ్ళలో శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమువారియాజమాన్యమున లోకకల్యాణార్థమై శ్రీరామానుజ క్రతువును జరుపుటకు పెద్దలు నిశ్చయించిరి. ఆస్తికాగ్రేసరులైన భక్తులందరు తప్పక యిందు పాల్గొన ఆహ్వానించుచున్నారము.

అంకురార్పణ— ది 21—9—1949 రాత్రి

క్రతుదీక్ష— 22—9—49 లగాయతు 28—9—49 వరకు

అవభృథము— 23—9—49 ఉదయము

సప్తాహ్నికదీక్ష అద్భుతమహా శాంతితో నవాగ్నికుండహోమములతో అహోరాత్రములు తిరునామ సంకీర్తనములతో జరుపబడును!

120 మహాపండితులిందు దీక్షవహింతురు.

ప్రతినిత్యము పెక్కురు మహాపండితులచే వేదాంతోపన్యాసము లివ్వబడును.

ప్రతినిత్యము మధ్యాహ్నములందు స్త్రీలకు ప్రత్యేకము విదుషీమణులచే వేదాంతోపన్యాసము లివ్వబడును

అవకాశానుసారముగా హరికథాకాలక్షేపములు, గానవినోదములు, పురాణపఠనములు, కవితా సమ్మేళనములు, జరుపబడును.

భక్తులందరు స్వహస్త పరహస్తములద్వారా ఈమహాక్రతువున విరాళములు సమర్పించి ఆహ్వాన సంఘమందు చేరప్రార్థితులు.

ఆహ్వానసంఘ సభ్యత్వ విరాళములు.

మహారాజపోషక విరాళము రూ	1000-0-0 తక్కువకాకుండగ	వీరి గోత్ర నామములతో ఒకపారాయణపూజ ఏర్పాటుచేయ బడును.
రాజపోషక విరాళము	500-0-0	
పోషకవిరాళము	250-0-0	
సహాయ విరాళము	120-0-0	

యథాశక్తిని భక్తితో ధనరూపమున గాని వస్తురూపమున గాని ఈక్రతువునకు ఉపయోగించు వానిని సమర్పించినను స్వీకరించి ఈక్రతువున కుపయోగింతుము.

ఈక్రతువునకు [illegible] - శ్రీ లక్ష్మీనారాయణులు

యజమానులు - శ్రీసీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత

శ్రీకోదండరామస్వామివారు

అనుమోదకులు - శ్రీ [illegible] ఈశ్వర పెరుమాళ్ళు

ఉద్దీపకులు - శ్రీ [illegible]

అనుష్ఠాతలు - శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమువారు

ఆచార్యులు - న్యాయవేదాంత వాచస్పతి శ్రీ ఉ. వే. శ్రీ భాష్యం తె. కం. రామానుజాచార్యస్వామివారు

అధ్వర్యులు - శ్రీ ఉ. వే. శ్రీ [illegible] ఆచార్యులు వారు

అధినేతలు - నూట ఇరువదిమంది పండిత ప్రకాండులు

ఆహ్వానకర్తలు - శ్రీ విజయవాడ పుర ప్రముఖులు

ఫలభోక్తలు - [illegible] సరులగు లోకస్థులందరును.

భక్తులకు సవినయ ప్రార్థన

ఈక్రతు సందర్భమున ఈక్రిందవిషయములనుగూర్చి పండితులచే ప్రతిదినము సాయంకాలము 5-30 మొదలు 8-30 వరకు యథావకాశముగ ఉపన్యాసములు ఇవ్వబడును. ఈవిషయములను గూర్చి శాస్త్రీయముగను సప్రమాణముగను సవిమర్శముగను సులభశైలిలో అతిసంగ్రహముగ సర్వజనబోధకమగు మృదుమధుర తెలుగు భాషలో వ్యాసములను వ్రాసిపంపవలసినదిగ పండితు లందరు యిందుమూలమున కోరబడుచున్నారు. ఇందు వ్యాసములను ఎవరైనను సరే పంపవచ్చును. పండితపరిషత్తుచే అంగీకరించబడిన వ్యాసములనుమాత్రము సభలో యథావకాశముగ చదువుటయే గాక ప్రత్యేకపుస్తకముగాకూడప్రచురించదలచుచున్నాము.

రామానుజ చరిత్ర

1 శ్రీరామానుజుల అవతారము.

అ. దేశకాలనిర్ణయములు

ఆ. ఆనాటిమతస్థితి

ఇ. ఆనాడుప్రాబల్యమునువహించినమతములు వాటిస్వరూపము. తత్ప్రవర్తకనాయకులు.

ఈ. తత్కాలదేశాధిపతి ఏమతస్థుడు.

ఉ. ఆనాటివిశిష్టాద్వైతమతస్థితి. తత్ప్రవర్తక ప్రముఖ నాయకులు.

ఊ. రామానుజులతల్లి దండ్రులదేసాంప్రదాయము.

ఋ. వారిశాఖావివరము

2 శ్రీరామానుజుల సామాన్యవిద్యాభ్యాసము.

అ. యాదవప్రకాశులవద్ద వీరి శిష్యరికము, వారికిని వీరికిని గలభేదాభిప్రాయములు తత్ఫలితములు.

ఆ. తత్కాలవిశిష్టాద్వైత పండితులస్థితి

ఇ వీరుమతాంతరులవద్ద సామాన్యశాస్త్రము లనేగాక వేదాంతవిద్యనుకూడ అభ్యసించుటకు హేతువేమి? గురుతిరస్కారము సమంజసమా?

3 శ్రీరామానుజుల ప్రసిద్ధదివ్యతిరునామములు తదాగమనక్రమము, ఎంబెరుమానార్

అనుభవనామవిశేషము ([illegible] [illegible])

4 శ్రీరామానుజుల వేదాంత విద్యాభ్యాసము.

అ. వీరిసంప్రదాయాచార్యులు.

ఆ. ఎవరివద్ద ఏయే గ్రంథముల నభ్యసించిరి.

ఇ. తత్కాలవిశేషములు

ఈ. 'గురుపరంపరయా ప్రవృత్తమాన్' అను నియమమును వీరు తమ గ్రంథమున ఎటుల పాలించిరి.

ఉ. వీరిపంచసంస్కార ప్రాప్తివిధానవిశేషము

ఊ. వంశపరంపరాగతమైన గురుపరంపరను గూర్చి వీరియభిప్రాయము

5 శ్రీయామునాచార్య రామానుజసంబంధము

అ. యామునాచార్యులవారి లక్ష్యము

ఆ. రామానుజులద్వారా తల్లక్ష్యసిద్ధివిధానము

6 శ్రీకాంచీపూర్ణ రామానుజ సంబంధము

అ. షడ్రహస్యార్థసంపాదన.

ఆ. వర్ణాశ్రమవిభాగమును గురించి వీరిసిద్ధాంతము

ఇ. తద్విషయమై వీరి అనుష్ఠానవిధానము

7 శ్రీరామానుజుల సన్యాసాశ్రమ స్వీకారము, దానికి కారణములు.

అ. ఇందువిషయమై తమ భార్యావిషయమున వీరిప్రవర్తన.

ఆ. కలియుగమునసన్యాసమునిషిద్ధముకాదా?

ఇ. త్రిదండ, శిఖా, యజ్ఞోపవీత, భిక్షాచరణ గ్రామనివాస, మఠాధినిర్మాణము, దేవాలయాధిపత్యం, ఇత్యాదులనుగూర్చి వీరి సిద్ధాంతము.

8 శ్రీరామానుజుల శ్రీరంగనగరవాసము, (శ్రీరంగదేవాలయాధిపత్యం)

అ. శ్రీరంగాలయ పరిపాలనావిధానము ఏర్పరచిన కట్టుబాట్లు.

ఆ. విషతీర్థప్రాప్తి.

9 శ్రీరామానుజులవారి ప్రధానశిష్యులు.

అ. కూరేశులు, దాశరథులు, యజ్ఞమూర్తి యాదవప్రకాశులు, ధనుర్దాసులు, శైలాచలాంబ- ఇత్యాదుల చారిత్రిక అనుష్ఠానవిశేషములు

0 శ్రీరామానుజుల ప్రచారవిధానము

అ. ప్రచారకత్వము

ఆ. వీరిసర్వసమన్వయ స్వభావము.

ఇ. సర్వస్వత్యాగశీలత

ఈ. నిస్స్వార్థసేవాతత్పరత

ఉ. సర్వభూతహితకామన

ఊ. జ్ఞానానుష్ఠానప్రాధాన్యము

ఋ. సాహసోపేత సత్యప్రకటన.

సర్వమానవ సోదరత్వము (సర్వ లోక కల్యాణకాంక్ష) ఐహికాముష్మిక సౌఖ్యప్రద మార్గప్రదర్శనము, పతితాభ్యున్నతి, దీనజనరక్షణ.

11 శ్రీరామానుజుల జైత్రయాత్ర

అ- వీరువెళ్ళిన ప్రదేశములు కాలనిర్ణయము అచ్చటివిశేషములు-

ఆ- దివ్యదేశపరివర్తనము

ఇ- కాశ్మీర శారదాపీఠదర్శన విశేషములు-

ఈ- శ్రీజగన్నాథము, శ్రీకూర్మము, సింహాచలము తిరుపతి, బదరికాశ్రమము, తిరువనన్తపురం-

12 శ్రీభాష్యరచన

అ- దేశకాల నిర్ణయము దానికి మూల గ్రంథము-తద్గతపరంపర-దీనిఆవశ్యకత-దానివైలక్షణ్యము- తత్సిద్ధాంత సారము దీనివ్యాప్తి దీనికి టీకలు-

13 శ్రీరామానుజుల యాదవాద్రినివాసము

అ- దానికి కారణము-క్రిమికంఠుని ప్రవర్తన

ఆ- యాదవాద్రిలో వీరుచేసిన విశేష కార్యములు -

ఇ- ఢిల్లీయాత్ర (కాలనిర్ణయము తత్కాల ఢిల్లీ పాదుషా-

ఈ- మహమ్మదీయుల విషయమై వీరి అభిప్రాయము

ఉ- హరిజన ఆలయప్రవేశ విమర్శన

ఊ- సంపత్కుమార సన్నిధికట్టుబాట్లు

14 శ్రీరామానుజ విరచిత గ్రంథవిశేషములు- వీరి పాండిత్య పటిమ

అ. వాటిద్వారా వీరు స్థిరీకరించినసిద్ధాంతము

ఆ- వీరి మేధాసంపత్తు

15 శ్రీరామానుజుల చరమోపదేశము

అ- 82 వార్తలు (శ్రీభాష్యందప్రవిడాగమ) ఇత్యాది శ్లోకవివరములతో,

16 శ్రీరామానుజులు శ్రీవిశిష్టాద్వైతసిద్ధాంతము

ఆ॥ విశిష్టాద్వైతమునకు రామానుజదర్శనమని దివ్యతిరునామ కారణములు-

17 శ్రీరామానుజులు తమతదనంతరము మత వ్యాప్తికై ఏర్పరచిన కట్టుబాట్లు-

అ- 74 సింహాసనాధిపతుల వివరములు-

ఆ- వీరేర్పరచిన మఠములు

ఇ- వీరికాలమున బ్రాహ్మణ అవాంతర శాఖాభేదస్థితి

18 శ్రీరామానుజ శబ్దార్థ విశేషము

శ్రీభాష్యము

1 శ్రీభాష్యావతరణము

2 శంకర. భాస్కర- యాదవ, మతస్వరూపనిరూపణము వాటిపరస్పరవైషమ్యము, వాటియందు గుణదోషములు.

3 భేదశ్రుతి, అభేదశ్రుతి. ఘటకశ్రుతి, నిర్గుణశ్రుతి సగుణ శ్రుతి,
శోధకవాక్యములు వీనియర్థములు తల్లక్ష్యములు పరస్పర సమన్వయము.

4 తత్వత్రయము వానిసత్యత్వము,

5 బ్రహ్మ నిమిత్త ఉపాదానకారణము.

6 సామనాధికరణ్యము శరీర శరీరిభావము సర్వశబ్దైక వాచ్యత్వము

7 తత్వమసి) వాక్యార్థవిచారము

8 షడ్విధతాత్పర్యలింగములు, విశిష్టాద్వైత మతానుగుణము

9 నిత్యవిభూతి సద్భావసమర్థనము,

10 స్వప్నస్వరూప నిరూపణము భ్రమప్రమ వివరములు సమస్తజ్ఞానము యదార్థము

11 పంచీకరణము

12 మోక్షోపాయస్వరూపనిరూపణము

13 ప్రపత్తి ప్రమాణ ప్రదర్శనము

14 పురాణకర్తృ నిర్ణయము

15 సత్, బ్రహ్మ. ఆత్మ, పురుషాది శబ్దములు నారాయణ పర్యవసాయులు

16 నారాయణపరత్వము

17 విష్ణుపురాణము పురాణరత్నము

18 పాంచరాత్రాగమప్రామాణ్యము

19 భగవంతుని దివ్యమంగళవిగ్రహవిశిష్టత్వము

20 శివకేశవ సామ్యశంకానిరాసము

21 శేష. శేషి- భావ వివరణము

22 భగవంతుని వ్యాప్తి-స్వరూపతః లేక విగ్రహముతోనా?

23 సాంఖ్యమతము - అందలిగుణదోషములు

24 బౌద్ధ, జైన. మతములు విశిష్టాద్వైతమ..

25 కార్యరూప చిదచిదాత్మక ప్రపంచము.

26 సృష్టిక్రమవర్ణనము

27 జీవస్వరూపనిరూపణం

28 జీవకర్తృత్వ విచారము

29 జితేన్ద్రియముల ఉత్పత్తివినాశములు

30 పరాపరవిద్యల స్వరూపము

31 షడ్విధఖ్యాతి స్వరూపనిరూపణము

32 జీవ దోషనిరూపణం తన్నిదానోపాయం

33 సగుణనిర్గుణోపాసనవివరములు.వానియందలిస్పష్ట సుఖములు

34 త్రివిధకర్మవిచారము

35 యజ్ఞాది కర్మవిచారము

36 బ్రహ్మవిద్యాఫలము

37 ముముక్షూత్క్రాంతి విధానము

38 అర్చిరాదిమార్గము

39 ముక్తైశ్వర్య విచారము

40 ఉపనిషద్వాక్యములు—విశిష్టాద్వైతము

41 శ్రీభాష్యము

42 సప్తవిధానుపపత్తులు

43 శ్రీభాష్యమంగళి ప్రపత్తి ప్రసంగము

44 జీవేశ్వరులభేదసమర్థనము

45 శ్రీవిశిష్టాద్వైతమతస్వరూపము

46 విశిష్టాద్వైత శబ్దవివరణము

47-32 బ్రహ్మవిద్యలు వాటిఆకరములు ప్రధానవిషయము

48 ఉభయలింగత్వ సమర్థనము

49 జగత్కారణవస్తునిర్ణయము



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ శ్రావణమాస పండిత పరిషత్సభా

ఆహ్వానపత్రిక.

(తెనాలివద్ద అంగలకుదురులోని దాసకుటీయందు)

స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర శ్రావణ శు ౧౨ శ్రీ శుక్రవారం (5–8–49) మొదలు క్రమముగా ౩ రోజులు తెనాలివద్ద అంగలకుదురులోని 'దాసకుటీ' యందు ప్రస్తుతం కోరుకొండ వాస్తవ్యులగు శ్రీశ్రీశ్రీ ఉ వే శ్రీమాన్ శ్రీపరాశర సుదర్శనభట్టరు అయ్యవార్లంగారి అధ్యక్షతక్రింద శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ శ్రావణమాస పండిత పరిషత్సభలు జరుపబడి యీక్రింది వేదాంతవిషయములను గూర్చి యీదిగువ నుదహరింపబడిన తిరునామములుగల పండితప్రకాండులచే ఉదయము సాయంకాలము ఉపన్యసింపబడునుగాన భక్తులెల్లరును విచ్చేసి ఆనందింపగోరుచున్నాము.

దాసకుటీ
తెనాలి తాలూకా అంగలకుదురు
గుంటూరు జిల్లా

ఇట్లు
దాసశేషు, భక్తసమాజము.

పండితుల తిరునామములు. — ఉపన్యాసములు

పండితుల తిరునామములు		ఉపన్యాసములు
శ్రీశ్రీశ్రీ ఉ వే శ్రీమాన్ పరాశరసుదర్శనభట్టరు అయ్యవార్లంగారు		జటాయుమోక్షము
శ్రీ ఉ వే శ్రీమాన్ బెల్లంకొండ రాఘవాచార్యులుగారు	(గుంటూరు)	దేవయానము
ఉపన్యాసకేసరి, సుబోధక సుధీమణి శ్రీ ఉ వే శ్రీమాన్ కోకం రంగాచార్యులుగారు	(వరంగల్లు)	పాదుకాపట్టాభిషేకము
కవిరత్న శ్రీ ఉ. వే, శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు,	(ముక్త్యాల)	గోపికాభక్తి
న్యాయ.శిరోమణి,శ్రీ ఉ వే శ్రీమాన్ వేదాల తిరువెంగళాచార్యులుగారు	(ముక్త్యాల)	భక్తియోగము
శ్రీ ఉ వే శ్రీమాన్ తె కం గోపాలాచార్యులుగారు	(కోరుకొండ)	గీతాప్రారంభము
శ్రీ ఉ వే శ్రీమాన్ అ చి శ్రీమన్నారాయణాచార్యులుగారు	(అర్థమూరు)	నామరహస్యము
శ్రీ ఉ వే శ్రీమాన్ గుదిమెళ్ల నరసింహాచార్యులుగారు	(గెద్దనాపల్లి)	కేనోపనిషత్తు
శ్రీ ఉ వే శ్రీమాన్ నడాదూరిగోపాలకృష్ణమాచార్యులుగారు	(మంగలంపాడు)	శ్రీరామచరమం
శ్రీమాన్ దాసశేషుగారు	(దాసకుటీ)	వైష్ణవలక్షణములు

తె కం గోపాలాచార్యులు
అ చి శ్రీమన్నారాయణాచార్యులు
} కేంద్రసంఘ కార్యదర్శులు

ప్రయాణము:— తెనాలిస్టేషనులో దిగినచో దాసకుటీ 2 మైళ్ళు బండ్లు దొరకును. గుంటూరులైనులో అంగలకుదురులో దిగిన దాసకుటీ అరమైలు.

ప్రచారవిభాగము.

గతనెలలో జరిగిన ప్రచారవిశేషములు

ఒంగోలు

ఆషాఢమాస సంచికలో ప్రకటించిన విధముగా ఒంగోలులో శ్రీ కోదండరామస్వామివారి కోవెలలో ఆషాఢమాససభ అతివైభవముగా జరుపబడెను. ప్రతిసభకును వందలకొలది స్త్రీలు, పురుషులును, గ్రామస్థులేగాక పరిసరగ్రామములనుండికూడావచ్చి సభల జయప్రదముగా నడిపించిరి ప్రతిదినము తిరువీధి ఉత్సవములో కూడా వీరందరును పాల్గొనిరి. తిరువీధి సమయమున పురవాసులగు ప్రపన్నవైశ్యశిఖామణులు, స్వాముల పట్లచూపిన ఆదరాతిశయము వర్ణనాతీతము.

ఇతరపండితులు కూడా నిర్హేతుకకృపతో విచ్చేసి సభాకార్యక్రమములో పాల్గొనిరి. వర్షప్రతిబంధకములేక సభ దిగ్విజయముగా జరుగుటచే సంఘ కృషి సఫలమయ్యెను.

ఆహ్వాన సంఘము వారును ఇచ్చటి శ్రీవైష్ణవసంఘము వారును చూపిన శ్రద్ధాభక్తులు ప్రశంసనీయములుగాను, ఆదర్శప్రాయములుగాను ఉన్నవి. సభలో జిజ్ఞాసువులడిగిన పెక్కు ప్రశ్నలకు సమాధానము లొసంగబడెను. అవి క్రమముగా పత్రికలో ప్రకటింపబడును.

ఈనగరమున యీక్రింది ప్రముఖులతో నొక శాఖాసంఘ మేర్పరచబడినది. వారే మనసంఘ పండిత పరిషత్సభ్యులును వరంగల్ వాస్తవ్యులును నగు ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి శ్రీ. ఉ వే శ్రీమాన్ కోయిల్ కందాడై రంగాచార్యులగారిచే 17–7–49వ తేదీనుండి ఆసన్నిధియందే ఉదయము తిరుమంత్రార్థ కాలక్షేపమున్ను, సాయంకాలము శ్రీమద్రామాయణ ఉపన్యాసములును జరిపించుచున్నారు.

ఒంగోలు శాఖాసంఘ సభ్యుల తిరునామములు.

సభ్యులు	పదవి
శ్రీ చుండూరు సుబ్రహ్మణ్యంగారు.	అధ్యక్షులు.
శ్రీ దేశు సుబ్రహ్మణ్యంగారు.	ఉపాధ్యక్షులు
శ్రీ పబ్బిశెట్టి వెంటసుబ్బారావుగారు.	ఉపాధ్యక్షులు
శ్రీ కొల్లేపల్లి లక్ష్మీనరసింహంగారు,	సంయుక్త కార్యదర్శులు
శ్రీ ఉత్పల శ్రీనివాసాచార్యులుగారు.	సంయుక్త కార్యదర్శులు
శ్రీ పొత్తూరు వరదరాజంగారు.	సహాయకార్యదర్శులు
శ్రీ నూనె వెంకటేశ్వర్లుగారు.	సహాయకార్యదర్శులు
శ్రీ ముప్పాల సుబ్బారావుగారు.	కోశాధికారి

కళింగపట్టణం.

ఈ గ్రామమున 1946వ సం॥ర॥ము నుండియు సిద్ధాంతప్రచారము జరుపబడు చున్నది. ప్రస్తుత మిచ్చట 'గీతామండలి' యను పేరుతో నొక సంస్థ స్థాపించబడి అందు శ్రీ. ఉ. వే శ్రీమాన్ ఆయుర్వేద విశారద M. V. R. నరసింహాచార్యులుగారిచే ప్రతిదినము గీతా కాలక్షేప మున్ను, శ్రీ. ఉ. వే శ్రీమాన్ చాముర్తి కూర్మాచార్యులుగారిచే ఆంధ్రమహాభారత కాలక్షేప మున్ను గావించబడు చున్నవని తెలుపుట కెంతయు సంతసించు చున్నాము.

ఇచ్చట త్వరలో మన సంఘము తరఫున ఒకశాఖా సంఘమేర్పరచ బడగలదు.

ఆత్తూరు (శేలం)

ఇచ్చట 7–5–1921వ తేదీని స్థాపించబడిన చాత్తాద శ్రీవైష్ణవసంఘము ఇదివరలో శ్రీపె రుంబూదూరు, మదరాసు, శ్రీరంగము, తిరుప్పూరు, విజయవాడ, శేలం, పట్టణములలో ఆరు పర్యాయములు వార్షికసమావేశములను జరిపినది. ఈసంఘము చేసిన సేవ ప్రశంసనీయము.

27–5–49వ తేదీని తిరిగి ఆత్తూరులో మహాజన సభ అత్యుత్సాహముతో జరుపబడెను. ఇందు శ్రీమాన్ టి. కృష్ణమయ్యంగారు ఉపన్యసించిరి. దానిని శ్రీమాన్ వి. నమ్మాళ్వారు M. A గారు ఆంగ్లభాషలోనికి తర్జుమా చేసి చదివిరి.

ఈసంఘ మింకను అధికముగా సేవ గావించగలదని నమ్ముచున్నాము.

హెచ్చరిక

ఆశ్వీజమాసములో సర్వాంగ సుందరమగు శ్రీరామానుజ సంచిక నొక దానిని ప్రచురించ దలచుచున్నాము. దానికి ముఖ పత్రముపై చిత్రవర్ణములతో శ్రీరామానుజుల చిత్రమును, లోపలగ్లేజుకాగితములపై అనేక ఆచార్యప్రముఖుల అపూర్వచిత్రములును, శ్రీరామానుజులు సాయించిన గ్రంథములన్నింటి నుండియు సులభశైలిలో అనేకముఖ్య తమవ్యాసములున్ను, సమగ్ర విమర్శవలతో శ్రీరామానుజుల చరిత్రాంశములును ప్రకటింపబడును. దాని వెల ఒకరూపాయి అగును గాన వలయువారు ముందుగా వెంటనే ఒక రూపాయి మనియార్డరుద్వారా మాకార్యాల యమునకు పంపించినచో వారికి ఆ సంచికను సకాలములో అందజేయ గలుగుదుము.

విజ్ఞప్తి

మతాభిమానులగు భాగవతోత్తములారా !

ఇంతవరకు 5 మాసములనుండి యీ పత్రికను తమ కందజేయుచున్నాము ఇప్పటికి సుమారు 300 మంది మాత్రమే తమ చందాలను అందజేసిరి. మిగిలినవారు పత్రికలను స్వీకరించుచు తమ చందాల నింతవరకు పంపలేదు. ఇది ప్రారంభవత్సర మగుటచే ముందుగానే మతాభిమానులు తమచందాలను పంపుదురని ఆశించితిమి. భాద్రపదమాస పత్రికతో అర్ధసంవత్సరమగును. ఆమాసాంతమున కైనను చందాలు పంపనివారికి ఇకముందు పత్రికను పంపజాలము. కావున వెంటనే తమ చందాలను మనియార్డరు ద్వారా పంపి సభ్యత్వమును ఖాయపరచుకొని మా ఉద్యమమునకు తోడ్పడి మీ మతాభిమానమును ప్రకటించ ప్రార్థించుచున్నాము. వి. పి. లుగా పంపించు పద్ధతి మాకు లేదు,

హెచ్చరిక

పండితోత్తములారా!

23 సెప్టెంబరు 1949వ తేదీ నుండి విజయవాడలో జరుపబడు శ్రీరామానుజ క్రతువునకు ప్రత్యేకముగా శ్రీరామానుజ సంచిక నొకదానిని ప్రచురించ దలచు చున్నాము. అందు సాధ్యమైనంతవరకు పూర్వాచార్యులు యొక్కయు దరిమిలా ఆచార్యులైన ప్రసిద్ధులగు శ్రీ కుండలిస్వామివారు వాదావళి గ్రంథకర్తలగు శ్రీ ఆనందాళ్వార్ తత్వరత్నావళి గ్రథకర్తలగు శ్రీ శ్రీనివాసాచార్యులుగారు మొదలగు వారి యొక్కయు పతములను, శ్రీరామానుజులు సాయించిన సప్తగ్రంథములలోని సారతమమగు పెక్కు విషయములను, విమర్శనాత్మకమగు శ్రీరామానుజుల చారిత్రక విషయములను సుందరముగా ప్రచురించ దలంచుచున్నాము.

కావున అందరకును తెలియునట్టి సులభశైలిలో ఇందులకు తగిన వ్యాసముల నున్ను, లభించినంతవరకు పైవిధమగు ఫాటోలనున్ను త్వరలో అందజేయ గోరుచున్నాము. ఆవ్యాసములను పండితపరిషత్తులో పరిశీలించి యుక్తమగు వాటిని తద్రచయితలఫాటో బ్లాకులతో అచ్చు వేయించగలము.

ఇట్లు

సంపాదకుడు.

ఉపన్యాసకుడు
అ॥ చి॥ శ్రీమన్నారాయణాచార్యులుగారు, అర్తమూరు.
(వయా) ద్వారపూడి తూ॥ గో॥ జిల్లా.

సీతావతార వైభవము

"సుఖం మే భూయాత్ । దుఃఖం కించిదపి మాభూత్" నాకు సుఖము కలుగుగాక దుఃఖ మెంతమాత్రము కలుగకుండుగాక! యని యాశించుట జ్ఞానముగల సర్వజీవులయొక్క సహజ ధర్మము. స్వస్వరూపప్రాప్తివలన మాత్రమే ఇది సాధ్యము. ప్రకృతి వియుక్తుడైననేగాని స్వస్వరూపప్రాప్తి కవకాశము లేదు.

జీవుడు ప్రకృతి ఈశ్వరుడు అను నీమూడు తత్త్వములుకూడ యథార్థములు నిత్యములు. జీవుడు ఈశ్వరుని యంశస్వరూపుడు. తత్సమానజ్ఞానము శక్తి - ఆనందములుగలవాడు ప్రకృతి ఈశ్వరుని లీలాపరికరము - ఈశ్వరానుభవమునకు ప్రతిబంధకము.

సత్యజ్ఞానానందరూపుడగు జీవుడు సహజమును స్వాభావికమునగు ఈశ్వరకైంకర్య రహితుడై ప్రకృతిబద్ధుడగుట యెట్లు కలిగెను. ఇది యనాది యచింత్యమనకూడదు అప్రాకృత భగవత్తత్త్వమునుకూడ ఊహించుచున్నాము కదా! జ్ఞానహీనతయనియు యనరాదు. జీవుడు సహజముగ జ్ఞానస్వరూపుడు, తొలుదొల్తనే నిష్కారణముగ అజ్ఞానవశ్యుడగుట అసహజము. మరి భక్తిహీనతయే యిందులకు కారణము.

జీవుడు భక్తికలవాడై పురుషకార పురస్సరముగా భగవంతుని యాశ్రయించినచో ప్రకృతిబంధమునుండి విముక్తుడై బ్రహ్మానంద పదమగు పరమపదమును పొందగలడు. నిస్సంశయము.

పురుషకారభూతురాలైన శ్రీమహాలక్ష్మీదేవి సీతాదేవిగా యవతరించి ఈ విషయమునే తన యనుష్ఠానముద్వారా మనకు బోధించినది. సీతాదేవి=జీవుడు; పది యింద్రియములతో కూడిన మనస్సు=దశగ్రీవుడైన రావణుడు; దేహము=లంక; సంసారము=సముద్రము; హనుమంతుడు=పురుషకారభూతుడైన యాచార్యుడు; మాయలేడి=ప్రకృతి;

అన్నివిధముల ప్రేమాస్పదుడైన రాముని కైంకర్యమునుండి తొలగి సీతయొక్క మనస్సు ప్రకృతిస్వరూపిణియైన మాయలేడిపై బడెను. భాగవతదూషణ జేసెను. రాముని సన్నిధిని పోగొట్టుకొని సముద్రమునడుమున్న రావణుని కారాగృహమున బంధింపబడెను. వానినుండి ఆమెకెటుల ముక్తి కలిగెను? ఆమెయేమి యాచరించెను? యజ్ఞయాగాదులుగాని వ్రతములు - తపస్సులుగాని చేయలేదు. అష్టాంగయోగముగాని సమాధిని గాని పొందలేదు. కేవలము వివేక విమోకాదుల నభ్యసించలేదు. అకించనురాలై అనన్యగతి కలదై సర్వకాల సర్వావస్థలయందును శ్రీరాముని నే పరమప్రీతితో ధ్యానించుచుండెను. హనుమంతుని పురుషకారమును సంపాదించెను. ఎవరిని తాను నిందించలేదు. బాధించనులేదు. హనుమంతునికూడ అటులనే సర్వభూతములయందును యనుకూలముగ నుండగోరెను. తన్ను బాధించిన రాక్షసస్త్రీలవిషయమైకూడ ప్రాతికూల్యము ఎంత

మాత్రము లేకుండెను. శ్రీరాముడే స్వయముగ వచ్చి తనను తప్పక రక్షించునని మహావిశ్వాసముతో పదిమాసములు కఠినకారాగార కష్టముల ననుభవించెను. తననెట్టుగాన త్వరలో రక్షించమని రామునితో మనవిచేయుమని హనుమంతుని బ్రతిమాలుకొనెను, రాముని శరీరమగు తనను రాముడేవచ్చి తీసుకొనివెళ్ళవలెను. అచిత్తువలె ఆయనకు సంపూర్ణ పరతంత్రురాలైనదాను తదాజ్ఞ లేకుండగ హనుమంతుని భుజముపై రాజాలననెను. 'శీతోభవ' యని అగ్నిని చల్లార్చిన ఈమె 'నష్టోభవ' యని రావణుని నశింపచేయ సమర్థురాలె. అయినను అట్టిస్వస్వరూప విరుద్ధోపాయముల నేనిని నవలంభించలేదు. కేవలకృపణత్వముతో శ్రీరామునిరాకకై ఎదురు జూచుచుండెను.

ఇటులీమె భక్తియొక్క పరిపక్వదశయైన ప్రపత్తిమార్గ మవలంభించియుండెను. శ్రీరాముడు స్వయముగ హనుమంతుని నామెవద్దకు పంపి ధైర్యము కలుగజేసెను. చివరకు తానేవచ్చి రావణాది రాక్షసుల నశింపజేసి సీతను తనవద్దకు తీసుకొనిపోయెను. (ఇది సాలోకముక్తి) కారాగృహ వేషమును వదిలించి శ్రీరామానుభవమునకు యోగ్యమగు రూపురేఖావిలాసముల ప్రసాదించెను. (ఇది సారూప్యముక్తి) తన సమీపమునకు రప్పించుకొనెను. (ఇదిసామీప్యముక్తి) తనతో సమానముగ కూర్చుండబెట్టుకొని తనతో సమానమైనయానందానుభవము కలిగించెను,

(ఇది సాయుజ్యముక్తి) సీతాదేవి పురుషకారపు రస్సరమైన ప్రపత్తి మార్గమును మనకుజూపించి తానేపురుషకార భూతురాలుగ యాశ్రయించమనెను. సీతకంటెమించినపురుషకారభూతురాలు మరెవరును లేరు ఇది ముమ్మాటికి సత్యము ఈమె సన్నిధియున్నంత వరకు శ్రీరాముడెవరిని బాధించలేదు ఈమె సమీపమందు లేనపుడు మాత్రమే అందరినిసంహరించెను

పురుషకారమునకు ముఖ్యస్తంభములై సంబంధము కృప, పారతంత్ర్యము, అనన్యార్హత్వము, ఈమెయందుమాత్రమె పూర్తిగా గలవు. తన నాలుగుపర్యాయముల వియోగము చేతను ఈమె ఈవిషయమునురుజువుజేసెను

బాధపడు చేతనులందుగల పుత్రసంబంధము వలం జనకునింట జన్మించెను శ్రీరాముని వివాహమాడి ఆయనయందలిభర్తృత్వసంబంధము నెఱుపించెను రెండవవియోగ కాలమున రావణుని కారాగృహమందుండి చెరయందున్న దేవతాస్త్రీల విషయమై రాక్షస స్త్రీల విషయమై తన కృపను వెల్లడించెను మూడవ వియోగమున భర్త లోక నిందా పరిహారార్థమై వాల్మీకాశ్రమమునకు పోపగా ఆయన కపత్యలాభార్థమై పన్నెండు వత్సరములు కష్టముతో జీవముల ధరించియుండి తన పారతంత్ర్యమును ప్రదర్శించెను. నాలుగవ విశ్లేషమున సూర్యునికి నీడవలె రామునికి తాను అనన్యార్హురాలని శపథ మూలముగ భూవివరమును సంపాదించి తన యనన్యార్హత్వమును స్థిరపరచెను సంశ్లేష విశ్లేష దశలు రెండింటియందును ఈశ్వర చేతనుల తీర్చి దిద్ది రక్షించు లక్ష్మీదేవియే మనను రక్షించు పురుషకారభూతురాలు -





శ్రీ బ్రహ్మసూత్రమత జిజ్ఞాస.

ఉపన్యాసకులు:-కవిత్రయ మిత్ర, విమర్శకశిరోమణి, విద్యారత్న శ్రీ గో॥ రమాకాంతాచార్యులు టి. ఏ., బాపట్ల.

(వేద ప్రామాణ్యము)

దేవవాణీమయమగు వేదవాఙ్మయము భగవన్ముఖోద్గతమగుటచే, అపౌరుషేయమని, ఆస్తికులగు భారతీయులందఱిచేతను, విశ్వసింపఁబడుచున్నది. సృష్టిప్రారంభమున శ్రీమన్నారాయణుడు తన బొడ్డుఁదామరబుట్టిన చతుర్ముఖ బ్రహ్మకు ఈవేదవాఙ్మయము నొసగి తదర్థసారస్వము సంగ్రహముగ, సరహస్యముగ, నాయనకు ఉపదేశించెను. (మహాభారతశాంతిపర్వము 346—10, 349—30; 351-67) నారాయణునిచే ఉపదేశింపబడిన యీ ఉపదేశసారమునకే నారాయణీయధర్మ (మత) మనిపేరు

నారాయణీయ(భాగవత)వైభవము.

ఏకమేవ మహాన్ శబ్దః మైత్రేయ భగవానితి పరమబ్రహ్మభూతస్య వాసుదేవస్య నాన్యగః (విష్ణుపురాణము 6-5 79) అనుశ్రీపరాశరోక్తి ప్రమాణముచే భగవచ్ఛబ్దము నారాయణునియందే అన్వయించుటచేత, నారాయణీయ ధర్మ(మత)మన భాగవతధర్మ(మత)మే. ఈ భాగవతమతము ఆద్యము, సనాతనము, (శాంతి 349-34 55,58) చతుర్వేద సమ్మితము, కర్మజ్ఞానసముచ్చితము, (శాంతి340-111,112) ఇది వైష్ణవులందఱిచేతనే గాక, వైఖానసులచేతను, సన్యాసాశ్రమియులచేతను ఉపదేశపరంపరగా, (శాంతి346-9 10, 347—1, 349—2,11 మొ18 వరకు,30.39 మొ53 వరకు) ఎల్లప్పుడు అవలంబనీయముగా, చతుర్ముఖునుండి మనువుద్వారా, ఇక్ష్వాకుద్వారా కృతయుగమునుండి ప్రవర్తింపజేయఁబడినది. మనుస్మృతికిని, భగవద్గీతలకును ఈభాగవతమతమే మాతృక (శాంతి 347-11,349-36,53) దేవర్షియగు నారదుడు ఈ మతమునకుఁ బ్రవర్తకుడు. (శ్రీ భాగవతము 1—3— 8) ఇక్ష్వాకువంశ పురోహితుఁడగు వశిష్ఠుడును ఈ మతప్రవర్తకుడే (భగ4—1, పురుషోత్తమ సంహిత చూడుము)

ద్వాపరాంతమున భాగవతమతస్థితి

ద్వాపరాంతమునకుసరికి, వేదసారసర్వస్వమగు భగవత్ (భాగవత)మతము దుర్గములపాలై తద్వ్యతిరేకముగా నుదయించిన చార్వాక, సాంఖ్య,యోగ, న్యాయ, వైశేషిక పాశుపత క్షణిక శూన్య, మిథ్యావాద సంఘట్టనలో అడుగంటిపోయెను. ఈమతమునకు పాంచరాత్రమని (శాంతి 340-111,112) సాత్వతమని (శాంతి 343-49) పేరులు గలవు.

శ్రీకృష్ణ భగవదవతార వైభవము.

ద్వాపరాంతములో, వేదోక్తమగు భాగవతధర్మము నశింపఁగాని ఏఁలుగఁగా తన్మతావలంబకులగు సాధువులను దుష్టులబారినుండి సంరక్షించి స్వధర్మ ప్రతిపాదకమగు భాగవతమతమును పునః ప్రతిష్ఠితము చేయుటకుఁ గాను (భ.గీ.4-8) శ్రీమన్నారాయణుడు సాత్వతవంశమున శ్రీకృష్ణరూపమున నవతరించి కురుక్షేత్రసంగ్రామ ప్రారంభమున భాగవతోత్తముఁడగు నర్జునుని నిమిత్తీకరించి స్వగతమగు భాగవతమతమును గానము చేయగా అగీతము (భగవద్గీత) అను భాగవతశిఖామణియగు వ్యాసభగవానులు చతుర్వేదోపబృంహణముగా దానిని గ్రహించి మహాభారతములో ముఖ్యముగా నిబంధించెను.

వ్యాసపరాశరులు.

వేదసారసర్వస్వమగు భగవన్మతమును పునః ప్రతిష్ఠించుటకు అవతరించిన శ్రీకృష్ణభగవానునకు భాగవతోత్తములగు వ్యాసపరాశరులు రెండు భుజములవలె నుండ

రించిరి. భాగవతమత ప్రకాశములో అకే శ్రీపరాశరులు శ్రీవిష్ణుపురాణమును శ్రీవేదవ్యాసులు భాగవత పురాణమును సంగ్రహించిరి. భారతాంతర్గత నారాయణీయ ధర్మోపబృంహణమే భాగవతోత్తముఁడగు శుకబ్రహ్మర్షిచే పరీక్షిత్తునకు ఉపదేశింపఁబడిన శ్రీమద్భాగవత ప్రబంధము

బ్రహ్మసూత్రరచన

వేదమునందలి పూర్వభాగము కర్మప్రతిపాదకము ఉత్తరభాగము బ్రహ్మప్రతిపాదకము. ఈ ఉత్తరభాగమునకే ఉపనిషత్తులని వేదాంతములని పేరు. బ్రహ్మప్రతిపాదకమగు ఈ వేదాంతమునందలివాక్యములు సమన్వయించుటలో చార్వాకాది పూర్వోక్తావైదిక దర్శనములచే తత్త్వజిజ్ఞాసువుల మనస్సులలో నుదయించిన సంశయవిపర్యయముల దొలఁగించుటకుఁగాను శ్రీవేదవ్యాసులు భగవద్గీతలలో సంగ్రహింపఁబడిన భాగవతమతమును చక్కఁగా నాకలించి తదనుసారముగా ఉపనిషన్మతమును సూత్రీకరించెను. ఈ సూత్రజాలమునకే బ్రహ్మసూత్రములని పేరు ఈ రచనలో వ్యాసునకు మార్గదర్శకములు భగవద్గీతలు మనుస్మృతి. ఈ రెంటికిని మాతృక యగు శ్రీపాంచరాత్రమనఁబడెడి భగవచ్ఛాస్త్రమున్ను

బ్రహ్మసూత్రమతము విశిష్టాద్వైతమే

"సదేవసోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్ (ఛాం 6-2-2) అను ఛాందోగ్యశ్రుతి బ్రహ్మతత్త్వము ఒక్కటేయని చెప్పి, ఆతత్త్వము అద్వితీయము అని నిరూపించినది. అద్వితీయమనగా సజాతీయ విజాతీయ రహితమని యర్థము "యః పృథివ్యాంతిష్ఠన్ య ఆత్మని తిష్ఠన్ ఇత్యాద్యంతర్యామి బ్రాహ్మణము (బృహదారణ్యకము 5-5-7;28) చిదచిత్తులు రెండింటియందును వ్యాపించి ఆ రెండింటిని నియమించు సర్వేశ్వరుఁడు, అమృతస్వరూపుఁడని చెప్పుచున్నది. ఈ అమృతస్వరూపుఁడు సర్వేశ్వరుఁడగు నారాయణుడే యని శంకరీయభాష్యమునను కలదు. భగవద్గీత యీ యర్థమునే విశదీకరించుచున్నది. (భ:గీ 7-4,5' 18-61) సర్వేశ్వరునివలెనే జగత్తును సత్యమగు తత్త్వమని అది ధర్మమందు ప్రతిష్ఠింపఁబడి యున్నదని గీత స్పష్టీకరించినది. (భ;గీ; 16-8) జగత్తు చిదచిన్మిశ్రమనుట ప్రత్యక్షసిద్ధము. జగత్తును సత్యమగు తత్త్వమని భగవంతుఁడు నిర్ణయించుటచే నట్లే వ్యాసుఁడు సూత్రీకరించుటచే(బ్రసూ: 2-3-27) చిదచిత్తత్త్వములు రెండును సత్యమగు తత్త్వములే కదా! ఇందువలనను పూర్వోక్తమగు అంతర్యామి బ్రాహ్మణోక్తులవలనను తదుపబృంహణములగు గీతోక్తులవలనను అద్వైతమగు పరబ్రహ్మతత్త్వము చిదచిచ్ఛరీరకమని చిదచిద్విశిష్టమని విశిష్టాద్వైతమని సిద్ధాంతమగుచున్నది.

శ్రీశంకరాచార్యోదయము.

శ్రీశంకరాచార్యులు ఉదయించుటకు 1000 సంవత్సరములకు పైగా భరతవర్షమునిండ బౌద్ధమతము వ్యాపించియున్నది. శంకరునకు ముందు గౌడపాదుఁడను తీర్థకరుఁడు భగవన్ (భాగవత) మతవిరుద్ధముగా మాండూక్యోపనిషత్తునకు కారికలు రచించెను. ఈ కారికలలో ఈయనచే ద్విపదాంవరునకు నమస్కారమర్పింపఁబడియున్నది. ద్విపదాంవరుడన నారాయణుఁడని శ్రీశంకరాచార్యులు (పొరపాటుచేఁగాఁబోలు) అర్థము చేసికొని ఆ కారికలకు కూడా భాష్యము వ్రాసి తన్మతానుసారముగా వేదాంత ప్రస్థానత్రయమునకు (అనగా ఉపనిషత్తులకు) బ్రహ్మసూత్రములకు గీతలకు భాష్యములు రచించి భాగవతమతోపదిష్టమగు విశిష్టాద్వైత సిద్ధాంతమునకు వ్యతిరేకముగ నిర్విశేషాద్వైతమును స్థాపించెను అభినవవేదాంతగోష్ఠిలో దాసగుప్త మొదలగువిద్వాంసుల అభిప్రాయప్రకారము ద్విపదాంవరుడన గౌతమబుద్ధుఁడేయని నిశ్చయింపఁబడుటచే గౌడపాదుఁడు బౌద్ధుడనియే నిశ్చయింపదగినది శ్రీమన్నారాయణముఖోద్గతమై చతుర్ముఖునియొద్ద నుండి శుకబ్రహ్మర్షిపర్యంతము, ఆర్ష పరంపరగా వచ్చిన భాగవత మతములోని, విష్ణుపారమ్య, తధా రాధవాదులు మాత్రము శ్రీశంకరాచార్యులు అంగీకరించి అందలి చిదచిత్తత్త్వసమన్వయము, అవైదికమని ఆక్షేపించి, గౌడపాద కారికామత దృష్టిచే వేదాంత ప్రస్థానత్రయమునకు భాష్యమును రచించి, వేదమత విరుద్ధమును, బౌద్ధప్రాయమును నగు నిర్విశేషాద్వైతమతమును స్థాపించెను

అద్వైతము— సవిశేష నిర్విశేష భేదము.

జగత్తు సత్యమైన సవిశేష(విశిష్టా)ద్వైతము జగత్తు అసత్యమైన నిర్విశేషాద్వైతము. జగత్తు శూన్యమనిరి బౌద్ధులు. జగత్తు మిథ్యఅనెను శంకరాచార్యులు.—జగత్తు మిథ్యయని శంకరులనుటయే విశిష్టాద్వైతము. నిర్విశేషాద్వైతముగ మారుటకు గారణము.

శ్రీరామానుజ భాష్యకారులు—విశిష్టాద్వైతము.

శ్రీరామానుజ భాష్యకారులవతరించి భాగవత మతానుసారముగ వేదాంత ప్రస్థాన త్రయమునకు భాష్యములు రచించి, వేదానురోధమగు విశిష్టాద్వైత సిద్ధాంతమును ప్రతిష్ఠాపించెను. శ్రీరామానుజ భాష్యకారుల తరువాత ఉదయించిన శ్రీపూర్ణప్రజ్ఞ నింబార్క చైతన్య వల్లభాచార్యాది వేదాంత భాష్యకారులందరును, భాగవత మతపరతంత్రులు వారిసిద్ధాంతములు భాగవతమతప్రభేదములే. కావున వేదోపదిష్టమగు శ్రీరామానుజభాష్యకారుల విశిష్టాద్వైతసిద్ధాంతమును ముముక్షుచేతనులందరు అవలంబింతురుగాక.

వైష్ణవలక్షణము.

(శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శాంతమూరి వెంకటాచార్యులుగారు పాలకొల్లు)

వైష్ణవ లక్షణమన చూచువారికి ఇతడు వైష్ణవు డని తెలియ జేయు గుర్తులు.
ఇవి బాహ్య లక్షణములు, ఆంతర లక్షణములు అని రెండు విధములు ఆంతర లక్షణము లనగా మానసిక వృత్తులు, ఇవిప్రధాన మైనవే యైనను బాహ్య లక్షణములు లేకున్నచో రాజకీయ దుస్తులు లేని పోలీసుల వలె కష్టములకు లోను కావలసి వచ్చును అనగా యమ కింకరులు పెట్టెడు బాధలకు లోను గావలసి వచ్చును. శ్రీవిష్ణు పురాణము లోని ఈకథను చూడుడు.

ఒక నాడు యముడు తన కింకరులను చూచి మీరు వైష్ణవుల జోలికి పోబోకుడు. నేను ఇతరులకు ప్రభువును గాని శ్రీవైష్ణవులకు కాను. మీ వలన వారి మనములకు క్రియ జనించె నేని మధుసూదనుడు మనల శిక్షింపక విడువడు. కావున వారి ప్రక్కకు పోవలదని చెప్పగా విని ఆకింకరులు ప్రభూ! వారి లక్షణములెవ్వి? యని యముని నడిగిరి. అంత నాత డిట్లు చెప్పెను.

యేకంఠలగ్న తులసీ నళినాక్షమాలాః।
యే బాహుమూల పరి చిహ్నిత శంఖచక్రాః
యేవా లలాట ఫలకే లసదూర్ధ్వ పుండ్రాః
తే వైష్ణవాః భువన మాశు పవిత్రయంతి॥

ఎవరు తమ కంఠమునందు తులసి, తామర మాలలు ధరింతురో, ఎవరు తమ బాహువులయందు భగవంతుని అసాధారణ గుర్తులగు శంఖ చక్రములను ముద్రింపించుకొందురో, ఎవరు తమ నొసట దివ్యమైన ఊర్ధ్వపుండ్రమును, ధరింతురో, వారే వైష్ణవులు. వారు వెంటనే భూమిని పవిత్రవంతముగా చేయుదురు. కావున ఇట్టివారుండు తావులకు పోవుడు.

ఇట్లు యముడు తన దూతలను శాసించుటచే బాహ్య లక్షణములగు ఊర్ధ్వ పుండ్ర ధారణము చక్రాంకణము, వైష్ణవులకు ఉండి తీరవలెనని రూఢము.

ఊర్ధ్వ పుండ్ర వైభవము అతిప్రశస్తముగ నిట్లు చెప్పబడినది.

శ్లో॥ ఊర్ధ్వం నయతి యత్పుండ్రం ప్రాణినః
పాపకారిణః తస్యాఖ్యాహ్యూర్ధ్వ పుండ్రేతి
తస్మాత్తద్ధారయే ద్ద్విజః॥

తా- పాపాత్ము లగు ప్రాణులను ఊర్ధ్వముగా అర్చిరాది మార్గమున తీసు కొని పోవును. గాన ఊర్ధ్వ పుండ్రమని పిలువబడు చున్నది. గాన ఊర్ధ్వలోక మగు శ్రీవైకుంఠమును పొందగోరు వారందరును దీన్ని ధరించ వలెను. భస్మమును ధరించు శైవ, శాక్తేయ, స్మార్తాదులు విశేషముగా గౌరవించు స్కాంధ పురాణములో

శ్లో. ఊర్ధ్వపుండ్ర ధరో మర్త్యో మ్రియతే యది
కుత్రచిత్ । శ్వపాకోపి విమానస్థో మమ
లోకే మహీయతే॥

యజ్ఞో దానం తపోహోమః స్వాధ్యాయో
పితృతర్పణం। వ్యర్థం భవతి తత్సర్వం
ఊర్ధ్వ పుండ్ర వినాకృతం॥

తా-ఊర్ధ్వ పుండ్రమును ధరించువాడు కుక్క మాంసమును తినెడు కులమందు పుట్టినవాడైనను దివ్య విమానము నెక్కి నాలోకమును జేరి సుఖించును. దానిని ధరించక చేయునట్టి యజ్ఞము,

దానము, తపస్సు, హోమము, స్వాధ్యాయము పితృతర్పణము, మొదలగు నవన్నియు వ్యర్థములు. వివాహాది శుభ కర్మలయందు స్మార్తులు కూడ తిర్యక్పుండ్రమును ధరించక ఊర్ధ్వ పుండ్రమునే ధరించుటం జేసి దాని వైభవము నూహించు కొనుడు.

యముడు తనకింకరులకు జెప్పిన వైష్ణవలక్షణములలో రెండవదిచక్రాంకణము. దీని మహిమను ఆవశ్యకతను గూర్చి అనేక ప్రమాణములు గలవు కాని ఒక చిన్న లౌకిక ఉదాహరణను జూపుచున్నాను, విమర్శింపుడు.

గడ్డితినెడు ఒక ఎద్దునకు చక్రాంకణమైన చో బండికిగాని, గానుగునకు గాని కట్టక కొట్టక గౌరవించుచున్నారు. చక్రాంకణములేని ఎడ్లకు బాధలు తప్పవు. అట్లే చక్రాంకణముగల మానవులకు యమలోకమునందలి బాధలుండవు.

స్కాందపురాణములోని మార్గశిర మాహాత్మ్యములో---

శ్లో. దక్షిణే చ భుజే విప్రో బిభృయాద్వై సుదర్శనం। సవ్యేచ శంఖం బిభృయా దితి వేద విదోవిదుః॥

శంఖచక్రాంకితం దృష్ట్వా యే నిందంతి నరాధమాః। అవలోక్యముఖం తేషాం ఆదిత్యమవలోకయేత్। శ్రీకృష్ణనామ చోచ్చార్య శుద్ధో భవతి నాన్యథా॥

తా- బ్రాహ్మణుడు కుడిభుజమునందు చక్రమును ఎడమభుజమునందు శంఖమును ధరించవలెనని వేదార్థము నెరిగిన వారికి తెలియును చక్రాంకితుని నిందించువారు నరాధములు. వారి ముఖమును చూచినచో వెంటనే సూర్యుని జూచి శ్రీకృష్ణుని పేరును ఉచ్చరించవలెను. అంతియు గాని వేరొక విధముగా శుద్ధుడు కాడు అని యిట్లు చెప్పబడియున్నది. ఇది చక్రాంకణమును నిరసించు వారికి పూజ్యగ్రంథమే గదా!

ఇక ఋషులకంటెను మాకు ఆప్తతములగు ఆళ్వార్లు కూడ తమరు చక్రాంకితులైనట్లు సాయించిరి.

పెరియాళ్వార్లు- "తిరుచ్చక్కరత్తిన్ కోయిల్ పొరియాలే యొత్తుండు నిన్రుకుడి కుడి యాళ్ శెయ్ గిన్రోం"

"ఎన్నైయుం ఎన్నుడమైయుం ఉన్ శక్కర ప్పొరియొత్తుక్కొండు నిన్రురుళే పురిందిరుందేన్"

తా- నేను సంతానముగా చక్రాంకణమును పొంది నీ దాస్యమును చేయుచున్నాను.

చక్రాంకణమును పొంది నీ కటాక్షమునకై ఎదురు చూచుచుంటిని. అనిసాయించిరి.

దీనికివ్యాఖ్యానములో పెరియవాచ్చాంబిళ్ళైగారు

"ఇవన్ తిరువిలచ్చినై ధరిత్తపిన్బిరే జన్మాంతరత్తిల్ పోగాదే, మోక్షాం తరత్తిల్ పోగాదే సుస్థిర నాగప్పెత్తదు"

అనగా- ఈ చేతనుడు చక్రాంకణమును ధరించిన తరువాతనేగదా జన్మాంతరముల మోక్షాంతరముల జెందక పరమ పదమును లభించి స్థైర్యమును చెందినది?

కావున వైష్ణవుడు తప్పక ఊర్ధ్వపుండ్ర చక్రాంకణాదులను కలిగి యుండవలెను.

ఇట్టు బాహ్యచిహ్నాలెన్ని యున్నను భగవద్విషయమున నుండవలసిన యధ్యవసాయాదులు లేకున్న లాభములేదు. పోలీసు తన రాజకీయ దుస్తుల ధరించినను రాజువిషయములోను అతని బంధువుల విషయములోను ప్రేమ, విధేయత మొదలైనవి లేక రాజసంబంధులను, ఆ రాజును సామాన్యులతో సమానముగా భావించిన యెడల

రాజదండనకు పాత్రుడగును. అట్లే వైష్ణవుడు చక్రాంకణాది చిహ్నాంకితుడైనను భగవద్భాగవతాదుల యందుండవలసిన అధ్యవసాయాదులను కలిగి యుండక భగవద్భాగవతాపచారములను గావించుచుండిన లాభము లేదు.

వైష్ణవుడైనవాడు దేహబంధువులను ఇతర దేవతలను రక్షకులనిభావించక శ్రియఃపతినే రక్షకుడని భావించవలెను.

శాస్త్రములయందు ఉపాయములుగా జెప్పబడిన ఇతరోపాయముల యందు ఉపాయత్వ బుద్ధిని సవాసనగా విడిచి సర్వేశ్వరునే ఉపాయముగా నమ్మియుండవలెను.

సంసారమును విడువ వలెనను కోరికయును, పరమ పదమును పొందవలెననుత్వరయు మిక్కుటముగా నుండవలెను.

ఈలోకములో నున్నంతకాలము మన సేవల నంగీకరించుటకు ప్రేమతో సర్వేశ్వరుడు వేంచేసియున్న దివ్యాలయముల యందు భక్తితో గుణానుభవకైంకర్యములచే ప్రొద్దు పుచ్చుకొనవలెను

నిత్య సంసారియైన తనను నిత్యసూరులనుభవించు పురుషార్థమునకు తగిన వానినిగా చేసిన వారగు ఆచార్యుల విషయములో మిక్కిలి ప్రేమ యుండవలెను, తమ ఆచార్యుల పట్ల ప్రేమలేక భగవంతుని ఎంతగా ప్రేమించినను శ్రియఃపతి వానికి మోక్షమును ప్రసాదించడు, తన ఆచార్యులయందు ప్రేమయేయున్నచో మోక్షము కరతలామలకము.

మరచియైనను మరొక మంత్రముల దెసజన రాదు. పరిహరించదగినవాటిని పరిగ్రహించదగిన వాటిని విశదముగ దెలియపరచు 'తిరుమంత్రము' నందును దానికి వ్యాఖ్యానమైన ద్వయ మంత్రమునందును నిష్ఠకలిగి యుండవలెను.

అట్టి నిష్ఠగల శాంతియుతులగు భాగవతోత్తములతో సహవాసము చేయవలెను.

శాంతి యనగా- తత్త్వత్రయ యదార్థజ్ఞానమును, ప్రతిబంధకములయెడ విరక్తియు కలిగియుండియు అవి తనకు గలవని గర్వించకుండుట.

ఈ విషయము ఈ క్రింది శ్లోకములో సంగ్రహింపబడినది

శ్లో, అపగతమదమానై రంతిమోపాయవిద్భిః।
అధిగతపరమార్థై రర్థకామానపేక్షైః।
నిఖిలజనసుహృద్భి ర్నిర్జితక్రోధలోభైః।
వరవరమునిభృత్యై రస్తుమే నిత్యయోగః॥

ఇట్టి బాహ్య ఆభ్యంతరలక్షణములు కలవాడే వైష్ణవుడు.





అవ. ఢమాసములో ఒంగోలులో జరిగిన సభాసందర్భమున తిరువీధిఉత్సవములో పాల్గొనిన



నారీ విభాగము

స్త్రీ ధర్మములు.

(హారీతస్మృతి, వాశిష్ఠ సంహిత, అళగియమణవాళజీయర్ ఆహ్నికముల ననుసరించి)

ప్రపన్నులగు స్త్రీలు ప్రాతఃకాలమున సూర్యోదయమునకు మూడుఘడియలు ముందు 'హరి హరి' యనుచు మేల్కాంచి కాలుసేతులు కడుగుకొని పుక్కిలించి ఆచమనముచేసి ఒంటరిగా సుచియైనచోటున కూర్చొని గురుపరంపరను, ద్వయమంత్రమును, అనుసంధించి పిమ్మట చేతులు జోడించి మనస్సును ఇష్టదైవమునందుంచి ఈక్రిందిశ్లోకములను చదువుకొనవలెను. (హారీతస్మృతి)

శ్లో॥ కూర్మాదీన్ దివ్యలోకాన్ తదను మణిమయం మంటపం తత్ర శేషం।
తస్మిన్ ధర్మాధి పీఠం తదుపరికమలం చామరగ్రాహిణీశ్చ।
విష్ణుం దేవీం విభూషాయుధగణ మురగం పాదుకే వైనతేయం।
సేనేశం ద్వారపాలాన్ కుముదముఖగణాన్ విష్ణుభక్తాన్ ప్రపద్యే॥౧॥

శ్లో॥ సవ్యంపాదం ప్రసార్య శ్రితదురితహరం దక్షిణం కుంచయిత్వా।
జానున్యాదాయ సవ్యేతర మితరభుజం నాగభోగే నిధాయ।
పశ్చాత్ బాహుద్వయేన ప్రతిభటశమనే ధారయన్ శంఖచక్రే।
దేవీభూషాదిజుష్టో జనయతు జగతాం శర్మ వైకుంఠనాథః॥౨

ఇవిగాక తీరికను సామర్థ్యమును అనుసరించి హర్యష్టకము, సత్సంగాత్తనెడు శ్లోకద్వయము, శ్రీకృష్ణాష్టకము, లక్ష్మీస్తోత్రము మొదలైన వాటిని యనుసంధించవలెను.

అటుతరువాత పుణ్యస్త్రీలైనచో మొదట భర్తకుసాష్టాంగముగాను, పిమ్మట స్వాచార్యాది శ్రియఃపతివరకు స్మరణపూర్వకముగను నమస్కరించవలెను పూర్వసువాసినులైనచో భర్తమొదలు శ్రియఃపతివరకు స్మరణపూర్వకముగా నమస్కరించవలెను.

పిమ్మట కాలకృత్యములను దీర్చుకొని దంతధావనము గావించవలెను. ఇందులకుమామిడి పొన్న, మారేడు, ఉత్తరేణి, వేప, గానుగ మొదలగు వగరు, చిరుచేదుగల పుల్లలను ఉపయోగించవలెను. తూర్పు లేక ఉత్తరముఖముగా దంతధావనము చేయవలెనని శాస్త్రము చెప్పుచున్నది.

ఇటికపొడి, మట్టి, పెంకు, బొగ్గు, బూడిద, మొదలగువాటితో దంతధావనమాచరించిన దారిద్ర్యమే సిద్ధించును. దంతధావనమైన పిమ్మట పుణ్యస్త్రీలైనచో వెంటనే బొట్టు పెట్టుకొనవలెను.

పిమ్మట పాత్రశుద్ధిచేసికొని గృహమునందంతటను 'శ్రీమతే రామానుజాయ నమః' అనుచు గోమయ తీర్థమునుజల్లి తుడిచి వంటపాత్రలను కడిగి శుద్ధిచేసుకొని వాటిని ఉండవలసిన చోట క్రమముగా నుంచుకొనవలెను.

తదనంతరము నదికిగాని చెరువునకుగాని స్నానమునకు వెళ్ళవలెను. లేక యింటిలో నూతివద్దనే యథావిధిగా స్నానము చేయవలెను.

స్నానములో గమనించవలసిన ముఖ్యవిషయములు.

భర్తలుగలస్త్రీల విషయము:—

వాశిష్ట సంహితా:—హరిద్రాలేపనం కృత్వా కంఠస్నానం సమాచరేత్
శిరసి ప్రోక్షణం కుర్యాత్ హరిద్రాజల మాత్మనః॥
శిరస్స్నానం న కుర్వీత ప్రత్యహం స్త్రీ సుపావనీ।
యదిమోహేన కుర్వీత సా పతిఘ్నీ న సంశయః॥
శిరస్స్నానం తు విధవా కంఠస్నానం సువాసినీ।
నైమిత్తికే శిరస్స్నానం కుర్వీత ప్రత్యహం సతీ॥

వితంతువులవిషయము:—

విధవా యది లోభేన కంఠస్నానం సమాచరేత్।
పతితా చ పతిఘ్నీ చ భవత్యేవ న సంశయః॥

అనగా—

భర్తలుగల స్త్రీలు పసుపుపూసుకొని కంఠస్నానము చేయవలెను. శిఖను విప్పుకొని పసుపు నీటిని శిరస్సునజల్లుకొని జుట్టుదులిపిముడివేసుకొనవలెను. భర్తగల స్త్రీ ప్రతినిత్యము శిరస్స్నానము చేయరాదు. అజ్ఞానముచే చేసినయెడల భర్తను హత్య చేసినంతటి పాపము ఘటించును. ఉపవాస దివసములు, తిరునక్షత్రాది పుణ్యదివసములు, పితృతిథులు, మైల పడుట మొదలగు సమయములు, సంక్రమణములు, గ్రహణములు మొదలగునవి లటస్థించినప్పుడు మాత్రము శిరస్స్నానము తప్పక చేయవలె

ఇక భర్తలు లేనివారు నిత్యము తప్పక శిరస్స్నానమును చేసియే తీరవలెను. అనారోగ్యాది నిమిత్తములు లేనప్పుడు తప్ప ఇతరసమయములలో కంఠస్నాన మాచరించినచో పతితులగుదురు

తమ భర్తలను చంపిన పాపము కూడ తొలగించును. సువాసినీ స్త్రీలు ప్రతి శుక్రవారము తల యంటుకొనుట శుభప్రదము, ఆరోగ్యదాయకము, లక్ష్మీప్రదమున్ను అగును.

ఇట్లు స్నానమాచరించి రెండు సార్లు ఆచమనముచేసి స్తోత్ర పాఠములను చదువుకొనుచు ఆరిన మాయని వస్త్రములను ధరించి తిరిగి రెండు ఆచమనములుచేసి గురుపరంపరానుసంధానము తో అర్ధచంద్రాకృతిగా తిరుమణియు దానికి మధ్య ఊర్ధ్వముగా శ్రీచూర్ణ రేఖయు ధరించి ఒక ఆచమనముచేసి పెరుమాళ్ళకును పెద్దలకును దాసోహమును సమర్పించవలెను. ఈసమయమున పెరు మాళ్ళయొక్కయు, ఆచార్యులయొక్కయు, తిరువడిగళ్ళను అద్దిన వస్త్రములను కళ్ళకు అద్దుకొని శిరస్సునను౦చుకొని తనియలను అనుసంధించుకొనవలెను. స్వాచార్య శ్రీపాదతీర్థమును పుచ్చుకొన వలెను.

పిమ్మట ద్వయ మంత్రమును తద్వివరణరూపమగు తిరుప్పావై దివ్యప్రబంధమును అను సంధించుకొనుచు వంటకు, తిరువారాధనకు, త్రాగుటకు వేరు వేరుగా తీర్థమును తెచ్చి యుంచుకొని కాకులు మొదలైనవి స్పృశించకుండా మూతలు వైచి కూరలు బియ్యమును పురుగులు మొదలై నవి లేకుండా బాగుగా పరిశీలించి కడిగి వంటను ప్రారంభించ వలెను.

వంట యైన పిమ్మట తిరువారాధన పరికరములను సమగ్రముగా సమర్చి తిరువారాధనయైన పిమ్మట పెరుమాళ్ళతీర్థమును శ్రీపాదతీర్థమును తీసుకొని పుత్ర మిత్రాదులతో భర్తనుప్రేమతో భుజింపజేసి పిమ్మట భర్త ఉచ్ఛిష్టాన్నమును భుజించవలెను.

అనంతరము గృహశుద్ధి యైన పిమ్మట తలను దువ్వుకొని కాటుక చందనము మొదలైన వాటితో శరీరము నలంకరించుకొని తాంబూలమును స్వీకరించవలెను.

మధ్యాహ్నము యథావకాశము పెద్దలవలన కాలక్షేపమును వినుటగాని తాను స్వయ ముగా సద్గ్రంథకాలక్షేపము చేసుకొనుచు ఇతరులకు వినుపించుచుగాని కొంతసేపు కాలక్షేపము చేయవలెను.

సూర్యాస్తమయమున తిరిగి యింటిలో నంతటను దీపములు వెలిగించి మడితో పెరుమాళ్ళ సన్నిధిలో తిరువిళక్కును (దీపమును) సమర్పించవలెను. పిమ్మట లక్ష్మీస్తోత్రము, శ్రీగుణరత్న కోశము, క్షమాషోడశి మొ॥ స్తోత్రములను అనుసంధించి యథావిధిగా వంటచేసి మధ్యాహ్నమందు వలె భోజనమును ముగించుకొని గృహశుద్ధియైనపిమ్మట భర్తకు శయ్యనేర్పరచి ఆతనికి పాదములు ఒత్తి ఆయన నిద్రించిన పిమ్మట భగవద్ధ్యానముగావించి తాను నిద్రించవలెను.

"ఆచరంతి స్త్రియో హ్యేవం పూజ్యంతే దివి దైవతైః" అన్నట్లు యిట్లాచరించిన స్త్రీలు ఊర్ధ్వలోకములయందు దేవతలచే గౌరవింపబడి ఐహికాముష్మిక సుఖముల నందుదురు.

(ఇకముందు ఆయాపాత్రలను శుద్ధిచేయు రీతియును, భక్ష్యాభక్ష్యపదార్థ నిర్వచనమును, రజస్వలాసినుల ధర్మములును, ఏకాదశీ వ్రత విధానము మొదలగునవి వ్రాయబడును.

వాల్మీకి

(శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు, కోరుకొండ.)

శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తకులగు పూర్వాచార్యులు వాల్మీకి రామాయణమునపరిమిత ఆదరముతో ప్రమాణముగ స్వీకరింతురు. ఇందులకేదియో ముఖ్యమైన కారణముండవలెను. దాని నిపుడొకింత విమర్శింతము.

ఏమత ప్రవర్తకుడైనను ఒక గ్రంథమును తన సిద్ధాంతమునకుప్రమాణముగా పరిగ్రహించుట ఆ గ్రంథమాసిద్ధాంతమునే ప్రధానముగా బోధించు చున్నదనెడు విశ్వాసమేగదా! శ్రీవిశిష్టాద్వైతము పరమవైదికమగుటచేతను శ్రీమద్రామాయణము సాక్షాత్తుగా వేదావతారమే యగుటచేతను ఆరెండింటికిని ప్రతిపాద్య ప్రతిపాదకభావము అమరియున్నది. ఇంతమాత్రమే గాక శ్రీమద్రామాయణ కర్తయగు వాల్మీకి మహర్షి పంచసంస్కార సంపన్నుండగు శ్రీవైష్ణవ శిఖామణి యగుట ఇందులకు ప్రబలకారణము. ఈవాల్మీకి గురుపరంపరయు శిష్యపరంపరయు నారసి చూచిన యీ వాల్మీకి వైష్ణవత్వము వెల్లడికాక మానదు. చూడుడు. ఈతని యాచార్యుడు నారదమహర్షి. 'తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ఉపదేక్ష్యంతి' యనునట్లు వాల్మీకి నారదమహర్షిని 'తపస్స్వాధ్యాయ నిరతం' లో చెప్పబడినట్లు ప్రశ్నించగా ఆయన ఇతనికి శ్రీరామాయణము నుపదేశించెను గాన యిరువురకు గురుశిష్యభావము ఘటించినది. అట్టివాల్మీకి గురువగు నారదుడు వైష్ణవాగ్రేసరుడగుట సార్వజనీనము. అందులకు 'బలిర్విభీషణో భీష్మః ప్రహ్లాదో నారదో ధ్రువః షడేతే వైష్ణవాః ప్రోక్తాః స్మరణం పాపనాశనం' అను శ్లోకమే ప్రమాణము. ఆచార్యుని వలన గ్రహించిన దానినే తానాచరించును. దానినే తనశిష్యబృందములో ప్రచారముగావించును. కాలాంతరులకొరకు దానినే గ్రంథస్థపరచును.

ఇక నీతని శిష్యకోటిని చూతము. వాల్మీకి ప్రియశిష్యుడు భారద్వాజుడు. ఇతడే శ్రీవిశిష్టాద్వైత సమయాచారమునునిర్దుష్టముగాను విస్పష్టముగాను సాటుచున్న భారద్వాజసంహితను రచించినవాడు. ఈసంహిత నారసినచో నాతనివైష్ణవత్వము తెల్లమగును. ధార్మికుడగు గురువు తనసంప్రదాయమునే తనశిష్యునకు బోధించును గాని అంతకుభిన్నమార్గము నుపదేశించడుగదా!

ఈకారణముచే వాల్మీకిమహర్షి శ్రీవైష్ణవోత్తముడే. శ్రీమద్రామాయణముశ్రీవైష్ణవ సిద్ధాంతప్రవర్తకమేయని తేలినది.

ఇదియునుగాక వాల్మీకి మహర్షిమూలమంత్రమగు తిరువష్టాక్షరీ మహామంత్రము యొక్క అర్థమును సతత మనుసంధించు ప్రపన్నశిఖామణి (మంత్రమునకంటె అర్థానుసంధానమునకేగదా అవృత్తి విధించబడినది.) అదెట్లనిన?

వాల్మీకి కవిత్వము స్వప్రయత్న సిద్ధముగాక సరస్వతీ వల్లభుడగు బ్రహ్మ మూలకమైనది మచ్ఛందాదేవ తే బ్రహ్మన్ ప్రవృత్తేయం సరస్వతీ' అనెనుగదా బ్రహ్మవాల్మీకితో అట్టివిలక్షణకవి యగు వాల్మీకి తన కావ్యమును ప్రాకృతకవులవలె పాదపూరకములైన తు, హి, చ, స్మ, వైలతో వెలసింపును. అటులైనచో దండకారణ్యమున తిరుగాడు రామలక్ష్మణ సీతాదేవుల వర్ణింపనారంభించి 'అగ్రతః ప్రయయౌ రామః సీతామధ్యే సుమధ్యమా। పృష్ఠతస్తుధనుష్పాణిః లక్ష్మణోఽను జగామహ॥' అను శ్లోకమును చివర 'హ' కారణముతో నేల పూరించెను. ఇచ్చట విచారమా? ఆశ్చర్యమా? విచారమున కేమి హేతువ? కాగల కథను వినెను గదా! ఇక ఆశ్చర్యమున కేమి హేతువ? పురుషు లిరువురొక స్త్రీతోనడవుల నడయాడుతరి ఆమెను మధ్యయందుంచుకొని సంచరించుట సహజమే కదా? పోనిందు ఈ హకారము పాదపూరణమా? కాదు! అనుటకు కారణము పైన చెప్పబడెనుగదా, ఇక దీనికేమినిమిత్తమన్నచో వారాక్రమములో నడచుచుండుట తన చిత్తసీమను హత్తిన తోడనే ప్రణవార్థమునుపతతమను సంధించుట కలవడిన ప్రపన్న శిఖామణి గాన తన భావనాప్రకర్ష వలన పరిణవమే అట్లు కాళ్ళుపెట్టుకొని నడచిపోవు చున్నదా! యని ఆతనికి తోచెను. ఇదియేగదా ప్రణవార్థము. అందుండు 'అ' కారమునకు ముందునడచు శ్రీరామచంద్రుడును, మధ్యనున్న 'ఉ' కారమునకు మన తల్లియగు మధ్యనున్న సీతాదేవియు, చివరనున్న కరతలామలకీకృతపరిణవార్థుడగు (ధనుష్పాణిః-అనునపుడు-'ప్రణవోధనుః' గనుక యీ యర్థముధ్వనించును) "మ" కారమునకు చేతనశ్రేష్ఠుడగు లక్ష్మణస్వామియు అర్థములగుటచే నాతని కట్లుతోచి ఆశ్చర్యము జనించినది. ఇట్టి భావనాపరికర్షకమూలము నిరంతరార్థాను సంధానము. దానికి మూలము సదాచార్యసదుపదేశము. దానికి నిదానము పంచసంస్కారసంపత్తి. కావున వాల్మీకిమహర్షి పరమవైష్ణవుడగు నారదమహర్షివలన పంచసంస్కారములను బడసి మంత్రార్థముల లభించెననుటనిర్వివాదము అట్టి మహర్షిపరిణీతమగుటచేతను, తిరుమంత్రార్థపరికాశకమగుటచేతను మనపూర్వాచార్యులు వారి దివ్యప్రబంధముల అంతగా నామోదించి శిరసావహించిరి.



గుహ పెరుమాళ్

(శ్రీ. తి. స. నందూరి ఆనందమ్మగారు   ఏలూరు)

రాత్రి 8 గంటలైనది. నేను మోతేవారింట్లో కాలక్షేపం చెప్పివచ్చి సాపాటు చేసి-ఎంబెరుమా నారే, అంటూ మా సావిట్లో పడకకుర్చీలో చతికిలపడేసరికల్లా-శ్రీరామచంద్రా-అంటూ మోతేవారి నౌకరు రామదాసు నా ఎదుట నేలమీద చతికిలబడ్డాడు అక్కణ్ణించి మొదలు పెట్టాడు 'అమ్మగారూ? నేనొకటి అడగనా? మీకు కోపం రాదుగదా' అంటూను ఒకే! ఒకటికాదు పది అడుగుఅన్నాను. అంతట

రామ- అమ్మగారూ! గుహుడసలెవడండీ?

నేను- అడవిలోనుండే ఒక బోయవాళ్ళకురాజు. అదో తక్కువ జాతిలే.

రామ- (నేలగుద్ది) అదిగో! అందుకే అడుగుతున్నాను

నేను- అడుగు ఏమడుగ దలచుకొన్నావో!

రామ- మీరు అమ్మగారికి పురాణం చెప్పేటప్పుడు మాట్లాడితే గుహపెరుమాళ్ళు గుహపెరు మాళ్ళు అన్నారేం మరి?

నేను- అంటే ఏం? ఆయన్ని అల్లాగే అనాలి. అది పెద్దల సాంప్రదాయం.

రామ- ఇదేంసాంప్రదాయం అమ్మా. అల్లాంటితక్కువజాతివాణ్ణిపెరుమాళ్ళంటారా! పెద్దలెల్లా ఒప్పుకున్నారమ్మా?

నేను- అయితే పెరుమాళ్ళంటే ఏమిటనుకున్నావు?

రామ- అమ్మా! ఇన్నాళ్ళనుంచీ అమ్మగారికి నౌకరీచేస్తూ మీలాంటి పెద్దలసేవచేస్తూ ఆమాత్రం ఎరుగనా? గుళ్ళో ఆవంకా యీవంకా పెట్టి అసమానం పొంగలీ పులిహోర ఆరగించే దేవుడే కాడమ్మా పెరుమాళ్ళంటే

నేను- ఔను. అందరూ అనుకొనేద అంతేగాని అందులో ఒక రహస్యముంది. అది అందరికి తెలియదు. పెద్దలవల్ల దాన్ని వినాలి.

రామ- అः అల్లాగా అమ్మా! నాకుచెప్పొచ్చునా అమ్మా!

నేను- రామదాసు నీకేంరా! జీయంగారివద్ద చక్రాంకణం అయ్యావు, సంసారంలో తామరాకు మీదనీళ్ళల్లా ఉంటావు, శ్రీమన్నారాయణుడే దిక్కని నమ్మిఉన్నావు. పరమపదం తప్పకుండావస్తుందని నమ్మి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నావు, దివ్యదేశాలంటే పరిగెడతావు, దేవుడిసేవతోటి భజనతోటి పొద్దుపుచ్చుతావు, నీ ఆచార్యులంటే ఇంకేముంది ఆయనే నాకు దేవుడంటావు, ఎప్పుడు చూచినా శ్రీవైష్ణవ సహవాసమే చేస్తావు, రోజూ మానకుండా బొట్టు పెట్టుకొని మంత్రం మానకుండా చదువుకుంటావు, శ్రీవైష్ణవులు కనిపిస్తే సాష్టాంగ పడతావు, వారు చెప్పినపని నెత్తిమీద పెట్టుకొని శ్రద్ధాభక్తులతో చేస్తావు, పెద్దలు ఏంచెప్పినా శ్రద్ధగావిని గ్రహిస్తావు, నీకు చెప్పడానికేం మరైతే శ్రద్ధగావిను.

రామ- (దగ్గరగా జరుగుచు) చిత్తం అమ్మా-చిత్తం. సెలవియ్యండమ్మా!

నేను- పెరుమాళ్ అనేది అరవభాషలో మాట. మామూలుగా నువ్వు చెప్పినట్లే అందరూ గుళ్ళో దేవుణ్ణి పెరుమాళ్ళని వాడతారు కాని దాన్ని బాగా తరిస్తే వేరే అర్థంవస్తుంది. ఇది పెరుం - ఆళ్ అని రెండుమాటలు. పెరుందైవం, పెరుంబారం, పెరుంకడల్ పెరుంపోర్ అన్నప్పుడల్లా పెరుంఅంటే 'పెద్ద' అన్నమాట. ఆళ్ అంటే 'పురుషుడు' పెరుమాళ్ళంటే ఏమన్నమాటో నీకు తెలిసిందా?

రామ- అంతబాగాచెప్పితే తెలియకేం అమ్మా. పెరుమాళ్ అంటే గొప్పమనిషి అన్నమాట. అంతేనా అమ్మా!

నేను- భేష్- రామదాసు! బాగా గ్రహించావు. చూడు ధనస్సు అంటారు ఎరుగుదువా?

రామ- అయ్యో అమ్మగారూ! ఆండాళ్ళమ్మగారు నోమునోచారని మాస స్వాములు అమ్మయార్లు కోడి కుయ్యకుండానే 'హరిహరి' అంటూలేచి కాలవలో మునిగి ఊర్ధ్వ పుండ్రాలు దిద్ది ఊరు ఎగిరిపోయేటట్లు సేవాకాలం సాయింది చక్కెరపొంగలి, పులిహోర, దధ్యోదనం చేసి అరగింపుచేసి ఇంతకర్పూరంముద్దా వెలిగించి ఏదో ఆండాళ్ళమ్మ పాటలంట అందరు కలిసి పాడి తీర్థంయిచ్చి ప్రసాదం అందరికిపెడతారు కాదమ్మా! ఆనెల్లాళ్ళూ మధ్యాహ్నం అయ్యోవారు ఏదో పుస్తకం చదివి చెపుతూంటే వింటేనే పుణ్యం అంటూ పిన్నాపెద్దా ఊరంతా వచ్చి ఎంతశ్రద్ధగా వింటారమ్మా అది వింటేనేగాని ఆవ్రతం పూర్తికాదంట శబాస్! అందేంటమ్మా! అదంతా మన కృష్ణుడుకథే బలేకథలే. అమ్మా! ఆకథంతా ఆ ఆండాళ్ళమ్మే రాసిందటే? భలే ఆనందంగా ఉంటుందిలే, నాకు తెలియకేంఅమ్మా

మా అమ్మగారింట్లోను, గుళ్ళోను, ఆనెల్లాళ్ళూ పొద్దెక్కకుండా మరి బువ్వభ్రమలేకుండా ప్రసాదం మెక్కుతూంటాను. భలే నోములెండి. నోములన్నీ దానికిందబలాదూరు కాదూ!

నేను- అదిగో ఆ ఆండాళ్ళు తండ్రిగారిపేరు పెరియాళ్వార్. ఆపేరెందుకు పెట్టేరు అనుకున్నావు. పెరియ అంటే 'పెద్ద' అన్నమాట. ఆళ్వార్లందర్లోకి ఈయన పెద్ద అన్నమాట ఎందుకుపెద్ద అనుకున్నావు. దానికి ఆశాస్త్రంలో యిలా వ్రాశారు.

మంగళాశాసనత్తిన్ మత్తుళ్ళ వాళ్వార్ గళ్···విల్లిబుత్తూర్ పట్టర్‌పిరాన్ పెత్తాన్ పెరియాళ్వారెన్నుం పెయర్:—

అంటే భగవంతునికి దృష్టి దోషం వగైరా తగలకుండా గొప్పరవాలని కోరుతూ ప్రేమతో రక్షపెట్టడంలో ఇంతగొప్పవారు మరొక ఆళ్వారులేరు కనుక వీరికీపేరు వచ్చింది

రామ- అమ్మా! యిందాకా పెరుమాళ్ళన్నప్పుడు పెద్ద అనడానికి యింకో మాటేదో చెప్పేరే అదీ యిదీ ఒకటేనా?

నేను- అవును ఇందాకా 'పెరుం' అనిచెప్పేను. ఇప్పుడు పెరియ అన్నాను. పెరుం అన్నా పెరియ అన్నా ఒకటే అర్థం.

రామ- చిత్తం చెప్పండమ్మా. సరేగాని నేను అడిగిందొకటి మీరు చెప్పేది ఒకటిలాగ ఉందే మిటమ్మా. అసలువిషయం ఎగిరిపోయిందే.

నేను- ఇంతవరకు ఏంచెప్పేను భగవంతుకి రక్షపెట్టడంలో ఎవరికి ఎక్కువ శ్రద్ధాభక్తి ఉంటుందో వారే గొప్పవారన్నమాట. పెరుమాళ్లంటే గొప్పమనిషి అని తేలింది. అందుకేగా పెరియాళ్వార్లని వారికి పేరొచ్చింది.

రామ- అయితే గుహుడి కెందుకొచ్చిందమ్మా ఆ పేరు.

నేను- సీతారామలక్ష్మణులు అడవిలోనికి వెళ్ళేటప్పుడు గంగఒడ్డున గుహుడు కలిశాడు. ఆయన వీర్ని చాలా ఆదరించాడు. రాత్రి అయింది. లక్ష్మణస్వామి నీళ్ళూ గట్రా తెచ్చివారికిచ్చి ఆకు అలంచేర్చి పక్క వేశాడు. పాపం అందుమీదే రాముడు సీత పడుకొని అలసి ఉన్నారేమో, నిద్రపోయారు. లక్ష్మణస్వామి "అహంసర్వంకరిష్యామి జాగ్రత స్వపతశ్చతే" అన్నయ్యా నువ్వు నిద్రపోయినా మేలుకున్నా అన్నిపనులు నీకు చేస్తూ ఉంటాను నన్ను కూడా తీసుకొనివెళ్ళవా అని అడిగి వచ్చాడు. కనుక ఏ పులీ బుట్రా వస్తుందో అని మేలుకొని ధనస్సుపట్టుకొని ఆయన్ని కాపాడుతూ మేలుకొని కూర్చున్నాడు. అందుకే పెద్దలు ఆయన్ని ఒక పెరుమాళ్ళన్నారు. (ఇళైప్పెరుమాళ్) ఇది చూశాడు గుహుడు ఓహో! కొంపమునిగేలాఉంది.

ఈ తమ్ముడు అసలికే పెడితే దిక్కేమిటి? చేతిలో ధనస్సు సిద్ధంగానే ఉంది. జ్ఞాతి ఉంటే నిప్పెంకుకు? అని భయపడి ఆయన దగ్గరకు చేరి నాయనా! నువ్వు పడుకో నేనున్నానుగా నీవు సుకుమారివి. మేలుకోలేవు నాకే పుట్టగా ఏపులిందో తెలుసు నేను నాధనస్సు బాణాలతో తెల్లవార్లు సీతారాముల్ని కాపాడుతానని అన్నాడు. ఆయనేంచేస్తాడో రాముణ్ణి అని యీయనకు భయం. ఈయనేంచేస్తాడో అని ఆయనకు భయం. ఈయనకు ఆయన పనేమిరా ఆయనకు యీయన పనేమిరా. చెప్పి తెల్లవార్లు ముందు లక్ష్మణుడు ఆయన అడుగులో అడుగుపెట్టుకుంటూ యీయన అల్లాకొరివిల్లాగ మేలుకొని తిరుగుతూనే ఉన్నారు, ఇల్లా రాముణ్ణి కాపాడాడు గనుకనే యీయన్ని కూడా పెరుమాళ్ళన్నారు అంటే గొప్పమనిషి అన్నమాట. ఇంతకంటె గొప్పమనిషి ఎవరున్నారు? అందుకే పేరువచ్చింది తెలిసిందా! ఏమంటావు.

(లెంపలు వాయించుకొని) ఆహా!ఆహా! ఎంతగొప్పవాడమ్మా. ఎంతపాపంచేశాను. ఏమో అనుకున్నా! ఏజాతిలో పుట్టితేనేం ఆభక్తి ఆశ్రద్ధా ఉండాలిగాని అమ్మా! యీగౌరవం యీమతంలోనే గాని మరెక్కడ లేదమ్మా. ఏహాలావొచ్చినా మాలాంటార్ని చూస్తే ఛో! ఛో! అని తరిమి కొడతారు గాని ఒక్క ముక్కైనా విన నివ్వరు గదమ్మా! ఇంత తీర్థమైనా యివ్వరు కదమ్మా! ఇంత మెతుకు ప్రసాదంకూడా రాల్చరు గదమ్మా! ఏం మతాలమ్మా ఒంటిపిల్లి రాకాసిమతాలు, స్వయంపాకంమతాలు. ఇంకమేం తరించడ ఎల్లా తల్లీ? మా కర్మం యింతేనా? ఆబాబు, మాతండ్రి, ఆ ఎంబేరయ్య పెట్టేడమ్మా దీక్షం. ఆబాబుని చల్లనిచేత తల్చుకొని దణ్ణం పెట్టాలి. ఆమంత్రం చెప్పేయ్ మంత్రాన్ని అన్నాడా బాబు. అర్థాలు నూరిపోశెయ్ అన్నాడు. జాతేంటి వర్ణమేంటి ఒళ్ళెరుగని భక్తి ఉంటే నెత్తిమీద పెట్టుకొని పూజించాలన్నాడంతే. వైష్ణవులంతా ఒకటే మతం అనిభాగానామీద దెబ్బ కొట్టేశాడు ఆబాబు ఎంతగమాస్యం చెప్పాడమ్మా మీకు పదివేల మొక్కులు. చాలా శ్రమపెట్టేను. పోయివస్తాను. దండాలమ్మా దండాలు.





జ్యేష్ఠమాసములో చీరాలలో జరిగిన శ్రీయతిరాజ సేవామహిళా సమావేశమున పాల్గొనిన విదుషీమణులును, తదీయారాధన కైంకర్య పరులున్ను



ప్రశ్నోత్తరములు

తిరువారాధన

38. ప్ర. ఎట్టివాడు సదాచార్యుడు.

ఉ. ఉత్తమజ్ఞాన సంపన్నుడై, సత్సంప్రదాయ నిష్ఠుడై, సదాచార సంపన్నుడై, తానవలంబించిన ఉపాయమునందు దృఢతరాధ్యవసాయము గలిగి, ఫలమును గూర్చి త్వరకలవాడై, పరమసాత్త్వికుడై తనయాచార్యాభిమానమునందే ఎక్కుడు నిష్ఠగలవాడై పరుల యభివృద్ధిని కాంక్షించుచు ఇతరుల దుఃఖములను జూచి సహించలేనివాడై, భగవంతుడిచ్చిన దానితో తృప్తినొందుచు, ఎల్లప్పుడును భగవద్గుణానుభవకైంకర్యపరుడై యున్నవాడు సదాచార్యుడు.

39. ప్ర. ఎట్టివాడు సచ్ఛిష్యుడు?

ఉ. ఇతర ఫలముల నన్నిటిని విడిచి, ఆచార్యునివలన తత్త్వజ్ఞానము లభించుటకు సాధనమగు గురుశుశ్రూషచేయుచు, ఆచార్యుని సేవ లభించుటకు విలంబమైనచో దుఃఖించుచు, ఆచార్యుని చూచినచో ఆకలి గొన్నవాడన్నమును చూచినట్లు సంతోషించుచు, అసూయపడక, మంత్రము, ఆమంత్రదేవత, దానివలనకలుగు ఫలము, మొదలగునవి యన్నియు తనగురువే యని నమ్మియున్నవాడే సచ్ఛిష్యుడు.

40. ప్ర. సదాచార్యులు ఎన్ని విధములుగా నుందురు?

ఉ. వీరు ఉత్తారకులనియు, ఉపకారకులనియు రెండు విధములుగానుందురు. ఉత్తారకులనగా తిరుమంత్ర - ద్వయమంత్ర - చరమ మంత్రముల నుపదేశించినవారు. అనగా ఆత్మోజ్జీవన సాధనమగు యీమంత్రములను ఉపదేశించినవారుమాత్రమే ఇతరమంత్రములను ఉపదేశించువారు సంసారవర్ధకులే యగుదురు గాన వారు ఉత్తారకులుకారు.
ఉపకారకులనగా- ఆమంత్రార్థములను ఆధ్యాత్మిక ప్రబంధములను అనగా- అష్టాదశ రహస్యములను, ఉభయవేదాంతములను ఉపదేశించినవారు.

41. ప్ర. శిష్యునకు మంత్ర మంత్రార్థముల నుపదేశించు ఆచార్యులు ఒక్కరే గాక వేరు వేరుగా నుండుట తటస్థించినచో వారిద్దరియందును సమాన గౌరవముతో ప్రవర్తించ వలెనా? లేక తారతమ్యము కలదా?

ఉ. వారిద్దరును భగవంతుని రెండుపాదముల వంటివారు గాన వారిద్దరి యడలను సమానభక్తి గౌరవములతోనే ప్రవర్తించవలెను. అట్లు చేయక పక్షపాతముగా ప్రవర్తించినచో శ్రియఃపతి పాదారవిందములలో ఒకదానినాదరించి రెండవదానిని నిరసించి నట్లుండును.

42. ప్ర. వారిద్దరిని శిష్యుడాదరించు విధానమెద్ది?

ఉ. ప్రతి నిత్యము వారి తనయులను అనుసంధించుట, వారి తిరునక్షత్రములను (పుట్టినరోజులను) వారి తిరువధ్యయన దినములను (పరమపదించిన రోజులను) ఆదరముతో పాలించుట, వారి శ్రీపాద తీర్థమును స్వీకరించుట, మొదలగునవి చేయవలెను.

43. ప్ర. ఆయాచార్యులిద్దరిలోను జ్ఞానానుష్ఠానములలో తారతమ్యమున్నచో వారిని శిష్యుడెట్లు భావించవలెను.

ఉ. వీ రిరువురిలోను ఎవరు జ్ఞానానుష్ఠానములచే నధికులో వారిని పడవకు చుక్కాణి దారునివలె ఉత్తారకులనియు, రెండవవారినిదృఢమైన పడవనువలె ఉపకారకులనియు భావించవలెను, నదిని దాటుటకుచుక్కాణిదారును, పడవయును రెండునుఆవశ్యకములే గదా!

44. ప్ర. ఆచార్యుని కంటె శిష్యుడే జ్ఞానానుష్ఠానములలో నధికుడైనచో ఎట్లు భావించవలెను?

ఉ. అట్టివాడు సచ్ఛిష్యుడనబడును. అతడే తన ఆచార్యునకు ఉత్తారకుడుగా భావింపబడును అట్టి శిష్యునివలన ఆయాచార్యుడు ఉజ్జీవించును.

45. ప్ర శిష్యుని వలన ఆచార్యుడు ఉజ్జీవించు ననుట సమంజసమా? ప్రమాణ సిద్ధమా?

ఉ. ఒక భగవద్భక్తుని అనుగ్రహ పాత్రమైన పశువు, పక్షి మొదలగునవియే తరించునని ప్రమాణములున్నవి. అట్టితరి ఇట్టి సచ్ఛిష్యునకు నా ఆచార్యులు తరించవలెనని, సంకల్పమును చో

ఏలతరించడు. తనకంత శత్రువైనను భాగవతాపచారమునుండి తరించి ఉజ్జీవించ వలెననెడు ప్రహ్లాదుని సంకల్పముచే హిరణ్యకశ్యపుడు భగవంతునిచే నిర్దోషిగా పరిగణింపబడినట్లు పురాణ రత్నమగు శ్రీ విష్ణు పురాణములో గాంచ నగును అంతజ్ఞానానుష్ఠానపూర్ణులగు శ్రీరామానుజులు కూడా తమకత్యంత ప్రియశిష్యులును జ్ఞానానుష్ఠాన సంపన్నులలో నగ్రేసరులునునగు కూరత్తాళ్వారుల సంబంధముచే తమకుతప్పక పరమపదము లభించుననువిశ్వాస ముతో ఎగిరి ఆడినట్లు వారి చరిత్రలో కలదు.

46. ప్ర వంశపరంపరగానొక ఆచార్య కుటుంబమునకు సంబంధించిన శిష్యుడు మరియొక ఆచార్యుల నాశ్రయించి తనకు పంచసంస్కారములు సాయించమనిగాని, ఇదివరకే తన వంశఆచార్యుల వలన వాటిని పొందియుండి మరియొక ఆచార్యులను మంత్రార్థాది స్వరూప గ్రంథములను ఉపదేశించమని ప్రార్థించినను. ఈ ఆచార్యు లేమిచేయవలెను. అతని నిరసించవలెనా? పరిగ్రహించవలెనా?

ఉ. ఈ ఆచార్యులట్టి శిష్యుని 'నీవెవరి సంబంధుడవు, అనగా నీయాచార్యవంశమెద్ది?' యని ప్రశ్నించి వారు జ్ఞానానుష్ఠాన సంపన్నులని తెలిసినచో 'నీయాచార్యతిరువడిగళ్లే నీకు ఉపాయోపేయములుగాన వారినే ఆశ్రయించి పంచసంస్కారములను పొంది రహస్యార్థములను తెలుసుకొని తరించమని ఆదేశించవలెను.

47. ప్ర. ఆవంశీయ ఆచార్యులు దురాచారసంపన్నులై రహస్యగ్రంథములను ఉపదేశించుట కసమర్థులగుచో శిష్యునిగతియేమి?

ఉ. పైనచెప్పిన విధముగా ఈశిష్యుడు సదాచారసంపన్నుడై తన యాచార్యులుజ్జీవించవలెనని యభిమానించు చున్నచో ఆయన తనసంబంధముచే తప్పక ఉజ్జీవించును. వారికట్టి యోగ్యత లేకున్నను తన అధ్యవసాయబలముచే మట్టి ద్రోణాచార్యుల వలన ఏకలవ్యుడుజ్జీవించినట్లు తాను జీవించుటలోనూ సంశయము లేదు. దీనికి దృఢతరఅధ్యవసాయము అవసరము.
ఒకవేళ అట్టి ఆవంశీయ ఆచార్యులకు పంచసంస్కారాదులు ప్రసాదించిన ఆచార్యులు, జ్ఞానానుష్ఠానపూర్తి కలవారైనచో గూడ ఒకమడిలో పుష్కలముగ నీరున్నచో నీరులేని ప్రక్కమడికూడ దానిసంబంధమువలన చలవగొని పండినట్లుగా యీశిష్యుడున్ను యిట్టి ఆచార్యు నాశ్రయించినను పరమాచార్య సంబంధము వలన తరించును.

48 ప్ర. ఆపరమాచార్యులును ఇట్టి వారే యైనచో కర్తవ్యమేమి?

ఉ. అట్టితరి, యీనూతన సదాచార్యులు, అట్టివంశీయ ఆచార్యులనే ఆశ్రయించమని నిర్బంధించ రాదు. అట్లు నిర్బంధించినచో అట్టి దృఢతర అధ్యవసాయబలములేని యాశిష్యుడు నశించును గాన ముళ్ళతోనిండిన అడవిదారిని ఒక అమాయకునికిచూపిన పాపము వీరికిఘటించును.

49 ప్ర. ఇకవీరేమి చేయవలెను.

ఉ. శ్రీరామానుజుల పాదారవింద స్థానీయులగు సదాచార్యులనాశ్రయించమని ఉపదేశించవలెను.

50 ప్ర. అప్పుడాశిష్యుడు అట్టివారు నాకుమీరే మీకంటె నాకు దిక్కులేదు. అని దీనముగా ప్రార్థించి తిరువడిగళ్ళ నాశ్రయించినచో చేయవలసినదేమి?

ఉ. అట్టి సందర్భములో తనకుగల స్వాచార్యపారతంత్ర్యమును ప్రదర్శించి 'నీవును నేనును మా యాచార్యుల శ్రీపాదసంబంధులమే, రమ్ము' అని చేరదీసి అతడిదివరలో పంచసంస్కార సంపన్నుడు కానిచో తన యాచార్యులను ధ్యానించి అతనికి తానే పంచసంస్కారములను ప్రసాదించి స్వరూపగ్రంథములను ఉపదేశించవలెను

51 ప్ర. తనయాచార్యులు జ్ఞానానుష్ఠాన సంపన్నులైనను వారుదూరస్థులగుటచేగాని మరివేరుకారణ ములచేగాని శిష్యునకు వారివలన రహస్యగ్రంథకాలక్షేపములభించనిచో మరియొక సదాచార్యులవలన ఆగ్రంథకాలక్షేపమును బడయువచ్చునా?


ఉ. అట్టిసందర్భములో తనయాచార్యుల అనుమతినిబడసి వారి ఆదేశానుసారముగా వారు నియమించిన ఆచార్యుల నాశ్రయించి ఆగ్రంథకాలక్షేపమును బడయువచ్చును.

52 ప్ర. తనఆచార్యులవద్ద గ్రంథకాలక్షేపముసాగకపోవుటచే సన్నిహితులగు మరియొక ఆచార్యులను అబద్ధమాడి ఆశ్రయించి పంచసంస్కారములనుగాని గ్రంథకాలక్షేపమునుగాని లభించినచో యీవిషయము నెరింగిన మొదటియాచార్యులీతని పట్లను యీ యాచార్యులపట్లను ఎట్లు ప్రవర్తించవలెను.

ఉ. ఆయన మిక్కిలి సంతోషించి ఒక నదిలో మునిగి కొట్టుకొనిపోవు వానిని ఒక్కడే చేయూత నొసగి బయటకు తీయుటకంటె ఇద్దరు తమచేతుల నందిచ్చి పైకితీసినచో తీయువారికిని తీయ బడినవానికిని సుకరమగునట్లు తలంచి ఆదరించవలెను.



అన్నిరకములైన శ్రీవైష్ణవ సాంప్రదాయ గ్రంథములు మావద్ద దొరకును.



జవాబు కోరువారు రిప్లయి కార్డు వ్రాయవలెను.

1.	తిరువారాధన క్రమము (లఘు విధానము)	0-6-0	21.	హరిపాద వైభవము	0-4-0
2.	డిటో (లఘుతర విధానము)	0-2-0	22.	స్తోత్ర పాఠములు	0-4-0
3.	ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0	23.	ద్రావిడ ప్రబంధ నిత్యానుసంధానము	2-8-0
4.	గురు పరంపరాది	0-2-0	24.	శ్రీ రామానుజ శతము	0-8-0
5.	భజయతి రాజ స్తోత్రము (తాత్పర్యముతో)	0-4-0	25.	ముముక్షుప్పడి (వ్యాఖ్యానముతో)	3-8-0
6.	భక్తి పదవి	0-4-0	26.	శ్రీ వచన భూషణము ,,	3-0-0
7.	ద్వయ మంత్రార్థము	0-4-0	27.	తత్త్వత్రయము ,,	2-0-0
8	శ్రీ రామానుజ చరిత్ర	0-2-0	28.	భగవద్గీత (తాత్పర్యముతో)	1-0-0
9.	శ్రీ లక్ష్మీ స్తోత్రము	0-2-0	29.	మురళీధర విలాసము	0-12-0
10.	శ్రీ విశిష్టాద్వైత మత వైభవము	0-8-0	30.	విద్యా విలాసము	1-0-0
11.	శ్రీ విష్ణు పారమ్య వైభవము	0-8-6	31.	శ్రీ రామానుజ గ్రంథమాల	7-0-0
12.	శ్రీ రామానుజ సహస్రనామము	0-8-0	32.	వరవరముని గ్రంథమాల	7-0-0
13.	ఇయల్పా	1-4-0	33.	శ్రీపరమపురుషసంహితా	2-0-0
14.	ముదలాయిరం	1-4-0	34.	సీతారామప్రభావం	1-0-0
15.	పరమార్థదీపిక	0-4-0	35.	వరవరమునిద్యాసియం	0-8-0
16.	యతీంద్రప్రవణప్రభావం	2-0-0	36.	భాగవత[illegible]	0-4-0
17.	అచ్యుతానంతగోవిందశతకములు	0-8-0	37.	లక్ష్మీస్తవము	1-0-0
18.	స్తుతిమాలికాయాంప్రథమసర్గః	0-8-0	38.	గోపికావిలాసం	1-4-0
19.	శ్రీకపింజలసంహితా	2-0-0	39.	[illegible]	1-0-0
20.	శ్రీపురుషోత్తమసంహితా	1-8-0	30,	పెరియాళ్వార్ తిరుమొళి	2-6-0

(పోష్టు ఖర్చులు వేరు

 దొరుకు స్థలము,

ఆ. చి. శ్రీ మన్నారాయణాచార్య

కార్యదర్శి;—శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

అర్తమూరు. (వయా) ద్వారపూడి

తూ॥గో॥జిల్లా

వేదాంత పత్రిక.

ప్రతి మాసమునందును శ్రీ ఉభయవేదాంత ప్రవర్తక సంఘ పండిత పరిషత్సభా వేళలయందు వివిధ సిద్ధాంతములవారలు ఉపన్యసించుచుందురు. అందు పండితులచేతను విద్యార్థులచేతను సంస్కృతాంధ్రభాషలలో వేదాంత సాంప్రదాయవిషయములు ఉపన్యసించబడుచుండును.

మరియు వివిధ సమస్యలను గురించి పండితులచే చర్చించబడి నిర్ణయములు చేయబడుచుండును.

ఈ ఉపన్యాససంగ్రహములును, ఇందలి చర్చలయొక్క నిర్ణయములును జిజ్ఞాసువుల ప్రశ్నలు తదుత్తరములును, సంఘసంచార కార్యక్రమమును ఇందు ప్రచురించబడుచుండును.

చందాలు.

సాధారణ చందా సం॥రం॥ 1కి రూ 5—0—0

సహాయ చందా " 10—0—0

విరాళములు.

పోషకులు " 25—0—0


రాజపోషకులు " 58—0—0

మహారాజపోషకులు " 116—0—0

అ. చి. శ్రీమన్నారాయణాచార్యు. కార్యదర్శి అర్తమూరు.

(వయా) ద్వారపూడి తూర్పుగోదావరిజిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు, అ. చి. శ్రీమన్నారాయణాచార్యులు,
ముద్రణ శ్రీమాన్ ప్రెస్‌లో, అర్తమూరు, (వయా) ద్వారపూడి, తూర్పుగోదావరి జిల్లా.



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ ద్విపదమాన పండిత పరిషత్తు సభ

ఆహ్వానపత్రిక.

మచిలీ పట్టణం శ్రీరంగనాయకుల సన్నిధిలో

స్వస్తిశ్రీ విరోధి నామ సంవత్సర భాద్రపద బహుళ విదియ శుక్రవారము ది (9–9–1949 తేది) లగాయతు వరుసగా మూడు దినములు మచిలీపట్టణం (బందరు) శ్రీరంగనాయకులస్వామివారి సన్నిధిలో శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ ద్విపదమాన పండిత పరిషత్తు సభలు. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కొమాండూరి ఇళైవిల్లి శ్రీనివాసరామానుజాచార్యస్వామివారి అధ్యక్షత క్రింద జరుపబడును.

ప్రతిదినము ఉదయమున గం॥ 7–30 లగాయతు గం॥ 10–30 వరకున్ను సాయంకాలమున గం॥ 4–0 లగాయతు గం॥ 7–0 వరకున్ను పెక్కురు పండితోత్తములచే అనేక వేదాంతోపన్యాసము లివ్వబడును.

ప్రతిదినము మధ్యాహ్నమున గం॥ 2–0 లగాయతు గం॥ 4–0 వరకున్ను స్త్రీలకు ప్రత్యేకము విదుషీమణులచే వేదాంతోపన్యాసములివ్వబడును.

ప్రతిదినము ఉదయమున పండితుల విడిదియగు శ్రీకన్యకాపరమేశ్వరీసత్రములో గం॥ 5–30 మొదలు తిరువారాధన తీర్థప్రసాదగోష్ఠియున్ను గం॥ 6–30 మొదలు 7–30 వరకు భాగవత బృంద తిరువీధ్యుత్సవమున్ను జరుగును.

కాన తామెల్లరు ఈ కార్యక్రమమున పాల్గొని ఆనందించ గోరుచున్నాము. ప్రతిదినము మధ్యాహ్నము ఉభయవేదాంతపరీక్షలు జరుపబడి అందు తీర్ణులైన వారలకు శ్రీపెరుందేవి స్మారక బహుమతు లివ్వబడును. పరీక్షార్థులు వెంటనే దరఖాస్తు లను పంపుకొనవలసినది.

ఈ సభలో ఉపన్యసించు పండితుల తిరునామములు.



౧ న్యాయవేదాంత వాచస్పతి శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. రామానుజాచార్యస్వామిగారు, నరసాపురం.

౨ ఉపన్యాసభూషణ సుబోధక సుధీమణి శ్రీ ఉ. వే. శ్రీమాన్ కో. కం. రంగాచార్యులుగారు వరంగల్లు.

3 శ్రీ ఉ. వే. శ్రీమాన్ తిరుమల వరదాచార్యులుగారు, చిట్టిగూడూరు. సంస్కృత-నేషనల్ కాలేజీల ప్రిన్సిపాలు.

౪ ,, ,, గుదిమెళ్ళ వరదాచార్యులుగారు, చినశ్రీరంగపురం

౫ ,, ,, బెల్లపుకొండ రాఘవాచార్యులుగారు, గుంటూరు.

౬ ,, ,, శృంగారం అప్పలాచార్యులుగారు, అల్లూరు:

౭ ,, ,, దాసశేషుగారు, అంగలకుదురు.

౮ ,, ,, శ్రీపరాశర సుదర్శనభట్టరు అయ్యావార్లంగారు, శ్రీరంగం-కోరుకొండ

౯ ,, ,, వేదాల తిరువెంగళాచార్యులుగారు, ముక్తిపల్లి అగ్రహారం.

౧౦ ,, ,, మొలుగు రామానుజాచార్యులుగారు, ముగ్గుళ్ళ.

౧౧ కవిరత్న శ్రీ ఉ. వే. శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు ముక్తిపల్లి.

౧౨ విమర్శకశిరోమణి, అష్టావధాని, విద్యారత్న గో. రమాకాంతాచార్యులుగారు B. A. బాపట్ల

౧3 శ్రీ ఉ వే. శ్రీమాన్ కో. యి. వెంకటాచార్యులుగారు, కాళ్ళకూరు.

౧౪ ,, ,, తె. కం. గోపాలాచార్యులుగారు, కోరుకొండ.

౧౫ ,, ,, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులుగారు, అర్తమూరు.

౧౬ ,, ,, మహాభాష్యం న. చ. వరదాచార్యులుగారు, చీరాల.

౧౭ ,, ,, తిరుమల పురిఘళ్ళ ధర్మాచార్యులుగారు, ఏడిద.

౧౮ ,, ,, నడాదూరి గోపాలకృష్ణమాచార్యులుగారు, మంగళంపాడు.

౧౯ ,, ,, గుదిమెళ్ళ నరసింహాచార్యులుగారు, గెద్దనాపల్లి.

౨౦ ,, ,, కడి రామానుజాచార్యులుగారు, శ్రీరామతీర్థం.

౨౧ ,, ,, శ్రీవచనభూషణం నరసింహాచార్యులుగారు, మచిలీపట్టణం,

౨౨ ,, ,, గొడవర్తి జగన్నాథాచార్యులుగారు, మచిలీపట్టణం.

౨౩ ,, ,, తట్టా వేణుగోపాలాచార్యులుగారు, బందరు.

౨౪ ,, ,, కాండ్యూరి శ్రీనివాసరామానుజాచార్యులుగారు, మచిలీపట్టణం.

౨౫ ,, ,, తట్టా ధర్మాచార్యులుగారు, బందరు

౨౬ ,, ,, కాండ్యూరి తాతాచార్యులుగారు, మచిలీపట్టణం.

౨౭ ,, ,, సాహిత్యశిరోమణి పంచాంగం నరసింహాచార్యులుగారు, బందరు.

౨౮ ,, ,, పంచాంగం రామానుజాచార్యులుగారు, మచిలీపట్టణం.

౨౯ ,, ,, గుడిమెళ్ళ రామానుజాచార్యులుగారు, బందరు.

౩౦ ,, ,, కాండ్యూరి విష్ణుచిత్తాచార్యులుగారు, మచిలీపట్టణం.

౩౧ ,, ,, అయినంపూడి తిరుమల తాతాచార్యులుగారు, బందరు.

౩౨ ,, ,, వేదాల రంగాచార్యులుగారు, అల్లూరు.

౩౩ ,, ,, సాహిత్యవిద్యాప్రవీణ వ్యాకరణవిద్యాప్రవీణ తట్టా నరసింహాచార్యులుగారు, చిట్టిగూడూరు

౩౪ ,, ,, వేదాల వరదాచార్యులుగారు, మచిలీపట్టణం.

౩౫ ,, ,, న. చ. సం. తి. జగన్నాథాచార్యులుగారు, విజయవాడ.

౩౬ ,, ,, లంక వేంకట నరసయ్యసూరిగారు, కంభంమెట్టు.

౩౭ ,, ,, మరింగంటి శ్రీనివాసాచార్యులుగారు, బందరు.

౩౮ ,, ,, బి. య. సంపత్కుమారాచార్యులుగారు, బందరు.

౩౯ ,, ,, ఎస్. తిరువేంగళాచార్యులుగారు, మచిలీపట్టణం.

౪౦ ,, ,, మరింగంటి శేషాచార్యులుగారు, ,,

౪౧ ,, ,, మరింగంటి పార్థసారథి ఆచార్యులుగారు, ,,

౪౨ ,, ,, గోవర్ధనం నరసింహాచార్యులుగారు, గూడూరు-నైజా



ఇట్లు

ఆహ్వాన సంఘాధ్యక్షులు.

కంతేటి ఆంజనేయులు,

ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షులు.

తటవర్తి నాగపోతరావు,

కొప్పర్తి పుల్లయ్య,

కూనపరెడ్డి రాఘవయ్యనాయుడు,

టి. వి. సుబ్బయ్య, (ఉమాగోల్డుకవరింగువర్క్సు ప్రొప్రైటరు)

ఎస్. టి. జి. వరదాచార్యులు,

ఉదయగిరి గోపాలకృష్ణయ్య

ఆహ్వాన సంఘ కార్యదర్శులు.

కంతేటి తాతయ్యగారి కుమారుడు రామయ్య

మోటమర్రి దయానిధి,

ఆహ్వాన సంఘ కోశాధికారి.

మరింగంటి శేషాచార్యులు,

ఆహ్వాన సంఘ కార్యనిర్వాహక వర్గము.

ఆకులమన్నాటి చిలకమర్రి గోపాలాచార్యులు,

మరింగంటి పార్థసారథి ఆచార్యులు,

గాడవర్తి జగన్నాథస్వామి,

తట్టా వేణుగోపాలాచార్యులు,

తట్టా ధర్మాచార్యులు,

కంతేటి శేషావతారం,

కంతేటి బాపనయ్య,

కంతేటి వెంకటరంగనాయకులు,

మద్దుల వీరరాఘవస్వామి,

గుడవర్తి పురుషోత్తం

ఉదయగిరి శ్రీమన్నారాయణమూర్తి.

పువ్వాడరామస్వామి,

వెల్లాల శ్రీనివాసరావు,

అయినంపూడి తాతాచార్యులు

గజ్జల గంగరాజు

గజ్జల సీతారామస్వామి

మోటమర్రి వెంకటకృష్ణారావు

బలభద్రి వెంకటసుబ్బారావు

మోటమర్రి సుబ్బారావు

కోట వరదం

గోరెడ్ల కృష్ణమూర్తి

గజ్జల వెంకట పద్మనాభం

దోరెడ్ల సత్యనారాయణ

దోరెడ్ల రామారావు

వేదాల లక్ష్మీ నరశింహం.

శ్రీవచనభూషణం నరశింహాచార్యులు


సముద్రాల రామానుజాచార్యులు

నల్లందిఘుల్ రామ నరశింహాచార్యులుగారు

కేంద్రసంఘ కార్యదర్శులు

తె. కం. గోపాలాచార్యులు

ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు


శ్రీమతే రామానుజాయ నమః


సత్యంవద


ధర్మంచర

శ్రీ రా మా ను జ క్ర తు వు

శ్రీమదుభయ వేదాన్త ప్రవర్తక బ్రహ్మోత్సవాహ్వానపత్రిక.

—♦ విజయవాడ క్రొత్తగుళ్ళలో ♦—

(1) స్వస్తిశ్రీ విరోధినామసంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి శుక్రవారం లగాయితు మహాపవిత్రవంతమైన కృష్ణానదీతీరమున కృష్ణాజిల్లాలోని విజయవాడ పట్టణమున క్రొత్తగుళ్ళలో శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యమున లోకకళ్యాణార్థమై సప్తాహ్నికదీక్ష అద్భుత శాంతితో నవాగ్నికుండహోమములతో అహోరాత్రములు తిరునామ సంకీర్తనములతో నూటయిరువది మహాపండిత ఋత్విక్దీక్షితులతో శ్రీరామానుజక్రతువు జరుపుటకు పెద్దలు నిశ్చయించిరి.

అంకురార్పణ. ది 22-9-49 రాత్రి క్రతుదీక్ష. 23-9-49

క్రతుసమాప్తి ది 29-9-49 అవభృథము. 30-9-49 (ఉదయము)

(2) ఈక్రతుసందర్భమున **"ఉభయవేదాన్తప్రవర్తకబ్రహ్మోత్సవమును"** జరిపి ఉభయవేదాంత పారంగతులైన పండితుల సన్మానించుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

(3) మరియు ఈసందర్భముననే తమోగ్యమైన శిష్టసమ్మతమై ఐహికాముష్మికశాంతి సౌఖ్యముల నొనగూర్చు వేదాంతవాఙ్మయ ప్రచారార్థమై **"కవిసమ్మేళనము"** నొకదానిని జరుపుటకేర్పాట్లు చేయ బడుచున్నవి.

(4) మరియు ఈసందర్భముననే నిత్యనైమిత్తిక కర్మలయందు ప్రజాసామాన్యమునకు శ్రద్ధ ఆసక్తి విశ్వాసము అనుష్ఠానములు కలిగించుటకై బహుజనానుసరణీయము కాలానుగుణ్యము నగు అనుక్రమణికతో కూడుకున్న షోడశకర్మ విధానమును నిర్ణయించుకొని ప్రచారము చేయుటకై **షోడశకర్మాధికారిసమావేశము** నొక దానిని జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

గాన ఆయా విషయములయం దుత్సాహము గలవారును, ఆస్తికులగు భక్తులున్ను తప్పక యిందులకు విచ్చేసి యిందు పాల్గొని ఈ కార్యక్రమమును సఫలపరచ కోరుచున్నాము.

కార్యాలయము.
క్రొత్తగుళ్ళు, విజయవాడ
2—9—49

ఇట్లు
1 శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము.
2 శ్రీరామానుజక్రతాహ్వాన సంఘము

సవినయ మనవి.

ప్రస్తుతము దేశములో ఎచ్చటచూచినను ఏదో ఒకవిధమైన అశాంతియే ఆవరించి యున్నది. కరువులు, కాటకములు, అతివృష్టి, అనావృష్టి, ఆకలి చిచ్చులు, ఆహారకొరతలు, తప్పుడునడతలు, కొట్లాటలు, దోపిళ్ళు, వ్యాధులు, పరపీడనము, హింసావిధానము, మోసము, కపటము, మున్నగునవి యథేచ్ఛావిహారములు సల్పుచున్నవి. ఇట్టి సమయములో వ్యాపించ నవకాశముకల్గియున్న సాంఘిక దౌర్బల్యము సంపూర్ణముగా వ్యాపించి మానవ జాతి నంతను భ్రంశంగ జేయు చున్నది. ఇట్టి స్థితిలో అశక్తులము అజ్ఞానులము అగు మనము చేయ తగినది భగవత్ప్రార్థన యొకటియే అదే కదా మనకు సులభము; సుగమము సుస్థిరము, అగు తరణోపాయమును ఈప్రార్థనా విధానమును మరీచి అను మహర్షి ఆగమములో, 'అద్భుత శాంతి' అను పేరుతోవివరించి యున్నాడు. ఇది అష్టాక్షరి ప్రధానమగు క్రతు విశేషము. దీనిచే అన్ని విధములైన అరిష్టములు తప్పక నశించ గలవని తెలుప బడియున్నది. సమస్త మంత్రశిరోమణియు సర్వేశ్వర సంపూర్ణ స్వరూప రూపగుణవిభూతి ప్రతిపాదకము. సర్వ వేదాంతసారము. సర్వమత సర్వవర్ణ సర్వజనఅంగీకార సహితము. ఐహికాముష్మిక సంపూర్ణఫలప్రదాతృత్వముస్వసమాధిక రాహిత్యము వ్యాపక మంత్రరాజము, అగు ఈమహామంత్రమును పరమదయావాత్సల్య సాగరులు, స్వార్థత్యాగులు అగు శ్రీమద్రామానుజులువారు లోకహితార్థమై సర్వజన సంరక్షణార్థమై తమ సర్వస్వమును ధారపోసి సర్వులకు సర్వసులభముగ ఉపదేశించిరి. అందుచే లోక కల్యాణార్థమై ఈ అద్భుతశాన్తిని శ్రీరామానుజ క్రతువను దివ్యనామముతో జరుపుటకు ఏర్పాట్లు చేయ బడుచున్నవి. లోకమునందు సుస్థిరశాంతి కాంక్షతప్ప ఈ క్రతునిర్వహణలో ఎట్టి ఉద్దేశ్యమున్ను లేదు. విష్ణభక్తులగు ప్రతి ఆస్తికులుకూడ యిందు పాల్గొనుట తమ విధ్యుక్తధర్మముగా తలంతురని నమ్ముచున్నాము. ఇదిప్రతి శ్రీ వైష్ణవునికి ఆచార్యకైంకర్య కర్తవ్యరూపమైనదై యున్నది. ఈ సత్కార్యమునకై ప్రతివారుకూడ తన శక్త్యనుసారముగ తృణమో ఫణమో సమర్పించి తోడ్పడ గోరుచున్నాము.

ప్రస్తుత కార్యాలయము
కొత్తగుళ్ళలో-విజయవాడ }

ఇట్లు
విశిష్టాద్వైత ప్రచారకసంఘము

అక్షరోపాసన.

బెల్లంకొండ వరదాచార్యులుగారు బి. ఎ, బి. యల్. వకీలు.

నెల్లూరు.

అక్షరమనగా ప్రత్యగాత్మస్వరూపము. చక్షురాదికరణములు లేనందున నిది అవ్యక్తము. దీనియొక్క ఉపాసనయే అక్షరోపాసన. ఉపాసకులలో కొందఱు అక్షరోపాసకులు. కొందరు భగవదుపాసకులు. వీరిలో యోగవిత్తము లెవరని అర్జునుడు శ్రీకృష్ణభగవానులను ప్రశ్నించగా భగవదుపాసకులే యుక్తతము లని విశదపరిచినారు. (భ - గీ 12-2) ఇంద్రియగ్రామమును జయించి సర్వత్ర సమబుద్ధిగలిగి అక్షరము నుపాసించువాడు తననే పొందునని గీతాచార్యులుపదేశించినారు. తనను పొందుదు రనగా భగవంతునితో సమానమైన ఆకారమునుపొందెదరని రామానుజ భాష్యము. "మమ సాధర్మ్యమాగతాః ఇతి హి వక్ష్యతే, శ్రూయతే చ నిరంజనః పరమం సామ్యముపైతి ఇతి" గీత- లో భగవంతుని సాధర్మ్యమును పొందినవారు పునర్జన్మము నొందరని చెప్పబడినది. ఇక అక్షరోపాసన ఎట్టిది? ఉపాసన యనగా శంకరు లిట్లు నిర్వచించినారు "ఉపాసనం నామ యథాశాస్త్ర ముపాస్యస్యార్థస్య విషయీకరణేన సామీప్యముపగమ్య తైలధారావత్సమానప్రత్యయప్రవాహేణ దీర్ఘకాలం యదాసనం తదుపాసనమాచక్షతే" భగవంతుని నీకాలమున అర్చారూపముగ విషయీకరించి మన ముపాసించుచున్నాముగదా! అక్షరమును విషయీకరించుట యెట్లు? ఈవిషయమును శంకరులు విశదీకరింపలేదు. "అవ్యక్తవిషయా మనోవృత్తిః దేహవద్భిః దుఃఖేనాఽవాప్యతే" అని రామానుజభాష్యము. కాబట్టిఅవ్యక్తవిషయమనోవృత్తులే అక్షరోపాసన యని వీరి యభిప్రాయ మని తోచును. భగవదుపాసకునికంటె అక్షరోపాసకుడే అధికుడని శంకరుల యభిప్రాయము. ఏలనన- కైవల్యప్రాప్తి యందు అక్షరోపాసకులకు స్వాతంత్ర్యము భగవదుపాసకులకు పారతంత్ర్యము గలదనియు కర్మానుష్ఠానము భగవదుపాసకులకుద్దేశింపబడినది గాని అక్షరోపాసకుల కట్టి యనుష్ఠాన మావసరము లేదని శంకరుల యభిప్రాయము. ఈ యక్షరోపాసకులు సన్యాసులయియు వారికి 'అద్వేష్టా సర్వభూతానా' మిత్యాది ధర్మపూగ ముపదేశింపబడిన దని గూడ వారి యభిప్రాయము. అక్షరోపాసనవలన భగవంతుని సాధర్మ్యము, దానిద్వారా పునర్జన్మలేకుండుట లభించునని రామానుజులవా రంగీకరించినారు. ఇక తిరువాయిమొళి నాల్గవపత్తు 1–10 పాశుర మిట్లున్నది.

"కుఱుగమిగ ఉణర్వత్తోడు నోక్కి యెల్లాంవిట్ట
ఇఱుగలిరుప్పెన్నుం జ్ఞాని క్కప్పయ నిల్లైయేల్
శిఱుగ నినైవదోర్ పాశముండాం పిన్నుం వీడిల్లై
మఱుగలి లీశనై విడావిడల్ వీడఃదే"

అను ఈపాశురమువలన పెరుమాళ్ళు నాశ్రయింపని కేవలాక్షరోపాసకునికి కర్మపాశములు సంపూర్ణముగనశింపవు. తుదకు కైవల్యముగూడ లభింపదని స్పష్టము. కాబట్టి అక్షరోపాసన క్లేశాధికతరముమాత్రమే గాకుండా నిరుపయోగము వృథాశ్రమ యని తేలుచున్నది.

'తేషా మహం సముద్ధర్తా' (భ-గీ 12-7) అనుపదములు పరతంత్రుడైన ప్రత్యగాత్మ కన్వయించును గాని స్వతంత్రుడైన అక్షరోపాసకుని కన్వయింప దని శంకరాభిప్రాయము. ఇది అంత సమంజసముగ లేదు. అక్షరోపాసకునికి ఇంద్రియజయమనము అవసరముగదా! అదిభగవదధీనము.

'తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా' యుక్త ఆసీత మత్పరః' అనగా 'చేతస శ్శుభాశ్రయభూతే మయి మనో అవస్థాప్య సమాహిత ఆసీత. మనసి మద్విషయే సతి నిర్దగ్ధాశేషకల్మషతయా నిర్మలీకృతం విషయానురాగరహితం మన ఇంద్రియాణి స్వవశాని కరోతి. తతో వశ్యేంద్రియం మన ఆత్మదర్శనాయ ప్రభవతి' అని రామానుజభాష్యము. కాబట్టి భగవత్సహాయముతో నారంభించిన అక్షరోపాసకుడు తుదకు స్వతంత్రుడెట్లగును?

భగవద్భక్తితో నారంభించిన అక్షరోపాసకునికే భగవత్ప్రాప్తి సిద్ధించు నని రామానుజులవారియభిప్రాయముగ నుండనోపును. అట్టి వానికే భగవత్సాధర్మ్యము సిద్ధించునని వారి యభిప్రాయము. ఇవ్విధముగ ఆళ్వార్ల శ్రీసూక్తిని రామానుజభాష్యమును సమన్వయింపవచ్చును.

భగవత్సంబంధము లేకుండ ఆత్మసాక్షాత్కారము ఒకవేళ లభించినను పరమాత్మసాక్షాత్కారము దానివలననే లభించు ననుటకు వీలు లేదు కారణము భగవంతుడు సకలేతరవిలక్షణుడు, వానికృపకు వాడే సాధనము.

"ఉరు వియన్ద విన్నిలమై ఉణర్విలుం ఉళ్లై నిలై ఉణర్వరిది ఉయిర్ గాళ్" అని ఆళ్వార్ల శ్రీసూక్తి—

నవవిధసంబంధము.

శ్రీమత్తిరుమల పల్లెర్లమూడి లక్ష్మీనరసింహాచార్యులుగారు.
పెంటపాడు. పశ్చిమ గోదావరిజిల్లా.

ఈ లోకములో ప్రతిమానవుడును గొప్పవానితో తనకేదేని యొక సంబంధము గలిగినంతమాత్రముననే మిగుల సంతసించుచున్నాడు. కాని విచారించి చూచినచో నవి యన్నియుఁ గల్పితములు. మరియు నవి నశ్వరములై, విరోధాస్పదములుగాను, భోగమూలములుగను గన్పట్టుచున్నవి. అట్లుగాక చేతనునికి సకలజగత్కారణుఁడును, సర్వాంతర్యామియు నగు శ్రీమన్నారాయణునితోడి సంబంధము నిత్యమై, నిరుపాధికమై, ఎడబాయనిదై తొమ్మిదివిధములుగా నున్నది. అదెట్లన-

(శ్లో॥ పితా చ రక్షక శ్శేషీ భర్తా జ్ఞేయో రమాపతిః

అని తిరుమంత్రమందలి ప్రణవాద్యక్షరమగు అకారముచేత పితాపుత్రసంబంధమును (విశేషణవిశేష్యసంబంధము) అవ-రక్షణే యను ధాతువుచేత రక్ష్యరక్షకసంబంధము; లుప్తచతుర్థిచేత శేషశేషిసంబంధము ప్రణవములో రెండవయక్షరమగు "ఉ"కారముచేత భర్తృభార్యాసంబంధము ప్రణవములో మూడవయక్షరమగు "మ"కారముచేత జ్ఞాతృజ్ఞేయసంబంధము రెండవపదమగు "నమః" పదముచే స్వస్వామిసంబంధము మూడవపదమగు నారాయణాయ అనుదానిలోని "నార" పదముచే శరీరశరీరిసంబంధము. "అయన" పదముచే నాధారాధేయ (ధార్యధారక) సంబంధము

ధము, అను తొమ్మిదిసంబంధములున్నటులదిరుమంత్రము (ఓంనమోనారాయణాయ) వలన తెలియుచున్నది.

(1) ఇందు పితాపుత్రసంబంధ మనునది ప్రకృత్యర్థ శంకానిమిత్తమై ఆశ్రయాశ్రయియై, వ్యావర్త్యవ్యావర్తకమై యుండును. ప్రకృత్యర్థశంకానివర్తకమగుట యనఁగా వర్ణసమామ్నాయమున కంతటికి నందలి ప్రథమాక్షరమగు అకార మెట్లు గారణమగుచున్నదో యట్లే అకారవాచ్యుఁడగు శ్రీమన్నారాయణుఁడు తదితర పదవాచ్యములగు చిదచిత్తులకుఁ గారణమగుచున్నాడు. అనగా బరమాత్మ కారణము, చిదచిత్తులు (చేతనాచేతనములు లేక జీవప్రకృతులు) కార్యములు అని దేలుచున్నది.

కార్యములైనయెడల అనిత్యము లగును గదా? యనిన బరమాత్మ చిదచిద్విశిష్టుడు గాన, విశేష్యమగు పరమపురుషుడు నిత్యము గాన నతని విశేషణములగు చిదచిత్తులును నిత్యములేయని తెలుపబడుచున్నది.

ఆశ్రయాశ్రయియగుట యనగా లోకములో విశేష్యము నాశ్రయించక విశేషణము లుండనటుల భగవదాశ్రయములు గాక చిదచిత్తులు సత్తావంతములు గావనుట. ఉదాహరణము. ఎర్రకలువ (విశేష్యమగు గలువ నాశ్రయింపక యెరుపుండ దనుట).

వ్యావర్త్య వ్యావర్తకమగుట యనగా భగవత్సంబంధము లేక చిదచిత్తులెట్లు ప్రకాశింపవో యట్లే వాటి సంబంధము లేనిచో బరమాత్మయుఁ బ్రకాశింపడు. విశేషణము లున్నగాని విశేష్యముగూడఁ బ్రకాశింపదు. అనగా బరమాత్మ చిదచిద్రూపము తో భాసించును. అందువలన సర్వకారణుఁడగు పరమాత్మయే తండ్రి, మిగిలినజీవకోటి యతనిసంతాన మని భావము.

(2) రక్ష్యరక్షకసంబంధము. ఇయ్యది నిర్విషయము గాక సవిషయము. మరియు నిరాశ్రయము కూడ గాదు. అనగా రక్షణ యనునది రక్షింపఁబడువాఁడును రక్షించువాడును నున్నగాని జరుగదు. శక్తి గలవాఁడు రక్షకుఁడుగను శక్తి లేనివాఁడు రక్షింపఁబడువాఁడుగను నుండవలయును. కనుక పరమాత్మ రక్షకుఁడు, జీవులు రక్షింపఁబడువారు.

3) శేషశేషి (భావము)సంబంధము – ఇందు శేషి భగవంతుఁడు, శేషము జీవుఁడు. శేషత్వమనగా నిచ్చవచ్చినటుల వాడుకొనుటకు దగియుండుట. భార్యా భర్తకు శేషమైనటుల భగవంతునికి జీవులందఱు శేషభూతులు.

ఒక వేళ శేషవృత్తిని భగవంతుఁడు చేసినను జీవుఁడు తాను శేషి ననుకొనరాదు. వరుని కనుకూలముగా నేమియు ననక యుండవలెను. అట్లుండుటే శేషత్వము

(4) భర్తృభార్యాసంబంధము-భర్త యనగా భరించువాడు. భార్య యనఁగా భరింపబడునది, కనుక సమస్త జీవకోటి నన్నివిధముల భరించి, రక్షించువాడు శ్రీమన్నారాయణుడు. అతఁడే భర్త. తనను రక్షించుకొనుటకు, భగవత్సంబంధము లేక సత్తావంతుడై యుండుటకు, జీవునికి సామర్థ్యము లేదు. గాన జీవులు పరమాత్మకు భార్యలు.

(5) జ్ఞాతృజ్ఞేయసంబంధము— ఈ సంబంధములో జ్ఞాత జీవుడు. జ్ఞేయము (తెలిసికొన బడునది) పరమాత్మ. సమస్తమందు వ్యాపించి సర్వకర్తయగు శ్రీమన్నారాయణునే చేతనుఁడు తెలిసికొనవలయునను యీ సంబంధమువలన తెలియుచున్నది.

(6) స్వస్వామిభావసంబంధమనఁగా చేతనుడు సొత్తు, అతనికి భగవంతుఁడు స్వామి(ప్రభువు) యజమాని యని యర్థము. దీనివలన జీవుడు భగవత్కైంకర్యము చేయుచు నుండవలయును. స్వరక్షణ ప్రయత్నము సైతము మానవలెను. ఇంటి యజమాని తనగృహోపకరణములలో నేదేని చెడిన దాని నతఁడే సరిచేసికొనును గదా అట్లే జీవుడును నచిత్ప్రాయమై యుండవలెను.

(7) శరీరశరీరిసంబంధము. జీవు లందఱు శరీరము. భగవంతుడు శరీరి. సమస్త బ్రహ్మాండముల వ్యాపించి సర్వాంతర్యామియై యుండుటచే చేతనాచేతన తత్వము లన్నియు నతనిశరీరములు. అట్టిశరీరము గలవాడు భగవానుడు. ఇదే విశిష్టాద్వైత బోధకము.

(8) ఆధారాధేయ(ధార్యధారక సంబంధము) అనగా— సర్వమునకు భగవంతుఁడే యాధారము. మిగిలిన చేతనాచేతనము లాధేయములు. ధరించువాఁడు భగవంతుఁడు ధరింపబడువాఁడు జీవుడు. అనియర్థము.

(9) భోక్తృభోగ్యసంబంధము. అనఁగా మానవునకు చందన తాంబూల వనితాదు లెట్లు భోగ్యములో యట్లే శ్రీమన్నారాయణునికి జీవులందఱు భోగ్యములు. అన్ని యనుభవించు పరమాత్మయే గావున భోక్తయు నతఁడే యగుచున్నాడు. కావున నీ సంబంధాను సంధానము చేసి మానవుఁడు కల్పిత సంబంధములను వదలి తరింపవలయు నని భావము.



పారమార్థిక-వైష్ణవవిశ్వవిద్యాలయము.

బృందావనము (మథుర. U. P.)

Vaishnava Theological University, Vrindaban, Mathura U. P.
(Registered.)

Sri M. V. V. K. Rangacharyulu Garu, Vakil.
COCONADA.

ఆధ్యాత్మికవిధానము భారతదేశమునకు ప్రత్యేకసాధనసంపత్తి యయినను ప్రకృతమున ప్రాముఖ్యత నొందుటలేదు. పూర్వము శ్రీమద్రామానుజులు విష్ణుస్వామి మధ్వ నింబార్క రామానంద వల్లభ కృష్ణచైతన్య మహాప్రభృతులు ప్రచారములు జరిగించిననాటి మానసపరిణామములు మన కాలమునందు పాశ్చాత్యవిజ్ఞానపరిచయముతో సమన్వయపరచి సాంఘికనడవడి పురోభివృద్ధికి తోడ్పడునట్లు చేయుబాధ్యత మతసంస్కర్తలయందును కులగురువుల పైనను మఠాధిపతులు మున్నగు ముఖ్యనాయకులమీద నాధారపడినది. ఇప్పటి ప్రపంచముతో నెట్టి సంబంధము లేనట్లు భాగవతులు సాధువులు సన్యాసులు పీఠస్థు జగత్తునెడ నుదాసీనతతో నుండుటచే సంఘమునకు వీరి ప్రతిభాప్రయోజన మొందుభాగ్యము గలుగుటలేదు. మరియు కొందరాచార్యస్థానములయందున్నను నాయకత్వమును వహించి అనుచరులు తమ గౌరవప్రపత్తుల కాపాడునంతటి ప్రజ్ఞ చాలక తేలిక విశ్వాసమునకు పాత్రులగుటయు కలుగుచున్నది. ఇట్టి వ్యత్యాసములను నివారించుట సాత్విక జీవనోపాయమునకు మిక్కిలి యవసరము. మానవుల యాధ్యాత్మిక బాధ్యత క్రమశిక్షపొందిన ప్రచారకులపైన విద్యార్థికులపైన నుండవలెను. ఇందుకు నీ విద్యాలయకేంద్రము స్థాపితమై స్వార్థత్యాగులగు భక్తపరాయణులచే తయారు కాబడు ప్రపన్న బృందములద్వారా సంఘజీవనము భాగవతపరముగ మలచు నుద్దేశముతో కృషిసల్పును. ఇందు ప్రేమయు పరస్పరసామరస్యమును ముఖ్యసూత్రములు.

విశ్వవిద్యాలయమునందు సాత్వికులకును సాధులకును భగవద్విషయము తత్వజ్ఞానము నైతిక ప్రబోధము న్నగు సాంప్రదాయసిద్ధ విషయములు పరిచయపరచుటయు వైష్ణవ జీవిత మార్గముల నవలంబించునట్లును దీని ప్రతిబంధ విరోధక కృషి జరిగించుటయును ముఖ్యోద్దేశములు. ఇందుకు వైష్ణవము ప్రచారకవర్గములను (Missionaries) నెలకొల్పి దేశమంతటను పట్టణ పల్లెలందును దేశాంతరములందును భాగవతమత వ్యాప్తికి పాటుబడును. మతాంతరులయెడ ద్వేషభావము గలుగక సాధువర్తన గలిగి సహకరించు విశ్వాసముతో మతావలంబకులు సంచరించునట్లు జ్ఞానవైశాల్యమునకై తోడ్పడును. వేద వేదాంగ స్మృతి పురాణేతిహాసపూర్వకముగ భారతసంస్కృతిని పునరుజ్జీవము చేసి భౌతిక ఆధ్యాత్మిక ధర్మములు నిత్యజీవనములయం

దలవమనట్లు భారతీయజాతుల దృష్టిని మరల్చ బూనును. ఇందు యువకులకు భాగవతోన్నతపాఠశాలయందు (Bhagavat High School) విశ్వవిద్యాలయ స్థానమునందే ఉన్నత తరగతి (Matriculation Standard) విద్య నేర్పించనగును. ఇందు సాధుజీవితమును గడపువారును సంస్కృతముతోనే విశ్వవిద్యాలయమునందైనను ఉన్నతపరీక్షలయందు (Matri culate) తీర్ణులైన వారును ప్రాథమిక సంస్కృత పరీక్షనిచ్చిన వారును చేర నర్హులు,

ఇందు సంస్కృతమున లేక హిందీ లేక బంగాళా భాషలయందు విద్య నేర్పబడును హైందవేతరులు ఇంగ్లీషుభాషలో నేర్పబడుదురు విశ్వవిద్యాలయమునందు ప్రవేశించువారలకే నిర్మించబడుచుండినను ముందు ఇతరత్రి కళాశాలలను ఆశ్రమములను పాఠశాలలను భాండాగారములను పరిశీలన కేంద్రములను విశ్వవిద్యాలయమున సంబంధము గలుగునట్లు ఏర్పాటు గలదు. ఇట్టి ప్రాంతీయ సంస్థల యెడల నీ విద్యాలయము పరీక్షాది క్రియాప్రసంగి యగును.

సాధువిద్యార్థు లుచితముగను తదితరులు భోజనమునకు మాత్రము నెల 1కి రు 35 లు చొప్పున యిచ్చినచో విద్యాభ్యాసమును నివశించుటకు గృహవసతియు నుచితముగ చేయబడును. ఇందు విద్య నాలుగు తరగతులు. భాగవతి పాఠశాలయందు Matriculate స్థాయికి పైగా నున్నతవిద్య 2 పట్టపరీక్షతరగతి B. D. Degree ఇందు వైష్ణవసాంప్రదాయములం దేదియైన యొకటి అనగా రామానుజ చైతన్య నింబార్క మాధ్వ రామానంద వల్లభ రాధావల్లభ ప్రచారితములగు మతములలో నా యా కళాశాలల నుంచి యీ పట్టపరీక్షలకు విద్య నేర్పబడును.

3 అటుపైనన్నుతపట్టపరీక్ష D. D. Course పట్టభద్రులయినవెనుక విశ్వవిద్యాలయకళాశాలయందు Post Graduates పై స్థాయినికృషిచే యబడును.

4 అయ్యున్నతపట్టభద్రతలు D. Phil, D. Lilt, D. Theos శాఖలు వైష్ణవతత్వమందును వైష్ణవ వాఙ్మయసంస్కృతియందును వైష్ణవపరమార్థికమందును కృషిచేసి పరమతసామరస్యసమన్వయ దృష్టితో బౌద్ధ క్రైస్తవ మహమ్మదీయ సంప్రదాయములను గ్రహించునట్లు శ్రీకృష్ణపరిశోధనాస్థానము. Sri Krishna Research Institute నందు సదుపాయము లేర్పరచబడినవి. స్వయం సంపూర్ణత జెందుటకు 'ప్రేమముద్రాక్షరశాల' 'భక్తిచికిత్సాలయం' వీనికి అనుబంధములు. ఒక పత్రికయును ముందు జరుపుటకు ఆలోచనగలదు. ఇందు ప్రత్యేకవిషయములు విశ్వవిద్యాలయ కళాశాలయు శ్రీచైతన్యకళాశాల, ఆశ్రమములున్ను, శ్రీమద్రామానుజ కళాశాల, ఆశ్రమములున్ను, శ్రీవల్లభకళాశాల ఆశ్రమములున్ను, శ్రీనింబార్క కళాశాల, ఆశ్రమములున్న, విమర్శక కేంద్రము, సరస్వతీభాండాగారము మున్నగునవి ముందు వృద్ధిలోనికి తేవలసి యున్నది. ముఖ్యముగ పూర్వాచార్య స్థాపితమగు శ్రీ విశిష్టాద్వైత దర్శనమును దైనందిన మానవజీవితమునకుపకరణముగ చేయుబాధ్యత ఆంధ్రద్రవిడ దేశస్థులయందున్నది. ఇందుకు తగు హెచ్చరిక నిచ్చి శ్రీరామానుజ కళాశాలయును ఆశ్రమమును సంపాదించి అభివృద్ధినొందించుటకు సర్వదా పరిశ్రమజేయు భాగవతోత్తముల యాశీర్వచన సహాయములు కాంక్షితములు. ఇట్టిసత్ప్రయత్నములతో అఖిలభారత వైష్ణవసంస్థ నెలకొల్పగలిగిన His Horiness Swami భక్తిప్రాదభానుమహారాజుగారు వందనీయులు. వీరి పరిచయముతో శ్రీవైష్ణవసేవ చేయగలుగుభాగ్యము అపూర్వము.

— రామరాజ్యము —

శ్రీమాన్ కోమాండూరి శఠకోపాచార్యులుగారు, బి. యె. బి. యల్. వకీలు - కాకినాడ.

“రామరాజ్య” మనగా శ్రీరాములవారి పాలనలోని రాజ్యమని శబ్దార్థము. కాని దానికి ఆదర్శ రాజ్యమని రూఢ్యర్థము. మన దేశమునకు స్వాతంత్ర్యము కల్గిన మీదట ‘రామరాజ్యమును’ స్థాపింపవలెనని గాంధి మహాత్ముడు తన సహచరుల నుద్బోధించెను. ఏ మతమునకు ఆధిపత్యము లేకుండ పాలన పద్ధతి లౌకికముగ నుండుటచే అది ధార్మికమును అనగా నీతి ప్రధానముగ నుండవలెననియు ఆయన కోరెను. ‘రామరాజ్యము’ నకు గాంధి కోరిన శబ్దార్థము ఈక్రింది రీతిది “రమయతీ తి రామః” అను వ్యుత్పత్తిని బట్టి ప్రజారంజక మైనదియే రామరాజ్యము.

పూర్వము మన చక్రవర్తులును, ప్రసిద్ధరాజులును నిరంకుశ పాలకులుగా నుండిరని కొన్ని చరిత్రలలో వ్రాయబడినది. ఈనాటి పార్లమెంటు పద్ధతి ఆ కాలమందు లేదు. అను అర్థములో మాత్రము అది చాలవరకు నిజము కావచ్చు. అయినను అప్పటి రాజులు, చక్రవర్తులును, నియమబద్ధులై ధర్మమునే శాసించుచు, శాస్త్ర విహితప్రకారము సిరపేక్షులు, ఆచార్యులు తపస్వులు నగు ఋషి సత్తములు సంఘ మంతటి క్షేమము నిమిత్తమై విధించిన సూత్రముల ప్రకారమే నడచుచు అట్లే పాలన సాగించిరి. వసిష్ఠ, వాల్మీకి, వ్యాస, విజ్ఞానేశ్వరాది మహర్షు లందరు దివ్యజ్ఞానపరులై స్వార్థరహితులై లోకక్షేమపరులై అత్యంతానుభవముతో దూరదృష్టితో చేసిన నియమములను అప్పటి హరిశ్చంద్ర, దిలీప, దశరథాదులు శిరసా వహించి తమ ధర్మశాసనము నందే వాటిని అమలులో నుంచుచుండిరి. ఇదియే మన పూర్వ సంప్రదాయము. ఆ కాలపు రాజులు సమర్థులు, విజ్ఞాన వంతులు నగుటయే గాక నిగ్రహయుతులుగను ప్రజాహిత పరులుగను నుండిరి.

శ్రీరాములవారి జీవిత కథ నుండియు ఈ యంశమును గ్రహింపగలము. జీవితములు రెండు విధములు- వ్యక్తిగతము, సార్వజనీనము.

శ్రీమద్రామాయణములో శ్రీరాములవారి వ్యక్తిజీవితమును గూర్చి విపులముగా వివరించినారు.

కోన్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్।
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః

అని ప్రారంభము లోనే ఆధర్మపురుషుని గుణగణములను పేర్కొని అట్టి కథానాయకుని చరిత్ర నుపక్రమించిరి. తరువాతను తాను సత్యవంతుడగుటయే గాక తండ్రి సత్య పర్వమును కాపాడుటకై హరిశ్చంద్రుని వలె బంధు మిత్ర రాజ్య త్యాగమును జేసెను. కారడవులలో నెన్నియో యిడుములబడెను.

రాజ్యాద్భ్రంశో వనే వాసః భార్యా సష్టా హతో ద్విజః।
ఈదృశీయం మమాఽవస్థా నూనం దహతి పావకం।

అన్నంత నిర్వేదము జనించెను. కాని ఆయన దీక్షను వదలలేదు. మరియు ఆయన భాతృవత్సలుడే గాక అదర్శసోదరుడు. పితృప్రేమియే గాక తండ్రికీర్తిని గూడ కాపాడెను. ఏకపత్నీవ్రతుడే గాక భార్యలేనప్పుడు యజ్ఞాదులకును అన్యస్త్రీ

సాహచర్యమును తలపెట్టలేదు, శూరుడై దుష్టులను శిక్షించినను ధీరోదాత్తుడై ప్రేమమయుడై యుండెను.

ఇక సార్వజనికములోను శ్రీరాముల జీవిత చరిత్రము విశిష్టమను. తన బాల్యమును విషయలోలుడై రాజమందిరములలో గడపక ప్రశాంత ప్రకృతి వాసమగు విశ్వామిత్రాది మహనీయుల సాంగత్యముతో లోకోత్తర విద్యను నేర్చి దుష్టశిక్షణను శిష్టరక్షణను కౌమారమునందే ప్రారంభించెను. ఇట్లే యౌవనములోను ఐశ్వర్యలోలుడు గాక అకాలపు గహన ప్రాంతములందును క్రూరరాక్షస జనులనుండి సాధుమునిజనుల నందరను, వారి యజ్ఞయాగాదులను రక్షించెను. మరియు నరాశన పీడితములగు జనస్థానాదులను శాంత జనులకు వాసయోగ్యముగ జేసెను. లోక కంటకులను మాత్రమే సంహరించి భారత దేశము నంతటిని ఉపద్రవమునుండి రక్షించి ఉన్నత సంస్కృతి కనుకూలముగ జేసెను. ఇంతియకాదు ఆర్యజాతి, వానరజాతి రాక్షసజాతి యనబడు మూడు జాతులు మనదేశమునందప్పుడుండెడివి. వాటికిగల పరస్పర విరోధము నెట్లో తొలగించి వారికి పరస్పరమైత్రిని గల్పించెను. అంతవరకు మూడు జాతులు వరుసగ భారత ఖండపు ఉత్తర మధ్య దక్షిణములందు వేరు వేరు రాజ్యములు పాలించుచు పరస్పర సంఘర్షణముతో నుండెను. వాలి రావణుల మరణముతో ఆదుస్థితి మాసినది వారి స్థానీయులగు సుగ్రీవ విభీషణులు స్వతంత్ర రాజులు గాక కోసల చక్రవర్తికి సామంతులు గనే యుండిరి. ఇట్లు శ్రీరామ పట్టాభిషేకములో అన్ని ప్రాంతముల వారును వచ్చి జోహారులర్పించిరి. అనగా శ్రీరాముని యరణ్యావాసము తరువాత దేశమంతటను అప్పటి యాసుర తత్వము తగ్గుచు దైవీప్రకృతియేర్పడుచు సాత్విక కేంద్రములగు ఋష్యాశ్రమములు నిర్బాధముగా వెలసెను. దేశమంతయు పూర్వపు దుర్గమ స్థితికి బదులు శాంత జనవాసము కల్గినది. భారతదేశములో జాతిలోను అంతర్భాగముల మధ్య సమావేశము సమన్వయము సమైక్యమును లభించినవి. అనగా భౌతికముగాను రాజకీయముగాను సంస్కృతికముగాను భారతదేశమునకు విభేదముల బోగొట్టి భారతీయైక్యమును ప్రథమప్రయాయము క్రియారూపముగా స్థాపించినవారు శ్రీరాములవారే. అంతకు పూర్వమును చక్రవర్తులుండినను ఇట్టి దేశ సౌభాగ్యమునకు శ్రీరాములవారే కారకులైరి. నరాశన రాత్రించరాది దురాచారులు పోయి భారతీయ సాంస్కృతి పరిశుద్ధతను గాంచినది. మరియు శ్రీరాముల పాలనప్రజారంజన నిమిత్తమే సాగినది. ఇతర రాజుల వలెగాక ఆయన పదునాలుగేండ్లు దేశమంతటిలోను దుస్థితిలోనున్న ప్రాంతములందే సామాన్యునివలె వసించి జనుల కష్టములలో పూర్తిగా పాల్గొనెను. కనుక ప్రజల హృదయములను జనులఆవశ్యకతలను ఆయన పూర్తిగ గ్రహించి లోకరక్షణకే తన రాజ్యాధికారమును వినియోగించెను.

పాలకుల యొక్క వ్యక్తిజీవితము, నీతివర్తనమును అత్యుత్తమముగ నుండ వలెను. అంతియుగాక అట్లున్నదని పాలితప్రజలకు భావమేర్పడుటయు క్షేమకరము. అట్టి యకళంక భావము సర్వత్రవ్యాపించుటకై శ్రీరామ చంద్రుడు గర్భవతియు అత్యంతప్రేమాస్పదయు నగు పత్నినిగూడ త్యజించు సాహసమును జూపెను, సహజముగా పరమపతివ్రతయై యగ్నిపరీక్షకు నిలచిన సీతాదేవి నెవడో శంకించినంత మాత్రమున

విసర్జించుట న్యాయమా? యను సమస్యనుగూర్చి అభిప్రాయభేదముండవచ్చును. గాని తరువాత జరిగిన ఘట్టమునుగూడ మనము గమనింపవలెను. అందువలనసీతారాములకు వియోగ లోలత్వమున కవకాశము పోయినది. పవిత్రమగు ఋష్యాశ్రమము నందామె ప్రసవించెను. ప్రశాంత వాతావరణములో ప్రకృతి మధ్యయందు ఆరాజపుత్రులుపుట్టి పెరిగిరి.

మహర్షియొద్ద సర్వశాస్త్రము లభ్యసించి తేజోవంతులైరి. అప్పటినుండి శ్రీరాములను తదేకదీక్షతో అహోరాత్రములు దేశరక్షణమునకు ప్రజారంజనమునకునే తనకాలము నంతను వినియోగించి జనులకెట్టి బాధలును లేకుండ యాదర్శరీతిని దేశమునంతను పాలించి ధర్మమును చిరస్థాయిగా స్థాపించెను. సంసారసుఖముపై దృష్టినుంచువారికి నిరంతర ప్రజాసేవ జేయుటకు సాధ్యము కాదు. అట్లుగాక లోకసేవకై స్వసుఖమునుత్యజించి ప్రజారక్షణ తత్పరులగుట శ్రీరామచంద్రుల యుద్దేశమనుటస్పష్టము.

స్నేహం దయాంచ సౌఖ్యంచ యది వా
జానకీ మపి।
ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి మే
వ్యథా॥

అని ఉత్తరరామ చరిత్రములోని శ్రీరామవచనములో భవభూతి యీ భావమును చక్కగ వ్యక్తపరచెను. ఇట్లే శ్రీమద్రామాయణములో శ్రీరామాజ్ఞపైన వాల్మీకాశ్రమముదగ్గరసీతాదేవిని లక్ష్మణుడు విడచి శ్రీరాముని ఘోరనిశ్చయము నామెకు మొదటిసారి వెల్లడించినట్లును ఆమెయపుడు సహజముగా దుఃఖితయైనట్లును వర్ణించిరి కాని ఆసమయములో సీతాదేవి లక్ష్మణుని ద్వారానే వెంటనే శ్రీరాములకు పంపిన సందేశమిది.

యథా భ్రాతృషు వర్తేథాః తథా పౌరేషు
సర్వదా
పరమో హ్యేష ధర్మస్తే తస్మాత్కీర్తి రను
త్తమా॥ (రామా. ఉత్త)

అనగా ప్రజలను నీ సోదరులవలెచూచుకొని ప్రజలయందు భ్రాతృభావముతో వర్తింపుము. ఇదియే యుత్తమరాజధర్మము. అందువలనే శాశ్వతకీర్తియు లభించును. అని ఈ వాల్మీకి వచనము లమోఘములైనవి. తన గృహస్థ జీవితపు కళంక సందేహమును ప్రజల మనస్సు నుండి పోగొట్టుటకే శ్రీరాముడు పత్నీ విసర్జనము జేసినను అప్పటినుండియు నిష్కళంకముగ తనసర్వస్వమును, శక్తిని, కాలమును పూర్తిగా రాజ్యలక్ష్మికే వినియోగించినట్లు కవిసార్వభౌముడగు కాళిదాసు రఘువంశములో

నిగృహ్యశోకం స్వయమేవ ధీమాన్ వర్ణాశ్ర
మావేక్షణ జాగరూకః
సభ్రాతృ సాధారణభోగ మృద్ధం రాజ్యం ర
జోరిక్త మనా శ్శశాస॥

అని వర్ణించెను.

ఇట్లు శ్రీరామచంద్రులు తన దేశమునంతను సుభిక్షముగజేసి ప్రజలనాదరను సుఖసంతులుగ నొనరించి 'లోకా స్సమస్తా స్సుఖినోభవంతు' గా తన రాజ్యములో నెట్టి యీతి బాధలను లేకుండ రక్షించుటచే సర్వోదయ సిద్ధాంతపు బీజములను నాటెను కనుకనే ఆరామచంద్రుడు ఉత్తమ పురుషుడేగాక పురుషోత్తముడనియు లోకప్రసిద్ధి యేర్పడినది. 'రామరాజ్య' మనగా ఆదర్శపాలన మనియు ప్రఖ్యాతి జనించినది. ఆధునిక కాలపు వారును ఆధ్యాత్మికముగా శ్రీమద్రామాయణములో ననేక ధార్మిక బోధలను నేర్చుకొనదగియున్నదని యందరకు తెలిసినదే. కాని లౌకికముగాను రామరాజ్యము నుండి పై యంశములను గమనించి పాలకులు ప్రజాహిత పరులుగావలెను.

—:o:—

మారనేర్ నంబిగారి వైభవమ్.

శ్రీమతి. [illegible] సరసమ్మగారు. (మైలవరం)

మారనేర్ నంబిగారు 'పరాంతక' మనెడి పేరుగల ఒక పల్లెగ్రామములో పంచమవర్ణములో అవతరించిరి. ఒక దినమందున శ్రీ ఆళవందారు తమగోష్ఠితో కూడా యాత్రకు వేంచేసి తిరిగి వేంచేయుచుండిరి. అప్పుడు మార్గములో ఒక కాలువ వద్దను ఈ మారనేర్ నంబిగారు ఆకలి అధికముగుటచే అప్పుటనున్న మన్ను నీరు కలిపి ఒక ముద్దగా చేసి పెరుమాళ్ళకు అరగింపుచేసి తాము పొందిరి. అది చూచి శ్రీ ఆళవందారు చాల ఆశ్చర్యపడి తమ గోష్ఠిని చూచి 'మహోపకారులైన యీ సర్వేశ్వరుడు జీవులకొరకు ఉదరబాధ నివృత్తికొరకై సమృద్ధిగా అన్నపానములు సృష్టించియుండగా వీరు మన్ను నీరు కలిపి పొందుచున్నారే! ఇదేమి ఆశ్చర్యము! వీరు పోయి కనుగొని రండని' స్వాముల నియమించిరి. వారు వచటికి వెళ్ళి యిదేమి ఆశ్చర్యము! మీ యుద్దేశము ఏమి? అని అడుగగా అంత వారు స్వామీ ఈ మన్నుకును ఆ యన్నమునకును ఏమి వ్యత్యాసము కలదు? ఏది అయినను ఉదరబాధాశాంతికొరకే కదా! అని వారు ప్రత్యుత్తరము చెప్పిరి, స్వాములు విని విని తిరిగి వచ్చి ఆళవందారులకు విన్నవించిరి. 'అనిత్య భోగ్య [illegible] అన్నట్లు వీరి జ్ఞానమునకు మిక్కిలి ఆశ్చర్యమును పొందిరి [illegible] వీరికి "మారనేర్ నంబి" అని తిరునామము [illegible] అని పొయిరి [illegible] [illegible] 'స్వామీ [illegible] [illegible] అని చెప్పిరి, అది విని ఆళవందారు [illegible] [illegible] [illegible] [illegible] అయినను వీరి యథాశక్తిగా [illegible] [illegible] కాలక్షేపము [illegible] [illegible] కాలక్షేపకూటము [illegible] వారియొక్క కాలక్షేపకూటమును నిర్మించిరి. అందులో కాలక్షేపము ప్రారంభించినప్పుడల మనము పోయి సేవించుటకు వీలుండదని తలంచి మారనేరనంబిగారు [illegible] [illegible] స్వామిగారి ఆజ్ఞను పొంది యీ కాలక్షేపకూటమును సేవించి వచ్చిరి. అనుకునారు ఆళవందారు "కాలక్షేపకూటమునకు తిరిగి పుణ్యాహవాచనము క్కరలేదు. పరమభాగవతుల శ్రీపాదస్పర్శచే యీస్థలము పవిత్రమైనది" అని చెప్పి వెంటనే యందు కాలక్షేపమును ప్రారంభించిరి.

ఒకానొక దివసమున ఆళవందారు పెరుమాళ్ళ సన్నిధికి వేంచేసి ఆపాదమస్తకము సేవించి నిలచియున్న సమయమున పెరుమాళ్ళు "ఆళవందారా! నేటికి [illegible] నీకు పరమపదము నిచ్చితిని" అని [illegible]. కాని ఆళవందారు "దాసునికి యింకను కొంతకాలము ప్రకృతి యనుభవింపవలసి యున్నది" అని విన్నవించిరి. పెరుమాళ్ళది విని 'మీ రనుభవింపవలసిన యనుభవము శిష్యుల చేతనైన యనుభవించుటకు సెలవ్వుదుమని' నియమించిరి. అటులైన ఆళవందారు మరుసటిదినము కాలక్షేప సమయమున తమ శిష్యుల [illegible] చూచి పెరుమాళ్ళ నియమమును ప్రకటించిరి, అందుల కెవ్వరును [illegible] [illegible]. అంతట మారనేరనంబిగారు లేచి దాసుడు [illegible] [illegible] అనుభవింపగలనని విన్నవించిరి. అంతట [illegible] [illegible] ఆచార్యుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] మారనేర్ నంబిగారికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

అనునట్లు కొంతకాలము కైంకర్యమొనర్చి తుదకు పరమ పదము నలంకరించు సమయము నెరింగి సబ్రహ్మచారియైన పెరియనంబిగారిని పిలిచి "దేవర్గళుక్కు శేషమాన పురోడాశత్తై నాయ్‌క్కుడాద కిడీర్" అని విన్నవించిరి. వారుకూడ ఆచార్యకటాక్షైకలక్ష్యులగుటంజేసి వీరి చరమవిగ్రహమును దేహసంబంధుల స్పర్శలేకనే స్వయముగా దహనసంస్కారక్రియ లొనర్చిరి. ఈవిషయమును ఉడైయవరులు విని వారి ఉద్దేశమును వారి శ్రీసూక్తిద్వారానే వినవలెనను యుద్దేశముతో పెరియనంబిగారితో స్వామిన్! దేవరవారు సమస్తసాంప్రదాయముల నెరింగియు వర్ణాశ్రమానుచితమైన కార్యముల చేయుచున్నారే! మీవంటి పెద్దల నాదర్శముగా నుంచుకొని లోకమంతయు అనువర్తించునుగదా! అని విన్నవింపగా పెరియనంబిగారు నమ్మాళ్వారు సాయించిన "పయిలుంశుడరొళి" "నెడుమార్కడిమై" అను తిరువాయ్‌మొళి సముద్రఘోషయా? పెరుమాళ్ళకంటెను ధర్మరాజులకంటెను దాసుడు గొప్పవాడు కాడు. జటాయువుకంటెను విదురునికంటెను వీరు అజ్ఞానులు కారు. ఆచార్యసంబంధము ఆచార్యకైంకర్యము జ్ఞానానుష్ఠానములే మనకు ఉద్దేశ్యముగదా అనిసాయించిరి. అది విని ఉడైయవరులు చాలా ఆనందించిరి. కనుక ఆత్మకు ఆచార్యకైంకర్యము ఆచార్యముఖవికాసకు కారణమైన భగవద్భాగవతకైంకర్యమే ఉత్తారక మని పూర్వాచార్యుల సూక్తులు.

నంజీయర్ - నంబిళ్లై సంవాదము.

శ్రీమతి ముడుంబై రామానుజమ్మగారు (రాజమండ్రీ)

నంబిళ్ళగారు:— ఆచార్యా! కర్మయోగము జ్ఞానయోగము మొదలగు ఉపాయములకు అనేక శ్రుతిస్మృత్యాది ప్రమాణములు గాన్పించుచున్నది. అనుష్ఠించువారు కూడ అనేకు లున్నారు. కాని యీ ప్రపత్తియనెడు మన ఉపాయమునకు ప్రమాణములును కానరావు అనుష్ఠించువారును అల్పముగా నున్నారు. ఇతర మంత్రములకువలె మన మంత్రములకు ఋషి ఛందస్సు అధిదేవతలును అనుసంధించబడుటయు లేదు కారణమేమి? సాయింతురా?

నంజీయర్:— నంబిళ్లై! ఇద్దరు స్నేహితులు ఒకేగ్రామమునకుపోవుచున్నారు. మార్గమధ్యమున వారొక ఏటిని దాటి పోవలసియుండెను. అట్లు పోవుచుండగా అందొకడు కాలుజారి ప్రవాహవేగమునపడి కొట్టుకొని పోవుచున్నాడు. అట్టితరి రెండవస్నేహితుడు వెంటనే చేయూతనొసంగి వానిని ఉద్ధరించవలెనా? లేక వీనిని ఉద్ధరించుటకు ఏమి ప్రమాణములు కలవా యని ఆలోచించుచు నిలువబడవలెనా? వాడీ చేతిని గ్రహించి బయట పడవలెనా? లేక వేనీ చేతిని పట్టుకొనుటకు ఏమి ప్రమాణము లవి ఆలోచించవలెనా? అట్లే సంసారసాగరమున బడి కొట్టుకొని పోవువానిని రక్షించుటకు ఆచార్యు డొసంగు చేయూతకాదా యీప్రపత్తి ఇందులకు వేరు ప్రమాణము లేల! లేక ప్రమాణములు కనపరచవలెనా యే పట్టు పట్టెదవా? ఓ! అవి పెక్కు గలవు. చూచకొనుము.

1 ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే (ముండకము)

2 తస్మా న్న్యాస మేషాం తపసా మతిరిక మాహుః (తైత్తి. నారా)

3 న్యాస ఇత్యాహు ర్మనీషిణో బ్రహ్మణమ్ (తైత్తి.నారా)

4 నిక్షేపాఽపరపర్యాయో న్యాసః పంచాంగసంయుతః సన్యాస స్త్యాగ ఇత్యుక్త శ్శరణాగతి రిత్యపి (పాంచ. సంహి)

ఇట్లెన్నియో ప్రమాణములు కలవు గాన ప్రమాణసంకోచము లేదు.

ఇక అనుపాతలు తక్కువ యని గదా నీ సందేహము. లోకమున సంసారులు హెచ్చుగా నున్నారా? ఉత్తమాశ్రమమగు సన్యాసమునకు చెందినవారు హెచ్చుగా నున్నారా? దీనిని బట్టి ఏ ఆశ్రమమునకు గొప్పతనము చెప్పవలెను.

ఇక ఋషి అంగన్యాసాదులను గూర్చి చెప్పెదను వినుము.

పాంచరాత్రాగమములో 'ఋష్యాదీంశ్చ కరన్యాస మంగన్యాసం చ వర్జయేత్' అనగా ప్రపన్నులచే అనుసంధించబడు మంత్రమునకు ఋషి అంగన్యాసాదులు అవసరము లేదు అని చెప్పబడు చున్నది. ఈ మంత్రదేవతయగు శ్రీమన్నారాయణునకు మనల రక్షించుటలో ఇతర సహాయమవసరము లేనట్లే ఈ మంత్రము యొక్క శక్తి సామర్థ్యము లన్నియున్న అంగన్యాసాది సామగ్రి అవసరము లేదు.

నంబిళ్ళ:- స్వామీ! ఒకడు తాను శ్రీవైష్ణవుడనని చెప్పుకొనుటకు ఏమి గుర్తు యుండవలెను?

నంజీయర్:- ఎవనికి భగవంతుని పరవ్యూహాది ఐదు అవతారములలో అర్చావిగ్రహమే మిక్కిలి గొప్పది యని జ్ఞాన ముదయించునో ఎవనికి ఒక విష్ణుభక్తునియందు నిష్కైతుకముగా తన పుత్రాదులయందున్నంత ప్రేమ ఉదయించునో ఎవనికి తన నొక భక్తుడు కఠినముగా దూషించినప్పుడు మనస్సు క్షోభించక స్తుతించినట్లు ఆనంద ముదయించునో ఎవనికి బాధపడుచున్న తన శత్రువును జూచినను కన్నీరు మున్నీరుగా కారునో అటివాడు తనను శ్రీవైష్ణవుడని తలాచవచ్చును.

నంజీయర్:- నంబిళ్ళగారూ! తిరువారాధన సమర్పించి ఆరగింపు చేయుడు.

నంబిళ్ళ:- ఆచార్యా! నాకు తిరువారాధనక్రమము తెలియదే ఎట్లు?

నంజీయర్:- నాకుమాత్రము మొక గొప్ప క్రమము తెలియునా? 'శ్రీమన్నారాయణచరణౌ శరణం ప్రపద్యే' యని అభిషేకమును సమర్పించి ఆరగింపును సమర్పించుడు.

నంబిళ్ళ:- స్వామీ! పెరుమాళ్ళ విగ్రహములు అధికముగా నుండి ఒక్క పాత్రలో మాత్రము ప్రసాద ముంచబడినచో ఆరగింపు ఎట్లు సమర్పించవలెను?

నంజీయర్:- "శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే సర్వేభ్యో మంగళ విగ్రహేభ్యః శ్రీమతే నారాయణాయ నమః" అని ఆరగింపు సమర్పింపుడు.

నంబిళ్ళ:- ఆచార్యా! శ్రీయఃపతి అవతారము లెత్తుటకు ఏమి ప్రయోజనము?

నంజీయర్:- ఒక్కొక్క అవతారములో చేయబడిన అతిమానుషకృత్యము లన్నియు భాగవ

తాపచారము చేసినవానిని దాని ఫలము ననుభ వింప జేయుటకే.

నంబిళ్ళ:— స్వామీ భాగవతాపచారమనగా నెట్టిది!

నంజీయర్:— శ్రీవిష్ణుభక్తులను సేవించినప్పుడు వారిని సామాన్య ప్రాకృత పురుషులుగా తలంచుటయే. ఏలయన శ్రియఃపతివలన భక్తిని లభించిన మనకుల నాథులగు నమ్మాళ్వారు భాగవతోత్తములను మిక్కిలి ఆదరముతో "తిరుప్పుళై మన్నర్" "నిలత్తేవర్", "పెరుమక్కళ్", "తొణ్డర్ మిక్కార్", "శిఱుమామనిశర్", "వేదవిములర్", ఇత్యాది బిరుదములను ఆదరముతో నొసంగి గౌరవింపగా అట్టివారిని మనవంటి ప్రాకృతపురుషులుగా తలంచుట మహాపచారముకాదా?

కావున అట్టివారిని మన కులదేవులని ఆశ్రయించుట శ్రీవైష్ణవలక్షణము. వారిని తనతోటివారిగా తనుకొనుట అనర్థహేతువు.

భగవద్విషయము.

శ్రీమతి అమరవాది లక్ష్మీనరసమ్మగారు (నరసాపురం)

శ్రియఃపతి దివ్యాజ్ఞను శిరసావహించి లోకోజ్జీవనార్థమై ఆళ్వారులుగా నవతరించిన దివ్యసూరిబృందము కేవలము భగవంతునిగూర్చి తా మనుభవించిన యనుభవములనే గ్రంథరూపములుగా ద్రావిడభాషలో లక్షణోపేతములగు కావ్యములుగా రచించిరి. వాటికే "నాలాయిర దివ్యప్రబంధములని" పవిత్రమగు తిరునామ ముంచబడెను. ఆళ్వారాచార్యులలోను ప్రపన్న జనకూటస్థులగు నమ్మాళ్వార్లు ప్రధానులో అట్టి వారనుగ్రహించిన ఋగ్యజుస్సామాథర్వణాఖ్య వేదసారములైన క్రమముగ తిరువిరుత్తం (100 పాశురములు) తిరువాశిరియం (7 పాశురములు) పెరియతిరువందాది (87 పాశురములు) తిరువాయిమొళి (1100 పాశురములు) అను తిరునామములతో నలరారు నాలుగు ప్రబంధములును ప్రధానములుగా పరిగణింపబడుచున్నవి. ఇందు మొదటి మూడు ప్రబంధములకు పెరియవాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యానము వ్రాయించిరి. "వేదానాం సామవేదోఽస్మి" వేదములలో సామవేదము నేనని భగవంతు డభిమానించిన సామవేదసారమగు తిరువాయిమొళి దివ్యప్రబంధవ్యాఖ్యానములకే భగవద్విషయము అను దివ్యనామ మొసంగబడెను.

మనమిప్పుడా దివ్యప్రబంధ వ్యాఖ్యానము లెట్లుదయించెనో విచారింతము. ఆళ్వారుల సమయమువరకు అనగా ఆగ్రంథము లవతరించిన నాలుగువేల సంవత్సరములవరకును మన పూర్వాచార్యు లందరును అట్టి దివ్యప్రబంధముల రహస్యార్థములను ఉపదేశపూర్వకముగా గ్రహించుచు తగిన అధికారులకు మాత్రమే ఉపదేశించుచు వచ్చిరి. అందుచే కాలక్రమముగ ఆ యర్థము లుపదేశింపగలవారును ఉపదేశకులును విరళము కాజొచ్చిరి. శ్రీరామానుజుల సమయమునకా ఉభయవిభూతి ధరములగు గ్రంథములు, ప్రాచీనులు కూడ సాంప్రదాయము లన్ని

విశుద్ధార్థముల జెప్పదొడంగిరి. ఇక పామరుల మాటలేమి! ఈస్థితిని గాంచి ఆకాలపు కొందరు భాగవతోత్తములు ప్రార్థింపగా ఉడయవరులు తమ కంతరంగప్రియశిష్యులును జ్ఞానపుత్రులు ననదగు "తిరుక్కురుగైప్పిరాన్ పిళ్ళాన్" అను వారిని 'పిలచి' మీరు నాథమునివంశమున యవతరించిన ఆళ్వందారుప్రియశిష్యులగు పెరియతిరుమలనంబి గారి కుమారులు గావునను సహజముగ దివ్యప్రబంధపరిచయము గలవారుగావునను నావలన దిద్దుబాటు గావింపబడిన తదర్థములనెల్ల చక్కగా నెఱింగినవారు గావునను మీరే ఈతిరువాయ్మొళిదివ్యప్రబంధమునకొక చక్కని వ్యాఖ్యానమును శ్రీవిష్ణుపురాణసంఖ్యకు చేరునట్లు ఆరువేల గ్రంథముగా రచింపుడని ఆజ్ఞనొసంగిరి. అంతవారు ఆచార్య తిరువడిగళ్ళను ధ్యానించుకొని వారే వ్రాయించుచున్నట్లు భావించి 'ఆఱాయిరప్పడి' యను పేరుగల నొక వ్యాఖ్యానమును రచించి ఉడయవరుల శ్రీపాదములయందు సమర్పించిరి. ఉడయవరు లాగ్రంథమును కటాక్షించి మిగుల యానందించి దానికి 'భగవద్విషయ' మను తిరునామ ముంచి యాదరించి ఆ తిరుక్కురుగైపిరాన్పిళ్ళైగారికి ఉభయవేదాన్తసింహాసనాధిపత్యము నొసంగిరి

భట్టరువారి శిష్యులైన (వేదాంతియను) నంజీయర్ తిరువాయ్మొళిప్రబంధమునకు శ్రీభాష్యప్రక్రియగా తొమ్మిదివేల గ్రంథమగుటచే 'ఒంబదినాయిర' మనబడునొక వ్యాఖ్యాన గ్రంథమును రచించి దానిని చక్కగా ఎత్తివ్రాయించదలంచుచుండగా కావేరికి దక్షిణగట్టునున్న గ్రామమునుండి తరుచు వీరి మఠమునకు వేంచేయుచుండు నంబూరు వరదరాజులు చక్కగా వ్రాయగలరని తెలిసియు వారు పంచసంస్కారసంపన్నులు కాకపోవుటచే భగవద్విషయమగునీగ్రంథమును వారిచే వ్రాయించుటకు సందేహించిరి.

ఆసంగతిని గ్రహించి వరదరాజులు వారిని ప్రార్థించి పంచసంస్కారసంపన్నులై ఆగ్రంథమును తమ యింటివద్ద వ్రాసి తెచ్చెదనని విన్నవించి ఆ సంపూర్ణగ్రంథమును తీసుకొని యింటికేగుచుండగా కావేరిప్రవాహము నిండుగా వచ్చుటచే ఈదుకొని పోవలసివచ్చెను. భద్రముగా నాగ్రంథమును తలపై బెట్టుకొని బట్టతో గట్టిగా కట్టి ఈదుచు కావేరిమధ్యకు వచ్చుసరికి కెరటములచే త్రోసివేయబడి ఆగ్రంథము ప్రవాహములో కొట్టుకొనిపోయెను. అంత నామహాశయుడు బెంగతో యిల్లు చేరి విచారించుచుండెను. అత్యద్భుత బుద్ధిశాలిగావున ఆచార్యానుగ్రహముచే తాను వినినదంతయు స్ఫురణకురాగా క్రమముతప్పకుండ పూసగ్రుచ్చినట్లు ఆ గ్రంథమును వ్రాసి తీసుకొనిపోయి ఆచార్యులకు సమర్పించి నిజస్థితిని విన్నవించిరి. వారా గ్రంథమును సాంత మవలోకించి తుచ తప్పకుండుట కాశ్చర్యపడి ఆనందపారవశ్యముచే ఆ వరదరాజుల నాలింగనము చేసుకొని 'నాబిడ్డా' యను నర్థముగల 'నంబిళ్ళై' యను తిరునామము నుంచిరి. అప్పటినుండి యా వరదరాజులు నంబిళ్ళైయను పేరుతో వ్యవహరింప బడుచుండిరి. ఆ గ్రంథము 'ఒన్బదినాయిరప్పడి' యని ప్రసిద్ధి గాంచెను.

పిమ్మట వాదికేసరి అళగియ మణవాళజీయరనువారు లోకోపకారముగా పెద్దల యనుమతిని బడసి సాంప్రదాయానుగుణముగా శ్రీభాగవత ప్రక్రియతో పండ్రెండు వేల గ్రంథమగుటచే 'పన్నీరాయిర' మనబరగు వ్యాఖ్యానము నొకదానిని రచించిరి.

పై వ్యాఖ్యానములు మూడును సంగ్రహముగా నుండుటచే నంబిళ్ళై గారు తమ కత్యంత ప్రియ శిష్యులును సర్వసమర్థులునునగు పెరియ వాచ్చాన్ పిళ్ళై గారిని పిలచి వెనుకటి వ్యాఖ్యానములకంటె కొంచెము విపులముగా రామాయణసంఖ్య ననుసరించి ఇరువదినాలుగు వేల గ్రంథముగా నొక వ్యాఖ్యానమును తిరువాయ్ మొళికి వ్రాయుడని నియమింప వారు 'ఇరుపత్తునాలాయిర' మనబడు నొక వ్యాఖ్యానమును రచించి సమర్పించిరి.

ఒకతరి నంబిళ్ళైగారి యంతరంగశిష్యులగు వడక్కుతిరువీధిప్పిళ్ళైభట్టరువారు పగలెల్లను నంబిళ్ళగారి తిరువాయ్ మొళి కాలక్షేపమును సేవించుచు రాత్రులయందంతయు అగ్రంథమునంతను వ్రాసి ముగించి నంబిళ్ళగారికి చూపించిరి. ఆగ్రంథము ముప్పదియారు వేల సంఖ్యతో శ్రుతప్రకాశిక ప్రక్రియకు చేరియుండెను. నంబిళ్ళగారు దానిని చూచి అది అతివిస్తారమును అతిసంక్షేపమును గాక తాము చెప్పిన యర్థములన్నియు చక్కగ పొందుపరచబడి యుండుటకు మిక్కిలి సంతసించియు తమ నియామనము లేకయే వ్రాయబడినదగుటచే దానిని తీసుకొని ఒకమూల పడవైచి యుంచిరి. ఈయుణ్ణి మాధవప్పెరుమాళ్ అను భాగవతోత్తములు ఆసమయమున నంబిళ్ళగారి వద్ద కాలక్షేపము చేయుచు ఈగ్రంథమును విని ఇది లోకోపకారకమని యెంచి శ్రీరంగనాయకులను నిత్యము సేవించి వారిమూల నంబిళ్ళగారు ఈగ్రంథమును తమకు ప్రసాదింపునట్లు పురుషకారమును చేయుమని ప్రార్థించగా ప్రార్థించగా శ్రీరంగనాథునకనుగ్రహము కలిగి ఒకనాడు నంబిళ్ళగారు తమసన్నిధికి వేంచేసినప్పుడు అర్చకముఖమున ఆగ్రంథమును మాధవపెరుమాళ్ళకు ప్రసాదించుమని ఆనతిచ్చిరి. అంత నంబిళ్ళగారు ఆయాజ్ఞను శిరసావహించి ఆ ఈడు ముప్పత్తారాయిరప్పడిని వారికి ప్రసాదించిరి. ఆ గ్రంథమే యిప్పుడు మనచే 'భగవద్విషయ' మను పేరుతో వ్యవహరింపబడుచు కాలక్షేపము గావింపబడుచు పూజింపబడుచున్నది.

నడువిల్ తిరువీధిప్పిళ్ళైభట్టర్ అనువారుకూడా శ్రద్ధగా నంబిళ్ళైగారి కాలక్షేపమును విని సమగ్రముగా వ్రాయగా నది భారతమువలె సపాదలక్షగ్రంథమయ్యెను. దానిని నంబిళ్ళైగారు చూచి 'అహో! ఇంత గ్రంథము నెవ్వరు కాలక్షేపము చేయుదురు? శిష్యాచార్యసాంప్రదాయము చెడిపోదా! నేను నోటితో చెప్పినదంతయు మీరు వ్రాయగలిగితిరి. కాని నామనస్సులో నున్నది తెలుసుకొని వ్రాయలేదుగదా! నా యనుమతి లేకనే మీరేల యీగ్రంథమును వ్రాసితిరి? అని ఆగ్రంథమును తీసుకొని సున్నపునీరు జల్లించి భూమిలో పాతిపెట్టించి మన్ను చేయించివేసిరి. ఇట్లెన్నేనియు అప్రామాణికములైన వ్యాఖ్యానములున్నను ప్రామాణికములైనవి మాత్రము ఆరాయిరప్పడి' 'ఒన్బదినాయిరప్పడి' 'పన్నీరాయిరప్పడి' 'ఇరుపత్తునాలాయిరప్పడి'' ఈడుముప్పత్తారాయిరప్పడి' యను 5 వ్యాఖ్యానములుమాత్రమే. అందు కాలక్షేపమునకు ఈడుముప్పత్తారాయిరప్పడియు పారాయణకు ఆరాయిరప్పడియు వాడబడుచున్నవి. ఇవియే భగవద్విషయ మనబడును.

శ్రీ రామునికళ్యాణగుణములు

(శ్రీమతి. శ్రీమత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు. ముదునూరుపాడుఅగ్రహారం.)

శ్రీరామాయణమందు అయోధ్యాకాండమునందు దశరథచక్రవర్తి శ్రీరామచంద్రమూర్తికి యౌవరాజ్యపట్టాభిషేకము చేయనెంచి తమయొక్క సామంతులను ప్రజలను రప్పించి తమ అభిప్రాయమును వారలెల్లరకు తెలిపినవెంటనే వారందరు మిక్కిలి ఉత్సాహపూరితులై 'రాముడే మాకు రాజుకావలెను. రాజు కావలెనని ఏకకంఠ్యముగా చెప్పిన వెంటనే దశరథమహారాజు అపరిమితానందమును పొందినవాడై "అనేకవేల సంవత్సరములనుండియు ఏకఛత్రాధిపత్యముగా తండ్రివలె మిమ్ములనందరను నేను రాజ్యపరిపాలన చేయుచున్నాను గదా మీరందరు ఇంత ఆతురతతో యీప్రకారముగా జెప్పుటకు కారణమేమి?" అని ప్రశ్నచేయగా వారందరు "బహవో నృప కళ్యాణగుణాః పుత్రస్య సంతి తే" అనునట్లు నీపుత్రుడైన శ్రీరామచంద్రమూర్తియొక్క కళ్యాణగుణములే మమ్ముల నిట్లు చెప్పునట్లుచేసినవి గాని మీయొక్క లోటువలన కాదని విన్నవించినట్లు సూచించబడియున్నది.

మరియు శ్రీరాములవారు సీతాపిరాట్టి లక్ష్మణస్వామివారితో గూడుకొని అరణ్యవాసమునకు వేంచేసినప్పుడు శృంగిబేరపురాధీశుడైన గుహుడను నిషాదరాజు తాను శ్రీరామచంద్రమూర్తికి ఆతిథ్యమిచ్చి సత్కరించిన పిమ్మట ఆరాత్రి సీతాపిరాట్టితో గూడ శ్రీరామచంద్రుడు నిద్రించుచున్నసమయమందు గుహుడున్ను లక్ష్మణస్వామివారున్ను గుహునిపరివారమున్ను కూడా ఒకరినొకరు నమ్మకుండా శ్రీరామచంద్రమూర్తిని కాపాడవలెననే వుద్దేశ్యముచేత రాత్రియంతయు నిద్రమేల్కొనియే యుండినట్లు శ్రీరామాయణమందు సూచించబడియున్నది. ఈవిషయమునే మన పిళ్ళలోకాచార్యులవారు 'ఇళయపెరుమాళై గుహప్పెరుమాళ్ అతిశంకైపణ్ణ ఇరువరైయుమ్ అతిశంకైపణ్ణి శ్రీగుహప్పెరుమాళ్ పరికరమ్ పెరుమాళై నోక్కిత్తిరే' అనిసూచించియున్నారు. వీరెల్లర నీప్రకారముగా నడచుకొనునట్లుచేసినవి శ్రీరామచంద్రుని తిరుకళ్యాణగుణములేగదా! ఇదియునుగాక అరణ్యకాండమునందు రావణుడు సీతాపిరాట్టిని గొనిపోవుటను సహింపజాలక రావణునితో యుద్ధముచేసి తనప్రాణములను గోల్పోయిన జటాయువునకు శ్రీరామచంద్రమూర్తి జన్మవృత్తాదులను బట్టి యుత్కృష్టులైనవారికి సత్పుత్రశిష్యాదులొనర్చునట్టి బ్రహ్మమేధసంస్కారమును వారికి జటాయువునందుండెడి ప్రీతిమూలమున తమ్ముడగు లక్ష్మణస్వామి తమతోకూడనే యున్నప్పటికిన్ని తామే స్వయముగా నాదరముతో నొనర్చినారుగదా! యింకను రఘువంశోద్ధారకులున్ను ఆచారప్రధానులగు పెరుమాళ్ళు "శబర్యా పూజిత స్సమ్యక్ రామో దశరథాత్మజః" అనునట్లు కిరాతస్త్రీగానుండినను గురుశుశ్రూషవలన నెక్కువ జ్ఞానము కలదై తనజిహ్వకింపుగానుండు ఫలమూలాదులను అన్నింటిని వీరికిగాను యేరి తెచ్చి వీరి రాకకై నిరీక్షించుచున్నట్టి శ్రీశబరి తనయాదరణమునకు తగినట్లు తానే స్వయముగా వడ్డించి యారగించునట్లుచేయగా ఆభిజాత్యాదులవలన సంప్రాప్తించునట్టి యభిమానమునించుకైనను తెలియనివారై ప్రీతితో నారగించిరి. మరియును కాకాసురుడు సీతాపిరాట్టి విషయమున చేసిన తీరని అపరాధమునకు "స తం నిపతితం భూమౌ శరణ్యశ్శరణాగతం, వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్" అనునట్లు పిరాట్టివిషయమున అపరాధమును సంపూర్ణముగా నొనర్చి బ్రహ్మాస్త్రమునకు విషయమై బయట

ముల్లోకములలోను నెచ్చటను రక్షించువారిని గానక వచ్చి శ్రీపాదములను శరణుజొచ్చిన కాకాసురుని రక్షించినారు. యింతకంటె క్షమా గుణ మేది కలదు?

ఇదియునుగాక యుద్ధకాండమునందు హనుమంతుడు సీతాపిరాట్టియొక్క వృత్తాంతము నంతను తెలుసుకొని వచ్చి ఉన్నది ఉన్నట్లుగా సీతా వృత్తాంతము నంతను చెప్పిన పిమ్మట శ్రీరామచంద్రుడు విని మిక్కిలి ప్రీతుడై హనుమంతుంగూర్చి సుగ్రీవాదులతో "హనుమంతు డొకడుదక్క మహాసముద్రమును దాటగలవానిని మరెవ్వరిని నేను చూడలేదని" స్తుతిచేసినారు. కార్యమును సాధించి వచ్చిన భృత్యునియెడల స్వామి యేప్రకారముగా గౌరవమునుచూపించవలయునో యుపదేశించుటకై శ్రీరామచంద్రమూర్తి ఇట్లు సాయించియున్నారు.

మరియును శరణాగతరక్షణమందు శ్రీరామచంద్రునిదే గొప్ప నియమము అను విషయమును వెల్లడిచేసినారు. అదెట్లన- శ్రీరామచంద్రమూర్తి రక్షకత్వమే స్వరూపముగా గలవాడు కావున విభీషణుడు శరణాగతి చేసిన వెంటనే వానరులెల్లరు వారివారి అభిప్రాయములను చెప్పి విభీషణుని స్వీకరింపరాదని తెలియజేసినప్పటికి రాముడు " మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన, దోషో యద్యపి తస్య స్యాత్ సతా మేత దగర్హితమ్" అని అభయప్రదానము నొసంగియున్నారు.

మరియు సుగ్రీవమహారాజు సువేలాచలపర్వతశిఖరమునందుండి లంకాపురమునందున్న రావణుని జూచినంతనే "ఈ దురాత్ముడు నాస్వామి యెదుట రాజోపచారములతో నెట్లుండవచ్చునని" అని మిక్కిలి కోపాతిశయమున అందరును జూచుచుండగనే యాపర్వతశిఖరమునుండి తట్టాలున లేచి రావణుడున్న గోపురముపైకి నెగిరి రావణుని కిరీటమును తనకాలితో క్రిందపడద్రోసి రావణునితో ద్వంద్వయుద్ధ మొనర్చి తానవలీల తిరిగి వానరసేనలతోగూడియున్న శ్రీరాములవారియొద్దకు వాయువేగముగా వచ్చిన వెంటనే శ్రీరామచంద్రమూర్తి సుగ్రీవుని జూచి 'త్వయి కించి త్సమాపన్నే కింకార్యం సీతయా మమ, భరతేన మహాబాహో! లక్ష్మణేన యవీయసా- శత్రుఘ్నేన చ శత్రుఘ్న! స్వశరీరేణ వా పునః" అని సాయించినారు. దీనిచే సీత్యాగనపాయినియగు సీతనుగూడ నాదరింపక అప్పుడాశ్రయించిన యొక వానరమాత్రునియందు అత్యంతాభినివేశమును జూపు రాముని వాత్సల్యాతిశయము చెప్పబడుచున్నది.

మరియు రావణవధానంతరము శ్రీరామచంద్రమూర్తి హనుమంతుని ముందుగా శృంగిబేరపురమున గుహునికి తమయొక్క ఆగమనమును జెప్పి పిదప భరతునకు జెప్పుమని ఆజ్ఞ యిచ్చినారు. "నిషాదరాజగు గుహుని జూచి నేను జెప్పుమనినట్లు నీవు నాక్షేమము నతనికి జెప్పుము ఆ గుహుడు నేను మరల కుశలముగా వచ్చితినని విన్నంతనే మిక్కిలి సంతోషము నొందగలడు. అతడు నాకు నాయంతటివాడగు చెలికాడు" అనెను ఇచ్చట 'ఆత్మసమః' అని శ్రీరామచంద్రమూర్తి గుహుని గూర్చి సాయించుటచే గుహుని హీనజాతిని పాటింపక ప్రేమాతిశయమున తమవలె సిక్ష్వాకుకులీసునిగా తలచెనని యర్థము. ఇంతకంటె మహాగుణ మేదిగలదు? శ్రీరామచంద్రుని కళ్యాణగుణములను లెక్కించి చెప్పటకు బ్రహ్మాది దేవతలకే సాధ్యపడనప్పుడు తక్కినవారికెట్లు సాధ్యపడును? ఈవిషయము?

రామభక్తుడగు బమ్మెరపోతనామాత్యుడు శ్రీమ
ద్రామాయణమును [illegible] చదువకగాని
లేకున్న బ్రహ్మదేవుని [illegible] అని మన సృష్టిలో ఒక
సత్యము కలదు.

మరియు శ్రీరామగంభీర [illegible] వశాది క్షేత్రము
ఫలుందరిని వర్ణించి శిష్యులను రక్షించుచు సమస్త
రాజ్యమును సంతోషముతో పరిపాలించెను. రా
మరాజ్యమునందు ప్రజలు దీర్ఘాయురారోగ్యములు
కలిగి రాముని నుతించుటనే చెప్పుకొనుచు ప్ర
వర్తించుచుండిరి. [illegible] ధర్మపరాయ
ణులై సుఖలక్షణసంపన్నులై యుండిరి.

స్త్రీల కర్తవ్యము.

(శ్రీమతి [illegible] గంగనాయకమ్మగారు) ([illegible] నుండి.)

ఆనందానికి అందరూ అర్హులే. అది అందరికీ కావలసిందే
స్త్రీలేమిటి పురుషులేమిటి? పిపీలికాదులు బ్రహ్మపర్యంతము
ఆ అనుభవానికి అందరూ తహతహలాడుతూనే ఉంటారు
ఇక్కడ ఆనందంలో తారతమ్యం ఉంది. అది లేని ఆనందం
మోక్షానందం ఒక్కటే. గీతలో భగవానుడు "అపిచేత్సు
దురాచారో భజతే మామనన్యభాక్। సాధురేవ సమంతవ్య
స్సమ్యగ్వ్యవసితో హి సః॥"
అని [illegible] పెట్టి
"స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేపి యాంతి పరాంగతిం"
అని వేదాధ్యయనానికి అర్హత లేని స్త్రీలకు శూద్రులకు కూడా
మోక్షానుభవాన్ని ప్రసాదిస్తూ ఉండగా అదేం కర్మమో
గాని ఒక్క పతివ్రత [illegible] దగ్గర [illegible] మీరు
వినకూడదు, మీరు చదవకూడదు మీరు అనకూడదు, మీరు
చూడకూడదు, మీరు చేయకూడదు, అంటూ దూరంగా
విసరి కొట్టేవారే గాని ఆదరించి చేరదీసుకొనే వాళ్ళెక్క
డు లేనబడరు గదా ఇల్లాగ డవగా గడవగా
మన పుణ్యదినశేషం వల్ల అర్థగంభీరుడు హృదయం
కరిగి స్త్రీలం మనకోసమే అన్నట్టుగా ఆ ఆదిశేషుని
శ్రీరామానుజులుగా అవతరింపచేశాడు. ఆయన [illegible]
లించి, శ్రుతి స్మృతి ఇతిహాస పురాణాగమాలన్నిం
టిని పరిశోధించి పరిశీలించి [illegible] ఇటు
బ్రాహ్మణులేమిటి ఇటు చండాలురేమిటి అటు పురుషులేమిటి,
ఇటు ఆడవాళ్ళేమిటి, అటు ప్రయోజకులేమిటి, ఇటు అప్రయో
జకులేమిటి అందర్నీ కడుపులో పెట్టుకొని ఆర్తి కలిగింప
[illegible] ఒకటే రాజమార్గాన్ని చూపించారు. ఆనాడు ఆయన
వేసిన బీజం తన సుగుణాల వల్ల ఎన్ని అనావృష్టి కాలాలకైనా
[illegible] పెట్టక అంకురించి చిగిర్చి పూసి కాసి
[illegible] ది. అవేవొకేం [illegible] తగిలిందో [illegible]
గా దిగనాశనం ప్రారంభించింది. ఇట్లాంటి తరుణంలో
ఆచార్యుని అనుగ్రహం వల్లనే మన విశిష్టాద్వైత
ప్రచారక సంఘం ఒకటి తలఎత్తి తిరిగి ఆ వృక్షానికి నీరుపోయ
డం ప్రారంభించింది. మంచి రోజులు ఆసన్నమయ్యాయి
అంటట దానికి అవకాశనిపిస్తుంది. దినదినాభివృద్ధి అవు
తోంది. 'స్త్రీ పురుష్యాను వాక్షేయ జాయతే వర్ణసంకరః'
అన్నట్లు పురుష [illegible] ఏం ప్రయోజనం [illegible]
సామ్రాజ్యానికి అధిపత్యం ఉంది. అందుచేత మనం ఉపేక్షి
స్తే గాలి ఆడదు. సూర్యుడు ఉదయించడు. ఏదీ జరగదు.
మనం తలిస్తే ఆకాశం క్రింది భూమి పైకి [illegible] తణం
పట్టదు. అయితే [illegible] జరుగుతు
తుంటుం. చూడండి పురుషులచే స్త్రీ [illegible] చేయబడ్డ
ప్రచారం [illegible] అతి [illegible] చేస్తుంది
[illegible]
అని [illegible] విజాతి [illegible]
మరి. అందుకు మనం ఏ [illegible] తో చింది చెట్టు
తొను సాపకారంగా [illegible] చూపించండి.

స్త్రీ విద్య

మన [illegible] చాలామంది ఆడవాళ్ళు చదువుకుంటున్నారు
ఇదేం [illegible] కలికాలం అనుకుంటారు
[illegible] ఇక [illegible] తనంలో మరీ ఎక్కువ.

"[illegible] తస్య కృతే [illegible] కచ్ఛన"
అన్నట్లు నిత్యం అక్షరదర్శనం చేసే వాడికే [illegible]
[illegible] ఎప్పుడూ [illegible] భగవంతుణ్ణే అనుభ
విస్తూ ఉండే. ఉత్తము [illegible] అక్కడ [illegible]
[illegible] అందరూ [illegible]
[illegible] చదువు చదివేది అందరికీ [illegible]

విద్యాశిక్షా విధానము.

అయితే ఒకటి అవిద్య ఎల్లాంటిది? ఎల్లా అభ్యసించాలి అన్నది ముఖ్యంగా విచారించ వలసిన విషయం ఎల్లాంటి విద్య ఉండాలంటే సదాచారం అంటే ఏమిటో దాన్ని ఎల్లా ఆచరించాలో పూర్వం అల్లా ఆచరించి ఎల్లాంటి ఫలం ఎవరెల్లా పొందేరో తెలుసుకోడానికి, ఒకరికి చెప్పడానికి, సత్కాలక్షేపం చెయ్యడానికి, మంచిసంతానం పొందడానికి, వాళ్ళకి రోగం నొప్పి లేకుండా పెంచడానికి, వాళ్ళకి మంచి నడత నడిపించడానికి, ఆపదల్లో ధైర్యంగా ఉండడానికి భక్తి కొద్దీ చేసుకుందామనుకుంటే [illegible] చదువు రావాలి [illegible] ప్రతి విద్య ప్రతి ఆడదానికి అవసరం [illegible] లేదేమో. ఇందుకేవో కొంత సంస్కృతసాహిత్యం ఆంధ్రసాహిత్యం, గృహవైద్యం భగవద్గీత, సాంప్రదాయ వేదాంత గ్రంథాలు, స్తోత్రపాఠాలు మొ॥ లైనవన్నీ, లేసుల్లాంటి అల్లికలు, [illegible] కొంత [illegible], భగవంతుడి గుణానుసంధానానికి స్వతంత్ర సంగీ[illegible] [illegible] టివి తను నేర్చుకొని ఇతరులకి నేర్పించే [illegible] ఉండాలనుకుంటే నేర్పడం ఇల్లాంటి స్త్రీలు తప్పకుండా నేర్చుకోవలసిన నా ఉద్దేశం.

ఇవి నేర్పుకోడానికి మాత్రం [illegible] [illegible] వనిగిమాంది [illegible] [illegible] ఆశించాన్ని మనం అందరం [illegible] [illegible] తల్లిదగ్గరో తండ్రిదగ్గరో, పినతండ్రి దగ్గరో, అన్నతమ్ముళ్లదగ్గరో, కొడుకుదగ్గరో, చదువుకొన్న వాళ్ళెవరైనా [illegible] [illegible] ఉంటే వాళ్ళదగ్గర [illegible] ఉత్తమం. [illegible] మన లక్షణాలుండి [illegible] స్వభావము [illegible] చదువుకున్న అనవాళ్ళు [illegible] [illegible] ఇంటికి రప్పించుకొని నేర్చుకోవడం [illegible]. [illegible] [illegible] — కేవలం స్త్రీలే స్త్రీలకు బోధించే పద్ధతి [illegible] అందులో నేర్చుకోవడం ఇంక [illegible]. [illegible] ఆ యుక్తవయస్సు వచ్చే [illegible] అంతా అయి [illegible] [illegible] తీరకుంటే ఉత్త [illegible] [illegible] ఉత్తమపద్ధతిలోనే చదువుకోడం మంచిది.

పితరంతవ్రులకర్తవ్యం.

ఇంక సంతోషం లేని విలంటువు లున్నారు పాపం నిజంగా వరమేశ్వరా వాళ్ళస్థితి నీచాతినీచం. భర్త పోగానే తండ్రినో అన్నదమ్ములనో భావమరుదులనో ఆశ్రయించి తన గంపెడాస్తితోనో, లేకపోతేనో వాళ్ళంటూ చేరుతారు. తమ ధన కనక వస్తు వాహనాలు వాళ్ళకధీనం చేస్తారు. అరవచాకిరీచేస్తారు. తనకు స్వంతమున్నా వాళ్ళ పిల్లల ముస్తాబులోనూ, తన మొగుడు తనపిల్లలకి నోచుకోకపోయినా వాళ్ళకి వాళ్ళపిల్లలకి మురిపాలు [illegible] దాసీదండలాగ చాకిరీచేస్తూ వాళ్ళసుఖదుఃఖాలే తనసుఖదుఃఖాలనుకొంటూ ఒక్కగడియ కాలమైనా దేవుణ్ణి ధ్యానించుకోడానికి తీరిక లేకుండా ఒక్క దివ్య దేశయాత్రకైనా దిక్కులేకుండా [illegible] వ్యర్థజీవితాన్ని గడుపుతున్నారు. అట్టివారికి ప్రత్యేకంగా ఆశ్రమాలు ఏర్పరచి అందులో వైదుషళ్ళి వారికి నేర్పించి అధ్యాత్మజ్ఞానంతో ప్రశాంతం[illegible] వాళ్ళ జీవితాన్ని గడుపుకోనే ఏర్పాట్లు తప్పక చెయ్యాలి. వారు అందులో [illegible] వ్యాలైతే [illegible] సంపాదించుకోడానికి [illegible] కల్పించాలి [illegible] ఆశ్రమాలకి వచ్చి [illegible] చెయ్యడానికి [illegible] దేశాలు [illegible] ఏర్పా[illegible] చెయ్యాలి. చిన్న పిల్లలు ఉపయాస్త్రం [illegible] ఏదో [illegible] కాలం [illegible] నిత్యానుసంధానానికి వంది [illegible] చేసుకునే దేశాలు, స్తోత్ర [illegible] [illegible] కాలాలుండాలి. [illegible] ఉండాలి. వ్రతనియమాలు పాటి[illegible] ఉండాలి. ఇల్లాంటి" సంగా స్త్రీలకు పిల్లలికి వేరే ఆశ్రమాలు పెట్టినా వరే.

ప్రచారము.

[illegible] ఇల్లాంటి [illegible] విద్యా విధానాన్ని [illegible] [illegible] బోధించే పత్రిక ఒకటి [illegible] ఆడవాళ్ళనిమిత్తం అందరికి అందుబాటు[illegible] ఉండాలి. ఆడవాళ్ళకి యింట్లో ఉండే చదువుకోడా[illegible] [illegible] ఉండాలి.

[illegible] ఆశ్రమా వాసుల్లో పెద్దవయస్సు అనుభవం [illegible] [illegible] వాళ్లు [illegible] అప్పుడు [illegible] చేస్తూ ఉండాలి. అదేనా ఏదో [illegible].

ముగింపు.

ఇల్లాంటి పద్ధతుల్ని జాగ్రత్తగా నడిపిస్తే ఆడవాళ్ళు బాగుపడతారు. వాళ్ళవల్ల పురుషులు బాగు[illegible] వాళ్ళవల్ల దేశం బాగుపడుతుంది. ఆధ్యాత్మికంగా అభి[illegible] [illegible] [illegible] అధిభౌతికంగా [illegible] [illegible] డానికే.

స్వస్తి.



ప్రశ్నోత్తరములు

తిరువారాధన

53 ప్ర. శతుఘ్నులు భరతసేవయందును, మధురకవులు పరాంకుశుల సేవయందును నిమగ్నులై 'తేవుమత్తఱియేన్' అని యున్నట్లు అన్తిమ ఉపాయముగా పరిగణింపబడు సదాచార్య సమాశ్రయణమును గావించిన చేతనునకు ఇంక భగవత్కైంకర్యముగాని ఇతరభాగవత కైంకర్యముగాని చేయు నవసరము లేదుగదా?

ఉ. అట్లనరాదు- వారిరువురును అట్లుగావించలేదు- వారును భగవద్భాగవత సేవలగావించిరి- అట్లు గావించుటలో వారి ఉద్దేశము మాత్రము అది తమ ఆచార్యుల ముఖోల్లాసకు కారణమగు నదియే అనగా నదియు తమ ఆచార్యకైంకర్యమనియే వారి యభిప్రాయము. కావున అన్తిమోపాయనిష్ఠుడు ఆచార్యునకు ప్రీతికొరకు భగవత్కైంకర్యమును, అప్రీతి మిక్కుటమగుట కొరకు భాగవతకైంకర్యమును చేసియే తీరవలెను.

54 ప్ర. అయినచో తనయాచార్యులకైంకర్యము నే యుద్దేశముతో గావించవలెను?

ఉ- దానిని తన స్వరూపమునకు తగినదనియు, తన కడదియే ఫలమనియు, తనను జ్జీవింపజేయునది యనియు భాగవతోత్తముల ముఖోల్లాసహేతువనియుగావింపవలెను-

55 ప్ర- సరియే, ఈతనికి తిరువారాధన ఏమి?

ఉ- తన ఆచార్యులు ప్రసాదించిన శ్రీపాదములును, (లేక పాదుకలును) వారి యాచార్యులగు ఆళ్వార్లను ఎంబెరుమానార్లను (అనగా- రామానుజ- పరాంకుశులవిగ్రహములు). లేక

"యేనైవ గురుణా యస్య న్యాసవిద్యా ప్రదీయతే। తస్య వైకుంఠదుగ్ధాబ్ధిద్వారకా స్సర్వ ఏవ సః" (అనగా-ప్రపత్తి పరమగు మంత్రరత్నము ల నుపదేశించిన ఆచార్యులే తనకు సర్వమును) అని వారితిరువడిగళ్ళను మాత్రమే తనకు తిరువారాధనగా పరిగ్రహించవలెను.

56 ప్ర- ఇందుల కేమి ప్రమాణము?

ఉ- పెద్దలచే ప్రమాణ తమముగా పరిగణింపబడిన శ్రీమద్రామాయణ మందలి శ్రీభరతుల యనుష్ఠానమే యిందులకు ముఖ్యప్రమాణము.

57 ప్ర- ఈ అంతిమోపాయ నిష్ఠుడు తిరువారాధన, ఆరగింపు, జరుపునప్పుడు ముందు వెనుకలలో పాటించవలసిన క్రమమెద్ది?

ఉ- ముందు 'శ్రీమత్పరాంకుశ చరణౌ శరణం ప్రపద్యే, పూర్వాపరాచార్య విశిష్టాయ శ్రీమతే పరాంకుశాయనమః' అని నమ్మాళ్వారుల కారగింపు సమర్పించి
'శ్రీమద్రామానుజ చరణౌ శరణం ప్రపద్యే పూర్వాపరాచార్య విశిష్టాయ శ్రీమతే రామానుజాయనమః' అని రామానుజుల కారగింపు సమర్పించి
'శ్రీమద్వర్య వరముని చరణౌ శరణం ప్రపద్యే పూర్వాపరాచార్య విశిష్టాయ శ్రీమతేవరవరమునయేనమః' అని మణవాళమహామునుల కారగింపు సమర్పించి
'అస్మద్గురుభ్యోనమః, అస్మత్పరమగురుభ్యోనమః' అస్మత్సర్వగురుభ్యోనమః అని తనకు మంత్రోపదేశమును గావించిన ఆచార్యులకును- పిమ్మట అర్థప్రదాచార్యులకును, ఇతరాచార్యులకును వారివారి దివ్యనామములనుచ్చరించి ఆరగింపు సమర్పించవలెను.

58 ప్ర- ఇతరాచార్యు లనగా ఎవ్వరు?

ఉ- అష్టశ్లోకీ వ్యాఖ్యానమును, శ్రీమద్రామాయణమును, తిరువాయ్‌మొళి మొదలగు నాలాయిర ప్రబంధములను, పదునెనిమిది రహస్య గ్రంథములను (లేక అందొక రహస్యమును) ఉపదేశరత్నమాలను, తిరువాయ్‌మొళినూత్తందాదిని వీటికి వ్యాఖ్యానములు మొదలగు స్వరూపగ్రంథములను చెప్పినవారు. వీరందరును ఆచార్యులే, కావుననే స్వరూపగ్రంథము లను విలక్షణుల సన్నిధిలో కాలక్షేపము గావింపవలెను.

59 ప్ర- మంత్రముకంటె అర్థమే ప్రధానముగదా! అట్టితరి అర్థమును సాయించిన ఆచార్యులకు ముందు ఆరాధన సమర్పించి పిమ్మట మంత్రప్రదులకు సమర్పించుట న్యాయముకాదా!

ఉ- ఉంత్రిమున కధికారిగా జేయబడుటచే గద్దా వారాతని పూర్వాచార్యవైలక్షణ్యమును జూచి యర్థమును సాయించునది. అందుచే అర్థప్రదాచార్యులకు మంత్రపదాచార్యులపట్ల 'ఆహా! ఈ మహానుభావులుగదా యీచేతనుని దిద్ది భగవద్విషయార్హునిగా జేసినవారు' అని ఉపకార స్మృతిమెండుగా నుండును. కావున వారికి ముందుగా ఆరాధన గావింపవలెను-

60 ప్ర- ఇందులకు 'ధర్మజ్ఞసమయః ప్రమాణం' అన్నట్లు పెద్దల యాచారమేదైన ప్రమాణము కలదా!

ఉ- లేకేమి. ఉడయవరులకు ఐదుగురు ఆచార్యులు కలరు. అందు పెరియనంబిగారు మంత్రోప దేశకులు. కావుననే మిగిలిన నలుగురు ఆచార్యులును వారియందు తమకు గల గౌరవాతి శయముచేతనే 'నేను నేనని' ఆ యా రహస్యార్థములను వారికి సాయించి ఆచార్యులైరి. ఉడయవరులకును గూడ పెరియనంబిగారియందే ఉపకారకస్మృతిమెండు. కావుననే అళగియ మణవాళప్పెరుమాళ్ళు తమకు విధేయులై ఉభయ విభూతులను ప్రసాదించి 'ఉడయవర్' అని బిరుదము నొసంగినప్పుడు వారు తోడనే పెరియనంబిగారి గోష్ఠికేగి సేవించి 'స్వామీ దేవరవారితిరువడి సంబంధము దాసునకు రాజకులమాహాత్మ్యము. అందువల్లనే నంబెరుమాళ్లు నాకీ ఐశ్వర్యమును ప్రసాదించిరి' అని విన్నవించిరి-

61 ప్ర- శ్రీపాదతీర్థము (పాదములు కడిగిననీరు)ను, తళియ ప్రసాదము (భుజించి విడచిన ఉచ్ఛిష్ట ప్రసాదము)ను ఎట్టివారివలన ఎట్లుస్వీకరించవలెను?

ఉ- కర్మయోగులకంటె జ్ఞానయోగులు, వారికంటె భక్తినిష్ఠులు, వారికంటె ప్రపన్నులును ఒకరికంటె నొకరు ఉత్తమమార్గనిష్ఠులనిగదా ప్రసిద్ధి. అందు ప్రపన్నులు ఏకాంతులనియు పరమైకాంతులనియు వారి అధ్యవసాయ భేదముచే రెండు విధములు-
అందుపరమైకాంతులగు భాగవతోత్తములయొక్క పావనములును భోగ్యములునగు శ్రీపా దతీర్థ తళియ ప్రసాదములయందు 'నాకీ భాగవతపాదతీర్థావగాహనము లభించెనని గంగ మొదలగు నదులలో మునుంగుట నిష్ప్రయోజనమను పావనత్వ భోగ్యత్వ విశ్వాసముంచి ప్రేమతో ప్రార్థించి ఆరుమాసములో మూడుమాసములో వారిని యనువర్తించి లభించవలెను- అంతియేకాని కోరుటయే తడవుగాగాని కోరకయే గాని కాలుసాచువారి శ్రీపాద తీర్థమును స్వీకరింపరాదు-

62 ప్ర- ఇందులకు పెద్దల యాచారమేదైన ప్రమాణము కలదా?

ఉ. రహస్య సంప్రదాయగ్రంథములను కాలక్షేపమును ప్రారంభించునప్పుడు ఆచార్యులు శ్రీపాదతీర్థమును ప్రసాదించి ప్రారంభించుట యాచారము.

ఒక సమయమున నంబిళ్ళగారొక యాచార్యపురుషులకు భగవద్విషయ కాలక్షేపమును ప్రారంభించిరి. ఆ యాచార్య పురుషులు తమ యాభిజాత్యము భంగపడునని భయపడి శ్రీపాద తీర్థమును ప్రార్థించక పోవుటచే నీరు ప్రసాదింపకయే కాలక్షేపమును ప్రారంభించిరి. ఇట్లు జరుగుచుండ భాగవత వైభవప్రతిపాదకమైన 'పయిలుం శుడరొళి' యనెడు తిరువాయ్ మొళి కాలక్షేపమునకు రాగానే ఆయన ఆ వైభవము నెరింగి తాను గావించిన అక్రమమునకు పశ్చాత్తప్తుడై సిగ్గుపడి నంబిళ్ళగారి పాదములు బట్టుకొని 'స్వామీ! నాకు దేవరవారి శ్రీపాదతీర్థమును ప్రసాదించియే ముందుగ్రంథమును సాయించవలె'నని మిక్కిలి ప్రార్థించెను. అప్పుడు వారు 'వీరికిప్పుడు శ్రీపాదతీర్థము విధికృతముగాక రాగప్రాప్తమైనద'ని వెంటనే సాయించిరి. సదాచార సంపన్నులగు భాగవతోత్తములయొక్కయు వ్రతనిష్ఠులగు ఆచార్యులయొక్కయు ఉచ్ఛిష్టము సుపావనము గాన వారి తళియప్రసాదము పరిగ్రహించదగినది.

63 ప్ర- కన్నతండ్రి స్వరూపజ్ఞానము కలవాడై తనపుత్రునకు ఉపనయనాది సంస్కారములను చక్రాంకణాది సంస్కారములను, స్వయముగ జేసి తనపుత్రుడును స్వరూపజ్ఞానము కలవాడగునట్లు యత్నించి వాని స్వరూపమును దిద్ది బాగుపరచిన వాడైనచో ఆతనిని విడిచి మరియొకరిని ఆచార్యులుగా నాశ్రయించ వచ్చునా? ఆతని నెట్లు భావించవలెను?

ఉ- ఆతడు మహాగురువు. ఆతనిని విడుచుట మహాపాపము. ఆతనియందు కన్నతండ్రియను బుద్ధిని వీడి ఆత్మకు జనకుడని భావించి యాదరించవలెను. ఆతని తిరునక్షత్రమును పాటించవలెను. అట్టివాడు కానిచో దేహజనకుడే యగును గాని ఆత్మజనకుడు కాడు. అప్పుడు తనయాత్మోజ్జీవనకై మరియొక నాచార్యు నాశ్రయించవలెను. అట్టితండ్రి తిరునక్షత్రోత్సవమును పాటించ నవసరము లేదు-

64 ప్ర. తండ్రి స్వరూపజ్ఞానము కలవాడై యుండియు పుత్రునకాచార్యుడు కానిచో పుత్రు డేమి చేయవలెను? ఆ తండ్రి నెట్లుభావించవలెను?

ఉ- పుత్రుడు మరియొక విలక్షణులైన యాచార్యుల నాశ్రయించి తండ్రినిమాత్రము గురువని గాక ఉపకారకుడని మాత్రము తలంచి యాతనిని భాగవతుడని భావించి తిరునక్షత్రోత్సవమును జేయుచుండవలెను.

65 ప్ర- తండ్రి స్వరూపజ్ఞానము లేనివాడైనచో నేమిచేయవలెను?

ఉ- అట్టివానినే దురభిమానముతో 'మేము మాతండ్రినేగాని యితరులనాశ్రయింప' మని యాశ్రయించి, విలక్షణులైన ఇతరులనాశ్రయింపడేని వాడు జీవించనేరడు.





శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ కార్తీకమాస పండిత సభ

ఆహ్వాన పత్రిక.

స్వస్తిశ్రీ విరోధి నామ సంవత్సర కార్తిక శు॥ ౭ మీ శుక్రవారము (28—10—49) మొదలు వరుసగా 3 రోజులు
విశాఖపట్టణంజిల్లాలోని విజయనగర ప్రాంతమున నున్న
శ్రీరామ తీర్థగ్రామములో

నరసాపురం వాస్తవ్యులును నందసాస్వామి అనే న్యాయవేదాంతవాచస్పతి
శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తె కం. రామానుజాచార్య స్వామివారి అధ్యక్షతక్రింద
శ్రీవిశిష్టాద్వైతప్రచారకసంఘ కార్తీక మాస పండితసభలున్ను, శ్రీమదుభయవేదాంత ప్రవర్తక
సంఘ ద్వితీయ వార్షికోత్సవమున్ను; శ్రీమతి గాదె సీతారావమ్మగారి అధ్యక్షతక్రింద యతిరాజ సేవా
మహిళాసభయున్ను జరుపబడును గాన తాము వేంచేసి ఈసభలలో పాల్గొని ఆనందించ ప్రార్థన.

ఇట్లు ఆహ్వాన సంఘము.

ముదుంబై వరాహ నరసింహాచార్యులు బి. ఎ. రాజమండ్రి అధ్యక్షులు.
ని కం. గో. శ్రీభాష్యకారాచార్యులు .... ఉపాధ్యక్షులు.
కరి నారాయణాచార్యులు ప్రభృతులు .... సభ్యులు.
కందాళ అప్పలాచార్యులు }
కల్వపూడి శరణ్యాచార్యులు } ఉభయవేదాంత ప్రవర్తక సంఘ కార్యదర్శులు.
కో కం. వెంకటేశ్వరులు .... కోశాధికారి.
తె, కం, గోపాలాచార్యులు .... సంఘ కార్యదర్శి.

కార్యక్రమము.

28—10—49 శుక్రవారము— ఉదయము—

స్వాముల తిరువీథి ఉత్సవము- మంగళాచరణము- అధ్యక్షవరణము, ఆహ్వానసంఘ స్వాగతోపన్యాసము, శ్రీఅధ్యక్షులవారి ప్రారంభోపన్యాసము, కార్యదర్శినివేదిక, చిత్రపటావిష్కరణము, శ్రీ కందాళ స్వామివారు అని ప్రసిద్ధులై శ్రీపెరుంబూదూరులో ఉభయవేదాంతప్రవర్తకులై వేంచేసియుండే శ్రీ. శ్రీ. శ్రీ. అ, వెంకట నరసింహాచార్యస్వామివారి చిత్రమును శ్రీఅధ్యక్షులవారును, అపర నమ్మాళ్వారని ప్రసిద్ధిగాంచిన శ్రీ. శ్రీ.శ్రీ. ముదుంబై వరాహస్వామివారి చిత్రపటమును విజయనగర వాస్తవ్యులును అచ్చటి ఇంగ్లీషుకాలేజీలో కెమిస్టరీలెక్చరుగానున్నట్టి శ్రీమాన్ మేడేపల్లి వరాహనరసింహ స్వామిగారు M A, యున్ను ఆవిష్కరింతురు. ప్రతిదినము ఉదయము- సాయంకాలము ఈక్రింది పండితులచే అందరమున్ను మధ్యాహ్నము యీక్రింది విదుషీమణులచే ప్రత్యేకము స్త్రీలకున్ను, ఉపన్యసింపబడుచుండును.

పండితులు:	విదుషీమణులు:
శ్రీ-ఉ-వే-శ్రీ మాన్.కో-కం వెంకట్రామాచార్యులు గారు	శ్రీమతి. గాదె సీతా రామాయమ్మ గారు (అధ్యక్షులు.) విజయనగరం
" " తి క.రామానుజస్వామివారు,	" అ. వె. లక్ష్మీ నరసమ్మ గారు నరసాపురం
" " తి-వ-నారాయణస్వామి గారు	" తి. వె. తిరువెంగళమ్మ గారు. భీంపురం
" " పరవస్తు గోవిందాచార్యులు గారు	" ముదుంబై రామానుజమ్మ గారు. (రాజమహేంద్రవరం.)
" " కో-కం-చినరాఘవాచార్యులు గారు	" క ర. లక్ష్మీ నరసమ్మ గారు. (సింహాచలం.)
" " మేడేపల్లివరాహనరసింహస్వామి గారు.	" కో.కం. రాయారమ్మ గారు. (శ్రీరామతీర్థం)
" " అ-చి-శ్రీమన్నారాయణాచార్యులు గారు	" కాకలూరి చూడికుదుత్తమ్మ గారు. (గుడివాడ)
" " తె-కం-గోపాలాచార్యులు గారు	" శ్రీరంగంటిరంగనాయకమ్మ గారు. కోదుకొండ
	" తి-వ-లక్ష్మీనరసమ్మ గారు. (శ్రీరామతీర్థం)
	" గుదిమెళ్ల శేషమ్మ గారు. (వాదిలపలస)

భక్తి నివేదన

మహారాజపోషకులు.

శ్రీమతి శివకోటి నాగేశ్వరమ్మగారు విజయవాడ.

(వీరు ఈపత్రిక ప్రారంభనిధికిగాను రూ 100—0—0 లు విరాళమును సమర్పించిరి.

రాజపోషకులు

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కందాళ నరసింహాచార్యులుగారు. వడ్డేశ్వరం.

శ్రీ బందరు యతిరాజసేవా మహిళా సంఘమువారు

వీరు ఈపత్రిక ప్రారంభనిధికి గాను రూ 58—0—0 చొ॥ విరాళమును సమర్పించిరి.

కట్నములు

తి. స. శొఠలూరి చూడికుడుతిమ్మగారు తమ కుమారుని వివాహసందర్భమున మనపత్రికకు రు 10—0—0లు కట్నమును సమర్పించి పత్రికయందు తమకు గల అభిమానమును ప్రకటించిరి.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ విరాళములు

చీరాల, ఒంగోలు, బందరు సభాహ్వాన సంఘముల వారు ప్రత్యేక ప్రత్యేకముగ అర్ధనూట పదహార్లను, విజయవాడ శ్రీరామానుజ కైంకర్య ఆహ్వాన సంఘమువారు నూటపదహార్లను మన సంఘమునకు విరాళములు సమర్పించి తమ మతాభిమానమును ప్రకటించిరి.

గుగివెళ్ళ తిరుమల వీరరాఘవాచార్యులుగారు కుమారుని భారసాల సమయమందు ఈసంఘమునకు సమర్పించినది రు. 2—0—0లు ఊన శ్రీరంగపురం కృష్ణాజిల్లా.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ సంభావనలు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా బేతవోలు వాస్తవ్యులగు శ్రీబోయిన సీతారామయ్యగారును ఆయన సోదరులు శ్రీ అగస్త్యయ్యగారున్ను తమతల్లిగారి పరమపదోత్సవసమయమున యీసంఘమునకు రు 5—0—0లు సంఘ సంభావనను సమర్పించిరి.

కీ॥ శే. కలవగుంట వెంకటసీతమ్మగారు స్వాచార్య తిరువడిఘళ్ళకు చేరినపుడు జరిగిన తిరువధ్యయనమున ఈసంఘమునకు రు 1-0-0 సంఘ సంభావనను శ్రీమాన్ కలవగుంట శేషాచార్యులు గారు సమర్పించిరి.

వీరందరకును శ్రియఃపతి సకలాభీష్టముల నొసంగుగాక!

ప్రార్థన:—శ్రీవిశిష్టాద్వైత మతస్థులందరు ఈపై విధముగానే తమతమ యిండ్లలో జరుగు ప్రతి శుభాశుభ కార్యములకు శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమునకు విరాళములను సంభావనలను సమర్పించి సంఘమును సుఘటితము చేయ గోరుచున్నాము.

ఇట్లు:—శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము.
కార్యాలయము, అర్తమూరు.
(వయా.) ద్వారపూడి, తూ. గో. జిల్లా.

బ్రాహ్మణుల నేరమేమి?



(సనాతనధర్మ సముచ్చయమునుండి అనువాదము)

ఈ కాలమున లోకమునందెచ్చట జూచి నను తమను నవనాగరికులముగ తలంచు ప్రతివ్యక్తియు 'బ్రాహ్మణుల' మూలముననే యీ భారతావని యధోగతిని బొందింపబడెనని నిందించుటను గాంచుచున్నాము. అందును బ్రాహ్మణ వంశీయులు కూడ నిట్లు వదరుచుండుట విస్మయావహము. వీరికి బ్రాహ్మణజాతి మహిమ తెలియనిది కాదు. తెలియుటకు వలయు జిజ్ఞాసయే వీరికి లేదని యనుకొన వలయును. బ్రాహ్మణులకు శ్రుతి వచన మెట్లు ప్రమాణమో వీరికి పాశ్చాత్యవాక్యము లట్టివి. ఈ నవ్యశిక్షిత మహానుభావులు వేదశాస్త్రార్థములను ఆపాశ్చాత్యసూక్తుల తోడనే నిర్ణయించుటకు సాహసింతురు. వాటికి విరుద్ధమైన మాట లప్రమాణము లనుట కేనుమంతయు వెనుదీయరు. పై పెచ్చు పాశ్చాత్యుల అనుగ్రహము చేతనే మనము మన కండ్లను తెఱచ గలిగితి మని చాటుటకు సిగ్గుపడుటలేదు. పాశ్చాత్యుల వేషమును, భాషను, సౌష్ఠవమును, ఆహారమును, విహారమును, ఆచారమును అవలంబించి మోహాంధకార పరవశులై నిర్భయముగ నిస్సందేహముగ భారతీయాచారముల నపహసించుచున్నారు. ఇట్టి యాచారపరాయణులగు బ్రాహ్మణులను అసహ్యించుకొనుచున్నారు. ఈ స్వైరాచారచారిత్రులు 'అయ్యో! భారత దేశమునకు నాలుగు వర్ణము లేల? ఉపకులజాతు లెక్కడివి? ఆ యా జాతీయులకు వేరు వేరుగ వేరువేరు కర్మలా? అయ్యో! బ్రాహ్మణుడు శూద్రాంగనను వివాహ మాడరాదట. శూద్రుడు బ్రాహ్మణ స్త్రీని పెండ్లాడ రాదట. ధర్మము ధర్మమని పడి చత్తురుగాని ఒక్కతెను ఒక్క అనాథను కూడ వివాహమాడి యుద్ధరించరు గదా! దీని కంతయు బ్రాహ్మణుల ప్రాబల్యమే నిదానము' అని వదరుచుందురు. కొందరికి పాపము శ్రాద్ధములకు బ్రాహ్మణులను నిమంత్రించుట యన్న శిరశ్శూలమే. వారు 'బాపలబొజ్జలు తెప్పలపెట్టెలా?' యని ప్రశ్నింతురు. (దీనిని మరియొక సమయమున సమర్థింతుము) మఱి కొందరు 'తేరగ దొరకిన పిండాశనుల'ని పరిహసింతురు. ఇతరులు 'వీరి వలననే మన మజ్ఞానగర్తమున కూలద్రోయబడితిమ'ని ప్రలపించుచు వీరిని ఇక్కట్ల పాలుజేయ జూచుచున్నారు. ఇంకను ఉదారాశయులు 'బ్రాహ్మణజాతియే నేరపు పురుగ'ని నిశ్చయముగ నెంచుకొని కొందరు వీరిని నిర్మూలింప నుద్యమించుచున్నారు. ఇంకను కొందరు కృతఘ్నశిఖామణులు 'స్వర్గాదులకు నీ విప్రులచే మనము వంచింపబడితిమ'ని వీరిని నిరసించుచున్నారు. భారతవర్షమునే యిట్లుండ నిక వైదేశికులును విధర్ములును నగు పాశ్చాత్యులు వీరిననాదరించుచున్నారనుటకేమి యాశ్చర్యము. నేడు మనభారత దేశమనుభవించుచున్న దుర్గతికి మూలమీ బ్రాహ్మణజాతియే యనుచు సిద్ధాంతము

నాడంతటను దావానల ప్రసారమువలె ప్రసరించు చుండుటచే నీ సిద్ధాంతము నొకింత పరిశీలింప గోరుచున్నాము.

అధునాతన బ్రాహ్మణ జాతిమాట యటుంచుడు. దీనిని గూర్చి ముందు ముందు విచారింతము. మీదృష్టి నొకసారి ప్రాచీనబ్రాహ్మణ జాతిపై ప్రసరింపనీయుడు. వారు శాంతులై, దాంతులై, ఋజుశీలురై, క్షమాశీలురై యలరారరో? ఐదవ యేట నక్షరాభ్యాసము గావింపబడి యెనిమిదవ యేట నుపనీతులై ఒకటియో, రెండో, మూడో, నాలుగో, వేదములను సాంగముగా నధిగమించి శాస్త్రముల నన్నిటిని పరిశోధించిరి. గారవమున పెరుగవలసిన బాల్యమునందే తల్లిని, తండ్రిని, తోబుట్టువులను, యింటిని, వాకిటిని, తోటను, దొడ్డిని వీడి యెన్నియో వత్సరములు గురుకుల వాసమును సల్పిరి. ఆచార్యులనే తల్లిగను, తండ్రిగను, సర్వముగను భావించి యుపచరించిరి. వారి యుపదేశములను గీటు వాసియైనను తప్పి తిరుగరైరి. విద్యాభ్యాసము పూర్తియైన తోడనే సమావర్తనము గావించుకొని గృహస్థాశ్రమమున ప్రవిష్టులై ఆ యాశ్రమ ధర్మముల జక్కగా నెఱపిరి. కేవల సంతాన వాంఛకై గాక అతిథ్యభ్యాగతి సత్కారాది గృహస్థ ధర్మపాలనకై యా యాశ్రమము నవలంబించిరి. విద్యార్థులకు విద్య నుగఱపిరి. తెలిసిన వారిని దానములతో సత్కరించి గుడ్డి కూనులకు కూడు గుడ్డ నొసంగిరి. ధర్మోపదేశముల గావించు చుండిరి. సత్కర్మల నాచరించి కీర్తి నార్జించిరి. సుకృతమును సంపాదించిరి. ఐహిక సౌఖ్యముల విడనాడి పారలౌకిక కృత్యముల శిరసా వహించిరి. రాజులను రాజ్యపాలనకు తోడ్పడిరి. ఆపదలొదవినపుడు మాత్రము క్రమముగ క్రిందిక్రింది వర్ణముల ధర్మముల యథాక్రమముగ పరిగ్రహించిరి. పరుల పీడించుట పాప హేతువని పాటించు చుండిరి. లంచముల విషమని భావించి పరిహరించిరి, తైత్తరీయ సంహితలోని శీక్షావల్లి యెట్లుశిక్షించు చున్నదో నారయుడు.

ఇట్లు గార్హస్థ్యమును గడపి యడవులందుపర్ణ కుటీరములలో నివసించుచు నీవారాది ధాన్యములనే గ్రోలి తమ జీవితశేషమును పరమ పురుషుని ధ్యానముతోనే గడపిరి. వేనకు వేలు శిష్య బృందముల కన్నదానాదు లొసంగి విద్యను గఱపిరి. యోగ మహిమచే కావలసిన వస్తువుల సంగ్రహించిరి. నూతన గ్రంధముల రచించిరి. శాస్త్రముల విమర్శించి నూతన విజ్ఞానముల వెలిగింపజేసిరి. వేదార్థముల నాలోడించిరి. నీతి నుద్ధరించిరి. పరలోకము చెడకుండ నైహిక సుఖములను సులభము గావించి భూలోకమును స్వర్గతుల్య మొనరించిరి. యోగబలముచే భూత భవిష్యత్తుల నారసి యందుల కనుకూలముగా వ్యవహరించిరి. చివరకు సన్న్యాసమును స్వీకరించి శ్రియః పతిని ధ్యానించుచు పరమపద మధిరోహించిరి.

ప్రియ మహానుభావులారా! ఏదీ! బ్రాహ్మణులచే మీకేమి యుపకరింపబడెనో యొకింతయుదువుకు చూతము. వీరు తమజాతినెట్లు చక్కబఱచి కొనిరో ఇతర జాతి నట్లే చక్కబఱచి రనుటలో సంశయ మొకింతయు లేదు. క్షత్రియులు విజ్ఞులగుట వీరి యను గ్రహముననే కాదే!

వైశ్యులు వైదుష్యము నార్జించినది వీరియుండనే కాదే శూద్రులు సమున్నతులైనది వీరి కృపచే ననుట కేమి సంశయము. పూర్వకాలమున వీరి వృత్తివిశేషములు వీరిని 'భూదేవు'ని గౌరవింప దగినటులుండెడివి కాదా!

బ్రాహ్మణులచే తమజాతిసమున్నతికై బ్రహ్మ విద్యాప్రబోధమున కుపయుక్తములగు నానావిధ గ్రంధములు రచించబడి శిష్యుల కెల్లు నేర్పబడి నవో అట్లే క్షత్రియుల కొఱకును గావింప బడ లేదన్నమాట లేదు. వీరు పక్షపాతమును పోనాడి క్షత్రియుల కొఱకు దండనీతి గ్రంధముల రచించ లేదా! పాశ్చాత్యులచే నవలంబింపబడిన రాజనీతి దానిలో లవలేశముగాదా? ఇట్టి నీతిగ్రంధముల రచించిన వ్యాసభగవానుడు బ్రాహ్మణుడు కాడా? నారదుడు బ్రాహ్మణుడు కాడా? శుక్రు డెవడు? చాణక్యు నెవ రెరుంగరు? యుద్ధమర్యాదల నుపదేశించునట్టియు, నాలికాస్త్రాదుల నిర్మించుట, అగ్నిచూర్ణాది విధుల బోధించునట్టియు గ్రంధములను రచించిన శుక్రాచార్యులు బ్రాహ్మణుడు కాడా?

వైశ్యసోదరుల వృత్తి విశేషములగు పాశుపాల్య వ్యవసాయాదుల బోధించు పెక్కుగ్రంధములు బ్రాహ్మణులచే రచింపబడలేదన్నమాటయే లేదే. శ్రీమంతుడగు బృహద్రధునకు గోవుల లక్షణముల నుపదేశించిన పరాశర మహర్షి బ్రాహ్మణుడేగదా! అశ్వలక్షణశాస్త్రమును రచించిన శాలిహోత్రుడు బ్రాహ్మణుడు కాడా? హస్త్యాయుర్వేదమును నిర్మించిన పాలకాప్య మునిపుంగవుండు బ్రాహ్మణుడేకదా! వ్యవసాయమున కుపకరించు భూపరీక్షకును భూగర్భవిజ్ఞానమునకును గ్రంధముల నేర్పరచిన సాంహితికులు బ్రాహ్మణులు కారా? వృక్షాయుర్వేదము బ్రాహ్మణుల గ్రంధాంతర్గతమే కదా! ఒకచోట మొలచిన మొక్కను వేరొకచో నాటుట, భూరోగములు, వాటికుపచారములు, వృక్షరోగములు, వాటికి చికిత్సలు, ఫలపుష్ప ప్రరోహదోహదములు మొక్కల నాటుట కంతరనిర్ణయము, మొదలు నాటబడినట్టియు, బీజములు నాటబడినట్టియు జాతుల నిర్ణయము మొదలగు విధుల నాదినుండియు రచించిన వారు బ్రాహ్మణులుగాక మరెవ్వరు?

ఇక శూద్రుల కొఱకు బ్రాహ్మణులు చేయనిదిలేదు నాట్యమాడి బ్రతుకువారికి నృత్యశాస్త్రమును రచించినది బ్రాహ్మణులే. సువాసన ద్రవ్యములమ్మి జీవించువారి కావక్రియలను గఱపు గ్రంధరచయితలు బ్రాహ్మణులే. నేతగాండ్ర కుపయోగించు నేతవిధులను తెలుపు గ్రంధముల రచించినది బ్రాహ్మణులే! వడ్రంగులకు రధగృహాది నిర్మాణమున కుపయోగించు శాస్త్ర ప్రణేతలు బ్రాహ్మణులు కారా? చిత్రకళా గ్రంథములను మొదట బ్రాహ్మణులే రచించిరి. ఇక భారత దేశములో బ్రాహ్మణులచే సర్వజనోపయోగముగా నిర్మింపబడని యుత్కృష్టమగు శాస్త్ర మేదికలదు?

ఇక బ్రాహ్మణులన్ననో మహాపదలలో తప్ప హీనవృత్తి నవలంబింపక ధర్మశాస్త్రములనే బట్టి పాఠకులాడు చుండిరి. ఏమహాముని యు సేనానుడు శస్త్రపాణియై యే రాజుతోను యుద్ధము సల్పడయ్యె. పసువుల పాలించు వైశ్యవృత్తి

పాకయజ్ఞము లేకపోలేదే! కేవలము వేదమందు మాత్రమే వీరికి యధికారము నిషేధింప బడియున్నది. అంతియే. వీరికి వేదము చదువుటవలన కలుగు ఫలితము పురాణ శ్రవణము వల్లనే కలుగును గాన వేదము చదువుట వలన నేమి ఫలము కలదు? ఆ నియమములు ఆ నిర్బంధములు, ఆ ప్రత్యవాయములు వీరికి లేక పోవుట సదుపాయము కాదా! వీరికి నియతమగు కర్మలలో వీరు ప్రవీణులు కాకపోలేదు. వీరు బ్రాహ్మణులచే నధః పతితు లెంతమాత్రము గావింప బడలేదు. కింతు చేతనైనంత పైకియే యెత్తబడిరి. స్మృత్యాదులలో వీరికి పై మూడు వర్ణములవారికిని సేవచేయుటయే ధర్మమని చెప్పబడియున్నను అంతమాత్రముచే బ్రాహ్మణులచే వీరు అధః పతితులు గావింపబడిరని చెప్ప దగదు. సేవ యనగా వారి యంట్లుతోముట, కాళ్ళుపిసుకుట, ఇల్లలుకుట మొదలగు నీచవృత్తి కాదు. జీతము తీసుకొని ఒకరికేదో యొక పనిని జేసిపెట్టుటయే. ఇట్లైనను పనిచేయించు వారిచే పనిచేయువారు అధః పతితులు గావింపబడి రందురేని రిప్పన్, కర్జన్, మింటో, మోర్లే, కిచనర్ మొదలగు పాశ్చాత్యులును, రానడే, మిత్రదత్త వన్ద్యోపాధ్యాయ మొదలగు ప్రాచ్యులును చక్రవర్తిచే నధః పతితులు గావింపబడె నందురా? ఇప్పటి కెవరైన నట్లువ్రాసియుండిరా? మహాత్ములు కూడ చక్రవర్తిసేవ గావించి యుండిరి గదా! వీరెట్లు చక్రవర్తిచే బాధింపబడలేదో అట్లే శూద్రులును త్రైవర్ణికులచే బాధింప బడలేదు కాయస్థులను పేరుతో వీరు ధర్మాధికారముల యందును లేఖనాది కర్మల యందును (మునిసిఫ్) ప్రాచీనులచే నియోగింప బడిన సంగతి సువిదితమే. ఈ కాయస్థులు శూద్రులే గదా!

శస్త్రకర్మల గావించి జీవించు నుగ్రులును, దేవాలయములను రాజభవనములను చక్కగ నిర్మించు స్థపతులును, కర్రపనులుజేయు వడ్రంగులును, బంగరు పనులజేయు కంసాలులును, బట్టలు కుట్టి జీవించు దర్జీలును, నాట్యమాడి బ్రతుకు నటకులును, చిత్తరవులు వ్రాసి జీవించు చిత్రకారులును, ఇట్లనేకములగు లౌకికశిల్పకారులందరును త్రైవర్ణికుల నుండి తగు వేతనముల బడసి సగౌరవముగ జీవయాత్ర గడపుచున్నారు. వీరందరును శూద్రజాతికి చెందినవారే యని నవ్యశిక్షిత మహానుభావులు గుర్తింతురు గాక! 'తమ గౌరవమును కాపాడుకొనుటకై బ్రాహ్మణులచే తక్కువ జాతివారందరును అజ్ఞానాంధకూపమున ద్రోయబడిరను ప్రచారము మనలో మనకు కలహమును బుట్టించి కృతార్థులు కాజూచు కలియుగ నారదుల కల్పితము గాన నమ్మతగదు.

కావున నీ నవ్యశిక్షిత మహానుభావులు మాత్సర్యమును, బ్రాహ్మణ విద్వేషమును దూరముగ విడిచి నిష్కళంక హృదయముతో నొక్కసారి శూద్ర ధర్మసంగ్రహ మెట్లు బ్రాహ్మణులచే గావింప బడెనో తేరిపారి చూతురుగాక! ఘూది బ్రాహ్మణజాతి ఎవరికి నెన్నడును అపకారమొన

రింప లేదనియు అవకాశమున్నంత వరకు తగు రీతిని యుపకార మొనర్చుటకే పాటుబడిన దనియు గుర్తింతురుగాక!

మొదటి మూడు యుగములును క్రమక్రమముగ గడవగనే సనాతన ధర్మనిర్మూలనమునకు కలికాలము నడుము బిగించి రంగమున ప్రవేశించి యుండ, విదేశీయులగు అలగ్జాండరు ప్రభృతులచే భారతీయ ధర్మములు తుత్తునియలు గావింపబడియుండ నిజధర్మపిశాచిశాకబలిశాంత్యకరణులగు మహమ్మదీయుల చేతి కరవాలముల పోటులచే భారతీయులు బాధింపబడియుండ, ధర్మ గ్రంథములన్నియు తగులబెట్ట బడియుండ, దర్శనములు నిర్మూలింప బడియుండ, పురాణములు పరాహతములై యుండ, భారతీయాన్యత్వమంతయు బొత్తుగ జీవిత సంశయము నొంది యుండ, ఇంకను ప్రాచీనశాస్త్రములు గాన్పించుచున్నవనిన, వేదములు తొల్లింటి వలె వినవచ్చుచున్నవనిన, పురాణములు పఠింపబడుచున్నవనిన, ఆ యా కాలపు నానావిధప్రబంధములు కాన్పించుచున్నవనిన ఇది యెవ్వరి ప్రభావము? క్షత్రియుల దందురా? వైశ్యుల దందురా? శూద్రుల దందురా?

ఓ! పాఠకమహాశయులారా! ఈ ప్రభావమంతయు బ్రాహ్మణులదే. దుస్తరమగు సమయమాసన్నమైనను ప్రాణములను లెక్కసేయక పుస్తకముల నపేక్షింపక బ్రాహ్మణులచే వేదరాశి కంఠస్థము గావింప బడుటకు ఫలము భారతీయుల ప్రాచీన వైభవము ఇప్పటికిని గాన్పించుచుండుటయే. స్వార్థసంపర్క శూన్యమగు నీ బ్రాహ్మణ జాతి యా తరుణమున లేనిచో భారత దేశమునందంతటను గాఢాంధకారమలది కొనవలసినదే.

ఇట్లున్నను కేవల కాలవైపరీత్యముచేతనె భారతీయు లవనతి పాలైరి. కేవలము శూద్రులు మాత్రమే కాదు. బ్రాహ్మణులును నట్టి దశలో నున్నారని గ్రహింతురుగాక! ఇట్టితరి బ్రాహ్మణు లపకార మొనర్చిరనుటకు వారి నేరమేమని మేము ప్రశ్నించుచున్నాము.

> ఉన్నతా నవనతౌ నిపాతయన్।
> ఉన్నతౌ చ వినతాన్ యథాక్రమమ్।
> కాల ఏవ బలవా నయం పునః।
> కస్య కేన కిమువా విధీయతామ్॥

ఉచ్చులను నీచులుగాను, నీచుల నుచ్చులుగాను తారుమారు గావించు సమర్థమైనది కాలమేగాక ఎవ డెవని కేమి చేయగలడు?

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః.



హి త వి జ్ఞా ప న ము

శ్రీ ఉ. వే. శ్రీమాన్ పుదుక్కొళ్లి కాండూరు తిరుమలాచార్యులు అయ్యావార్లంగారు, శనివారపేట.

ఐహికాముష్మికసుఖాకాంక్ష మానవులకు ముఖ్యాపేక్షితము. అందు ఐహికసుఖ మస్థిరము. అల్పఫలదము. ఆముష్మికసుఖము రెండువిధములు (1) స్వర్గాదిభోగము. (2) భగవత్ప్రాప్తిరూప మోక్షసామ్రాజ్యము, రెండవది యగు మోక్షసుఖము నిత్యము అవిచ్ఛిన్న సంపూర్ణానందప్రదము గాన మానవులు అల్పమగు సంసారసుఖమునను స్వర్గాదిసుఖమునను నిస్పృహులై పరబ్రహ్మానందరూపాముష్మిక సుఖము కొరకు ప్రయత్నించవలెను. నిత్యానందప్రదమగు భగవత్ప్రాప్తికి కర్మజ్ఞానభక్తిప్రపత్తులు ఆచార్యాభిమానము అను అయిదు సన్మార్గములలో "త్వమేవోపాయ భూతో మే భవ" యను ప్రపత్తినే(శరణాగతినే)ముఖ్యమగుదానినిగా పరమాచార్యులు ఆళ్వారులు పరమ మహర్షులగు పరాశర వాల్మీకాదులు పరమరాద్ధాంతముగా స్థిరపరచిరి. గనుక మహాత్ముల వాక్యముల ప్రకారము సర్వమానవులు ప్రపత్తినిష్ఠులు కావలెను. ఇది విశిష్టాద్వైత పరమసిద్ధాంతము. విశిష్టాద్వైతము వేదేతిహాసపురాణానుగృహీతము. శరణవరణము సదాచారపరంపరాచరితము. బహుసులభము స్వాచార్యానుగ్రహప్రాప్తము. స్వాచార్యులుస్వసంప్రదాయాను సారముగా పంచసంస్కారముల కృపచేసి తిరుమంత్ర ద్వయచరమశ్లోకముల నుపదేసింతురు. తదర్థముల బోధింతురు. శరణాగతి విద్యను చక్కగ బోధింతురు. అందు సర్వమానవులు అధికారులే. ఈయుపదేశమునకు స్త్రీలందరును తగినవారే. గృహస్థులుగా నుండియు నిరతిశయ మోక్షసామ్రాజ్యమును పొందుదురు. యతులు కావలెననునియమము లేదు. శిష్యులగువారు స్వాచార్యులను తమను రక్షించుటకు శ్రియఃపతి యట్లవతరించిరని నిశ్చయముగ తలచి స్వాచార్యోపదిష్టముల సక్రమముగ తెలిసుకొని శరణాగతినిష్ఠులై భగవద్భాగవతాచార్య కైంకర్యనిరతులై వర్తించినచో యీదేహావసానము ననే నిత్యముక్తానుభావ్యమగు పరమపదమును నిస్సంశయముగ పొంది నిత్యానందమును గాంతురు. ఆచార్యులు తమశిష్యులను తమపుత్రులవలెనెంచుకొని తమ హితవునుకోరి తమ అచార్యులు తమ కుపదేశించిన క్రమముగా శిష్యుల కుపదేశించి శిష్యులు ధనము నిచ్చినను యివ్వకున్నను సమానదృష్టితో శిష్యోపదేశము భగవత్కైంకర్యరూపమనియు నందువలన తమకు భగవదనుగ్రహము లభించ గలదనియు నమ్మి కపటమును విడిచి సంపూర్ణ కటాక్షముతో చక్కగ శిష్యులకు మంత్రోపదేశముల నొనర్చి పరమపదనాథుని కృపకు పాత్రులుకావలెను. తామాచార్యులమశిష్యు లనవమానించ తగదు. అత్తయు యొకరి కోడలే యనునట్లు తమరును యొకయాచార్యుల శిష్యులే కదా! తమ యాచార్యామవర్త

మనమునుకూడ స్వామికి తెచ్చుకొనవలెను. అట్లు శిష్యులకు పూర్వాచార్యులు గబోధించిన నేపథ్యమునపదనా ధుని కృపకు పాత్రులగుదురు. మంత్రములు శబ్దమాత్రములుకదా! శబ్దములు జడములు. జడములగు శబ్దములకు పరమపదమునకు చేర్చు శక్తి యెట్లువచ్చునని సందేహించ తగదు. వేదములకు మంత్రములకు అట్టి మహిమ కలదని నమ్మవలెను. లోకములో సామాన్య మంత్రములకు కూడ మహిమ కలిగి యుండుట యనుభవసిద్ధమే. గజేంద్రుని రక్షించినదిశబ్దము కాదా! ద్రౌపదికి వస్త్రములొసంగినది శబ్దము కాదా! భీష్ముని సన్నిధికి శ్రీకృష్ణుని కొనితెచ్చినది శబ్దముకాదా! గనుక శబ్దమునకు అట్టిమహిమ కలదు. మంత్రసిద్ధిగల మహాత్ముల పరంపరోపదేశమున అట్టి మహిమ పరంపరాప్రాప్తమగుట నిస్సంశయము. స్వాచార్యోపదిష్టములగు మంత్రముల మూడింటిలోను శ్రీదేవికి శ్రియఃపతి యుపదేశించిన ద్వయ మను మంత్రముసర్వకాల సర్వావస్థలయందును అర్థసహితముగా స్మరించుచుండవలెను. అనగా నోటికి పనిలేనప్పుడు ద్వయమంత్రోచ్చారణమును చేయుచుండవలెను. మానసికముగా గాని వాచకముగా గాని చేయవచ్చును. వ్యవసాయపుపనులుగాని యితరపనులుగాని చేసుకొను మానవులకు యీపని సులభము. వారు చేతులతో పని చేయుదురు. నోరుఖాళీగానే యుండును. ప్రతివారును కాలమును వ్యర్థబుచ్చ తగదు. నదిలోని నీటిప్రవాహము యెట్లుతిరిగిరాదో అట్లే పోయిన కాలముతిరిగిరాదు. కాలముఅధికవేగముగా పరుగెత్తును. ఆయువుయెప్పుడు సమాప్తియగునో యెవరికిని తెలియదు. బంగారమువంటి కాలమునువ్యర్థీకరించతగదు. పుణ్యసంచయమునగాని మానవజన్మ లభించదు. మానవజన్మమును పొందియు వృథాగా తిరుగుట బుద్ధిమంతులకు లక్షణము కాదు. దీపముండగనే యిల్లు చక్కపెట్టవలెగదా! జ్ఞానోదయము మొదలు ఆత్మాత్మీయములు భగవదర్పితముచేసి భగవన్న్యస్త సర్వభారము కలవారై యుండవలెను. కావున ప్రతిమానవుడు లభించినంత శీఘ్ర కాలములో సదుపదేశముల పొంది ప్రపత్తినిష్ఠుడై సదా మంత్రరత్నానుసంధానమును సార్థముగా గావించుచుండవలెను. అర్థజ్ఞానము లభించకున్న మూలమునైన స్మరించుచు స్వాచార్యాభిమానము కల్గియున్నచో నీ శరీరాంతముననే తప్పక భగవత్ప్రాప్తి గల్గును, సంశయము లేదు. యిట్టి యర్థమును బోధించు శాస్త్రప్రమాణములను పెద్దల యనుష్ఠానమును యించుక చూపి గ్రంథవిస్తర భీతిచే ముగించుచున్నవాడను.

శ్లో॥ కర్మ జ్ఞాన ముపాసనం చ శరణ
వ్రజ్యే తి చావస్థితాన్।
సన్మార్గా నపవర్గసాధనవిధౌ
సద్వారకాద్వారకాన్।
ఏకద్వ్యాకృతి యోగసంభృత
పృథగ్భావానుభావా నిమాన్।
సమ్యక్ప్రేక్ష్య శరణ్యసారథిగిరా
మంతే రమంతే బుధాః॥

శ్లో॥ శాఖానా ముపరిస్థితేన మనునా
మూలేన లబ్ధాత్మకః।
సత్తాహేతుసకృజ్జపేన సకలం
కాలం ద్వయేన క్షిపన్।
వేదోత్తంస విహార సారథి
దయాగుంభేన విస్రంభితః।
సారజ్ఞో యది కశ్చి దస్తి
భువనే నాథస్స యూథస్య నః॥

ఉభయ వేదాంత సమన్వయము

శ్రీ ఉ. వే. శ్రీమాన్ కాండూరు కృష్ణమాచార్యులుగారు రిటైర్డు పండితులు. (గూడూరు)

లోకములో నెల్లరకు నొక వేదాంతమే గాని రెండు వేదాంతములు లేవు. సంస్కృతభాషలోని వేదాంతమే సుఖబోధకై దేశభాషకు మార్చినపుడు ఉభయవేదాంతములు కావచ్చు. కాని అప్పుడు సంస్కృతాంధ్రములు సంస్కృతద్రావిడములు సంస్కృతకర్ణాటకములు అని యిట్లు అవ్యవస్థగా నుభయవేదాంతములు అనేకములు గావచ్చును. అనుభవ మట్లు లేదు. అది విశిష్టాద్వైతులకు మాత్రమే. 'శ్రీమదుభయవేదాంతప్రవర్తకులు' అని బిరుదముగా నున్నది. రామానంద సాంప్రదాయము మొదలగునవియు విశిష్టాద్వైతములే. కాని వారల కుభయ వేదాంతములు లేవు. రామానుజీయులకు మాత్రమే యీ యుభయ వేదాంతము లున్నవి. దేశభాషను మాట్లాడువారైనను రామానుజ సిద్ధాంతావలంబులైనచో విధిగా ద్రావిడవేదము నభ్యసింప వలసిన కారణమేమి? ఇంతకును శ్రీ భగవద్రామానుజకృత గ్రంథసప్తకములో ద్రావిడవేదప్రశంస ఏమియును లేదు. 'నమ్మాళ్వారులు మొదలగు నాళ్వారులు భక్తులు గాన వారు పాడిన పాటలు "భాషాంతరకృతై ర్గానై స్సుప్రీత పురుషోత్తమం" అను పాంచరాత్రోక్త్యనుసారముగా భగవత్సన్నిధులు మొదలగు చోట్ల పఠింపబడు చున్నవి' అయినచో పోతనామాత్యుడు రామదాసు త్యాగయ్య తులసీదాసు మొదలగు భక్తు లెన్నిరో గ్రంథముల భక్తిరసభరితములుగా వారివారి భాషలలో రచించియున్నారు. వాటి నేల పాడకూడదు? ఇత్యాది ప్రశ్నలనేకము లడుగవచ్చును. కాని వారిని గురించి యే పురాణమందును తెల్పబడి యుండలేదు. శ్రీభాగవతము ఏకాదశస్కంధము ఐదవ అధ్యాయములో వసుదేవునకు నారదుడు భక్తులను గూర్చి తెలుపునపుడు—

కృతాదిషు ప్రజా రాజన్ కలా విచ్ఛంతి సంభవం।
కలౌ ఖలు భవిష్యంతి నారాయణ పరాయణాః॥
క్వచి త్క్వచిన్మహారాజ ద్రావిడేషు చ భూరిశః।
తామ్రపర్ణీ నదీ యత్ర కృతమాలా పయస్వినీ॥
కావేరీ చ నదీ యత్ర .... అనియు,

భవిష్యత్పురాణమున

ద్రమిడోపనిషద్రష్టుః తస్య యాథాత్మ్యమద్భుతం, అనియు,

భార్గవపురాణమున

సుజ్ఞానఘనపూర్ణత్వాత్
తింత్రిణీమూల సంశ్రయః।
బాల ఆషోడశాబ్దాత్తు
మూకభావం గమిష్యతి॥ అనియు

ఇట్టి పురాణోక్తులచే ద్రావిడభాషలో శ్రీ శఠకోపులచే పాడబడిన తిరువిరుత్తం తిరువాశిరియం, పెరియతిరువందాది, తిరువాయ్ మొళి,అను నీ నాలుగు ప్రబంధములే నాలుగు వేదములుగను, తిరుమంగై యాళ్వారి ప్రబంధములు వేదాంగములు గను పరిగణింపబడినవి. ఇంతమాత్రమే గాక పెరుగును చిలికి వెన్నను దీసినట్లు విశిష్టాద్వైతము చక్కగ ఉయర్వరే త్యాది రెండు తిరువాయ్ మొళులచే నిర్ధారణ చేయబడియున్నది. కావుననే యిది శ్రీమన్నాథమునులకు అర్థస్వారస్యముచేతను ఆళ్వారులపై భావముచేతను రెండవవేదముగా ప్రీతిపాత్రమైనది.

వారి మనుమలగు శ్రీ యామునమునులు స్తోత్ర రత్నములో 'తస్మై నమో మునివరాయ పరాశరాయ' యని పరాశర ధ్యానము చేసి "మాతా పితా యువతయః" అను శ్లోకమున నమ్మాళ్వార్లను ధ్యానము చేసియున్నారు. గురుపరంపరలో ముఖ్యులుగను ప్రపన్నజనకూటస్థులుగను ఆళ్వారులు ప్రశంసాపాత్రులైరి. వేదమునకు వలె ఈ ద్రావిడ వేదమునకును 'స్వర' ము మొదలగు సర్వలక్షణములును గలవు. ఇది దేవ గాన గేయము. 'తిఋరంకత్తవల్ల వరానాల్ వైష్ణవత్వసిద్ధి' యని ఆచార్యహృదయము. తిరువాయ్మొళి అర్థముతో తెలియనిచో శ్రీవైష్ణవుడు కాడని సిద్ధాంతము. ఇట్టి దివ్యప్రబంధము బిడ్డల పలుకులవలె పెరుమాళ్ళకు ప్రీతిపాత్రమైనందున పెరుమాళ్ళు వేదమును వెనుకకు జేర్చియు, ఈప్రబంధములను ముందు బెట్టుకొనియు వినుచున్నారు. ఈ ప్రబంధానుసంధానము చేతనే సన్నిధులు దివ్యదేశములుగా పరిగణింపబడుటయు పెద్దలు తీర్థము గ్రహించుటయు తటస్థించినది. 'తెన్‌కలై' అనువారు ఈ ద్రావిడప్రబంధ ద్రావిడభాషాప్రధానులు. 'వడకల్' అనువారు సంస్కృతభాషాప్రధానులు. 'పూర్వాచార్య సురక్షితాం' అను పదము చేత ఉడయవరులు, యామున నాథ పరాంకుశాదులను ప్రత్యేకముగా ధ్యానించి సమిష్టిగా ధ్యానించెనని భావించవలెను.

నాథమునులను గాని యామునమునులను గాని ధ్యానించి ఆళ్వార్లను ధ్యానించుచో ఉడయవరులు ఆళ్వారులను ధ్యానించలేదే యను ప్రశ్న నిలచును.

కావున ఏ దేశీయుడైనను రామానుజీయవైష్ణవుడు దివ్యప్రబంధమును తప్పనిసరిగా పఠించవలెను. అది అరవమని పరిహరించుటయు, పరిహసించుటయు పాపహేతువులు.

"భూతదయ"

'కవిరాజు' శ్రీ. ఉ. వే. శ్రీమాన్ పీతాంబరం వెంకటకృష్ణమాచార్యులుగారు అనకాపల్లి.

"నీపాదకమలసేవయు
నీపాదార్చకులతోడినెయ్యము, నితా
న్తాపారభూతదయయును
తాపసమందార! నాకు దయసేయగదే"

మాలాకారుడు కోరినదేమి? భగవత్పాదసేవ, భగవత్పాదార్చకులతో స్నేహము, ఎడతెగని భూతదయయును. ఏమి! ఈకోరికలయందలి మహత్తరమాధుర్యము! ఇందు ఒక్కొక్కటియే సర్వేశ్వరుని పొందింప జాలును. ఐనను ఒకదానికంటె మరొకటి తరతమముల నిరూపించుచున్నది. భగవత్సేవకంటె భాగవతసాహచర్యమును అంతకంటె భూతదయయును శ్రేష్ఠములని కొందరిమతము. భగవత్సేవ వలన భాగవతసాంగత్యము లభించుననియు తద్వారా సర్వభూతసుహృత్తు కాగలడనియు మరికొందరిమతము. ఎవరు ఏవిధముగ భావించినను భగవత్సేవయొక్క పరిసమాప్తి భూతదయ యనక తప్పదు. "అహింసా పరమో ధర్మః" అని గదా పరమాత్మయుపదేశించినది ఈ యుపదేశరహస్యమేమి? ఎవరు సర్వభూతములయందు పరమాత్మను దర్శింపగల్గుదురో వారు సర్వభూతములను ప్రేమింతురు. వారే భగవత్సాయుజ్య

మును పొందగల ముక్తులు. "చింతయ సర్వం చిద చిద్రూపం తను రితితస్య హరే రపురూపం తస్మాత్ కస్మిన్ కలయసి కోపం పశ్చా ద్భజసి దురాపం తాపం" అని భజయతిరాజస్తోత్రము లో సమస్త చేతనాచేతనములు భగవంతుని శరీరములుగా భావించినచో దేనియందు కోపముకలిగి నను చివరకుపశ్చాత్తాపముకలుగునని చెప్పబడెను. "ఆత్మవ త్సర్వభూతాని యః పశ్యతి స పశ్యతి" "తనయందు నఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబున జరగువాడు" ఇట్టివారెవరు? మన భాగవత శిఖామణి యగు ప్రహ్లాదాళ్వారే! ఇట్టి మహనీయగుణగరిష్ఠుల ననుసరించుటే భాగవతుల పరమధర్మము, భూతదయారహితులు భగవత్పాదసేవకులు కాజాలరు.

విభీషణశరణాగతి

శ్రీ. ఉ వే. శ్రీమాన్ వడాభూరి శ్రీనివాసాచార్యులుగారు, ఎమ్. ఎ. ఎల్. టి. రాజమండ్రి

సనాతనధర్మ సంప్రదాయమున శృతి స్మృతి ఇతిహాసపురాణములు ముఖ్యప్రమాణగ్రంథములు. ఇవన్నియు తత్వ హిత పురుషార్థములను గురించి విశద విశదతర విశదతమముగా బోధించుచున్నవి. ఇతిహాసపురాణములు వేదోపబృంహణములు "వేదవేద్యే పరే పుంసి" అను శ్లోకమునందు భగవంతుడు శ్రీరాముడుగ నవతరించినపుడు వేదము సహితము శ్రీమద్రామాయణముగా నవతరించినదని ప్రతిపాదింపబడియున్నది వాల్మీకిఋషి బ్రహ్మానుగ్రహమువలన సర్వజ్ఞత్వమును పొంది యథార్థమును బోధింపగలిగెను.

అన్ని శాస్త్రములందు ముఖ్యమైనహితము (సాధనము) గా బోధంపబడినది శరణాగతి. రామాయణమునకు 'దీర్ఘశరణాగతిశాస్త్ర' మని పేరు. మన సంప్రదాయమునందు ఈగ్రంథము రహస్యగ్రంథమని శ్రీరామానుజులు తమ అనుష్ఠానముచేత తెలిపిరి. ఇదియును గాక శరణాగతి గద్యమును శ్రీరంగనాయకిసమేత శ్రీరంగనాథుని సమక్షమున ఫంగునుత్తర మహోత్సవకాలమందు విజ్ఞాపనము చేసిరి. ఈ గద్యమునందు ఈ ఉపాయానుష్ఠానముయొక్క ప్రభావమును బాగుగ తెలిపియున్నారు. ఆళ్వార్లును తమ ప్రబంధములందు ఈ ప్రపత్తిశాస్త్రమును తమ అనుష్ఠానముచేత వెల్లడిచేసియున్నారు. మన పూర్వాచార్యులు తమ స్తోత్రగ్రంథములందు దీని వైభవమును ప్రమాణసహితముగ నిరూపించి యున్నారు.

శ్రీరామాయణమున పెక్కుచోట్ల ఈ శరణాగతి చెప్పబడియున్నను, సాంగోపాంగముగ ఇది విభీషణుని అనుష్ఠానముచేతను శ్రీరాముని అభయప్రదానముచేతను విశదతమముగ నివరింపబడి యుండుటచే పూర్వాచార్యుల రహస్యగ్రంథములందు ఈ ఘట్టము మిగుల ప్రసిద్ధికెక్కియున్నవి.

ఈ ఉపాయానుష్ఠానమునకు దేశ కాల అధికారి భేదములు లేకపోయినను కొన్ని ముఖ్యనిబంధములు కలవు. ఆత్మైక్యము దేవతైక్యము జీవపరమాత్మైక్యము మొదలైన అద్వైదికతత్వములందు ఎట్టి విశ్వాసమును లేక "మత్తః పరతరం నాన్యత్ కించి దస్తి" "ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి" "తమేవశరణం గచ్ఛ సర్వభావేన" "మా మేకం శరణం వ్రజ" ఈ మొదలైన ఘంటాపథముగ ఉపదేశింపబడిన పురుషోత్తముని చరణారవిందములందు

అనన్యభక్తితో మహావిశ్వాసము కలిగి యుండవ
లయును. ఈ యుపాయము అన్నివిధములైన అభీ
ష్టములను పొందుట కుపయుక్తమైనను
ఉత్తమ పురుషార్థప్రాప్తికిగాను పూర్వాచార్యుల
రహస్యగ్రంథములందు విలక్షణముగ చెప్పబడి
యున్నది. విభీషణుడు సోపాధికబంధువైన రావ
ణుని దుర్మార్గమునుండి సన్మార్గమునకు త్రిప్పు
టకు బహువిధముల ప్రయత్నించి నిష్ఫలమై
[illegible] న నాతని వదలి నిరుపాధికస్వామియై సర్వ
లోకశరణ్యుడైన రామున్ని పురుషకారభూతు
లైన [illegible] గా నాశ్రయించి తన
యొక్క [illegible] సంధానముచేత అనుకూల్య
సంకల్ప ప్రాతికూల్యవర్జన మహావిశ్వా
సాదులను ప్రకాశింపచేసెను. ప్రీత్యతిశయముచేత
రామవైభవము నవతార ప్రయోజనమును
మరచినందున సుగ్రీవాది రామభక్తులు అనేక
విఘ్నములు కలిగింపగా శ్రుతి, స్మృతి
సదాచార ప్రమాణ సహితముగ తమ
వ్రతమును సముద్రతీరమునందు వెల్లడిచేసి
అందరిని మెప్పించి సుగ్రీవుని మూలముగ శ్రీవి
భీషణాళ్వానునురప్పించి ఆలింగనముచే నాతనిని
సన్మానించి లక్ష్మణునిచే లంకాపట్టాభిషేకము
గావించెను. కేవలము రామకైంకర్యరాజ్యము
నపేక్షించి దానికి విఘ్నములుగ కనపడిన సోపా
ధిక బంధువులను ద్రవ్యాదులను సన్యసించి
వచ్చిన విభీషణుని తన నిరంకుశ ఆజ్ఞచేత లంకా
రాజ్యము చేయునటుల నియమించి తాను ఆరా
ధించిన కులదైవమైన శ్రీరంగనాథుని ఆప్రపన్న
శ్రీమునికి ఆరాధనార్థము ప్రసాదించిరి.

శ్రీవైష్ణవకర్తవ్యము

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తె. కం. కుమారరామానుజాచార్యులుగారు. తాటిపర్రి

శ్రియఃపతి తన ఆనందమును లీలావిలాసలతో
అనుభవించవలచి ఈ లీలావిభూతిని(భూలోకమును)సృజించి
అందు పాంచభౌతిక దేహములతో మానవులను సృజించి
తానందు అర్చావతారుడై వేంచేసి యుండి లీల ననుభవిం
చుచున్నాడు. అట్లు పెరుమాళ్లు వేంచేసియున్న దేశము
ను, శ్రీవారియొక్కయు, తత్సంబంధులగు భాగవతోత్తముల
యొక్కయు సేవార్థమై సంరక్షించుకొనుటయే వైష్ణవుల
కర్తవ్యము—


దీనినిబట్టి దేశసేవయే శ్రియఃపతికైంకర్యరూపమైనది. గాన
స్త్రీలు, పురుషులు అను తారతమ్యములేకుండా ప్రతివ్యక్తి
యు వైష్ణవ సంఘమున జేరి తనబలమును "సంఘేశక్తిః కలౌ
యుగే" యనుటచే సంఘము ద్వారా బలపరచుకొనవలెను.
సంఘముయొక్క పిలుపును నిరీక్షించుచు అవసరమగుతరి
అసంఘయాజమాన్యమున తనవిధిని నెరవేర్చుకొనవలెను.
ఇందులకు క్రమశిక్షణ ముఖ్యము. ఆశిక్షణలో అహింసా,
సత్యము, ధర్మాచరణము ప్రధానసూత్రములుగా రామాను
జులే నిర్ణయించిరి. వాటిని ప్రతివైష్ణవుడును అభ్యసించ
వలెను. వీటిని అభ్యసించుటకు మునుముందుగా ఆహారనియ
తి, సహవాసనియతి, అనువర్తననియతి యనుమూడును అవ
శ్యానుష్ఠేయములు. ఇందు మొదటిదియగు ఆహారనియతి
వలన అహింసాదిత్రయము సులభముగ సిద్ధించును
ఎట్లనగా:—సాత్వికాహారము సత్వగుణమును వృద్ధిని బొం
దించు నదగుటచే సజీవమైనది. రాజసాహారము ఉబ్బు
క్షీణతకు నిదానము. కావున నది నిర్జీవమైనది. ఈ రహస్య
మీనాటిదికాదు. దీనిని వైదికధర్మోద్ధారకులగు ఋషిపుం
గవులు ఆరోగ్యసూత్రములద్వారా వెల్లడి చేసి యుండిరి.
కావున నిర్జీవాహారమును పరిత్యజించి సజీవమగు సాత్వికా
హారమును సేవించవలెను. దానిచే సత్వగుణము వర్ధిల్లి సహ
నము కలుగును. దాన స్థితప్రజ్ఞుడగును. స్థితప్రజ్ఞుడెప్పుడు
ను అహింసాపరాయణుడేగదా!

ఇక రెండవది యగు సహవాసనియతివలన సత్యాగ్రహ
ధర్మాచరణ నిపుణుడగును. ఎట్లనగా:— సహవాసమనగా

కూడానివసించుట. ఎట్టివారితో? సాత్వికులగు సదాచార్యులతో దానివలన తాను పంచసంస్కార సంపన్నుడై ప్రణవార్థమగు శేషత్వ జ్ఞానము కలిగి 'నాకించిత్కుర్వతః శేషత్వం' అనునట్లు శేషత్వ సిద్ధికై శ్రియఃపతికిని, తత్సంబంధులగు భాగవతోత్తములకును సేవజేయుటయందు తత్పరుడగును. ఇట్టి వానికి చేతనాచేతన ప్రపంచ మంతయు భగవంతుని శరీరమే యను తత్వము కరతలామలకమై యుండును. గాన ఈతనికి దేశసేవయు ముఖ్యవిధియగును. గాన నీతడు సత్యాగ్రహ ధర్మాచరణ నిపుణుడు కాక తప్పదు.

ఇక మూడవదియగు అనువర్తన నియతి వలన యీతడు ధర్మాచరణ నిపుణు డగును. ఎట్లనగా:-అనువర్తనమనగా పూర్వాచార్యుల అనుష్టాన పద్ధతులను గీటువాసియైనను తప్పక సంచరించు నిష్ఠయే. దీని వలన కరణత్రియమున ఏకరీతిగా సంచరించుట కలవడును. తద్విధ్యుక్త ధర్మములనేయాచరించవలెను. గాన యథేష్ట విహారమరికట్టబడును.

ఇట్లు ఈ మూడు నియతులచే అహింసా,సత్య, ధర్మాచరణ నిష్ణాతుడైన ప్రతి వైష్ణవుడును శాంతిసైనికుడై సిద్ధముగా నుండును. ఈతడు ఎల్లప్పుడును తన మత విప్లవమును ఎదుర్కొని దానిని సంరక్షించుటకు సన్నద్ధుడై యుండును. కావున ప్రతిమానవుడును యీ సంఘమున సభ్యులై క్రమ శిక్షణను బడసి శాంతిసైనికులై సంఘము యొక్క పిలుపున కెదురుచూచుచు తద్విధ్యుక్త ధర్మమును చక్కగ నిర్వహింతురుగాక యని ప్రార్థించుచున్నాను.



గీతామతము.

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కొమాండూరి యిళయవిల్లి వెంకటాచార్యులుగారు. కాళ్ళకూరు.

మత మనగా నభిప్రాయము. గీతామతమన గీత యొక్క అభిప్రాయము. కురుపాండవ యుద్ధారంభమందు బంధువధను గురించి దుఃఖించిన యర్జునుని దుఃఖ ముపశమించునటుల దేహయాత్రకు సంసారతరణమునకు పాత్రుగ శ్రీకృష్ణ భగవాను డుపదేశించిన యుపాయమేమి? యని విమర్శించుటయే ఈవ్యాసముయొక్క ముఖ్యాభిప్రాయము.

భగవాను డర్జునునకు గీతాముఖమున నర్థపంచక స్వరూపమును విశదీకరించెను. అర్థపంచక మనగా. జీవ స్వరూపము, ఈశ్వర స్వరూపము, ఉపాయ స్వరూపము, విరోధి స్వరూపము, ఫల స్వరూపము, అనునవి. ప్రథమమున జీవునియొక్క నిత్యత్వము దేహభిన్నత్వము మొదలగు లక్షణములను 'నిత్య స్సర్వగతః' 'అంతవంత ఇమే దేహాః నిత్యస్య' ఇత్యాదులచే జెప్పి పిమ్మట 'యోగీ' 'జ్ఞానీ' 'భక్తః' ఇత్యాది పదములచే జీవనిష్కృష్ట లక్షణమగు శేషత్వ స్వరూపమును నిష్కర్షించెను. శేషత్వ మనగా దాసత్వము, భగవంతునకు మనము దాసులమని తెలిసికొని నపుడే భగవంతు నాశ్రయించుట తరించుట సంభవించును. అటుల ఆశ్రయించినవారు 'చతు

ర్విధా భజంతే మాం' అని నాల్గు తరగతులనియు వారిలో 'జ్ఞానీ త్వాత్మైవ మే మతం' అనియు 'స మహాత్మా సుదుర్లభః' యనియు జ్ఞాని యొక్క శ్రేష్ఠతను దుర్లభత్వమును ప్రతిపాదించెను. 'వేదైశ్చ సర్వై రహమేవ వేద్య' 'వేదాహం సమతీతాని. మాం తు వేద న కశ్చన' 'జన్మ కర్మ చ మే దివ్యం' 'అహం సర్వస్య ప్రభవః' .మయి సర్వ మిదం ప్రోతం' 'అహమాదిశ్చ భూతానాం' 'కాలోస్మి లోకక్షయకృత్ప్రవృద్ధః' 'తేషా మహం సముద్ధర్తా' ఇత్యాదులచే వేదాంత వేద్యత్వ సర్వజ్ఞత్వ అచింత్య సర్వజగత్కారణత్వ మోక్షప్రదత్వాదిరూపమైన ఈశ్వర (తనయొక్క) స్వరూపమును తెలియ చేసెను.

'కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః' 'కురు కర్మైవ తస్మాత్త్వం' 'న హి జ్ఞానేన సదృశం' 'సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే' 'ఏకభక్తి ర్విశిష్యతే' 'మయి చానన్య యోగేన భక్తిః' 'భక్త్యా త్వనన్యయా శక్యః' 'మన్మనా భవ మద్భక్తః' 'మాం ధ్యాయంత ఉపాసతే' ఇత్యాదులచే కర్మ జ్ఞాన భక్తులనెడి ఉపాయస్వరూపమును చెప్పెను.

'కామ ఏషః క్రోధ ఏషః' 'రజో రాగాత్మకం విద్ధి' 'తమ స్త్వజ్ఞానజం విద్ధి' 'అహంకారం బలం దర్పం' ఇత్యాదులచే విరోధిస్వరూపమును నెరింగించెను.


'యోగక్షేమం వహామ్యహం' 'మద్భావమాగతాః' 'మమ సాధర్మ్య మాగతాః' 'మామేతి' 'పునర్జన్మ న విద్యతే' 'మామేవైష్యసి' 'సర్వపాపేభ్యో మోక్షయిష్యామి' 'ఇత్యాదులచే ఫల స్వరూపమును నిర్ణయించెను.

ఈ ఉపాయ స్వరూపమును దెల్పుటలో కర్మజ్ఞాన భక్తులని మూడు విధములుగా జెప్పెను ఈ మూడింటిలో గీతాచార్యునకు సమ్మతమైనది కర్మయోగమని కొందరును జ్ఞానయోగమని కొందరును భక్తియోగమని కొందరును జెప్పుదురు, భక్తి యోగము. సాధ్యభక్తియనియు సాధనభక్తియనియు రెండువిధములు సాధ్యభక్తినే ప్రపత్తియనియు శరణాగతియనియు న్యాసమనియు శాస్త్రజ్ఞులు పేర్కొందురు. దీనినే శ్రుతి గూడ "ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే" "న్యాసో వై సః" "న్యాస ఇతి బ్రహ్మ" "తస్మాన్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుః" ఇత్యాదులచే శ్రేష్ఠోపాయముగ నిర్ణయించెను. దానినే గీతాచార్యుడు స్వాభిమతోపాయముగ ఉపక్రమాదులచే నిష్కర్షించెను. ఉపక్రమమం దర్జునుడు "శిష్య స్తేహం శాధి మాం త్వాం ప్రపన్నం" అని ప్రపత్తి చేసెను. అప్పుడే భగవాను డుపదేశమును ప్రారంభించి మధ్య మధ్య "తమేవ శరణం గచ్ఛ సర్వ భావేన భారత" "తమేవ చాద్యం పురుషం ప్రపద్యేత్" ఇత్యాదులచే ప్రపత్త్యుపాయమును దృఢపరచుచు సమాప్తియందు "మామేకం శరణం వ్రజ" యని ఈ ప్రపత్త్యుపాయమే శ్రేష్ఠమైనదియు, తన కభిమతమనియు, అవిలంబ్య ఫలప్రదమనియు ముందు నిర్ణయింపబడిన శేషత్వ స్వరూపాను రూపమనియు ప్రమాద రహితమనియు సుకరమనియు సర్వగుహ్యతమమనియు చెప్పెను. ఇదియే గీతామతము. ఓం శాంతిశ్శాంతి శ్శాంతిః



నారీవిభాగము

స్త్రీధర్మములు


శ్రీమతే రామానుజాయ నమః

(శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘు)

శ్రీయతిరాజ సేవా మహిళాసమితి సభ

ఆహ్వాన పత్రిక.

(విశాఖపట్టణం - కంచరవీధిలోని శ్రీ ఎంబెరుమానారుల కోవెలలో)

సోదరీమణులారా:

స్వస్తిశ్రీ విరోధినామసంవత్సర కార్తీక శుద్ధ విదియా ఆదివారం (23-10-1949) మొదలు వరుసగా 3 రోజులు విశాఖపట్టణమున కంచర వీధిలోనున్న శ్రీఎంబెరుమానారుల కోవెలలో శ్రీవిశిష్టాద్వైతప్రచారకసంఘ యాజమాన్యమున స్త్రీలకై మాత్రము ప్రత్యేకముగ శ్రీయతిరాజ సేవామహిళాసమితి సభలు. డాక్టరు శ్రీ. జి. సత్యనారాయణగారి ధర్మపత్ని శ్రీమతి జి. కమలాదేవి, బి. ఎ., ఎల్. టి., గారి అధ్యక్షతక్రింద జరుపబడి పెక్కుమంది విదుషీమణులచే ఉదయము గం. 8 ల నుండి గం. 10 ల వరకును, మధ్యాహ్నము గం 4-0 ల నుండి గం 6-0 ల వరకును, వేదాంతవిషయములు ఉపన్యసింపబడును. గాన తామెల్లరు విచ్చేసి యుందు ప్రార్థనగోరుచున్నాము,

ప్రతిదినము సభాప్రారంభమునందు గీతాపారాయణయున్ను, సభాంతమున శ్రీయతిరాజ భజనయు, మధ్యాహ్నము గం 2-0 లకు కార్యకారిణీ సమితి సమావేశమున్ను జరుపబడుచుండును.

షరా:— ఇందు స్త్రీలకు మాత్రమే ప్రవేశముండును.

ఇట్లు,

ఆహ్వాన సంఘము

ద్వారం శ్రీనివాసమ్మ,	అధ్యక్షురాలు
కందుల లక్ష్మీనరసమ్మ	ఉపాధ్యక్షురాలు
రామినీడి రామాయమ్మ.	కార్యదర్శి
దాసరి ఆండాళ్లమ్మ	స. కార్యదర్శి

ఉపన్యసించు విదుషీమణులు

శ్రీమతి	అ. వెం. లక్ష్మీనరసమ్మగారు	(నరసాపురం)
శ్రీమతి	శాతలూరి చూడికుడుతమ్మగారు	(గుడివాడ)
శ్రీమతి	ముడుంబై రామానుజమ్మగారు	(రాజమహేంద్రవరము)
శ్రీమతి	మరంగంటి రంగనాయకమ్మగారు	(కోరుకొండ)
శ్రీమతి	కరి లక్ష్మీనరసమ్మగారు	(సింహాచలం)
శ్రీమతి	రామినీడి రామాయమ్మగారు	(పెనుగొండ)

పెరియాళ్వారుల వైభవము

శ్రీమతి శాతలూరి చూడికుడుత్తమ్మగారు (గుడివాడ)

శ్రీమన్నారాయణుడు వైకుంఠము నందు శ్రీ, భూ, నీళలతో కూడి యుండి నిత్యముక్తులనే ననవరతము సేవింపబడుచు ఉభయవిభూతి నిర్వాహకుడై యుండియు దేశాంతరమందుండు పుత్రుని కొఱకు పరితపించు తండ్రివలె రెక్కలు లేని పక్షులవలె నుండు లీలావిభూతిలో చేతనుల కొఱకు దుఃఖించు చుండును. వీరికి జ్ఞానము లేకపోవుటచే గదా ఇట్లు కష్టపడుట యని దయ కలవాడై కరణ కళేబరముల నిచ్చెను. వీనిని 'విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయ నివేదితుం' అనునట్లు పయోగింపక యేఱు దాటుట కిచ్చిన తెప్పతో సముద్రమున ప్రవేశించినట్లు సంసార సాగరమున జొచ్చి యనర్థపడు చేతనులను జూచి యీ యజ్ఞానాంధకారమును బోగొట్టి వేదాంతదీపమును ప్రసాదించెను. దానిచే విపరీతజ్ఞానము కలిగి అహంకారము వృద్ధిజెందెను. అప్పుడు తానే యనేక యవతారముల నెత్తి కష్టపరంపరల ననుభవించియు ప్రయోజనము లేక సజాతీయుల చేతనే వీరిని దిద్దుబాటు చేయవలెనని నిత్యసూరులనే యాళ్వారులుగా నవతరింపజేసెను.

వారిలో 'పెరియాళ్వారు' లనువారు శ్రీవిల్లిబుత్తూరు నందు బ్రాహ్మణ కులమున విష్ణుచిత్తులను పేరుతో గరుడాళ్వాను యొక్క యంశచే నవతరించిరి, ఆ యూరిలో వేంచేసి యున్న వటపత్రశాయి పెరుమాళ్ళ యొక్క నిర్హేతుక కటాక్షముచేత సహజదాస్యగుణము కలవారై ఆత్మోజ్జీవనమునకు శేషివిషయములో కైంకర్యము చేయవలెననియు ఆ కైంకర్యము సర్వేశ్వరుని కిష్టమైనది కావలెననియు అదియేదియో? యని ఆయన యవతారములను పరిశీలించగా—

సర్వేశ్వరుడు మధురాపురిలో దేవకి గర్భమున జన్మించి యశోదవద్ద పెరుగుచుండగా కంసు డాతని చంపవలెనని ధనుర్యాగమను మిషను గల్పించి యక్రూరుని రేపల్లెకు బంపి రామకృష్ణుల మధురకు పిలిపించెను. అప్పుడు శ్రీకృష్ణుడు పరమపదమందలి యలవాటుచే పుష్పముల యందాశ జనింప కంసునికి మాలికలను కట్టియిచ్చుమాలాకారుని యింటి కేగి మాలలను కోరిరి. అంత నా మాలాకారుడు పరమానంద భరితుడై 'ప్రసాదపరమా నాథా మమగేహముపాగతౌ' అనగా లోకనాథులగు మీరు నా యందలి యనుగ్రహముచే నా గుడిసెకు వేంచేసి నారు. మిమ్ముల నర్చించి ధన్యుడనయ్యెదను' అని వారికి తగిన మాలికల నర్పించెను.

పెరియాళ్వారీచరిత్రను విని మాలికా సమర్పణకైంకర్యమే పెరుమాళ్ళకు మిక్కిలి ప్రియమైనదని తామును ఆ కైంకర్యమునే జేయవలెనని సంకల్పించి ఒక పుష్పతోటను నిర్మించి దానియందనేక విధములైన పూలమొక్కలను తులసి మొక్కలను నాటి వాటిని పెంచి యా పుష్పములతో మాలలు కట్టి ఆ పెరుమాళ్ళకు సమర్పించు చుండెను.

ఆ కాలమున మధురాపట్టణమును పాండ్యరాజగు వల్లభదేవరాయులు పాలించుచుండెను. ఆ రాజు ధార్మికుడగుటచే రాత్రుల యందు మారువేషముతో నగరసంచారమును గావించి ప్రజల కష్టసుఖముల నారయుచుండెను.

ఇట్లుండ నొకనాడు బ్రాహ్మణు డొకడు పిక యరుగుపై బరుండి యుండ రాజాతనిని తన కొకహితమును బోధించుమనెను. అంత నాతడు 'వర్షార్థమష్టౌ ప్రయతేత మాసాన్' అనెడు శ్లోకమును జెప్పెను ఆ రాజు దానిని విని పరలోకమున కేమి చేయవలెనని నిశ్చయించుకొనుటకై తన పురోహితుడగు శెల్వనంబిని పిలచి పురుషార్థనిర్ణయోపాయమును గూర్చి యాతనిని ప్రశ్నించెను. అంత నాతడు 'ధర్మజ్ఞ సమయః ప్రమాణం' అనునట్లు వేదవిదులగు విప్రోత్తముల రావించి తత్వమెఱుంగుటచే "తత్వజ్ఞానాన్మోక్షః" యనునట్లు పరమపురుషార్థమగు మోక్షము సిద్ధించు నని జెప్పెను. అంత నారాజు బహుధనమును విద్యాశుల్కముగా నిర్ణయించి పండితుల నాహ్వానించి వారి వారి సిద్ధాంతములను విశదీకరింప జేయు చుండెను.

అట్టి సమయమున భగవంతుడు పెరియాళ్వారులచే పరతత్వనిర్ణయమును జేయించు సంకల్పముతో వారికి స్వప్నమున సాక్షాత్కరించి మధురకేగి శ్రియఃపతియే పరతత్వమని నిర్ణయించి విద్యాశుల్కమును గొని రమ్మని యాదేశించెను. దానికి పెరియాళ్వారులు తమ యజ్ఞతకు భయపడి వినుదీయగా పెరుమాళ్ళు తామే యాభారమును వహింతుముగాన నిర్భయముగా వేంచేయుమని యాదేశింప వారా స్వప్న వృత్తాంతమును విశ్వసించి మరునాడు రాజసభకేగి రాజు మొదలగు వారిచే గౌరవింపబడి సభావేదిక నలంకరింపగా బ్రహ్మవరముచే వాల్మీకియు శంఖస్పర్శచే ధ్రువుండును సర్వజ్ఞులైనట్లు శ్రియఃపతి యనుగ్రహముచే వీరును సకల శృతి స్మృతీతిహాస పురాణాగమాది ప్రమాణ పరంపరలెల్ల కరతలామలకములు కాగా 'సమస్తశబ్దమూలత్వా దకారస్య స్వభావతః' అనునట్లకారము శబ్దములన్నిటికిని మొదటిది గాన 'అక్షరాణా మకారోఽస్మి, అకారోవిష్ణువాచకః' ఇత్యాది ప్రమాణములచే ఆ అకారవాచ్యుడు శ్రీమన్నారాయణుడే యగుటచేతను పరత్వ చిహ్నములగు జగజ్జన్మస్థితి లయకారణత్వమున్ను, ముముక్షూపాస్యత్వమున్ను, మోక్షప్రదత్వమున్ను శ్రీమన్నారాయణునకే గలవని నారాయణానువాకాదులు ఘోషించుట చేతను "సత్యం సత్యం పునస్సత్య ముద్ధృత్యభుజముచ్యతే వేదశాస్త్రాత్పరంనాస్తి నదైవం కేశవాత్పరం" అని స్మృత్యాదులు చాటుచుండుటచేతను శ్రీమన్నారాయణుడే పరతత్వమని నిర్ణయించిరి. ఇంతలో చూపరుల కాశ్చర్యమును గొల్పుచు నా విద్యాశుల్కము తనంతనే తెగి వీరిపాదముల మ్రోల వచ్చిపడెను. అంతట సభాసదులందరును జయజయ ధ్వానములతో వీరి చరణముల సేవించిరి. రాజును ఆనందపారవశ్యముచే వీరిని యేనుగపై నెక్కించి ఊరేగించెను. కుమారుని బ్రహ్మరథోత్సవమును జూడ కుతూహలియగు తండ్రిమాడ్కి సర్వేశ్వరుడును పిరాట్టిమార్లతో గరుడవాహనారూఢుడై వేంచేసెను. పెరియాళ్వారు లీ గౌరవము భగవత్కటాక్ష లబ్ధమని విశ్వసించిన వారగుటచే గర్వించక కోటిసూర్య ప్రభాభాసురమైన యాతని తిరుమేని, కలిసామ్రాజ్యముచేయు కాలమునందున్న దుష్టుల దృష్టిదోషముచేనే యాపదలజెందునో యనెడు ప్రీతి పారవశ్యకృతశాలవ్యముచే 'పల్లాండు ప్రబంధము'చే రక్షబెట్టిరి. ఇందువల్లనే వారికి 'పెరియాళ్వార'ని తిరునామము కలిగెను. వీరు తమ ఒక్కరి మంగళాశాసనము చాలదని భయపడి ఆరాధ్యులను కేవలులను. అనన్యప్రయోజన పరులను

అందరిని మంగళాశాసనమునకు పిలిచిరి.

పిమ్మట వీరు శ్రీవిల్లిబుత్తూరు వేంచేసి ఆథనమునంతను అచ్చటి పెరుమాళ్ళ కర్పించి తమ పూర్వకైంకర్యమునే విడువక జేయుచు తమకు గోపజన్మము నారోపించుకొని 'పెరియాళ్వార్ తిరుమొళి' యను ప్రబంధమును పాయించిరి. అందు శ్రీకృష్ణుని యవతారము మొదలు ఆతని యతిమానుష చేష్టలనన్నిటిని క్రమముగ పాయించిరి.

పెరియాళ్వార్ తిరువడిగళే శరణమ్.

గురుశిష్యలక్షణములు

(శ్రీమతి అమరవాది లక్ష్మీనరసమ్మగారు. నరసాపురం)

పరమపదము నందున్న సర్వేశ్వరుడు కేవలం "స్వేచ్ఛయై వాహం ప్రేక్ష్యే కంచి త్కదాచన" అన్నట్లు తన నిర్హేతుక కృపవలన నొకానొక సమయమున సంసారమున కర్మప్రవాహములో బడి కొట్టుకొనుచున్న నొకచేతనుని విశేషముగ కటాక్షించును. 'జాయమానం హి పురుషం యంపశ్యే న్మధు సూదనః। సాత్వికస్సతు విజ్ఞేయః సవై మోక్షార్థచిన్తకః' అను ప్రమాణానుసారముగ నట్లు కటాక్షింపబడినవాడు సత్వగుణనిష్ఠుడై మోక్షాపేక్ష కలవాడగును అజ్ఞానము వలన సంసారమును, జ్ఞానమువలన మోక్షమును గాన ఆమోక్షము బడయ వలెనని అనుష్ఠానపర్యవసాయియగు రహస్యత్రయజ్ఞానము నార్జించ వలెను.

"తద్విజ్ఞానార్థం స గురు మేవాఽభిగచ్ఛేత్।
సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్।
తస్మై స విద్వా నుపపన్నాయ।
సమ్యక్ ప్రశాన్తచిత్తాయ శమాన్వితాయ
యేనా క్షరం పురుషం వేద సత్యం।
ప్రోవాచ తాం తత్వతో బ్రహ్మవిద్యామ్॥

అను శ్రుతియందు చెప్పినట్లు శుశ్రూషాపరుడై వేదవేదాన్త సారార్థవేత్తయు, పరమాత్మేతరములగు విషయములయందు వైరాగ్యము గలవాడును, పరమాత్మైకాన్త్యానుభవనిష్ఠుండును నగు సదాచార్యు నాశ్రయింప వలెను. పై శ్రుతి వాక్యమున 'ప్రశాన్తచిత్తాయ' అన్నచోట పేర్కొనబడిన శమము దమము అను రెండుగుణములున్ను ఆత్మగుణములలో ప్రధానంబులగుటంజేసి యీ రెండును సచ్ఛిష్యునికి తప్పక యుండవలసినవనియు, 'శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం' అను చోట శ్రోత్రియత్వము, బ్రహ్మనిష్ఠత్వము సదాచార్యుల కుండవలసిన లక్షణము లనియు స్పష్టము.

ఇంకను శిష్యుని కుండవలసిన లక్షణములేవియనగా

సద్బుద్ధి స్సాధుసేవీ సముచితచరితః
తత్వబోధాభిలాషీ।
శుశ్రూషు స్త్యక్తమానః ప్రణిపతనపరః
ప్రశ్నకాల ప్రతీక్షః।
శాన్తో దాన్తోఽనసూయః శరణముపగత
శ్శాస్త్రవిశ్వాస శాలీ।
శిష్యః ప్రాప్తః పరీక్షాం కృతవి దభిమతః
తత్వత శ్శిక్షణీయః॥

అను శ్లోకమున చెప్పబడిన మంచి సాత్విక బుద్ధియు, సాత్వికజనసేవాతత్పరతయు, మంచి నడవడియు, తత్వజిజ్ఞాసయు, పరిచర్యానిరతియు, నిరభిమానమును, అభివాదనశీలతయు, కాలము

నారసి భరిష్టించు నేర్పును, అన్తరింద్రియని గ్రహము, బహిరింద్రియనిగ్రహము, గుణము లను దోషములుగా పరిగణింప కుండుటయు, ఆస్తికతయు కలవాడై ఆచార్యులే ఫలము సాధ నములను అన్నినమ్మి కూరత్తాళ్వాను, యంభారు, వడుగనంబి, మొదలగు వారిని ఆదర్శముగా నుంచుకొని సంచరించువారు సచ్ఛిష్యులనబడు దురు. అట్టివారికి సదాచార్యులు తమకు ఖ్యాతి లాభము, గౌరవము, ద్రవ్యలాభములనుచూచు కొనక తత్త్వహిత పురుషార్థములను యథార్థ ముగా నుపదేశించవలెను. ఇట్లుగాక అనర్హులగు శిష్యులకు ధనలోభముచే నుపదేశించినచో 'యజమాన కృతం పాపం ద్రవ్యమాశ్రిత్య తిష్ఠతి' యను నట్లాతని పాపమాతని ద్రవ్యము నాశ్రయించి యుండునుగాన 'శిష్యపాపం గురు ర్వ్రజేత్' అనినట్లాచార్యులకు సంక్రమించును. కావున విలక్షణ శిష్యసంబంధమే ముఖ్యము. సదాచార్యసంబంధమువలె సచ్ఛిష్యసంబంధమును ఉత్తారకమగును. కావుననే 'సోఽయం రామానుజముని రపి స్వీయముక్తిం కరస్థాం| యత్సం బంధా దమనుత కథం వర్ణ్యతే కూరనాథః" అనగా ఇంతవరకుండిన వారలకును, ఇకముందుం డబోవు ఆచార్యులకును మోక్షమునిచ్చువారుగ ప్రసిద్ధిచెందిన శ్రీరామానుజులు తమ ఆచార్యా జ్ఞనుల్లంఘించుటచే ఘటించిన పాపమును బాపు కొనుటకును, మోక్షమును పొందుటకును తమకు సచ్ఛిష్యులగు కూరత్తాళ్వారుల సంబంధముకలదు గదా యని భావించి యానందముతో తమ కాషాయాంబరమును పైకి ఎగురవేసి నృత్యము చేసిన విషయము ప్రసిద్ధమే గదా! ఈవిధముగ విలక్షణుడగు శిష్యునితోటి సంబంధముజ్జీవన సాధనమైనట్లే యవిలక్షణుడగు శిష్యసంబంధమా చార్యులకనర్థహేతు వేలకాదు? సత్పుత్రునితో సంబంధము తండ్రికి నరకతారకమగునట్లు దుష్పుత్రునితోడి సంబంధము 'పితౄన్ ప్రాశయతే యమః' యనునట్లు ఆతని పితృవర్గమునకు పాపముల ననుభవించుటకు హేతువగు నని శాస్త్రములువాకొనుచున్నవి. 'సహివిద్యాతస్తం జనయతి తచ్ఛ్రేష్ఠం జన్మ గరీయాన్ బ్రహ్మదః పితా' అనునట్లు గురుశిష్యులకు పితా పుత్ర సంబంధమున్నట్లు శాస్త్రము చెప్పియున్నది.

అవిలక్షణుడగు శిష్యునితోటి సంబంధమే అపాయకరమని యుండ ఇక జ్ఞానానుష్ఠానములు లేని ఆచార్యసంబంధము వినాశహేతువని వేర గాచెప్పవలెనా? 'జ్ఞానహీనం గురుం ప్రాప్య కుతో మోక్ష మవాప్నుయాత్.
భిన్ననావాశ్రయ స్తబ్ధో యథాపారం న గచ్ఛతి॥

అనగా పగిలి పోయిన పడవనెక్కి ప్రయాణ మును చేయువాడు దరిజేరలేనట్లు జ్ఞానహీనుం డగు నాచార్యు నాశ్రయించిన వాడెట్లు మోక్ష మును చేరగలడు? కావుననే మణవాళ మహాము నులు ఉపదేశ రత్నమాలయందు 'జ్ఞానమనుష్ఠా నమివై' యను పాశురమున యీ యర్థమును స్పష్టపరచిరి.

జ్ఞాన భక్తి వైరాగ్యములు కలవు గదా ఇక ఆచార్యుల నాశ్రయించనేల యన్నచో అవి లేకున్నను ఆచార్యాశ్రయణము వలన వాటిని సంపాదించు కొనవచ్చును గాని అవియున్నను ఆచార్యసంబంధము లేనిచో నవియవద్యకరములే యగును. పతివ్రతకు మంగళసూత్రమున్నప్పుడే ఆభరణము లలంకారములు గాని అదిలేనిచో ఆభరణములు దోషాపాదకములు కావా!

చేతనునకు సర్వేశ్వరుడే రక్షకము గదా ఇక ఆచార్య సంబంధమెందులకు అనినచో నీటితో

సంబంధమున్నప్పుడు సూర్యుడు పద్మమును వికసింపజేయును. అది లేనిచో ఆ సూర్యుడే దానిని వాడింపజేయును గదా! అట్లే ఆచార్యసంబంధము గలశిష్యుని రక్షించు సర్వేశ్వరుడే అదిలేని వానిని రక్షింపడు. దురభిమానముతో ఈశ్వర సంబంధమును తెంచు కొనినవారికి ఆచార్య సంబంధ మొక్కటియే గతియని శాస్త్రములు చాటుచున్నవి. ఆచార్యులు చేతనేశ్వరు లిరువురకునుఉపకారకులు. చేతనునకీశ్వరుని సమకూర్చియు ఈశ్వరునకు చేతనుని చేర్చియు ఇరువురకును ఉపకరించుచున్నారు. అన్నిటికంటె నాచార్యాభిమానమే ఉత్తమ తమ ఉత్తారకమగుట చేతనే గురుపరంపరలో సర్వేశ్వరు డన్వయించెను. భగవద్గీత నుపదేశించి ఆచార్యత్వమునాశ్రయించుటకే శ్రీకృష్ణు డర్జున సారథ్య మంగీకరించి అతని మెడమకాలి బొట్టన వ్రేలితో తన భుజముపై నదుమబడి యాతని కనుసంజ్ఞచే రథమును నడపినది.

ధనుర్మాసవ్రతానుష్ఠానము

(శ్రీమతి మరింగంటిరంగనాయకమ్మగారు. కోరుకొండ)

వైష్ణవులందరకును ముఖ్యముగా నాచరించ దగిన వ్రతములేవనిన ధనుర్మాస వ్రతమున్ను, ఏకాదశివ్రతమున్ను ప్రధానతమములగు శ్రీవైష్ణవ వ్రతములు. ఇందు ధనుర్మాస వ్రతాచరణావశ్యకతను గూర్చి శ్రీపాంచ రాత్రమున నిట్లు గలదు.

శ్రీవైష్ణవవ్రత మిదం
వ్రతానా ముత్తమం వ్రతం।
విష్ణుప్రియకరం దివ్యం
లక్ష్మీప్రియకరం తథా॥
తథా భాగవతానాం చ
ప్రీతిదం తు గురో స్తథా।
హరి భాగవతా చార్యకైంకర్య
మిద ముత్తమమ్॥

అనగా- ఈ ధనుర్మాసవ్రతము వ్రతములన్నిటిలోను ఉత్తమమైన శ్రీవైష్ణవ వ్రతము. ఇది శ్రీమహావిష్ణువునకును, శ్రీమహాలక్ష్మికిని, శ్రీమద్భాగవతోత్తములకును, ఆచార్యులకును కైంకర్యరూపమైనదిగాన వారి ముఖోల్లాసమునకు ప్రధానము అని యున్నది.

ఈవ్రతము నెట్లాచరించవలెనందు కేని అదియు, ఆగమములయందే స్పష్టముగా గలదు.

సూర్యుడు ధనూరాశియందు ప్రవేశించినది మొదలు ఈ వ్రతము ప్రారంభించవలెను. ప్రతిదినము బ్రాహ్మీముహూర్తమున (అనగా తెల్లవారుటకు ముందు సుమారు నాలుగు గంటలకు) మేల్కొని కాలకృత్యముల దీర్చుకొని నదియందుగాని, తటాకమందుగాని, లేనిచో నూతివద్దనుగాని యథావిధిగా స్నానమాచరించి ఆచమనము జేసి శుభ్రమగు మడి బట్టలధరించి ఊర్ధ్వపుండ్రముంచుకొని తిరువారాధన సమర్పించవలెను పిమ్మట మొదటి పదుహేను దినములు సూర్యోదయముకాకముందును పిమ్మట పదిహేను దినములను సూర్యోదయమైనపిమ్మటను నెయ్యి బెల్లము పెసరపప్పు సుగంధ ద్రవ్యములనుచేర్చిన శర్కరపొంగలిని ఆరగింపు చేయవలెను. అటుపిమ్మటహారతి సమర్పించి శ్రీశైలేశాది తనయాను సంధాన మైనపిమ్మట ప్రాబోధకీ ప్రబంధమగు తిరుప్పళ్ళి యెళిచ్చియును పిమ్మట తిరుప్పావై ప్రబంధమును మున్నడి పిన్నడిగా విడు

వకుండ పాశురము నంతను అను సంధించుచు ముప్పది పాశురములను సేవాకాలము గావించ వలెను. ఆపాశురములలో మార్గళి, ఓజ్గి, నాయ కనాయ్, ఉన్దుమతకళిత్త, మారిమలై, అన్రివ్వు లకు, కూడారై, కత్రైవగళ్, అను పాశురము లను రెండు సారులు అను సంధించవలెను.

ఈ పాశురములట్లను సంధించబడుటకు వీటి విశేషమేమనగా. 'మార్గళి' యనునది మొదటి పాశురమగుటచే ఆదరముతో రెండు సార్లనుసం ధించవలెను. 'ఓజ్గి' యనునది యీవ్రతాను ష్ఠానము వలన కలుగు లౌకిక ఫలమును ప్రతి పాదించును. 'నాయకనాయ్' అనునది గోపిక లందరును మేల్కొని కలసి భగవన్మందిరము వద్దకుజేరి భగవంతుని సందర్శించు ఆనందముతో ద్వారపాలకులను లేపుట. 'ఉన్దుమతకళిత్త' యనునది పురుషకార భూతురాలగుటచే ప్రధా నమైన నప్పిన్నపిరాట్టిని లేపు పాశురము. 'మారి మలై' యనునది స్వామిని, నిదురలేచి వచ్చి సభలో సింహాసనముమీద కూర్చొనుమని ప్రార్థించు నట్టి అర్థముగలది. 'అన్రి' యనునది అట్లు స్వాధీనుడై స్వామి సింహాసనమున వేంచేసి గోపికల కార్యమును వినునంత భవ్యు డగుటచే కలుగు ఆనందపారవశ్యమున నాతనికి ప్రీతికా ర్యమగు మంగళాశాసనము చేయు పాశురము. 'కూడారై' యనునది తమ కత్యంతప్రీతి జనక మగు పరమ పురుషార్థమైన ముక్తానుభవమును ప్రార్థించు పాశురము. 'కత్రైవగళ్' అనునది తమనైచ్యాను సంధానమును తమకు గల సహజ భగవత్సంబంధమును తెలుపు నీవర పాశురము. కావున ఆదరమ్ముతో నివి రెండుసార్లు అను సంధింపబడును.

ఇవి గాక కొందరు మరి కొన్ని పాశురములను కూడా రెండుసార్ల నుసంధించు ఆచారము కలదు అవి ఏవనగా:—

'తూమణి, కత్తు, ఉజ్గళ్, ఎల్లే, కత్తు, అను నవి. ఈపాశురముల విశేషమేమన—

అన్ని పాశురములకును ఏదో ఒక విశేషము లేకపోలేదు. కాని ఈపాశురములు మాత్రము ముఖ్యముగా—

రామానుజాంఘ్రి శరణోఽస్మి కులప్రదీప
స్త్వాసీత్స యామునమునేః స్సచ నాథవంశ్యః
వంశ్యః పరాంకుశమునేః స్సచ సోఽపిదేవ్యాః
దాస స్తవేతి వరదాస్మి తవేక్షణీయః

అనెడు శ్లోకమునందలి ఆచార్య వర్గము యొక్క స్వరూపములను స్ఫుటముగా ప్రతిపాదించు చున్నవి. "లక్ష్మీనాథ సమారమ్భాం నాథయా మున మధ్యమాం, అస్మ దాచార్య పర్యన్తాం వన్దే గురుపరం పరామ్'

అని నిత్యమును అను సంధించునట్లు యీ గురుపరంపరయందుండు ఆదరాతిశయముచే నా పాశురములు రెంసార్లు అనుసంధించవలెనందురు. (ఆవివరములను మరియొక సారి తెలుపగలను.)





ప్రశ్నోత్తరములు

తిరువారాధన

6 ప్ర- పెద్దల నిదివరలో నాశ్రయించియు దురభిమానముచే నర్థకామ పరవశుడై వారిని విడిచి 'నాతండ్రియే నాకాచార్యుడ'ని యున్నచో వానిగతియేమి?

ఉ- వానికి ఆత్మోజ్జీవనమునకు దారిలేదు అట్టివానిని ఆత్మోజ్జీవనకరుడైన భగవంతుడే నశింప జేయును,

పద్మమును తన కిరణములచే వికసింపజేయు నాసూర్యుడే ఆపద్మమానీటిని బాసినచో ఆ కిరణముల చేతనే వాడింప జేయునుగదా!

67 ప్ర- మహాగురువని మొదట చెప్పబడిన తనతండ్రి పరమ పదించినచో పుత్రుడాతని తిరువధ్య యనము నెట్లుజరుప వలెను?

ఉ- తానును,తనతండ్రియు బ్రహ్మవేత్తలగుచో క్రిందటి దినముననే ముగ్గురుబ్రహ్మవేత్తలను భోక్తలుగా నియమించి ఆరాత్రి తిరువారాధన సమర్పించి వారితో తానును తిరువాయ్మొళిని తొళక్కించి ఆరాత్రియు మరునాటి పూర్వాహ్ణము నందును పూర్తిగా నధ్యయనము గావించి చాత్తుమరజేసి ఆస్వాములనే యాచార్యులనుగా భావించి సంకల్పవిధానముతో వారి శ్రీపాదములకడిగి వారినిభుజింపజేసి పిమ్మటవారి శ్రీపాదతీర్థమునుజేర్చుకొని 'భాగ

వ.గోత్రములనుపూజింప నోచితినని విన్నవించుచు చందన కుసుమ తాంబూలాదుల తో వారిని పూజించి ఆ శ్రీపాద తీర్థమును వారిచేతికిచ్చి తాను సాష్టాంగ దండప్రణామమా చరించి అత్యాదరముతో భోగ్యమనితలంచి స్వీకరింపవలెను.

68 ప్ర- అట్టి బ్రహ్మవేత్తలు భోక్తలుగా లభించనిచో ఎట్లుచేయువలెను?

ఉ- తానైనను బ్రహ్మవేత్తయగుచో తానేతిరువాయ్మొళిని విన్నపించి చాత్తుముఱగావించి తన యాచార్యుల శ్రీపాదతీర్థమును జేర్చి భగవత్సన్నిధియందుంచి సంకల్పవిధానముతో వారి పాదప్రక్షాళనముగావించి వారు భుజించినవెనుక వారినిపంపించి తాను ఇదివరలో చేర్చి యుంచిన స్వాచార్య శ్రీపాదతీర్థమును స్వీకరింపవలెను వారి శ్రీపాదతీర్థమును స్వీకరించ నవసరములేదు.

69 ప్ర- తాను,తనతండ్రి,భోక్తలుకూడా బ్రహ్మజ్ఞానసంపన్నులు కానిచో నెట్లుజరుపవలెను?

ఉ- పార్వణవిధానముగా సాంగముగా తిరువధ్యయనమును జరిపించనలెను. వారి శ్రీపాదతీర్థమును జేర్చుకొన నవసరములేదు తనయాచార్యుల శ్రీపాదతీర్థమునే స్వీకరించ వలెను. కాని ఆకస్మికముగా ఆసమయమున కెవరైనను పెద్దలు వేంచేసినచో వారు భోక్తలుగాకున్నను వారి శ్రీపాదతీర్థమును పరిగ్రహింపవలెను.

70 ప్ర. శ్రాద్ధకర్తమాత్రం బ్రహ్మజ్ఞానసంపన్నుడగు సదాచారుడై అనగా ఉపాయాంతరములను స్వరూపవిరుద్ధములని విడిచిన ప్రపన్నుడై తండ్రియు భోక్తలును నట్టివారుకారేని అప్పు డెట్లుచేయువలెను?

ఉ. అప్పుడును సంకల్పవిధానమే చాలును. పారణవిధాన మవసరములేదు.

71 ప్ర. తన తల్లి దండ్రుల తిరువధ్యయనమునకు తన యాచార్యులే భోక్తగా వేంచేయుట తటస్థించినేని ఆశ్రాద్ధము నెట్లు జరుపవలెను.

ఉ. అట్టితరి సంకల్ప విధానముగాని పాదప్రక్షాళనముగాని అవసరములేదు. ఊరకయే వారిని భుజింప జేయవలెను.

72 ప్ర దీనికేమైన ప్రమాణము కలదా?

ఉ. "ఉద్దిశ్యతు పితౄన్ వాపిగురౌ యత్ప్రతిపద్యతే।
దేశకాలక్రియా మంత్ర నిరపేక్షం తదక్షయం"

అనగా- తన పితులనుద్దేశించి తన ఆచార్యులకు దేశకాల మంత్ర తంత్రాదులు లేకనే సమర్పింపబడినది అక్షత మగును అని ప్రమాణము కలదు.

—: మంగళాశాసనము. :—

73 ప్ర. మంగళాశాసనమును ఏయే పాశురముల ననుసంధించుచు ఎవరెవరి కెట్లెట్లు చేయవలెను?

ఉ. మొట్ట మొదట 'ఆళ్వార్కళ్ వాళి' 'మంగళాశాసనత్తిల్' అనెడు పాశురములు రెండింటిని యనుసంధించుచు ఆళ్వారులు మొదలగు వారికి మంగళాశాసనముజేసి, పిమ్మట వారికి ప్రియముగా 'వైయంతకళియా' 'అంబేతకళియా' 'తిరుక్కణ్డేన్' 'శ్రియఃకాన్తాయ' ఇత్యాదు లనుసంధించుచు పెరుమాళ్ళకును, చివరకు తన యాచార్యులకును మంగళాశాసనము చేయవలెను.

74 ప్ర ఆళ్వారాదులకు గూడ పెరుమాళ్ళు ప్రధానముగదా! అట్టితరి పెరుమాళ్ళకు మంగళాశాసనము చేయుట కంటె ముందుగా వారికేల మంగళాశాసనము చేయవలెను?

ఉ. అయ్యో! దాసులున్ననేగదా! పెరుమాళ్ళకు మంగళమును పాడు వారుండునది. వారికంటె భగవంతు నంతగా ప్రేమించు దాసులు మరెవ్వరు కలరు. కావున ముందు వారికే మంగళముపాడవలెను.

75 ప్ర. మంగళాశాసనమనగా అమంగళములు పోయి మంగళములు కలుగవలయు నని కోరుట గదా! ఇది సామాన్యముగా లోకమున పెద్దలు పిన్నలకు చేయు కార్యముగా నున్నది. భగవంతుడు అమంగళములకు ప్రతిభటుడును కల్యాణగుణాకరుడును సకల సంరక్షకుడును గదా! అతనిని ప్రార్థించి మన యమంగళములను పోగొట్టుకొని మంగళములు కలుగవలయు నని కోరుట స్వరూపానుగుణమై యుండ అతనికిలేని యమంగళములు పోవలెననియు అతనికి సహజముగనున్న మంగళములు ఇప్పుడు కలుగవలెననియు సర్వరక్షకుడు రక్షింపబడవలెననియు కోరుచు చేయు నీ మంగళాశాసనముస్వరూపవిరుద్ధము కాదా?

ఉ- ఔను. నిజమే కాని యీసంగతి వినుము. ప్రాజ్ఞులకును జ్ఞానదశ యనియు, ప్రేమదశయనియు రెండు దశలుండును. అందు జ్ఞానదశ తలయెత్తి యున్నప్పుడు నీవుచెప్పినట్లే. కాని ప్రేమదశ తలయెత్తినప్పుడు మాత్రము అజ్ఞానదశ యస్తమించి ఆ సర్వేశ్వరుని సౌందర్య సౌకుమార్యములను మాత్రమే తలంచి 'అయ్యో' 'ఈతనికేమి చేటు వాటిల్లునో' యని భయము జనించును. అట్టి సమయమున అతని రక్షణకై తొట్రుబడుచు ఈ మంగళాశాసన

ము-లో దిగును కావున నిది స్వరూపాను గుణమే గాని తద్విరుద్ధముగాదు.

76 ప్ర. ఇట్లు గావించుటకు 'ధర్మజ్ఞ సమయః ప్రమాణం' అనునట్లు పెద్దల యాచారము ప్రమాణముగా నుండవలదా?

ఉ. లేకేమి? పెక్కులు గలవు. ప్రసిద్ధమగు మన శ్రీమద్రామాయణమునందే దశరథచక్రవర్తి జనకమహారాజు, సీతాపిరాట్టి, విశ్వామిత్రమహర్షి, దండకారణ్యఋషులు, ఆంజనేయులు మొదలగు వారును, ఆళ్వారందరును, పెరుమాళ్ళ విషయమై మంగళాశాసనము జేసినట్లు గాన్పించు చున్నది.

విన్నపము

—o—

ఈ మాసము 'శ్రీరామానుజ సంచిక' యను పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించ దలంచితిమి. కాని వ్యాసము లన్నియు సకాలమున కందక పోవుటచేతను ఆర్థికముగ తగిన ప్రోత్సాహము మతాభిమానుల నుండి రాక పోవుటచేతను అట్లు చేయ జాలనందులకు చింతించు చున్నాము. ఎట్లైనను ఈ సంవత్సరాంత మునకైనను ఆ సంచికను పూర్తి చేయ గలమని విశ్వసించు చున్నాము.

సంపాదకుడు.

భక్తి నివేదన.

వేదాంతపత్రిక.

ప్రతి మాసమునందును శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ పండిత పరిషత్సమావేశములు వివిధ ప్రాంతములయందును జరుగుచుండును. అందు పండితులచేతను విదుషీమణులచేతను సంస్కృత ఆంధ్రభాషలలో వేదాంతసాంప్రదాయ విషయములు ఉపన్యసించబడుచుండును.

మరియు వివిధ సమస్యలను గురించి పండితులచే చర్చించబడి నిర్ణయములు చేయబడుచుండును.

ఈ ఉపన్యాస సంగ్రహములున్ను, ఇంతలి చర్చలయొక్క నిర్ణయములున్ను జిజ్ఞాసువుల ప్రశ్నలు తదుత్తరములున్ను, సంఘ ప్రచారకార్యక్రమమున్ను యిందు ప్రకటించబడుచుండును.

చందాలు.

సాధారణ చందా	సం॥రం॥ 1కి	రూ5—0—0	
సహాయ చందా	,,	,,	10—0—0

విరాళములు.

పోషకులు.	,,	,,	25—0—0
రాజపోషకులు.	"	,,	58—0—0
మహారాజపోషకులు	,,		116—0—0

కార్యదర్శి. తె. కం. గోపాలాచార్య. అర్తమూరు.
(వయా) ద్వారపూడి. తూర్పుగోదావరిజిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు.
ముద్రిణ శ్రీమాన్ ప్రెస్ అర్తమూరు. (వయా) ద్వారపూడి, తూర్పు గోదావరిజిల్లా.


భక్తి



విరోధి సం॥ కార్తికము. సం॥ ౧ సం॥ ౮.

భక్తినివేదన

విరోధి సం॥రం



శ్రీ [illegible] పంచరత్నములు.

౧ [illegible]
[illegible]
[illegible]
[illegible]

౨ [illegible]
[illegible]
[illegible]
[illegible]

౩ [illegible]
[illegible]
[illegible] సందర్శనంబున।
[illegible] సాఫల్యమందగలిగె।
ఆత్మవిద్యాప్రసంగావళి వినువేళ।
మనసు నిర్మల శాంతి నెనయుగలిగె।
నిరతాన్నదాన సంతృప్త జనులగన।
ధార్మికాశయ శక్తి దనరెలోన॥

[illegible]
[illegible]
[illegible]
[illegible]

౪ [illegible] ప్రసాదంబులు [illegible]
[illegible] పండితులు।
రూపములు భవబంధము రూపుమాయు।
[illegible] పూరుషమూర్తులైనట్లు వెలగె॥

౫ మనమున గల్గినమోదం।
బును నల్లయిముద్దు కొనని బుద్ధియుగుటచే।
ఘనమైన భక్తిభావం।
బున నీగతి వ్రాసికొంటి బుధజనులారా॥

కాకినాడ
18—10—1949

ఇట్లు,
వైదిక ధర్మవిశారద పసుమర్తి విశ్వపతిశాస్త్రి.



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ రామానుజక్రతువు — విజయవాడ.



స్వస్తి శ్రీ విరోధి నామ సంవత్సర ఆశ్వీయుజ శు|| [illegible] యందు సప్తాహ్నిక దీక్షతో వేద వేదాంగ పారంగతులగు పండిత ప్రకాండులచే కృష్ణానదీ తటంబున నొప్పారు విజయ వాటికయందు శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము వారి యాజమాన్యమున ఆగమ శాస్త్రవిధుల ననుసరించి శాస్త్రోక్తముగ శ్రీ రామానుజక్రతువు నిర్వర్తింపబడినది. ప్రాతః కాలమున జనులెల్లరు శ్రీ కృష్ణానదీ తోయంబుల స్నానము నాచరించి తిరుమణి తిరు చూర్ణాలంకృతులై సమిష్టి తిరువారాధనల నిర్వర్తించి, 8 గంటలకు శ్రీ కోదండ రాములవారి కోవెలను గోష్ఠిగ విజయంచేసి, బారులుతీర్చి ఆసీనులై ద్రావిడప్రబంధముల పారాయణము చేసి, అగ్నిహోత్రుని ఆరాదించి, తదుపరి మతోపన్యాసముల నొసర్చి 12 గంటలకు సాపాటులకు చని తిరిగి 2 గంటలకు మహిళా సభయందు పతివ్రతామతల్లులచే భక్త్యుపన్యాసము లయిన పిమ్మట 4 గంటలకు పండిత ప్రకాండులచే ఉపన్యాసములును 6 గంటలకు శ్రీమద్రామానుజస్వామివారి చిత్తరువును, గజముపై నాసీనుచేసి, పృష్ఠభాగమున ద్రావిడవేద స్వస్తితో తిరువీధుల నుత్సవంబును, రాత్రి 8 గంటలకు, శ్రీవారిని ఆలయములో నునిచి సహస్రనామార్చనలున్ను ప్రసాద స్వీకరణములున్ను, శ్రీ స్వామివారికి పృథగ్గంబున హరికథా గానములున్ను, [illegible]వాక్యమున, శ్రీ నాదస్వర వాయిద్యమున్ను తిలకించిన వారికి నిశ్చయముగా శ్రీ [illegible], సీతాపిరాట్టితో వైకుంఠమునుండి, మునీశ్వరులగు విశిష్టాద్వైతుల వెంట [illegible] విజయవాటి కరుదెంచి, ముముక్షువుల నుద్ధరించెననుటలో నతిశయోక్తి [illegible]లేదు. దీనిని శ్రద్ధాభక్తులతో జరిపించిన, శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ కార్యదర్శులగు శ్రీ ఉభయవేదాంత ప్రవర్తకులగు శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులు, శ్రీమాన్ అ. చి. శ్రీమన్నారాయణాచార్యులు వారు వందనీయులు. [illegible] శ్రీ విశిష్టాద్వైత ప్రచారమును చేయునట్లు భగవంతు డనుగ్రహించుగాక.

ఇట్లు,

వైదికధర్మవిశారద పసుమర్తి విశ్వపతిశాస్త్రి కాకినాడ.



శ్రీ రామానుజ క్రతువు.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక [illegible] ఆధ్వర్యమున లోకకళ్యాణార్థము

విజయవాడలోని కొత్తపేటలో 23—9—49 వ తేదీ

మొదలు 30—9—49 వరకు అత్యంత వైభవముగ

జరుపబడెను.

ఈ శ్రీ రామానుజ క్రతునిర్వహణారంభమున కత్యంత ప్రోత్సాహకులును, సహాయకులును భక్తాగ్రేసరులునగు శ్రీయుత సంకపాటి రామయ్యగారి యొక్కయు శ్రీమాన్ శివకోటి లక్ష్మీనరసింహంగారి యొక్కయు శ్రీమాన్ ఉదయగిరి కృష్ణారావుగారియొక్కయు శ్రీమాన్ సారంగపాణిగారి యొక్కయు కృషిచే ప్రారంభ దివసమునకుముందుగనే ఆలయావరణ మంతయు చాదినీ, తోరణములు, విద్యుద్దీపములు మొదలగు మంగళ పరికరములతో నలరారు చుండ పంక్తులతో సమలంకరింపబడెను. శ్రీకోదండ రామ స్వామివారి సన్నిధిమంటపమునకు [illegible] [illegible] ఆసన్నిధి కెదురుగనున్న కల్యాణమంటపము ఉపన్యాసవేదికగా రమ్యముగ నలంకరింపబడెను. శ్రీకోదండరామ స్వామివారును శ్రీనివాసస్వామివారును పార్శ్వ రక్షకులుగ నుండ విశాలమై సుపవిత్రముగ ప్రత్యేకింపబడిన పారాయణ మంటపమున శ్రీ పెంబెరుమానారు అధ్యక్షులై వేంచేసియుండి సకలపారాయణలను సక్రమముగ నిర్వహించిరి.

ఈ క్రతువునకు న్యాయవేదాంత సాహిత్య శ్రీ. ఉ. వే. శ్రీమాన్ వె. కె. రామానుజాచార్యులుగారు ప్రధానఆచార్యులుగను వైఖానసాగమ విద్వాన్ శ్రీమాన్ ఉ. చ. శ్రీనివాస భట్టరాచార్యులుగారు ఋత్విగాచార్యులుగాను, వైఖానసాగమ పండితులు శ్రీమాన్ వేదాంతం శ్రీనివాసాచార్యులుగారు అధ్వర్యులుగాను యుండి ఈక్రతువును చక్కగ జరిపించిరి

తర్క, వ్యాకరణ, ఉభయ మీమాంస, అలంకారాది సామాన్య శాస్త్రములయందును ఉభయవేదాంతములయందును ఆరితేరి [illegible] శిష్యవర్గములు తమంతవారినిగ తయారుచేసిన పండితోత్తములును, ఉభయభాషా కవి [illegible] విద్వద్వరేణ్యులును, పంచదశ, షోడశకర్మలను నిరాఘాటముగా నిర్వహించగల వైదికసార్వభౌములును, నాలాయిరములను పారముగ కంఠస్థముగ నధిగమించిన సధ్యాపకులును, కృష్ణయజుర్వేదమును అనేక సంస్థానములలో పరీక్షనిచ్చిన ఘట్టభద్రులును, సాంత సామవేదాధ్యాపకులును, శ్రీరామానుజ నూత్రన్నాది దివ్య ప్రబంధమును అనులోమ విలోమములగను

శ్రావ్యముగను అనుసంధించు సమర్థులగు భగవ
ద్విషయ కాలక్షేపపరులగు పెక్కుస్వాములును
వైఖానసాగమమునకు వన్నెదెచ్చుచు పాఠసౌష్ఠవ
మును, సదాచార సత్సంప్రదాయ సంపత్తియు
గల ఋత్విగ్వరేణ్యులును, పీతాంబర ద్వాదశోర్ధ్వ
పుండ్ర తులసీ నలినాక్షమాలాలంకృతగాత్రులై
వారి వారి పారాయణములను హోమాదులను
నియమము దప్పక గావించిరి. సేవించిన వారి
జన్మమే సార్థకమనుట యత్యుక్తిగాదు. ఆగోష్ఠి
వైలక్షణ్యమునకు భవ్యులై భక్తులు భక్తితో
వారి సన్నిధికేగి సమర్పించు కానుకలకు మితియు
విరామమును లేకుండెను. ఈ గోష్ఠిని సేవించిన
నాస్తికు లాస్తికులగుటకు ఆస్తికులకు పరమ
పదము నందును అపహ్నవము జనించుటయు అను
భవైకవేద్యము. ఇదియే యీక్రతువునందొక
నూతన వైలక్షణ్యము.

సేవాకాల తీర్థ ప్రసాద గోష్ఠి.

ప్రతిదినము వేలకొలది స్త్రీలును పురుషులు
ను స్నానమాచరించి శుభ్ర వస్త్రములధరించి
తిలకములతో కళకళలాడు ముఖములతో
శ్రీకృష్ణానదీతీరమందున్న శ్రీకన్యకాపరమేశ్వరి
సత్రమునందు జరుగు సేవాకాల తీర్థ ప్రసాద
గోష్ఠికి విచ్చేసి యుచ్చటనుండి తిరువీథి ఉత్సవ
ములో పాల్గొను చుండిరి.

తిరువీథి గోష్ఠి

ముందుముందు శంఖ చక్ర దివ్యోర్ధ్వపుండ్ర
లాంఛితమగు భద్రగజము సాగుచుండ శ్రావ్యము
లగు మేళతాళముల పురస్కరించుకొని చత్ర
చామరములనుగమింప పచ్చనిదీక్షావస్త్రములను
ధరించి పారాయణ గ్రంథములను వహించియిద్ద
రిద్దరుగ బారులుదీర్చి కొందరు వేదాధ్యయన
మును, కొందరు ఉపనిషత్తులను మరికొందరు
స్తోత్ర పాఠములను, ఇతరులు భజయతిరాజ
స్తోత్రమును అనుసంధించుచు నవిచ్ఛిన్న సంతతిగ
వెంచేయుచుండ, వేలకొలది రమణీమణులు భజన
గావించుచు వారిననుసరించి కన్నుల పండువుగ
వెంచేయుచుండిరి. దిన దినము వేరు వేరు వీథు
లలో ప్రసన్న జన కూటముచే నారాధింపబడుచు
సరిగ నుదయము గం 7-30లకు దేవాలయమునకు
వెంచేసి నిర్ణీత పారాయణ హోమాదులలో
అందరు పాల్గొను చుండిరి. పారాయణ మంటప
మున వారు గావించు పారాయణ గ్రంథ
ములను, సంగ్రహముగ తద్గ్రంథ సారాంశమును,
సూచించుచు లిఖిత పత్రము లాయా స్థలము
లలో కట్టబడెను.

క్రతుదీక్షాదినమునకు పూర్వదినమగు 22-9-49
తేదీ సాయంకాలమున పురప్రముఖులగు భక్త
బృందముతోను, ఋత్విగ్వరేణ్యులతోను, పారా
యణపరులతోను, వివిధ వాద్యములతోను
శ్రీకోదండరామస్వామి పెరుమాళ్ళ కోవెల వద్ద
నుండి శ్రీవిష్వక్సేనులు మృత్సంగ్రహణమునకై
ఉత్సవముతో బయలుదేరి మృత్సంగ్రహణము
జేసుకొని గోధూళి సమయమునకు యాగశాలా
మండప ప్రవేశము జేసి అంకురార్పణ వాస్తు
హోమములు గావించిరి.

క్రతు ప్రారంభ దివసమగు 23-9-49వ తేదీ
ఉదయముననే స్వాములగోష్ఠి తిరువధ్యయనోత్సవ

ములు బయులుదేరెను. భగవద్భాగవత సేవాధురంధరురాలగు శ్రీమతి పాలేపల్లి దుర్గాంబగారున శ్రీమాన్ నందిపాటి జగన్నాయకులుగారి ప్రోత్సాహ సహాయములతో భాగవతబృందము నాహ్వానించి దీక్షితులందరికున్ను కాంచీపురము నుండి ప్రత్యేకము పురమాయించి తెప్పించబడిన చక్కటి దీక్షావస్త్రములను, పుష్పమాలికలను, యజ్ఞోపవీతములను, ఫల తాంబూల చందనాదులను సమర్పించి వీటన్నింటిని ప్రత్యేక పుష్పకమునుంచి ఊరేగించి కోవెలకు తెచ్చి దీక్షితులందరకు దీక్షాసమయమున స్వయముగ వానినన్నింటిని సమర్పించి ధన్యులైరి.

ఈ సాధ్యలో ఈభాగవత గోష్ఠి శ్రీ యతిరాజ సేవా మహిళా సమితి కార్యాలయమును సమీపించగా తత్సమితి సభ్యురాండ్రందరున్ను భాగవత బృందమును ఆహ్వానించి, స్వాగతమొసంగి సేవించుకొని వీరందరకు ఈక్రతువున పారాయణ చేయుటకు వలయు శ్రీరామానుజ గ్రంథమాలలు, నిత్యానుసంధానములు, శ్రీరామానుజ సహస్ర నామ స్తోత్ర గ్రంథరాజములను యజ్ఞోపవీతములను, దర్భాసనములను, జపమాలలను, సమర్పించి వీటనింటిని ప్రత్యేక పుష్పకము నందుంచి ఊరేగించుచు కోవెలకు తెచ్చి దీక్షితులందరకు దీక్షాసమయమున స్వయముగ సమర్పించి ధన్యులైరి.

తిరుపతిఘట్టకేశ్వరమున భాగవత బృంద మంతయు కోవెలకు వేంచేసిన పిమ్మట అందరికిన్ని పైన తెల్పిన విధముగా దీక్షావస్త్ర యజ్ఞోపవీత శ్రీకోశ, దర్భాసన, జపమాలాది సమర్పణము అయిన పిమ్మట దీక్షాగ్రహణము చేయబడెను.

ఈ క్రతు నిర్వాహణకై తోడ్పడిన వారలందరు దంపతుల్గాక్తముగా స్వామివారి సన్నిధిని కూర్చుండి ఫల-పుష్ప-చందనాదులచే పెరుమాళ్ళను అర్చించి లోక కల్యాణార్థమై క్రతు సంకల్పము చేయగా ఋత్విక్కులు పారాయణపరులు అందరిచే విష్వక్సేనపూజ -పుణ్యాహవచనములతో క్రతు సంకల్పము చేయబడి క్రతువు ప్రారంభించబడెను.

ఈక్రతువు ప్రారంభమునకై మదరాసు శ్రీవిశిష్టాద్వైత సంఘమువారు శ్రీరామానుజధ్వజపతాకమును పట్టు,జరీ నక్షత్రాలతో తయారుచేసి పంపగా ఆ సంఘ కార్యదర్శిగారగు శ్రీమాన్ కరాలపాటి రాధాకృష్ణయ్యగారు దానిని తెచ్చి సమర్పించిరి. పిమ్మట ఆ ధ్వజపతాక ప్రతిష్ఠ జరుపబడెను.

పిమ్మట భక్తశిఖామణులు, ఆదర్శ ప్రసన్నాగ్రేసరులును, కల్పతరువ్యాయులును నగు శ్రీమాన్ ఎర్రమిల్లి వెంకటేశ్వరరావు జమీందారుగారు స్వాములందరకు (120) రాగిపంచపాత్రలు ఉద్ధరిణి అరివేణములు సువర్ణ పాంచజన్యములజతలు బహుతర్పణములకై సమర్పించిరి.

ఆటుతరువాత మదరాసువాస్తవ్యులును, మదరాసుశాఖ శ్రీవిశిష్టాద్వైత సంఘాధ్యక్షులు నగు శ్రీమాన్ మట్టపల్లి రంగనాథయ్య దంపతులు స్వాములందరికున్ను (201) సువర్ణమును లిప్తరజిత శ్రీరామానుజపతకములను జపధ్యేయములకై సమర్పించిరి.

ఏబూరు వాస్తవ్యులగు శ్రీమతి వందూరి ఆనందమ్మగారును, వరదాపురం వాస్తవ్యులగు శ్రీమతి ఆ. వెం. లక్ష్మీ నరసమ్మగారును, ప్రధాన పాత్రమును వహించిరి. శ్రీమతి కళారీతాయారమ్మగారు కార్యదర్శినియై యీగోష్ఠినంతను ఏర్పాటు చేయుటలో కడు నేర్పునుజూపిరి.

—కవితాగోష్ఠి.—

ఆదే సమయమున పారాయణ మంటపమున సుప్రసిద్ధ ఉభయ భాషా కవితా ప్రవీణులు కొందరు రామానుజ చరిత్రములోని ముఖ్య ఘట్టములను పద్యరూపముగను, మరికొందరు శ్రీనాథ స్తోత్రరత్నములను, సర్వజనాహ్లాదకరముగను, భక్తి భావ భరితములుగను, తమ వైదుష్య ప్రకాశములుగను రచించి వినిపించుచు కవితా గోష్ఠిని పోషించిరి. దీనికి న్యాయ శిరోమణి వేదాల తిరువెంగళాచార్యులుగారు, కవిత్రయ మిత్ర, విమర్శక శిరోమణి, విద్యారత్న, రిటైర్డు తహసిల్దార్ శ్రీ-ఉ-వే-శ్రీమాన్ గొట్టుముక్కల రమాకాంతాచార్యులుగారు, శతావధాని విద్వాన్ శ్రీ--ఉ--వే--శ్రీమాన్ శిరిశనగల్ కృష్ణమాచార్యులుగారు శ్రీ-ఉ-వే-శ్రీమాన్- శ్రీమదద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనృసింహ కుమార తిరువేఙ్కట తాత దేశికాచార్యుల అయ్యవార్లంగారు మొదలగు వారు అధ్యక్షులుగానుండిరి.

శ్రీవిశిష్టాద్వైత సంప్రదాయమును ఉభయ భాషలలోను సర్వతోముఖముగ వ్యాపింపజేయుట కవలంబింప వలసిన విధానమును గూర్చి ఆలోచించి నిర్ణయించుటకు అనుభవజ్ఞులును, ఉత్సాహపూరితులును, నగు కవిపుంగవులతో నొక ఉపసమితి యేర్పరచబడెను. ఆసమితి రెండుదినములు చర్చించి కొన్ని తీర్మానములను గావించి కవితాగోష్ఠిలోని సభ్యులందరి యామోదమును బడసిరి. ఆ నావి భాషా సమితి శ్రీయతిపతి కటాక్షముచే నచిరకాలమునందే యాచరణలోనికిరాగలదని యూహించుచున్నాము.

—• షోడశ కర్మాధికారి గోష్ఠి •—

ఆదేసమయమున ఆమంటపమునందే వేరొక స్థానమున శ్రౌత స్మార్తములలోను ధర్మశాస్త్ర నిర్ణయములలోను నారితేరిన పండిత వర్యులు సమావేశమై వివిధ సంస్కారములను గూర్చి చర్చించి నానాముఖముగనాచరింపబడుచున్న యీకర్మకలాపముల దేశకాలానుగుణముగ నేక ముఖమున ననుష్ఠింపజేయుటకొక యనుక్రమణికను తయారుచేసి సకల శ్రీవైష్ణవ ఆమోదమును బడసిన పిమ్మట అమలు జరుపు నిమిత్తము సంఘమున కందజేయుటకు యీక్రింది ప్రముఖులతో నొక యుపసమితి యేర్పాటు చేయబడి కొన్ని తీర్మానములు గావింపబడినవి.

హిందీ ఉపన్యాసగోష్ఠి.

ప్రతిదినము ఉదయము గం 11-0 లనుండి ఒక గంటకాలము అల్లూరు వాస్తవ్యులగు శ్రీ-ఉ-వే- శ్రీమాన్ కాందూరి రామానుజా-చార్యులుగారున్ను, ఇంకను కొంతమంది పండితులును హిందీభాషలో శ్రీరామానుజ చరిత్రను చక్కగ నుపన్యసించి వారే తిరిగి తెనుగుభాషలో

దాని ననువదించు చుండిరి. ఇంకను ముస్లిం [illegible] మొదలగు [illegible] కూడా [illegible] లోనే [illegible] శ్రీరామానుజ చరిత్ర [illegible].

ప్రారంభగోష్ఠి

గం12-0లు నుండి 1-0 వరకు శ్రీరామతీర్థ [illegible] , [illegible] శ్రీ--ఉ--వే- శ్రీమాన్ [illegible] [illegible] శ్రీరామానుజ [illegible] ముఖ్యముగా [illegible] గావించు చుండిరి.

[illegible]

ప్రతిదినము సాయంకాలము గం4-0ల నుండి గం7-0ల వరకు పండితుల [illegible] శ్రీరామానుజ చరిత్రలోని వివిధ విషయములను అనుపూర్వికముగను, [illegible] ఉపన్యసించుచుండిరి. ఈ సమయమున ఉత్సవనిర్వాహకులో [illegible] శ్రీయుత మామిడాల వెంకటరెడ్డిగారిచే [illegible] పిఠాపురము [illegible] శ్రీరామానుజాచార్య [illegible] ముఖ్య [illegible] పరిచార [illegible] ప్రవచనములు [illegible] శ్రీ శ్రీ శ్రీ [illegible] భక్తిసామ్రాజ్య [illegible] [illegible]

ప్రచారము నభినందించు సంకల్పముతో బృందావనమునుండి బహుతరవర్షముల ప్రయాసల కోర్చి విచ్చేసి వైష్ణవ మత ప్రాముఖ్యమును గూర్చి అనర్గళహృద్యముగ భాషాంతరీకరణ [illegible] [illegible] వారిమిత్రులును కాకినాడ వకీలును నగు శ్రీమాన్ మా. వీ. వెం. క రంగాచా [illegible] ఆంధ్రభాషలో ననువదించిరి.

[illegible] పాదగోష్ఠి.

ప్రతిదినము [illegible] 11గం లకును రాత్రి 8గం లకును [illegible] మండపములో శ్రీరామానుజ [illegible] [illegible] గోష్ఠియు అతివైభవముగా జరుపబడుచుండెను.

ఈ పారాయణ వేదిక చుట్టును నేర్పరచబడి యున్న [illegible] నిశ్శబ్దముగనంజలి [illegible] సేవించుచున్న యువక [illegible] భక్తబృందముచే నలంక [illegible] మారుపులకు ముచ్చట గొల్పుచుండెను.

అఖండార్చన.

పారాయణ మండపమున వేంచేసిన శ్రీరామానుజుల ఉత్సవ విగ్రహమునకు రాత్రింబవళ్ళు విచ్ఛిన్నముగా [illegible] ఏర్పడిన [illegible] శ్రీరామానుజ సహస్రనామార్చన లోక కల్యాణమునకై గావింపబడుచునే యుండెను.

[illegible] మహోత్సవము.

26వ తేదీ మధ్యాహ్నము సామాన్య శాస్త్ర [illegible] ఉభయ వేదాంతుల సమగ్రము [illegible] [illegible] గావించి చాల [illegible] గావించుచున

యీరాదిగాని నుదహరించిన తిరునామములు గల [illegible] నవరత్న ద్రవ్యములు బ్రహ్మాండముగ బ్రహ్మోత్సవము గావింపబడెను. నిత్య తిరువీధికి వేంచేయుటకు ముందు శ్రీకోదండ రామస్వామివార్ల సన్నిధిలో గౌరవముగా శ్రీశఠారి ప్రసాదింపబడి చందన పుష్పమాలాలంకృతులగా తిరిగి గావింపబడిరి. పిమ్మట మేళతాళములతో నూతన మోటారు శకటములలో సుఖాసీనులై వేంచేయగా స్వాములు దగ్గర ముందు ద్రావిడ సంస్కృతి వేదమును, స్తోత్ర పాఠములను అధ్యయనము గావించుచుండ వెనుకనని భాగవతోత్తములు వేంచేసియుండి భజన గావించుచుండ అంబారీతో నలంకరింపబడి ఘంటానాదములతో కర్ణరసాయనమును సృష్టించుచు భద్రగజము ముందరగ చుండ దాని వెను వెంటనే అనేక విధములగు మేళతాళములు, దానిననుసరించి భజనసంఘము తన్మయావస్థతో భజనమొనర్చుచుండ వందలకొలది లైట్ల కాంతితో పట్టపగలు గావింపబడుచుండ జయజయ ధ్వానములతో సాయంకాలము 7 గంటలకు ఉత్సవము బయలుదేరి ప్రధాన ఘంటాపథముల పవిత్రము గావించుచు 9 గంటలకు తిరిగి పారాయణ మంటపము జేరెను.

ఎన్నడో శ్రీమన్నారాయణుని యాజ్ఞను శిరమున నిడుకొని యీజగత్పితనుగు భూమండలమున చేతనోజ్జీవనార్థ మవతరించి పరమపదమునకు శ్రీసూక్తిసోపాన మార్గమును నిర్మించి వేంచేసిన పరమగు రాళ్వారులును తిరిగి తమ యనుజులగు సోదరులగు రామానుజులవైభవదిదృక్షతో నొక్కసారి యరుదెంచిరో యను నట్లే యోగాద్యపుంగవులు రజితపుష్పాలంకృత పీఠము [illegible] వేంచేసియుండిరి [illegible] తీర్థములతో [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] సమర్పింపబడి [illegible] గౌరవముగ [illegible] ప్రలతో తిరుప్పరివేష్టనమును [illegible] శ్రీశఠారిని శిరసావహించిరి. [illegible] భక్తులందరును ముక్తకంఠములతో [illegible] చుండ వారికి [illegible] వరులగు ప్రపన్న శిఖామణులు వీరికి వివిధ రజిత భగవన్మూర్తుల సమర్పించిరి. వారి శ్రీపాదతీర్థమును శిరమువదాల్చి అచ్చటి అతులాదిభక్తులు తమజీవితముల సఫలకరముకొనిరి.

పిమ్మట రామానుజ సహస్రనామార్చనమొ[illegible] పిమ్మట రామానుజ నూత్తందాది సేవాకాలము ఆరగింపు శాత్తుమర తీర్థప్రసాద గోష్ఠులతో ఆనాటి కార్యక్రమము ముగిసెను.

—: పెరుమాళ్ళ తిరువీధి ఉత్సవము :—

సప్తమ దివసమున రాత్రి శ్రీకోదండరామ పెరుమాళ్ళు ఆంజనేయ వాహనము పైనను శ్రీనివాస పెరుమాళ్ళు గరుడ వాహనము పైనను శ్రీఉభయనాచ్చారులు చలవ చప్పరములోన వేంచేసి మేళ తాళములతో తిరువీధికి వేంచేసిరి వేరువేరు అధ్యయనములతో తీర్చిన స్వాముల గోష్ఠియు, భజనతో భక్తబృందమును ఆ ఉత్సవమునను గమించ [illegible] సమయము

యుత్సవమును సాగించి చివరకు శాత్తుమర గోష్ఠితో యానాటి ఉత్సవము ముగిసెను.

—: శాత్తుమరై :—

ఆనాడు పగలు 12 గంటలకే సమస్త పారాయణలును ముగింపబడి శాంతులన్నియు విన్నవించబడెను. రాత్రి ద్రావిడ ప్రబంధ శాత్తుమొఱ మాత్రము గావింపబడెను.

పూర్ణాహుతి మహోత్సవము.

ఆనాడే ఋత్విగ్వరేణ్యులు పూర్ణాహుతు మహోత్సవమును గావించుతరి సేవించిన భక్త బృందమునకు ఏనాడో జరిగి గ్రంథములలో వినబడిన పూర్వకాలపు ఋషులచే నిర్వహింపబడిన దీర్ఘసత్రి దీక్షాజ్ఞాపకమునకు వచ్చి కట్టెదుట కాన్పించి చిత్రితుల గావించివేసెను. ఈవైభవమునకంతకును మూలపురుషులు బ్రహ్మస్థానము నలంకరించిన శ్రీమాన్ ఉ. చ. శ్రీనివాస భట్టర్ స్వామియును, తదనుయాయులగు శ్రీమాన్ వేదాంతం శ్రీనివాసాచార్యులుగారు మొదలగు ఋత్విగ్బృందమే యనుట నిస్సంశయము.

అవభృథోత్సవము

అమరునాడు అనగా 8వ దినము(30-9-1949) ఉదయముననే యాగశాలలో పూర్ణ దీక్షకలశము నుంచి ప్రధానార్చకులిద్దఱును విచ్చేయుచుండగా వెనువెంట చక్రపెరుమాళ్ళును, ఉడయవరులును వేంచేయ, యాగపారాయణ దీక్షితులును, కార్యకర్తలును, పురప్రముఖులును వేలకు మించిన భక్తబృందమునుకృష్ణానదికేగి చక్రపెరుమాళ్ళతో అవభృథావగాహనమొనర్చి భద్రగజముపై ఆతీర్థమును తెచ్చిదానితో భక్తజనాగ్రేసరులగు శ్రీయుత నందిపాటి జగన్నాయకుల గారి కైంకర్యముగా గావింపబడిన తిరుమంజనోత్సవమును సేవించి తీర్థప్రసాదముల స్వీకరించి యిండ్లకేగిరి.

రాత్రులయందు కార్యక్రమము.

ప్రతిదినము రాత్రి గం 8 లనుండి 10 గంటలవరకు శ్రీ.ఉ.వే. శ్రీమాన్ న. చ. సం. వెంకట తిరువేంగళజగన్నాథాచార్యులుగారు స్వయముగ రచించిన శ్రీరామానుజ చరిత్రను హరికథా కాలక్షేపము రూపముగా శ్రావ్యముగావినిపించిరి. వీరు సంఘప్రార్థనాను సారముగ శ్రీ విశిష్టాద్వైత ప్రచార బుర్రకథయును, కొన్ని చక్కని శ్రీరామానుజ కీర్తనలున్ను రచించి సభలోపాడి వినిపించి యమితానందపరచిరి.

ఒకనాడు రాత్రి శ్రీరామతీర్థశాస్త్రులును కవితావతంస, గానకలా ప్రవీణ, హరికథా చతురానన బిరుదాంకితులునగు శ్రీ.ఉ.వే శ్రీమాన్. కరి నారాయణాచార్య భాగవతార్ గారు సంఘ ప్రార్థనానుసారముగా నవీన శైలిలో రచించిన శ్రీ రామానుజ కీర్తనలను అతి కర్ణామృతముగా పఠించి శ్రోతల నానందాబ్ధిలోలలాడించిరి.

మఱియొకనాడు రాత్రి ముక్తపల్లి వాస్తవ్యులగు హరికథా ప్రవీణులైన శ్రీ. ఉ. వే శ్రీమాన్ పంచాగం వెంకటాచార్యులు గారు విప్రనారాయణ చరితమును హరికథా కాలక్షేపముగా చక్కని ప్రక్కవాద్యములతో నత్యంతాకర్షకముగా సెలవిచ్చిరి.

భక్తి నివేదన

[illegible] రాత్రి [illegible] సందర్భ [illegible] ప్రసిద్ధ [illegible] శ్రీ-ఉ-వే. శ్రీమాన్ [illegible] నరసింహాచార్యులవారి [illegible] [illegible] శ్రీమద్రామాయణ [illegible] [illegible] [illegible] గారిచే [illegible] ఘనపాఠిగారును శ్రీ. కే. కుంజు పిళ్ళైగారి [illegible] పద్రిదాతలును నగు శ్రీమతి రంగనాయకమ్మగారిచే శిక్షణ చేయబడి శ్రీ ఉదయ వర్ష 82 పాత్రుల గేయములను కిన్నర స్వరములతో సశ్యాంత [illegible] ముగ పాడి వినిపించిరి.

మరియొక నాటిరాత్రి మనసంఘ మహిళా సమితి నిర్వాహకులును, నిరుపమ విదుషీమణియు నగు శ్రీమతి అ. వెం. లక్ష్మీ నరసమ్మ గారిచే రచింపబడిన శ్రీరామానుజ గీతములందలి సోదరీ మణి చి॥సౌ॥ అమరవాదిచూడామణి ప్రభృతులచే కోకిలలను లజ్జింప జేయు మధుర స్వరమున గానముచేయ బడి సందర నానంద పరవశుల గావించెను.

ఇంకొకనాడు గుంటూరునుండి సంఘాభి మానముతో విచ్చేసిన శ్రీ వాసుదాసుగారి భక్తసమాజమహిళామణులునూతనవిధానముగా రాసక్రీడను జరిపి సుమారొక ఘటికాసమయము వరకు వేలకొలదిగ భక్తసమూహమును బృందావనవాసుల గావించి వేసిరి.

ఇట్లే పెదముక్కేవవాసులును భక్తాగ్రేసరులును నగు శ్రీ సీతారామ యతీంద్రులు తమ భక్తబృందముతో నవ్యాజ కరుణతో విచ్చేసి రంజన గ్గావించి తమ తన్మయా వస్థతో పాటు [illegible] పరిపన్న కూటములను గూడ మైమరపించివేసిరి.

[illegible] గుడివాడ తాలూకా బేతవోలు భజన [illegible] .... [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఈ యాలయ ధర్మకర్తలగు శ్రీయుత అనుమూల శెట్టి శ్రీ రామలు [illegible] ఈ సైన్యమున కెంతయు భక్తిశ్రద్ధలతో తోడ్పడిరి.

-శ్రీయతిరాజసేవామహిళాసమితిసేవావిశేషము.

ఈ మహోత్సవ సందర్భమున అభినవ భూతపురి యనదగు నరసాపుర క్షేత్రమున సుమారు 20 వేల రూప్యములు వసూలుచేసి ఆదర్శప్రాయమగు యతిరాజాశ్రమమును నెల కొల్పిన మహిళాసమితి జీవాతువనదగు శ్రీమతి కత్రి తాయారమ్మగారిచే యీ గ్రామమున స్థాపించబడిన శ్రీయతిరాజ సేవామహిళాసమితి చేసిన సేవ అనిర్వాచ్యము. శ్రీ తాయారమ్మ గారిచే తయారు చేయబడిన [illegible] సంవత్సరము లకు లోబడిన వయస్సుగల బాలికామణులచే నొకే విధమగు వేషభాషలతో కోకిల కలాలాప ముగ ననుసంధింప బడిన శ్రీ భాష్యకారప్రపత్తి మొదలగు స్తోత్రజాలమును, ఆమె స్వయముగ రచించి యభ్యసింప జేసిన పెక్కు గీతములను భాగవత బృందము నంతను ఆకర్షించి వారిచే నాశీఃపరంపరలవర్షింపజేసెను. వీరు మెరుపు తీగల వలె చకచకలాడుచు గావించిన సేవ ప్రశంస నీయము.

మరియు నీ మహిళాసమితి పదిహేను వందల రూప్యములను వసూలుచేసి ఒకపూట భాగవత బృందమునకంతకును బ్రహ్మాండముగ వస్త్రములతో పేత

...నైన శ్రీనారాయణీయ పారాయణములు బ్రహ్మపీఠములును (120) దర్భాసనములును (120) ... శ్రీరామానుజ గ్రంథమాలలు (60) ... (60) శ్రీ రామానుజ ... (120) మొదలగు కోశములును అతిభక్తితో సమర్పించెను. ఈ కైంకర్యమంతయు శ్రీమతి తాయారమ్మగారి నిరంతర కృపికి ఫలిత మనుట యత్యుక్తి కాదు.

బ్రహ్మరథోత్సవము గావింప బడిన పండితుల తిరునామములు.



1. న్యాయవేదాన్త నాదర్పతి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తెలికిచర్ల కందాళ రామానుజాచార్యస్వామివారు (నరసాపురం)
2. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఉయక్కొండాన్ శేషసింగరాచార్యులుగారు (అంతర్వేదిపాలెం)
3. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కొమాండూరి యుక్తైవిల్లి శ్రీనివాస రామానుజాచార్యులుగారు (కొవ్వూరు)
4. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శృంగారం వెంకటప్పలాచార్యులుగారు
5. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తిట్టా వీరరాఘవాచార్యులుగారు (ముక్తిపల్లిఅగ్రహారం)
6. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ సముద్రాల లక్ష్మణాచార్యులుగారు (ముక్తిపల్లిఅగ్రహారం)
7. ఉభయవేదాన్త, మహోపదేశకసుకవిమణి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కోయిల్ కందాడై రంగాచార్యులుగారు (వరంగల్)
8. ఆయుర్వేదస్థాపక, వైద్యవిద్యానిధి, ఆయుర్వేద మహోపాధ్యాయ, పండిత శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తిరుమలపత్తి రాముడి రామానుజస్వామిగారు (శ్రీరామతీర్థం)
9. వ్యాకరణ శిరోమణి, వ్యాకరణస్థాపక, P. O. L. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కోయిల్ కందాడై వెంకటాచార్యులుగారు (విజయనగరం)
10. శతావధాని శ్రీ. ఉ. వే. శ్రీమాన్ సిరిసినగల్ కృష్ణమాచార్యులుగారు (కొవ్వూరు)
11. వేదాంతశిరోమణి శ్రీ. ఉ. వే శ్రీమాన్ పరవస్తు గోవిందాచార్యులుగారు (మాసి)
12. ఆహోబిలమఠం కార్యకర్త వ్యాకరణశిరోమణి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ చిలుకూరి మాడభూషి వెంకటరాఘవాచార్యులుగారు (హైదరాబాద)
13. వ్యాకరణ, మీమాంసా శిరోమణి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కె. శేషగోపాచార్యులుగారు (తిరుపతి)
14. వ్యాకరణ, మీమాంసా శిరోమణి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ మన్. మన్. రాజగోపాల తాతాచార్యులుగారు (తిరుపతి)





శ్రీమతే రామానుజాయ నమః

శ్రీరామానుజ క్రతువునందు ఋత్విగాది రూపేణ దీనిని నిర్విఘ్నముగను వైభవోపేతముగను

నిర్వహించిన మహాశయుల

తిరునామములు.



నిర్వాహకులు - శ్రీలక్ష్మీనారాయణులు

యజమానులు - శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీ కోదండ రామస్వామివారు.

అనుమోదకులు - శ్రీవెంకటేశ్వర పెరుమాళ్లు.

దీక్షితులు - శ్రీమద్రామానుజులు.

ఉద్దీపకులు - శ్రీమణవాళ మహామునులు.

అనుష్ఠాతలు - శ్రీవిశిష్టాద్వైత పరిచారక సంఘము.

కార్యదర్శులు:- శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తె. కం గోపాలాచార్యులుగారు (కోరుకొండ)

,, ,, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులుగారు (అర్తమూరు)

ఆచార్యులు - శ్రీ. ఉ. వే. శ్రీమాన్ న్యాయవేదాంత వాచస్పతి తె. కం. రామానుజాచార్యులుగారు (నరసాపురం)

పూర్వాచార్యస్థానీయులు - ఈయుణ్ణి శేషసింగరాచార్యులుగారు (అంతర్వేదిపాలెం)

,, ,, ,, వ్యాకరణ శిరోమణి వ్యాకరణాచార్య కో. కం. వెంకటరామాచార్యులుగారు (విజయనగరం)

,, ,, ,, వేదాంత శిరోమణి పరవస్తు గోవిందాచార్యులుగారు (దూసి)

,, ,, ,, ఆయుర్వేదాచార్య, ఆయుర్వేదస్థాపక ప. రామానుజస్వామిగారు (శ్రీరామతీర్థం)

,, ,, ,, వ్యాకరణ శిరోమణి, అహోబిలమఠ శ్రీకార్యకర్త గద్వాల ఆస్థానవిద్వాన్ చి. మా. వెం. రాఘవాచార్యులుగారు (హైదరాబాద్)

,, ,, ,, ఉపన్యాసకేసరి, సుబోధక సుధీమణి కో. కం. రంగాచార్యులుగారు (వరంగల్)

,, ,, ,, వ్యాకరణవిద్వాన్ కో. ఇ. శ్రీనివాస రామానుజాచార్యులుగారు (బాపట్ల)

,, ,, ,, శ్రీమదద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనరసింహ కుమార తిరువెంగళ తాత దేశికాచార్యులయ్యవార్లంగారు. (చీరాల)

,, ,, ,, పండిత శృంగారం అప్పలాచార్యులుగారు (అల్లూరు)

ఋత్విగ్వరేణ్యులు

అధ్వర్యులు:— శ్రీమాన్ ఉ. వే. శ్రీనివాస భట్టరాచార్యులుగారు. (విజయవాడ)
బ్రహ్మ:— ,, వేదాంతం శ్రీనివాసాచార్యులుగారు. (విజయవాడ)
ఋత్విక్కులు ,, దేవయజనం వెంకటాద్రిమాచార్యులుగారు. (ఈపూరు)
,, ,, వేదాంతం రాజగోపాలాచార్యులుగారు. (పోరంకి)
,, ,, వేదాంతం వెంకటేశ్వరాచార్యులుగారు. (బల్లిపఱ్ఱు)
,, ,, వేదాంతం లక్ష్మణాచార్యులుగారు. (నోడవరం)
,, ,, వేదాంతం కేశవాచార్యులుగారు. (కొండపావులూరు)
,, ,, కుమార వెంకటాచార్యులుగారు. (పెల్లటూరు)
,, ,, పరాశర వెంకట నారాయణాచార్యులుగారు. (విజయవాడ)
,, ,, పరాశర రఘురామాచార్యులుగారు. (వేల్పూరు)
,, ,, పరాశర గోవర్ధనాచార్యులుగారు. (వేల్పూరు)
,, ,, వేదాంతం గోపాలకృష్ణమాచార్యులుగారు (పోరంకి)
,, ,, వేదాంతం రాధాకృష్ణమాచార్యులుగారు. (పోరంకి)
,, ,, రొంపిచర్ల భట్టరు శ్రీనివాసాచార్యులుగారు. (ఆకులమన్నాడు)
,, ,, రొంపిచర్ల భట్టరు రామకృష్ణమాచార్యులుగారు. (దుగ్గిరాల)
,, ,, మల్లపాటి వెంకట కృష్ణమాచార్యులుగారు. (గూడవల్లి)
,, ,, దీవి వరదాచార్యులుగారు (చిరుచింతలు)
,, ,, దీవి అనంతాచార్యులుగారు. (వల్లూరు)
,, ,, వింజమూరి దేవనాథాచార్యులుగారు. (విజయవాడ)
,, ,, పులిపాక లాఘవాచార్యులుగారు.

శ్రీరామానుజ గ్రంధమాలా పారాయణ పరులు

,, ఉ. వే. శ్రీమాన్ తర్కశిరోమణి వేదాల తిరువెంగళాచార్యులుగారు. (గుంటూరు)
,, ,, వ్యాకరణశిరోమణి ని. కో. కం. శ్రీభాష్యకారాచార్యులుగారు. (శ్రీరామతీర్థం)
,, ,, సముద్రాల లక్ష్మణాచార్యులుగారు (ఘూళిపూడి)
,, ,, ఉచ్చూరు అనంత శయనాచార్యులుగారు. (ఉచ్చూరు)
,, ,, శతావధానితర్కవిద్వాన్ శిరిసికృష్ణమాచార్యులుగారు (కోరుట్ల)
,, ,, పండిత శాంతలూరి వెంకటాచార్యులుగారు. (పాలకొల్లు)

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ విద్వాన్ కో. భ. కృష్ణమాచార్యులుగారు. (విజయవాడ)
,, ,, తి. పద్మనాభస్వామి గారు. (సింహాచలం)
,, ,, వేదాంత శిరోమణి నడాదూరి వెంకటకృష్ణమా చార్యులుగారు. (కోవూరు)
,, ,, నల్లాని చక్రవర్తి మహాభాష్యం వరదాచార్యులుగారు. చీరాల
,, ,, కో. కం అణ్ణా రాఘవాచార్యులుగారు. జటప్రోలు
,, ,, భాష్యం తిరువెంగళ రామానుజాచార్యులుగారు. కైకలూరు
,, ,, ఆచ్చి నరసింహాచార్యులుగారు. ఆవునూరు
,, ,, ప. కం. వీరరాఘవాచార్యులుగారు. (శ్రీరామతీర్థం)
,, ,, న. చ. లక్ష్మణాచార్యులుగారు. (చౌటపల్లి)
,, ,, పెద్దింటి వెంకట సంపత్కుమారాచార్యులుగారు. (సింహాచలం)
,, ,, తి. ప. లక్ష్మీనరసింహాచార్యులుగారు (వెంటపాడు)
,, ,, కరి రామానుజాచార్యగారు. (చిట్టిగూడూరు)
,, ,, కం. రంగాచార్యులుగారు. సీతారాంబాగ్ (హైదరాబాద్)
,, ,, న. రామానుజాచార్యులుగారు, సీతారాంబాగ్ (హైదరాబాద్)
,, ,, వేదాంత శిరోమణి కం. రంగనాధాచార్యులుగారు. (విజయవాడ)
,, ,, వ్యాకరణశిరోమణి గుదిమెళ్ళ రంగాచార్యులుగారు (కానుమోలు)
,, ,, విద్వాన్ కె. నరశింహాచార్యులుగారు. (మదరాసు)
,, ,, తట్టా వీరరాఘవాచార్యగారు. ముక్తిపల్లి
,, ,, తర్క శిరోమణి మీమాంసాశిరోమణి కే. శఠకోపాలాచార్యులుగారు. తిరుపతి
,, ,, వేదాంత శిరోమణి మీమాంసాశిరోమణి యస్. యస్. రాజగోపాల తాతాచార్యులుగారు. తిరుపతి
,, ,, కో. కం. నరసింహాచార్యులుగారు. వరంగల్
,, ,, తూపురాణి వెంకటాచార్యులుగారు. బల్లపాడు దేవస్థానం
,, ,, పాతపట్టణం శ్రీరామాచార్యులుగారు. నూజివీడు

శ్రీమదష్టాక్షరీ మంత్ర పాఠకులు

,, ,, కొ. యి. వెంకటాచార్యులుగారు కాళ్ళకూరు

వేదాధ్యయన పరులు

శ్రీ ఉ. వే.	శ్రీమాన్	గుదిమెళ్ళ వెంకట నరశింహాచార్యులుగారు.	అర్తమూరు
,,	,,	గొడవర్తి రంగాచార్యులుగారు.	శ్రీరామతీర్థం
,,	,,	ఇరగవరపు వెంకట కొండమాచార్యులుగారు.	సింహాచలము
,,	,,	నడాదూరు నరశింహాచార్యులుగారు.	వెనిగళ్ళ
,,	,,	తిరుమళై రాఘవాచార్యులుగారు.	విజయవాడ
,,	,,	ఈచ్చంబాడి సంతాన గోపాలాచార్యులుగారు.	ఈచ్చంబాడి
,,	,,	శాంతలూరి వీరరాఘవాచార్యులుగారు.	బూరుగుపూడి
,,	,,	మొలుగు అనంతాచార్యులుగారు.	గొల్లపల్లె

నాలాయిరం అధ్యాపకులు

,,	,,	కొమాండూరి అప్పలాచార్యులుగారు,	సింహాచలం
,,	,,	కరి అనంతాచార్యులుగారు.	సింహాచలం
,,	,,	కం. వెం వరహామన్నాథాచార్యులుగారు	శ్రీకూర్మం
,,	,,	కూరం తిరువెంగళాచార్యులుగారు	చిత్తూరు
,,	,,	కి. సు. వెంకట వీరరాఘవాచార్యులుగారు	మంగళంపాడు
,,	,,	ఉచ్చూరు శ్రీనివాసాచార్యులుగారు	ఉచ్చూరు
,,	,,	తి. పె, వెంకట కూర్మాచార్యులుగారు	కైకలూరు
,,	,,	మొలుగు నరసింహాచార్యులుగారు	పద్మనాభం
,,	,,	పి. టి, సఠక్షయనాచార్యులుగారు	కాంచీపురం
,,	,,	నందూరి వీరరాఘవాచార్యులుగారు	సింహాచలం

శ్రీరామానుజ నూత్తందాది జపనిర్వాహకులు

శ్రీ ఉ. వే.	శ్రీమాన్	తె. కం. నారాయణాచార్యులుగారు	నరసాపురము
,,	,,	ఈయుణ్ణి రాఘవాచార్యులుగారు	నరసాపురము
,,	,,	ముడుంబై వెంకటాచార్యులుగారు	కొత్తాలపర్రు
,,	,,	నడాధూరి గోపాలకృష్ణమాచార్యులుగారు	మంగళంపాడు
,,	,,	కందాళై తిరువేంగళాచార్యులుగారు	ఉచ్చూరు
,,	,,	కిడాంబి వెంకట నరసింహాచార్యులుగారు	ఉచ్చూరు
,,	,,	ఇరగవరపు రంగాచార్యులుగారు.	సింహాచలము
,,	,,	కల్వపూడి శరణ్యాచార్యులుగారు	శ్రీరామతీర్థం
,,	,,	శ్రీభాష్యం వెంకటాచార్యులుగారు.	శ్రీరామతీర్థం

శ్రీ ఉ. వే.	శ్రీమాన్	కందాడై చిన నరసింహాచార్యులుగారు.	చిత్తూరు
-	-	మెయ్యూర్ చక్రవర్తి తిరువెంగళాచార్యులుగారు.	విజయవాడ
-	-	మరింగంటి లక్ష్మీ నరసింహాచార్యులుగారు.	బందరు
-	-	కందాళ అప్పలాచార్యులుగారు	విజయనగరం
-	-	వి. కం. తిరువెంగళ రామానుజాచార్యులుగారు.	విజయనగర

శ్రీరామానుజ స్తోత్రపారాయణ పరులు

-	-	శ్రీ. తి. పు. వెంకటాచార్యులుగారు	మాధవరం
-	-	వంగిపురం బుచ్చయ్యవార్లంగారు	కొత్తాలపర్రు
		శ్రీ తి. పు. ధర్మాచార్యులుగారు	ఏడిద
-	-	కరి నారాయణాచార్యులుగారు	శ్రీరామతీర్థం
-	-	న. చ. రంగాచార్యులుగారు	శుభ్రవీడు
,,	,,	మరింగంటి నారాయణాచార్యులుగారు	బుట్టారెడ్డిగూడెం
,,	,,	శ్రీవచనభూషణం చ. వెం. నరశింహాచార్యులుగారు.	బందరు

శ్రీమద్రామానుజ సహస్రనామావళి జపితలు.

శ్రీసహస్ర నామార్చనా నిర్వాహకులు.

శ్రీ. ఉ. వే.	శ్రీమాన్	గోవర్ధనం శేషాచార్యులుగారు.	పాలకొల్లు
,,	,,	తి. పె. రామానుజాచార్యులుగారు.	ముగ్గుళ్ళ
,,	,,	మొలుగు తిరువెంగళ నరశింహాచార్యులుగారు.	ముగ్గుళ్ళ
,,	,,	మొలుగు వెంకటాచార్యులుగారు.	ముగ్గుళ్ళ
,,	,,	మొలుగు రంగాచార్యులుగారు.	ముగ్గుళ్ళ
,,	,,	శ్రీ. తి. పె. రంగాచార్యులుగారు.	ముగ్గుళ్ళ
,,	,,	మరింగంటి శ్రీనివాసాచార్యులుగారు.	బందరు
,,	,,	బూరుగుగడ్డ కందాళ అళహాసింగరాచార్యులుగారు.	నెల్లికుదురు
,,	,,	శ్రీ. తి. పు. వెంకట జగన్నాథాచార్యులుగారు.	మాధవరం
,,	,,	ఎక్కిరాల భాష్యకారాచార్యులుగారు.	నరసాపురం
,,	,,	గొడవర్తి వరాహ నరసింహాచార్యులుగారు.	నరసాపురము
,,	,,	కోరుకొండభట్టరు అళహాసింగరాచార్యులుగారు.	గోసవీడు
,,	,,	గుడిమెళ్ళ రామానుజాచార్యులుగారు.	మచిలీపట్టణం
,,	,,	నండూరి రామానుజాచార్యులుగారు.	గుడివాడ

శ్రీ. ఉ. వే.	శ్రీమాన్	వేదాల రంగాచార్యులుగారు.	ముక్త్యపల్లి
,,	,,	కలవగుంట శేషాచార్యులుగారు.	తణుకు
,,	,,	మరింగంటి రంగాచార్యులుగారు.	రాజమహేంద్రవరము
,,	,,	కాండూర్యరి రామానుజాచార్యులుగారు.	అల్లూరు
,,	,,	గుడిమెళ్ల రంగాచార్యులుగారు.	ముక్త్యపల్లి
,,	,,	గుడిమెళ్ల వెంకటాచార్యులుగారు.	ముక్త్యపల్లి
,,	,,	పంచాంగం వెంకటాచార్యులుగారు.	ఏలూరు
,,	,,	శట్టా నరశింహాచార్యులుగారు.	గూడూరు
,,	,,	యజమానం కిళాంబి రంగాచార్యులుగారు	మంగళంపాడు
,,	,,	శ్రీనివాసాచార్యులుగారు.	విజయవాడ
నిర్వాహకులు	,,	తిరుమల సారంగపాణి ఆచార్యులుగారు.	విజయవాడ
,,	,,	కవిరత్న గుడిమెళ్ళ రామానుజాచార్యులుగారు.	ముక్త్యపల్లి

శ్రీరామానుజ క్రతువు కవితాగోష్ఠి

ఈ క్రతువు జరుగుచున్న ఏడు దినములందును కూడ ప్రతినిత్యము మధ్యాహ్నము గం 2 నుండి గం 4 వరకు పారాయణమంటపమున ఒక్కొక్కనాడు ఒక్కొక్క కవితావతంసుల అధ్యక్షత క్రింద కవీశ్వరుల కవితా సమ్మేళనము జరుపబడినది. యిందు మొత్తము సుమారు 60 మంది సుప్రసిద్ధ కవివరులు పాల్గొనిరి. కొంతమంది కవయిత్రులు కూడ పాల్గొనిరి. అందు శ్రీమతి కాంచనవల్లి కనకాంబగారు, శ్రీమతి గుడిపూడి ఇందుమతిదేవిగారు, శ్రీమతి అ. వెం. ల. నరసమ్మగారు మున్నగువారు ప్రధానులు

శ్రీ రామానుజక్రతువునకై ప్రత్యేకముగ పాటలను, పద్యములను, బుఱ్ఱకథలను రచించి తెచ్చినవారిలో ఈ క్రింది వారికి ప్రత్యేక బహుమతులీయబడి సత్కరించబడెను.

(1) కవిరత్న శ్రీమాన్ గుడిమెళ్ళ రామానుజాచార్యులుగారు. ముక్త్యపల్లి
(గురుప్రభ నాటకమునకు, శ్రీరామానుజ చరిత్ర బుఱ్ఱకథకు)

(2) శ్రీమాన్ .న.చ సం.వెం. జగన్నాథతిరువెంకటాచార్యులుగారు. విజయవాడ
రామానుజచరిత్ర-హరికథకు పాటలుకు శ్రీవిశిష్టాద్వైతము. బుఱ్ఱకథకు)

(3) హరికథావతంస కరినారాయణాచార్యులుగారు. శ్రీరామతీర్థము-
శ్రీరామానుజ వైభవము పాటలకు

(4) విజయవాడ శ్రీయతిరాజ సేవామహిళా సమితి, (పాటలకు) విజయవాడ
మరియు శ్రీమతి గుడిపూడి ఇందుమతి దేవిగారికి బిరుదు సమర్పించి సత్కరించబడెను.

28-9-1949 తేదీన శతావధాని శ్రీ ఉ. వే. శ్రీమాన్ శిరిసి కృష్ణమాచార్యులుగారి అధ్యక్షతక్రింద ఉభయ వేదాంత ప్రచారక కవితా సమావేశము గావింపబడి ఇకముందు నుంచియు శ్రీవిశిష్టాద్వైత ప్రచారమును కవితామూలముగా విరివిగా జరుపుటకు ఒక విధానము ఏర్పాటు చేయుటకై యీ క్రింది కవులతో ఒక ఉపసమితి ఏర్పాటు చేయబడినది

(1) శ్రీ ఉ. వే శ్రీమాన్ అద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనృసింహ కుమార తిరువెంకట తాత దేశికాచార్యులుగారు అధ్యక్షులు (చీరాల)

(2) ,, ,, బొమ్మకంటి వెంకట శ్రీనివాసాచార్యులుగారు కార్యదర్శి (ఏలూరు)

(3) ,, ,, అష్టావధాని విమర్శక శిరోమణి, కవిత్రయమిత్ర, గొట్టుముక్కల రమాకాంతాచార్యులుగారు బి. యే. (బాపట్ల)

(4) ,, ,, శతావధాని శిరిసి కృష్ణమాచార్యులుగారు(కోరట్ల)

(5) ,, ,, న. చ. సం. వెం. జగన్నాథ తిరువేంగటాచార్యులుగారు (విజయవాడ)

(6) ,, ,, వేదాల రంగాచార్యులుగారు (బందరు)

(7) ,, ,, వేదాల తిరువెంగళాచార్యులుగారు. (గుంటూరు)

(8) ,, ,, రొంపిచర్ల భట్టరు శ్రీనివాసాచార్యులుగారు (అకులమన్నాడు)

(9) ,, ,, బొ. కొ సింగరాచార్యులుగారు.

(10) ,, ,, కోగంటి సీతారామాచార్యులుగారు.

(11) ,, ,, గోపాలాచార్యులుగారు.

ఇందు చేయబడిన తీర్మానములు

శ్రీ ఉ. వే. శ్రీమాన్ కొమాండూరి కృష్ణమాచార్యులువారిని చరిత్ర పరిశోధన జరిపి శ్రీరామానుజ చరిత్రమును సప్రమాణముగ రచించి ఈసంఘము యొక్క రాబోవు మహాజనసభలో ఈసంఘమునకు సమర్పించ ప్రార్థించడమైనది.

౧ ఆచార్యసూక్తిముక్తావళి, ౨ కవికర్ణరసాయనము, 3 పరమయోగివిలాసము,
౪ ఆముక్తమాల్యద, ౫ ఆచార్యరత్నహారము, ౬ ముముక్షుజనకల్పము,
౭ వైజయంతీవిలాసము, ౮ ప్రసన్నపారిజాతము, ౯ విప్రనారాయణ చరిత్ర,
౧౦ దాశరథీశతకము, ౧౧ రామదాసు గానము.

మున్నగు ఆంధ్రగ్రంథములను మహత్ప్రరిగ్రహముగా చేసి కాలక్షేపాది విధానముల ద్వారా విశేష ప్రచారము కలిగించుటకు తీర్మానించడమైనది.

ఇత్యాదులు చేయబడిన కొన్నిసూచనలు:—

బుర్రకథలు, నాటకములు మొదలైన అధునాతన రచనావిధానములును రామానుజ ప్రచారమునకు వినియోగించుకొనవలయును.

షోడశకర్మాధికారుల సమావేశము.

అనేకానేక విధానములగ నున్నట్టి షోడశకర్మల నాచరించు విధానములను ప్రస్తుతదేశకాలముల ననుసరించి చక్కగ సమన్వయపరచి శ్రీవిశిష్టాద్వైత సాంప్రదాయాను సారము ననుసరించి సర్వజనాంగీకారయోగ్యమగు ఒక సమగ్రమను క్రమణికను తయారుచేయుటకై ఈ క్రతువు సందర్భమున వేంచేశిన పండితులతో ఒకసభ ది॥23–9–49 తేదీనుండి 29–9–49 తేదీవరకు ప్రతి నిత్యము మధ్యాహ్నము గం 2 నుండి సాయంకాలము గం 5–30 కు జరుపబడినది.

దీనికి వివిధ ప్రాంతముల నుండియు (షోడశకర్మలను లేక పంచదశ కర్మలను మాత్రము చేయించగల) 34 పండితవరులు విచ్చేసి పాల్గొని అనేక ధర్మశాస్త్రీయ విషయములను, శిష్టసాంప్రదాయవిషయములను చర్చించిరి. సుమారు 15 రకముల అనుక్రమణికలు వివిధప్రాంతములనుండియు సేకరించబడి విమర్శించబడినవి.

షోడశకర్మలనుగురించి మాత్రమేగాక తిరువారాధన క్రమము, సమాశ్రయణవిధి, గయాశ్రాద్ధానంతరవిధానము, అశౌచక్రమము, మున్నగువివిధ విషయములను గురించియుకూడ చర్చజరుపబడెను.

నవీన సమన్వయ అను క్రమణికను తయారు చేయుటకై ఒక ఉపసంఘ మేర్పాటుచేయబడినది. అందు ఈ క్రింది మహాశయులు సభ్యులుగ నిర్ణయించబడిరి.

(1) శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఆయుర్వేద విశారద తి. ప. రామానుజస్వామిగారు శ్రీరామతీర్థము
(2) ,, ,, కొమాండూరి యిళయవల్లి శ్రీనివాసరామానుజాచార్యులుగారు బాపట్ల
(3) ,, ,, పరవస్తు గోవిందాచార్యులుగారు విజయనగరము
(4) ,, ,, వేదాల వరదాచార్యులుగారు బందరు
(5) ,, ,, తిరుమల పెద్దింటి సంపత్కుమారాచార్యులుగారు సింహాచలము
(6) ,, ,, ఊచ్చూరు అనంతశయనమాచార్యులుగారు ఊచ్చూరు
(7) ,, ,, ఈయుణ్ణి శేషశింగరాచార్యులుగారు అంతర్వేదిపాలెం
(8) ,, ,, శృంగారం వెంకట అప్పలాచార్యులుగారు అల్లూరు
(9) ,, ,, గుదిమెళ్ళ వెంకట నరశింహాచార్యులుగారు గెద్దనాపల్లి

1. ఈ ఉపసమితిచే కొన్ని కర్మలను గురించి మాత్రమే యిప్పుడు పరిశీలించబడి అనుక్రమణిక తయారు చేయబడెను. వ్యవధి చాలక పోవుటచే యింకను చాల మిగిలిపోయినవి.

తిర్గి మతినకపోట త్వరలో ఈసమావేశ మేర్పాటు చేసి మిగత వాటిని గురించి విమర్శించు టకు తీర్మానించడమైనది.

(2) కర్మభూమియైన భారత భూమిలో ఆస్తికుడైన ప్రతి మానవునికి అత్యంత అవసరమైనట్టి ఈ షోడశకర్మలను గురించిన శ్రద్ధాభక్తులు నానాటికి క్షీణించుచున్నవనియు, ఇందులకు ముఖ్యకారణము వీటిని సమగ్రముగా చక్కగా చేయించగల సమర్థులగు పండితులు తగ్గుటయు, చేయించువారిలో చాలమందికి ఈకర్మలయందు మంత్రార్థములు, క్రమోద్దేశములు తెలియకపోవుటయు అన్నిటికంటె ముఖ్యకారణము తముకే వీట్లయందు తగినంత గట్టి విశ్వాసము లేకపోవుటయు వీటన్నింటిని బట్టి ప్రజలలో ఈకర్మలపై గాని వీనిని చేయించు వారియందుగాని విశ్వాసము, ఆదరణము, అభిమానము లేకపోవుటయు కారణములై యున్నవి. గాన పండితోత్తములైన ఆస్తికులందరు. వీలైనంత త్వరలో తాము స్వయముగా షోడశ కర్మలను క్షుణ్ణముగను సమగ్రముగను అర్థయుక్తముగను, క్రియోద్దేశగ్రహణయుక్తముగను అభ్యసించి స్వయముగ అవసరమువచ్చినపుడెల్లను వానిని చేయించుచుండ వలసినదనియు యిట్టి షోడశకర్మాధికారి పండితులను, తమతమ గృహములలో తటస్థించు ప్రతి కర్మకు ప్రజలందరు సగౌరవముగ ఆహ్వానించి వారియందు తగు భక్తిశ్రద్ధలజూపించి ఆదరించి వారిచే తమకు వలయువాటిని చేయించుకొనుచుండ వలసినదిగను ఈ విధముగ పౌరోహిత్యమునకు ప్రస్తుతమున దేశములోగల అనాదరణ భావమును పోగొట్టి పూర్వపు గౌరవమును, ఆదరణను, పవిత్రతను, ఆవశ్యకతను నెలగొల్ప వలసినదిగను పండితులను ప్రజాసామాన్యమును కోరుచు తీర్మానించడమైనది.

(3) ఈసమావేశమునకు విచ్చేసిన పండితులచే విమర్శింపబడి తయారుచేయబడిన సమగ్ర-సమన్వయ-నవీన-షోడశకర్మలఅనుక్రమణికను, యింకను యిచ్చటకు విచ్చేయ నవకాశము లేని పండితులకుకూడ జూపించి అందరి అనుమతిని దీసుకొని వీలైనంత త్వరలో అందరికి అందుబాటులో యుండునటుల ప్రచురించ వలసినదిగ శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము వారిని కోరడమైనది.—

(4) ప్రజలందరకు కావలసిన అత్యావశ్యకత మహత్తరకార్యమైయున్నందునను, దీనిని పూర్తిచేయుటకు చాల ధనము కావలసియున్నందునను, ప్రజలందరు ఈ కార్య నిర్వహణకై తమతమ శక్తికొలది విరివిగ ధనసహాయము చేయవలసినదిగను ఇట్టి విరాళములను పంపదలచినవారు శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ కార్యదర్శి. అక్తమూరు. (వయా) ద్వారపూడి తూ-గో-జి. అను చిరునామాకు పంపవలసినదిగను కోరుచు తీర్మానించడమైనది.

—: శ్రీమతే రామానుజాయ నమః :—

బెజవాడ రామానుజ క్రతువు.

శ్రీకన్యకాపరమేశ్వరి ధర్మసత్రం అధ్యక్షులగు గోపు శేషావతారంగారున్ను, కార్యదర్శియగు బచ్చు వెంకటేశ్వర్లుగారున్ను, తమ ధర్మసత్రమును ఈ క్రతువునకై విచ్చేసిన ఋత్విగాదులకు బసలక్రింద ఇచ్చిరన్ని, ఈక్రతుదర్శనార్థమై విచ్చేసిన వైశ్యులందరికిన్ని తమ ధర్మనిధినుండి భక్ష్యారాధన జరిపియు ఈక్రతు నిర్వాహణములో అత్యంతము తోడ్పడిరి.

శ్రీపాలేపల్లి శ్రీరాములుగారి భక్తరామానుజకూట నిర్వాహకులందరున్ను, అందు ప్రత్యేకముగ తత్కార్యదర్శి పాలేపల్లి శ్రీరామయ్యగారున్ను తదీయారాధనకును తమ రామానుజకూటమును పండితులకు బసలకిచ్చుట యింకను అనేక విధముల సహాయము చేసి తోడ్పడిరి.

సిద్ధము కృష్ణ సుబ్బారాయుడుగారు తమ ధర్మ రామానుజకూటమును ఈ క్రతువునకుగా వచ్చిన పండితులకు బసలకుగాయిచ్చియు యథాశక్తి తదీయారాధనాది కైంకర్యములు చేసియు తోడ్పడిరి.

మరియు వీరు తిరువారాధన రామానుజకీర్తనములు శఠగోప విన్నపములు, యిత్యాది గ్రంథములును స్వయముగ నచ్చువేయించి స్వాములందరికి ఉచితముగ పంచిపెట్టిరి.

శ్రీకన్యకాపరమేశ్వరి అన్నదానసమాజపు హిందూహైస్కూలు కార్యదర్శులున్ను ప్రధానోపాధ్యాయులున్ను తమపాఠశాలలోని స్వయంసేవక బృందమును పంపించి చాలా తోడ్పడిరి.

ఈక్రతువున శ్రీశ్రీశ్రీ విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులున్ను కార్యనిర్వాహణాధికారులును యథాశక్తిని తోడ్పడిరి.

ఈక్రతువున స్వయంసేవక విద్యార్థి సంఘమువారు చాలా ప్రశంశనీయముగ పనిచేసిరి.

ఈక్రతువునకై బూర్జాపురం రాణీగారు తమ సంస్థానపు ఏనుగను ఉత్సవమునకు పంపించి చాలా వైభవోన్నతి నొనర్చిరి.

శ్రీరామానుజక్రతువు విరాళములు.

ముట్నుపల్లి రంగనాయకమ్మగారు (మద్రాసు)	...	120—0—0
మరింగంటి వెంకట రామకృష్ణనరసింహాచార్యులుగారు (అవనిగడ్డ)		10—0—0

సంభావనలు

తాటిపర్తి నివాసులైన శ్రీ ఎ. వి. శ్రీమాన్ కొల్లకిచర్ల కందాడై రామానుజస్వామివారు పరమపదించినప్పుడు వారి తిరువధ్యయన మహోత్సవమునందు వారి కుమారులు ఈపత్రికకు సమర్పించిన సంభావన — 5—0—0

పైసంవత్సరమున అవిపల్లి శాస్త్రులుగారు చింతమర్రి శ్రీరామాచార్యులుగారు ఈ పత్రికకు సమర్పించిన సంభావన — 1—0—0

అద్భుతశాన్తి.

ఉ. చ. శ్రీనివాసభట్టాచార్యులు, శ్రీవైఖానసాగమ పండితులు.

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాణ్డనాయకుండును. అనంత కల్యాణగుణాకరుండును. నిత్య సత్య స్వరూపుండునగు శ్రీమన్నారాయణుండు భక్త జనోద్ధరణైకాభిలాషుడగుటంజేసి పరముందున్న తన్నుం దెలియజాలని సామాన్య మానవులనైన నుద్ధరింప బద్ధకంకణుడై విష్ణు, పురుష, సత్య, అచ్యుత అనిరుద్ధనామంబులచే వ్యూహములందవతరించి క్రమముగా రామ కృష్ణాది దశావతారములచే విరాజమానుండై యాయవతారము లందుం గూడం దాత్కాలికులకే సులభసాధ్యుడగుటచే నంతర్యామియయ్యు యోగి హృద్ధ్యానమాత్ర గోచరుండై తుద కుందమ భక్తులకు సులభగ్రాహ్యుండుగాం దలచి యర్చావతారంబు నొందుటయుం, దదర్చనావిధాన మంతయు సాంగోపాంగముగా జెప్ప సమర్థులేమింజేసి నారాయణాంశచే విఖనస మహాఋషియావిర్భవించి నైమిశారణ్యమున భృగు మరీచ్యత్రి కశ్యపులను నలుగురు శిష్యులకు సార్థకోటి పరిమితంబగు నాగమశాస్త్ర ముపదేశించుటయు. ఆనల్వురు శిష్యులుం దదాగమశాస్త్రమును సంక్షిప్తీకరించి చాతుర్లక్ష పరిమిత గ్రంథముగాం జెప్పుటయు, నాటినుండి నేటిదనుకం దదాగమానుసారముగా ననేక విష్ణుక్షేత్రములందు శ్రియఃపత్యారాధనాది కైంకర్యములు జరుగుచుండుటయు జగద్విదితమై భృగ్వాదిమహాఋషు లురచించిన గ్రంథములందు భగవత్ప్రతిష్ఠోత్సవార్చనాదులే గాక లోకకల్యాణమునకై పలయనేక విషయములు గూడ సమగ్రముగాం జర్చింపంబడియున్నవి. అందు రాష్ట్రోపద్రవములు, ప్రజాపీడలు మొదలైనవానినివృత్తికై యనేకశాంతులు గూడం జెప్పంబడినవి,

రాజుగాని ప్రజలుగాని దురాచారులై యనేక పాపములు, అపరాధములు, సేయుచుండిన దేవతలద్భుతములను సృజించుచుందురనియు, ఆయద్భుతములనివృత్తికై వెంటనే శాంతుల నాచరించవలెననియు, అట్లొనర్పనియెడల ప్రజలకు, దేశమునకుంగూడ గొప్ప యుపద్రవములు సంభవించుననియుం గూడం జెప్పిరి.

ఈ యద్భుతములు దివ్యములు, ఆన్తరిక్షములు, భౌమములని త్రివిధములు. అందు గ్రహవికారములు, గ్రహయుద్ధములు, అనావృష్టి మొదలైనవి దివ్యములు. ఉల్కాపాతము, అశనిపాతము, తోకచుక్క కనుపించుట మొదలైనవి ఆన్తరిక్షములు. భౌమములు చరస్థిరభావముచే ననేకవిధములు యుగ్మాధికప్రసూతి, సర్పాశ్వమార్జారాది యోనులందు నాగ, గో, హయ, మహిషాది విపరీతయోనిజననము, మొదలైనవి చరములందుం గలుగు నద్భుతములు, ప్రతిమారోదన, హసన, జల్పనాదులు స్థిరము లందుద్భవించు నద్భుతములనియు, వీని తరతమభావము, వీనివలన గలుగు నుపద్రవమును, అయ్యుపద్రవముల నివృత్తికై దోష బాహుళ్యమును బట్టి క్రమముగా అద్భుతశాన్తి, ప్రభూతశాన్తి, మహాశాన్తి, శాన్తి, శుద్ధి యని శాన్తి పంచకము జెప్పబడినవి. ఈ శాన్తి పంచక మందద్భుతశాన్తియే యగ్రగణ్యము,

ఈయద్భుత శాన్తి విధియందు సూర్యాదినవగ్రహముల కావాహనార్చనాదులం జేసి అష్టాక్షరమహామన్త్రముచే నయుత సంఖ్యాకముగా నభిమర్శన మొనరించి, ఆయాగ్రహముల ప్రధాన మంత్రములచే నవకుండములందు జప సమిదాజ్యాదులచే గ్రహశాన్తి విధానముగా ప్రత్యేక మష్టోత్తర సహస్రమును, శ్రామణకాగ్నియందు నిత్యమష్టాక్షరమహామంత్రముచే నష్టోత్తర సహస్రఘృతాప్లుత బిల్వపత్ర హోమము సేసి దినములాచరింపవలయునని గూడం జెప్పబడియున్నది.

ఇట్లనన్యసామాన్య ఫలోపేతంబై, జగత్కల్యాణైక ప్రయోజనంబై, శ్రీమన్నారాయణైక ప్రధానదేవతాకంబై యొప్పునీశాన్తి ప్రస్తుతజగదుపద్రవస్థితియందు లోకకల్యాణార్థమై పలుప్రాంతముల నాచరించుట ప్రజాహితమును గోరు ఆస్తిక శిఖామణులకెంతయు నావశ్యకమైయున్నది. ప్రస్తుతము మనకుంగలుగు నరిష్టములన్నియు నేనాడో మహాఋషులుదమ దివ్యజ్ఞాన మహిమచే నెరిగి తద్భ్రాన్తి కర్మలను విశదీకరించినను వాని నాచరింపక శాస్త్రములను, తచ్ఛాస్త్రకారులనవహేళనజేయంజూచుట ప్రపంచము యొక్క దౌర్భాగ్యమని నొక్కి వక్కాణింపక తప్పదు.

ఈయద్భుతశాన్తినే యీవత్సరపు శరన్నవరాత్రులందు విజయవాడ యందఖండవైభవముతో మహాపండితులు, భాగ

వ్రతశిఖామణులు కడుంగడు శ్రద్ధతో నాచరించి యుండిరి. ఈ
యద్భుతశాన్తికి పరాత్పరుడగు నారాయణుడధిష్ఠాన దేవతయగు
టచేతను. అట్టినారాయణుని యనుగ్రహముసంపాదింప వలె
నన్న అష్టాక్షర మహామంత్రమే ప్రధానసాధన మగుటచేతను
అట్టియష్టాక్షర మహామంత్రమును భగవద్రామానుజాచార్యుల
వారు సర్వజన సామాన్యముగా ప్రచారముఁజేసి యుండుట
చేతను. ఈ శాన్తికి రామానుజక్రతువనినామాన్తరముగల్పించి
వేద ద్రావిడ దివ్య ప్రబంధాది పారాయణాదులచేఁ గడును
కృష్ణదృష్టిని గల్పించి నాస్తికులకుఁ గూడ అస్తిక్యబుద్ధిగలుగు
నట్లొనర్చిరి.

ఆహా! ఆ భాగవతబృందము యొక్క యపూర్వకార్య
కలాపముల వర్ణింప నెవరితరము?

ఒకచో శ్రీవైఖానసాగమశాస్త్ర పారంగతు లపర భృ
గ్వాది మహాఋషులవలె వైదిక కర్మబాహుళ్యముచే నొప్పారు
శ్రీవైఖానసాగమ సూత్ర ప్రాశస్త్య మెల్లదిక్కుల బ్రకటితమ
గునట్లు సమిదాజ్యచర్వపూపాదులచే నవకుండ విధానముగా
నవగ్రహ హోమములు, తదంగభూత జప తర్పణాదులు
అష్టాక్షరీ మహామంత్రముచే నష్టోత్తర సహస్ర బిల్వపత్ర
హోమ మాచరించుచుండిరి, వేరొకచో మహావిద్వత్కవి
పండితవరేణ్యులైన భాగవతులు ద్వాదశోర్ధ్వ పుండ్రంబులు,
పీతాంబరములు ధరించి పద్మాసనాసీనులై బారులు దీర్చి
కొందరు వేదము, మరికొందరు ద్రావిడ దివ్య ప్రబంధము,
కొందరు శ్రీమద్రామానుజ భాష్యాదికము పఠించు చుండిరి.
అందు శ్రీమద్రామానుజాచార్యులవారి సన్నిధియందు యేడ
హోరాత్రములు నిరువది నల్వురుఋత్విక్కులచే ననవరతము
సహస్రనామార్చనలు గావింపఁ బడినవి, అందు కొంత
సమయము కవి సమ్మేళనమునకుఁ బ్రత్యేకింపఁబడెను. అందు
సంస్కృతాంధ్రకవులు భగవద్భాగవత లీలలను మనోహర
ముగాఁ గొనియాడిరి. మహావక్తలు శ్రీమన్నారాయణుని లీలా
విభూతినిగూర్చియు, అష్టాక్షర మహామంత్రరాజము యొక్క
పవిత్రతను గూర్చియు, శ్రీవిశిష్టాద్వైత మతప్రాశస్త్యమును
గూర్చియు భక్తి జ్ఞాన వైరాగ్యములను గూర్చియు దశదిశలు
మారు మ్రోగునట్లుపన్యాసములు గావించియుండిరి. ఇవియే
గాక మహా విద్వాంసులచే హరికథా కాలక్షేపములు, సంగీత
గోష్ఠులు, నాటకములు అతిమనోహరముగాఁ జరుపబడెను.
అనేకమంది హైస్కూలు విద్యార్థులు సైతము స్కౌటునందుఁ
జేరి ప్రతిదినము జరుగు కార్యక్రమ మందెట్టియశాన్తియుఁ
గలుగకుండునట్లు ధైర్యోత్సాహములతో సేవఁ జేసిరి. అనేక
మంది పతివ్రతామతల్లులు శుభ్రవస్త్రాలంకారాదులచేశోభిల్లుచు
ఫలపుష్పతాంబూల దక్షిణాదులచే హోమపారాయణ పూజ
లొనరించు భాగవతుల సత్కరించి ధన్యు రాండ్రమైతిమని
యానందోత్సాహములు వెల్లిపిరియ ప్రణామములాచరించిరి.
ఇట్లేడహోరాత్రములు పాశ్చాత్యా చారకాలమేఘపటలాచ్ఛ
న్నమైన ప్రాచీనహైందవనాగరి కతాభానుడు తిరిగితనయమల
కిరణజాలముచే భక్తుల మనో వీధులఁబ్రకాశింపజేయనీమహా
క్రతువు నిర్విఘ్నముగా నిర్వర్తింపఁబడినది.

ధనవంతులు మహాదరముఁ జూపి యహమహ మిక
తో వంయు ధనసహాయముఁ గూడఁ జేసిరి. ఈ క్రతువున
కెల్ల ప్రధానాధార భూతులైన శ్రీ॥ ఉ॥ వే॥ ఆ॥ చి॥ శ్రీమ
న్నారాయణాచార్యులవారి యొక్కయు శ్రీ॥ ఉ॥ వే॥ తె॥ కం॥
గోపాలాచార్యులవారి యొక్కయు కార్యదీక్షవర్ణనాతీతము.
వీరుత్రికరణశుద్ధిగా నొనరించిన యఖండసేవ చేతనే యీక్ర
తువు సక్రమముగా నెరవేరినదనుట నిర్వివాదము.

కావునిట్టి మహాక్రతువు నాదర్శముగా గ్రహించి దేశహి
తమునుగోరు అస్తికసోదరులెల్లనిద్దానిని బలు చోట్ల జరిపించి
లోక కళ్యాణమును సమకూర్పగలరని విశ్వసించుచున్నాను,



ప్రచారవిభాగము.

శ్రీరామతీర్థమున జరుపబడిన కార్తీకమాస సభాచరితము

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము వారి కార్తీక మాస పండిత పరిషత్సభలున్ను శ్రీరామతీర్థం ఉభయవేదాన్త ప్రవర్తకసంఘము వారి ద్వితీయ వార్షికోత్సవమున్ను, ఈసంవత్సర కార్తీక శుద్ధ దశమీ సోమవారం (31-10-49) లగాయతు మూడు రోజులున్ను, యతిరాజసేవా మహిళా మండలి సభలు నాలుగు రోజులున్ను, శ్రీ రామతీర్థ గ్రామమున శ్రీ శ్రీమత్తిరుమల పెద్దింటి సంపత్కుమార కుమార వేంకటాచార్యులయ్యవార్లంగారి, సంపత్కుమారభవనమున, దివ్యముగ నలంకరించ బడిన యంగణమున ప్రత్యేకసభా వేదికతో కూడిన సభాస్థలిని దిగ్విజయముగ జరిగినవి.

ఈ పండిత సభకు శ్రీమదిత్యాది న్యాయ వేదాన్త వాచస్పతి తెలికిచర్ల కందాడై రామానుజాచార్యుల వారి యధ్యక్షులుగా నిర్ణయమైనను, ప్రబలమగు వర్ష ప్రతిబంధకము వలన శ్రీ వారు వేంచేయలేక పోయినందున, వారి శిష్యులును, వైయాకరణ శిరోమణి వ్యాకరణ పాఠక, శ్రీమదిత్యాది శ్రీమత్తో ఉయిల్ కందాడై వేంకట రామాచార్యులువారు. P.O.L రిటైర్డు హెడ్ పండిట్ మహారాజ సంస్కృత కళాశాల విజయ నగరం వారున్ను మొదటిరోజు స్త్రీల సభకు విజయ నగర వాస్తవ్యులగు శ్రీమాన్ డాక్టరు గాడె రామయ్యంగారి ధర్మపత్ని శ్రీమతి సీతా రామమ్మగారున్ను రెండవ రోజు బరంపురం వాస్తవ్యులగు శ్రీమతి తి-పె- తిరువెంగళమ్మగారున్ను 4వ రోజు తి-స-శ్రీ-ముడుంబై రామానుజమ్మగారున్ను అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. 31-10-49 దిని ఉదయం 8 గంటలకు పండిత సభా అధ్యక్షులతో సహా భాగవత బృందము శ్రీ సంపత్కుమారభవనము నుండి తిరువీధి వేంచేసి, శ్రీరామానుజతిరునామ సంకీర్తనములు, తో గ్రామము ప్రదక్షిణముగా సభాస్థలికి వేంచేసిరి. అనంతరము మంగళాచరణము జరిగినది. ఉభయ వేదాన్త ప్రవర్తక సంఘము ఉపాధ్యక్షులు, ని-కం-గో-శ్రీ భాష్యకారాచార్యులుగారి స్వాగతోపన్యాసానన్తరము అధ్యక్షుల ఎన్నిక జరిగినది. కార్యదర్శి నివేదికానంతరము అధ్యక్షుల ప్రారంభోపన్యాసము జరిగినది. తరువాత శ్రీమదిత్యాది అ-వేంకటనరసింహాచార్యస్వామివారు శ్రీ (కుండలి స్వామి) చిత్రమును అధ్యక్షులున్ను, అపర నమ్మాళ్వారనదగు శ్రీముడుంబై వరాహస్వామివారి చిత్రపటమును శ్రీమాన్. మేడేపల్లి వెంకటరమణాచార్యులు వారి కుమారులు, వరాహ నరశింహాచార్యులు M. A రిటైర్డు కెమిస్ట్రీ ప్రొఫెసర్ M. R. కాలేజి విజయ నగరం వారును, శ్రీ రామ వరాహ వెంకట నృశింహోభయ వేదాన్త పాఠశాలలో నుంచు

టకు గాను, పై వారి గుణ గణములను పొగడుచు ఆవిష్కరించిరి.

మధ్యాహ్నం రెండు గంటలకు శ్రీమతి గాదె సీతారామమ్మగారిఅధ్యక్షతపైని, శ్రీ సంపత్కుమార భవనమున మేడపై స్త్రీల సభ జరిగెను.

సాయంకాలము గం౪-0లకు పండిత సభ జరిగినది. ఇట్లే పండిత పరిషత్తు కార్యక్రమము మూడు దినములున్ను, మహిళా సమితిసభా కార్యక్రమము ౪ దినములున్ను మహా వైభవముతో జరిగినది.

౨వ దినము పాఠశాల విద్యార్థులకు ద్రావిడ ప్రబంధ పరీక్షలు జరిగినవి.

ఉదయము సభలో తాటిపత్రి వాస్తవ్యులగు శ్రీ-ఉ-వే-శ్రీమాన్ తెలికిచర్లకందాళరామానుజాచార్యులువారు లీలా విభూతిని విడిచినందుకు సంతాప తీర్మానము గావింప బడెను.

అధ్యక్షులు సభా సమాప నోపన్యాసమును గావించిన పిదప శ్రీ-ఉ-వే-శ్రీమాన్-ని-కం-గోవింద రాజ శ్రీ భాష్యకారాచార్యులుగారు కృతజ్ఞతను నివేదించిరి, మంగళ పాఠముతో సభ ముగిసెను.

అధ్యక్షుల తోను పై చిత్ర పతములతోను రాత్రి 7గం-లకు తిరువీధి ఉత్సవము తిరునామ, భజయతిరాజ స్తోత్రాది సంకీర్తనములతో జరుప బడెను.

ఉపన్యాసకులకును, పరీక్షకులకును, స,శ్రీంపత్కుమార శ్రీ విశిష్టాద్వైత సిద్ధాన్త సంవర్ధనీ పరీక్షా పీఠాధ్యక్షులగు శ్రీ శ్రీ అయ్యావార్లంగారికిని, శ్రీఅధ్యక్షులకున్ను సంఘమువారు శాలువలను సమర్పించిరి.

తదీయారాధనగావించినమహనీయులు-

శ్రీశ్రీశ్రీ శ్రీమత్తిరుమల పెద్దింటి సంపత్కుమార కుమార వేంకటాచార్యులు అయ్యావార్లంగారున్ను శ్రీమాన్ కో. కం.చిన్న రాఘవాచార్యులుగారున్ను,శ్రీమాన్ శ్రీపా.కం. వీరరాఘవ అప్పలాచార్యులుగారును ఒక్కొక్క రోజు తదీయారాధనగావించిరి.

ఈ సభా కార్య నిర్వాహణమునకు శ్రీ యతిరాజ సేవా మహిళా దళమువారు గావించిన ఏర్పాట్లు కొనియాడ దగినవి.





నారివిభాగము

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యమున గావింపబడిన

శ్రీయతిరాజ సేవామహిళా సమితి సమావేశము.

(విశాఖపట్టణము 24-10-49 మొదలు 26-10-49 వరకు)

ది 24-10-49 వ తేదీ ఉదయమున గం 9-0లకు శ్రీ యతిరాజ సేవా మహిళా సమితి వారు విశాఖపట్టణములోనున్న శ్రీ ఎంబెరుమానారుల కోవెలలో ఉడయవరుల ప్రసాదపాత్రులై భజయతిరాజస్తోత్ర భజనానంతరము ఏకకంఠముగ శ్రావ్యస్వరమున భగవద్గీత 9 వఅధ్యాయ పారాయణతో సభా కార్యక్రమమును ప్రారంభించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షురాలగు శ్రీమతి ద్వారం శ్రీనివాసమ్మగారి తరఫున శ్రీమతి రామిసిడి రామాయమ్మగారు అధ్యక్షురాలికిని విదుషీమణులకును స్వాగతమును సమర్పించిన వెనుక అధ్యక్షురాలగు శ్రీమతి జి. కమలాదేవి బి-ఎ-ఎల్-టి గారు సభ్యులచే నర్థింపబడి సభా వేదిక నలంకరించి తాము రచించిన అధ్యక్ష భాషణమును చదివి వినిపించిరి. పిమ్మట శ్రీమతి దాసరి ఆండాళ్ళమ్మ గారు కార్యదర్శి నివేదికను చదివిరి. 11 గంటల వరకు విదుషీమణులచే నుపన్యాసము లొసంగబడెను.

పెక్కు మంది పురప్రముఖులగు నారీ మణులు సభామండపము నలంకరించిరి. కడుంగడు శ్రద్ధతో నుపన్యాసము నాలకించిరి. తిరిగి మధ్యాహ్నము 2 గంటలు మొదలు 6 గంటల వరకు ఉపన్యాసములొసంగబడెను. ఇదే విధముగ మూడు దినములున్ను కార్యక్రమము నిర్విఘ్నముగ నిర్వహింపబడెను.

రెండవ దినము రాత్రి అనగరవాస్తవ్యులును భక్తాగ్రేసరులును భజన సంఘస్థాపకులు నగు శ్రీమాన్ రంగదాసు గారు తమపుత్రికా రత్నములచే నటింపజేయించిన శ్రీకృష్ణ లీలాప్రదర్శనము మిక్కిలి రమణీయమై పెక్కుమంది నాకర్షించెను ఆ చిరంజీవులు అందరి యాశీర్వచన పాత్రులై మన్ననల బడసిరి. సభావసానమున సదరు దేవస్థాన ధర్మకర్తలును యీసభా నిర్వహణమునకు ముఖ్య ప్రోత్సాహకులును సర్వకార్య నిర్వాహకులును అగు శ్రీ. ఉ-వే- శ్రీమాన్- ప్రతివాది భయంకరం శ్రీనివాసాచార్యులుగారి ధర్మపత్నిగారు తమ దేవస్థానపు అధికార హోదాతో శ్రీఅధ్యక్షురాలికిని విదుషీమణీ ప్రభృతులకును హార్దికాభివందనము లొసంగిరి. యతిరాజ భజనతో సభా

కార్యక్రమము ముగింప బడెను. రెండవదినము మధ్యాహ్నమున శ్రీమతి జి. కమలాదేవిగారి యధ్యక్షత క్రిందనే కార్య కారిణీ సమితి సమావేశమై గావించిన సభ్యులందరి యామోదమును బడసిన తీర్మానములు వేరొకచోట ప్రకటింప బడినవి.

అది శ్రీ వర వరమునుల తిరునక్షత్ర దివసమగుటచే వెంటనే యా సభా వేదికపై దివ్యాలంకార శోభితు లగు మణవాళ మహామునులు వేంచేపు చేయబడిరి. సక్రమముగా దివ్య ప్రబంధాను సంధానము గావింప బడెను. అందరకును తీర్థప్రసాదములు సమృద్ధిగ వినియోగింపబడెను.

యీ సభా నిర్వహణమునకై కార్యదర్శులగు శ్రీ మ తి రామినీడి రా మా య మ్మ గారు, శ్రీమతి దాసరి ఆండాళమ్మగారును, దేవస్థాన ధర్మకర్తలగు శ్రీ-ఉ-వే-శ్రీమాన్ ప్ర-భ-శ్రీనివాసాచార్య దంపతులును, సంపన్నగృహస్తులగు మంచుకొండ కోదండ రామయ్యగారును, శ్రీ మా॥ రామినీడి వెంకట రాయుడు నాయుడు గారును, వారి పార్ట్నర్ బట్టల టోకు వ్యాపారస్థులగు శ్రీ అత్తిలి అప్పల స్వామి నాయుడు గారి దంపతులును, చేసిన కృషి యపారమును నిరుప మానమును యనుట నిస్సంశయము.

ఈక్రిందివిధముగ నుపన్యాసము లొసంగబడెను.

శ్రీమతి అమరవాది వెంకట నరసమ్మగారు.
(భక్తి యోగము)

శ్రీమతి శారలూరి చూడికుడుత్తమ్మగారు.
(మోక్ష సులభోపాయము.)

శ్రీమతి కుదుంబై రామానుజమ్మగారు.
(విశ్వరూప సందర్శనము.)

శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు.
(గీతావతరణము.)

శ్రీమతి పున్నంరాజు బంగారమ్మగారు
(వరవరముని ప్రభావము.)

శ్రీమతి కర్రి లక్ష్మీ నరసమ్మగారు.
(దివ్య ప్రబంధ వైభవము.)

శ్రీమతి రామినీడి రామాయమ్మగారు.
(తిరువాయ్ మొళీ ప్రభావము.)

శ్రీమతి దాసరి ఆండాళ్ళమ్మగారు.
(తత్వత్రయము.)

చిరంజీవి సౌ. వై పద్మావతి.
(భగవ త్సౌలభ్యము)

చిరంజీవి ప్ర-భ-వేదమణి. (భాగవత వైభవము)

అధ్యక్షుల ఉపన్యాసము

శ్రీమతి జి. వి. కమలాదేవిగారు బి. ఏ. ఎల్. టి. విశాఖపట్టణము.

ప్రస్తుత పరిస్థితులను బట్టి మత సంబంధమైన సభలు మన దేశమునందు చాల అపరూపము. అనగా హైందవ మత సంబంధసభలు పూర్వము కొన్ని శతాబ్దములకు ముందు శ్రీ శ ం క రా చార్యులవారు, శ్రీమత్ రామానుజాచార్యులు వారు, శ్రీమధ్వాచార్యులువారు మొదలగు మత గురువులుద్భవించి నియమబద్ధులై ధర్మమునే శాసించు ఆనాటి ప్రభువులయొక్క సాహాయ్యమున మత పీఠములను స్థాపించిరి. ఆదినములలో పండిత సభలు, తర్కశాస్త్ర సభలు వీరి

విగా జరుగుచుండెడివి. కవులను, పండితులను, శాస్త్రజ్ఞులను, మత గురువులను ఆ రాజ ప్రముఖులు తమ యాస్థానములందు సత్కరించి ప్రోత్సహించుచు పోషించుచుండిరి ఆకారణములచే ఇప్పటికిని సగర్వముతో చెప్పుకొనదగిన పురాణేతిహాసములు, కవిత్వరచనలు, శాస్త్రములు, కళలు మొదలగునవన్నియు ఆకాలము నాటివే.

తదుపరి మన భారతదేశము విదేశ దండయాత్రలను లోనగుటచే తురుష్కులు, పారశీకులు, తదితరులు మన రాజ్యములను తారుమారు చేయుటయే గాక మత ద్వేషముచే దేవాలయాది మత స్థానముల నన్నిటిని రూపుమాపుటచేత మతవిషయక ప్రసక్తుల కవకాశము కలుగక క్రమేపి క్షీణదశకు వచ్చినవి. ఇటీవల సుమారు 200 సం॥ లుగా ఆంగ్లేయుల పాలనకు లోబడి యుంటిమి. ఆసమయమున దేశమున కొంతస్థిమిత మేర్పడినను ఆంగ్లేయుల చాకచక్యముచేత తమ మాటను తమ మతమును చెలాయింప దొడగిరి. క్రమేపి విద్యా హీనత ఆహార ఆరోగ్యాది సమస్యలు మనకు పెక్కులు బయలుదేరి మానసిక ఆధ్యాత్మిక కళోపాసనల కవకాశము లేకపోయెను యోగదీక్షకు, జ్ఞాన మార్గమునకు హేతుభూతములైన గురుకుల విద్యాభ్యాసము అడుగంటినవి క్రైస్తవమతోద్దీపితులైన మన పూర్వరాజకీయ వేత్తలు మత ప్రచారము యొక్క విలువనెరింగినవారలై కొన్ని శతాబ్దములుగా విదేశదండయాత్రలకు లోనై విద్యాశూన్యత్వము నొంది ఆర్థికముగా బహుదారిద్ర్యమునను భవించుచున్న మన భారతదేశ ప్రజలకు విద్యగరపు నెపమున పాఠశాలలు, వైద్యోపచార నెపమున ఆసుపత్రులు ఏర్పాటు చేసి చేతిపనులను వగైరాలను నేర్పు ప్రార్థనాలయములు ఏర్పాటుచేసి మత బోధ విరివిగా కావించిరి. ఇప్పటికిని చేయుచునే యున్నారు. మనహిందూమతమీవిధముగా క్షయము నొందుచున్నది. ఏమతము నైననూ ఔన్నత్యము లోనికి తేవలయునన్న ప్రచారము విరివిగా నుండ వలయును. ఇదిమతాధిపతులు, మత సంస్కర్తలు కులగురువులపై నాధారపడియున్నది.

మత స్థాపనకు ప్రచారమే బహుముఖ్యము లోకములో ప్రస్తుతముప్రబలియున్న అశాంతి, కరువులు, కాటకములు, మోసము, కపటము, పరపీడనము, వ్యాధులు మున్నగు అరిష్టములన్నియు శాస్త్ర ప్రకారము కర్మానుభవములే కాకుండ మనకు భగవత్ చింతన భగవంతుని యందు నమ్మిక లేకపోవుటయే కారణము అని ఊహింప వలసియున్నది. ఆధ్యాత్మిక విధానము మన భారతదేశమునకు సాధారణ సంపత్తియే అయినప్పటికిని ప్రస్తుతపరిస్థితులలో అదికొఱతవడి యున్నది.

అశక్తులము, అజ్ఞానులము, అగు మనకు భగవన్నామము భగవత్కీర్తన తరుణోపాయము, అన్ని మతములలోను సులభసాధ్యమైనది శ్రీవిశిష్టాద్వైత మత సిద్ధాంతమే ఇది సర్వము నీయదియే నాదేమియు లేదని భగవత్పాదారవిందములను శరణ జొచ్చిన వారికి మోక్షము నిశ్చయమని చెప్పుచున్నది. కావున లోకహితార్థమై సర్వజనులకు సులభ సాధ్యముగాను అందరకు అందుబాటులోను ఉండుటకై శ్రీమద్రామానుజులవారు శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతమునకు పట్టుకొమ్మయగు శ్రీ పెరుంబూదూరు నందు గోపుర శిఖరముమీద నుండి తిరుమంత్రమను మంత్రరత్నమును లోకమునకు వెదజల్లిరి.

ఈఆధ్యాత్మిక తరుణోపాయమైన శ్రీవిశి

ష్టాద్వైత సిద్ధాంతమును ప్రబలపఱచుటకై యు.పి. లోని మధురబృందావన మందు వైష్ణవవిశ్వ ద్యాలయ కేంద్రమొకటి స్థాపింపబడెను. ఇటు వంటి మత సంబంధమైన విశ్వ విద్యాలయము మన భారతదేశములో ఇదియే మొదటిదని చెప్పవచ్చును. పాశ్చాత్య దేశములో క్రైస్తవ సంబంధమైన విద్యాలయ కేంద్రములు పెక్కులుగలవు. ఆ క్రైస్తవమత విద్యాలయములను కలకత్తా తిరువేండ్రము మొదలగు స్థలములవారే స్థాపించిరి.

మహిళల వల్లనే దేశముద్ధరింపబడవలసిన యీ రోజులలో ఈయతిరాజసేవామహిళాసమితి సభలు తప్పక ప్రోత్సహింపబడవలసినవే. ఈ జిల్లాలో ఈసభయే మొదటిదిగాన ప్రశంసనీయమే. ఇటువంటి యతిరాజసేవామహిళా సభలు ప్రతి పట్టణమునందును ప్రతి పల్లెయందును జరిపించి జాతి వర్ణభేదములు లేకుండగా సభ్యులను చేర్పించి అఖిల ఆంధ్ర ఉద్యమముగా నెలకొల్పు ఏర్పాట్లు గావింపవలయునని కోరుచున్నాను.

కార్యదర్శి నివేదిక.

శ్రీమతి దాసరి అంజాళ్ళమ్మగారు (విశాఖపట్టణము.)

ఓ విదుషీమతల్లులారా! మతాభిమానులగు సోదరీమణులారా!

నేడు ఒక సుదినము. ఇట్టి నెపముతో ఇంత స్వేచ్ఛగా మన మెప్పుడును సమావేశము కాలేదు. మన కిట్టి మహానందమున కవకాశ మొసంగిన శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమునకు కృతజ్ఞతా పూర్వకవందనశతములు. ఈ సంఘము పది సంవత్సరముల నుండి మనసిద్ధాంత ప్రచారమును దినదినాభివృద్ధిగా సాగించుచున్నది. అందు పండితులతోపాటు మన విదుషీమణులకును సమాన గౌరవప్రతిపత్తు నొసంగి ప్రత్యేకము మనచే ప్రచారమును గావింపజేయుచు 'భక్తినివేదన' యనెడు సంఘ పత్రికలో నారీ విభాగమను పేరుతో దీనికిని సమానప్రాముఖ్యము నొసంగి పనిచేయుచున్నది. ఈ నాడొక విదుషీమణి పది మంది ముందు నిలచి పది నిమిషములు వేదాంతవిషయముల నుపన్యసించెనన్నను పదిపంక్తుల వ్యాసమును రచించి పత్రికకు సమర్పించెనన్నను ఇది యంతయు నీ సంఘ కృషికిఫలితమని చెప్పకతప్పదు. ఇందుచే నీసంఘములో మన కొక ఘనిష్ఠ సంబంధమును అనివార్యమగు బాధ్యతయు నేర్పడినవి.

ఇదిగాక మన దేశము విదేశములవలె ఐహికాభివృద్ధినే పరమపురుషార్థమని భావించక నాటినుండి పాపములను పరిహరించి పారలౌకికమునే ప్రధాన పురుషార్థముగా విశ్వసించియున్నది. అట్టిపురుషార్థమును లభించు సాధనముల బోధించునవి దోషగ్రస్తములగు పౌరుషేయప్రబంధములు గాక నిత్యనిర్దుష్టములగు ఉపనిషత్తులే యగుచున్నవి. అవి స్త్రీలకు ఉచ్చరించుటకు గాని చివరకు వినుటకుగాని వీలులేని వేదభాగములగుటచే యందలి ధర్మములు మనకు అగోచరములేమైనవి ఇకమనకేమిగతి. ఏమతకర్త నైనను ఆశ్రయింతుమా— మారీజన్మలో మా

విధ్యుక్త ధర్మములు చక్కఁగ నెరపి జన్మాంతములో వేదాంతవిచక్షణ దక్షులైన పురుషులై జన్మింతురు. అప్పుడు పరమ పురుషార్థము నధిగమించి యనుష్ఠించి తరింతురని సెలవిచ్చుచుందురు. ఆసూక్తుల విని మనము నీరుకారి పోవలసినదే

అయితే 'కృష్ణా దన్యశ్రీకోవా ప్రిభవతి గో గోప గోపికా ముక్త్యై' యను నట్లు అజ్ఞమగు పశువునకు అమాయకులగు గొల్లలకు కుడి యెడమలారయ జాలని గోపికలను కల్పవృక్షము వలె కృష్ణుడొక డవతరించి 'స్త్రియో వైశ్యాస్తథాశూద్రాః తేపియాంతి పరాంగతిం కౌంతేయ, ప్రతిజానీహి న మేభక్తః ప్రణశ్యతి' అనగా ఒక స్త్రీ లేమి? ఒక వైశ్యులేమి? ఒక శూద్రిలేమి? అందరును మోక్షమును పొందుదురు. కావున అర్జునా! నా భక్తులెన్నడును నశించరని చాటుము. ఓ పండితులారా! జాగ్రత్త 'స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః' ఒక దేశముగాని ఒక వంశముగాని చెడుటకు స్త్రీలు చెడుటయే కారణము. అట్లే అవి బాగుపడుటకు స్త్రీ లు బా గు ప డ వ లె ను. అని చెప్పి చెప్పి చింతయంతియను నొక గోపికకును, బంధువులచే వడ్డబడిన మరియొక విప్రకాంతకును, పాలిచ్చిన తల్లికిని చివరకు చంపవచ్చిన పిశాచమునకును మోక్షము నిచ్చి తన దారి నాత డేగెను గాని మనను చేరనిచ్చు మతకర్త ఏడి? ఒక మతకర్త మీరనకూడదనిన మరియొకడు మీరు వినకూడదనును. ఆనాడు 'పిణ్ణైక్కుం పెదైక్కుం' అనునట్లు అ'వేదంతమిళ్ శైద మాఱన్' అనే నమ్మాళ్వారు లవతరించు వరకు ఇంతియే గదా మనగతి. అందులకే ఆయన నమ్మాళ్వారు. ఉమ్మాళ్వారు కారు. (అంటే మా ఆళ్వారేగాని మీ ఆళ్వారుగారు) అయితే ఆప్రబంధములు సాధువుల నాటికే అంత దుర్లభములైనచో ఇక మనమాట ఏమిచెప్పవలెను! మన మొఱను ఆర్చువారెవరు? తీర్చువారెవరు? ఇట్లు కొన్ని వేలవర్షములు గడచిన పిమ్మటగదా మన నోములపంట మన ఎంబెరుమానార్లు అవతరించినది. మంత్రి మంత్రార్థముల నెరింగినది. తన శ్రీయస్సు నభిలషింపక ఆ యమూల్య రత్నభాండమును మనకై గుమ్మరించినది. తన పేరుతో యీమతమును పిలిపించినది. ఏదో మనపూర్వజన్మసుకృతముచే ఆయనపాలబడితిమి ఆయనను ఎంపెరుమానార్ ఎంపెరుమానార్ అని చెప్పి గర్వించుచుంటిమి. వట్టి గర్వముతో నేమిపని? వారికి శేషభూతులము కావలదా? అట్లు కావలెనన్న 'నాకించి త్కుర్వతః శేషత్వం'అను నట్లు ఏదీ మనముచేసే కైంకర్యము? ఆకైంకర్యమేది? "సర్వదేశ దశాకాలేషు అవ్యాహత పరాక్రమా రామానుజార్య దివ్యాజ్ఞావర్ధతా మభి వర్ధతాం'

అనగా అన్ని దేశములలోను అన్నిదశలలోను అన్ని కాలములలోను నిరాఘాట ప్రిసారముగ రామానుజాజ్ఞను విజృంభింప జేయవలెను. ఏ ఆయాజ్ఞ?

1 శ్రీమన్నారాయణుడే సృష్టిస్థితి లయకారకుడు.

2 ఆయనయే మోక్షప్రదాత.

3 అతడే పరతత్వము- పరమాత్మ.

4 అతడు నిఖిలహేయప్రత్యనీకకల్యాణ గుణాకరుడు.

5 ఆయనకు జీవుడు శరీర భూతుడు, శేషభూతుడు, పరతంత్రుడు, నియామ్యుడు, అనుభావ్యుడు.

6 జీవులు జ్ఞానైకాకారులు,

7 జీవులు అనంతములు.

8 జీవులు పరమాత్మకంటె భిన్నులు ఈభేదము సత్యమైనది. నిత్యమైనది.

9 జీవ పరమాత్మలకు, ప్రకృతి శరీరభూతమైనది. శేషభూతమైనది. పరతంత్రమైనది. నియామ్యమైనది- అనభావ్యమైనది

10 ప్రకృతివికారాస్పదమైనది. జీవపరమాత్మలకంటెభిన్నమైనది. ఈభేదము సత్యమైనది. నిత్యమైనది.

11 జీవుడు ప్రకృతివియుక్తుడై పునరావృత్తిరహితమైన పరమాత్మసాన్నిధ్యమగు పరమపదమును పొందుటయే మోక్షము.

12 భక్తియొక్కటియే మోక్షసాధనము.

13 భక్తియనగా తైలధారవలె అవిచ్ఛిన్నమైన స్మృతిపరంపర.

14 వివేక-విమోక-అభ్యాస-క్రియా-కల్యాణ- అనవసాద- అనుద్ధర్షలు భక్తికి అంగములు.

15 ఇవి సదాచార్య సమాశ్రయణలభ్యములు.

16 జగద్గురువగు శ్రీరామానుజులును, వారి అనుయాయులున్ను సదాచార్యులు. 'నగురుః వైష్ణవాత్ పరః' అని భారద్వాజసంహిత.

ఈకైంకర్య నిర్వహణమునకే మనమువిచ్చట సమావేశమైతిమి. ఈ సమావేశమును మన యుద్యమమునకు నాందిని గావింపుడు. మనవారిని పెక్కుమందిని ప్రచారదక్షులను గావింప శిక్షాశిబిరములకు పునాదినివేయుడు. ప్రతిగ్రామమునందును ఒక యతిరాజసేవామహాశాసమితిని నెలకొల్పుడు ప్రతి నగరమునందును నెలకొక సమ్మేళనమిట్టిది గావింప ప్రతినయొనర్చుడు. సంఘపత్రికలోని నారీవిభాగమును అభివృద్ధిజేయుడు- ఇంటింట మన పత్రిక నొక దానిని ప్రవేశపెట్టుడు, ఆధ్యాత్మిక స్త్రీవిద్యను, సద్వృత్తిని, బలపరచుడు. శాంతికుటీరములను అందు నిరంతరకాలక్షేపవిధానమును నేర్పరచుడు. మన ఈసమావేశమునుసార్థకమును చిరస్మరణీయమును ఆదర్శప్రాయమును గావింపుడు- ఇదియే మన కర్తవ్యము.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః





ప్రశ్నోత్తరములు

7 ప్ర- భగవంతునకు గాని భాగవతోత్తములకుగాని దాసోహమొక్కసారి సమర్పించవలెనా? పెక్కుసారులా?

ఉ- బ్రహ్మాస్త్రముచే కట్టబడిన హనుమంతుని ఇంద్రజిత్తు తిరిగి జనపనార పగ్గములచే కట్టింపనా బ్రహ్మాస్త్రమది తన కవమాన మగుట నాతని వీడినటుల రెండు సారులు దాసోహమును సమర్పించినచో మొదటిది నిరర్థకమగుటయు, రెండుసారులే సమర్పించనేల? మూడు నాలుగు సారులు ఏల సమర్పించరాదను యనవస్థయు తటస్థించును.

అదియునుగాక మనమొకరిని సేవించుట మన స్వరూప సిద్ధికేగదా! స్వరూపసిద్ధియనగా-శేషత్వము లభించుట. అయ్యది యొక్కసారి నమస్కరించినంతనే జడ పదార్థమునకును చేతనునకును గల తారతమ్యమును గోచరింపజేసి వీనికి శేషత్వమును సిద్ధింపజేయును. అందులకే 'సకృదేవ ప్రపన్నాయ' యనెడు శ్రీ రామాయణమున శ్రీరామ చరమ శ్లోకాదుల యందు ఒకేసారి శరణాగతి రూపమైన ప్రణామము విధింపబడెను. కావున మన కదియే కర్తవ్యము- ఇది, తెంగల్ సాంప్రదాయము. కాని వడగల్ సాంప్రదాయమున మాత్రము అనేక సారులు వందన మాచరించు ఆచారము కలదు. ఇందులకు మూలము వారి వారి భక్తి భావన విశేషమందలయు, ఆత్మ తృప్తి విషయమందలయు తర తమత్వములు మాత్రమె.

78 ప్ర॥ అట్లగుచో 'నమో నమస్తేస్తు సహస్రకృత్వః పునశ్చ భూయోఽపి నమో నమస్తే' నమః పురస్తా దథ పృష్ఠ తస్తే నమస్తుతే సర్వత ఏవ సర్వ" అనియు 'శతకృత్వః 'అపరిమిత కృత్వః' అనియు ప్రమాణములు అనేక ప్రమాణముల విధించుచున్నవిగదా! వాటి గతి యేమి?

ఉ॥ నిజమే. అదియత్యంత సూక్ష్మాంశము. సావధానముగా వినుము. వివరింతును.

ప్రపన్నులు దృప్తులనియు ఆర్తులనియు యిరుతెరవులు. మొదటివారు ఆత్మస్వరూపమును చక్కగ నెరింగిన వారై యీశరీరావసానమున మోక్షమును ప్రసాదించమని శ్రియఃపతిని శరణాగతి చేయువారు. రెండవ వారు వెంటనే మోక్షము లభించ వలెనని తహతహలాడు చేతనులు. "సకృదేవే త్యాది సకృత్ప్రణామ విధాయక శాస్త్రములు(ఒక్కసారిమాత్రమే దండము సమర్పించ వలె ననెడు శాస్త్రములు) అదృప్తులకు సంబంధించినవి.

'నమో నమస్తేస్తు మొదలగు బహు ప్రణామ సూచక శాస్త్రములు ఆర్తప్రపన్నులను సబంధించినవి. ఆర్తులనగా-నత్యంత భక్తియుక్తులు. 'అత్యంత భక్తి యుక్తానాం నశాస్త్రం నైవచ క్రమః, యన్నట్లు శాస్త్రనిర్బంధములేదు. ఆర్తిచే వారెన్ని సారులైనను వందన మాచరించ వచ్చును.

79 ప్ర॥ తనయాచార్యులు విలక్షణ భాగవతోత్తములతో కలసి ఇతర స్థలములలో యున్నచో శిష్యుడాయనకెట్లు నమస్కరించ వలెను?

ఉ॥ శిష్యుడు గోష్ఠికంతకును నొకసాష్టాంగ దాసోహ మర్పించి తన యాచార్య సన్నిధికేగి వారికి అత్యాదరముతో సాష్టాంగ దాసోహమును సమర్పించి వినయముతో విసరుట మొదలగు కైంకర్యము నేదైననను జేసి పిమ్మట గోష్ఠికంతకును నేదైన కైంకర్యమును చేయువలెను.

80 ప్ర॥ తన యాచార్యులు భగవత్సన్నిధిని గోష్ఠిలో చేరియున్నచో శిష్యుడెట్లు సేవించవలెను.

ఉ॥ శిష్యుడు ఆస్వాముల నందరిని దాటి తన యాచార్యుల సాన్నిధ్యమునకు పోరాదు. కాని 'నమోస్మదాచార్యపరం పరాభ్యో నమోనమో భాగవతవ్రజాయ' యని యనుసంధించుచు భగవంతునితో కూడ కలిపి ఆ గోష్ఠికి మొత్తముగా సాష్టాంగ వందనమాచరించి ఆగోష్ఠిలోనే యుండిభగవదాగ్భవతాచార్యానుభవమును గావించుచుండవలెను. ఆ గోష్ఠిలో నెవ్వరికిని ప్రత్యేకించి వందనము గాని కైంకర్యము గాని గావింపరాదు. భగవత్సన్నిధియందు భగవంతునికే తప్ప ఇతరుల కెవ్వరికిన్ని ప్రత్యేకించి వందన మాచరించ కూడదు.

80 ప్ర॥ తనకు పంచ సంస్కారములను ప్రసాదించిన యాచార్యులును, మంత్రార్థాది పరమ వైదిక రహస్య గ్రంథ కాలక్షేపమును సాయించిన యాచార్యులును నొక్కచో నేంచేసి యున్నచో శిష్యుడు వారి యెడల ఎట్లు ప్రవర్తించ వలెను?

ఉ. రహస్యార్థముల సాయించిన యాచార్యులకే ముందు దాసోహము సర్పించ వలెను ఇందులకు ప్రమాణము—'ఆదదీత యతోజ్ఞానం తం పూర్వా మభివాదయేత్' అనెడు శాసికమే.

81 ప్ర. పంచ సంస్కార ప్రదులగు యాచార్యులు ఉత్తారకులుగదా! వారిని విడిచి ఉపకారకులు మాత్రమేయగు అర్థప్రదాతయగు యాచార్యుల నేల ముందు సేవించవలెను?

ఉ. అర్థప్రదులగు నాచార్యులు 'నగురోరపరస్త్రాతా నాస్తి మంత్రో ద్వయాత్పరః' గురువుకంటె రక్షకులు లేరు. ద్వయమును మించిన మంత్రములేదు. అని యిట్లాచార్య వైభవమునే ప్రసాదించి వారి పాదములయందు ఆదరాతిశయమును పుట్టింతురు గాన నిదియు నుత్తారకులకు గౌరవహామే యగును.

82 ప్ర. గృహ తిరువాధనలో ఆళ్వారాదుల తిరు నక్షత్రముల నెట్లు పాలించ వలెను?

ఉ. తిరునక్షత్రము లన్నిటిలోను ఆ యా యాళ్వారులతోపాటు నమ్మాళ్వారులకును, ఉడయవరులకును తిరుమంజనము సమర్పించవలెను. కోయిల్ తిరువాయ్ మొళులు, రామానుజ నూత్తందాది, ఉపదేశరత్నమాలై ప్రబంధములను సమగ్రముగా యనుసంధించ వలెను విశేష భోగమును ఆరగింపు చేయవలెను. ఎప్పుడైనను సరియె ఆళ్వారెంబెరుమానార్లకు అరగింపుకాని (ప్రసాదము పరిగ్రాహ్యముకాదు.) కర్పూర హారతి సమర్పించుచు ఆ యా తాంబూల, నీరాంజన, మంత్రపుష్ప, ప్రబంధ శాత్తుమొఱ అయిన పిమ్మట యాళ్వారుల నిత్య విశేష తనయలను విన్నవించ వలెను. విలక్షణమైన భాగవతోత్తముల నాహ్వానించి వారికి చందన కుసుమ సంక్షేమ తాంబూలాది సత్కారముల నక్తి కొలది సమర్పించ వలెను స్వీకరించు వారైనచో వారికి విశేష భోగ ప్రసాదమును సమర్పించవచ్చును. యథాశక్తి మడ'సోపేతముగు భాగవత తదీయారాధనగావించ వలెను.

83 ప్ర. ఏ యే పెరుమాళ్ళ తిరునక్షత్రములలో ఏ యే తిరువాయ్ మొళుల ననుసంధించ వలెను?

తిరునక్షత్రములు.	అనుసంధేయములు.	ఆకరములు పది..తిరు
ఉ. (1) అళగియ సింగర్. (నరశింహస్వామి). (స్వాములు సాపడుచుండగా)	ఆడియాడి. (ఎణ్ణుమురెన్)	2
(2) చక్రవర్తి తిరుమకన్ (శ్రీరామచంద్రమూర్తి)	కణ్ణపురి రామపిరానై	
(3) కణ్ణన్ తిరునక్షత్రం (శ్రీకృష్ణులు)	తిణ్ణన్ వీడు. పిఱందవాఱుం కణ్ణన్ కళలిణై.	

(4) తిరునారాయణప్పెరుమాళ్. — ఒరునాయకమాయ్

(5) నంబెరుమాళ్.

(శ్రీరంగనాయకులు.) — కణ్ణులుంపకలుం.

(6) తిరువేజ్గడ ముడయాన్. — ఒణ్ణవిల్ కాలమెల్లా.

(శ్రీవెంకటేశ్వర్లు.) — ఉలకముణ్డ పెరువాయా.

(7) తెయ్వపెరుమాళ్.

(శ్రీవరదరాజులు) — వళవేళులకుం.

82 ప్ర- వైష్ణవు లందరిన్ని తిరునక్షత్రోత్సవము జరిపి తీరవలెనా?

ఉ- అట్లు శక్తి కొలది తిరునక్షత్రములను పాలించనివాడు వైష్ణవుడే కాడు. అట్టివాడు భగవ ద్భాగవతాచార్యాభిమానమునకు దూరుడగును.

84 ప్ర- శ్రీవైష్ణవులు పరమపదించిన పదమూడవనాడు ఇయలు నడచుట కేమి తాత్పర్యము?

ఇది ముక్తుడైన పురుషుడు అర్చిరాది మార్గమున పోయి విరజాస్నానానంతరము పరమాత్మ సాయుజ్యమును పొంది పరమపదములో ననుభవించు గౌరవాతిశయముల యొక్క అను కరణము. అది శాస్త్రీక సమధిగమ్యము. ఫలాతిశయమును బట్టి సాధన కృషియందు గౌర వము కలుగును. మోక్షమునకు మించిన ఫలమొండు లేదు. కావున ఆఫలాను భవము న్నరుక పరచుట, తత్సాధనానుష్ఠానము నందు అందరకును ఆదరము కలుగజేయుటకు ముఖ్యావసరము పరమప్రపన్నులైన వారికీయా లీలా విభూతియందును కూడ నిత్యవిభూతి యొక్క అనుభవానుకరణమే ప్రాప్యము. గాన అందుకీయా యియలు నడచుట ఏర్పడినది.

ఇయలునకు ఒక పెద్దల నేర్పరచి వారికి తిరుప్పరివట్టమును, చందన పుష్పమాలాదు లను సమర్పించి గౌరవముగా వేంచేపు చేయుదురు ఆ పెద్దలు ముక్త పురుష స్థానీయులు. వారహంకారపడి చెడకుండగా వారిచేతిలో అభయ హస్తమో, తిరువాయిమొళి శ్రీకోశమో ఏదోయొక పవిత్ర పదార్థముంచబడును. రసభరితమగు ఇక్షుదండముల ధరించి వెంబడించు సాలంకారులగు స్వాముల బృందము ఆ ముక్తపురుషునకు స్వాగతమిచ్చి యనుగమించు అమానవ పురుషులగు నిత్య ముక్త బృంద స్థానీయము. చెరుకుగడల నాకులతోనే వహించుట ఆముక్తపురుషుడు పోవునట్టి యర్చిరాది మార్గమున నెలకొల్పబడిన అలంకృ తములగు చలవ పందిళ్ళకు అనుకరణము. ఇంటింటను అలంకరించి పీఠములనుంచి కుంభ తీర్థములను హారతులను ఆదరముతో సమర్పించు ప్రపన్నగృహస్థులు, పరమపదమున సకు టుంబముగ నిత్యవాసము గావించుచున్న నిత్యసూరి ప్రముఖస్థానీయులు. వీరిచ్చట వేంచేయు కోవెల పరమపద నాథుడుండు దివ్యవిమాన స్థానీయము. ఇచ్చట ఆలయమున యీ పెద్ద లకు గావించు గౌరవాదరములు పరమపదమున ఆముక్తపురుషునకు పరమపదనాథుడు చేయించు సత్కారముల వంటివి. ఈవిషయము లన్నియు అర్చిరాది ప్రకరణమున సవిస్తర ముగా వర్ణింప బడినవి. అవియన్నియు సరిగా యీ ఇయలు సంచారమున యనుకరింప బడుట కాననగును.

భక్తినివేదన

వేదాంతపత్రిక.



ప్రతి మాసమునందును శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ పండిత పరిషత్సమావేశము వివిధ ప్రాంతములయందును జరుగుచుండును. అందు పండితులచేతను విదుషీమణులచేతను సంస్కృతఆంధ్రభాషలలో వేదాంతసాంప్రదాయ విషయములు ఉపన్యసించబడు చుండును.

మరియు వివిధ సమస్యలను గురించి పండితులచే చర్చించబడి నిర్ణయములు చేయబడుచుండును.
ఈఉపన్యాస సంగ్రహములున్ను, ఇందలి చర్చల యొక్కనిర్ణయములున్ను జిజ్ఞాసువుల ప్రశ్నలు తదుత్తరములున్ను, సంఘ ప్రచారకార్యక్రమమున్ను యిందు ప్రచురించబడుచుండును.

చందాలు

సాధారణచందా సం॥రం ॥ 1కి రూ 5—0—0
సహాయ చందా ,, ,, 10—0—0

విరాళములు

పోషకులు. ,, ,, 25—0—0
రాజపోషకులు. ,, ,, 58—0—0
మహారాజ పోషకులు. ,, ,, 116—0—0

కార్యదర్శి. తె. కం. గోపాలాచార్య. అర్తమూరు.
(వయా) ద్వారపూడి తూర్పు గోదావరి జిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు.
ముద్రిత శ్రీమాన్ ప్రెస్ అర్తమూరు. (వయా) ద్వారపూడి తూర్పు గోదావరిజిల్లా.



భక్తి

నివేదన

కట్నములు

తూర్పు గోదావరి జిల్లా అత్తిమూరు కాపురస్తులగు శ్రీమాన్ [illegible] శ్రీమన్నారాయణాచార్యులుగారు ది 1-12-49 తేదీని తమ రెండవ కుమారుడగు చి॥ వెంకటాచార్యులకు చి॥ సౌ॥ అలివేలు మంగతాయారు నిచ్చి జరిగించిన వివాహ మహోత్సవ సందర్భమున శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు రూ 116-0-0 లు కట్నమును సమర్పించి శ్రీయఃపతి కటాక్షమునకు పాత్రులైరి.

మదరాసు వాస్తవ్యులగు శ్రీమాన్ పసుమర్తి నరసింహులు శ్రేష్ఠిగారు తమకుమార్తె వివాహ కాలమున శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు 5-0-0 రూపాయలు కట్నమును సమర్పించి శ్రీయఃపతి కటాక్షపాత్రులైరి.

పశ్చిమ గోదావరి జిల్లా మాధవరం గ్రామకాపురస్తులగు శ్రీమాన్ శ్రీమత్తిరుమలపురిఘళ్ళ వెంకట నరసింహాచార్యుల య్యవార్లంగారు తమ నాలుగవ కుమారుని శుభకార్య సందర్భమున శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమునకు రూ 2-0-0 లు కట్నమును సమర్పించి శ్రీయఃపతికటాక్షపాత్రులైరి.

సంభావనలు.

చీరాలవాస్తవ్యులగు శ్రీమాన్ గుంటూరు శేషయ్యగారి భార్యయగు శ్రీదుర్గాంబగారు ది 20-11-49 తేదీని పరమపదించగా ఆమె యొక్క ఊర్ధ్వదైహిక క్రియాంతమున ఈసంఘమునకు రూ 5-0-0 లు సంభావనను;

చీరాలవాస్తవ్యులగు శ్రీమాన్ చుండూరి సుబ్రహ్మణ్యంగారి భార్యయగు శ్రీనాగరత్నముగారు ది 6-11-49 తేదీన పరమపదించగా ఆమెయొక్క ఊర్ధ్వదైహిక క్రియాంతమున ఈ సంఘమునకు రూ 2-0-0 సంభావనను సమర్పించిరి. ఈపవిత్రాత్ములకు శ్రీయఃపతి తనసాలోక్య సారూప్య సామీప్య సాయుజ్యముల నొసంగుగాక.

సవరణ.

విజయవాడలో గత ఆశ్వయుజ మాసములో జరిగిన శ్రీరామానుజ క్రతువునందు దేవరపల్లి గ్రామస్థులగు శ్రీమదిట్యాల శ్రీమాన్ ముక్తేవి అనంత పద్మనాభాచార్యులుగారు ఋత్విగ్వరులుగ యుండి ఈక్రతువుయొక్క జయప్రద నిర్వాహణకు మిక్కిలి తోడ్పడిరి.

శ్రీరామానుజ క్రతునిర్వహణ కార్యదర్శి పొరపాటుచే ఈపత్రికలో యిదివరలో ప్రచురించిన ఋత్విక్కులు జాబితాలో వీరి తిరునామము చేర్చబడలేదు. ఆ జాబితాలో వీరి తిరునామమును కూడ చేర్చి చదువుకొనవలసినది. కార్యదర్శి.

— సవినయమనవి —

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

కార్యాలయము:— ఆర్తమూరు (వయా) ద్వారపూడి.

తూర్పు గోదావరి జిల్లా.

— శ్రీమంతులకు ఈ సంఘము గోరు సహాయము —

1. తాము ఈ సంఘములో సభ్యులుగ జేరుట, మరియు తమ గ్రామస్థులను పరిచయస్థులను అందరిని సభ్యులుగ జేర్పుటయు

2. గ్రామసంఘముల నేర్పరచి కార్యనిర్వాహకవర్గమును ఏర్పాటుచేసి పనిచేయుట;

3. శ్రీవైష్ణవకుటుంబముల వివరములు తెలుపుచు తత్సంబంధమైన పత్రికలను పూర్తిచేయుట తమకు తెలిసియున్న పండితుల యొక్కయు, వైష్ణవదేవాలయముల యొక్కయు వివరముల తెలుపుట.

4. ఈ సంఘ పండిత పరిషత్సమావేశముల జరుపుటకున్ను, తన్నివేదనల నచ్చువేసి ప్రచురించుచుండుటకున్ను స్వ-కరహస్తములద్వారా ఆర్థిక సహాయమును జేయుట.

(సంవత్సరమునకు పన్నెండు పర్యాయములు ప్రతిమాసము నందును ఈ సంఘపండిత పరిషత్సమావేశములు వివిధ ప్రాంతములయందు జరుగుచుండును. అందు పండితులచేతను [illegible]లచేతను సంస్కృత ఆంధ్ర భాషలలో వేదాంత-సాంప్రదాయ విషయము లుపన్యసించబడుచుండును. మరియు సంఘమునకు సంబంధించినట్టియు సభ్యులు కోరినట్టియు వివిధసమస్యలగురించి పండితులచే చర్చించబడి నిర్ణయములు చేయబడుచుండును. ఈ ఉపన్యాస సంగ్రహమున్ను ఇందలి చర్చల యొక్క నిర్ణయములున్ను, గతసమావేశముల రాయితు ఈ సమావేశమునకు జరిగిన సంఘ ప్రచారకార్యక్రమములున్ను $\frac{1}{4}$ క్రౌనుసైజులో సుమారు 80 పుటలుండునట్టి పత్రికలు సంవత్సరమునకు పన్నెండుపర్యాయములు ప్రచురించబడుచుండును. ఈసమావేశములు జరుపుటకొరకును, వాటి నివేదికలు పత్రికలు ప్రచురించుట కొరకున్న ఈక్రిందివిధముగ ద్రవ్యసహాయమును,

సభ్యులుగ	సం॥రం 1 కి	1-4-0	తక్కువ గాకుండగను	వీరికి సంఘప్రచారవిభాగపత్రికలు మాత్రమే పంపబడుచుండగలవు.
సహాయకులుగ	,,	3-4-0	,,	వీరికిసంఘప్రచారవిభాగముయొక్కయు ప్రశ్నోత్తరముల యొక్కయు పత్రికలు పంపబడుచుండగలవు.
విద్యాపోషకులుగ	,,	5-0-0	,,	వీరికిపత్రికపూర్తిగ పంపబడుచుండగలవు.
పోషకులుగ	,,	10-0-0	,,	,,
[illegible]పోషకులుగ	,,	25-0-0	,,	,,
రాజపోషకులుగ	,,	50-0-0	,,	,,
మహారాజ పోషకులుగ	,,	100-0-0	,,	,,

(వీరలందరికీ ప్రతి మాసమునకు ఆయాపత్రికలు సక్రమముగ అందజేయబడుచుండును.)

ఈ సంఘ సభ్యులందరు కూడ పండిత పరిషత్తులో చర్చించబడవలసిన [illegible] విషయములను చక్కగా వ్రాసి సకాలముతో సంఘకార్యదర్శిపేర పంపవచ్చును.

5. ఈ సంఘాభివృద్ధికై తాము తమ యమూల్యసలహాల సూచించుచు తమ కుచితముతోచిన రీతిని ప్రోత్సహించుట.

6. ఈ సంఘముయొక్క పనికై తమ సన్నిధికి వచ్చిన ఈ సంఘ ప్రతినిధులకు తమ సన్నిధియందున్నంతకాలము యథోచిత సౌఖ్యములు సమకూర్చుట.

ప్రచార విభాగము

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము.

మార్గశిర మాస పండిత పరిషత్ సభ

రాజమహేంద్రవరము.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ మార్గశిరమాస పండిత పరిషత్సభ రాజమహేంద్రవరమున శ్రీవేణుగోపాలస్వామివారి కోవిలలో స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర మార్గశిర బహుళ ౫ మీ॥ శనివారం (10-12-49 తేదీ) మొదలు మూడు రోజులు మహా వైభవముతో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్యేత్యాది యదుగిరి సంపత్కుమార యతిరాజ జీయర్ స్వామివారి యాధ్యక్షతను జరిగినది. ప్రతినిత్యము మధ్యాహ్నములయందు స్త్రీలకై ప్రత్యేకము సభలుకూడ చాలవైభవముగా జరిగినవి. వందలకొలది పురప్రముఖులు చుట్టుప్రక్కల గ్రామస్థులు యిందు పాల్గొనిరి. శ్రీమతి రామిసెడి రాయలమ్మగారు తదీయారాధనను చాల శ్రద్ధాభక్తులతో వైభవముగాను చేసిరి. దేవాలయ అర్చకులున్ను ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారున్ను ఈ సభల నిర్వహణలో మిక్కిలి ప్రశంసాపాత్రముగా పనిజేసిరి.

మొదటి దినము 10-12-49

ఉదయమున:— శ్రీభజ యతిరాజస్తోత్రముతో భజన శాంతిపాఠము అయిన తరువాత శ్రీ. ఉ. వే. శ్రీమాన్ గుదిమెళ్ళ వెంకట నరిశింహాచార్యులుగారు వేదపఠనము గావించిరి. పిమ్మట శ్రీ. ఉ. వే. శ్రీమాన్ సడాధూరి గోపాలకృష్ణమాచార్యులుగారు 'విభీషణ శరణాగతి' గూర్చి ఉపన్యసించిరి.

ప్రత్యేక స్త్రీల సభలలో

మధ్యాహ్నము:— శ్రీమతి ఆసూరి రామానుజమ్మగారు శ్రీముదలాళ్వారుల చరిత్రమును; శ్రీమతి మాడుంబై రామానుజమ్మగారు విశ్వరూప సందర్శనము ను గురించియు ఉపన్యసించిరి.

సాయంకాలం:— శ్రీమాన్ శృంగారం కృష్ణమాచార్యులు గారు 'భక్తి' ని గురించియు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శొంఠలూరి వెంకటాచార్యులుగారు 'మోక్షసులభోపాయము' ను గురించియు ఉపన్యసించిరి.

రెండవ రోజు 11-12-49

ఉదయము :— శ్రీమాన్ కలవగుంట శేషాచార్యులుగారు 'శ్రీయతిరాజ తారావళి' అను పద్యములను, శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఈయుణ్ణి రాఘవాచార్యులుగారు 'నాచ్చియార్ తిరుమొళి' ని గురించియు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ గుదిమెళ్ళ వెంకట నరశింహాచార్యులుగారు 'నాచికేతునిఉపకారము' అను విషయమును ఉపన్యసించిరి.

స్త్రీలకై ప్రత్యేక సభలో

మధ్యాహ్నము:— శ్రీమతి ముడుంబై రామానుజమ్మగారు 'దివ్యప్రబంధావతరణమును' గురించియు శ్రీమతి సోదరి గానాబాయి సాదవమ్మగారు 'భక్తితత్త్వమును' గురించియు శ్రీమతి వ. చ. వే. తాయారమ్మగారు 'మంత్రార్థమును' గురించియు ఉపన్యసించిరి. మరియు చి. సౌ. మరింగంటి రాధామణి, చి. సౌ. ముడుంబై వేదం దేవమ్మ అను బాలిక లిద్దరు శ్రీరామానుజుల ఎనుబదిరెండు వార్తలను అతి శ్రావ్యముగ గానము చేసిరి. (ఈగాన కీర్తనను కీ. శే. శ్రీమాన్ ము. రామానుజాచార్యులుగారు రచించిరి.

సాయంకాలము:— శ్రీ అధ్యక్షులవారు 'ఉపాయవైభవము' అను విషయమును, శ్రీ. ఉ. వే. శ్రీమాన్ పరాశర సుదర్శన భట్టర్ అయ్యవార్లంగారు 'కర్మయోగము' అను విషయమును' శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శ్రీ. త్రి. పు. వెంకటాచార్యులుగారు 'మంత్రిరాజశక్తి' అనువిషయమును ఉపన్యసించిరి.

మూడవ రోజు 12-12-49

ఉదయము:— శ్రీ. ఉ. వే. శ్రీమాన్ అ. చి. శ్రీమన్నారాయణాచార్యులుగారు 'పురుషకార వైభవము' అను విషయమును, శ్రీమాన్ మరింగంటి రంగాచార్యులుగారు 'లక్ష్మీకృపావిశేషము' అనుదానిని, శ్రీమాన్ తె. కం. రామానుజాచార్యులుగారు 'మతప్రచార విధానము' అను విషయమును, శ్రీమాన్ ముడుంబై వరద నరసింహాచార్యులుగారు "పోతన్న భక్తి' అను విషయమును ఉపన్యసించిరి.

స్త్రీలకై ప్రత్యేకసభలో

మధ్యాహ్నము:— శ్రీమతి వ. చ. వే. తాయారమ్మగారు 'స్త్రీలకర్తవ్యము'ను శ్రీమతి ము. రంగనాయకమ్మగారు, 'ధృతరాష్ట్రుడు' అను విషయమును శ్రీమతి అ. వెం. ల. నరసమ్మగారు "మోక్షప్రాప్తి" అను విషయమును, శ్రీమతి నెదునూరి గిరిజాదేవిగారు 'హైందవాభ్యున్నతి'ని గురించియు ఉపన్యసించిరి.

సాయంకాలము:— శ్రీ. ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు 'శ్రీపాదసేవ' అను విషయమును ఉపన్యసించిరి. శ్రీమాన్ కం. శేషాచార్యులగారు సమాప్తి వచనముల చదివిరి. అధ్యక్షుల అంత్యభాషణముతో సభ వైభవముగ సమాప్తి చేయబడెను.

రాబోవు పుష్యమాస సభను

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పౌరులు ఆహ్వానించియున్నారు. ఆహ్వానము అంగీకరించబడినది. బహుశః ది 17-1-1950 నుండి అచ్చట సభలు జరుగును.

కార్యక్రమము పూర్తిగ నిర్ణయించబడి వచ్చే సంచికలో ప్రచురించబడగలదు.



శ్రీమతే రామానుజాయ నమః

అష్టశ్లోకి

(ఆంధ్రానువాదము)

కవిముఖ, కవిత్రయమిత్ర, విమర్శక శిరోమణి, విద్యారత్న

శ్రీ గో. రమాకాంతాచార్యులు గారు బి. ఏ.

క॥ శ్రీరంగేశ పురోహితుఁ గూరేశ వరసుతు, హారితగోత్ర పవిత్రున్
ధీరుని భట్టపరాశరు సారాష్టశ్లోకి కర్తన్ స్వాత్మ భజింతున్.

సీ॥ ప్రణవంబు వేదసారంబు; త్రయక్షరాత్మకమయి తెలుపునర్థంబు నిట్లు:
మొదట నకారంబు, పిదప నుకారంబు, తుదిని మకారంబు దోఁచుచుండు;
భువనముల్ పుట్టించి, పోషించి మడియించు విష్ణుం డకారమున్ స్వరింపఁబడునుఁ;
దనుపమోపార్థమై తగు శేషవస్తువు జీవాత్మకు మకారచిహ్నమెట్లు;

గీ॥ జీవపరమాత్మలకు మధ్యఁ జెలఁగునట్టి బంధమును ననన్యార్హ సంబంధమును
నియతిఁ జేయు నుకారంబనియెను మున్ను శ్రీపరాశర భట్టార్య శేఖరుండు॥

సీ॥ అష్టాక్షరికి మధ్యనమరి, వెనుకటి ప్రణవంబు చూచెడి నమః పదము తాను
జీవస్వరూపంబు శిక్షించు; స్వస్థానమును నావృత్తి చేతను లభించు
నను, నుపాయము శిక్షణము చేయుటఁ; దనముందు పదము చూచిన నమః పదము పాయు
మనసు నేలు; స్వాతంత్ర్యము స్వరక్ష, యుచిత కైంకర్య మభ్యుతునకే, త

గీ॥ దన్యునకుఁ జెల్ల దెన్నఁడు' నను మునిట్లు విశదముగఁ జెప్పఁబడెఁగాన బ్రతిపదము
నైనను నక్కొనిన మాఁదనముచు బల్కె శ్రీపరాశర భట్టార్య శేఖరుండు॥

సీ॥ పొత్తు నకారవాచ్యునకె నే; నటుపైని, నాకు నేనొత్తు నన్నుటకిఁగాదు;
ధర, నిత్యవస్తు సంతతికి నాధారమై యునికి యాధారమై యలరు గాదు

నని, యేనిఁగూర్చి నారాయణపదము రూపించెడి, నట్టి సర్వేశ్వరునకు
సకలకాలములందు, సకలమైన యవస్థలందును నేని, నిత్యంబు, నాను

గీ. సహజకైంకర్య విధులేవి లాగుచుండు, నవ్విధులు సర్వమును గూడ నర్పణంబు
గావలెనటంచు వచియించెఁ గరుణతోడ శ్రీపరాశర భట్టార్య శేఖరుండు॥

సీ॥ దేహమే యాత్మయంచూహ వాటిన, ద్వితీయ పదార్థమును జక్కనరయవలయు
స్వాతంత్ర్య భ్రమయుద్భవంబయినఁ బ్రథమపదార్థంబు చక్కఁగా నరయవలయుఁ;
అన్యశేషత్వంబె యాత్మఁ దోఁచిన ద్వితీయపదార్థమును జక్కనరయవలయు
నిజరక్షణాసక్తి యె జనించెనేని, నమః పదార్థము తలంపంగవలయు

గీ॥ బంధులోలత, విషయచాపల్యమున్న నరయవలెఁ బ్రపన్నుండు నారాయణపద
మునకుఁ దచ్చతుర్థికి నర్థమనని పలికె శ్రీపరాశర భట్టార్య శేఖరుండు॥

సీ॥ పురుషకారత్వంబు, నిత్యయోగంబు, సముచిత సద్గుణజాత, మమల
తను దీప్తి ఖ్యాపనంబును, నుపాయంబును, బ్రపదనమనెడి కర్తృవ్యభాగ
మువల దాంపత్య ప్రాశస్త్యంబు, స్వామిత్వమును, బ్రార్థన, యుపేయమునకు నున్న
ప్రబల శత్రుల నిబర్హణః మత్పద ద్విఖండాగ మొక్క ద్వయఖ్యాతమంత్ర

గీ॥ మారెు: నీపదియర్థంబులాత్మలోన, మననముం జేయువాని రక్షణముసేయు
ననియిటు ప్రసిద్ధిగలదంచు ననియెమున్ను శ్రీపరాశర భట్టార్య శేఖరుండు॥

సీ॥ జగదీశ్వరి, యఖిలేశ్వరునకు బ్రియభార్య, నిత్యానపాయయై నెగడుసిరిని
సంశ్రయించియు, సమాశ్రయణోచితాఖిల గుణుఁడగు హరిపాదవనజములకు
శరణంచితిని నిష్టసాధనముగ, శ్రీయుతునకును నాత్మేశ్వరున కొకింత
యేనియు మమకారమెఱుఁగని, దాసచేతను డెందు, నశేషమైన

గీ॥ వివిధకైంకర్య కృత్యముల్ వృద్ధినెట్టి యుత్తరాయముల్ లేక [illegible]
మనమునను వేఁడుచుండుమనుచుఁ బలికె శ్రీపరాశరభట్టార్య శేఖరుండు॥

సీ॥ నను బొందుటను సాధనముగ నేఁజెప్పిన సకలధర్మంబుల జాఱవిడిచి
నను నొక్కనిని గూర్చి మనమున నాస్తుడవై నన్నుఁ బొందనుపాయమీవె
యనుచు నధ్యవసింపుము, లట్టి లధ్యవసించిన నినుఁ గటాక్షించి, యఖిల
మైన జ్ఞానాది కల్యాణ గుణాళితోఁ గూడిన నేను నన్ గూడుటకును

గీ॥ నీకుఁ బ్రతిబంధకంబులై నెగడినట్టి పాపములనన్నిఁటినిగూడ బరిహరింతు
శోకమును బొందకుండు మన్ సూక్తి వినిచె, శ్రీపరాశర భట్టార్య శేఖరుండు

భక్తినివేదన

సీ॥ ఓహరీ! యీదాసుఁడుర్వి నెల్లపుడు, నీ స్వాధీనుఁడని నిశ్చయముగ నెఱిఁగి,
కర్మాద్యుపాయముల్ కడగి చేయఁ, త్యజింపనైనఁ, బ్రపత్తి చేయఁగను లేక
దుఃఖాకులుండయ్యెఁ దుదిఁ బార్థసారథీ! భవదీయ చరమోక్తి స్వాంతమందు
స్మరియించుకొనుచుఁ దద్జ్ఞానంబుచే, నుపాయమునీవె యని నిశ్చయముగనమ్మి

గీ॥ అలరునీదాసునకును సర్వాపరాధ సంతయమును దేవరవారె తొలుపఁగలర
టంచు దృఢముగ నమ్మితి, ననివచించె శ్రీపరాశర భట్టార్య శేఖరుండు॥

కం॥ సారాష్టశ్లోకిఁ దెనుఁగు । గా రచియించెను "విమర్శకశిరోమణి" "వి ।
ద్యారత్న" "కవిత్రియ సఖు" । డౌర! రమాకాంతదాసుఁ డాచార్యకృపన్॥

(ముముక్షువునకు తెలిసికొనవలసిన రహస్యములు మూడు. తిరుమంత్రము, ద్వయమంత్రము, చరమ శ్లోకమున్ను, అర్థానుసంధానము లేని మంత్రపఠనము వ్యర్థముకనా. స్త్రీలకు, పామరులకు సులభముగా తెలుగున ఈరహస్యత్రయములు అర్థము ప్రతినిత్యము అనుసంధించుకొనుటకు అనువుగ ఈపద్యములు రచింపబడినవి.)



రామానుజులసనాతనధర్మనిష్ఠ.

(సనాతన ధర్మసముచ్చయము నుండి అనువాదము)

'సంఘే శక్తిః కలౌయుగే' యనునది యథార్థమే. కాని యీసంఘటనవలన లాభమేమి? యన్నది నిపుణముగ నాలోచించవలసిన విషయము. పైసూక్తిలో నాప్రయోజనము గ్రహించుటలేదా? యందురేని నిజమే! యీసంఘటన వలన సముదాయశక్తి వృద్ధిపొందునన్నమాట ఆదరింపవలసినదే. కాని యట్లువృద్ధిపొందిన ఆశక్తి ధర్మపరిరక్షణకా? లేక లౌకికవ్యవహారములలో మనకొక యుత్కర్షను సంపాదించుటకా? ధర్మ పరిరక్షణమునకు ఆయాజాతుల కేర్పరచబడిన సనాతన ధర్మావలంబులు ఏ కొలదిమందియైనను యున్నచో చాలునుగాని అందు నిత్యము సంఖ్యాధిక్యము అవసరము లేదు. శాస్త్రములను సమాజములను మార్చుటవలన సనాతన ధర్మరక్షణ మెన్నడునుకాదు గాని నూతన సాంప్రదాయ ప్రవర్తనము మాత్రము తప్పక సిద్ధించును. అది యైనను ఎవరిచేతనుగాని ఎన్నడుంగా: శాస్త్రవిరుద్ధముగ [illegible] గావింపబడలేదు. భగవద్రామానుజులు మొదలగు వారైనను శాస్త్రమును ప్రమాణముగా పరిగ్రహించియే శాస్త్రీయమగు

భక్తిమార్గమున కొందరకు అధికారమును ప్రసా
దించిరి గాని యిష్టము వచ్చినట్లు శాస్త్రమును
మార్చలేదు. భగవద్రామానుజుల కల్పితమగు
నీసిద్ధాంతము శంకర భగవత్పాదుల కనమ్మ
తమెంత మాత్రమును కాదు. ఆశాస్త్రమునకు
విరోధము లేకుండగనే శంకర భగవత్పాదు
లను అద్వైతమును స్థాపించిరని సాంప్రదాయిక
రాద్ధాంతము. భగవద్రామానుజులైనను శూద్రా
దులకు జాతిబ్రాహ్మణ్యము నొసంగలేదు. వారు
శాస్త్రము నుల్లంఘించి యేపనియును చేయలేదు
కర్మకాండయైనను ఆయావ్యక్తులకు ఆయావర్ణా
శ్రమధర్మ నియమముల నుపన్యసించి సర్వేశ్వరు
నకు అనన్యభక్తులగు వారికి మాత్రము యీ
కర్మకాండమున జెప్పబడిన ధర్మములకు అపవా
దజెప్పబడెను. (అనగా వారికి ఏవిధమైన ధర్మని
యమములును వర్తించ వని చెప్పబడెను) ఐనను
కర్మ శాస్త్రాభి మానులగు బ్రాహ్మణులును
వారికొందరును అహంకారమునకు లోనై ఆభాగ
వత ధర్మములు నాదరించక యున్నారు వేమ్మో?
కృష్ణావ తారమందును ఋషులుకూడ అతనికి
భోజన మీయ నిరాకరించిరి, వారి ధర్మ పత్నులు
చాలా మాత్రము అతనియందలి భక్త్యతిశయము
నన్నాదులను గైకొని యతివేగముగ నాతనికడ
కేగి సమర్పించిరని శ్రీమద్భాగవతమున గాంచు
చున్నాము, ఇట్లు మహర్షులుకూడ కర్మఠులై
భగవ ద్భక్తులను భాగవత ధర్మములను ఆదరిం
చక పోవుటయేగాక మిక్కిలి బాధని
దించిరి. ఇదియెల్లప్పుడును స్వాభావికమే. భక్తి
మార్గము మిక్కిలి క్షీణించినప్పుడు భగవంతుడు
సంభవామి యుగేయుగే, యనుతన ప్రతిజ్ఞాను
సారముగ రాజుగనో ఆచార్యులుగనో యవతరిం
చి తనసంప్రదాయమగు భక్తి మార్గమును
ప్రకటింపజేయు చుండును. శ్రీకృష్ణ పరమాత్మ
భీష్మాది ప్రముఖుల నందరను ఉపేక్షించి భోజన
మునకై విదుర గృహమునకేగెనని శ్రీమహాభార
తమునకలదు శ్రీమద్రామానుజాదులును భగవం
తుని యవతారపురుషులే వారునుసాంప్రదాయిక
మగు ధర్మమునే యుపదేశించిరి. ఒకసంప్రదాయ
మునకు చెందిన వైష్ణవులు పరమైకాంతి పదా
రూఢులగు చండాలాదులను కూడ విష్ణాలయము
లలో ప్రతిష్ఠించి పూజించుచున్నమాట నిజమే
బ్రహ్మజ్ఞాని యగుట గాని పరమభాగవతుడగుట
గాని పరమైకాంతియగుట గాని ఒక బ్రాహ్మ
ణుని సాత్త్వేయుని యెవ్వరును భావించుట లేదు
జన్మాంతరమున బ్రహ్మజ్ఞానము లేక నూతనముగ
నీజన్మయందే యుపసంపాదించవలసినచో వాడు బ్రా
హ్మణుడయి తీరవలెను సిద్ధాంతమును మాత్రము
సనాతనధర్మావలంబులై నట్టియు సంప్రదాయాం
తర ప్రవర్తకులైనట్టియు సమస్త ఆచార్యులకును
సమ్మతము విచారనిష్ఠు ఆవిష్ణాలయము లలో
పూజింపబడువారు పుట్టుకతోనే పరమై కాంతు
లై పుట్టిరి బ్రహ్మజ్ఞానులకు గాని పరమైకాంతుల
కుగాని జాతిచేతను మాత్రమే కర్మకాండ యంద
ధికారమున్నదని యెవ్వరుననరు మహత్తైన విప్రు
డు చండాలుడైనను పరమ భాగవతోత్తముడైన
నో పరమ పూజనీయులని యాదరించకపోయిన
గాని మనకుత టస్థించిన గొప్పదిక్కు ఏమునిన.
ఎవరు బ్రహ్మజ్ఞానులో ఎవరు కారో నిర్ణయించుట

మాత్రము మన తరమగుట లేదు. ఈపద్ధతి కేవలము వైష్ణవ సాంప్రదాయమునందే కాదు శైవ సాంప్రదాయమందును కణ్ణప్ప మొదలగు అనేకమంది భక్తులు శివాలయములలో నిప్పటికిని పూజింప బడుచుండుటను మనము గాంచుచున్నాము. అద్వైత సంప్రదాయమందును నిది యసమ్మతము కాదు. శ్రీ శంకర భగవత్పాదులు లోకసమయమున కాశీయందు జాతిచే చండాలుడైనను ఒకనిని బ్రహ్మజ్ఞానినిగా నెంచి యాలింగనము గావించెనని శంకరవిజయమును చదివిన వారికందరకును తెలిసిన విషయమే. ఐనను ఏసంప్రదాయమునందును అట్టివారికి జాతిబ్రాహ్మణ్యము మాత్రము అంగీకరింపబడ లేదు. వారు ధర్మవైష్ణవులుగా పరిగణింపబడిరి గాని జాతివైష్ణవులుగాపరిగణింపబడ లేదు. జాతివైష్ణవులుమాత్రి మెచ్చుటజూచినను అన్ని విధముల స్మార్త ధర్మములనే యాచరించుచున్నారు. దివ్యసంస్కార సంపన్నులైన యీ జాత్యంతర భాగవతులైనను ఇప్పటి వారివలె కర్మఠులగు శ్రోత్రియుల సమీపించి 'మేము మీకంటె ఉత్తములము. మీరును మేమును ఒక్కటియే. వేదముల నెవ్వడో గట్టి పండితుడు వ్రాసెను. అందును మంత్రములు మాత్రమే ప్రమాణము.' అని యిట్లు వెర్రివెర్రిగా వదరుచు వర్ణాంతర సాంకర్యమును ధర్మాంతర సాంకర్యమును మాత్రమే పరమధర్మముగా నెప్పుడును పరిగణించరైరి. మేము సనాతన ధర్మావలంబులమైనను శాస్త్రములకు కట్టుబడి యుండుటచే తమసర్వస్వమని విశ్వసించియుండు ఆయాసంప్రదాయ పీఠాధిపతులగు పరమాచార్యుల ఉపదేశానుసారముగా నొకమతాంతర ప్రవిష్టునిగాని మరియొకనిగాని శుద్ధినిగావించుట శాస్త్రవిరుద్ధముగా నెంచ నేలేదు. ఏపూర్వాచార్యుడైనను భక్తి మార్గమున ప్రవేశపెట్టబడిన ఏవ్యక్తికైనను తనతో కలసి భుజించు నధికారమొసంగెనా? శ్రీవైష్ణవ సాంప్రదాయము నందైనను ఇప్పటికిని యనేక స్థలములలో దేవాలయములలో ప్రసాదమును స్వీకరించునపుడు తప్ప వేరొకచోట సజాతీయ వైష్ణవునితోనైనను కలసి భుజించుట గాంచము. మతాంతరస్థులు, భక్తి మార్గప్రవర్తకులుగా చేయబడవలసినచో ఆయా సాంప్రదాయ ప్రవర్తకులగు పెద్దలు ఆయధికారమును వారికి శాస్త్రమర్యాదననుసరించి యిత్తురు గాక.

హిందూసంఘటనను ధర్మ పరిపాలనార్థమే యని ఎవరైనను ఉద్దేశించునెడల అపనివారు కేవలము ఇతరాపేక్షశూన్యులై శాస్త్రపక్షపాతులగు ఆయా యాచార్యులనే ఎన్నుకొనుట యుక్తము. అంతకంటె వేరుగతి లేదని మా యభిప్రాయము.

ఆమోదకులు.

మహా॥	మహోపాధ్యాయ	పండితప్రవర	శ్రీయుక్తరాజ యాదవేశ్వర తర్కరత్న భట్టాచార్యాః	కాశీ
,,	,,	,,	ప్రమథనాథ తర్కభూషణ భట్టాచార్యాః	,,
,,	,,	,,	నిత్యానంద పంత పర్వతీయాః	,,
,,	,,	,,	మురళీధర ఝామహోదయాః	,,
,,	,,	,,	వామాచరణ న్యాయాచార్యాః	,,
,,	,,	,,	పద్మనాథ భట్టాచార్యాః	గోహతీ
,,	,,	,,	జయదేవ మిశ్రమహోదయాః	కాశీ
,,	,,	,,	అయోధ్యానాథ శర్మాణః	,,
,,	,,	,,	అన్నదాసచరణ తర్కచూడామణయః	,,
,,	,,	,,	లక్ష్మణశాస్త్రిణః (ద్రావిడాః)	,,
,,	,,	,,	ఫణిభూషణ తర్కవాగీశాః	,,
,,	,,	,,	పంచానన తర్కరత్నమహోదయాః	భాట్‌పాడా
,,	,,	,,	వీరేశ్వర శాస్త్రిణః ద్రావిడాః	కాశీ
,,	,,	,,	పద్మనాభశాస్త్రిణః	,,
,,	,,	,,	రామభవన పండితాః	,,
,,	,,	,,	అంబదాస శాస్త్రిణః	,,
,,	,,	,,	శ్రీశంకర తర్కరత్న భట్టాచార్యాః	,,
,,	,,	,,	హరినారాయణ త్రిపాఠినః	,,
,,	,,	,,	గణపతి శాస్త్రిణః	,,
,,	,,	,,	చంద్రధరశాస్త్రిణః	,,
,,	,,	,,	కవిదేవీ ప్రసాద శర్మాణః	,,
,,	,,	,,	సీతారామ శాస్త్రిణః	కలకత్తా
,,	,,	,,	మాధవశాస్త్రిభాండారిణః	కాశీ
,,	,,	,,	వేదాంతవిశారద అనంతకృష్ణశాస్త్రిణః	కలకత్తా
,,	,,	,,	న్యాయాచార్య - రాజేశ్వరశాస్త్రిణః	కాశీ

(మత, ధర్మ, విషయముల నిర్ణయమునకు అసలావిషయములను తెలియనట్టి ఓటర్ల సమ్మతిపైగాని లేక స్వార్థపరులైనట్టి లేక పక్షపాత సహితులైనట్టి లేక కేవల గ్రంథానువాదముల చదివి విద్యాధికులమని విర్రవీగు యథాశ్రుతార్థ గ్రాహకులైనట్టి వారలపై ఆధారపడుట చాల శోచనీయము. దేశ, మత భ్రష్టతల కధికారణము - అరిష్టదాయకమున్ను అగుచున్నది.

రాజకీయ విషయములు మాత్రము లౌకికులు జూచుకొనుచు, నిస్స్వార్థపరులు, దూరదృష్టి సంపన్నులు, శాస్త్రాచార సంపన్నులు, దేశ కాల పాత్ర పరిజ్ఞాతలు, సమన్వయపరులు, చతురులు, వైదికులు, సంపూర్ణ శాస్త్రవేత్తలును అగు పండితుల సమావేశపరచి వారి సలహాలు సూచనలు, ననుసరించి సత్రవిషయములను ధార్మికవిషయములను నిర్ణయించుచుండుట ప్రభుత్వధర్మము అదియే దేశాభివృద్ధికి, లోకశాంతికి సరియైన మార్గమున్ను ఇట్టి పండితులకు ఈకాలమునకైనను మనభారతదేశములో కొదువలేదు. గాన యిప్పటికైనను ప్రభుత్వము ప్రజలుకూడ ఈవిషయమై శ్రద్ధవహింతురుగాక యని ప్రార్థించుచున్నాము.

(సంపాదకుడు.)

శ్రీవిశిష్టాద్వైత మత ప్రాశస్త్యము.

శ్రీమాన్ శ్రీగుప్తియుక్తై కల్లూస్ చక్రవర్తి సంపత్కుమార జగన్నాథ తిరువేంకటాచార్యులవారు

విజయవాడ.

మతములు ఆస్తికములు నాస్తికములు అని రెండువిధములు అందు ఆస్తికములు వేదబాహ్యములు వైదికములు అని రెండుతెగలు వైదికములు మిశ్రవైదికము వైదికము పరమవైదికము అని మూడురకములు యుక్తిని ప్రధానముగ నెంచి దానికి విరోధింపని వేదవాక్యమును ప్రమాణముగ గొనునది మిశ్రవైదికము యుక్తివిరుద్ధమగు వేదవచనముండదనియు అట్లున్నది కల్పితమనియును ఈమతస్థులు చెప్పుదురు వేదవచనమునకే ప్రామాణ్యము నిచ్చి దానికి విరుద్ధమగు యుక్తిని నరికివేయునది వైదికము ఈమతస్థులు వేదమందున బరస్పర విరుద్ధములట్లు తోచు వాక్యములకు వ్యావహారిక పారమార్థిక భేదమును జెప్పుదురు సర్వశ్రుతులకును పారమార్థికత్వము జెప్పుచు ప్రామాణ్యమును గ్రహించి పరస్పర విరోధమును న్యాయములచే బరిహరించి సిద్ధాంతమును జేయునది పరమవైదికము ఇవియే క్రమముగా ద్వైతము అద్వైతము విశిష్టాద్వైతము అనబడుచున్నవి ఇవిమూడును ప్రత్యేక మతములనుకొనుట భ్రాంతి ఇందు విశిష్టాద్వైతమే ప్రధానమతము తక్కినవి రెండును అంతర్భవించి యుండును వానియందిది యంతర్భవింపదు ఇది సముద్రమువంటిది అవి నదులవంటివి నదులు సముద్రమున జేరును గాని సముద్రము నదులలో చేరదు చేరినప్పుడుప్పిన యను ప్రశ్నయు వచ్చును వేదోక్త ధర్మానుష్ఠానము నందు విశ్వాసము గల్గించుటకు ముందుగా శ్యేన యాగాదులు విధించినట్లు విశిష్టాద్వైతమందు ప్రవృత్తి గల్గించుటకు ముందు ద్వైతాద్వైతములు ప్రవర్తింపజేయబడెను. అందువలన యిందు జీవేశ్వరులిద్దరు న్యా

రని యొప్పించి అటుపై వారి కిద్దరికి నభేద మని యొప్పించి పిదప నాయభేదము విశిష్టమైన దని యొప్పించు చున్నది ఇదికాక వాని జ్ఞానతత్వము ఇట్లుగాక వీని ప్రత్యేక మతములని గ్రహించిన గలుగునట్టి యనుపపత్తులను నిరూపించెదము వినుడు.

ద్వైతమనిన 'ద్వయోర్భావో ద్వితాద్వితైవ ద్వైతం' అని వ్యుత్పత్తి దీనిచే ద్వైతమనిన రెండగుట యని గాదా అర్థము. ఇట్లు రెండగు పదార్థము లేవి యనిన జీవేశ్వరులే జీవేశ్వరు లిద్దరు మాత్రమేగదా అయినపుడీ యిద్దరిని గురించి ద్వైతము నెవరెరుంగరు? సామాన్యముగా యీ యిద్దరును ఒక్కడని గాని ముగ్గురనిగాని యెవ్వడును అనుకొనడు. గనుక వీరిద్దరును యిద్దరని చెప్పుట అనవసరము. ఇందు చమత్కారమేమియు లేదు గనుక దీనిని వినుట కెవరికిని అభిలాష గలుగదు. విన నభిలషించువారు లేనినాడు దీని చెప్పుటకు ఉత్సాహ పడువారుండరు. అందువలన 'వక్తా శ్రోతాచ దుర్లభః' అనునది సిద్ధించినది. ఇద్దరి నిద్దరని చెప్పుట సిద్ధసాధన దోషగ్రస్తముగదా? ఇక అద్వైతమతస్థులు వాస్తవముగ నిద్దరయిన జీవేశ్వరులను ఒక్కడే యని భ్రమింపజేయుచున్నారు. గనుక అట్టి భ్రమను పరిహరింప నీ సిద్ధాంతము వెడలిన దందురా? అట్లనిన దీనికన్న ముందుగనే యద్వైత మతమున్నట్లు దోచి యందువలన అదియే ప్రథానమై దానిని ఖండింప బూనినందున యిది యప్రామాణ్యమును బొందును. ఇందువలన అద్వైతమును ప్రమాణమందు మూలమనిన గల్గునట్టి యనుపపత్తిని వినుడు. ద్వైతం న భవతీత్యద్వైతం అనిగదా వ్యుత్పత్తి. దీనివలన రెండు గాకుండుట యని అర్థము. రెండు గాకుండుట యనగా నొక్కటి యని భావము. అయినప్పుడు విశ్వేశ్వరుడనిన సరిపోవును గదా. రెండు గాకుండుట అను యీ ద్రవిడ ప్రాణాయామ మెందుకు! ద్వైతమును ఖండించుట కనిన అదియే మొదటి సిద్ధాంతమై అందువలన అదియే ప్రమాణమును ఇది యప్రామాణమును అయిపోవును. ఇందు చమత్కార మొకటి గలదు. గాని పై దోషము అనివార్యము. ఇట్లే ద్వైతా ద్వైతములు రెండును బరస్పర సిద్ధి యపేక్షితమయి నందున నిది యన్యోన్యాశ్రయ వ్యాహత మగుచున్నది. మరియు నీ యద్వైతమున ద్వైతము వ్యావహారిక మని చెప్పుదురు గాన పై రీతిని ద్వైతము ప్రామాణికమై తద్ద్వారా యదియే పారమార్థికమై యందువలన వీరు వ్యావహారిక మన్నదే పారమార్థికమై ఆ కారణమున వ్యావహారిక పారమార్థిక శబ్దములు పర్యాయ పదములై యందువలననే వ్యావహారిక పారమార్థిక వ్యత్యాసము గల్గి అపసిద్ధాంత మై పోవును గనుక యిట్టి దోషములను పరిహరించుటకు పైన దెల్పిన రీతిని సోపానక్రమ మాశ్రయించ వలెను. మరియొక సమన్వయముగూడ గలదు. వినుడు. అద్వైతపదమందలి అకారముచే గ్రహింపదగిన 'నఞ్' అనుదానికి నిషేధార్థకత్వమును జెప్పక యీషదర్థకత్వమును గ్రహించిన కొంచెము రెండు గాకుండుట యని యర్థము వచ్చును. కొంచెము రెండు గాదనిన కొంచెము రెండగునని స్ప

రించును. అందువలన జీవేశ్వరుల కొకరీతిగా భేదమును ఇంకొకరీతిగా నభేదమును స్ఫురించి అందువలన భేదాభేద శ్రుతుల కవిరుద్ధమైన సమన్వయము కుదురును. దోషపరిహారమగును. ఇదియే విశేషము. ఇట్టి విశేషముతో గూడినదియే విశిష్టము. అట్టి అద్వైతమే విశిష్టాద్వైతమనియర్థము. అద్వైతపదమందలి అకారమునకు గల యర్థము స్పష్టముగ తెలియుటకే విశిష్ట పదము చేర్చబడినది. కనుకనే 'విశిష్టం చ తదద్వైతం చ విశిష్టాద్వైతం' అని చెప్పుచున్నారు ఇందుకు విరుద్ధముగా జీవేశ్వరులకు స్వరూపైక్యమును జెప్పిన మొదల వ్యావహారికముగు ద్వైతము సిద్ధించు నవకాశము లేదు. దీనినే శ్లో॥ జ్ఞానరూపం పరం బ్రహ్మ తన్నివర్త్యం మృషాత్మకం। అజ్ఞానం చేత్తిరస్కుర్యాత్ కః ప్రభుస్తన్నివర్తనే॥' అని శ్రీ యామునాచార్యుల వారును గ్రహించినారు.

ఈ మూడును కలసి ఒకే మతమనుటకు ప్రబలకారణ మొకటిగలదు. అది యేది యన మూడు మతములయందును విష్ణుపర్వతమునే సిద్ధాంతము జేయుటయే. దీనివలన యీ మూడు మతములును వైష్ణవములే. భేదమిట్లుగలదు. సనక వైష్ణవము, బ్రహ్మవైష్ణవము, శ్రీవైష్ణవము, అని యీ మూడు మతములకును క్రమమాచార్యుడు విష్ణువే ఆయనవలననే యీ మూడు మతములు ప్రవర్తించినవి. అందు ద్వైతమును సనకునకును అద్వైతమును బ్రహ్మకును విశిష్టాద్వైతమును శ్రీదేవికిని ముందు పదేశించెను, అందువలననే క్రమముగ పై పేరులు కల్గినవి, ఇందులకు దాహరణము "లక్ష్మీనాథసమారంభాం" "నారాయణ సమారంభాం" శ్రుతిః శ్రీస్సైన్యనాథాన్. 'నారాయణం పద్మభవం' ఇత్యాదులు సనకుడు భక్తుడు బ్రహ్మ పుత్రుడు శ్రీదేవి ప్రధానమహిషి. ఈ యధికార తారతమ్యమును బట్టి యనుగ్రహ తారతమ్యమును తద్ద్వారా ఉపదిష్టాంశముల తారతమ్యమును గలుగును. వైషమ్య నైర్ఘృణ్యాదు లిందు ప్రసంగింపవు అన్యత్ర వాని పరిహారమెట్లో యిక్కడను అట్లే పుత్రుడగు బ్రహ్మకు భక్తలక్షణము గలదు. భక్తుడగు సనకునకు పుత్రలక్షణము లేదు. కనుక సనకునికన్న బ్రహ్మ అతిశయించును. మరియు భక్తలక్షణ మాగంతుకము. పుత్రలక్షణము స్వరూప ప్రాప్తము. 'పుత్రవ్యతిరిక్తానాం శుశ్రూషాద్యపేక్షా' పుత్రస్య తు పుత్రత్వ మేవోపదేశ హేతుః' అనుటవలన గూడ పుత్రుడగు బ్రహ్మకుగల అతిశయము తెలియుచున్నది. భక్తునకు భక్తభావమున రక్షణావకాశము లేదు. పుత్రున కిది యుండిన విశేషము లేకున్నను తప్పదు. ఇక దేవీవిషయము పరమభోగ్యము గనుక సర్వోత్కృష్ట మనక తప్పదు. ప్రభు మిత్ర కాంతా, సమ్మితములలో గాంతాసమ్మితమునకు ప్రాబల్యము నిచ్చిన ఆలంకారికు లీవిషయమున దోడు గాకుండరుగదా? ఇట్టి శ్రీదేవి వలన ప్రచారమారంభమై ఆమెనుండి యప్పటి సంసారగంధులను నిత్యసూరులకు వచ్చి వారినుండి భగవన్నిర్హేతుక జాయమానకటాక్ష సమాధిగత సమస్త వస్తువాస్తవ్యులగు ఆళ్వారాదుల యందు ప్రవేశించి వారినుండి యీలోకమున పరమకా

రుణీకులను పూర్వాచార్యుల వలన అళ్వారాదుల కు ప్రాప్యమైనది విశిష్టాద్వైతము ద్వైతాద్వైత సిద్ధాంత ప్రవర్తకులగు బ్రహ్మాదులకును పనికాదు అనుటచే. సామాన్యమగు అతిశయము ను త్రివిధగడము గాని పైన చెప్పబడిన సర్వోత్కృష్టతను చెప్పలేదు గదా.

మరియు నీ త్రివిధ వైష్ణవములలో శ్రీ వైష్ణవమనబడునది శ్రీ శబ్ద ప్రయోగముచే ముఖ్యమనక తప్పదుగదా. త్రివిధ రాములలో శ్రీరామునకు ప్రాధాన్యము సర్వ సమ్మతమే గదా? నిరుప పదముగ 'రాము' డనిన శ్రీ రాముడనబడు దశరథరాముని యందే మనస్సు ప్రవేశించును గదా! తక్కిన యిద్దరు రాములును బల, పరశు, జామదగ్న్యాది పదసహాచర్యము నున్నపుడే గదా వారు గోచరింతురు. అట్లే శ్రీవైష్ణవులనబడువారి యందే వైష్ణవులను వ్యవహారమును లోకమందు వ్యాపించి యుండ నిది సర్వోత్కృష్టమనుట కిక సందేహము గలదా! మరియు త్రిమతములకు పరతత్త్వమైన శ్రీమన్నారాయణుని స్వయం ముఖోద్గతమగు పాంచరాత్ర దివ్యాగమమునకు ఏమాత్రమును విరోధింపకుండుటయే గాక దాని కత్యంతానుకూల్యము గనుండుటచే నీ విశిష్టాద్వైతమే భగవదభిమత మయినదని చెప్పక తప్పదు. దీనికి విరుద్ధములగు ద్వైతాద్వైతములకు యుక్తించి ద్గాతేశ మున్నను అవి పూర్వ పతమూపేణ కాలాంతరే దేశాంతరే విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవేశమునకు సాధనములగును గాని ప్రత్యేక తరణోపాయములు గావని నిశ్చయింపబడుచున్నది. శ్లో॥ పురా జన్మాంతరే తాత ద్వాదశాక్షర సజ్జకః। మంత్రోఽభ్యస్తో మహాప్రాజ్ఞ త్వత్ప్రాణానగో భవాన్। శ్రూయతాం కాలదండోఽయం కాలః దీనాం చ సత్త్వమ। పాపానాం చైవ రోగాణాం నివిధస్య భయస్య చ। నమోనారాయణాయేతి ప్రణవేన సమన్వితః॥ హ్యాభిషిక్తాః తే నిత్యం వాదిత్వం భవత్వితి" ఇత్యాది ప్రక్రియచే దీని నిర్వాహణ మూహ్యము.

కేనచిద్విశేషేణ విశిష్ట మద్వైతం విశిష్టాద్వైతం అను నిర్వచనానుసారేణ 'కేనచిత్' అనగా దీనియందలి విశేష మనిర్వచనీయ మని యర్థము. అనగా చమత్కారిత్వము లేని ద్వైతము వంటిది గాక ద్రవిడ ప్రాణాయామము వంటి ద్వైతము వంటిది గాక యుండుట యను విశేషము గల యద్వైతమే విశిష్టాద్వైత మన స్పష్టము.

అందువలననే "కేచి దద్వైత మిచ్ఛంతి చాపరే సమం తత్త్వం న జానంతి ద్వైత ద్వైత వివర్జితం" అని చెప్పబడినది.



దేవతలకును ఋషులకును పంచసంస్కారములుగలవా?

కీ. శే. శా. సీతారామాచార్యులు గారు.

ముఖ్యసంపాదకులు

శ్రీ పాంచరాత్రాగమశాస్త్ర సర్వస్వము

భద్రాచలం.

మహాశయులారా!

పంచసంస్కార సంపన్నులు కానిదేవతలకైనను, ఋషులకైనను పరమపదము దుర్లభము. కావున నే వారుకూడ సదాచార్య సమాశ్రయణము జేసి పంచసంస్కార సంపన్నులై పరమపదము నలంకరించిరి. ఇట్టి తరి మనుష్యుల కా సంస్కారములు లభించినాడు మోక్షమున్న యన్న మాట వేరుగా చెప్పవలెనా? ఇట్లు మనకు పంచ సంస్కారములు కైముత్తికన్యాయా సిద్ధమని సూచించుటకే దేవతలకును ఋషులకును గూడ పంచసంస్కారములున్నట్లు ప్రబల ప్రమాణముల గనపరచుచున్నాను. కావున సావధానముగా గమనింపుడు.

శ్లో॥ భగవాననివిశ్వాత్మా-బ్రహ్మణా భక్తవత్సలః
అంకయత్ శంఖచక్రాభ్యాం తత్పుత్రంచ తదంశజం।
ద్వయంచ మూలమంత్రంచ - ప్రదదౌ భగవాన్ ద్వయో॥

అనగా భక్తవత్సలుడగు భగవంతుడు బ్రహ్మను అతని యంశమువలన బుట్టిన కుమారుడగు నారదుని శంఖచక్రములచే ముద్రితులగావించి అష్టాక్షరీ, ద్వయమంత్రమను రెండింటిని నా రెడ్డి యులకును ఉపదేశించెను. అని బ్రహ్మాండపురాణమునను

(పాద్మోత్తరే)

శ్లో॥ ఏవముక్త్వావిధాతారం-దేవదేవో జనార్ధనః
స్వచక్రేణాంకయిత్వాతు - తస్మై మంత్రం
దదౌ స్వయం

అనగా శ్రియఃపతి బ్రహ్మతో... పైనచెప్పిన విధముగా బలికి తన చక్రముతో నాతని చిహ్నితుని గావించి అతనికి తానే స్వయముగా మంత్రోపదేశమును గావించెను. అనియు

(పాద్మోత్తరే)

శ్లో॥ సర్వలోకేశ్వరో దేవో - బహ్మణః పితా ప్రభుః
మమాపి విధివన్మంత్రం - ప్రదదౌ ముని సత్తమాః
తస్మాద్యూయం ముని శ్రేష్ఠాః-ధారయిత్వా సుదర్శనం
నారాయణపదద్వం ద్వం-గచ్ఛధ్వం శరణంద్విజాః॥

ఇతి తే మునయస్సర్వే - నారదేన మహర్షిణా
దీక్షితాస్తే గతాస్సర్వే - యాతా విష్ణోః పరం
పదం

తస్మాత్త్వమపి రాజర్షే - విష్ణుసాయుజ్యమిచ్ఛసి
దీక్షామార్గవిధానేన - ధారయిత్వా సుదర్శనం
నారాయణపదద్వంద్వం - తదేకం శరణం వ్రజ

ఓ మునీశ్వరులారా! నా తండ్రియగు బ్రహ్మదేవుడు నాకును శాస్త్రోక్తరీతిని మంత్రము నుపదేశించెను. కావున మీరును సుదర్శనముచే ముద్రితులై శ్రీమన్నారాయణుని చరణారవిందములను శరణుజొచ్చుడు. అని మునులు నారదునిచే నుపదేశింపబడిన వారై ద్వయమంత్రము నదే విధముగా నుపదేశింపబడి పరమపదము నలంకరించిరి. గాన ఓ రాజా! నీవును శ్రీమన్నారాయణ సాయుజ్యమును బడయగోరుచున్నావుగాన శాస్త్రోక్తమగు దీక్షావిధి ననుసరించి సుదర్శనమును ధరించి శ్రీమన్నారాయణుడే ఫలము సాధనము అని నమ్మియుండుము, అనియు పద్మపురాణము యొక్క ఉత్తరభాగమునందును

శ్లో॥ వసిష్ఠో యాజ్ఞవల్క్యశ్చ
శుక స్సమ్య గ్బృహస్పతిః
శక్తిర్బోధాయనో వ్యాసో
హారీతో హ్యాశ్వలాయనః
కాత్యాయన శ్శౌనకశ్చ
ఆపస్తంబాదయ స్తథా
సాత్వికా ఋషయశ్చాన్యే
ఋషయో హారితాన్వయాః
భారద్వాజాది మునయో
గార్గ్యశ్శ్రీవత్సకాదయః
అంబరీషో యౌవనాశ్వో
శాండిల్య శ్శతమర్షణః
ఏతే చాన్యే చ సర్వే వై
వేదమార్గప్రవర్తకాః
ఏతదాచారనిష్ఠా వై
సర్వదా శంఖలాంఛన
తస్మాత్త్వమేతదాచారం
నిత్యం కురు చతుర్ముఖ
మత్సాయుజ్యాదిసిద్ధ్యర్థం
సర్వబంధ విముక్తయే
ఏతదాచార నిష్ఠాయే
ప్రపన్నాస్తే మహోదయాః
శ్రీమత్తేనైవ వత్సర్షే
మత్ప్రియా నాత్ర సంశయః
అనంతో వైనతేయశ్చ
తథా వైఖానసాస్తథా
ఏతే ప్రపన్న నిష్ఠాశ్చ
పంచసంస్కార సంయుతాః

అనగా ఓ చతుర్ముఖా! వసిష్ఠుడు, యాజ్ఞవల్క్యుడు, శుకుడు, బృహస్పతి, శక్తి, బోధాయనుడు, వ్యాసుడు, హారీతుడు, అశ్వలాయనుడు, కాత్యాయనుడు, శౌనకుడు, ఆపస్తంభుడు, ఇంకను ఇట్టి సత్వగుణ సంపన్నులగు హారీతవంశీయులును భారద్వాజాదులును గార్గ్యుడు శ్రీవత్సకుడు, అంబరీషుడు, యౌవనాశ్వుడు, శాండిల్యుడు, శతమర్షణుడు మొదలగు వేదమార్గ ప్రవర్తకులైన సదాచార సంపన్నులందరును శాస్త్రోక్తరీతిని చక్రాంకణపరులై మంత్ర మంత్రార్థముల బడసి శ్రీమన్నారాయణునే ఉపాయోపే

యునిగా అధ్యవసించి శ్రీవిష్ణుసాయుజ్యమును బడసిరిగాన నీవును సకలప్రకృతి బంధములను వీడి నాసాయుజ్యమును బడయుటకు ఈ యాచారమునే యవలంబింపుము. ఈ యాచార సంపన్నులగు ఉత్తమప్రపన్నులు శ్రీ విష్వక్సేనాదుల వలె నాకు మిక్కిలి ప్రియులనుటలో సంశయము లేదు. ఇట్లేగదా అనంతుడు, గరుడుడు వైఖానసుడు ప్రపన్నులై పంచసంస్కార సంపన్నులై నాకు ప్రియతములైరి!

(అని పరాశరసంహిత యందును)

శ్లో॥ ప్రపన్నో య ద్విజాశ్రేష్ఠః
పతిదుక్త విధానతః
నిషేక బ్రహ్మమేధాంతం
పంచసంస్కార పూర్వకం
ప్రపన్నవృత్తి మాచారం
స్వయంవ్యక్త స్థలాదిషు
అగ్రహారే పట్టణే వా
గృహగ్రామార్చనాదిషు
ఆచరే ద్యోథవా విప్ర
స్స గురుర్వైష్ణవ శ్శుచిః
ప్రపన్నః పరమైకాంతీ
స ద్విజో బ్రాహ్మణోత్తమః
సత్యా సత్యం పునస్సత్యం
ఇద మేవ చతుర్ముఖ
ఆపస్తంబా యాజ్ఞవల్క్యా
స్తథా వాజసనేయకాః
బోధాయనాద్యా స్సర్వేపి
తథా వైఖానసా ద్విజాః
సామగాః పాంచరాత్రజ్ఞాః
తత్రైవ చాశ్వలాయనాః
పతదాచార విధినా
ద్విజా హ్యాచరన్తే సదా॥

ఓ చతుర్ముఖా! ఉత్తముడగు ప్రపన్నుడు, ఈ సంహితయందు చెప్పబడిన ప్రకారము ప్రపన్నుని ఆచారముగా నిర్ణయింపబడిన పంచసంస్కారములచే గురువుచేత సంస్కరింపబడి, స్వయం వ్యక్తస్థలాదులయందుగాని, అగ్రహారములయందుగాని పట్టణమందుగాని, గృహార్చనలయందుగాని, గ్రామార్చనమందుగాని, పంచసంస్కార పూర్వకముగా నిషేకము మొదలు బ్రహ్మమేధాంత సంస్కారముల నాచరించిన యెడల వాడు పవిత్రుడగు విష్ణుభక్తుడై పరమైకాంతి యనబడు ప్రపన్నుడై ఉత్తమ బ్రాహ్మణుడై ఆచార్యస్థానము నలంకరించుటలో సందేహము లేదు. ఇది ముమ్మాటికిని యదార్థము. ఆపస్తంబులు, యాజ్ఞవల్క్యులు, వాజసనేయులు, బోధాయనులు, వైఖానసులు ఆశ్వలాయనులు, సామవేదీయులు, పాంచరాత్రులు మొదలగు యావన్మందియు ఇదేవిధముగా సర్వదా నాచరించుచున్నారు. (అని పరాశర సంహితయందును)

శ్లో॥ వాసుదేవ స్స్వయం పూర్వే
శ్రీభూనీళాదిభి స్తథా
శంఖచక్రాంకనం దత్వా
ప్రణవం సంప్రయచ్ఛత
అనంతగరుడాదీనాం
విష్వక్సేనస్య తత్తథా
చక్రాద్యై రంకనం కృత్వా
పూర్వోక్త చతురక్షరం

ఉపదిశ్య శ్రియా బ్రహ్మా
స్మరనారాయణాశ్రమే
పశ్చాత్ తద్వత్కృత్వాచ
వసిష్ఠాదిమహర్షీణాం
వేదవ్యాసస్య భర్గస్య
వైకుంఠపురవాసినాం
చతుర్ముఖస్య వాయోశ్చ
సూర్యాచంద్రమసో రపి
స్వస్యచక్రాదికం కృత్వా
ఉదాచ చతురక్షరీం॥

పూర్వము శ్రీమన్నారాయణుడు శ్రీభూ నీళాదులకున్ను అనంత గరుడాదులకున్ను తానే స్వయముగా చక్రాంకణమును గావించి ప్రణవము నుపదేశించెను, మరియు బదరికాశ్రమమున నరునకును, వశిష్టాదిమహర్షులకును, వేదవ్యాస, భర్గులకును వైకుంఠవాసులకును, బ్రహ్మకును, వాయు- సూర్యచంద్రులకును, తనశంఖ చక్రములతో లాంఛనములగావించి మంత్రోపదేశమును గావించెను. (అనియు)

శ్లో॥ నృసింహో భగవాన్ బ్రహ్మ
న్నంతర్యామీ నృకేసరీ
భక్తసంరక్షణార్థాయ
లోకసంరక్షణాయచ॥
ప్రహ్లాదాయ స్వభక్తాయ
ప్రపన్నాయ ముముక్షవే
తప్తచక్రాంకనం కృత్వా
తన్మంత్రం సంప్రయచ్ఛతి॥

అనగా: సర్వాంతర్యామియగు పరమేశ్వరుడు లోకమునందలి భక్తులను సంరక్షించుట కొరకు నృసింహరూపముతో నవతరించి హిరణ్యకశిపుని సంహరించి ముముక్షువగు ప్రపన్నుడైన ప్రహ్లాదునకు తప్తచక్రాంకణముచేసి ప్రసిద్ధమైన మంత్ర రత్నముల నుపదేశించెను.

(అనియు శేషసంహితయందును కలదు.)

ఇదిగాక బ్రాహ్మణ సామాన్యసంతతియంతయు యీ పంచసంస్కారముల నొందియే తీరవలెనను విధివాక్యములు స్మృతి ధర్మశాస్త్ర మందున్న లెక్కకు మిక్కుటముగా కన్పించుచున్నది. 'స్వయం తీర్ణః పరాన్ తారయతి' యను న్యాయము ననుసరించి యీధర్మశాస్త్రకర్తల మహర్షులు తాము స్వయముగా యాచరణ మందు చకనే యీధర్మములను నిర్దేశించి నుట కవకాశము లేదుగదా? తామాచరింపని ధర్మముల నెవ్వరైన్ని వచించినను వాటియందితరులెట్లు ప్రామాణ్యత యేర్పడగలదు? కాన పరమప్రామాణిక గ్రంథములగు స్మృత్యాదుల రచించు మహర్షులీమాత్ర మేని యెరుంగకే యీగ్రంథముల రచించిరని చెప్పుట కేమిన్ని యవకాశముండకూడదా?

కాన ముముక్షువులగు మహర్షులుకూడ యీ పంచసంస్కారముల నొందియే తరింపగల్గిరని నిశ్చయముగా భాగవతోత్తము లెరింగెదరుగాక:

ఇంకను మరికొన్ని పాంచరాత్ర ప్రమాణములను గ్రంథవిస్తర భీతిచే విరమింపనైనది.





నారీ విభాగము

శ్రీయతిరాజసేవా మహిళా సంఘము,

విశాఖపట్టణము.

కార్యకారిణీ సమితిచే గావింపబడి మహాజనసభలో

నామోదింపబడిన తీర్మానములు

1. ఇంతవరకు శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ యాజమాన్యమున జరుపబడుచున్న సభలలో నవకాశమున్న కొలది సమయములలో స్త్రీలలో శ్రీసాంప్రదాయ ప్రచారమునకై విదుషీమణులు ప్రత్యేకము స్త్రీలకై యుపన్యాసములను గావించుచునే యున్నారు గాని ఆయవకాశ మత్యల్పమగుటచే మతాభిమానులైన శ్రోతలగు స్త్రీలకును, విషయమును సుబోధకముగను సమగ్రముగను ఉపన్యసించదలంచిన విదుషీమణులకును తృప్తి లేకుండుటయే గాక సంఘోద్దేశములు పూర్తిగ నెరవేరక పోవుటచే నావిధమగు ప్రచారముతో బాటు ఇతోధిక అధిక ఉత్సాహములతో ప్రచారము చేయుటకై స్త్రీలకై ప్రత్యేకము ఒక ఉపసమితినేర్పరచి ఆ ఉపసమితికి యీ క్రింది సభ్యురాండ్రతో నొక కార్యకారిణీసమితి నేర్పాటుచేయడమైనది. ఈ ఉపసమితి కేవలము స్త్రీలలో మాత్రమే ప్రచారము చేయుటకై ఏర్పాటు చేయబడినది.

1.	శ్రీమతి శ్రీమత్తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు	(ముదునూరుపాడు అగ్రహారం)	అధ్యక్షురాలు.
2.	శ్రీమతి శ్రీమీర్జాపురం రాణీగారైన భూదేవమ్మగారు	(చెన్నపురి)	ఉపాధ్యక్షురాండ్రు
3.	శ్రీమతి శ్రీ శ్రీ మైలవరం రాణీగారు	(మైలవరం)	,,
4	శ్రీమతి గాదె సీతారామమ్మగారు	(విజయనగరము)	,,
5.	శ్రీమతి మత్తంగి రాయలమ్మగారు	(రాజమహేంద్రవరం)	,,
6.	శ్రీమతి ఎ. దుబ్బై రంగనాయకమ్మగారు	(రాజమహేంద్రవరము)	గౌరవాధ్యక్షురాండ్రు
7.	శ్రీమతి పాట్టపల్లి చంద్రమ్మగారు	(చెన్నపురి)	
8.	శ్రీమతి ఎ. మానేడి రామాయమ్మగారు	(విశాఖపట్టణం)	సంయుక్త కార్యదర్శులు
9.	శ్రీమతి ఆ. వెం. శ్రీనరసమ్మగారు	(నరసాపురం)	
10.	శ్రీమతి శర్మ తాయారమ్మగారు	(నరసాపురం)	సహాయ కార్యదర్శి
11.	శ్రీమతి పద్మావతమ్మగారు	(కైలంగి)	,,
12	శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు	(కొరుకొండ)	సభ్యురాండ్రు
13	శ్రీమతి దాశరి ఆండాళ్ళమ్మగారు	(విశాఖపట్టణం)	,,
14	శ్రీమతి మరంగంటి సీతమ్మగారు	(బందరు)	,,
15	శ్రీమతి శాతలూరి చూడికుడుతమ్మగారు	(గుడివాడ)	,,
16	శ్రీమతి జి. కమలాదేవిగారు బి. ఎ. యల్. టి	(విశాఖపట్టణం)	,,

ఇంకను సభ్యురాండ్రను చేర్చుకొను అధికారము అధ్యక్షురాలికి గలదు. ,,

2. ఈ సంఘము ప్రచారమునకు చక్కగ నుపన్యసించగల స్వార్థత్యాగులును, సంప్రదాయవిజ్ఞులును, వాక్పటుంలును, తమఖర్చులతామే భరించగల విదుషీమణులు హెచ్చు అవసరముగాన నట్టివారిని విదుషీమండలి సభ్యురాండ్రనుగా చేర్చుకొనవలెను. వారిలో నుంచి సంస్కృత సాహిత్యము కలిగి అష్టాదశ రహస్య గ్రంథములను, భగవద్విషయమును, శ్రీమద్రామాయణమును, భగవద్గీతను సమగ్రముగ వ్యాఖ్యానములతో కాలక్షేపము చేసిన వారిని ఉత్తమ ప్రచారకురాండ్రుగను, కొలదిపాటిసాహిత్యము కలిగి అష్టాదశరహస్య వ్యాఖ్యానములనైనను సేవించిన వారిని మధ్యమప్రచారకురాండ్రుగను, తిరుమంత్రార్థము, శ్రీవచనభూషణము, తత్త్వత్రయములనైనను సేవించినవారు సాధారణ ప్రచారకురాండ్రుగనుపరిగణింపబడుదురు ఇందు ప్రచారకురాండ్రు కాగోరువారు సాధారణ ప్రచారకయోగ్యతనైనను సంపాదించి తీరవలెను.

ప్రస్తుత మీక్రింది వారిని యీమండలిసభ్యులుగా నంగీకరించుడమైనది.

శ్రీమతి ఆసురవాది వెంకట నరసమ్మగారు
అధ్యక్షురాలు

శ్రీమతి కాలూరి చూడికుడుత్తమ్మగారు
శ్రీమతి మరింగంటి రంగనాయకమ్మగారు
శ్రీమతి ముదుంబై రామానుజమ్మగారు
శ్రీమతి పున్నంరాజు బంగారమ్మగారు
శ్రీమతి కర్రి లక్ష్మీనరసమ్మగారు
శ్రీమతి కాండూరి ఆనందమ్మగారు

3. ఈవిధమగు ప్రచారమును చేయ సమర్థులు స్త్రీలలో మిక్కిలి విరాళముగ నుండుటచే ఉపన్యాస సామర్థ్యముండియు అవకాశములభించక కాలక్షేపముచేయనివారికిని కాలక్షేపముచేసినను ఉపన్యసించు నభ్యాసములేక ప్రచారములో నన్వయించని వారికిని సమర్థులగు ప్రచారకురాండ్రుగా నుపయోగించునట్లు తరిఫీదు నిచ్చుటకు సంవత్సరమునకొక ప్రాంతములో నగమము ఒకమండలము రోజులైనను ఒక శిక్షాశిబిరము నేర్పరచి యందు వారికి సమర్థులగు పండితులచే నుపన్యాసము లిప్పించుచు శిక్షణమొసగు నేర్పాట్లు గావించవలెను.

4. స్త్రీలలో మతప్రచారము చాలవెనుకబడియుండుటచే వీలైనంతవరకు పెద్దపట్టణములలో 2 మాసములకైన నొక సభను జరుపయత్నించవలెను.

5. ప్రచారమును విరివిగా జరుపుటకు పత్రికా సహాయము ముఖ్యముగాన ప్రస్తుతము భక్తినివేదన పత్రికలో నారీవిభాగమును వేరుతో జరుపబడు ప్రచారమునకు తోడ్పడి ఈ సమితి కార్యక్రమములను ఉపన్యాసములను స్త్రీలధర్మములను ఈసమితి విదుషీమణులచే వ్రాయించి పంపుచు యీ సంఘప్రాంతమునకు వెయ్యమంది యైనను స్త్రీలను ఈపత్రికకు చందాదారులుగా చేర్పించవలెను.

మరియు ప్రస్తుతము పత్రికనష్టముతోనే నడపించబడుచుండుటచే మహాసమితిసభ్యులు తమకలుగుబడి నుపయోగించి ప్రారంభనిధికి తగినంత హెచ్చుగా విరాళములు వసూలుచేసి సంఘము

నకు నారీవిభాగాభివృద్ధికొరకు సమర్పించవలెను.

6. సమితిద్వారా జరుపబడు ప్రతిపనియు శ్రీ శిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యముననే జరుపబడుచుండవలెను.

♦ ఈగుర్తున్నవారి యనుమతి పొందవలసి యున్నది.

7. శ్రీయతిరాజ సేవా మహిళాసమితియను పేరుతో స్థాపించబడి ప్రచారము చేయుచున్న స్త్రీసంఘముల నీ ఉపసమితికి అనుబంధ సంస్థలుగా అంగీకరించ తీర్మానించబడినది.

8. నరసాపురము, విజయవాడ, మదరాసు, బందరు, విశాఖపట్టణములలో స్థాపించబడి పనిచేయుచున్న శ్రీయతిరాజసేవామహిళాసమితులన్నీ ఈసమితికి అనుబంధ సంస్థలుగా అంగీకరించడమైనది.

9. ఇంకను నూతనముగ ఆ యా పట్టణములలో శ్రీయతిరాజ మహిళాసమితులు స్థాపించి కృషిచేయుట కార్యదర్శుల కోరడమైనది.



భాగవతాభిమానము.

చిరంజీవి ప్ర. భ. వేదమణి, విశాఖపట్టణము.

వశిష్ఠుడులాంటి పురోహితుడిచేత ముహూర్తం పెట్టిస్తే ఒకదానికి ఒకటి అవుతుందని బృహస్పతిలాంటి బుద్ధిమంతుణ్ణి పిలిపించి, పాపం నందయశోదలు శాస్త్రోక్తముగా అక్షరాభ్యాసంజేయించి ఇంట్లోను, వూళ్ళోను, కొంచెం అల్లరైనా తగ్గుతుందని కృష్ణుణ్ణి బళ్ళోకి పంపిస్తే ఒకనాడో, రెండురోజుల్లో, వెళ్ళినట్టే వెళ్ళి, మరి ఆగుమ్మం తొక్కిచూడ్డం కూడా మానేసి, యథాప్రకారం పిల్లలతో అల్లరి ప్రారంభించాడు. ఇదేమిరా! కృష్ణా! చదువుకోవేంకర్మం రా! అని వాళ్ళమ్మ అంటే, ఏంచదవమంటావమ్మా, అన్నాడు కృష్ణయ్య. అదేమిటిరా! నీతోటివాళ్ళందరూ, చక్కగా చదవడం లేదూ? అంది యశోద. 'ఆ చదవకేం, చదువుతూనే వున్నారు. అదేమిటి? శాస్త్రం అది ఎందుకేమిటినాకు' అన్నాడు. అమ్మో! అదేమిటిరా! అది చదివితే చక్కగా తత్త్వం అంతా తెలుస్తుంది. అంది. 'ఎవరి తత్త్వంఅమ్మా' అన్నాడు కృష్ణుడు. ఆప్రభువుదే అంది ఆవిడ. 'ఏ ప్రభువు అమ్మా వాడు' అనికృష్ణుడు అడిగాడు. వాడేనాయనా! మూడు లోకాలికీ ప్రభువు, మన శ్రీమన్నారాయణుడు అంది. అదిమనకు తెలుస్తేనేమి తెలియక పోతేనేమి? అది మనకెందుకమ్మా

అన్నాడు. తప్పు నాయనా! అల్లా అనకూడదు. ఆ తత్వం తెలిస్తే జ్ఞానం, భక్తి, విరక్తి ఇవన్నీ వరుసగా కలుగుతాయి. అందుకోసం గొప్పగొప్ప వాళ్ళంతా ఎంత కష్టపడుతుంటారు అనుకొన్నావు అంది. అవి కలుగుతే ఏంవస్తుందే అమ్మా అన్నాడు మెల్లగా ఒళ్ళోచేరి ఆవిడ, తల చేత్తోదువ్వుతూ, ఈపాడుసంసారం వదిలిపోయి, ముక్తి వస్తుంది నాయనా అంది. ముక్తిఅంటే ఏమమ్మా అన్నాడు. నాయనా! మనహృదయంలో, నూట ఒక్కనాళ్ళుంటాయి. అందులో ఒకటి మాడ పట్టువరకు ఉంటుంది. మన శరీరంలో జీవుడుంటాడు కాడు? వాడు ఆనాడి గుండా వచ్చి మాడ పట్టు బద్దలు కొట్టుకొని, పైకి, సూర్యకిరణాలు పట్టుకొని, పైకిపోతాడు. వాణ్ణి ఆవెళ్ళే దారిలో గాలిదేవుడు, వరుణదేవుడు, చంద్రుడు ఇంద్రుడు. బ్రహ్మ, వీళ్ళంతా ఎంత ఆదరిస్తారనుకొన్నావు. అల్లావెళ్ళి వైకుంఠందగ్గర ఒకనది ఉంటుంది. దానిపేరు విరజ. అందులో స్నానం చేసి ఒడ్డుఎక్కే టప్పటికి దేవుడు పంపిన ఒక మనిషివచ్చి పట్టుకొనేటప్పటికి వీడు దేవుడులాగే అయిపోతాడు అల్లాఅయిపోయిపరమపదంలోకి వెళ్ళి నిత్యసూరుల తోటి ముక్తుల తోటి కలసి ఆపరమపద నాథుణ్ణి సేవించి ఆనందంతో ఒళ్ళు తెలియకుండా ఆడుతూ పాడుతూ మళ్ళీ యీ సంసారంలోకి రాకుండా హాయిగా ఉంటారు. ఇది ఎంత అదృష్టవంతునికి వస్తుందనుకొన్నావు, అంది. ఆదంతా విని కృష్ణుడు అమ్మా! మరి అక్కడ పాలు, పెరుగూ వెన్న, మీగడా ఉంటాయటే “ అన్నాడు. అబ్బే! అవెందుకు అంది. ఛీ అని తల్లిని పక్కతోపు తోసి అబ్బా! ... అల్లాంటిది నాకెందుకూ, నాకుచదువూ వద్దూ మోక్షం వద్దు. ఇక్కడ హాయిగా పాలు, పెరుగు, వెన్న. మీగడ ఇవన్నీ తింటూ కూచుంటాను. కావలిస్తె ఆమోక్షంను వ్వేపుచ్చుకో, అని లేచి పారిపోయాడు.

ఆహా! చూడండి, భగవంతుడికి కూడ భాగవత గోష్ఠి అన్నా వారు తాకిన పదార్థాలన్నా ఎంత ప్రేమో! ఇంట్లో పంచభక్ష్య పరమాన్నాలు పెట్టినా అంటడు ముట్టడు. ఆగోపికలు కొట్టినా తిట్టినా అవేకావాలి, ఆగోపకులు ఎంగిలిచేసినా అవే లాక్కొని తినాలి ఇదంతా భాగవతాభిమానం, మనం, ఆ అభిమానం సంపాదించుకుంటే అదే మోక్షం యిస్తుంది. ఇదే వైష్ణవ మతంలోనిసారం. తెలిసిందా?



సవినయమనవి

ఈవిభాగమున ప్రత్యేకముచక్కటి చిన్నసాంప్రదాయవిషయములగురించి సోదరీమణులు వ్రాసిపంపు వ్యాసములను ప్రచురించబడుచుండును.

మరియు సాంప్రదాయ విషయములను గూర్చి జిజ్ఞాసువులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ప్రచురించబడగలవు.

గాన సోదరీమణులు, మాతృశ్రీలు, అందరు వ్యాసములను పంపుచు సంశయములు తెలుపవలసినది.

సంపాదకులు.

భగవత్సౌలభ్యము

చి॥ సౌ॥ వై. పద్మావతి, రాజమండ్రి.

అర్జునుడు శ్రీకృష్ణుణ్ణి నాకు మోక్షోపాయం ఏదో దాన్నిగురించి చెప్పవాలని కాళ్ళమీద పడి ప్రార్థించాడు. అప్పుడు కృష్ణుడు "ఓసీ ఇంతేగదా! దానికేం ఉంది:—

"మయ్యేవ మన ఆధత్స్వ మయిబుద్ధిం నివేశయ
నివశిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః॥

నాయందే నీ మనస్సు ఉంచు. నేనే ఉత్తమ పురుషార్థమని నమ్మి ఉండు. అంతే. మోక్షం దానంతట అదే పరిగెత్తుకొని నీకాళ్లదగ్గరకు వస్తుంది" అన్నాడు. ఇది వినడానికి బాగానే ఉంది. కాని అదెందుకో అర్జునుడన్నాడుగదా "ఇదినాచాత కాదు. ఇంతకంటే సులభమైంది చెప్పలేవా? అన్నాడు. అల్లాగే చెప్తా నన్నాడు పాపం కృష్ణుడు. ఏంచెప్పాడంటే— దానికో ఉపాయం చెప్తాను వినమన్నాడు—

"అథ చిత్తం సమాధాతుం నశక్నోషి మయిస్థిరం
అభ్యాస యోగేన తతోమా మిచ్ఛాప్తుం ధనంజయ

ఏమీ లేదు నేను లెక్కలేనన్ని కల్యాణగుణాలు కలవాణ్ణని, ఒక్కదుర్గుణం నాదగ్గరికి చేరడానికే వీల్లేని వాణ్ణని, ప్రేమతో తలచుకోవడం అలవాటు చేసుకో. అల్లాచేస్తూ చేయగా నీమనస్సు నామీద అతుక్కుపోతుంది అంతే అన్నాడు. ఇది బాగానేఉంది. అయితేనేం ఇదీ నావల్లకాదు అన్నాడు మనవాడు ఇంతకంటె సులభమైంది మరొకటి చెప్పమన్నాడు. సరే అన్నాడుపాపం కృష్ణుడు అదేమిదయయో ఆయనది.

అభ్యాసేపి అసమర్థోసి మత్కర్మ పరమోభవ।
మదర్థ మపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి

పోనీ అల్లా ధ్యానం అలవాటు చేసుకోలేకపోతే నాకోవెల్లు కట్టించు, లేకపోతేనాకోసం తోటలు వేయించు, అదీచేయలేకపోతే నాకోవెల్లో నందాదీపం పెట్టించు, రోజూ కోవెలఊడ్చి నీళ్ళుజల్లి అలికి, ముగ్గుపెట్టి, పువ్వులుతెచ్చి యిచ్చి, పూజచేసి, భజనచేసి స్తోత్రపాఠాలు చదివి, ప్రదక్షిణనమస్కారాలుచేసి ఇల్లా ఏవో నాకోసం కొన్ని పనుల్ని ప్రేమతో చెయ్యి. ఇదినేస్తూ ఉంటే నాధ్యానమూ అలవాటవుతుంది నామీద నీ మనస్సూ స్థిరంగా ఉంటుంది. ఆపైన నీకుతప్పకుండా మోక్షమూ వస్తుంది అన్నాడు ఇదిఎంత సులభమైన ఉపాయమో చూడండి 'పత్రంపుష్పం ఫలం తోయం యో మేభక్త్యా ప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః॥ ఆహాహా! చూడండి యీశ్లోకం చదువుతూంటే వళ్ళంతా గగుర్పొడిచి కళ్ళల్లో నీళ్ళు తిరిగిపోయి గొంతుక ఆగిపోతుంది. ఇవేమైనా కొనాలా? పెట్టాలా? వెతకాలా ఏమన్నానా? ఓకమాటుండి ఒకమాటుఉండవా? ఒకచోట ఉండి ఒకచోట ఉండనివా? ఆకులు, పువ్వులు, పండ్లు, ఇవ్వేమీ

దొరక్కపోతే ఇన్ని నీళ్ళైనా సరేనట. అయితే ఒకటి, భక్తితో మాత్రం ఇవ్వాలి. అంటే ఏమన్నమాటా? అవి ఆయనకిస్తేనేగాని బతకలేనంత ఆర్తితోటి ఇవ్వడమే ఫలంగా యివ్వాలి. అంతే గాని అక్కడ మళ్ళీ బేరం పెట్టకూడదు. నీకిన్ని పళ్ళిచ్చాను, ఇన్ని పువ్వులిచ్చాను, ఇవ్వి నాశక్తికి తగ్గట్టిచ్చాను. నీశక్తికి తగ్గట్టు నువ్వేం యిస్తావో అనే భావన ఉండకూడదు. అలా యిస్తే నట చూడండి ఆయనేం చేస్తాడో. ఇవన్నీ ప్రేమతో తింటాట్ట. అయ్యో! రామా! పండు తింటే తింటారు తులసి ఆకులు తింటేతింటారు, గులాబీ రేకులు కొందరింకా తింటారు, నీళ్ళెవరైనా తింటారా? అవి తాగుతారు గాని! నీళ్ళు నమిలాడంటారు. అంటే ఏమిటి? పడిగా సమాధానం చెప్పలేక పోయాడన్నమాట, అదా ఇక్కడ అర్థం? అంటే ఏమన్నమాట. వాడి ప్రేమకి తనుకూడా మైమరచి ఏవస్తువేం చెయ్యాలో తెలియకుండా ఉపయోగించుకుంటాడన్నమాట. నిజమే విదురుడి పెళ్ళాం అరటిపళ్ళు ఒలిచి పండు పారేసి తొక్కలిస్తూ ఉంటే లొట్టలేస్తూ తిన్నాట్ట. విదురుడొచ్చి లబో దిబో అని తొక్కలు పెడుతున్నావేమిటే అని జాగ్రత్తగా ఒలిచి పళ్ళిస్తే కచ్చిగా ఉన్నాయని చప్పగా ఉన్నాయని ఉమ్మేశాట్ట. ఏమిటీ చిత్రం. ఆమెది ప్రేమఘట్టం. ఆయనది జ్ఞానఘట్టం. ఆయన అది చూస్తాడుగాని ఈవస్తువు యొక్క ఉచ్చనీచాలు ఆయన చూడడు. మాకిక్క పోయిన మూడుపిడికెళ్ళ అటుకులకు మహోన్నత ఐశ్వర్యం మోసి తెచ్చి యిచ్చాడు కుచేలుడికి. 'యోగ క్షేమం వహామ్యహం' అన్నందుకు చచ్చినట్లు మోసి తెచ్చి యిచ్చాడు. పోనీ 'యోగక్షేమం దదామ్యహం అనకూడదా! యోగక్షేమం తనో మ్యహం' అనకూడదా! అన్నందుకు అనుభవించాడు. అహా! ప్రియోహి జ్ఞానినః అత్యర్థమహం స చ మమ ప్రియః। అన్నాడు' సర్వజ్ఞుట్ట, సర్వ శక్తట, ఇంకా ఏమో మోభక్తుడికి తనమీదఎంత ప్రేమఉంటుందో తానే చెప్పలేట్ట. చిత్రం. ఆప్రేమకు అంతులేదుకదా! ఉంటేగా చెప్పగలగడానికి ఉంతకంటె ఏము దిచెప్పండి

జ్ఞానీతు ఆత్మైవమే మతం' అన్నాడే మనకెండిరి మన నోములపంట. మనపాలిటి కల్పవృక్షం, "శ్రీకృష్ణపరమాత్మ, ఇంకేం కావాలి?

ఆత్మలేని శరీరాన్ని చూస్తేనే బట్టతో స్నానం చేయాలి. అది శవమేకదా మరి. అల్లాంటి ఆత్మ తనకు జ్ఞానేనట. ఆయనకు ఆత్మలేదని శాస్త్రం మొరపెడుతూంటే దాన్ని తోసిరాజని భక్తుడే నాకు ఆత్మంటాడు. అంటే ఏమన్నమాట! నాభక్తుడు వల్లే నాగౌరవం. ఆతడు లేకపోతే నన్ను, చూచేవాడు, ధ్యానం పెట్టేవాడు మెప్పించిమోక్షం యిప్పించేసాధనం మరొకటి లేదుగదా. ఇల్లాంటి భక్తులవడం ఎంత సుగుణమో అంతదూరం అయిపోతున్నాం. ఇది మనప్రారబ్ధం. ఆయన నిర్హేతుక దయ ఉంటేనే ఇంక మనం తరించాలి అంతే.



భక్త అంబరీష

దరువూరి ఇందిర (విశాఖపట్టణం)

సంసారమొక మహాసముద్రము. సంసారమందుండు ఆశయే నీరు. మోహమే తరంగములు. భార్యాపుత్రులు సుడిగుండములు. భక్తితో భజించువారిని చేయూతనిచ్చి పరమాత్మ వారిని సంసారసాగరమునుండి ఒడ్డునకు చేర్చును. ఇట్టి సంసారసముద్రములో పడి కొట్టుకొని పోకుండ భగవన్నామస్మరణ యనెడి నావచే అంబరీషుడు మొదలగు మహాపురుషులు సంసారసముద్రమును దాటి మోక్షమనెడి ఒడ్డు చేరగలిగిరి.

అంబరీష చక్రవర్తి భూచక్రమునంతటిని గొప్పచాతుర్యముతో పరిపాలించుచున్నప్పటికి మట్టిలో సంచరించు కుమ్మరిపురుగువలె సంసార మాలిన్యము తనకంటకుండునట్లు తనకాలమునంతటిని విష్ణుసేవచేయుటలో గడుపుచు సరస్వతీ నదీతీరమునందు హరినిగూర్చి గొప్ప యజ్ఞములొనరించి బ్రాహ్మణోత్తములకు గణుతింపలేని దక్షిణలు ఇచ్చి సర్వకర్మంబులు హరిపరంబులుగా జేసి భూచక్రమునంతను పాలించెను. ఇతడు ఈశ్వరాయత్తచిత్తుండై సంసారమునందలి తగులము మాని భక్తిపరవశుండై యుండ వానిచేతపసిని భక్తలోకవత్సలుండగు పురుషోత్తముడు రక్షించుచుండెను. అనంతరము అంబరీష చక్రవర్తి తనపట్టమహిషితోగూడ ఒక సంవత్సరము హరినిగూర్చి ద్వాదశీవ్రతము చేసెను.


ఆవ్రతాంతమున కార్తీకమాసమున మూడు రాత్రులుపవసించి కాళిందీజల స్నాతుండై మధువనంబున మహాభిషేక విధానంబున హరినభిషేకముచేసి బ్రాహ్మణోత్తములకు గొప్పదానంబుల నిచ్చెను. బ్రాహ్మణులకు కడుపునిండ అన్నముపెట్టి తను పారణముచేయ నుద్యోగించు సమయమున దుర్వాసుడు అతిథిగా వేంచెసెను.

అంబరీషుడతనికి అతిథిసత్కారములు చేసి తన యింట భోజనము చేయుమని కోరెను. అమ్మహాత్ముడు సంతసించి భోజనమునకంగీకరించి కాళిందీజలమున స్నానమునకు పోయి పరమధ్యానమున మునింగి రాకుండెను. ద్వాదశిఘడియలు దాటిపోకుండ పారణముచేయవలయుట చింతించి అంబరీషుడు స్నానమునకు వెళ్లినముని రాకుండుటకు విచారించి విద్వజ్జనంబుల రావించి చేయవలసిన కార్యముగురించి అడిగెను. అతిథిరాక పోవుటచే ద్వాదశీపారణము మానుటతగదు. కావున తులసినీరు పుచ్చుకొనినచో తినినట్లుగాదు, ధర్మశాస్త్రము చెప్పుచున్నదని పండితులు చెప్పిరి. ఆ రాజర్షి మనస్సులో హరిని ధ్యానించి తులసినీరు పారణము చేసి మహర్షిరాకకై చూచుచుండెను.

యమునలో స్నానముచేసివచ్చిన ముని తన యోగదృష్టిచే జరిగిన సంగతి తెలిసికొని పట

పట పండ్లు కొఱుకుచు కోపముచే తన జటను మొదలుగా పెరికి కృత్య అను దానినాయుధముగా జేసి రాజుపై వైచెను. అది పెద్దమంటలతోమనుజవల్లభుని చేరెను. ఈసంగతి విశ్వరూపుడగుహరి తెలిసికొని ఆకార్యమును చక్కబెట్టి రమ్మని తనసుదర్శనచక్రమును పంపెను. అదిప్రళయాగ్ని వలె వచ్చి ముని పంపిన కృత్యను దహించి మునిని వెంబడించెను. మునిఏలోకమున కేగిన ఆలోకమునకు విష్ణుచక్రముకూడ జ్వాలలతో మునిని వెంబడించుచుండెను. ఏలోకమునను చక్రానల జ్వాలలు మాన్పువారు లేక పోవుటచే దూర్వాసుడు వైకుంఠమునకు వెళ్ళెను. అచ్చట రమాదేవితో సరససల్లాపము లాడు మాధవునిచూచి, ఓభక్తవత్సలా? ఈచక్రానల జ్వాలలు మాన్పవలయునని పల్కి. అతని పాదములకు మ్రొక్కి విడువకుండెను. పాదపద్మములకు మ్రొక్కి లేవక యున్న దుర్వాసునిచూచి హరి యిట్లనియె, భక్తులు నాహృదయమును తమభక్తియనెడిలతల సమూహముచే గట్టి తమవశము చేసికొనెదరు కావున నేనువారి భక్తికి లొంగిపోయి గోవువెనక యుండు దూడవలె నే వారిని అనుసరించెదను సనుస్తమును విడచి నన్నే కాని యితరమెరుగని వారిని ఎట్టివారినైనను రక్షించెదను, నాతేజము సాధులలో నిండియుండును. వారిని బాధించు జనులను శిక్షించెదను. నేనుఅంబరీషుని భక్తికి లొంగిపోతిని. కావున నీవుఅంబరీషునిమది సంతోషపరచి అతనినే శరణువేడుమని పరమేశ్వరుడానతి ఈయగా దూర్వాసుడు అంబరీషునియొద్దకువచ్చి అతనిచరణములుపట్టివిడువకున్న అంబరీషుడు చరణస్పర్శమునకు నోచుచు హరిచక్రమును సర్వవిధముల స్తుతించి యిట్లనెను, నేనుధర్మమార్గము ననుసరించితినేని భూసురుడుమాకులదైవమైననేని హరినాకొలువున జొక్కనేని విప్రునకు శుభము కలుగవలయునని స్తుతించిన రాక్షసులకు భయంకరమగుచక్రము తపసినిబాధింపక వైకుంఠమునకుజనెను. దూర్వాసుడు శాంతిబొంది మెల్లని మాటల నారాజునుదీవించెను. మునీశ్వరుడువచ్చి మగుడం జనువేళకు ఒకవత్సరముపూర్తిఆయెను. భూసురుడుభుజించిన అతిపవిత్రమైన వంటకమును భూవరుడు భుజించెను. అంబరీషుడు తనకుమారులకు పట్టముగట్టి తాను అరణ్యమునకుపోయి హరిని ధ్యానించుచుండెను. భగవద్భక్తులబాధించు దుర్మార్గులను శిక్షించి భగవానుడు తన భక్తులను రక్షించును.

కావున కర్మబంధములనుండి విముక్తులు కావలెనన్నచో మనసర్వ ప్రయత్నములు విరమించి పరమేశ్వరుని సేవకులయవలెను. భగవంతుని దృఢవిశ్వాసముతో ప్రార్థించిన ఆయన తన దర్శనమొసంగి తననిత్యసేవకైంకర్యాది మహాభాగ్యములనొసంగి తనువారి స్వాధీనమై వారిని రక్షించును, కావున సర్వజనులు భగవానుని స్మరించుచు మోక్షసామ్రాజ్యము పొందవలయును.



ప్రశ్నోత్తరములు

85. ప్ర. మనయాచార్యులకు గావించినట్లే ఆళ్వారులకును పూర్వాచార్యులకును తిరునక్షత్రోత్సవములను తిరువధ్యయనోత్సవములను గావించవలెనా?

ఉ. వారికి తిరునక్షత్రోత్సవములేగాని (జన్మదినోత్సవమేగాని) తిరువధ్యయనోత్సవము (పరమపదించినదినోత్సవము) చేయుయాచారము లేదు. ఈలోకమున చేతనోజ్జీవనార్థమై యిచ్చట వేంచేసియున్నారు కావుననే మనవాళమహామునులు తాముసాయించిన ఉపదేశరత్నమాల యందు తిరునక్షత్రవయమును మాత్రమే సాయించిరి. ప్రపన్న జనకూటస్థులగు నమ్మాళ్వారులకు మాత్రము అధ్యయనోత్సవ రూపేణ పరమపదోత్సవములు కోవెళ్ళలో మాత్రము జరుపుచుండుట ఆచారమైయున్నది.

86. ప్ర. ఆరగింపు కాగానే క్రమముగా ననుసంధించవలసిన విషయములేవి?

ఉ. ఆరగింపు కాగానే కర్పూరహారతి యివ్వవలెను. దీనినే మంగళాశాసనమందురు. అప్పుడు నిత్యములో వైయంతకళియా, అంబేలకళియా, తిరుక్కణ్డేన్ అనుపాశురములను, తిరుక్కార్తికైలోనైనచో 'ఆళ్వార్ గళ్వాళి' యు, ధనుర్మాసములో పాళిలోధకి సమయమున 'అన్నివ్వాయ్ క్కుమళందా' యనుపాశురమును ఇతరసమయములలో 'ఆళ్వార్ గళ్వాళి' పాశురమును (మంగళాశాసనత్తిన్, అనుపాశురమును కూడ అనుసంధించుట కొందరి ఆచారము.) పిమ్మట 'శ్రియః కాన్తాయ కల్యాణ' మొదలు 'మంగళాశాసనపరైర్మదాచార్య పురోగమైః సర్వైశ్చ పూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళం' అను వరకు యనుసంధించవలెను.

భక్తినివేదన.

1. 'శ్రియఃకాన్తాయ' మొదలు 'శ్రీనివాసాయ మంగళం' వరకు వెంకటేశ్వరులకును
2. 'లక్ష్మీచరణలాక్షాంక' మొదలు 'శ్రీరంగేశాయ మంగళం' వరకు శ్రీరంగనాయకులకును
3. 'అస్తు శ్రీస్తన' మొదలు 'దేవరాజాయ మంగళం' వరకు కంచివరదరాజులకును
4. 'కమలాకుచ కస్తూరీ' మొదలు 'సంపత్పుత్రాయ మంగళం' వరకు తిరునారాయణపుర పెరుమాళ్ళకును
5. 'నీలాచల నివాసాయ' మొదలు శ్రీజగన్నాథాయ మంగళం' వరకు జగన్నాథునకును
6. 'స్వోచ్ఛిష్టమాలికా' మొదలు 'శ్రీగోదాయై నిత్య మంగళం' వరకు ఆండాళ్ళకును
7. శ్రీనగర్యాం' మొదలు 'శ్రీశఠకోపాయ మంగళం' వరకు నమ్మాళ్వారులకును
8. 'శేషోవా' మొదలు 'భాష్యకారాయ మంగళం' వరకు రామానుజులకును
9. 'మంగళం సౌమ్యజామాతృ' అనుచరణము మణవాళమహామునులకును
10. 'మంగళాశాసనపరైః... 'సత్కృయయస్తు మంగళం' సమస్త పూర్వాచార్యులకును మంగళాశాసనము

పిమ్మట మంత్రపుష్పమును కొందరు (హెచ్చుమంది) అనుసంధింతురు. కాని కొందరు అది ప్రయోజనాంతరములతో నన్వయించునని మానుదురు. గాని అనుసంధించుటే ముఖ్యము.

అటు తర్వాత తిరుప్పావై మొదలు దివ్యప్రబంధ శాత్తుమరై యనుసంధించి 'సర్వదేశ దశాకాలేషు' యను తనయలతో తీర్థవినియోగమును ప్రారంభించి దేవరాజాష్టకమును' కాంతా స్తోత్రము చతుశ్లోకి మొదలగు స్తోత్రముల ననుసంధించవలెను.

పిమ్మట ప్రమాత్తమగుచుండగా మణవాళమహామునుల దినచర్యను యతిరాజ వింశతి ఉత్తరదినచర్యను అనుసంధించవలెను.

శ్రీశైలేశ మొదలు స్వాచార్య తనయులవరకు ననుసంధించి శ్రియఃకాంతాయ కల్యాణ నిధయే నిధయేర్థినాం; శ్రీవేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళం.

అని అనుసంధించుచు భగవద్ధ్యాన పూర్వకముగ అంతరాత్మారాధన రూపముగ సాపాటు చేయవలెను.

87. ప్ర. తిరుకార్తిలో ఏఏప్రబంధములు అనుసంధించవలెను?

ఉ. తెలగల సాంప్రదాయస్థులు ఉపదేశరత్నమాలై, తిరువాయ్మొళి నూత్తందాదులు; వడగల సాంప్రదాయస్థులు అడైక్కలప్పత్తు; ప్రబంధసారము; పిళ్ళైయందాదులను అనుసంధింతురు.

తిరుకార్తిలోనే ధనుర్మాసము వచ్చినప్పుడు తిరుపళ్ళియెళుచ్చియున్నా తిరుప్పావై యున్నకూడ ఉభయసాంప్రదాయస్థులును కూడ అనుసంధించవలయును.

రిజిష్టర్డు. నం. 5049.



భక్తినివేదన

వేదాంతపత్రిక.



ప్రతి మాసము నందును శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ పండిత పరిషత్సమావేశము వివిధ ప్రాంతములయందును జరుగుచుండును. అందు పండితులచేతను విదుషీమణులచేతను సంస్కృతఆంధ్రభాషలలో వేదాంతసాంప్రదాయ విషయములు ఉపన్యసించబడు చుండును.

మరియు వివిధ సమస్యలను గురించి పండితులచే చర్చించబడి నిర్ణయములు చేయబడుచుండును.

ఈఉపన్యాస సంగ్రహములున్ను, ఇదలి చర్చల యొక్కనిర్ణయములున్ను జిజ్ఞాసువుల ప్రశ్నలు తదుత్తరములున్ను, సంఘ ప్రచారకార్యక్రమమున్ను యిందు ప్రచురించబడుచుండును.

చందాలు

సాధారణచందా సం॥రం॥ కి రూ 5—0—0

సహాయ చందా ,, ,, 10—0—0

విరాళములు

పోషకులు. ,, ,, 25—0—0

రాజపోషకులు. ,, ,, 58—0—0

మహారాజ పోషకులు. ,, ,, 1 6—0—0

కార్యదర్శి. ఆ. చి. శ్రీమన్నారాయణాచార్య అర్తమూరు.

(వయా) ద్వారపూడి తూర్పు గోదావరి జిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు



ప్రతి దినము జరుగు కార్య క్రమము.

ఉదయము గం. 5-0 తిరువారాధన.

5.15 తిరుప్పావై సేవాకాలము, గోష్ఠి.

6-0—7-0 తిరువీధ్యుత్సవము.

7.0—9.0 పారాయణ మంటపమున ఒకే సమయమున శ్రీ రామాయణ పారాయణములు అంగ ప్రబంధ పారాయణములు.

,, ,, యాగమంటపమున శ్రీరామమంత్ర జపములు హోమములు తర్పణములు పుష్పాంజలులు.

,, ,, ఉపన్యాస మంటపమున అగ్రోజు పారాయణ చేయబడుచున్న శ్రీ రామాయణ విషయములను గురించి శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ వనంతర్గ పండిత పరిషత్తు వారిచే ఉపన్యాసములు.

9-0 ప్రాతఃకాల హోమ సమాప్తి.

10-30-2-0 శ్రీరామ నామ సంకీర్తనము.

మధ్యాహ్నము గం. 2.0—5.0 పారాయణ మంటపమున శ్రీరామాయణార్థ వివరణము

2.0—4.0 శ్రీ యతిరాజసేవా మహిళా సంఘమువారిచే విదుషీమణుల ఉపన్యాసములు.

4.0—5.30 శ్రీయతిరాజసేవా మహిళా సంఘమువారి గాన వినోద సేవ.

5.30.6.0 పారాయణ మంటపమున వేదముల పారాయణము ద్రావిడ వేదాధ్యయనము సాయం హోమము

సాయంత్రము గం. 5-30—8.0 ఉపన్యాసమంటపమున శ్రీరామరాజ్యమును గురించి ఉపన్యాసములు.

రాత్రి 8-30 సాయం హోమ సమాప్తి. వేదశాంతి. చాత్తుముఱ.

8.30_11-30 పండిత గాన వినోదసేవ హరికథా కాలక్షేపము.

11-30- 5.0 భజనలు శ్రీరామ నామ సంకీర్తనము.

తిరువారాధన, పారాయణ, ఉపన్యాసములు, గానవినోదసేవ, హరికథలు. జరుగు సమయములు తప్ప మిగత కాలము పందంతయు రాత్రిం పగళ్లు శ్రీరామనామ సంకీర్తనము జరుపబడుచుండును.

మొత్తముమీద ఒక కోటి శ్రీరామ నామ సంకీర్తనము జరుప నిర్ణయించబడినది.

ఈ క్రతు ప్రవర్తకులు:—ఆచార్యులు, బ్రహ్మ, ఉపద్రష్ట, అధ్వర్యులు, ఋషులు, వశిష్ట, వామదేవ, జాబాలి, కాశ్యప, కాత్యాయన, గౌతమ, సుయజ్ఞ జయదేవులు, ఋత్విక్కులు శ్రీ రామాయణ పారాయణము చేయువారు చతుర్వేద పారాయణపరులు నాలాయిరాధ్యాపకులు, శ్రీ భాష్యప్రవర్తకులు, శ్రీమద్భాగవత పారాయణపరులు, శ్రీ భారత పాఠకులు, ప్రత్యేక సుందరాకాండ పారాయణపరులు, శ్రీరామ మంత్రము జపము చేయువారు, ఆరాధకులు, శ్రీరామ సహస్రనామ పాఠకులు, పరిచారకులు, ప్రవర్తకులు మొత్తం

శ్రీరామ ద్వ్యక్షరి, శ్రీరామ త్ర్యక్షరి, శ్రీరామ పంచాక్షరి, శ్రీరామ షడక్షరి, శ్రీరామసప్తాక్షరి, శ్రీరామ అష్టాక్షరి, శ్రీరామ దశాక్షరి, శ్రీరామ గాయత్రి, సంగ్రహ రామాయణము, అంజనేయము, అష్టాక్షరి, నారాయణగాయత్రులతో జప, హోమ తర్పణ పుష్పాంజలులు జరుపబడును.

ఈ కార్యక్రమమంతయు శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమువారి యాజమాన్యమున జరుగును.

క్రతునిర్వహణ విరాళ వివరములు.

మహానిర్వాహకులు రూ 10000-0-0 గాని అధికముగా గాని
నిర్వాహకులు రూ 5000-0-0 (ఇచ్చువారు

రాజపోషకులు రూ 500-0-0 గాని అధికముగా గాని ఇచ్చు
పోషకులు 250-0-0 (వారు

ఈక్రతువునకు

యజమానులు:— శ్రీసీతారామచంద్ర మహాప్రభువు.
కైంకర్యపరులు:— శ్రీమద్రామానుజులు.
నిర్వాహకులు:— భరత శత్రుఘ్న హనుమద్విభీషణులు.
అనుమోదకులు:— సుగ్రీవాదులు
అనుష్ఠాతలు:— శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము పండిత పరిషత్తు

అష్టబ్రహ్మలు:—

౧ శ్రీ. ఉ. వే. శ్రీమాన్ న్యాయవేదాంత వాచస్పతి తె. కం. రామానుజాచార్యులుగారు నరసాపురం

౨ ,, ,, పండిత ప్రకాండ శ్రీమత్కాండూర్యారి శఠకోప రామానుజాచార్యులుగారు సీతారాంబాగ్

౩ ,, ,, జగద్గురు ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులుగారు కాంచీపురం

౪ ,, ,, పండితచక్రవర్తి శ్రీనివాస రంగాచార్యులుగారు మదరాసు

౫ ,, ,, రామాయణ రత్నాకర విద్వాన్ కాండ్యూరి రామానుజాచార్యులుగారు మదరాసు

౬ ,, ,, శ్రీమదద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీ నరసింహ కుమార తిరువేంగడ తాతదేశికాచార్యులుగారు తెక్కెళ్ళపాడు

౭ ,, ,, వ్యాకరణాచార్య, వ్యాకరణశిరోమణి కో. కం. వెంకట రామాచార్యులుగారు విజయనగరం

౮ ,, ,, వ్యాకరణశిరోమణి శ్రీకార్యకర్త మాడభూషి వెంకట రాఘవాచార్యులుగారు నాంపల్లి

ఋత్విక్ ప్రధానులు:—

,, ,, రాజయోగి సేనాపతి నరసింహాచార్యులుగారు కోరుట్ల

,, ,, ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి కో. కం రంగాచార్యులుగారు వరంగల్లు

,, ,, పరాశర సుదర్శనభట్టరు అయ్యవార్లంగారు శ్రీరంగము కోరుకొండ

,, ,, ఆయుర్వేదాచార్య తిరుమల పట్టెర్మయూడి రామానుజ స్వామిగారు శ్రీరామతీర్థం

,, ,, కోమాండూరి ఇళ్ళైవిల్లి శ్రీనివాస రామానుజాచార్యులుగారు బాపట్ల

,, ,, అరవిల్లి వెంకట నరసింహాచార్యులుగారు చిరుతపూడి

,, ,, ఈయుణ్ణి శేషశింగరాచార్యులుగారు అంతర్వేదిపాలెం

ఆస్థానకవులు:—

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు మాక్కపల్లి అగ్రహారం

,, ,, శ్రీమత్తిరుమలై నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార జగన్నాథ తిరువెంకటాచార్యులుగారు జగ్గయ్యపేట

,, ,, కవిత్రయమిత్ర అష్టావధాని విమర్శకశిరోమణి గొట్టుముక్కల రమాకాంతాచార్యులుగారు బాపట్ల

అధ్యక్షులు:—

౧ శ్రీ ఉ. వే. శ్రీమాన్ శ్రీశ్రీశ్రీ గంజాం స్వామి పరమహంస యజ్ఞాచార్య వైదిక కళాభూషణ సుధీరత్న ప్రవచన ప్రభాకర ప్రాకారపురి భట్టర్ శ్రీరామాచార్యులుగారు — సికింద్రాబాదు

౨ ,, ,, పాంచరాత్రాగమ తత్త్వజ్ఞ అప్పి నరసింహాచార్యులుగారు — హైదరాబాదు

౩ ,, ,, పాంచరాత్ర శాస్త్రవేత్త తిలకమర్రి శ్రీనివాసాచార్యులుగారు — హైదరాబాదు

అధినేతలు:—

శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఆస్వాదిత శ్రీరామాయణ పీయూష: జనార్యులు

ఫలభాక్కులు:—లోకస్థులందరు

అహింస	ఆస్తిక్యము	ఆదరణము	అనుష్ఠానము
సత్యము	సహనము	సమత్వము	సమన్వయము
వినయము	విశుద్ధత	విలక్షణము	విశ్వకల్యాణము

(విశిష్టత)

ఇప్పటికే ఈ క్రతువునకు ఆహ్వానించ బడిన జీయర్ స్వాములవార్లు.

౧ శ్రీ మత్పరివ్రాజకాచార్య పరమహంసేత్యాది బిరుదాంకితులగు శ్రీశ్రీశ్రీ శ్రీ ఉ. వే. ప్ర. వానమామలై జీయర్ స్వామివారు — నాగానేరి

౨ శ్రీ ఉ. వే. ప్ర శ్రీమాన్ శ్రీరంగనారాయణజీయర్ స్వామివారు — శ్రీరంగం

౩ ,, ,, శ్రీయతిరాజ జీయర్ స్వామివారు — మేల్ కోట

౪ ,, ,, అష్టాగ్రియమణవాళ జీయర్ స్వామివారు — కాంచీపురం

౫ ,, ,, పరకాలజీయర్ స్వామివారు — మైసూర్

౬ ,, ,, అహోబలమఠ జీయర్ స్వామివారు — తిరునల్లూరు

౭ ,, ,, సంపత్కుమార యతిరాజజీయర్ స్వామివారు

౮ ,, ,, తిరుపతి పెద్దజీయర్ స్వామివారు

౯ ,, ,, తిరుపతి చినజీయర్ స్వామివారు

మిగత ఆచార్య పురుషులు, పీఠస్థులు మఠాధిపతులు, పండిత ప్రకాండులు కూడ వేంచేయ ఆహ్వానించబడుచు నున్నారు.



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ

పుష్యమాస పండిత పరిషత్సమావేశము

పాలకొల్లు — పశ్చిమ గోదావరిజిల్లా.

శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామివారి దేవస్థానము, (చిన్న గోపురము)

ఆహ్వాన పత్రిక

స్వస్తి శ్రీ విరోధినామ సంవత్సర పుష్య బ ౧౪ర మంగళవారం మొదలు మూడుదినములు (17-1-1950 లగాయతు 19-1-1950వరకు) పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు గ్రామములోని శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామివారి సన్నిధియందు, శ్రీ ఉ. వే. శ్రీమాన్ ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి కో. కం. రంగాచార్యులు స్వామివారి అధ్యక్షతను, శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ హేమంతర్తు పండిత పరిషత్ సమావేశము జరుగును గాన తప్పక దయచేయ ప్రార్థన గోరుచున్నాము.

ఇట్లు

పలాడి చిన రామలింగయ్య	ఆహ్వాన సంఘాధ్యక్షులు	సింహాద్రి సత్యనారాయణమూర్తి	
రేపాక శేషావతారం	ఆహ్వాన సంఘోపాధ్యక్షులు	ఇమ్మిడి సత్యనారాయణ	..
రేపాక రంగయ్య	ఆహ్వాన సంఘ కార్యదర్శి	పోకల భావన్నారాయణ	..
మోటమర్రి సుబ్బారావు	ఆహ్వాన సంఘ సహాయకార్యదర్శి	పినిశెట్టి వెంకటేశ్వరరావు	..
బంగారు మాణిక్యం	ఆహ్వాన సంఘ కార్యనిర్వాహకసభ్యులు	గుణ్ణం మంగయ్యనాయుడు	..
మాచేపల్లి వెంకటరత్నం	..	రేపాక రామలింగయ్య	..
వెంకటరత్నం	..	రేపాక వెంకటరత్నం	..

కార్యక్రమము

ప్రతిదినము ఉదయము గం॥ 6-0 లగాయతు గం॥ 6-45 వరకు శ్రీ భగవద్విషయ కాలక్షేపమున్ను

ప్రతిదినము ఉదయము గం॥ 6-45 లగాయతు గం॥ 7-45 వరకు తిరువీధి ప్రభోత్సవమున్ను

ప్రతిదినము ఉదయము గం॥ 8-0 లగాయతు గం॥ 10-30 వరకు

సాయంకాలం గం॥ 4-0 లగాయతు గం॥ 6-30 వరకు పండితోపన్యాసములున్ను

ప్రతిదినము మధ్యాహ్నం గం॥ 2-0 లగాయతు గం॥ 3-30 వరకు

స్త్రీలకు మాత్రము ప్రత్యేక విదుషీమణులు ఉపన్యాసములున్ను

ప్రతిదినము రాత్రి గం॥ 8-30 లగాయతు గం॥ 9-30 వరకు భగవద్విషయము కాలక్షేపము తిరునామ సంకీర్తనమున్ను జరుపబడును.

ప్రతిదినము మధ్యాహ్నము గం॥ 2-30 లగాయతు గం॥ 3-30 వరకు మాత్రము సంస్కృతభాషలో ఉపన్యాసములు జరుగును.

వేదాంతపరీక్షలు

ప్రతిదినము మధ్యాహ్నములయందు వేదాంత పరీక్షలు జరుపబడి ఉత్తీర్ణులైన విద్యార్థులకు "సీతాందేవి స్మారక" బహుమతులు బిరుదులు యివ్వబడును. గాన విద్యార్థులందర విందు పాల్గొన గోరుచున్నాము.

ఉపన్యాసకులు

1 శ్రీ శ్రీ శ్రీ పరమహంస పరివ్రాజకాచార్యవర్య యదుగిరి సంపత్కుమార యతిరాజ జీయర్ స్వామివారు.

2 శ్రీ శ్రీ శ్రీ సీతారామ యతీంద్రులవారు

3 శ్రీ శ్రీ శ్రీ ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి, కోయిల్ కందాడై రంగాచార్యులుగారు — వరంగల్లు.

4 న్యాయవేదాంత వాచస్పతి శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. రామానుజాచార్య స్వామివారు — వరహాపురం

5 శ్రీ ఉ. వే. శ్రీమాన్ కొంతలూరు వెంకటాచార్యులుగారు — పాలకొల్లు

6 శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు — కోరుకొండ

7 శ్రీ ఉ. వే. శ్రీమాన్ పరాశర సుదర్శన భట్టర్ అయ్యవార్లంగారు — ,,

8 శ్రీ ఉ. వే. శ్రీమాన్ శ్రీ తి. పు. ధర్మాచార్యులుగారు — ఏడిద

9 శ్రీ ఉ. వే. శ్రీమాన్ శ్రీ తి. పు. వెంకటాచార్యులుగారు — మాధవరం

10 శ్రీ ఉ. వే. శ్రీమాన్ గు. వెంకట నరసింహాచార్యులుగారు — గెద్దనాపల్లి

11 శ్రీ ఉ. వే. శ్రీమాన్ ప. గోపాలకృష్ణమాచార్యులుగారు — మంగళంపాడు

12 శ్రీ ఉ. వే. శ్రీమాన్ కవిరత్న గుడిమెళ్ళ రామానుజాచార్యులుగారు — ముక్తికల్లి

13 శ్రీ ఉ. వే. శ్రీమాన్ కోమాండూరు ఇళైవిల్లి వెంకటాచార్యులుగారు — కాళ్ళకూరు

14 శ్రీ ఉ. వే. శ్రీమాన్ మొలుగు రామానుజాచార్యులుగారు — ముగ్గుళ్ళ

15 శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. కుమార రామానుజాచార్యులుగారు — తాటిపర్తి

16 శ్రీ ఉ. వే. శ్రీమాన్ తూపురాణి వెంకటాచార్యులుగారు — తిరుపతిపురం

17 శ్రీ ఉ. వే. శ్రీమాన్ ఈ. రాఘవాచార్యులుగారు — వరహాపురం

18 శ్రీ ఉ. వే. శ్రీమాన్ ఆరవిల్లి అళహశింగరాచార్యులుగారు — పాలకొల్లు

19 శ్రీ ఉ. వే. శ్రీమాన్ అ. చి. శ్రీమన్నారాయణాచార్యులుగారు — అర్తమూరు

విదుషీమణులు

శ్రీమతి అమరవాది లక్ష్మీనరసమ్మగారు

శ్రీమతి మరింగంటి రంగనాయకమ్మగారు

శ్రీమతి సంపూరి ఆనందమ్మగారు

శ్రీమతి వ. చ. కొమారమ్మగారు

శ్రీమతి మండపాక రామానుజమ్మగారు

శ్రీమతి రామినీడి రామాయమ్మగారు

శ్రీమతి మరింగంటి సీతమ్మగారు

శ్రీమతి క. కొమారమ్మగారు

శ్రీమతి కొళ[illegible]రి చూడికుడుత్తమ్మగారు



ఆచారములు ఆరోగ్యసాధనములు

ఆయుర్వేద మహోపాధ్యాయ ఆయుర్వేదభాస్కర వైద్యవిద్యానిధి

పండిత తి. క. రామానుజస్వామిగారు శ్రీ నాసిక్షేత్రం.

"సర్వాగమానా మాచారః ప్రథమం పరికల్ప్యతే ఆచారప్రభవో ధర్మో ధర్మస్య ప్రభురచ్యుతః" అను నీమహాభారత వచనము ఆచారమునకు ప్రాధాన్యమిచ్చుచున్నది. అట్టి ఆచారమెట్టిదని నిరూపించినప్పుడు "వర్ణాశ్రమాచారవతా పురుషేణ పరఃపుమాన్ విష్ణురారాధ్యతే పన్థా నాన్యత్తత్తోషకారకః" అను విష్ణుపురాణ వచనము వలనను శ్రౌతం కర్మనచే చ్ఛక్తః కర్తుం స్మార్తం సమాచరేత్। తత్రాప్యశక్తః కరణే సదాచారం లభేద్బుధః॥ 'ద్విజత్వస్య వృత్తమేవ తు కారణమ్॥' అను వ్యాసవచనము వలనను నాచారమనగా వర్ణాశ్రమోచితమగు మంచి నడతయే యని నిశ్చయింపబడి నట్లగపడుచున్నది. (దీని కుపష్టంభకముగా "వృత్తం యత్నేన సంరక్షేద్విత్తమేతి చ యాతి చ। అక్షీణో విత్తతః క్షీణో వృత్తతస్తు హతో హతః. సదాచారహీనః హతః సర్వకృత్యేషు బహిష్కృతః" అని పై శ్లోకము నందలి యుత్తరార్థమును వ్యాఖ్యానము చేయుచు సద్వృత్తమే సదాచారమని గ్రంథకర్త నిశ్చయించెను.

వసిష్ఠస్మృతి యందు 'శ్రుతి స్మృతి విహితో ధర్మః' "తదలాభే శిష్టాచారః ప్రమాణమ్" "శిష్టః పునరకామాత్మా" అను సూత్రముల వలన శ్రుతి స్మృతి చోదితమైనది ధర్మమనబడు ననియు, నట్టి శ్రుతిస్మృతులచే సాక్షాత్తుగా విధింపబడకుండినను కామరహితులగు శిష్టుల యాచారము (నడత) కూడ ధర్మతుల్యమగు ననియు నిరూపింపబడుచున్నది.

ఈ విషయమున నస్మదాచార్యులును కనిష్ఠ శ్వశురులు నగు శ్రీమాన్ మహామహోపాధ్యాయ కన్దాడై భావనారాయణాచార్యస్వామివారు తముచే రచింపబడిన 'గృహ్యసూత్రార్థ దర్శని' యను నాపస్తంబగృహ్యసూత్రవ్యాఖ్యానమున 'అథకర్మాణ్యాచారాద్యాని గృహ్యన్తే' అను సూత్రమును వ్యాఖ్యానము చేయు సందర్భమున నిట్లు వివరించిరి. "ఆచారాత్ –ఆచర్యత ఇత్యర్థకో భావఘఞన్తో ఉయమాచారశబ్దః. అత్ర త్వ ఆఙోభివ్యాప్తి ద్యోతకః, తథాచ సర్వదేశ కాలావచ్ఛేదేనా విగీత వృత్తిభిర్వైదిక వృద్ధైర్క్రియమాణత్వమూల భూత ప్రత్యక్ష శ్రుత్యనుపలబ్ధే రానుమానిక శ్రుతి విషయే హేతుభూతం కర్మ సుయత్ప్రవర్తనం స ఆచార ఇత్యుచ్యతే। (అనగా నాచారపదము భావఘఞన్తమగుటచే నాచరణము(నడత)ను బోధించును. చర ధాతువుతో గూడిన 'ఆఙ్' అను నుపసర్గ అభివ్యాప్తిని ద్యోతింపజేయును. కాబట్టి సర్వదేశ సర్వకాలము లయందును నియమితమనోవృత్తులై నిందింపరాని నడతగల వైదికవృద్ధులచే

నాదరింపబడి, ప్రత్యక్షమగు వేదవిధి, తనను గూర్చి కనబడకున్నను వెనుక జెప్పబడిన వైదిక వృద్ధుల యాచరణమువలన ననుమానింపబడిన శ్రుతికి హేతువగు కర్మప్రవృత్తియే యాచార శబ్దముచే జెప్పబడుచున్నదని తాత్పర్యము.

ప్రత్యక్ష శ్రుతిచోదితమైన సద్వృత్తము ధర్మమనియు పెద్దలనడతవలన నూహింపబడిన శ్రుతిచోదితముగా నెంచబడు సదాచారము, ఆచారమనియు నట్టియాచారము ధర్మముకంటె ముఖ్యమనియు దెలుచున్నది. "ధర్మజ్ఞసమయః ప్రమాణం వేదాశ్చ" అనికదా పెద్దలు చెప్పుదురు.

ఆచార్య పదార్థము

"ఆచినోతిహి శాస్త్రార్థాన్| పరానాచారయత్యపి| స్వయమాచరతే యస్తు ఆచార్యస్స ఉచ్యతే" అని యాచార్య పదనిరుక్తి కనబడుచున్నది. అనగా శాస్త్రార్థములనువివరింపుచు నట్టివానిని దామాచరించి యితరుల నాచరింపజేయువారాచార్యులని యెల్లప్పుడు జెప్పబడుదురని భావము. మన్వాది ధర్మశాస్త్రములలో నాచార్యుడు ఉపనయనాది సంస్కారపూర్వకముగా సదాచారోపదేశము చేయువాడని చెప్పబడెను.

— ఆచారము లెన్ని —

ధర్మములు శ్రుతిచోదితములగు యజ్ఞయాగాదులును, "సకలంజం భక్షయేత్" "న సురాం పిబేత్" "నానృతం వదేత్" ఇత్యాది ప్రత్యక్షశ్రుతి చోదితములగు కలంజభక్షణ నిషేధాదులను గూర్చి మనము తెలిసికొంటిమి. ఇంతకంటె భిన్నములైన ప్రత్యక్షశ్రుతులు లేకున్నను శిష్టులచే నాచరింపబడి మన్వాది స్మృతికారులు తమగ్రంథములలో జేర్చి చెప్పుచుండిరనియు, పరమ్పరాయాతములై గృహ్యములలో గూడ బోధింపబడనివియునగు సద్వృత్తములాచారములని తెలిసికొనవలెను. ఇట్టివి బ్రాహ్మముహూర్తమున లేచుట మొదలు రాత్రి నిద్రించువరకు నిత్యమాచరింపబడు నాచారవిశేషాచారములును, నైమిత్తికాములయందు విశేషించి యాచరించినట్టి యాచరణములును నైయున్నవి. "ఇత్యాచారస్సమాసేన" అనిదినచర్యాధ్యాయాంతమున వాగ్భటుడు గూడ నిత్యాచరణము నాచారమని జెప్పియున్నాడు.

ఆరోగ్యనిర్వచనము

"రోగాస్తు దోషవైషమ్యం| దోషసామ్యమరోగతా" అను వాగ్భటవచనమునుబట్టి వాత- పిత్త కఫ రూపములగు శారీర దోషములయొక్క వృద్ధిహ్రాస రూపములగు విషమస్థితి రోగమనియు, సమావస్థ యారోగ్యమనియు దెలియుచున్నవి. వాతపిత్త కఫములనెడు దోషములనెడు దోషములు ఆహారవిహారముల వలన శరీరములో నియతావస్థగాని, వృద్ధిహ్రాసములు గాని యేర్పడుచున్నవి. "ఆహారశయనబ్రహ్మచర్యైర్యుక్త్యా ప్రయోజితైః| శరీరం ధార్యతే నిత్యమాగారమివ ధారిణైః", అను చరకవచన మిచ్చట ప్రమాణము. అట్టివిషమస్థితియే రోగకారణము, సమావస్థయే యారోగ్య కారణము.

మఱియు కేవలశరీరమునకే కాక మనస్సునకు గూడ క్రిమిదోషాదులు కలిగినప్పుడు రోగములు కలుగుననియు, అట్టిదోషములు రజస్సు తమస్సు

భక్తి నివేదన

గలుగునవి యనియు "వాయుః పిత్తం కఫశ్చోక్తః శారీరో దోషసంగ్రహః। మానసః పునరుద్దిష్టో రజశ్చ తమ ఏవచ"॥ అను చరక వచనమును బట్టి స్పష్టమగుచున్నది. ఆర్షమగు నాయుర్వేదసిద్ధాంతము నారోగ్య రక్షణము మొదటిదిగాను రోగ చికిత్స రెండవదిగాను నిర్దేశింపబడినది. మొత్తముపైన "ధాతుసామ్యక్రియా చోక్తా తంత్రస్యాస్య ప్రయోజనమ్" అను చరక వచనమును బట్టి వాతాది సామ్యావస్థను గలుగజేయుట యాయుర్వేద ముఖ్య ప్రయోజనముగా జెప్పబడినది. కావున శరీరమునకు గాని మనస్సునకు గాని దోషముల వైషమ్యమును బట్టి వచ్చిన స్వాస్థ్యము లేకుండుటయే యారోగ్యమని తెలియుచున్నవి

ఆచారములకు ఆరోగ్యమునకును గల సంబంధము

ఇదివరలో జెప్పబడిన యాచారములకును నారోగ్యమునకును నేమి సంబంధము కలదని విచారించినప్పుడు "సత్యం హితాహార విహార సమీక్ష్యకారీ విషయేష్వసక్తః। దాతా సమః సత్యపరః క్షమావానాప్తోపసేవీ చ భవత్యరోగః" అనునట్టి వాగ్భట వాక్యము వీనికత్యంత సంబంధ మున్నట్లు స్పష్టపరచుచున్నది.

సేవించుటకు కటువైనను సుఖపర్యవసాయి యగునట్టిది హితము. అట్టి హితాహారము హితవిహారములను సేవించుచు నట్టి సేవనమున కనుకూలమగు విమర్శనగు బుద్ధితో నట్టి పనియు యొనను చేయుచు "ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః" అనునట్లు చక్షురాదీంద్రియములదము కిచ్చ వచ్చినట్లు నడువ నిచ్చినచో పైన చెప్పిన హితసేవనమునకు విరోధము కలుగును. కావున వానికి లొంగక వానిని లొంగదీయుట శారీరమగు నారోగ్యమునకు ముఖ్యసాధనము.

దాతయనగా స్వస్థుడైనను తనకుగల్గినచో దానిని నర్హుల కిచ్చువాడు. సమస్త భూతముల యందును శతృమిత్ర భావమును వదలి సమానదృష్టియుంచు వాడు సముడు. తానెరిగిన దానిని దాపక నొరుల కెఱుకపఱచువాడు. సత్యపరుడు. తనకు శక్తి యున్నను ఇతరుల యపరాధము నోర్చిన దానికి తగిన ప్రతిక్రియను దలపని వాడు క్షమావంతుడు. ఇట్టి దాతృత్వము మొదలైనవి మనోదార్ఢ్యమునకు హేతువులై రజస్తమస్సుల కెడమీయని వగుటచే మానసారోగ్యమునకు హేతువులు.

ఆప్తుల నెల్లప్పుడు విడువకుండుట శుభయవి థారోగ్యములకు ముఖ్య హేతువు. ఆప్తులనగా యేషాం త్రికాల మమలం జ్ఞాన మవ్యాహతం సదా అప్తాః శిష్టాశ్చ విబుదాస్తేషాం వాక్యమసంశయం అనునట్లు త్రికాలజ్ఞాన సంపన్నులైన ఋషితుల్యులు. వారిమాటలలో దబ్బబ్బులుండవు అట్టివారి నెల్లప్పుడు విడువనందున దనవడతలో భ్రంశము కలుగక నారోగ్య భాగ్యమెల్లప్పుడు హస్తగతమై యుండును.

కావున నారోగ్యమునకును మంచినడతకును మిక్కిలి సంబంధమున్నదని దెలసి కొంటిమి. కాని ప్రతియాచారభాగ మొక్కొక్క యారోగ్యభాగమునకు కారణమగుచున్నదని ప్రత్యేకముగా జెప్పినగాని యిప్పటి హేతువాదులకు దృప్తి కలుగజాలదు. కనుక నిత్యవృత్తములలో

గొన్ని టికీని నైమిత్తిక వృత్తములలో గొన్ని విశేష భాగములకును నాదెలిసినంత వరకు విన్నవింతును.

బ్రాహ్మముహూర్తోత్థానము—దానివలనిలాభము

అందుమన్మొందు ప్రతివారును వేకువనే నిద్ర నుండి మేల్కాంచుట మొదటికృత్యము. దానికి గాలనియమము!! మన ధర్మశాస్త్రములలో "బ్రాహ్మేముహూర్తే ఉత్థాయధర్మార్థ వనుచింతయేత్" అనిమనుస్మృతి మొదలగు వానియందును, "శ్రీబ్రాహ్మే ముహూర్తే ఉత్థాయచింతయే దాత్మనోహితమ్" అని యాజ్ఞ్యవల్క్యస్మృతి యందును జెప్పబడినది.

ఇక నారోగ్యశాస్త్రమగు నాయుర్వేదమందు గూడ "బ్రాహ్మే ముహూర్తే ఉత్తిష్ఠేత్స్వస్థో రక్షార్థ మాయుషః" అనివాగ్భటుని యష్టాంగ హృదయమున బ్రాహ్మముహూర్తోత్థానమాయుస్సును రక్షించు కొనుటకుపయుక్తమని చెప్పబడెను. బ్రాహ్మముహూర్తమనగా రాత్రియు పవలును సమముగనుండు శరద్వసంతకాలము. ఆరాత్రి చతుర్థయామమునందు నాల్గుగడియలు యుండగా నారంభించి రెండుగడియల కాలము. బ్రహ్మమనగాపరబ్రహ్మమును వేదమును నగు అవి యీకాలమున దలంపబడి పరబ్రహ్మధ్యానము కనుకూలమగు నదియు, నట్టి దానిని బోధించు వేదము నుపదేశించుటకును ముక్తి యగు నదియు నగుముహూర్తమగుటచే దీనిని బ్రాహ్మముహూర్తమని నాదెదరిని యరుణదత్తుడు పైని వాగ్భటవాక్య వ్యాఖ్యానమందు వ్రాసి యున్నాడు.

ధ్యానము జ్ఞానరూపమగుట నట్టిజ్ఞానమునకు సత్వగుణము ప్రధానమైయుండుటచే నట్టి సత్వ గుణమునకు రజస్తమస్సుల యాటంకము లేనప్పుడు మనస్సు చలింపక జ్ఞానమున కనుకూలము గానుండును. అట్టిదాకాలమున నుండును. ఏలననగా :—"అన్నమయం హి సోమ్యమనః" అను ఛాందోగ్య వాక్యమునసుసరించి యాహారము మనస్సు నకు పోషకమగును. అట్టియాహారము పూర్తిగా శరీరమునందు జీర్ణించి వాతాది దోషములకు సమావస్థ కలుగజేయు కాలమగుటచే మనస్సునకు రజస్తమస్సుల యాటంక ముండదు. "సత్వబహుల మాకాశమ్, రజోబహులో వాయుః, సత్వరజో బహులోగ్నిః, సత్వతమో బహులా ఆపః, తమోబహులాపృథివీ" అను సుశ్రుత వచనమును బట్టి పంచభూత వికారమగు నాహార మందలి పృథివ్యాధివాయ్వంత మయిన యాయాభాగములు పంచభూతవికారమగు శరీరము నందలి యాయాభాగము నందలి ధాతువులలో చేరిన పిమ్మట నద్దానిలో నాకాశభాగము మాత్రముండి మనస్సునకు తేజము నిచ్చును.



నారీవిభాగము

"జిహ్వే కీర్తయ కేశవం"

శ్రీమతి సౌ॥ కందాళ తాయారమ్మగారు

(శ్రీరామతీర్థం)

ప్రపంచమున "దుర్లభో మానుషో దేహో దేహినాం క్షణభంగురః' అని చెప్పిన విధముగా ప్రాణులకు క్షణభంగురములైన మనుష్యదేహము లభించుటయే దుర్లభము. ఏమనగా? యద్బ్రహ్మనియుతా అన్న ప్రకారముగా అనేక బ్రహ్మకల్పములందు ఎడతెగకుండా అనుభవించినా నశించని పాపము ఈలోకమందు ప్రాణి క్షణములో సంపాదించును. అట్టి పాపమువలన 'వాచికైః పక్షి మృగతాం మానసై రంత్యజాతితాం' అని చెప్పినవిధముగా నరుడు వాక్కుచే నాచరించిన పాపము వలన పక్షిజన్మము గాని మృగజన్మముగాని పొందును. మనస్సుచే నాచరించిన పాపమువలన చండాలజన్మము పొందును శరీరముచే నాచరించిన పాపమువలన స్థావరజన్మ పొందును. కనుక మనుష్యజన్మ లభించుటయే దుర్లభము. ఏదియో సుకృతమువలన దుర్లభమైన మానవజన్మ, లభించిన చేతనులు, తమను భగవంతుడు సృజించిన దానికి ప్రయోజనము లభింపవలెను. జన్మకు ప్రయోజనము "విచిత్రా దేహసంపత్తిః" అన్నవిధముగా హస్తపాదాదులతో కూడుకొని యున్న విచిత్రమైన యీదేహమును సర్వేశ్వరుని విషయమై వినియోగపరచుటయే కదా! ఈవిషయమునే కులశేఖర పెరుమాళ్ తాము సాయించిన ముకుందమాలలో "జిహ్వే కీర్తయ కేశవం, మురరిపుం చేతో భజ శ్రీధరం పాణిద్వంద్వ సమర్చయ, అచ్యుతకథాః శ్రోత్రద్వయ త్వం శృణు। కృష్ణం లోకయ లోచనద్వయ హరే ర్గచ్ఛాంఘ్రియుగ్మాలయం। జిఘ్ర ఘ్రాణ ముకుంద-పాదతులసీం, మూర్ధన్నమాధోక్షజం। అనిసాయించిరి. జిహ్వే కీర్తయ కేశవం :_ఓనాలుకా! నీ కర్తవ్యము మధుర పదార్థములను భుజించుట కాదు శ్రియఃపతితిరునామముల సంకీర్తనము చేయుటయే' కనుక, నీలమేఘ-నిభ మంజనపుంజ శ్యామకుంతలం అన్నట్లుగా వేంచేసియున్న స్వామిని గూర్చిసంకీర్తనము చేయుము. అదియేనీకుపరమ ప్రయోజనము. మురరిపుం చేతోభజ:-ఓమనస్సా!

కర్తవ్యము శబ్దాదివిషయములను తలంచుట కాదు. ఆ సర్వేశ్వరుని హృదయమున ధరించి, ఆకల్యాణ గుణ చేష్టితములను ధ్యానించి తరించుటయే కావున మనసై రిని సర్వదా భజించుము శ్రీధరం పాణిద్వంద్వ సమర్చయ:— హస్తద్వయమా నీ కర్తవ్యము ఇతరులను పూజించుట కాదు. దేవనాంబెరుమానుక్కలాల్ పూవుం పూశైయుం అని ఆళ్వారులు పాడినారు దేవతలను చేతనాచేతనప్రపంచమును సృజించుటకు నాభికమలమందు చతుర్ముఖ బ్రహ్మను సృజించినట్టి దేవదేవుడైన స్వామికి తప్ప మరియొకనికి పుష్పములు పూజయు తగునా? పుష్పములచే పూజించుటకు శ్రియఃపతి తప్ప మరియొకరు అర్హులు కారు.

కావున పాణిద్వంద్వమా దివ్య మంగళ విశిష్టుడైన శ్రియఃపతిని సేవించుటయే నీ పరమార్థము. అచ్యుతకథాః శ్రోత్రద్వయత్వం శృణు కర్ణద్వందమా ఇతర ప్రసంగములను వినుట నీ కర్తవ్యము కాదు. అనంతకల్యాణ గుణ పరిపూర్ణుడైన సర్వేశ్వరుని గుణగణములను విని ఆనందించుటయే. కనుక అచ్యుతుని కథల వినుము. కృష్ణం లోకయ లోచనద్వయ:— నేత్రద్వందమా, నీ కర్తవ్యము ఇతరములను చూచుట కాదు. పుంసాం దృష్టి చిత్తాపహారిణం అని సహజంగా స్త్రీలు పురుషుల్ని చూచి మోహించుటయో లేక పురుషులు స్త్రీలను చూచి మోహించుటయో కాని పురుషులను పురుషులు మోహింపజాలరు. శ్రీరామావతారమందు పెరుమాళ్ళు దండకారణ్యంలో సంచరిస్తున్నపుడు స్వామి శ్రీ సౌందర్యం సౌకుమార్యం చూచి ఆహా! ఏమి ఈ సౌందర్యం? ఇట్టిపురుషుని అనుభవించునప్పుడు కదా! మన తపస్సునకు సాఫల్యం అని జితేంద్రియులైన మహర్షుల మనస్సు చలించి [illegible] గావారు రావణ వధానంతరము [illegible] రూఢులై సేవించేయు అపుడు ఋషులందరు వారి ననుసరించి స్వా[illegible] దేవరవారి విశ్లేషమును సహింపజాలము. ఒక్కలి ఆ[illegible] స్వామి వారి అభిలాషను గ్రహించి [illegible] కారమున మీ అభిలాష నెరవేర్చెదనని తాను కృష్ణావతారమెత్తి ఋషుల నందరను గోపిమార్లగా అవతరింపజేసి వారి మనోరథమును పూర్తిగా నెరవేర్చిరి. అటువంటి జితేంద్రియులైన ఋషుల మనస్సునకుడా చలింపజేసే భగవంతుని సౌందర్యముకంటె నీకు కోరదగిన దేదియు లేదు. కావున శ్రీకృష్ణుని సౌందర్యమును అనుభవించుము. హరేర్గాచ్ఛాంఘ్రి యుగ్మాలయం:— పాదద్వంద్వమా! నీకు కర్తవ్యము నీకిష్టమైన వాంఛకు వెళ్లుట కాదు; ఆశ్రితవాత్సల్యైకజలధి యగు శ్రియఃపతి ఆలయమునకు వెళ్లుటయే నీ కర్తవ్యము. జిఘ్ర ఘ్రాణ ముకుంద పాదతులసీం:— ఓనాసికా! నీకు ఇతరములగు సుగంధద్రవ్య[illegible]ల నాఘ్రాణించుట కర్తవ్యము కాదు. ఆ సర్వేశ్వరుని తిరువడిగళ్ళపైనుండు తిరుత్తుళాయి పరిమళము నాస్వాదించుటయే మూర్ధన్నమాధోక్షజం:— ఓ శిరస్సా నీకు ఇతరములైన క్షుద్ర దేవతలకు నమస్కరించుట కర్తవ్యము కాదు. "శ్రీపతికాయిక మ్రొక్కని శిరము శిరమా" అన్నట్లు దయాసముద్రుడైన భగవంతుని నమస్కరించుటయే నీ కర్తవ్యము. గాన అధోక్షజునకు నమస్కరింపుము.

(అని ఆయా అవయవముల సృష్టికి ప్రయోజనము భగవంతుని విషయమై ఉపయోగ కరిముటయే అని సూచించిరి కదా కులశేఖరులు. అయినను ఈ జీవుడు భగవంతునితో సమానమైన ఆనందమును అనుభవించుట కిష్టుడై నప్పటికి తనస్వరూపము తెలియలేక దేహేంద్రియములన్ని విషయపరం చేసి స్వాజ్ఞానం నశించి ప్రకృతి వశ్యుడై యుండ శ్రియఃపతియు ఈ జీవుడు తనతో సమానమైన ఆనందం అనుభవించుట కిష్టుడయ్యు తన స్వరూపం తెలిసుకోలేక దుఃఖిస్తున్నాడే అని అవ్యాజమైన కరుణతో దేహేంద్రియజ్ఞానముప్రసాదించాడు. దానినవలంబించి కూడా మనము ప్రకృతి వశ్యులమై స్వరూపజ్ఞానం నశించి ఇంద్రియాల్ని విషయపరంజేసి వానియందే ఎక్కువ ప్రీతి కలిగి వాని వలన కలిగిన పాపపుణ్యములవలన తిరిగి జన్మను పొందుచున్నాము. ఈ దేహమే జీవునికి అపారమోక్ష [illegible] ఇచ్చేది. ఈదేహమే మహాభయంకరమైన నరకానుభవము కలిగించేది. ("ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్॥ అని శ్రీకృష్ణపరమాత్మ సూచించినట్లు తనకు తానే బంధువు. తనకుతానేశత్రువు. ఈశరీరమే మనకు శత్రువు. ఈశరీరమే మనకు మిత్రము. తనను తానే ఉద్ధరించుకొనవలెను. తనను నశింప జేసుకొనరాదు.) దీనిని తెలిసుకొని మనమందరము మన దేహేంద్రియాదులను, స్వరూపానురూపముగా భగవంతుని యందు వినియోగించుటయే మన కర్తవ్యము. మనముప్రకృతి వశ్యులమగుట వలన ఇంద్రియములు నష్టపడి భగవదనుగ్రహము చేయలేక పోయినను ఒకసారి జిహ్వాగ్రే [illegible] చిన "హరిర్హరతి పాపాని దుష్టచిత్తైరపి స్మృతః అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవ హి పావకః" అన్నట్లు మన పాపములు నష్టపరి [illegible] కదా [illegible]. నాడు స్మరణమాత్రము చేత పాపములన్నిటిని పోగొట్టిన విధము అజామిళుని విషయంలో కనబరచినారు (అజామిళుడు తనజీవిత కాలములో అన్నియు పాపకార్యములే గాని పుణ్యకార్యమొక్కటికూడా ఆచరించి యెరుగడు పుత్రుని యందలి ప్రేమచే "నారాయణా" అని పిలచి ప్రాణములను వదలెను. వెంటనే యమదూతలు రాగా శ్రియఃపతియు తన నామమును స్మరించుటచేత వానియందు కటాక్షముకలిగి తన కింకరులను బంపి, నిర్హేతుక జాయమాన కటాక్షముతో వాని పాపములన్నిటిని నశింపజేసి పరమపదము కటాక్షించెను). కాబట్టి ఒక్కసారి ఆయన నామమును స్మరిస్తే మనకు భవతరణ మవుతుంది. ఆయన దివ్యనామము ననుసంధించుటయో లేనా ఒకసారి ధ్యానించుటయో లేక స్వామికోవెలకు వెళ్లుటయో, ఆయన కల్యాణగుణములను వినుటయో మన శరీరము లభించినందుకు పరమప్రయోజనముగా తలంచి, చివరకు ఒక ఇంద్రియమును ఆయన యందు వుపయోగపరచినను ఆ శ్రియఃపతి మనలను ఈ సంసార బంధమునుండి విముక్తులను చేసి పరమపదమును కటాక్షించును. కనుక దుర్లభమైన మనుష్యదేహము లభించిన ప్రతిప్రాణియు తమ అవయవములన్నిటిని భగవత్పరముగా సమర్పించుట, ఆ అవయవములను లభించినందుకు, మనుష్యజన్మ లభించినందుకు ప్రయోజనము అని విన్నవించుచున్నాను.

ప్రహ్లాదుని హరిభక్తికోపన్యాసము

దర్భ్యూరి కమల, విశాఖపట్టణము.

సంసారము ఒక ఘోరసముద్రము. ఇందు భార్యపుత్రులు అను చేపలచేతను, క్రోధము, తృష్ణ అను పెద్దతరంగములతోను, తాపత్రయము అను సుడిగుండముతోను నిండియున్నది. ఈ సంసారసముద్రమును దాటవలెనన్న బహు కష్టము. కావున ఈసంసారసముద్రమును దాటుటకు విష్ణుసేవ యను తెప్పలేనిదే దాటలేము. ఈమహాసముద్రమును ప్రహ్లాదుడు విష్ణుసేవయను తెప్పచేదాటెను.

ప్రహ్లాదుడు హిరణ్యకశిపుడను దానవరాజు కుమారుడు. హిరణ్యకశిపునకు జితేంద్రియులైన నలువురు కొడుకులు పుట్టిరి. అందు సర్వసద్గుణమూర్తియైన ప్రహ్లాదుడు గంజాయివనమందు తులసిమొక్కవలె జన్మించెను. ఇతను చిన్నతనమునుండి హరియందు లగ్నమైన మనస్సుకలవాడై యుండెను. హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుడు ఎల్లప్పుడును హరిపరాయత్తచిత్తుండై యుండుట చూచి తన కుమారుడు సురాధిరాజపదము లక్షింపక జడబుద్ధియై యుండెనని తలచి విద్యాభ్యాసమున గాని బాగుపడడని శుక్రాచార్యుని కొడుకులైన చండామార్కులను రావించి తన కుమారుడైన ప్రహ్లాదుని వారికి విద్యాభ్యాసమునకై ఒప్పగించెను.

ప్రహ్లాదుని విద్యాభ్యాసమునకై గురువులు తమవెంట తీసుకొనిపోయి తక్కిన రాక్షసబాలురతో కలిపి పాఠయోగ్యమైన పెక్కుశాస్త్రములు చెప్పిన ప్రహ్లాదుడు వానిని పెడచెవినిపెట్టి నిశ్చలమైన విష్ణుభక్తిపరిపూర్ణుండై యుండెను. ఇట్లు కొంతకాలము గడచిన పిమ్మట ఇతని తండ్రియైన హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని విద్యాభ్యాసము పరీక్షించుటకై ప్రహ్లాదుని తోడుకొని రమ్మని ఆజ్ఞాపించెను. హిరణ్యకశిపుని ఆజ్ఞానుసారము చండామార్కులు ప్రహ్లాదుని తండ్రియొద్దకు తోడ్కొనివచ్చిరి. ప్రహ్లాదుడు వచ్చిన వెంటనే హిరణ్యకశిపుడు సంతోషముతో కుమారుని దగ్గరకు తీసుకొని తన తొడపై కూర్చుండబెట్టుకొని కుమారా! నువ్వు చదివిన శాస్త్రములలో ఒకపద్యము చదివి దాని అర్థము చెప్పుమనిన ప్రహ్లాదుడు తండ్రికిట్లని చెప్పదొడగెను.

పద్యము.

ఎల్ల శరీరధారులకు నిల్లను చీకటి నూతిలోపలం
ద్రెళ్ళక మీగు నేనను మతిభ్రమణంబున భిన్నులై
పరిభ్రమింపక సర్వము న్నతనిదివ్యకళామయముంచు
విష్ణునందుల్లము చేర్చి తా నడవి నుండుట
మేలుసురాచరాగ్రణీ

అనగా శరీరమును దాల్చిన ప్రతివారును ఇల్లనే చీకటి నూతిలోకూలిపోక నీవు నేను అను

మతిచాంచల్యముతో వర్తించక సమస్తము ఆభగ
వంతుని శరీరభూతములే యని తలంపవలెను.
కావున ఓ తండ్రీ! సమస్తము భగవంతుని యంశ
ముగాన యింటిలో యుండి అహంకార మమకార
ములు కలిగియుండుట కంటెను అడవిలో యుం
డుట మేలు." విష్ణుద్వేషియును ఐహికభోగపరుడు
నైన హిరణ్యకశిపుడు ఆశ్చర్యపడి ఈ విరోధిశా
స్త్రములు ఈ బాలునకు ఎవరు చెప్పిరో కదా!
గురువు ఎట్లు చెప్పిన బాలకులు అట్లు నడువు
దురు నాకు విరోధులై వారెవరో ఇతనికి ఈ
విరోధిశాస్త్రము బోధించి యుండెదరని తలచి
కుమారుని పిలిచి "నీకీ విరోధిశాస్త్రము లెవరైన
బోధించిరా? లేక నీయంతట నీకే కలిగెనా అని
అడిగిన ప్రహ్లాదుడు తండ్రికిట్లని ప్రత్యుత్తర
మిచ్చెను.

"తండ్రీ! భగవద్ధ్యానము ఒకరు చెప్పిన
వచ్చునది కాదు. అనేకమంది కటికచీకటితో సమా
నమైన గృహమందుపడి అనేకమైన సుఖములకు
లోబడి యింద్రియలోలురై చచ్చుచు పుట్టు
చుందురు. ఇట్లనేక పర్యాయములు జననమరణ
ములనే పొందుచున్న వారికి విష్ణుధ్యానమును
గూర్చి ఇతరులు చెప్పినను తమంతట తమకైనను
పుట్టుట సాధ్యముకాదు." అని పలికి వెంటనే
హిరణ్యకశిపుడు ఉగ్రుడై నీ పినతండ్రిని చంపె
నని క్రోధమైనను బూనక విష్ణువును ధ్యానించు
చుంటివేల అని తండ్రి అనగా ప్రహ్లాదుడు యిట్లు
పలికెను. 'తండ్రీ! ఇనుము అయస్కాంతము వద్ద
ఎట్లు చలించునో నా మనస్సు విష్ణుధ్యానము
నందు అట్లు ఆసక్తి కలిగియున్నది, ఆదియునుం
గాక విష్ణుధ్యానింపనీక యున్న అన్యులను
త్రోసుటకే నధికముగా మదించిన నా మనస్సు
ఇంకొక దానిని గూర్చి యెట్లు మరలును." అనిన
ప్రహ్లాదుని హిరణ్యకశిపుడు ఉగ్రుడై చంపుమా
నాజ్ఞాపించిన వారు భయకంపితులై ఆసేవకులు
తప్పక చెప్పుతో విద్యనేర్పించెదమనిపల్కి తమ
వెంటకొనిపోయిరి ఇట్లు కొంతకాలము గడచిన
పిమ్మట హిరణ్యకశిపుడు విద్యాపరీక్షకై ప్రహ్లా
దుని రావించెను. నీవు ఏశాస్త్రములు చదివితి
వని హిరణ్యకశిపు డనగా ప్రహ్లాదు డిట్లనియె.
"నమస్కరించుట, సేవించుట, ఆత్మలో కలిగి
యుండుట, ధ్యానముచేయుట, పూజించుట,
భజించుట, అను తొమ్మిది భక్తిమార్గములచే
విష్ణువుని నమ్మియుండుట మంచిదని తలంచె
దను. గుడ్డివాడు శ్రేష్ఠమైన వస్తువులను
చూడని విధముగా కొందరు కర్మలచే బంధింప
బడినవారై విష్ణువును ధ్యానించరు. మరికొందరు
సర్వకర్మలు పరిత్యజించి విష్ణుసేవచేయు వారు
విష్ణుసాన్నిధ్యము పొందుదురు.

కావున విష్ణుసాన్నిధ్యము పొందవలెనన్న కర్మల
నుండి విముక్తులు కావలెను. కర్మబంధమునుండి
విముక్తి కావలెనన్న ప్రహ్లాదునివలె మనసర్వప్ర
యత్నములను విడిచి ఆ భగవంతునే నమ్మ
వలయును. ఇట్లు ఎల్లరును భగవద్ధ్యాన తత్ప
రులైయుండిన తప్పక వారికి భగవంతుడు చే
యూతనిచ్చి సంసారసముద్రమునుండి ఒడ్డునకు
చేర్చును. కావున అందరును శ్రీమన్నారాయ
ణుని స్మరణచేయుచు జననమరణములు లేని
మోక్షసామ్రాజ్యము పొందవలయును.

పిండికొద్దీ రొట్టె.

నల్లాని చక్రవర్తుల ఆండాళమ్మ

అది సాయంసమయము, సూర్యభగవానుడు ఎవరికర్మము వారే అనుభవించవలెనని తల్లిగర్భములోనికి పోవుచుండెను. అప్పటివరకు దేదీప్యమానముగా వెలిగిన ఆకాశము సూర్యవియోగముచే మొఖమెర్రబాఱి యుండెను. ప్రకృతికాంత మంచురూపమున కన్నీరు కార్చుచుండెను. చంద్రకాంతలు నల్లకలువలు మాత్రము వికసించి కిలకిల నవ్వుచుండెను.

పంచపాండవులు అప్పుడే సంధ్యావందనములు పూర్తి చేసుకొని వలయాకారముగ రెడ్డిగము వేసుకొని పంచాగ్నులవలె కూర్చుని యుండిరి. వారిపార్శ్వమున ద్రౌపతి తిరువళిక్కువలె వెలుగొందుచుండెను.

పాపము వారికీ యరణ్యవాసమునకిదే క్రొత్త అగచ్చాట్లు. అల్లారుముద్దుగ పెరిగిన అసూర్యంపశ్యలు. అయితేమాత్రం రాజసూయ [illegible] చేయుటం దుర్యోధను డసూయపడడం [illegible] సూనసోనడం పన్నెండు సంవత్సరాల [illegible] లభించడం అన్నీ వరు[illegible]

[illegible] ముకళు [illegible] [illegible] కూర్చునియుండిరి

[illegible] శ్రీకృష్ణ [illegible]

[illegible]

ద్రౌపతి [illegible] తీర్థము తెచ్చెను.

ధర్మరాజు తనకట్టుబట్టలతో ఆయనపాదములు తుడిచెను. భీము డొ ప్రక్కనున్న రాతిబండను ఆసనముగా [illegible]ంచెను. అర్జునుడు రెండు దుంపలు నాలుగు పండ్లు ఒక తాటాకు తెచ్చెను. నకులుడు ఒక పోకపాత్రతో మంచి తీర్థము తెచ్చియిచ్చెను. సహదేవుడు ఒక తాటి మట్టను తెచ్చి విసరజొచ్చెను. అందరు నిశ్శబ్ద ముగ్ధమౌనముతో తలవంచుకొని కళ్ళవెంబడి నీరు కార్చుచు చుట్టూ నిలబడియుండిరి.

శ్రీకృష్ణుడు నవ్వుచు "అంతా కుశలమే కదా" అని ప్రశ్నించెను.

ధర్మరాజు:—బావా! నీదయవలన ఏదో వేగుకు మాత్రం బ్రతికియున్నాము. ఈలోకంలో దరిద్రముకంటె మించిన బాధలేదు కదా! అదియు జ్ఞాతుల వలన కలిగినది. అందులోను శక్తియుండగా తటస్థించినది. పైగా రాజసూయ యాగఫలిత రూపముగ సంభవించినది.

సాక్షాత్తు భగవంతుడవైన నీయాజమాన్యమున మంత్రద్రష్టయైన వ్యాసమహర్షి యొక్క ఆచార్యత్వము క్రింద, ఎంతో శ్రద్ధాభక్తి—ఆసక్తులతో జరిగిన యాగమునకే ఈఫలితం ఇలాగుండగా ఇంక [illegible]కం ఎవరైన యజ్ఞయాగాదులు చేయుదురా? నీయాజ్ఞారూపమైన వేదమున కింతేనా విలువ?

శ్రీకృ:—(నవ్వుచు) బావా! నువ్వు చెప్పినదంతా నిజమేకాని ఇందులో ఒక పరమార్థము మాత్ర మున్నది సుమా! బాగనేకాని, ధర్మ[illegible]

వ్రతమేకాని, నిష్ఠయేకాని, యజ్ఞమేకాని యాగమే కాని, ప్రతివైదిక కర్మకు ముఖ్యముగ మూడు శుద్ధులుండి తీరవలెను.

౧. సంకల్పశుద్ధి

౨. మంత్రశుద్ధి

3. ద్రవ్యశుద్ధి

ధర్మస్వరూపుడవైన నీవు నాయందలి అనన్యమైన భక్తితో సంకల్పించి చేసినావు. గాన నీ రాజసూయయాగమున సంకల్పశుద్ధి ఉన్నది. వేదవేదాంగ పారంగతుడగు వ్యాసమహర్షి స్వయముగ చేయించుటవలన మంత్రశుద్ధి కూడ ఉన్నది. కాని నాయనా ద్రవ్యశుద్ధి మాత్రము నీయాగమున లోపించెనోయీ.

ధర్మ:—అదెటుల?

శ్రీకృ:—యాగధనమునకై నీవు నీతమ్ముల నలుగురను నాలుగుదిక్కులకు పంపితివికదా! వారు ఆయాదిక్కులలోని రాజులను జయించి కప్పముల తీసుకొనిరి.

ధర్మ:—అవును అదిన్యాయమే కదా. ఓడిపోయిన రాజులవద్దనుంచి కప్పములను మాత్రమే తీసికొని తిరిగి వారికే ఆరాజ్యమును నప్పగించిచేయ రాజనీతియేకదా.

కృష్ణ:—అదే ధర్మమునకాని నీతమ్ముల ఆకపము లతో మాత్రమే తృప్తి చెందలేదు. యాగమునకు అనేకముగ ధనము కావలెనని అనేకులు ఆరాజుల కోశాగారముల కొల్లగొట్టిరి చివరకు అంతఃపుర కాంతల కంఠములలోని హారములను నుంగరము ములను సహితము తీసుకొనివచ్చిరి.

అప్పుడా కాంతలు ధర్మరాజుచేయు యాగము నకై బినిచూసించిననము సుఖములతో. కుంను కన్నది. ... [illegible]

ఈ వనవాసదుఃఖమునకై దుఃఖమేల? నాయనా! ఎవరు చేసుకున్న కర్మమును వారనుభవించక తప్పదు గదా! [illegible] ... నన్నేమి చేయమందువు?'

అని శ్రీకృష్ణుడు ద్రౌపదినిన్నీ పంచపాండవులను ఆనాడు ఓదార్చెనట.

దీనివలన ప్రతి దానధర్మమునకున్ను ప్రతి సత్కార్యమునకున్ను మూడుశుద్ధులు ముఖ్యమని యు, అందులో సంకల్పశుద్ధి ప్రధానము; మంత్ర శుద్ధిప్రధానతరము; ద్రవ్యశుద్ధి ప్రధాన తమము అని తెలియుచున్నది. ఇవిలేనిలో ఆక్రియలు ఫలించవు, సరికదా ప్రత్యుత ప్రత్యవాయ జనక ములుకూడ నగును.

కనుకనే భజయతిరాజ స్తోత్రములో "మంత్ర ద్రవ్య విశుద్ధోయాగ," (అనగా మంత్రశుద్ధిద్రవ్య శుద్ధి కలదియే యాగము) అని తెలుపబడినది.

మరియు తిరుప్పావైలో అండాళుతల్లి కూడ ఈవిషయమును అతిచక్కగా వివరించిరి.

"ఐయ్యముం పిచ్చైయుం అంతనై యుం కై కాట్టి" (ధర్మమును, భిక్షను యథాశక్తిగ సమ ర్పించి' అనిరి. ఇచ్చట ధర్మము భిక్ష అనునది మిగత వ్రతములు యజ్ఞయాగాదులను పలక్షణము యథాశక్తి సమర్పించుట యనగా పై శ్రీకృష్ణు డు తెలిపిన శుద్ధిత్రయముతోను కరణత్రయ ముతోను సమర్పించి అని తాత్పర్యము ఆహా ఆండాళమ్మగారు ఎంత అర్థమును ఎంతచిన్న మాటలలో ఎటులపొందించిరో.

బందరు యతిరాజ సేవా మహిళా మండలి

తిరుప్పావు ఉపన్యాసములు

బందరునందు నూతనముగా నెలకొల్పబడిన యతిరాజ సేవామహిళా మండలి యాజమాన్యమున యేలూరు వాస్తవ్యులును ప్రసిద్ధ వక్తలు సంఘ సేవాసక్తురాలు అయిన శ్రీ సందూరి ఆనందమ్మగారిచే తిరుప్పావు ఉపన్యాసములు యేర్పాటు చేయబడినవి. ఈ ఉపన్యాస విశేషములను గూర్చియు-తిరుప్పావు పాశురముల అర్థము, తాత్పర్యము, విశేషార్థము, స్వాపదేశార్థము; ఇంకను వీరికి సంబంధించిన విశేషములన్నింటిని అసమానరీతిని వినువారు తన్మయులగు రీతిని ఆనందమ్మగారు ప్రతిరోజును మధ్యాహ్నము 3 గంటలనుండి సుమారు 6 గంటల వరకును గంభీరోపన్యాసములను చేయుచున్నారు. ఇట్టిఉపన్యాసములను ఆడవారి నుండియే గాక మగవారినుండి సహితము ఎవ్వరును వినియుండలేదని వచించు చున్నారు. వీనినియేర్పాట్లు చేయుటయందు కృషిచేసిన వైశ్య నారీమణులందరును వైష్ణవులయొక్క కృతజ్ఞతకు పాత్రులు. ఇట్టిగంభీరోపన్యాసములతో ఆరంభించిన యీయతిరాజ సేవామండలి కలకాలము వైష్ణవసిద్ధాంత ప్రబోధమునకు కారణ భూతమై వర్ధిల్లుగాక యని ప్రార్థించు చున్నాము.

ఇట్లు,

చందూరు రంగనాయకమ్మ

కొప్పర్తి యతిరాజమ్మ

ఉదయగిరి ఆండాళమ్మ

పువ్వాడ శేషారత్నం

కార్యదర్శిని

యం. సీతమ్మ

భ క్తి ని వే ద న

వేదాంతపత్రిక.



ప్రతి మాసము నందును శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ ప్రకటిత పరిషత్సమావేశము వివిధ ప్రాంతములయందును జరుగుచుండును. అందు పండితులచేతను విదుషీమణులచేతను సంస్కృతాంధ్రభాషలలో వేదాంతసాంప్రదాయ విషయములు ఉపన్యసింపబడు చుండును.

మరియు వివిధ సమస్యలను గురించి పండితులచే చర్చింపబడి నిర్ణయములు చేయబడుచుండును.
ఉపన్యాస సంగ్రహములున్ను, ఇందలి చర్చల యొక్క నిర్ణయములున్ను జిజ్ఞాసువుల ప్రశ్నలు తదుత్తరములున్ను, సంఘ ప్రచార కార్యక్రమములున్ను యిందు ప్రచురించబడుచుండును.

చందాలు

సాధారణచందా సం॥కు 1కి రూ 5—0—0

సహాయ చందా ,, ,, 10—0—0

విరాళములు

పోషకులు. ,, ,, 25—0—0

రాజపోషకులు. ,, ,, 58—0—0

మహారాజ పోషకులు. ,, ,, 16—0—0

కార్యదర్శి. ఆ. చి. శ్రీమన్నారాయణాచార్య అత్రమూరు.
(వయా) ద్వారపూడి తూర్పు గోదావరి జిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు



వినతి

మతాభిమానులగు భాగవతోత్తములారా!

ఇంతవరకు 11 మాసములనుండి యీ పత్రికను తమ కందజేయుచున్నాము ఇప్పటికి సుమారు 600 మంది మాత్రమే తమ చందాలను అందజేసిరి. మిగిలినవారు పత్రికలను స్వీకరించుచు తమ చందాల నింతవరకు పంపలేదు. ఇది ప్రారంభవత్సర మగుటచే ముందుగానే మతాభిమానులు తమ చందాలను పంపుదురని ఆశించితిమి. ఫాల్గుణ మాస పత్రికతో సంవత్సరమగును. ఆమాసాంతమునకైనను తమ చందాలను పంపనివారికి ఇక ముందు పత్రికను పంపజాలము. కావున వెంటనే తమ చందాలను మనియార్డరు ద్వారాపంపి సభ్యత్వమును ఖాయపరచుకొని మా ఉద్యమమునకు తోడ్పడి మీ మతాభిమానమును ప్రకటించ ప్రార్థించుచున్నాము. వి. పి. లుగా పంపించు పద్ధతి మాకు లేదు.

చైత్రమాసము క్రొత్త సంవత్సరమునుండి పత్రిక మూడుభాగములుగా విభజింపబడినవి.



అష్టాదశ (శ్రీ) విశిష్టాద్వైతమతప్రచారక సభాహ్వానపత్రిక.

ఫాల్గుణ మాస షాడశ సంవత్సరమహోత్సవము.

స్థాపితం 1931 సం॥లో కోరుకొండ రాజమండ్రి తా॥ తూ. గో. జిల్లా.

స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర ఫాల్గుణ శు ౧౧ శ్రీ మంగళవారం (28—2—50) మొదలు 5 రోజులు యీ గ్రామమందలి శ్రీ రంగరాజస్వామివారి సన్నిధిలో తిరుపతి వాస్తవ్యులగు పండితరత్న, పూర్వోత్తర మీమాంసా ప్రదీప తర్కార్ణవ, దేశిక దర్శన ధురంధర, పూర్వోత్తర తంత్రప్రదీప శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఉత్తమూరు వీరరాఘవాచార్యులవారి అధ్యక్షతక్రింద వేదాంతసభలు గావింపబడి పెక్కురు పండితులచే ఉపన్యసింపబడును. గాన భక్తులెల్లరును విచ్చేయ ప్రార్థితులు.

ప్రతిదినము మధ్యాహ్నము గం 1-0 నుండి 3-0 వరకు స్త్రీలకు ప్రత్యేక సభలో విదుషీమణులచే ఉపన్యసించబడుచుండును.

ప్రతిదినము రాత్రి పురాణకాలక్షేపము గావింపబడును.

మొదటిదినం మధ్యాహ్నము ద్రావిడ వేదాంత పరీక్షలు జరుపబడి ఉత్తీర్ణులైనవారికి శ్రీపెరుందేవి స్మారక బహుమతులొసంగబడును.

ఇట్లు

భగవద్భాగవత విధేయులు.

శ్రీ పరాశర సుదర్శన భట్టరు అయ్యావార్లంగారు ఆహ్వాన సంఘాధ్యక్షులు

శ్రీ తె. కం. వరాహస్వామి ,, ఉపాధ్యక్షులు

శ్రీ సాతులూరి వరదాచార్యులు }
శ్రీ వేదాల వెంకటాచార్యులు } ,, కార్యదర్శులు

కేంద్రసంఘ కార్యదర్శి:—ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు

ఉపన్యాసకులు

1. శ్రీ అధ్యక్షులవారు
2. శ్రీ ఉ. వే. శ్రీమాన్ న్యాయవేదాంత వాచస్పతి తె. కం. రామానుజాచార్యస్వామివారు — నరసాపురం
3. ,, న్యాయవేదాంత శిరోమణి కే. శఠగోపాచార్యులుగారు — తిరుపతి
4. ,, తి. కం గోపాల తాతాచార్యుల అయ్యంగారు M. A. — తిరుపతి
5. ,, స. చ. సం. తిరువెంకట జగన్నాథాచార్యులుగారు — విజయవాడ
6. ,, న్యాయవేదాంత విద్వాన్ మొలుగు రామానుజాచార్యులుగారు — ముగ్గుళ్ళ అగ్రహారం
7. ,, పరాశర సుదర్శనభట్టరు అయ్యవార్లంగారు
8. ,, కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు — ముక్తిపల్లి
9. ,, ఉపన్యాసకేసరి సుబోధకసుధీమణి కో. కం. రంగాచార్యులుగారు — వరంగల్లు
10. ,, కో. యి. వెంకటాచార్యులుగారు — కాళ్ళకూరు
11. ,, ఈయుణ్ణి రాఘవాచార్యులుగారు — నరసాపురం
12. ,, కాంతేలూరి వెంకటాచార్యులుగారు — పాలకొల్లు
13. ,, శ్రీ. తి. పు. వెంకటాచార్యులుగారు — మాధవరం
14. ,, ప్రణవమహోపాధ్యాయ ముడుంబై వెంకట కృష్ణమాచార్యులుగారు — దన్నానపేట
15. ,, కో. కం వెంకట నరశింహాచార్యులుగారు — వరంగల్
16. ,, ముడుంబై వరాహనరసింహాచార్యులుగారు బి. ఏ. — రాజమండ్రి
17. ,, సాతులూరి రంగాచార్యులుగారు
18. ,, సాతులూరి వరదాచార్యులుగారు
19. ,, తె. కం. గోపాలాచార్యులుగారు

శ్రీమతి అమరవాది వెంకట లక్ష్మీనరసమ్మగారు — నరసాపురం

,, ముడుంబై రామానుజమ్మగారు — రాజమండ్రి

,, స. చ. పేరుందేవి తాయారమ్మగారు — వీరభద్రపురం

,, ముసగంటి రంగనాయకమ్మగారు — గోనుకొండ

,, సాతులూరి మాడికుడులతమ్మగారు — గుడివాడ



ప్రచారవిభాగము

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ పుష్యమాస సభ

పాలకొల్లు

ఈ సభ పాలకొల్లులోని శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ పెరుమాళ్ళ సన్నిధిలో పుష్య బహుళ చతుర్దశీ మంగళవారం అనగా 17—1—1950 మొదలు ౩ రోజులు ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి శ్రీ. ఉ. వే. శ్రీమాన్ కో కం. రంగాచార్యులవారి అధ్యక్షత క్రింద జరుపబడినది. కోవెలకు చేరియున్న బంగారువారి రామానుజకూటమును విడిది భవనముగా నేర్పరచబడెను. అచ్చటి ఆహ్వానసంఘ ప్రముఖులగు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శాంతలూరి వెంకటాచార్యులుగారు శ్రీమాన్ రేపాక శేషావతారంగారు యీ రంగనాయకులుగారు శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ఆకవిల్లి సింగరాచార్యులుగారు మొదలగువారు అపరిమితోత్సాహముతో గావించిన వసతులు మిక్కిలి సంతృప్తికరముగా నుండెను.

సభా కార్యక్రమ మంతయు నిర్ణీతవిధిననుసరించి సక్రమముగా జరుపబడెను. వందల కొలది పురుషులును స్త్రీలునుసభలో అత్యుత్సాహముతో పాల్గొనిరి. పెక్కురు జిజ్ఞాసువులు పండితుల నడిగి తమ సంశయములు దీర్చుకొనిరి.

విదుషీమణులు స్త్రీల ప్రత్యేకసభలో చక్కగ నుపన్యసించి బహుజన ప్రశంసా పాత్రులైరి.

ద్రావిడ వేదాంత పరీక్షలు జరుపబడి 5 గురు విద్యార్థులకు శ్రీ పెరుందేవి స్మారకబహుమతు లొసంగబడెను.

హిందూధర్మసంస్కరణ బిల్లును ఖండించుచు పండితులచే ఏకగ్రీవముగా తీర్మానింపబడి సవిస్తరముగా ఇంగ్లీషులో టైపు చేయించబడి గవర్నమెంటున కందజేయబడెను.

ఇట్లు

కేంద్రసంఘ కార్యదర్శి

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ మాఘమాస సభ

శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రములో - ఏలూరు, ప. గో. జిల్లా.

ఈ సభ ఏలూరులో నున్న శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రములో మాఘ బ౮ ది॥ శుక్రవారము (10-2-50) మొదలు 3 రోజులు జగదాచార్య సింహాసనాధిపతులును రామానుజాది పత్రికా సంపాదకులును, వేద వేదాంత వైజయంతీ కళాశాలాధ్యక్షులును, నంబిళ్ళ సన్నిధి స్థాపకులును శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్య స్వామిగారి అధ్యక్షతక్రింద జరుపబడినది. శ్రీ అధ్యక్షులు కార్యక్రమమంతయు అతినేర్పుతో సక్రమముగా నిర్వహించిరి. వేలకొలది స్త్రీలును పురుషులును సభలో పాల్గొనిరి. పెక్కురు శ్రీ అధ్యక్షుల వారివలన పంచసంస్కారములను బడసిరి. ఆహ్వానసంఘాధ్యక్షులును, కార్యదర్శులును, గావించిన సేవ యపారమనుట యతిశయోక్తి గానేరదు. తదీయారాధన వైభవమునకు మేరయే లేదు. నాలుగు వర్ణములకు చెందిన వందలకొలది యతిథులకు ప్రతిదినమును సాదరమగు నాతిథ్యము లభించెను. ఇట్టి సభలకు ఇదియే ప్రథమావకాశమయినను పురప్రముఖులందరిందు పాల్గొని అపూర్వ విషయ శ్రవణానందముచే సంఘసేవను వేనోళ్ళకొనియాడి ప్రతిసంవత్సరమిచ్చట నొక సభను జరుపుటకు నిశ్చయించుకొనిరి.

ఇచ్చటి హేలాపురీ సంస్కృత పాఠశాలలో 11-2-50 వ తేదీ సాయంకాలమున శ్రీయుత సోమంచి లింగయ్యగారి అధ్యక్షతక్రింద ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి శ్రీ. కం. రంగాచార్యులుగారు (వరంగల్) భగవద్గీతా సారమును గూర్చియు అచ్చటనే 12-2-50 తేదీ సాయంకాలమున శ్రీయుత సి. డి. తులసీరాం మొదలియార్ (జిల్లాజడ్జీ)గారి అధ్యక్షతక్రింద శ్రీ. ఉ. వే. శ్రీమాన్ ప్ర. భ. అణ్ణంగరాచార్యులుగారు శ్రీ రామానుజసిద్ధాంతమును గూర్చియు ప్రముఖ పురలౌకిక శిఖామణుల సభలో నుపన్యసించిరి. ఇందులకు శ్రీయుత ఈదర వెంకటరావుగారు కడుంగడు దోహదమొసంగిరి.

ఇంతకాలమునకిచట మన సంప్రదాయ బీజావాపమునకు ఇచ్చటి మతాభిమానులు కడుంగడు సంతసించిరి.

స్త్రీల ప్రత్యేక సభను శ్రీమతి నందూరి ఆనందమ్మగారు కడు నేర్పుతో నిర్వహించి ఇచ్చట నిరంతర ప్రచారావకాశము లభించుటకయి శ్రీమతి మోతే పద్మావతమ్మగారు అధ్యక్షురాలుగాను శ్రీమతి మండవిల్లి పద్మావతమ్మగారు కార్యదర్శిగాను ఇంకను ఇతర ప్రముఖులను సభ్యురాండ్రుగాను ఒక శ్రీయతిరాజ సేవామహిళాసంఘమును ఏర్పాటుగావించిరి. ఈ సంఘము మన సంఘము భక్తి నివేదన పత్రికలోని "నాగవిభాగా" భివృద్ధికయి రు॥ 16-0-0 ల విరాళమును సంఘమునకు సమర్పించిరి. ఇట్టికృషికంతటికును ముఖ్య కారకులగు శ్రీమతి నందూరి ఆనందమ్మగారికి శ్రియఃపతి సంపూర్ణారోగ్యాద్యభివృద్ధుల ప్రసాదించుగాక.

పురుషులలో కూడా త్వరలోనొక శాఖాసంఘమేర్పరుపబడుటకు వాగ్దానము గావింపబడెను.

ఈనగరమున కాలవడ్డున పెద్దవంతెన ప్రక్కనున్న సలాదివారి రామానుజ కూటమిట్టి సభాకార్యక్రమముల నిర్వహింపబడుటకు అచిరకాలములో సంస్కరింపబడునని యజమానులగు శ్రీ సలాదివారు వాగ్దానము గావించిరి. వారికి పురవాసులు యథాశక్తి తోడ్పడ హెచ్చరింపబడిరి.

ఈయాహ్వానసంఘమువారు మన కేంద్రసంఘమునకు రివాజుప్రకారము రు 58-0-0 లు సన్మానమొసంగిరి.



ఆచారములు—ఆరోగ్యసాధనములు.

ఆయుర్వేద మహోపాధ్యాయ ఆయుర్వేదస్థాపక వైద్య
విద్యానిధి పండిత తి. ప. రామానుజస్వామిగారు,
శ్రీరామతీర్థం.

ఆహారము షడ్రసములతో గూడినదయ్యి భుజింపబడి యామాశయమనబడు నన్నపుసంచి యందు చేరినపిమ్మట నచ్చటనుండు ద్రవముతో గలసి వాయువు వలనను ఊష్మవలనను పక్వమై పాయసమువలె ద్రవముగను మధురోత్తరముగను దయారై పిమ్మట గ్రహణియను చిన్నప్రేవుయొక్క మొదటిభాగములోనికి జేరి యచ్చట పిత్తద్రవమువలన దిరిగి పాకమంది యమ్లోత్తరమై వెండియు జిన్నప్రేవులోనికి దిగి యచ్చటి సమానవాయు సంపర్కమువలనను నాంత్రాగ్నియొక్క యూష్మవలనను బక్వమై కటూత్తరము దనలోని వాయుభాగము నచ్చట కొంత విడచును. సమ్యక్పక్వమగు నాహారమునుండి సారమగు రసధాతువు విడచిపోయి హృదయమును జేరును. మిగిలిన కిట్టభాగము కొంచెము ద్రవముతో గలసి పెద్దప్రేవులో జేరును. అది పురీషముగాను నందలియధిక ద్రవము మూత్రముగాను బహిర్గత మగుచుండును.

ఇందులకు చరకవచనములు ప్రమాణములు గలవు. రసధాతువులోని సూక్ష్మాకాశభాగము సత్వమయమగునట్టియు హృదయగత మగునట్టియు మనస్సున కుపష్టంభక మగుచుండును. కావున నాకాలమున మనస్సు సత్వోత్తరమై యుండునని తెలియవలెను.

బ్రాహ్మముహూర్తము దాటిన పిమ్మట రెండు గడియలును సంధ్యలో జేరుటచే నక్కాలమున దిరిగి కఫవాతము లుద్రేకించును.

మరియు రాత్రియధికమగు హేమంతకాలమునందు బ్రాహ్మముహూర్తమింకనూ రెండు గడియలకు ముందే అనగా నారుగడియల రాత్రి యుండగనే వచ్చును. కావుననే యాకాలమునందు ఆరుగడియల రాత్రియుండగనే నిద్రనుమేల్కొనుట శిష్టుల యాచారమైయున్నది. ఇదియే ధనుర్మాస కైంకర్యముగా నేర్పడినది. రాత్రి తక్కువగానుండు గ్రీష్మఋతువునందు రెండుగడియల రాత్రియుండగనే బ్రాహ్మముహూర్తము వచ్చును. అప్పుడు సంధ్యాకాలము తక్కువగా నుండును.

మొదటి కృత్యము– హరినామోచ్చారణము.

మనము నిద్రనుండి మేల్కొంచగనే "హరి" అనునామమును ముమ్మారుచ్చరింపవలెను

"ఉచ్చైస్స్వరేణయోగాత్తు మిచ్ఛేత్ స్తోత్రరసస్యధీః" అనిశాండిల్య స్మృతియందును చెప్పబడి యుండుటచే నప్పుడు కంఠమెత్తి హరిగానముచేయ వలెను. ఇచ్చట నారోగ్యసంరక్షణమున కొక యుపపత్తికూడకలదు. "హరిః" అను భగవన్నామము మనమింతయని చెప్పగల మహాత్మ్యము కలదికాదు. కాని లోకమునందలి హేతు వాదులకు సమాధానమేమనగా హరియను పదమునందు హాకారము కంఠ్యము. అందునను మహాప్రాణ ప్రయత్నము కలదగుటచే నెక్కువవాయువు పూరించి యుచ్చరింపదగినది. వివృత ప్రయత్నముకూడ కలదగుటచే కంఠరంధ్రమున కాఘాతములేకనే యుచ్చరింపబడును. రాత్రియొక్కయంత్యభాగము వాతప్రధానమగు కాలమని వాగ్భట వచనమువలన స్పష్టము. ఆకాలమున వాతము చలించి యామాశయమును జేరి యచ్చటనుండు రసధాతువుయొక్క మలరూపమగు కఫము నూర్ధ్వముగా నెట్టుట కారంభించుటచే గంఠమునందు గపసంబన్ధము కలిగియుండు సమయమిది. అట్టి సమయమున ననేకపర్యాయములు "హాకారము నుచ్చరించినచో "ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థాన్ మనో యుఙ్క్తే వివక్షయా మనఃకాయాగ్నిమాహన్తి స ప్రేరయతి మారుతమ్॥ మారుతస్తూరసి చరన్ మన్ద్రం జనయతి స్వరమ్। సోదీర్ణో మూర్ధ్న్యభిహతో వక్త్రమాపద్య మారుతః। వర్ణాఞ్జనయతే" అను శిక్షావచనము ననుసరించి కాయాగ్ని శబ్దవాచ్యమగు పిత్తమునగు మారుతశబ్దవాచ్యమగు వాతమునకును చలనము కలిగి కంఠమార్గమును శోధించును.

అందువలన నియతముగా నుభయ తారకమగు హరినామము నుచ్చరింప వలెనని పెద్దలు నిశ్చయించిరి.

భూ ప్రా ర్థ న ము.

పిమ్మట "ఆచమ్య సంస్పృశేద్భూమిం మన్త్రమేతం సముచ్చరన్॥" అను స్మృతిరత్నావళీ వచనము చెప్పిన నాచమనముచేసికొని "సముద్రమేఖలే దేవి పర్వతస్తనమండలే విష్ణుపత్ని నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే॥" అను ప్రార్థనా మంత్రము నుచ్చరింపుచు భూమియందు పాదములమోపవలెను. దీనితో నారోగ్యమునకు గలసంబంధ మేమనగా "తమో బహులా పృథివీ" అను సుశ్రుతవచన ప్రకారము భూమి తమోగుణప్రధానమగుటచే దానియందు పాదములను మోపుటకుద్యమించు నప్పుడు భూమియందు కేవలము తమోబాహుల్యమే కాక సత్త్వగుణ మిశ్రమగు నుదకముయొక్క సంబంధ మున్నదనియు, కేవల సత్త్వగుణసంబంధము కల యాకాశమున నొప్పారు పర్వతములు కలిగియుండుటచే సత్త్వగుణ సంబంధము భూమియందు గూడ గలుగు నవకాశము కలదు. కాన శరీరమునకు కేవల తమోభిభవము కలుగకుండుగాక యని మనస్సును దృఢపరచుకొని ధ్యానించుకొనుటచే మనోనైర్మల్య మేర్పడును. "విష్ణుపత్ని" అను పదము వలన నీయర్థము వచ్చుచున్నది. ఎట్లనగా!— "విష్ణు" అనగా వ్యాపనశీల మను నర్థమువలన సత్త్వగుణవ్యాప్తి తలంచబడి "పత్ని" అనగా పరతంత్రమను నర్థమువలన నట్టిగుణవ్యాప్తి కనుకూలమైన పరతంత్రమని తోచును. దీనివలన బృ

దీనికి స్వతః సత్వగుణ సంబంధము లేకున్నను నట్టి గుణముకల పదార్థములయందలి సత్వగుణమునకు తావిచ్చునది యని మనమూహింపవచ్చును. నవీన పదార్థ తత్వవేత్తలు విద్యుచ్ఛక్తికి భూమి తావిచ్చుచు దనలోనికి లాగికొనునని యందురు కదా! సత్వముగూడ నట్టి ప్రకాశనిర్మల స్వభావము కలదని ప్రాచీన తత్వవేత్తల యభిప్రాయమైయున్నది.

ఉత్సర్గ విధి.

"ఉత్థాయ పశ్చిమే యామే రాత్రేరాచమ్య చోదకమ్। వాచం నియమ్య యత్నేన ష్ఠీవనోచ్ఛ్వాసవర్జితః॥ అంతర్ధాయ తృణై ర్భూమింశిరః ప్రావృత్య వాససా। కుర్యా న్మూత్రపురీషే తు శుచౌ దేశే సమాహితః॥" అని యంగిరస్స్మృతిలో చెప్పిన ప్రకారము నిద్రనుండి మేల్కాంచిన తరువాత నాచమన రూపముగా గొంతజలమును పానము చేసి మూత్రపురీషోత్సర్గమునకై వెడలి శుచియగు ప్రదేశమున "శుష్కపత్రదళచ్ఛన్నే విణ్మూత్రే తేతు విసర్జయేత్" అను కాత్యాయనవచనమును బట్టి పత్రములచే నావృతమగునట్లు భూమిని ఎండిన ఆకులతో కప్పి మలమూత్రవిసర్జనమును చేయవలెను. అట్టిసమయ నూపిరిని బిల్చుట, యుమియుట, మాటలాడుట మానవలెను, శిరస్సును వస్త్రముతో గప్పియుంచుకొనవలెను. ఇట్టి నియమములకు గొన్నియుపపత్తుల నాకెలిసినంత జెప్పెదను.

వైద్య శాస్త్రరీతిని నిదుర లేవగనే కొన్ని చల్లని నీళ్లు త్రావవలెను. దాని వలన మలదోషముంపదనియున్నది. దాని కనుకూలముగ నాచమనము విధింపబడినది. ఆచమనమునందు జలప్రమాణము వ్యాసవచనము ననుసరించి చేతివ్రేళ్ల నన్నిటిని దగ్గరగా జేర్చిన చేరతో నీటిని గ్రహించి బొటనవ్రేలిని చిటికెనవ్రేలిని వేరుచేసినచో జారిపోయిన నీళ్లుకాక మిగిలిననీళ్ల నాచమనముజేయ వలెను. ఆనీరు రాజమాషము (బొబ్బరుమినుపగింజ)మునుగు నంతయుండును. దానిని నోటిలో బోసికొనుటకూడ మణికట్టువైపున నుండు నరచేతి దోసెవంటి భాగముగుండా చేయవలెనని నియముచేయబడెను.

దీనివలన నంతయు నోటిలోనికి బోవునుకాని క్రిందకు కొంతపోదు. ఇట్లుమూడుమాట్లుగాని ఆరుమాట్లుగాని పుచ్చుకొనిన జలమునుమాత్రాక యగ్రాంజలి గాని కర్షముగాని పరిమాణము కలిగియుండును. దానివలన మలశోధనమగును. ఇకనూపిరి తీయకుండుటయు నుమియకుండుట మాటలాడకుండుటయు మలగంధము నాఘ్రాణింపకుండుటకును బ్రతిలోమ గమనముగల సూక్ష్మజీవులు నోటిలోని నిష్ఠీవన ద్వారమార్గమున లోనికి బోవకుండుటకును కారణములగును, శిరోవేష్టన మూర్ధ్వాభిముఖమగు శారీరోష్మను బంధించి యనులోమస్థితిలో బెట్టుటకై యుండునని తలంచెదను.

శౌచవిధి

"కుర్యా చ్ఛౌచం మృదా ద్భిః" అను భరద్వాజ వచనము చెప్పిన శౌచక్రియ మృత్తుతోను జలముతోను జేసుకొనవలెనని కనబడుచున్నది. మృత్తులముయొక్క దౌర్గంధ్యమును బోగొట్టుటకు మిక్కిలి యుపయుక్త

మని మనకనుభవ సిద్ధమేకదా! మఱియు శౌచ విధియందు "తీర్థే శౌచం న కుర్వీత కుర్వీత తో ద్ధృతవారిణా" అనుయాజ్ఞవల్క్య వచనమును, "నదీ నద తటాకేషు వాపీకుండహ్రదేషు చ ని ర్ఝరే దేవ ఖాతేషు ద్విజ శ్శౌచం నకారయేత్" అను భరద్వాజవచనము మన శరీరారోగ్యరక్షణ మువిషయమై యెట్టి కట్టుబాట్లు చేయబడినవో తె లిసికొనుటకు నిదర్శనములై యున్నవి. ఇంకను "న పర్ణలోష్టాశ్మభి ర్మాత్రపురీషాపకర్షణం కు ర్యాత్" అను గౌతమవచనము జూచినప్పుడు పాశ్చాత్యాచారము లీమెడ నెంత గర్హ్యములు గా నిషేధింపబడినవో మనకు దెలియబోదు.

దంతధావనము

దంతకాష్ఠముతో దంతధావనము జేసికొనవ లసిన దనియు నట్టి దంతకాష్ఠము "కంటకిక్షీరి వృక్షోత్థం" అని సామాన్యముగా ముండ్లు పాలు గల చెట్లనుండి సేకరింపబడవలెననియు స్మృతుల లోను నాచారములలోను ప్రసిద్ధమై యున్నది.వి శేషించి యాయుర్వేద వైద్యమునందు "అర్క న్య గ్రోధ ఖదిర కరంజ కకుభాదిభిః" అనియు "క షాయ కటు తిక్త కైః" అనియు వాగ్భటుడు దంత కాష్ఠములందలి విశేషజాతిని రసమును నిరూపించెను. దంతధావనమున గల్గు గుణ ములు. "రస త్రయే ణ హ్యా నేన ముఖవైశ ద్యా రోచక శ్లేష్మాపనయాస్సమ్యక్సంపద్యంతే" అని యరుణదత్తుడు చెప్పెను. ఇంకను దంతకాష్ఠ ప్రమాణమును "అజగ్గ మనుపక్లిష్టం షడష్టద్వా దశాంగులం। ప్రదేశినీ ముఖసమం మృదుస్యా ద్దంతావనమ్" అని సుశ్రుతుడు నిరూపించెను. "ద్వాదశాంగుల మ్మ్రవణమ్। కనిష్ఠికాగ్రవత్ స్థూలం" అని స్మృతులయందు గూడగలదు. దంతకాష్ఠముయొక్క పొడవునందు నియమము చేతిమురికి ముఖమునకు దూరమగుట దంతధావన క్రియ సుకరమగుట మొదలైన వానికి హేతు వగునని తలచెదను.

జిహ్వానిర్లేఖనము "శాఖాం విదార్య తస్యైవ భాగే నైకేన సమార్జయేత్। జిహ్వాం తతో ద్వి తీయేన" అని దంతకాష్ఠముయొక్క బద్దలచేతనే జేయవలెనని యున్నది, "అంగార వాలుకాపర్ణ తృణ వస్త్ర నఖాదిభిః। నకుర్యా ద్దంత ధావంతు భస్మలోష్ట ష్టకాదిభిః" అను నిషేధ వచనమును బట్టి బొగ్గు, ఇసుక, ఆకు, గడ్డి, గుడ్డ, గోళ్లు పండ్లపొడులు, కుంచెలు, మొదలైన వానితో దంతధావనము పూర్వపు టాచారములకు విరుద్ధ మనియు ననారోగ్య కరమనియు జెప్పకజెప్పు చున్నది.

వీనికన్నింటికిని నారోగ్యశాస్త్రము ననుస రించి హేతువులను వివరించు చో గ్రంథము పెరిగిపోవును. కావున నిక ప్రధానముగా నాహా రమును గూర్చియు శయనవిధిని గూర్చియు జెప్పి యొకటి రెండు నైమిత్తికా చారములను గూర్చి ప్రసంగించుచు నీ యుపన్యాసమును ముగింతును.

ఆహారమునభక్ష్యాభక్ష్యవ్యవస్థ—దానికిగారణము.

"భూతి దుష్టాదిభేదేన భక్ష్యం బహువిధం స్మృతం అభక్ష్యస్య నివృత్త్యా తు విశుద్ధంస్యాద యం భవేత్॥ అభక్ష్యభక్షణా చిత్త మశుద్ధం భవతి ధ్రువం" అను నట్టి స్మృతి మాధవీయ

వచనమునుబట్టి జాత్యాది దుష్టమగు నాహారము భక్షింపరాదనియు [illegible] మనస్సున కశుద్ధి కలుగుననియు దెలియుచున్నది.

“జాత్యాశ్రయనిమిత్తైః దుష్టమన్నం [illegible] శుద్ధిర్విపేక్షః” అని వాక్యకారునివచనము. జాతిదుష్టము— ఆశ్రయదుష్టము— నిమిత్తదుష్టము కాలదుష్టము— భావదుష్టము— క్రియాదుష్టము ఇత్యాది భేదములచే దుష్టాహార మనేకవిధములు.

అందు

జాతిదుష్టమనగా:—లశునం గృంజనం చైవ పలాండుకవకాని చ వార్తాకనాలికా లాబూన్ జహ్యాజ్జాత దూషితాన్” అను పరాశర వచనము ననుసరించి పుట్టుకచేతనే మనస్సునకు రజస్తమస్సుల యభిభవమును గలుగజేయు నీరుల్లిపాయలు మునగకాయలు వెల్లుల్లిపాయలు వంకాయలు బొప్పయికాయలు వేపుడుగింజలు మొదలైన ద్రవ్యములు.

ఆశ్రయ దుష్టమనగా:— “అభోజ్యానాం ద్విజాతీనా మన్నమాశ్రయ గర్హితమ్ అను స్మృతి మాధవీయవచనము చొప్పున నభోజ్యులైనవారు ద్విజాతులైనను వారివద్దనుండునన్న మాశ్రయ దుష్టమగును. “పాషండాః పతితాః మూర్ఖాః మతాంతర సమాశ్రితాః అభోజ్యాన్నాః . సంఖ్యాతా యేహ్యాచారవర్జితాః” అను విశిష్ట ధర్మశాస్త్ర వచనమును బట్టి స్వమతమునకు భిన్నమగు మతము నాశ్రయించినవారును నాచారశూన్యులును గూడ పాషండపతిత జాతులవలె నభోజ్యాన్నులని తెలియుచున్నది. ఇదియు ననారోగ్యమునకు హేతువగుచున్నది.

నిమిత్తదుష్టమనగా:—“విశుద్ధ మపి చాహారం మక్షికా కృమిజన్తుభిః కేశరోమనఖై ర్వాపి దూషితం పరివర్జయేత్॥ అవఘ్రాతం శ్వ [illegible] కాకాద్యై [illegible] [illegible] [illegible] [illegible] యుంజీత తదమేధ్యం హి సర్వదా” అను [illegible] దేవతలవచనమునుబట్టి కృమికీటాది దూషితమును కేశనఖాది దూషితమును శ్వకాకాద్యవఘ్రాతమును కుక్క, కాకి, మొదలగువాటిచే తినబడినదియు నగు నాహారద్రవ్యము. ఇదియు ననారోగ్య కరమును సాంక్రామికవ్యాధి జనకమును నగును.

కాలదుష్టమనగా:— “కాలదుష్టం తు విజ్ఞేయ మస్తుతం చిరసంస్థితం॥ అను స్మృతిరత్నావళీ వచనప్రకారము ఘృతతైలరూపమగు స్నేహములతో గూడని దస్తుతమనబడును. అట్టిది చిరకాలము నిలవయుండిన కాలదుష్టమనబడును. మఱియు “దివా కపిత్థఫలకం రాత్రౌ దధిమధూని చ” ఇత్యాద్య పరార్క వచనము ననుసరించి పగటి సమయమున వెలగయును, రాత్రి పెరుగు, తేనె మొదలగు తత్తత్కాలములయందుభుజింపరానివి గూడ కాలదుష్టమగును. ఇదియు ననారోగ్య హేతువు.

భావదుష్టమనగా:— “విచికిత్సా తు హృదయే త్వన్నే యస్మిన్ ప్రజాయతే సుహృల్లేఖ్యం తు తద్దుష్టం [illegible] యాహ మపి భావతః” అను వచనమును బట్టి మనస్సునకు సంశయమును నందువలన సేవగింపును గలుగునట్లు చేయునది అమృతమైనను భావదుష్టము పరిత్యాజ్యము. ఇట బీయాహపదము “అమృతం విఘసో యజ్ఞశేష

భోజన శేషయో॥" అను నిఘంటువలన యజ్ఞశేష మనబడు భగవన్నివేదితమును భోజన శేషమను భాగవత శేషమును జెప్పను. ఇదియునుగాక వ్యాధ మసుచికిత్సా జనక మైనచో అనగా దనమనస్సు నకు గలియని స్థలములయందుష్ట్ బరిగ్రహింప జన దని కూడ దోచుచున్నది. దీనివలననే భోజనవిష యములో గట్టుబాట్లేర్పడి యుండుననని తలంచె దను. ప్రియాదుష్టమనగా:— "సురా లశునక్షీరం స్పృష్టం అనువచనమును బట్టి జాత్యాదిదుష్టము లగు కల్లు, వుల్లి పదార్థములతో జేర్పబడి పాక ము చేయబడినట్టిపదార్థము.

ఇట్లనేక విధములుగా శారీర మానసా నారో గ్య హేతువులగు దుష్టాహారములను వర్జించుట శిష్టాచారమై యున్నది. కాబట్టి భోజనమునందు కట్టుబాట్లు శ్రీవైష్ణవులు చేసికొనుచుందురు.

మఱియు "ఆహారం తు రహః కుర్యా న్నిర్హా హారమపి సర్వదా ఉభాభ్యాం లక్ష్మ్యుపేతస్యా త్తైర్విశాసౌ హీయతే శ్రియాః"

"ఆహార నిర్హార విహార యోగాః సదైవ సద్భిర్విజనే విధేయాః" అను వైద్యశాస్త్ర నియ మముకూడ శ్రీవైష్ణవాచారమును దృఢపర చుచున్నవి.

శయనవిధి.

"ప్రాగ్రాత్రౌ రోగ మాస్థాయ భుక్త్వా చ మిత మత్వరః ప్రోక్షితం సపవిత్రాద్భిః ఆ విశే చ్ఛయనోత్తమం॥ ఆముహూర్తాత్తు వై బ్రాహ్మా దన్యానం పరిహరా త్సుధీః" అను శాండిల్య వచనమును బట్టి రాత్రిపూర్వయామమున పవి త్రోదకముతో ప్రోక్షింపబడిన యాహారమును మితముగ తొందరపడక భుజించి మనస్సును నిశ్చలపరచుకొని శుద్ధముగునట్టియు నున్నతమైన ట్టియు శయనమునందు బ్రాహ్మముహూర్తము వరకు నిద్రింపవలెననియు నిద్రపోవుసమయమొక యామ మాత్రమునకు దక్కువ కాకుండ నుండ వలెననియు తెలియుచున్నది. "నిద్రాతు సేవితా కాలే ధాతుసామ్య మతంద్రితామ్ పుష్టిం వర్ణం బలోత్సాహౌ వహ్నిదీప్తిం కరోతిహి" అను వైద్యశాస్త్ర నియమానుసారము రాత్రి సకాల మున నిద్రపోవుట ఆరోగ్యహేతువనియు శరీర పుష్టి వర్ణము బలము ఉత్సాహము జఠరదీప్తి అనునవి కలుగుటకు మూలమనియు తెలియు చున్నది.

శిష్టాచారములు.

ఇక కొన్ని విశేషాచారములను గూర్చి మాత్రము చెప్పి యీవ్యాసమును ముగింతును. ఏకాదశియం దుపవాసము ధర్మశాస్త్ర విహిత మును శిష్టాచార సిద్ధమునై యున్నది. మఱియు నమావాస్య పూర్ణిమ మొదలగు కొన్ని దినము లయందేక భుక్తము గూడ శిష్టాచార సిద్ధమును ధర్మసూత్ర విహితమునునై యున్నది. వైద్య శాస్త్రము ననుసరించి యారోగ్యవిధులను సరిగా పాటింప నందరికిని సాధ్యపడకుండుటచే బ్రతి పక్షమున కొకసారి శరీరమునం దుపచితములగు కఫ మేదో దోషములు నశించుట కుపవాసమును రాత్రి జాగరణమును నాచరించుట శిష్టాచారమై నది. మఱియు బహువసానమునను పక్షమధ్యము నందును కొక్కొక్క దినమున లఘుభోజన మా

వశ్యకము కావున సర్వమును ఇట్లు చేసి భుక్త మేర్పడినది.

ఏకాదశ్యుపవాస జాగరణములవలన వాతము ద్రేకింపవచ్చుననియు దాని కనుగతముగా పిత్త దోషము కూడ ప్రబలుననియు ద్వాదశియందు ప్రథమయామముననే భోజనమునందు మొదటి కబళములలో నగసియాకు వ్యంజనమును పిమ్మట నుసిరికపచ్చడియు భుజించుట శిష్టాచారమై యున్నది. పాయసముకూడ శరీరములో రూక్షత నశించుటకు భుజింపబడుచున్నది. ప్రతిద్వాదశీ దినమందును భగవంతునికి పాయసము నివేదింప వలెనని విశిష్ట ధర్మశాస్త్రములు చెప్పుచున్నవి. గ్రంథవిస్తరభీతిచే నవి యిచ్చుట జెప్పలేను.

ప్రతిదినము భోజనపదార్థములు పాకమైన వెంటనే "నాత్యుష్ణ మశ్నీత దేహం వర్ధతే" అను వైద్యనియమము ననుసరించి మిక్కిలివేడిగా నుండు పదార్థములు భుజింపకుండుటకై యని వేదికాలాన్న భోజనము శిష్టాచారప్రాప్తమైనది. "ఊష్మభాగా హి పితరః" అను శ్రుతివాక్యము చొప్పున నాహార మందలి యూష్మ (ఆవిరి) ను పితృభాగముగా నదలవలెనని నియమమేర్పడినది. కావుననే ప్రతిదినమును భగవదారాధనము తన్నివేదనము మొదలైన వానిని జేయక శిష్టులు భుజింపరు. ఆ విరామమునందూష్మ కొంత పైకి పోవును. దానివలన నాహారమునకు సమోష్ణత యేర్పడును.

దేవాలయాదులలో నిత్యభోజ్యమగు నన్నము, వ్యంజనములు మొదలైనవి. వెంట వెంటనే సుఖోష్ణములుగానే వినియోగింప బడుచున్నవి. చిత్రాన్నములు ఘృతతైలాది పక్వములు మాత్రము కాలదుష్టములు కానేరవుగాన కొంత యాలస్యముగా కూడ వినియోగింప బడుచున్నవి. చమురుతో తడపనిది చమురుతో వండబడనిది చిరకాలముంచి భక్షింప గూడదనికదా తెలియుచున్నది. "అహో హిమే ఉస్మిన్నే వేత స్వాద్వమ్లలవణాన్ రసాన్ దైర్ఘ్యాన్నిశానా మేతర్హి ప్రాతరేవ బుభుక్షితః" అను నట్టి వాగ్భట వచనము హేమంత ఋతువునందు మిక్కిలి దీర్ఘములగు రాత్రులు కలదినములలో తీపు పులుపు ఉప్పు రసములుకల పదార్థములను ప్రాతః కాలముననే భుజింపవలెనని చెప్పుచు శిష్టులాచరించు ధనుర్మాసవ్రతము నెంతయు సమర్థించు చున్నది.

తీపునకు సర్కరపొంగలియు పులుపునకు పులిహోరయును నుప్పునకు వెన్‌ పొంగలియు భుజించుట శిష్ట సమాచారమని తెలియునప్పుడు వైద్యనియమములకును నాచారములకును గల సంబంధ మీనాయొక్క పాసివలననే వ్యక్తమగు నని తోచకపోదు.

మఱియు ధనుర్మాసమునందు భగవదారాధనలో పంచాన్నముల నివేదనము దానిని స్వీకరించుటయు శిష్టాచారము. దీని యుపపత్తి యేమనగా ఆకాలమున నదివరకు శరదృతువున విజృంభించిన పిత్తము వలన దప్తమైన శిరస్సునందు హిమపాతాదులవలన గఫవాతము లుద్రేకించి యొకప్పుడు పీనసమను నాసారోగము (రొంప)ను గల్గింపవచ్చును. అట్టివ్యాధి పెరుగునందు బెల్లం కలిపి మిరియాలు చూర్ణము తగుమాత్రము చేర్చి పానముచేసినచో నశించునని వైద్యశాస్త్రము

మ చెప్పబడెను. కావునబంచామృతమునందు
గు బెల్లము లేక తేనె కలియును. కాన
వ్యాధిని రానుండగాని వచ్చినవారికి గాని
గును.

సామాన్యముగా స్నానాది కృత్యముల
చరించి ధౌతవస్త్రముల ధరించి శుచిగా నుం
శిష్టులు పరస్పర స్పర్శమునుగూడ చేయరు.
కక్కుడు చేసినను తమతోసమానమగు శుద్ధికల
గారి స్పర్శమును మాత్రము చేతురు. "ప్రసంగా
గాత్రసంస్పర్శాన్నిశ్వాసాత్సహభోజనాత్
సహశయ్యాసనాచ్చైవ సంక్రామన్తి నరా
న్నరమ్" అనునట్టి సుశ్రుతవచనమునుబట్టి పరిశుద్ధి
ము నారోగ్యమును లేనివారితో మాట్లాడుట
తాకుట వారువిడిచిన గాలిని పీల్చుట వారితో
కలసి భుజించుట పరుండుట మొదలగు పనుల
వలనకూడ సాంక్రామిక వ్యాధి సంభవించునని
యట్టి నియమము లేర్పడిన వని తోచుచున్నది.
పైసుశ్రుతవచనమును బట్టి యే సహభోజనము
నందు కూడ నపరిచితవ్యక్తుల యం దనారోగ్య
శంక చేతను నశుద్ధిశంక చేతను నియమము లేర్పడి
యుండును.

భాగవత సంసర్గము పవిత్రమైనదే యైన
ను నపరిచితవ్యక్తులలో నట్టి కట్టుబాటు చేయు
టా వశ్యకమని శిష్టులు తలంచి యుందురు.
ఎట్టి యపరిచిత వ్యక్తులతో నైనను నల్పాహా
ర సుగాహార పానీయాదుల గుడుచుటాదికిది
కట్టివేకటా! అయినను ఇది శిష్టాచారమును
కాదు. ఆరోగ్య పోషకమును కాదని చెప్పుటకు
సందియములేదు.

"సుఖార్థాః సర్వభూతానాం మతాః
సర్వాః ప్రవృత్తయః సుఖం చ న వినా
ధర్మాత్తస్మాత్ ధర్మపరో భవేత్" అను
వాగ్భట వచనప్రకారము ధర్మాచరణము సుఖ
హేతువగును. కాని స్వేచ్ఛాచరణము సుఖ
హేతువెన్నటికిని కాజాలదు.

భాగవతోత్తములారా!

ఇంతవరకు నా చెలిసిన కొన్ని యాచార
ములకును నారోగ్యమునకును గల పరస్పర
సంబంధమును చెప్పితిని ఇంకను బ్రతియాచార
మును గూర్చి యారోగ్యోపపత్తిని చెప్పుటకు
కాలముచాలదు. ప్రతి విషయమునకును ధర్మ
వైద్యశాస్త్ర గ్రంథములనుండి యెన్నియో
ప్రమాణము లీయవచ్చును. కాని వ్యాసవిస్తర
భీతిచే యింతటితో విరమించు చున్నాను.



భక్తి యననేమి?

భక్తులననెవరు?

"మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ" అని పూజ్యులగు శ్రీశంకర భగవత్పాదాచార్యులు వారు సెలవిచ్చి యున్నారు. మోక్షసాధనములలో భక్తియొకటి. ఈశ్వరునిపై చూపబడు స్వార్థరహితమైన ప్రేమయే భక్తి. కామునకును రామునకును పొత్తు కానట్లు భక్తికిని, స్వార్థచింతకును పొందులేదు. అహంకార మమకారములు ఆత్మశక్తి వ్యక్తీకరణమునకు నిరోధము కలిగించును. మోక్షద్వారమున కడ్డుగా నిలచునది మమకారము. ముక్తిని దూరస్థము చేయునది స్వార్థము. పరిపూర్ణతను గగనకుసుమము చేయునది అహంకారము. అహంకారము మటుమాయమైనపుడే మోక్షసుఖము కరతలామలకమగును. దృష్టి ఈశ్వరుని మీదనే నిలిపి అన్యములపై చింతలు మాయమగును. అప్పుడు హృదయ పుండరీకముపై ఈశ్వర కటాక్షము ప్రసరించును. అప్పుడే హృదయమున మిళితమైన అనంత శక్తులు అవిరళముగా వెలారును. స్వార్థరహితభక్తియు, నిష్కామ ప్రేమయు నిర్మల ప్రీతియు మనుష్యుని హృదయమును విశాలమొనరించి వానిచే దాసోహ మ్మనిపించును.

అభ్యాసులును, ఆర్తిలో బడినవారును జ్ఞానులును భక్తియోగ జ్ఞానయోగ సంయుక్త శక్తుల నాత్మ జీవితమున ప్రకటించు వారును భక్తులు. ఈనాలుగు రీతుల భక్తులను భగవద్గీతలో నుల్లేఖింపబడిరి. ఐహికమైన పురోభివృద్ధిని కాంక్షించు భక్తులకంటె ఇక్కట్టులబడి ఈశ్వర సంకీర్తనమొనరించు భక్తులకంటె జిజ్ఞాస సముద్భూతమైన ఉద్రేకములతో భక్తిమార్గములో ముందంజ వేయువారికంటె వాంఛారహితమై, భయరహితమైన బుద్ధితో భగవంతుని ప్రస్తుతించు భక్తులు ఘనతరప్రజ్ఞకలవారు.

ప్రహ్లాదాళ్వారాదులు ఈ శ్రేణి భక్తులలోనివారు. వాంఛా సహితమైనభక్తి వర్తకమునకైనమైనది. Devotion is not shopkeeping అని శ్రీ వివేకానందస్వామి పలికెను. ఈశ్వరుని యెడ పలుగల అపూర్వ ప్రేమను భక్తులు పలువిధముల వ్యక్తీకరించిరి. జగదీశుని తండ్రియని, తల్లియని, సఖుడనియు, ప్రభువనియు, ప్రియుడనియు, ప్రాణేశ్వరుడనియు, భక్తులు నేకానేక విధముల భజించిరి. దాస్యభావముతోను వాత్సల్యభావముతోను, మధురభావముతోను సఖ్యభావముతోను వీరీశ్వరుని గొలిచిరి. పాంచరాత్ర ఆగమములందు [illegible] యమునకు సంబంధించిన [illegible] పరచి [illegible]. దక్షిణదేశమున ఆళ్వారులు

భక్తిభరిత హృదయులై, తన్మయత్వముతో స్తోత్రములొనరించి మధుర మంజుల నిస్వనముతో స్వరముల నాలపించిరి. కావుననే 7వ శతాబ్దమున దక్షిణసీమయందు ఉత్కృష్టమైన సాహిత్తి ఉదయించెను. నాలాయిర ప్రబంధములన బరగిన ద్రవిడ వేదము సృష్టింపబడెను. నాథముని, పుండరీకాక్ష, రామమిశ్రి, ఈశ్వరభట్టు, యామునాచార్యులు మొదలగువారు రామానుజస్వామికి మున్నే భక్తిమార్గ దర్శకులైరి. క్రీ.శ.10,17లో ఉదయించిన శ్రీరామానుజాచార్యస్వాములవారు జ్ఞానయోగ కర్మయోగములకంటె మహత్తరమైనది. భక్తియోగమని ముక్తకంఠముతో సాయించిరి. విశిష్టాద్వైత మందలి గభీరత్వమును వ్యక్తీకరించెను. వీరి ప్రబోధ మహాత్వము శ్రీభాష్యమున గోచరించును. 12 వ శతాబ్దాంతమున ఉదయించి ద్వైత సిద్ధాంతమును అనన్యప్రతిభతో ప్రకటించిన మధ్వాచార్యులవారు కూడభక్తియోగమేమహోత్కృష్టమైనదిగా ప్రకటించిరి. శ్రీరామానుజ, మధ్వ, వల్లభ, నింబాదిత్యుల హృదయ శిఖరములం దుద్భవించిన భక్తిశైవాలిని ఆర్యావర్తమున ప్రవేశించినది. నివృత్తిమార్గమున ముందంజవేసి ప్రవృత్తిననుసరించిన భక్తులు సర్వరాష్ట్రములందును గోచరించిరి. పోతనార్యు, త్యాగరాజుప్రభృతులు ఆంధ్రవసుంధర యందును శ్రీచైతన్య చండీదాస శ్రీరూప సనాతన యాదవ హరిదాస జయదేవ విద్యాపతి ప్రభృతులు వంగసీమ నందును మీరాబాయి మున్నగు వారు రాజస్థానము నందును సర్వమానవతావాదులైన భక్తులు ఘూర్జర సీమయందును, జ్ఞానేశ్వర, సమర్థ రామదాస, తుకారామ, నామదేవ, సక్కూబాయి మున్నగువారు మహారాష్ట్ర దేశమందును ఉదయించి అభంగ సాహిత్తిని సృష్టించిరి. విశిష్టాద్వైత ప్రబోధము వలన ఆర్ష ధర్మ ప్రాంగణము విశాలమైన రసబంధురమై ఉదారాశయ పూరితమై సౌందర్య సందీపితమైన సాహిత్యము సమస్త భారత దేశమునందును తలనెత్తినది. జ్యోతిర్మయమైన సామ్రాజ్యము విలసిల్లినది. కావున భక్తిమార్గమే ముక్తినొసగుటకు ముఖ్యమార్గమని విన్నవించుచు గ్రంథ విస్తర భీతిచే విరమించుచున్నవాడ.

ఓం శాంతి శాంతి శాంతిః.



శ్రీ భాష్యావతరణము.

శ్రీమద్రామానుజార్యం శ్రుతిశిఖరసుధా
ధావి మేధావిలాసైః।
ప్రోద్యద్వ్యాహార సంక్షైః క్ష్వేదళిత కుమతా
డంబరంతం భజామి।
యద్వ్యాఖ్యాంభోధి గర్భప్రసృమరసుమహా
యుక్తి వీచీ విహారా।
వేలాంతే విక్షిపంతి ప్రతికథక ఘటా దూష
ణాళీ తృణాని॥

అఖిల జగజ్జన్మాది కారణుడగు శ్రీమన్నారాయణుని నిరవధిక కృపా విశేష సంజనిత పరావరాది తత్త్వ యాథాత్మ్య జ్ఞాన సంపన్నుడగు శ్రీ వేదవ్యాస మహర్షిచే నజ్ఞానాంధతమో నిమగ్నులగు చేతనుల నుద్ధరించుటకు బ్రహ్మమీమాంస సూత్ర రూపమునఁ బ్రకాశింపఁ జేయంబడినది. ఆ సూత్రములు సులభముగా దెలియుటకు దానికి బోధాయన మహర్షి విపులమగు వృత్తిని రచించెను. టంకాచార్యులు వాక్యములను వ్రాసెను.

పిమ్మట నాస్తికవాదములగు చార్వాక బౌద్ధ జైన వాఙ్మయములు ప్రబలి వైదిక మతముల కాఘాతము గలిగించినవి. ఆసమయములోనే యీ వాదములను ఖండించుచు వృత్త్యనుసారముగా సూత్రవాక్యములను రెండిటిని సమన్వయించుచు, ద్రమిడాచార్యులు భాష్యమును వెలయించిరి. కాని యనంతరమందుగూడ బౌద్ధ వాఙ్మయవికాసము కొఱవడలేదు.

పిమ్మట దాని నూతనగా గొని కొన్ని మార్పులతో నద్వైత వాదములు గొన్ని యేర్పడి వైదిక మతమును బోషించినవి. కాని యవి ప్రఖ్యాతములయి నిలువలేదు.

అట్లుండగా క్రీ. శ. 8 వ శతాబ్దప్రారంభమున శంకరాచార్యులు బ్రహ్మసూత్రములకు మరియొక భాష్యమును వ్రాసెను. ఇది ప్రాచీన భాష్య సమన్వయ పద్ధతులకంటె భిన్నమార్గమున నడచినది.

అందు జీవబ్రహ్మల కద్వైతము, ప్రపంచమునకు మిథ్యాత్వము, ప్రతిపాదింపఁబడినది. మరియు నామతమున అశేషవిశేష ప్రత్యనీక చిన్మాత్రరసకూటస్థబ్రహ్మమే పరమార్థము. మిగిలిన నానావిధజ్ఞాతృజ్ఞేయ జ్ఞానరూపమగు సర్వము మిథ్య (కల్పితము) ఈభేద ధర్మమునకు మూలమనాదియగు నవిద్య. (అజ్ఞానము) అవిద్యానివృత్తియే మోక్షము. అయ్యది బ్రహ్మాత్మైక్యబోధకతత్త్వమస్యాదివాక్యార్థజ్ఞానజన్యము. అట్టివాక్యార్థజ్ఞానమునకు శ్రవణమనన నిదిధ్యాసనాదులవశ్యకములు శ్రవణాదులకు సాధన చతుష్టయము (నిత్యానిత్య వస్తువివేకము, శమదమాది సాధన సంపద, ఇహాముత్ర ఫలభోగ విరాగము, ముముక్షుత్వము) ముందుగా నుండవలయును. ఇది వేదాధ్యయన మాచరించి యర్థజ్ఞానము సంపాదించిన వారికే గలుగును. ఈ యభిప్రాయమునే "సదేవసోమ్యేదమగ్ర ఆసీదేకమేవా ద్వితీయమ్; సర్వం ఖల్విదం బ్రహ్మనేహ నానాస్తి కించన; సత్యం జ్ఞానమనంతంబ్రహ్మ; నిష్కళం నిష్క్రి-

యం శాంతం నిరవద్యం నిరంజనమ్! తత్త్వమసి శ్వేతకేతో! మొదలగు శ్రుతి వాక్యములు బలపఱుచు చున్నవని చెప్పఁబడినది.

మరియు సేవాదమును బలపఱుచుటకుఁగొన్ని సయుక్తులనుఁజూపి ప్రత్యక్షాది ప్రమాణములు సన్మాత్రగ్రాహంవే యనియు, భేదము దుర్నిరూపమనియుఁ జెప్పఁబడినది.

శంకరభాష్యము ననుసరించి సురేశ్వరాచార్యులు కొన్ని (నైష్కర్మ్యసిద్ధి) మొదలగు ప్రకరణగ్రంథములు వ్రాసి మాయావాదమును బలపఱచెను.

పిమ్మట భాస్కరుఁడు శంకరభాష్యమును ఖండించుచు భేదాభేదవాదమును లేవదీసి బ్రహ్మసూత్రములకు నొకభాష్యమును వ్రాసెను. కాని ఇతఁడును మాయావాదమును వీడలేదు.
అందుచే బరమార్థము మఱుఁగు పడబోచ్చినది.

పిమ్మట శా।శ।౧౦ం శతాబ్దమున యామునాచార్యులీ కుయుక్తులనన్నింటిని దమ సిద్ధిత్రయమున ఖండించి;
చిత్తు, అచిత్తు, పురుషోత్తముఁడు అనుతత్త్వత్రయమును నిరూపించి, యందు చిదచిత్తులు (జీవప్రకృతులు) బ్రహ్మకు శరీరములనియు నతఁడు వానికి శరీరియనియు, నిట్టి బ్రహ్మ పురుషోత్తముఁడగు నారాయణుఁడే యనియు ప్రాచీన (ద్రమిడ) భాష్యకారమతము ననుసరించి విశిష్టాద్వైతమును స్థిరపఱిచిరి.

వీరి మతమున బ్రహ్మ శంకర మతమందు వలె నిర్విశేషముగాక సవిశేషము, నిర్గుణముగాక యనంత కల్యాణ గుణ విశిష్టము ప్రపంచము సత్యమేకాని మిథ్యకాదు. జీవులవిద్యాకల్పితము గాక నిత్యులు, అణుస్వరూపులు, అనేకులు జ్ఞాతలు.

మఱియు జ్ఞానమాత్రధర్మము అపేక్షకము. నిత్యము శాంకరీయులు చెప్పునట్లు వాక్యార్థ జ్ఞానము మోక్షసాధనముగాదు. ఉపాసనాత్మకమైన కర్మజ్ఞాన సహాకృత భక్తియోగమే మోక్షసాధనము దానివలన కర్మపరిపాకముగలిగి జన్మాంతరమున గాక విశేషరూపమగు పరమపదమున భగవద్దాసుడై వెలగును. అట్టి పరమపురుషదాస్యమే మోక్షమూ దానికి భక్త్యాదులింగములు. అవి చేయవలసిన విధానము భగవత్సాక్షియగు పాంచరాత్రమునఁ జెప్పఁబడినది. భగవన్ముఖోదితమగు నా శాస్త్రము పరమప్రమాణము అని స్పష్టపఱుపబడినది.

తరువాత యాదవ ప్రకాశుడు మున్నగువారి భాష్యోక్తులచే విశిష్టాద్వైతవేదాన్తమునకు గొంత కాలుష్యము సంభవించినది. అందుచే నాటికి విశిష్టాద్వైతమును బలపరచు నొకభాష్య మావశ్యకమై యుండెను. వార్ధకముచే యామునులా కార్యమును బూరింపలేకపోయిరి. ఆ కొఱతను మనము నందిదుకొనియే యామునాచార్యులీ విభూతిని జూసిరి.

శా. శ 939 శతాబ్దినవతరించిన రామానుజాచార్యులు 11 వ శతాబ్ధి ప్రథమ భాగమున వారి శిష్యులగు శ్రీవత్సచిహ్నమిశ్రుల సహాయమున శ్రీభాష్యరచన సలిపిరి. అందు యామున మతమునే వీరు విపులీకరించిరి.

భక్తినివేదన

గ్రంథావతరణ హేతువులు:— బోధాయన వృత్తియొక్క వైపుల్యము, ద్రమిడ భాష్యము యొక్క సంక్షిప్తత గ్రంథారంభమునకు ముఖ్య హేతువులని భగవద్భాష్యకారులే "భగవద్బోధాయన కృతాం విస్తీర్ణాం బ్రహ్మసూత్ర వృత్తిం పూర్వాచార్యాః సంచిక్షిపుః. తన్మతానుసారేణ సూత్రాక్షరాణి వ్యాఖ్యాస్యంతే" అని ప్రతిజ్ఞా పూర్వకముగా నుడివిరి.

ఇంతియేగాక యామునమునుల మనోరథపూరణము, విశిష్టాద్వైతస్థాపనము. శంకరాద్యుక్త శ్రుత్యర్థ నిరాకరణము. అనుబంధ చతుష్టయ నిర్ధారణ, సాంఖ్యయోగ, న్యాయమాయావాద మత నిరాసము మున్నగు మరికొన్ని కారణములు గూడ గలవు. ఏలయన శంకరాదుల మతమున "జన్మాద్యస్యయతః, శాస్త్రయోనిత్వాత్ తత్తుసమన్వయాత్, ఈక్షతేర్నాశబ్దమ్, జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ, భోగమాత్రసామ్యలింగాచ్చ, అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్ అను సూత్రజాలముచే బ్రహ్మకు జగత్కారణత్వాదులు సూచింపబడుటచే వీనికి (ఈసూత్రములకు) విషయవాక్యములగు "యతోవా ఇమానిభూతాని జాయంతే తదైక్షత బహుస్యాం ప్రజాయేయ" మున్నగు శ్రుతి వాక్యములు సరిగా సమన్వయింపవు.

మఱియు "జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ; నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్" మొదలగు శ్రుతులచే జీవులకజత్వ నిత్యత్వ బహుత్వాదులు బోధింపబడుటచే జీవులే యనువారు లేకయు విద్యాకల్పితులని చెప్పుటెంత మాత్రము పొసగదని శ్రీభాష్యకారులే నాటి భాష్యగ్రంథమున దెలిపియుండుటచే సత్రమసూత్రాది సమన్వయము గూడ హేతువని పైన సూచించిన దానిని బలపఱచుచున్నది.

రెండియు వీనికుపష్టంభకములుగా నధ్యయనము నక్షరరాశి గ్రహణమే ఫలము. కర్మజ్ఞానమే బ్రహ్మవిచారమునకు పూర్వవృత్తము. బ్రహ్మసవిశేషము, జ్ఞానము సవిషయకము. కనుకనే నిర్విషయక జ్ఞానముండదు. నిర్విశేష వస్తువు ప్రత్యక్షాది ప్రమాణ గ్రాహ్యముకాదు. విజ్ఞాన జాతమంతయు యథార్థము. జీవ ప్రకృతుల నంత కల్యాణగుణ విశిష్టుడగు పురుషోత్తమునికి శరీరభూతులు. అను విషయములు గూడ నిరూపణీయములై శ్రీ భాష్యావతరణమావశ్యకమాయెను.

ధనుర్మాస పర్యటనము

యం. వి. డి. కె. రంగాచార్యులుగారు. కాకినాడ.

మథుర, బృందావన సంచారమున నూతన వైష్ణవ విశ్వవిద్యాలయ మంకురార్పణ పరికించి అందు కార్యకారిణి సంఘసభ్యుడుగ చేర్చుకొనినకొలది కాలమున పండరీపుర విఠలపాండురంగక్షేత్రము సందర్శించి భీమనదియను చంద్రభాగాతీర్థమున నవగాహము చేయగలిగెను. ప్రాగ్దిశకుయమున పోలికప్రదీచికినిదియు పవిత్రసారమైనది. ఇతరశ్రీవైష్ణవ క్షేత్రములవలెగాక

పాండురంగని యర్చన యాత్రికులు స్వయముగా చేయవచ్చును. లింగాభిషేకము జనసామాన్య మంపరుచేయునట్లే నీ యాలయ గర్భములోనికిని ప్రజలందరు చేరవచ్చును. ఇయ్యదిశ్రీవైష్ణవ సాంప్రదాయమున చెందిన విశేషము. శివాలయ విష్ణ్వాల యాచారభేద సమన్వయమని తోచును.

ఇంతకు ముందు చన్నపురిలో జరిగిన అఖిలభారతయుక్తివాద సమావేశమున శ్రీ రఘునాథపురుషోత్తమ పారాయణ జప(S. R R, P Paranj Pye) వారియధ్యక్షతను. సాంఘికనీతి విషయక నైతిక సూత్రములు గురించి తీర్మానములు జరిగివుండినవి. "వాసుదేవస్సర్వమితి" యన్నట్లు సంఘైకాన్నత్యము ప్రధానసూత్రముగ నుంచుకొని మానవులందరు బుద్ధియోగపరులుగ నీభారతావని నుద్ధరించు విధానము లన్వేషించబడుచుండుట ముదావహము. అభిప్రాయభేదము లెన్ని గలిగినను సహేతుకముగ చన్నివిషయములు పరిశీలన జేయుట సత్యాన్వేషణ నిత్యజీవనమందు అహింసా మార్గమును అనుభవ వేద్యము కానరించుట మున్నగువిధుల యుక్త మతము లన్నియు సనాతనత్వమునకు సామ్యములే. మత సంస్థానములు కాస్త్రలేకుండ శాంతియుతముగ జనులందరు పరస్పరమైత్రితో జీవించుటకు బుద్ధివికాస మత్యంతావశ్యకము. ఈ ప్రథమ హేతువాద సమావేశము (First convention of Indian Rationalists Madras 18_12_49) జయప్రదముగ జరుగుటలో తమిళ. కన్నడ. ఆంధ్ర. వంగ. విహార. మహారాష్ట్ర కేరళ ప్రాంతీయులందరు నాయకసిరి.

ఇక ఆర్థికరంగమున మధ్యతరగతి జీవితము (Middle class) నానురాను కడు నికృష్టస్థితిలో నుండుచున్నది. దీని పర్యాలోచన కొరకు బొంబాయిలో 24, 12, 1949 తేదీని జరిగిన పురోముఖసమావేశము ప్రశంసనీయము దేశీయమధ్యతరగతి యునిన Middle class National front (సారంధిసభలో మధ్యరాష్ట్ర) (సి. పి.) నాయకులును శ్రీశ్రీ రాజకీయ సభాసదులును అగు శ్రీ పండిత భగవంతరావు మండ్లోలు, ఎమ్. సి. ఏ. ఎమ్. ఎల్. ఏ. వారు అంకురార్పణ జరిపిరి. ఈసభకు నేనధ్యక్షత వహించు భాగ్యము కలిగినందులకు, తత్స్వతయాను సారముగ, అర్థికాగ్రగణ్యులకును, దీనులకును, మధ్యను సామాన్యగృహస్థాశ్రమ విధిలో కసౌకర్యమున కవశ్యమని వక్కాణించితిని. మదరాసు రాజధానికి నన్ను ఉపాధ్యక్షునుగ నెన్నుకొని సంఘసేవచేయు సావకాశము గలుగుటవల్లను సంతసించవలసి యుండెను. బొంబాయి పత్రికలన్నియు యీ సమావేశ ఫలితములను గ్రహించియుండెను. జననకాల విరోధి సంవత్సర శ్రావణ బ॥ 13 తియను 24_8_1889 తేదినుంచి అరువది వత్సరములు గడచి నూతనముగ అష్టకేతు బృందమున చేరి కొలదిమాసములలో నైమిశేయమస్సు భారత భూప్రదక్షిణము చేయ గలిగి నందులకు మీపత్రికకు అభినందన పూర్వకముగ నీసభ సందేశమును సమర్పణముచేసికొంటిని స్వీకరింతురని నమ్ముచు ఎట్టిఅంతరాయములు లేక నిర్విఘ్నముగ మీకృషి నిరంతరము ప్రాకృతీచీన ముద్ర పర్యంతము సాగుగాకయని కోరుచున్నాను.





నారీవిభాగము



భాగవతవైభవము

శ్రీ అమనవాది వెంకట లక్ష్మీనరసమ్మగారు,

నరసాపురం.

ఒకనాడా దిశేషుడు తీర్థయాత్రకై తిరుగుచు దివ్యదేశముల సేవించుచు భగవత్కైంకర్యముల జేయుచు వైరాగ్యనిధియై భూమియందు తిరుగుచుండ నారదమహర్షి యొకచో గానబడగా వారిరువురకీ క్రింది సల్లాపము జరిగెను.

శేషు—మహాత్మా! నాకు సూక్ష్మముగ మోక్షములభించు మార్గ ముపదేశింపుము.

నా- శేషా! జ్ఞానాన్మోక్షం! అనుసూక్తిని వింటివా? అనగా చిదచిదీశ్వర తత్వత్రయ జ్ఞానపూర్తిచే మోక్షలాభము కలుగును. యెట్లనగా? పొట్టుతో నున్న ధాన్యము ఫలించు నట్లు శరీరముతో నున్న ఆత్మయె జ్ఞానద్వారా ఫలించును. భాగవతాభిమానమే మోక్షసాధనము. భాగవతాపచారమే మోక్షవిరోధి. ఎందు యినను శరీరి ఉపచారముగాని అపచారము గాని శరీరముద్వారా గదా జరుగును గాన చే నాచేతనములు ఈశ్వర శరీరములగుటచే పరవ

భాగవతుల కపచారమొనర్చు తిర్యక్కిరియైన తను
శ్శరీరము, మనల నపచారము నిందునని తలంచును వా
డు మనము కదా తేనదేమి గాన భాగవతాప చా
రము మనకు సాధ్యము అటియేమోతకు సాధన
మని చెప్పి వెళ్ళిపోయెను. శేషుడా దినము నుండి
ప్రతిదానికి భయపడుచు తిరుగుచుండెను. క్రమ
ముగా నాతని బెదురును చూచి చిన్నపిల్లలు పె
ద్దలు అందరు నాతనిపై రాలు రువ్వ సాగిరి.
అయినను అతడు భాగవతాపచార భయముచే
ప్రతిక్రియ సేయనేరక అన్నియు సహించుకొనుచు
తిరుగుట మాత్రము మానకుండ కైంకర్యములు
చేయుచుండెను. పిదప కొంత కాలమునకు నార
దుడు వచ్చి ఆశరీరముయొక్క ఘోరస్థితిని చూ
చి భయపడి

నా॥ శేషా? యిది యేమి నీ శరీరము జల్లెడవలె
తూట్లుపడి రుధిరము స్రవించు చున్నదేమి?

శే॥ మహాత్మా! భాగవతాపచార భీరువునై తి
రుగు భాటు చేయకుంట జూచి యీ బాలగోపా
లము నన్నిట్టి దుర్దశపాలు గావించిరి.

నా॥ అయ్యో పాపము అట్టిదుష్టులను నీ సాత్వి
క బుద్ధిచే నీకు అంతమొందింప నిచ్చ లేకున్న యె
డల బుసకొట్టియైనను వారించి శరీరమును కాపా
డు కొనలేకపోతివా

శే॥ స్వామీ అప్పుడు భగవచ్ఛరీరముల యెడల
నపచారమును వద్దంటివి గదా

నా॥ పాపము నీవా మాటకు పూర్తిగా నభిప్రా
యము తెలిసికొనక యిట్టి ముక్కట్టుల పాలైతివి
నేను చెప్పినదాని యర్థ మిది కాదు ఇట్టి పాపులు
అనగా నకారణముగా రాజస తామసులై యె
కరిసి బాధించువారియందు ఆ సర్వేశ్వరు డుండి
నను మూర్ఖమీద నున్నట్లుండి వారిని కూడ క్షమిం
చు చునే యుండును. వీరికి భాగవతశాస్త్రను
శబ్దము చెల్లదు. భాగవత లక్షణములు చక్కగా
తెలుసుకొనుము చెప్పెదను. అపచరించు తత్త్వజ్ఞు
లై తమ కనేక కష్టములు సంభవించినను ఒక
రిని ద్వేషించక "హరిర్దుఃఖాని భక్తేభ్యో హిత
బుద్ధ్యా కరోతి అన్నట్లు వాటిని సహించుచు
సదా భగవద్ధ్యాన పరాయణులై "ఆహ్లాద శీత
నేత్రాంబుః పులకీకృత గాత్రవాన్ సదా పరగుణా
విష్టః ద్రష్టవ్యః సర్వదేహిభిః. అని దేహధారి
యైన సర్వేశ్వరుడు కూడ చూడ నాశించుచుండు
మహిమగలవారై "యన్ముహూర్తం క్షణం వాపి
వాసుదేవో న చింత్యతే సా హాని స్తన్మహ
చ్ఛిద్రం సా భ్రాంతి స్సాచ విక్రియా" అన్నట్లు
క్షణవిరామము లేని భగవదనుభవపరులై
యుండువారిని జూచి యముడు గూడ భయపడి
దూతలతో వారియెడల నపచార పడవలదు. వారి
లక్షణముల దెల్పెద వినుడని శమల నేత్రాది
శ్లోకములచే విల్లడించి వారునాకు స్వాములనెను
వా రేజాతి వారయినను "యస్తప్త శంఖ చక్రా
భ్యాం విముక్తః పూర్వ కిల్బిషైః ఉపవీతాద్యథా
విప్రస్స భవే ద్వైష్ణవద్విజః అన్నట్లు భగవచ్ఛి
హ్నలచే జన్మశుద్ధిగలవారై ఆత్మ యున్నంత
కాలము ఇతర విషయ వైరాగ్యాదుల గలిగిం
చుచు స్పర్శన్ వేదులవలె యిచ్చుటను పరమపద
మందును గూడ విడువక మన కుపకారపరాయ
ణులై యుందురు. గాని యిట్టి వారుకారు. ఎంత
భ్రమపడితివి! వారు తెలిసి యిట్టి దోషకార్య

మును చేయుట తెలియక చేసిన నది మహా ఉపకారమే యగును. ఇంకను వారిస్వభావము: 'న క్రోధో న చ మాత్సర్యం న లోభో నా శుభామతిః భవంతి కృత పుణ్యానాం భక్తానాం పురుషోత్తమే' అన్నట్లును, 'నా హం విప్రో న చ నరపతిః నో వైశ్యో యతిర్వా కిన్తు శ్రీమద్భువన భవస్థితి కృపాపైక హేతో ర్లక్ష్మీభర్తు ర్న రహ రితనో స్సగ్స్ర దాసస్య దాసః' అన్నట్లున్నూ ఉం డురు. అట్టివారు పరమభాగవతోత్తములు వారి యందు సర్వేశ్వరుడు మూప్పమం దున్నట్లు సుఖ ముగా వేంచేసి యుండును. అగ్ని పవిత్రమయిన దైనను శ్మశానమును పవిత్ర కార్యముల కుప యోగింప బడనట్లు వారియందున్న సర్వేశ్వరుడు తానున్నంగులకే సహ్యించుకొనుచుండునుగదా అచట మనల నాశ్రయించమనునా? పవిత్రులయం దు సంతోషముతో కోరి నివసించును. వారు జగ ద్విలక్షణులై మన కత్యంతాదరణీయులు గాని నే చెప్పినది ఈ దుష్టుల విషయము గాదు. సుమా నీ పరిజ్ఞానమంతయు సామాన్య శాస్త్ర విద్యా జ్ఞా శక్తి యుక్తమైనది. న హి న హి రక్షతి డుకృఞ్ కరణే అనునట్లు తరించుటకు జాలినది కాదు ఇంకనైనను యీ వివక్ష తెలుసుకొని సంబంధించుము. శరీరము విచిత్ర దేహ సంప త్తి రీశ్వరాయ నివేదితుం అపి కైంకర్యార్థము: గా విడచినను ధరించినను శ్రేష్ఠముగాని ఇష్ట వ్యర్థము చేయుట ఉచితము గాదు. సీతాదేవియు శ్రీరాములకొరకే దేహమును ధరించియుండెను. జటాయువు ఆ శ్రీరాములకొరకై యే దానిని విడచెను. జ్ఞానుల శరీర ధారణ వియోగములు 'వ తే రూపం' అన్నట్లు భగవదైశ్వర్యమువలె భగవద్భాగవతాచార్య కైంకర్యార్థమయిన పరి స్థితులు గలవి. వీటికింక అనేక ప్రమాణములు దృష్టాంతము లున్నవి. క్రమముగా చెప్పెదను. గాన ఈశరీరము తన కైంకర్యార్థమయి తాను సృష్టింపజేసినది గాన నీవు దాసని అన్యథా చేయక వానికయి వినియోగించుచు వాని స్తో త్తును గాపాడుట నీకు ధర్మము ఇంకను నీకు గలిగిన యీ యా పత్తును భగవంతుడు తప్పిం చ కుంటయు నీకు పరజన్మ లేకుంటయే ఇది చూడ భాగవతోత్తములకు క్లేశములు ఈశ్వ రుడు కలిగించుట. 'ప్రారబ్ధం పరిభుజ్య కర్మ శకలం' అను శాస్త్రార్థము నాకు స్ఫురించు చున్నది ఇంక జాగ్రత్తగా సంచరించి నిత్య కైంకర్య నిరతుడవై యావదాత్మ భావి సుఖిం పుమని వెళ్ళిపోయెను.



ఆచార్యసహాయము

కాండూరి వెంకటనరసయ్య
దొడ్డిపట్ల

పద్యములు

శ్రీయుతమూర్తియో, పురుషసింహము, సింహము పోలి
పొమ్మ గోమాయువు గోరుచందమున తిమిర భవాబ్ధిలో
మునిగితిన్ పరుని జేర్పుమో గురువరియ వేడిలన్
గురువునే పొద్దు మనములో గూర్చి యున్నవారి కృప
చేత నామదిలోనయిట్లు వ్రాయుటకు నాకు ఒకపొద్దు
వాంఛకలిగె తప్పుక్షమియింపు మయ్య ఆచార్యవర్య

వచనము—: స్వామీ శేషాహిపై శయనించి యున్న చేతనా చేతనములకు దారక పోషక భోగ్యమైన స్వామికిమంగళ కరమయుని. మా యాచార్యులు నుడివిరిలన్. మత్స్యావతార మంగీకరించి వేదస్మృతులను తనసుతున కొసంగిన తమ తిరువాక్కునకు మంగళాశాసనము సమర్పించినారు. ఆచార్యులు. కూర్మావతారమున మందరగిరిని చెండులాగున ఎత్తి చిర కాలములోనే దేవతలను దైత్యులను మోహింప జేసినట్టి తిరు మేనుకు మంగళా శాసనము సమర్పించినారుమాయాచార్యులు.

ప్రకృతి సంబంధమును బట్టి గలిగిన అజ్ఞానము లోకమును ఆక్రమించిన యాదినము అహంకారమునకు వశమై ఈ భూలోకమును అహంకారమునుండి మరలించితన శ్రీపాదములచే కొలచి తనయధీనము చేసుకొనిన వాడా శ్రీపాదారవిందములకు మంగళా శాసనము (శెన్నంగిత్యాది) ఈలోకమును అహంకారమునుండి తొలగునట్లు చేసినదిగా: ఆయహంకారము అనితరు స్థలమునకు పోయిప్రకృతి సంబంధమును సర్వహించు నట్టి యహంకారమును నశింపజేసినవాడా నీయొక్క శత్రువులను తిరస్కరించునట్టిసామర్థ్యము క్షేమముగానుండ వలయును. (కున్నకుజీలాయిత్యాది) శోభమును ఎగరవేయు కట్టగా ఎగరవేసి నశింజేసినవాడా వంచబడిన సీపాదమునకు మంగళ మగుగాక.

రామావతారము ధరించి బాల్యమునందు జనకీ జనకులను ఆనంద వార్ధిలో నోలలాడించి ఋషివెంటన్ జని సుబాహుని దునిమి మారీచుని సింధూ వద్దకు విసరి మునులయాగమును సమరక్షించి అహల్యా శాపవిమోచన మొనరించి శతానందుని మనమును రంజింపన్ జేసిన స్వామికి మంగళాశాసనము సమర్పించినారు శ్రీ ఆచార్యులు.

కృష్ణావతారము ధరించి బాల్యమున రాసవథ గావించి తాన క్రీడలు సుందరులను సంతోషపరచి మీకుమారునిచే గోవిందాయని తిరునామముపొంది శిశుపాలుని మీచక్రముచే పరమపదము నలంకరింప జేసిన మీ ఆయుధములకును మల్లులను యుద్ధమందు జయించిన భుజద్వయము లకును మంగళాశాసనము సమర్పించి నారు మయాచార్యులు. భక్తులను చెయి జారవిడు వనని అభయము నొసంగిన మీతిరు హస్తములను నకును బాల్యమున యశోదకు మీతిరుపవళమునందు బ్రహ్మాండ భాండమనంతయును చూపిన మీతిరుపవళమునకు మంగళాశాసనము సమర్పించినారు మాయాచార్యులు శ్రీ.





ప్రశ్నోత్తరములు

ప్రశ్న :— శ్రీవాల్మీకి రామాయణములోని అష్టాక్షస్థాదు జరిగిన తిథులగురించి వివరముగా చెప్పగలరా?

బాలకాండ — 12 సంవత్సరములు

వైవస్వత మన్వంతరమున పంచమ త్రేతా యుగమున నాలుగవభాగమున 30000 వ సంవత్సరము.

విళంబి సం॥రం చైత్రి శు॥ 9 బుధవారమున పునర్వసు నక్షత్రిమున శ్రీరామజననము.

విళంబి సం॥రం చైత్రి బ॥ 7 నామకరణము.

పరాభవ సం॥రం చైత్రి శుద్ధమున (జననాదిగ 8 వ సం.) ఉపనయనము

శ్రీరాముని వయస్సు సం॥ 11-10-8.

సౌమ్య సం॥ మాఖ బ 2 విశ్వామిత్రునితో రామలక్ష్మణులు వెళ్ళిరి.

,, మాఖ బ 3 కామాశ్రమమున నుండుట.

,, మాఖ బ 4 తాటకవధ

,, మాఖ బ 5 సిద్ధాశ్రిమ ప్రివేశము. యజ్ఞమారంభము

,, మాఖ బ 10 యజ్ఞము పూర్తి యయ్యెను.

,, మాఖ బ 11 శోణాకూల వాసము

,, మాఖ బ 12 గంగాతీరము చేరుట

,, మాఖ బ 13 విశాలపట్టణంచేరుట

,, మాఖ బ 14 అహల్యా శాపవిమోచనము మిథిలాప్రివేశము

,, మాఖ బ 30 శివధనస్సు రాముడు విరచెను.

,, ఫాల్గుణ శు 3 జనకుడు దూతల నయోధ్యకు పంపెను.

,, ఫాల్గుణ శు 6 దూతలయోధ్యకు చేరిరి.

,, ఫాల్గుణ శు 7 సాయం దశరథుడు మిథిలకు బయలు దేరెను.

,, ఫాల్గుణ శు 12 ఉదయం దశరథుడు మిథిలకు చేరెను.

,, ఫాల్గుణ శు 13 (మఖానక్షత్రిం) దశరథుడు నాందీశ్రాద్ధముల జేసెను.

,, ఫాల్గుణ శు 14 గోదానవ్రతము

,, ఫాల్గుణ శు 15 (ఉత్తర నక్షత్రం) సీత మొదలగువారల వివాహము

,, ఫాల్గుణ బ 5 రాత్రి విడిదిప్రవేశము

,, ఫాల్గుణ బ 8 విశ్వామిత్రుడు తన యాశ్రమమునకు వెళ్ళిపోయెను.

,, ఫాల్గుణ బ 9 జనకుడు కన్యాధన మొసంగెను

,, ఫాల్గుణ బ 10 పరశురాముని గర్వాపహారము

సాధారణ సం॥ చైత్ర శు 2 దశరథుడు తిరిగి అయోధ్య చేరెను.

అయోధ్య కాండ. సం. 12-1-10.

దుందుభి సం॥ చైత్ర మాసమువరకు శ్రీరాముడు అయోధ్యలోనే యుండెను. అప్పటికి శ్రీరామునికి 24 సం॥రం పూర్తి అయ్యెను.

దుందుభి సం॥ చైత్ర శు 4 శ్రీరాముడు పట్టాభిషేకమునకై ఉపవసించెను

,, చైత్ర శు 5 శ్రీరాముడు సీతాలక్ష్మణులతో వనమునకు బయలు దేరెను.

,, చైత్ర శు 6 గంగాతీరము జేరిరి.

,, చైత్ర శు 7 జటలుధరించి గంగను దాటిరి.

,, చైత్ర శు 8 భరద్వాజాశ్రమమును ప్రవేశించిరి.

,, చైత్ర శు 9 యమునాతీరముచేరిరి.

,, చైత్ర శు 10 చిత్రకూటపర్వతము చేరిరి సుమంతుడు అయోధ్యకు చేరెను అర్ధరాత్రమున దశరథుడు గతించెను.

,, చైత్ర శు 11 భరతునికై అయోధ్య నుండి దూతలు నందిగ్రామమునకు వెళ్ళిరి.

,, చైత్ర శు 13 సాయం దూతలు నందిగ్రామము చేరిరి.

,, చైత్ర శు 14 భరతుడు అయోధ్యకు బయలు దేరెను.

,, చైత్ర బ 5 రాత్రి భరతుడు అయోధ్యకు చేరెను.

,, చైత్ర బ 6 దశరథుని ఉత్తరక్రియలు ప్రారంభమాయెను.

,, చైత్ర బ 30 దశరథుని ఉత్తర క్రియలు పూర్తి ఆయెను.

,, వైశా శు 1 అశౌచనివృత్తి.

,, వైశా శు 2 సాపిండ్యము జరుపబడెను.

,, వైశా శు 3 భరతుడు దుఃఖముతో ఆలోచించుచుండెను.

,, వైశా శు 4 భరతునికి పట్టాభిషేకము చేయబూనిరి.

,, వైశా శు 5 భరతుని వందిమాగధులు స్తుతించిరి.

,, వైశా శు 6 శ్రీరాముని కొరకై భరతుడు అడవికి బయలుదేరెను.

,, వైశా శు 7 రాత్రి భరతుడు భరద్వాజాశ్రమము చేరెను.

,, వైశా శు 8 భరతుడు శ్రీరాముని దర్శించెను.

,, వైశా శు 9 శ్రీరాముడు తండ్రికి పిండదానముల జేసెను.

,, వైశా శు 10 శ్రీరాముడు భరతునికి తన పాదుకల నిచ్చెను.

,, వైశా శు 11 భరతుడు తిరిగి నంది గ్రామము చేరెను.

,, వైశా శు 14 శ్రీరాముడు చిత్ర కూటమునుండి బయలుదేరెను

,, వైశా శు 15 శ్రీరాముడు దండకా రణ్యము ప్రవేశించెను.

ఇప్పటికి సం॥ 24—1—10 ఆయెను.

అరణ్యకాండము సం॥ 13_1_0

దుందుభి సం॥ వైశా శు 15 శ్రీరాముడు దండ కారణ్యమును ప్రవేశించెను,

రుధిరోద్గారి సం॥ మార్గశిర శు 5 1_6_20

రక్తాక్షి సం॥ మార్గశిర శు 5 1_0_0

అక్షయ సం॥ చైత్ర శు 5 1_4_0

విభవ సం॥ ఆశ్వీయుజ శు 5 2_6_0

శుక్ల సం॥ కార్తీక శు 5 1_1_0

ప్రజోత్పత్తి సం॥ వైశాఖ శు 5 1_6_0

,, సం॥ శ్రావణ శు 5 0_3_0

ఆంగీరస సం॥ చైత్ర శు 5 0_8_0

భావ సం॥ చైత్ర శు 4 2_0_0 సుతీక్ష్ణాశ్రమ మున నుండెను.

,, ,, 5 0_0_1 అగస్త్యభ్రాతాశ్రమమున నుండెను.

,, ,, 6 0_0_1 అగస్త్యాశ్రమ మున నుండెను.

యువ సం॥ వైశా బ 30 1_1_23 పంచవటీ తీర మున నుండెను

యువ సం॥ జ్యేష్ఠ శు 1 సీతాపహరణము జరిగెను

యువ సం॥ జ్యేష్ఠ శు 15 శబరి దర్శనముజేసెను

యువ సం॥ జ్యేష్ఠ శు 1 0_0_15 హనుమంతుని కలుసు కొనుట

ఇప్పటికి వనవాసమున సం॥ 13_2_10 గతించెను

కిష్కింధాకాండము సం॥ 1_8_0

యువ సం॥ ఆషాఢ శు 15 శ్రీరాముడు వాలిని వధించెను.

,, మార్గశిరమున సీతాన్వేషణకై వానరులు పంపబడిరి.

,, ఫాల్గుణ శు 12 హనుమదాదులుసముద్రతీరమున సంపాతినిజూచిరి.

(ఇప్పటికి వనవాసమున సం॥ 13_11_7 గడిచెను)

సుందరకాండము సం॥ 0_0_1½

యువ సం॥ ఫాల్గుణ శు 13 ఉదయం హనుమంతుడు మహేంద్రపర్వతమునుండి లంకకుఎగిరెను.

,, ,, సాయం హనుమంతుడు లంక కుచేరెను. లంకిణిని చంపెను, రాత్రి లంకను వెతికెను.

యువ సం॥ ఫాల్గుణ శు 14 తెల్లవారుఝామున సీతను దర్శించెను.

,, ,, మధ్యాహ్నము లంకాదహనం ,, తిర్గి సముద్రమునుదాటి వానరుల కలుసు కొనెను.

సాయంకాలమున హనుమంతుడు వానరులందరితో కిష్కింధకు చేరెను.

(ఇప్పటికి వనవాసమున సం॥ 13-8-30 గతించెను)

యుద్ధకాండము సం॥ 0-0-21½

యువ సం॥ ఫాల్గుణ శు 14 రాత్రి లంకపై యుద్ధప్రయత్నము

" " శు 15 శ్రీరాముడు యుద్ధమునకు బయలు దేరెను.

" " బ 1 సాయం శ్రీరాముడు సముద్రతీరము చేరెను.

" " బ 4 సముద్రమున సేతువు కట్టుటకు ప్రారంభించెను

" " బ 8 సేతుబంధము పూర్తి యాయెను.

" " బ 9 ద్వంద్వయుద్ధారంభం

" " బ 10 ప్రహస్తుని వధ రావణ కిరీట భంగము.

" " బ 11 ఇంద్రజిత్తుతో యుద్ధ ప్రారంభమాయెను.

" " బ 13 ఉదయం ఇంద్రజిత్తు మరణించెను.

" " బ 14 రావణుని మూల బలము సంహరింపబడెను.

" " బ 30 ఎ. ఎం. రామరావణయుద్ధము రావణునివధ

ధాతు సం॥ చైత్ర శు 1 రావణ సంస్కారాదులు జరుపబడెను.

" " 2 విభీషణుని పట్టాభిషేకం జరిగెను.

" " 3 సీతయొక్క అగ్నిపరీక్ష.

" " 4 శ్రీరామాదులు అయోధ్యకు బయలుదేరిరి. కిష్కింధలో ఆగిరి.

" " 5 శ్రీరాముడు తిరిగి భరద్వాజాశ్రమము చేరెను

" " 6 ఉద. శ్రీరాముడు నంది గ్రామము చేరెను. శ్రీరాము అయోధ్యకు చేరెను.

" " 7 శ్రీరామపట్టాభిషేకము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ నివేదన

వేదాంతపత్రిక.



ప్రతి మాసమునందును శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ పండిత పరిషత్సమావేశము వివిధ ప్రాంతములయందును జరుగుచుండును. అందు పండితులచేతను విదుషీమణులచేతను సంస్కృతఆంధ్రభాషలలో వేదాంతసాంప్రదాయ విషయములు ఉపన్యసించబడు చుండును.

మరియు వివిధ సమస్యలను గురించి పండితులచే చర్చించబడి నిర్ణయములు చేయబడుచుండును.
ఈ ఉపన్యాస సంగ్రహములున్ను, ఇందలి చర్చల యొక్క నిర్ణయములున్ను జిజ్ఞాసువుల ప్రశ్నలు ప్రత్యుత్తరములున్ను, సంఘ ప్రచారకార్యక్రమములున్ను యిందు ప్రచురించబడుచుండును.

చందాలు


సాధారణచందా సం॥ంకు 1కి రూ 5—0—0
సహాయ చందా ,, ,, 10—0—0

విరాళములు

పోషకులు. ,, ,, 25—0—0
రాజపోషకులు ,, ,, 58—0—0
మహారాజ పోషకులు. ,, ,, 116—0—0

కార్యదర్శి. ఆ. చి. శ్రీమన్నారాయణాచార్య అర్తమూరు.
(వయా) ద్వారపూడి తూర్పు గోదావరి జిల్లా.

ముద్రాపకులు, ప్రచురణకర్తలు, ఆ. చి. శ్రీమన్నారాయణాచార్యులు
ముద్రణ శ్రీ [illegible] ప్రెస్ అర్తమూరు. (వయా) ద్వారపూడి తూర్పు గోదావరిజిల్లా.


NELSON & Co
MADRAS.

శ్రీరస్తు



శ్రీ మతే రామానుజాయ నమః

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ వైశాఖమాస పండిత పరిషత్సభల ఆహ్వానపత్రిక.

శ్రీ ఎంబెరుమానారు సన్నిధి.

నరసాపురము. ప. గోదావరి.

స్వస్తి శ్రీ వికృతినామ సంవత్సర వైశాఖ శు॥ 3 గురువారము (తా 20-4-50 తేదీ) నుండి వరుసగ మూడు దినములు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురమునందలి శ్రీ ఎంబెరుమానారు సన్నిధియందు నరసాపురం వాస్తవ్యులగు శ్రీ, ఉ. వే. శ్రీమాన్ న్యాయవేదాంత వాచస్పతి తె. కం. రామానుజాచార్యస్వామివారి అధ్యక్షత క్రింద శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ వైశాఖమాస పండిత పరిషత్ సభలు జరుపబడును. గాన తామెల్లరు తప్పక విచ్చేసి యుండ ప్రార్థన గోరుచున్నారము.

ఇట్లు

ఆహ్వానసంఘము.

డాక్టరు చిలకమర్రి అప్పలాచార్యులు
తె. కం. వాసుదేవాచార్యులు
ఎ. సత్యనారాయణ
తె. కం. నరసింహాచార్యులు
తె. కం. శ్రీమన్నారాయణాచార్యులు
గో. సత్యనారాయణ
కందాళై విజయసారథి
కోమాండూరి శేషాద్రిఅయ్యంగారు
పుప్పాల భాష్యకారులునాయుడు
మంగిన శ్రీనివాసులనాయుడు
డాక్టరు కో. శేషాచార్యులు
ఆత్మూరి నరసింహం
కిడాంబి రాఘవాచార్యులుగారు

ఎంబెరుమానార్ దేవస్థానం ట్రస్టీలు

వేదాల కోనమాచార్యులు
న. వెం. కృష్ణమాచార్యులు
శ్రీయతిరాజసేవాశ్రమము. నరసాపురము.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ యతిరాజసేవామహిళా సభాహ్వానపత్రిక

నరసాపురం యతిరాజాశ్రమములో (ప. గో. జిల్లా.)

స్వస్తిశ్రీ వికృతినామ సం॥ర వైశాఖ శు॥ తదియా గురువారం అనగా 20—4—50 మొదలు 3 రోజులు నరసాపురమున శ్రీ యతిరాజాశ్రమమున స్త్రీలకు మాత్రము శ్రీయతిరాజ సేవామహిళా సభలు జరుపబడును గాన మహిళా మణులకు స్త్రీ ... విచ్చేయ ప్రార్థితులు.

ఇట్లు

కనాని తాయారమ్మ

ఆహ్వాన సంఘాధ్యక్షురాలు

చిలకమర్రి రంగనాయకమ్మ

ఆహ్వాన సం॥ ఉపాధ్యక్షురాలు

అవసరవాడి లక్ష్మీనరసమ్మ

శాకలూరి మాణిక్యమ్మ

కార్యదర్శులు

...పాటి తాయారమ్మ



శ్రీ మతే రామానుజాయ నమః

ప్రచార విభాగము

విజయవాడ బాలికా విజ్ఞాన విద్యాలయము,

శ్రీ పారేపల్లివారి ధర్మరామానుజకూటము,

విజయవాడ.

స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర ఫాల్గుణ శు ౧౩ శ్రీ బుధవారము (1—3—50) తేదీ ఉదయమునకే శ్రీవిజయవాడలోని శ్రీయతిరాజ సేవామహిళాసమితి వారిచే వేదాంత విద్యను, సంస్కృత విద్యను బాలికలకు నేర్పునిమిత్తమై శ్రీ పారేపల్లివారి ధర్మరామానుజకూటమున, విజయవాడ బాలికా విజ్ఞాన విద్యాలయము అనుపేర పాఠశాల ఒకటి ప్రారంభించ బడెను.

దీనికి ఒక ఉపాధ్యాయులను వలయు వేతనాది సౌకర్యములను, పాఠశాలజరుపుటకు స్థలమును శ్రీపారేపల్లి రామయ్య గారి ధర్మరామానుజ కూట ధర్మకర్తలు అనుగ్రహించిరి.

ప్రస్తుతము శ్రీమాన్ ఈయున్ని రాఘవాచార్యులు గారు ఉపాధ్యాయులుగ నున్నారు.

ఉదయమున స్తోత్రపాఠములు, సంస్కృతము,

మధ్యాహ్నమున భగవద్గీతావ్యాఖ్యలు ఉపన్యాసములు జరుగుచుండును.

విద్యార్థినులు సుమారు 20 మంది ఉన్నారు.

ఉభయ వేదాన్త పాఠశాల.

విద్యార్థులకు ప్రతినెలకు విద్యార్థివేతన మొసంగుచు ఉభయవేదాంతములను గఱపుట కొఱకు పాఠశాల అర్తమూరుగ్రామములో నెలకొల్పబడి రెండుసంవత్సరములు ముగ్గురు విద్యార్థులకు ఉభయవేదాంతములను సమగ్రముగ కాలక్షేపము గావింపబడెను.

తిరిగి యీపాఠశాలను తె. కం. గోపాలాచార్యులుగారి అన్వీక్షణమున కోరుకొండ గ్రామములో నడిపింపబడుటకు సంఘము నిశ్చయించినది. ఇయ్యది ఈ వైశాఖ శుద్ధములో ప్రారంభింప బడును. ప్రస్తుతము కోరుకొండ శ్రీవైష్ణవ సంఘమువారి యొక్కయు, శ్రీపేరుందేవి స్మారక బహుమతి నిధి ప్రదాతలగు శ్రీమతి ముడుంబై రంగనాయకమ్మగారి యొక్కయు ఆర్థిక సహాయముతో ప్రస్తుతము యిద్దరు విద్యార్థులకు మాత్రమే విద్యార్థివేతనమును బసలనొసంగి ఒక సంవత్సరము కోరుకొండలో నూతనముగ నిర్మింపబడిన శ్రీలక్ష్మీనృసింహ రామానుజ వసతిగృహమున నిర్వహింపబడును. ఇది ముఖ్యముగా ప్రచారకులను తయారుచేయుటయే ముఖ్యోద్దేశముతో జరుపబడును. తమఖర్చులతో తాము చదువుకొనగోరువారికి ఉచిత బస, పాఠప్రవచనమును లభించును. ఇందీకార్యక్రమముతోపాటు స్త్రీలలో ప్రచారమున కుత్సాహము గలవారికి కూడా ఆధ్యాత్మిక క్రమశిక్షణ మొసంగబడును. బస, పాఠప్రవచనము మాత్ర ముచితము. ఎవరిభోజన సదుపాయములు వారే చేసుకొనవలెను. బీదలోకరిద్దరికి అర్హతను బట్టి ఉచితభోజనవసతికి ప్రయత్నము గావింపబడుచున్నది.

ఇందుపై విధముగా శిక్షను బడయగోరు స్త్రీలుగాని, పురుషులుగాని తమతమ యోగ్యతలను తెలుపుచు ముందుగా తమ దరఖాస్తులను యీక్రింది అడ్రసునకు వ్రాసుకొనవలెను.

శ్రీ శ్రీ శ్రీ పరాశర సుదర్శన భట్టర్ అయ్యావార్లంగారు,
శ్రీవిశిష్టాద్వైత మతప్రచారక సంఘాధ్యక్షులు
కోరుకొండ
రాజమండ్రి తాలూకా — తూ॥ గో॥ జిల్లా,

సవినయప్రార్థన

పాఠక మహాశయా!

మేమీపత్రికను ప్రచురించుటలో ప్రధానముగా మూడు ఉద్దేశముల నుంచుకొని ప్రారంభించితిమి.

1. ప్రచారవిభాగము:—

(ఇందులో భక్తిప్రచారమును గూర్చి వివిధప్రాంతములలో జరుగుచున్న సభలు సమావేశములు, ఉత్సవములు, మున్నగు వాటిని గురించి ప్రచురించుచు భక్తి ప్రచారమున కధికముగ ప్రోత్సాహమిచ్చుట. యిందులోనే భక్తికి సంబంధించిన వాఙ్మయమను అన్నివిధముల ప్రోత్సాహము కలిగించుట. మనలో పెద్దల యొక్క చరిత్రసంక్షిప్తముగా అవసరమైన వారి ముఖ్య అనుభవములతో ప్రచురించుచుండుట.

సాలు చందా రు 1—4—0

2. ప్రశ్నోత్తర విభాగము:—

ఆధ్యాత్మిక విషయముల గురించియు వైదికమగు శిష్టసాంప్రదాయకమగు ఆచార అనుష్ఠానముల గురించియు, జిజ్ఞాసువులడుగు ప్రశ్నముల ప్రచురించుచు, వాటిని పండిత పరిషత్తులలో అవసరాను సారముగ చర్చించి అందలి నిర్ణయములను, ప్రత్యుత్తరముల రూపముగ ప్రచురించుచుండుట.

పెద్దపెద్ద ప్రశ్నోత్తరములను అవసర అవకాశాను సారముగ గ్రంథ రూపముగ కూడ ప్రచురించుచుండుట.

సాలు చందా రు 3—4—0

3. వ్యాసముల విభాగము:—

పండిత పరిషత్తులలోను, సభలు-సమావేశములు - ఉత్సవములు మున్నగువాని లోను జరిగిన ఉపన్యాసములను, మరియు పండితులు వ్రాసిపంపినట్టి యుపన్యాసములను, ప్రస్థానత్రయము, భగవద్విషయము, శ్రీరామాయణ, భారతాది ఇతిహాస పురాణములకున్ను ఆధునిక దేశకాలములకు ముముక్షువులకు సంబంధించిన ఆధ్యాత్మిక విషయములను గురించిన వాటిని ప్రచురించుచుండుట.

పూర్తి పత్రిక సాలుచందా రు. 5—0—0

ఇందు స్త్రీలకు సంబంధించిన వాటిని ప్రత్యేకముగ నారీవిభాగమను పేరుతోను, మిగత వాటినన్నింటిని కలిపి ఒక విభాగముగను ప్రచురించవలెనని ప్రారంభించితిమి. ఇందుకై సమర్థులగు 12 మందిని పురుషులలోను 5 మందిని స్త్రీలలోను సంపాదక వర్గముగ ఏర్పాటుచేసితిమి. ఆర్థికాది కారణములచే అనుకున్నంత పనినిచేయ జాలకపోతిమి. శ్రియఃపతి కటాక్షముచే మీయందరి యొక్కయు సహాయసంపత్తిని పూర్తిగ పొంది యికముందైనను చాలవరకు పనిచేయ గలమని నమ్ముచున్నాము.


తాము దయయుంచి యిందునుగురించి తమ యభిప్రాయమును విశదముగ మాకులిఖిత పూర్వకముగ తెలుపుచు ఈపత్రికాభివృద్ధికి తాము

సూచించు సూచనలను వివరముగ మాకు తెలుప ప్రార్థించుచున్నాము. సాధ్యమైనంతవరకు నాటిని ఇకముందు సంచికలలో యుంచ ప్రయత్నింతుము.

మరియును మేము ఎన్నో ముఖ్యమైన ఆదర్శములతోను లక్ష్యములతోను, ఎంతో ఆశతోను ఈపత్రికను ప్రారంభించితిమి. దీనిని ప్రతినెల సుమారు మూడువేలమందికి యింతవరకు తప్పకుండగ వరుసగ ప్రతినెలయు పత్రికను పంపుచు వచ్చితిమి. చాలసొమ్ము వెచ్చించి ప్రత్యేకఅచ్చుకూటమునుకూడదీనికై నెలకొల్పితిమి. గానియింతవరకు 266 మందిమాత్రమే తమ చందాలను యిచ్చిరి. మరియు ఉదారులగు మహాశయులు దాతలు 1600/- ను ఈపత్రిక ప్రారంభ నిధి విరాళముల నిచ్చిరి. వీనితో అతికష్టముమీద యింతవరకు పత్రికను నడిపితిమి. గాని మేముంచుకున్న ఆదర్శములకుగాని, లక్ష్యములకుగాని ఆశలకుగాని తగినట్లుగా దీనిని నడుపలేకపోతిమి. అందులకు ప్రధానకారణము ఆర్థికముగ మాకు కలిగిన యిబ్బందియే యని వేరుగ చెప్పనవసరము లేదు కదా. ఈపత్రికను యింకను ఎంతో అభివృద్ధి పరచవలసి యున్నది. దీనిలో యిప్పుడున్న లోపముల మేముకూడ ఎఱుగక పోలేదు. గాని పాఠకులయొక్క ఉదార సహాయ సానుభూతులున్నగాన్ని ఆలోపముల సవరించుకొని సర్వాంగసుందరముగను, సమగ్రవిషయ సంపూర్ణముగను పత్రికను ప్రచురించుటకు అవకాశముండదను సంగతి అందరకు తెలిసినదియేకదా. గాన పాఠకమహాశయులందరు దీనికి తమయావచ్ఛక్తిని తోడ్పడి తమతమ చందాలను పంపియు, తమకు పరిచితులైన వారిని చందాదారులుగ చేర్పియు పత్రికను అభివృద్ధిలోనికి తేగోరు చున్నాము. అందరకు అందుబాటులో యుండేనిమిత్తమై పత్రికను కూడ మూడుభాగములుగ చేసి ఎవరేభాగమును కోరిన వారికాభాగమునుమాత్రమే పంపుటకు ఏర్పాటులను కూడ జేసితిమి. ప్రతి ఆస్తిక కుటుంబమువారు తమ యుత్సాహశక్తులననుసరించి ఏదో ఒకతరగతి చందాదారుగా చేరి ఈసదుద్యమమును ప్రోత్సహించ గోరుచున్నాము.

చందాలవివరము		సాలు చందా
ప్రచారవిభాగము	...	1—4—0
ప్రశ్నోత్తరవిభాగము	...	3—4—0
పూర్తిపత్రిక	...	5—0—0





శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ
ఏకాదశ వార్షిక విరాట్ సమావేశ

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము

హైదరాబాదు - (దక్కన్.)

ఆహ్వాన సంఘాధ్యక్షులు.

డాక్టరు. కె. రంగాచార్యులు. ఎం. బి. బి. ఎస్. హైదరాబాదు.

25 - 3 - 1950

ఓం



శ్రీ రామాయ నమః

స్వస్తిశ్రీ వికృతినామ సంవత్సర చైత్రశుద్ధ సప్తమీ (25 - 3 - 1950) హైదరాబాద్

పరమభాగవతోత్తములకు ప్రణామములు
విశిష్టాద్వైత ప్రచారకులకు స్వాగతము

సీ॥ శ్రీకరోదయ తులసీ నలినాక్ష దామములు కంఠముల నమర్చు ఘనులు
  లలిత లలాట ఫలకముల యందు మృదూర్ధ్వ పుండ్రంబుల నునుచు బుధులు
విమల బాహూర్ధ్వభాగముల చిహ్నంబులై శంఖ చక్రము లొప్పు చారుమూర్తు
  లనవర తాభ్యాస నాసక్తి పురుడించు మంత్రపాఠము జెప్పు మాన్యవరులు.

తే॥ గీ॥ భువన పావన కార్యంబు లవధరించి లోక సంగ్రహ మెంచు సుశ్లోకులైన
  వైష్ణవజనులార! కొనుడు భక్తి నొసగుభాగ్యనగరపు పౌరుల స్వాగతంబు.

తే॥ గీ॥ వికచ మందార మాధుర్య విపుల మధుర సంబు గ్రోలు నిందిందిర సమితి యగుచు
  నేగు దెంచిరి పౌరులు భాగవతుల బోధ నాస్వాద నొక్క ప్రబోధమంది.

ఉ॥ వారికి మూడు తత్త్వముల వాస్తవరీతియు నర్థపంచ కా
  కార విశేషముల్ దెలిపి కర్మరహస్యము లెల్ల నేర్పియే
  పారు ప్రపన్నతా గుణ విభాస్పదుల న్నొనరించి వైష్ణవుల్
  భారము నూని మానవ శుభక్రమ సిద్ధ యశంబు గాంచుడీ.

కం॥ రామానుజార్య దివ్యాజ్ఞా మాన్య శిరస్కులగుచు జ్ఞానోదయముల్
  భూమిజనులకు సేయుడు నేమము నిమ్ము జనహితము నేర్పును వెలయుల్.

సీ॥ సాత్త్వికాహార దీక్షా వశతం గడు వివేకము జెందిన విమలమతులు
  క్రోధ కామాధిక బాధావిముక్తి, విమోక నియతులైన ముక్తగతులు
క్షాళితాఖిల పాపసంచయులై జ్ఞాన మభ్యాసన మందుంచు ననఘవరుల
  నిత్య నైమిత్తిక కృత్యాది యజ్ఞ పంచక సత్క్రియావృత్తి సలుపు ఘనులు.

తే॥ గీ॥ దాన మార్జవ మనవసాదము దయయును సత్య మనభిద్యమున్నగు సత్త్వ గుణ
  గణాన్వితులగు భాగవతులారా! కొనుడిదె భాగ్యనగరపు పౌరుల స్వాగతంబు॥

పండితోత్తములకు స్వాగతమని హెచ్చరించుటకు ననుబోటి వానికి జంకు బొడముచున్నది. కాని మీరెల్లరు ప్రాతికూల్య వర్జనమే పరమావధిగా గలవారలే గదా యని సాహసించితిని. తమ యాగమనము మాయందు "దాన దాసస్య దాసః" యను నుడుల సార్థకమొనరించినది. అది మాయదృష్టము సాధుజనులైన మీ సాంగత్యమను చల్లదనము మాపై ప్రసరించి నపుడు మాయందును కొంత శీతభావమే చేకూరును.

శ్లో॥ చందనం శీతలం లోకే చందనా దపి చంద్రమాః
చంద్ర చందనతశ్చాపి సాదుసంగ స్సుశీతలః॥

భాగవతుల ఛాయలో సంచరించు మాయందు దోషములు పొడగట్టిన యెడల క్షమింతురుగాక.

తత్త్వములు మూడని విశిష్టాద్వైత ప్రతిపాదనము. అందు పరతత్త్వ విషయ మటులుంచి జీవునకును ప్రకృతికిని గల సంబంధము విచారింతేము. సర్వభూతముల కాజీవ్యమై శుభాశుభ ఫలోదయమయి ప్రకృతి యొప్పుచున్నది.

శ్లో॥ అవ్యక్త బీజ ప్రభవో బుద్ధి స్కంధమయో మహాంశ్చ మహాహంకార విటపః, ఇంద్రియాన్తరు కోటరః, మహాభూత విశాఖశ్చ, విశేష ప్రతిశాఖవాన్, సదా పర్ణః సదా పుష్పః, శుభాశుభ ఫలోదయః, ఆజీవ్యః సర్వభూతానాం బ్రహ్మవృక్ష స్సనాతనః॥

ఇట్టి ప్రకృతియందుత్పాద్య, ప్రాప్య, వికార్య సంస్కార్యములను చతుర్విధ సాధ్యోపపత్తుల ఫలాఫలములు చిదచిద్విశిష్టుడగు మానవునియందు సంక్రమించుచున్నవి. కావున ప్రకృతిసిద్ధమైన ప్రపంచమునందు ప్రత్యక్షవిషయముల నెరింగి నూతన పరిణామముల నెదుర్కొనవలెను. వానిని మానవజాతి కుపయుక్తమగు సంస్కారములచే నవరింపవలెను. దానం జేసి మనకు శాంతిచేకూరును. శాంతి గల్గినచో ప్రాప్యుడగు పరమేశ్వరునితో సంబంధము చక్క బెట్టుకొనుటకు సాధ్యమగును.

నేటి ప్రపంచస్థితి నించుక విచారింతము.

శ్లో॥ సర్వతః కరవీరాదీన్ సూతే సాగర మేఖిలా
మృతసంజీవిని యత్ర మృగ్యమాణ దశాంగతా॥

వర్ణాశ్రమంబులు పాషండధర్మ నాత్మకము లయినవి. పాపపుణ్యములందభేదభావ మేర్పడుచున్నది. అన్న వేద కన్యావిక్రయములకు సన్మానమేర్పడెను. పైతృకకార్యములు పరిహాసాస్పదము లయినవి. కపట క్రయ విక్రయములు జార చోర భావములు అపూర్వనాగరికతలు నిత్యకృత్యములయందు నెలకొనుచున్నవి. ఇట్టి దైవోపహతికి దోహద మొనగుచు నకాలవర్షములు హీనసస్యోత్పత్తి గలుగుచున్నవి. ప్రజలు క్షుదార్తులై సంక్షోభము జెందియన్యోన్య పీడా విహారములు సేయుచుండిరి. భారతవర్షమున మన దైన్యస్థితిని చూచి మతాంతరులు నాగరికతలను పైమెరుగులతో పామరుల నాకర్షించి కవికోలాహలమును ద్విగుణీకృతముగా నొనరించిరి.

ఇట్టి సుస్థితియందు ప్రజలలో నాధ్యాత్మ వాననల నంకురింపజేయుట యాస్తికుల కర్తవ్యము. ముఖ్యముగా వైష్ణవులకు కర్తవ్యము. ఇతరుల బాధలను తెలుసుకొని అయ్యో యని పరితపించి చేతనైన సాయము చేయుటయే శ్రీవైష్ణవ తత్త్వమనియు అది లేక వేరెన్ని లక్షణములు సంపాదించినను వారు శ్రీవైష్ణవులు గారనియు నంజీయరు సాయించిరి.

"పిఱర్ నోవు కండు ఐయో వెన్ఱిరజ్గి
ఇరుప్పదుదాన్ శ్రీవైష్ణవత్వ మెన్ఱున్, అది
ల్లాదవర్గళ్ వేరు ఎత్తనై లక్షణంగళ్
అమైయ ప్పెత్తిరు న్దాలుమ్ అసరగన్
శ్రీవైష్ణవర్గ ళ్ల రెన్ఱున్

విశిష్టాద్వైత మతమును పునరుద్ధరించిన రామానుజులయొక్క యౌదార్యమును పరికింపుడు. ఆయన మహావృక్షమువలె పతితులకు తనఛాయలో రక్షణ మొసంగి భగవద్విషయములు ఫలముల నాస్వాదాన జేసి తరించు మార్గము చూపెను.

శ్లో॥ జయతి సకలవిద్యా వాహినీ జన్మశైలో
జనిపథ పరివృత్తి శ్రాన్త విశ్రాన్తి శాఖీ
నిఖిల కుమతి మాయా శర్వరీ బాలసూర్యో
నిగమ జలధి వేలా పూర్ణచన్ద్రో యతీన్ద్రః॥

స్వకీయ జన పాపవిమోచనము సేయుటకొరకు తాను నరకాపన్నకు గూడ వెనుదీయనసన మహనీయు డితడు. సేవాధర్మము నింతకంటె లెస్సగా జూపిన ధర్మమూర్తియే లేడుగదా!

శ్లో॥ శ్రుత్యగ్రవేద్య నిజ దివ్య గుణ స్వరూపః
ప్రత్యక్షతా ముపగత స్త్విహ రంగరాజః
వశ్య స్సదా భవతి తే యతిరాజ తస్మా
చ్ఛక్తస్స్వకీయజన పాపవిమోచనే త్వం॥

"ఓరాణ్ వళియా యుపదేశిత్తార్ మున్నోర్
ఏరా రెతిరాశ రిన్నరుళాల్ పార్ ఉలకి లాశయు
డయో ర్కెల్లాం............

రామానుజులు ఆచరణరూపమున చూపి శిష్యులకు బోధించినది గూడ యీ సేవా ధర్మమే. మానవసేవకొరకే మతములను స్థాపించెను. కాని నేడు సేవాధర్మము లుప్తమై స్వార్థపరత్వము పరవంచనమును ప్రబలమైనవి.

సేవాధర్మము పునః ప్రతిష్ఠితము చేయుటకు ప్రబోధము కావలెను. ప్రబోధమునకు సంఘముల నెలకొల్పవలెను. ఇట్టి మానవసేవా దురంధర విశిష్టాద్వైత ప్రచారక సంఘము. ఈ సంఘమువారి ప్రచారము శ్లాఘనీయము. విశిష్టాద్వైత ప్రచారక సంఘ మహావృక్షము శాఖోపశాఖలచే విస్తరిల్లి భారతదేశమున కంతటికి విశిష్టాద్వైత సిద్ధాంతముల చ్ఛాయ నొసంగ గలదని యాశించుచున్నాము.

సార్వజనిక సేవచేయుటకు ముందు మన సాంప్రదాయములోగల లోటుపాటులను సవరించుకొనవలెను. గుణ కర్మ విభాగవశమైన చాతుర్వర్ణ్య విభాగము తప్ప, అన్యఅసంఖ్యాత్మక తారతమ్యములను మనము పాటించరాదు. కలహోద్దీపకములగు యంతర్విభాగములు, కుడిభేదములు పుండ్ర భేదములు స్థానభేదములు సర్వభేదములు సమసి పోవలెను. అంతశ్ఛేదములు తొలగినపుడే మనము పరులకు సేవచేయగల్గుదుము.

సామాన్య శ్రీవైష్ణవజనానీకము యొక్క యార్థికస్థితి చక్కగా లేదు. దానంజేసి దైన్యత్వము యాచనోద్రేకము, అల్పవేతనములకై శారీర విక్రయము మున్నగు దురవస్థలు గల్గుచున్నవి. ప్రకృతిసంబంధ మున్నంతవరకు మన యీ యవస్థల నతిక్రమించు ప్రయత్నములు సలుపుట సహజము. అట్టిప్రయత్నములు లౌకికములు. ఎంతటి విద్యావంతులైనను లౌకికజ్ఞానము లేని యెడల వైదికము రాణింపదు

శ్లో॥ లౌకిక జ్ఞాన హీనస్య వైదికం నిష్ఫలం భవేత్

కాబట్టి సదాచారమునకు లోపము రాకుండ యాధునిక కాలపు యంత్ర తంత్ర ప్రయోగాది విద్యల నభ్యసించి యార్థికాభివృద్ధి జెందవలెను. లౌకికవిద్యలతోబాటు యాధ్యాత్మికవిద్య నభ్యసింపవలెను. స్వాతంత్ర్యోచ్చమమైన తరువాత మన దేశమున పాఠశాలలయందిట్టి లౌకికాధ్యాత్మిక మిశ్రమవిద్య నభ్యసించుట కవకాశములు గల్గునని యాశించితిమి. కాని ఆ యాశాపూర్తి గడుదూరముగానే గన్పట్టుచున్నది. ఏలనన మన రాజ్యము కేవలము లౌకికరాజ్యము (Secular State) నూతన రూపము దాల్చినది. బహుమతాద్వితమైన

మన లౌకికరాజ్యమందు పరిపాలనావిధానము నను సరించి మతవిద్యలు నేర్పుట సంభవముగాదు. గావున బాలురకు లౌకికవిద్యలు పాఠశాలలయం దభ్యసించుచున్నను, గృహమునం దాధ్యాత్మ విద్యాశిక్షణము క్రమముగా నొసగవలెను. లేని యెడల మతమే మాసిపోవును.

అధ్యయనాధికారమును గూర్చి మన వాదోప వాదములు వదలి పెట్టవలెను. అభ్యసనకు తూహ లమే అధికారముగా గణింపవలెను. శిష్యుల యన ర్థములను కనుగొని యనువృత్తి నిర్బంధములులేక నే యుపదేశించు గురువు లుత్తములని శ్రీమధుర కవియాళ్వారులు సాయించిరి.

"పయనన్రాగిలుమ్ పాఙ్గలరాగిలుమ్ శెయల్ నన్రాగ త్తిరుత్తి ప్పణి కొళ్వాన్"

శ్రీవైష్ణవ సాంప్రదాయ గ్రంథములు ముఖ్య ముగా ద్రవిడభాషలో నున్నవి. మాతృభాష, రాష్ట్రభాష అంతర్జాతీయభాషల యాదరాతి శయముల చర్చల మధ్య నాధ్యాత్మజ్ఞానమునకై గీర్వాణభాష ద్రావిడభాష నభ్యసించుట సామా న్య మానవుల కలవికానిది. కావున సాంప్రదాయ విదశ్రీ నాంధ్రమునందు క్రోడీకరించి గీర్వాణ ద్రా విడ వేదములతోబాటు ఆంధ్రవేదములను నిర్మిం పవలెను. మాతృభాషయందు మతప్రబోధము గూడ సుకరమగును.

విద్యాభ్యాసమునకు తోడు ఆశ్రమకర్మల చక్కగా ననుష్ఠింపవలెను. లేనియెడల యాధ్యా త్మవిద్యావలంబనమే దుర్లభమని భాష్యకారులు సెలవిచ్చిరి.

"ఆశ్రమకర్మాణ్యహరహ మనుష్ఠేయమేవ, అన్యథా ఆశ్రమకర్మలోపే దూషితాంతఃకరణస్య విద్యోత్పత్తి రేవ న స్యాత్"

జీవునికిని ప్రకృతికిని గల సంబంధముచే సనం ఖ్యాకములైన సమస్య తేర్పడినను జీవునికిని పరమా త్మకును గల సంబంధ మొక్కటే ముఖ్యమైనదే. జీవుడు కళ్యాణ గుణ దయానిధియగు పరమేశ్వరుని కృపకు పాత్రుడై ప్రకృతిసంబంధమునుండి ముక్తుడై భగవ త్సాన్నిధ్యరూపమైన పరమపదముచేరుటయే కావ లసినది. ఈసంకల్పము నెరవేరుటకు జ్ఞాన, కర్మ, భక్త్యాద్యోగ రూపములైన యనేక మార్గము లున్నవి. కాని, సులభోపాయమై సర్వజనాచరణీయ యోగ్యమైనది. శరణాగతి లేక ప్రపన్నానుష్ఠానము. ఇదియే విశిష్టాద్వైతమునకు మూలము.

మహాశయులారా! అజ్ఞానవశమున యిచ్చకు వచ్చినట్లు ఇంతవరకు మీయెదుట భాషించితిని దోషములను పాటింపకుందురు గాక. చతుస్సము ద్రపరీత భూవలయ ప్రజానీకమును విశిష్టాద్వైత మతావలంబులను జేయుటయే నా యాకాంక్ష. దాని కుపాయప్రదాతలు పండితులు మీరు. సూత్ర ము విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

హైదరాబాద్
25 - 3 - 1950

ఇట్లు సుధీవిధేయుడు,
కం॥ రంగాచార్యులు.

భగవదవతార రహస్యము

శ్రీ. కే. గోపాలాచార్యులుగారు,

శ్రో మ కో ం జ.

అర్జును డుభయసేనల మధ్యయందు నిలచి యుద్ధ సన్నద్ధులగు ఆత్మీయ గురుజన బంధు మిత్రాప్తవర్గము నెల్లగాంచి ఆత్మానాత్మ వివేకములేక తాను చంపువాడనియు వారు చంపబడువారనియు భ్రమించి కృపావిష్టాంతరంగుడై తనను ధర్మమగు యుద్ధము చేయక 'విసృజ్యసశరం చాపం శోకసంవిగ్న మానసః' అనునట్లు దుఃఖాక్రాంత చేతస్కుడై ధనుర్బాణముల విడిచి "నయోత్స్య ఇతి గోవిందముక్త్వా తూష్ణీం బభూవ హ" నేను యుద్ధము చేయనని శ్రీకృష్ణునితో విన్నవించి నిర్వ్యాపారుడై రథముపై చతికిలబడెను.

కృష్ణుడదిగాంచి నివ్వెరజెంది "ఆత్మానాత్మ వివేక విహీనుడై కర్మయోగమును మంటగలుపుచున్నాడే! ఇక నేనుపేక్షించిన ధర్మసంస్థాపన గావించువాడెవ'డని యోచించి మునుముందితనికాత్మానాత్మ వివేకమును గలిగింతునని ద్వితీయాధ్యాయమున "నత్వేవాహంజాతునాసమ్"ని మొదలిడి "అవ్యక్తోఽయ మచింత్యోఽయ" మ్మను శ్లోకమువరకు పదమూడు శ్లోకములచే ఆత్మనిత్యత్వము నుపన్యసించెను. పిమ్మట ముముక్షువైనవాడు తనను కర్మలు బంధింపక మోక్షసాధనములగునట్లు నాచరించుటకు నుపాయము నుపదేశించి కామ్యకర్మలను నిందించెను. మూడవ అధ్యాయమున మోక్షేచ్ఛాపరుడగు సంసారికి సహజమగు కర్మయోగమే సుకరోపాయమనియు జ్ఞానయోగాధికారికైనను అభిమాన గర్భితమగుటచే కర్మయోగమే కర్తవ్యమనియు, నిక లోకమునకు గొప్పవాడని ప్రసిద్ధిగాంచినవాడు తప్పక లోకసంగ్రహము కొరకైనను కర్మయోగము పరిశ్రద్ధతో నవలంభింపవలయుననియు లోకప్రత్యక్షముగ నుపన్యసించెను.

ఇక నాల్గవ యధ్యాయమున "పరోపదేశమునకు నాచే యుద్ధమును చేయింప తానీమార్గము నొకదానిని నూతనముగ కల్పించి తెలుపుచున్నా"డని యర్జునుడు భ్రమింపకుండునటుల నీ కర్మయోగము యొక్క యనాదిత్వమును గుర్తింపు చేయుటకై

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ
మవ్యయమ్।
వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవే
ఽబ్రవీత్॥
ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయో విదుః
సకాలేనేహ మహతా యోగో నష్టః పరంతప॥
స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః
పురాతనః॥

అని యుపదేశించెను, ఇదియంతయు ప్రాసంగికమే. ఇక ప్రాసంగికము ప్రారంభమైనది. ఈ యుపన్యాసమును విని యర్జునున కొక శంక జనించెను.

భక్తి నివేదన

కృష్ణా!

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః।
కథ మేత ద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి॥

నీజన్మ నాజన్మతో సమకాలమైనది గదా. సూర్యునిజన్మ యిరువదియెనిమిది చతుర్యుగముల క్రిందటిది. నీవాతనికి చెప్పితివనుచున్నావు. నీ మాట నమ్మతగినదేనా? అన్నిమాటలు నిట్లే భావింతునా? యనెను. దీనికి సమాధానము చెప్పక నుపేక్షించు టెట్లు? అట్లుపేక్షించిన శిష్యుడీ యాగురువజ్ఞుడు. లేనిచో చెప్పవలసిన వేళ చెప్పక యుండునని యూహించి యాతనియందు విశ్వాసమును గోల్పోవును. ఇక చెప్పునదంతయు నరణ్యరోదనమే యగును. గాన శ్రీకృష్ణుడిచ్చట తన యవతారరహస్యమును బహిరంగ పరచుచున్నాడు. సాక్షాద్భగవన్ముఖోద్గతమగు గీత యందరకు పరమ ప్రమాణగ్రంథమగుటచే నా భగవదవతార రహస్యోపన్యాసమున కీ ఘట్టమునే ప్రమాణీకరించుచున్నాడ. సావధానులై యవధరింప వేడుచున్నాడ.

ఈ యర్జును డడిగిన ప్రశ్న సాధారణమైనది గాదు. ఇందేదో నిగూఢ భావమిమిడి యున్నది. కాకున్న నా ఆత్మకు నీ జన్మ లుండునుగదా. ఏనో రొక జన్మలో నుపదేశించినాడనుకోరాదా! జన్మాంతర స్మరణము నాకున్నదనుట మహాత్మ్యలకుండుట కేమి యాటంకము? శ్రీకృష్ణుడట్టి మహాత్ముడని తానెరుంగడా? రాజసూయమున నగ్రపూజాన్వేషణమున భీష్మపితామహుడు

'కృష్ణ ఏవ హి లోకానా ముత్పత్తి రపిచావ్యయః
కృష్ణస్య హి కృతే భూతమిదం విశ్వంచరాచరమ్'

అనగా సకల లోకముల సృష్టిస్థితిలయ కారకుడీ కృష్ణపరమాత్మయే. ఈప్రపంచమంతయు నీతనికి శేషభూతమైనది. ఈతడే సర్వశేషి యని సాటినప్పు డర్జునుడు వినెనుగదా! తానేస్వయముగా పదియవ యధ్యాయమున

'పరం బ్రహ్మపరంధామ పవిత్రం పరమం భవాన్।
ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా।
అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే'

యని యాతని పరత్వము, మహిమ తానెరుంగనిదికాదని వాక్రుచ్చెనే. ఇప్పుడిట్లు ప్రశ్నగావించుట కేమి హేతువు? యని మనమువిమర్శించవగా "ఉత్తరాత్ప్రశ్న ఉన్నేయః" అను న్యాయమునుబట్టి ముందు బహూనిమే వ్యతీతాని" యను శ్లోకము మొదలు నాలుగు శ్లోకములచే నాయుత్తరములు చెప్పబడుచుండుటచే నీ ప్రశ్న యందీను ప్రశ్నలిమిడి యున్నవని మనమూహించవచ్చును.

అవియేవన?—

1. కృష్ణా! నీజన్మ నాజన్మవలె సత్యమైనదా? లేక గారడీవాని మామిడిచెట్టువలె మిథ్యయా?
2. సత్యమైనచో నేను నాయపహత పాప్మత్వాదులవిడచి బుట్టినట్లు నీయజత్వ, అవ్యయత్వ సర్వేశ్వరత్వాది పారమేశ్వర స్వభావమును విడిచి పుట్టుదువా? విడువకయే బుట్టుదువా?
3. నాశరీరము త్రిగుణాత్మకమై ప్రాకృతమైనట్లు నీ శరీరముకూడ ప్రాకృతమా లేక పంచోపనిషన్మయమై యప్రాకృతమా?
4. నేను నా పుణ్యపాపముల మూలమునన జన్మిం

చునట్లు నీవును పుణ్యపాపములు కల్పించుకొని జన్మింతువా! లేక నీజన్మకు వేరు నిమిత్త మున్నదా?

5. నేను నా పుణ్యపాపములు పండి నప్పుడు జన్మించునట్లు నీవును జన్మింతువా? లేక ధర్మగ్లాన్యాది కాలములలో జన్మింతువా?

6. నేను నా పుణ్యపాపముల ఫలములగు సుఖ దుఃఖముల ననుభవించుటకు జన్మించినట్లు నీవును జన్మింతువా? లేక సాధు పరిత్రా ణాదుల కొరకు జన్మింతువా? యని యాఱు ప్రశ్నల నడిగెను.

అందులకు శ్రీకృష్ణుడు క్రమముగా రెండు శ్లోకములతో చక్కని సమాధానము లొసం గెను. విన్నవింతును, వినుము.

1. నాజన్మ సత్యమా మిథ్యయా యని యడిగి తివిగదా! వినుము—

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప॥

"అర్జునా! నీకు నాకును పెక్కుజన్మలు గడ చినవి. వాటి వివరములు నే నెరుంగుదును. నీ వెరుంగవు. ఇచ్చట బహూనివ్యతీతాని యను విశేషణములు జన్మలు సత్యమైనప్పుడే స్వార స్యముగా నన్వయించును. కాలత్రయ సంబం ధము సత్యమైనవాటికే గదా! అదియునుగాక జన్మాని యనెను గాని "జన్మప్రతిభాసాః" అనలేదు. మిథ్యయగుచో ప్రతిభాస యన వలెనుగదా. మరియు 'నీజన్మవలె'నని అర్జు నునిజన్మ తనజన్మ కుదాహరణముగ పరిగ్ర హించెను. అర్జునుని జన్మమిథ్య కాదుగదా,

కావున నాజన్మమిథ్యకాదు. సత్యమైనదియే యని చెప్పెను.

2. నీ పారమేశ్వర స్వభావముతో బుట్టుదువా? దానిని విడిచి బుట్టుదువా? యనెడు రెండవ ప్రశ్నకును నీశరీరము ప్రాకృతమా యప్రాకృ తమా? యనెడు మూడవప్రశ్నకును, పుణ్య పాపములు మూలముగ జన్మింతువా సంకల్ప మూలమున జన్మింతువా యను నాల్గవప్రి శ్నకును "అజోఽపి" యనెడు ఒకశ్లోకమున సమాధాన మొసంగెను, ఎట్లనగా—

అజోఽపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరో
ఽపిసన్।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవా మ్యాత్మ
మాయయా॥

ఇందు పూర్వార్ధము రెండవ ప్రశ్నకును "ప్రకృ తిం స్వామధిష్ఠాయ" అను నది మూడవ ప్రశ్న కును "సంభవా మ్యాత్మ మాయయా" యను నది నాల్గవప్రశ్నకును ఉత్తరములుగా నున్నవి.

ఇచ్చట పూర్వార్ధమున "అజః, అవ్యయః ఈశ్వరః" అని మూడు విశేషణములు గలవు. అవి పరమేశ్వర స్వరూపమును వివరించుచున్నవి. అజః అనుటచే పుట్టుక బొత్తిగ లేనివాడని యర్థము. ప్రకృతికి స్వరూపతః పుట్టుకగలదు, జీవునకు శరీరముద్వారా పుట్టుక గలదు. అట్టి రెండుపుట్టుకలు లేనివాడగుటచే పరమపురుషుడు ప్రకృతి, జీవులకంటె విలక్షణుడగుట యొకటి. "అవ్యయాత్మా" అనుటచే నెన్నడును మారని స్వభావముగలవాడని యర్థము. (ఇచ్చట నశ్వ రత్వాత్యంతాభావమర్థము) ఇట్లనుటచే కొంతకాలము

సంసారదశలో జ్ఞానసంకోచముగల ముక్తునికంటె విలక్షణుడగుట యొకటి. 'ఈశ్వరః' యనుటచే సర్వనియామకుడుగాన నిత్యాసంకుచిత జ్ఞానముగల నిత్యసూరుల కంటె విలక్షణుడగుట యొకటి యని యీవిధముగ పారమేశ్వర స్వభావము నీ మూడు విశేషణములును దెలుపుచున్నవి. అట్టి నా స్వభావమును విడువకయే జన్మించుచున్నానని రెండవప్రశ్న కుత్తర మొసంగబడెను.

"ప్రకృతిం స్వామధిష్ఠాయ" అనగా స్వస్వరూపమును విడువకయే పుట్టుదును. అనగా నేను పుట్టినను అప్రాకృతమగు నాపంచోపనిషన్మయమైన దివ్యమంగళ విగ్రహముతోనే పుట్టుదునుగాని నీవలె ప్రాకృత శరీరముతో పుట్టనని మూడవ ప్రశ్నకుత్తర మీపాదముచే నొసంగబడెను.

"ఆత్మమాయయా సంభవామి" అనుచో ఆత్మనం తనయొక్క "మాయయా" సంకల్పరూపమగు జ్ఞానముచే నని యర్థము. "మాయా, వయునః, జ్ఞానం" అనెడు నిరుక్త ప్రమాణమును బట్టి ఇచ్చట మాయా శబ్దమునకు జ్ఞానమర్థము. సంకల్పముకూడా నొక జ్ఞాన విశేషమే గాన సంకల్పాత్మకమైన జ్ఞానము వల్లనే పుట్టుచున్నాడని యర్థముగాన నాల్గవ ప్రశ్నకుత్తర మొసంగబడెను.

ఇక జన్మకాలమును గూర్చిన ప్రశ్నకు

"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత!
అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్॥"

అనునది సమాధానము. అనగా నాపుట్టుకునకు కాలనియమము లేదు. నేను నాయాజ్ఞారూపమగు వేదముల మూలమున వర్ణాశ్రమ ధర్మములను వివక్తముగ నేర్పరచి యున్నాను. వాటి నాచరించుటలో మానవులే మరియున్నచో నవి నశించుటయు నాస్థానమున ధర్మమావరించుటయు తటస్థించును. నేను దానిని సహించలేను. కావున నట్టి తరుణమెప్పుడా సన్నమైన యప్పుడే నాసంకల్పవశమున జన్మించుచుందు నని యైదవ ప్రశ్నమున కుత్తరమొసంగెను.

ఇంకనాతని యవతారప్రయోజనమును గూర్చిన యాఱవప్రశ్నకు సమాధాన మొసంగవలసియున్నది. ఇయ్యది ముఖ్యతమము. ఆ సమాధానము.

పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే॥

యను శ్లోకమున జెప్పబడెను. ఇయ్యది భగవదవతార రహస్యమున ప్రధానతమ ఘట్టమగుటచే కాలవిలంబమును సహించి సావధానముగ వినప్రార్థించుచున్నాను.

సాధుపరిత్రాణము దుష్కృద్వినాశము, ధర్మసంస్థాపనము అను మూడును భగవదవతారమునకు ప్రయోజనములని మనకీ శ్లోకమువలన స్ఫుటముగా తెలియుచున్నది. సూక్ష్మముగ విచారించిన నది ధర్మసంస్థాపనయన నొక్క ప్రయోజనముగనే పర్యవసించునని కొందరిసిద్ధాంతము. అది యెట్లన—

ధర్మసంస్థాపన మనుష్ఠాన ముఖమునను ఉపదేశముఖమునను చేయుశక్యము. ఇయ్యది వ్యాస

ములమూలముననే చేయబడవచ్చును. అందుకై తానే పనికట్టుకొని రాబనిలేదు. మొత్తమునకు ధర్మమనగా భగవతారాధనయే గాన తనకు శేష భూతమగు నారాధనను తానే స్థాపించుకొనవలెను. ఆరాధ్యస్వరూపమున్నగాని యారాధన నిలువనేరదు. అట్టిస్వరూపమును తానే స్వయముగ జూపి భక్తి నినుమడింప జేయుటయే యవతార ముఖ్యప్రయోజనము. పరశ్శతములుగా పరుషముల వదరిన జన్మత్రయ శత్రువగు శిశుపాలుడు భగవద్దివ్యమంగళ విగ్రహమును సాక్షాత్కరించి ప్రీతియుక్తుడై ముక్తిని పొందెను. ఇట్టి ధర్మసంస్థాపన కనుకూలురు సాధుజనులు ప్రతికూలురు దుర్జనులును గాన దుర్జనుల సంహరించి సజ్జనుల గాపాడుట ధర్మసంస్థాపనాంశమే యగుచున్నది. దుష్కృద్వినాశ మనగా వారిని దుంపనాశము చేయుటగాదు. భగవద్వైముఖ్యమునకు కారణమగు రాక్షసదేహ విమోచనము మాత్రమే. అదిపోయినవారును ధార్మికులే యగుదురు. కావున నదియును ధర్మసంస్థాపనమే యనకతప్పదు. కావున భగవదవతారమునకు ముఖ్యప్రయోజనము ధర్మసంస్థాపనమే యని పెక్కురు పెద్దల యాశయము. కాని యింకను సూక్ష్మముగ పరిశీలించిన ప్రయోజనములు రెండని తేలుచున్నది. ఒకటి సాధుపరిత్రాణము రెండవది ధర్మసంస్థాపనము. దుష్కృద్వినాశము ఉభయానుగ్రాహకము. చివర దానిని గూర్చి క్రొత్తగ జెప్పవలసినది లేదుగాని మొదటి ప్రయోజనమును గూర్చి విపులముగ కొంత జెప్పవలసియున్నది.

సాధువులనగా— మత్సమాశ్రయణే ప్రవృత్తాః మన్నామ కర్మస్వరూపాణాం వాఙ్మనసాఽగోచరతయా మద్దర్శనా ద్వినా స్వాత్మ ధారణపోషణాదిక మలభమానాః "అటతి యద్భవానహ్ని కాననం త్రుటి యుగాయతే త్వామపశ్యతా" మితి క్షణమాత్రకాల కల్ప సహస్రం మన్వానాః వైష్ణవాగ్రేసరాః అని భాష్యకారులు సెలవించిరి. ఇచ్చట "వైష్ణవాగ్రేసరాః" అనగా భగవద్భక్త వర్యులని శ్రీదేశికుల వివరణము. అంతియగాని వైష్ణవమాత్రులు గారట. ఏమన— వీరు భగవంతుని ఆయాదేవతా విశిష్టునిగనే భావించి యుపాసింతురు. వారికొరకు భగవంతుడవతరించ వలెననెడు నిర్బంధములేదు. ఆయా దేవతావేషముతోడనే భగవంతుడు వారపేక్షించిన ఫలములొసంగిన, వారు తృప్తి జెందుదురు. వైష్ణవాగ్రేసరులట్లుగాదు. వారు 'భగవద్దర్శనాదృతే ప్రశిథిల సర్వగాత్రా భవేయుః' అని భాష్యకారు లానతిచ్చినట్లు భగవంతుని దర్శనమబ్బనిచో అన్నము నీరు లేనివానివలె శిథిలగాత్రులై పడియుందురు. వారు భగవంతుడు గాన్పించుటకు ముందొక క్షణకాలమైనను కనులుమూసుకొని గడపగలిగియుండరేని యప్పుడు భగవంతుడును వారి యట్టి ప్రశిథిలావస్థను సహించి యవతరించక చూచుచు నుండెడివాడే. వారటులుండలేరు గాన యాతడిటు లుండలేడు.

అట్టి సాధువులగు వైష్ణవాగ్రేసరుల రక్షించుట యనగా— వారి యనిష్టముల బోగొట్టి యిష్టముల బ్రసాదించుటయే. వారికనిష్టము భగవదలాభమే. వారికిష్టము భగవత్స్వరూప చేష్టితావలోకనా, లాపాదులే. అవి యపవర్గ సుఖాదుల వలె తానవతరించక మీ సంకల్ప మాత్రమున బ్రసాదింపబడదగినవి కావు. కావున తానవతరించి వారిని యుజ్జీవింపజేయుట ముఖ్యప్రయోజనము. తదనుకూలమగు దుష్కృద్వినాశ మానుషంగికము. కావుననే నది యన్వాచయార్థకమగు 'చ' కారణముచే దెల్పబడినది. ఇక ధర్మ

సంస్థాపనముపై జెప్పినట్లు రెండవ ప్రయోజన మని కొందరిపెద్దల యాశయము.

ఇంతటితో భగవదవతార రహస్యము సదస్య మొనరించ బడినది. గాని యిచ్చట యొకపూర్వ పక్షముదయించుచున్నది. అదేమనగా—

ఆధ్యాత్మికమగు నీగీతా శాస్త్రమునకు పర మప్రకృతము మోక్షముగదా. ప్రాసంగికమగు నీయవతార రహస్యకథనమునకు దానితో నేమి సంబంధముకలదు? అని యడుగుదురు. దీనికిని యట్టిమోక్షైక ప్రయోజనము కలదని—

జన్మకర్మచ మేదివ్యం ఏవం యోవేత్తి తత్త్వతః।
త్యక్త్వా దేహం పునర్జన్మనైతిమామేతి సోఽర్జున॥

అని భగవానుడు చెప్పుచున్నాడు.

పైన జెప్పిన విధముగ సత్యమైనట్టియు పార మేశ్వర స్వభావము విడువనట్టియు, నప్రాకృత మైనట్టియు, సంకల్పమాత్ర ప్రభవ మైనట్టియు, ధర్మగ్లాని కాలమున సంభవించునట్టియు, సాధు పరిత్రాణ పూర్వకమగు ధర్మసంస్థాపనైక ప్ర యోజనకమైనట్టియు, నాజన్మను, నాచేష్టితము లను నెవ్వడెరుంగునో వాడీ వర్తమాన దేహ మును వీడి దేహాంతరమును పరిగ్రహించక నన్నే పొందును. ఇదియే నేనిప్పుడు విన్నవించిన భగవ దవతార రహస్యజ్ఞానమునకు ఫలము. కాని—

ఇచ్చట ఈ వర్తమాన దేహమును విడిచి నన్నేపొందునని చున్నాడే, ఇది శాస్త్రవిరుద్ధము కాదా? బ్రహ్మసూత్రములచే ప్రారబ్ధకర్మావసా నమునగదా మోక్షమని నిర్ణయింపబడినది. ఆ ప్రారబ్ధకర్మకెన్ని జన్మలుగడపవలెనో నెవ్వ రె రుంగుదురు? ఇదియునుగాక జన్మకర్మల నెరింగి నంతమాత్రముననే మోక్షము సిద్ధించునా? అట్ల గుచో దీర్ఘకాలము నిరంత మత్యాదరముతో సేవించదగినదుష్కరతరకర్మజ్ఞానముల సంగములు గాగల ఉపాసనా శాస్త్రార్థము నిరర్థకముకాదా యని యొక యాశంక పొడముచున్నది దానికి శ్రీభాష్యకారులే తమ గీతాభాష్యమున "మదీ యదివ్య జన్మచేష్టిత యాథాత్మ్య విజ్ఞానేన విధ్వ స్తసమస్త మత్సమాశ్రయణవిరోధి పాపోఽస్మి న్నేవ జన్మనియథోదిత ప్రకారేణ మాం మాశ్రిత్య మదేకప్రియో మదేకచిత్తో మామేవప్రాప్నోతి" యని సమాధాన మొసంగియున్నారు. దానిని శ్రీవేదాంత దేశికులు స్వరసముగ తమ తాత్ప ర్యచంద్రికయందువివరించియున్నారు. "నాదివ్య జన్మచేష్టితముల చక్కగ నెరుంగుటచే నుపాస నావిరోధులగు పాపపుంజములన్నియు పటాపంచ లగుటచే నీ జన్మమునందే జన్మాంతరముల నొ సంగుటకు నిదానమైన పాపరాశిని నశింపచేయు సమర్థమగు నుపాసన సిద్ధించును. గాన మరి జ న్మలనొందడు. ఇందులకు "వినిష్పన్న సమాధి స్తు ముక్తింతత్రైవజన్మని। ప్రాప్నోతి యోగీ యోగాగ్ని దగ్ధకర్మ చ యోఽచిరాత్॥"

అనెడు విష్ణుపురాణ శ్లోకము ప్రమాణము. ఇట్లీ యవతార రహస్య తత్త్వజ్ఞానము ఉపాస నా పౌష్కల్యమునకు హేతువని చెప్పబడుటచే నిది పరంపరగా మోక్షసాధనమగునుగాన నుపా సనాశాస్త్రమునకు వైయర్థ్య మెంత మాత్ర మును లేదు.





నారీ విభాగము



ధృతరాష్ట్రుడు

శ్రీమతి పి. రంగంటి రంగనాయకమ్మగారు

(కోరుకొండ)

ధృతరాష్ట్రుడు పుట్టుగ్రుడ్డి. ఇందులకు కారణమాతని తల్లి దోషమే అదెట్లన:—

మాతు ర్దోషాదివ బహిరగా,।
దన్తర వ్యంధ భావం।

అనగా ధృతరాష్ట్రుని తల్లియగు నంబిక నియోగ శాస్త్రము ననుసరించి వేదవ్యాసునితో సంగమించు సమయమున నాతని వికృతరూపమునకు భీతిల్లి కన్నులుమూసుకొనుటచే ధృతరాష్ట్రుడంధుడుగా జనించెను ఇది సహజమే. కాని శ్రీభాష్యకారులీతనిని "సర్వాత్మనా అంధః" అనుట కేమి కారణమో మన మొకింత విచారింతము.

చంపకు చారెడు కండ్లున్నను యుక్తాయుక్త వివేకవిహీనుడగుచో వాడంధుడనియే యార్యుల పరిగణనము. కనుకనే కవికుల సార్వభౌముడగు కాళిదాసు రఘువంశ ప్రథమ సర్గయందు దిలీపుని వర్ణించుచు

కామం కర్ణాంత విశ్రాన్తే విశాలే తస్యలోచనే।
చక్షుష్మత్తాతు శాస్త్రేణ సూక్ష్మకార్యార్థదర్శినా

అనగా— ఆదిలీప మహారాజునకు చెవులవరకు వ్యాపించిన మిక్కిలి విశాలమగు నేత్రము లున్నను ధర్మసూక్ష్మముల గుర్తెరుగు శాస్త్రజ్ఞానమాతని కుండుటచేతను మాత్రమే యాతడు కన్నులు కలవాడుగా పరిగణింపబడుచున్నాడని

వర్ణించెను. అట్లే యీ ధృతరాష్ట్రుడును పురుషోత్తముడగు శ్రీమన్నారాయణుడు బ్రహ్మ మొదలు గడ్డిపరక వరకుగల సమస్తప్రపంచమును బుట్టించి తానుమాత్రము స్వస్వరూపముతోనే యుండి బ్రహ్మరుద్రేంద్రాది దేవతలకు గాని మనుష్యులకు గాని ధ్యానమునకైనను ఆరాధించుటకైన నందరాక యుండియు, నపార కృపాసాగరు డగుటచే చేతనుల నుజ్జీవింపజేయు సంకల్పముతో నాయా లోకముల యందవతరించుచు నచ్చటి భక్తబృందములచే నారాధింపబడి వారికభిలషితములగు పురుషార్థముల నొసాదించుచు భూభారమును దీర్చునెపముతో మనవంటి వారుగూడ నాశ్రయించి తరించునటుల నీభూమి యందవతరించి మనకండ్ల యెదుట నడయాడుచు సమస్తజనుల మనములను నేత్రములను నాకర్షించు దివ్యచేష్టల గావించుచు పూతనాది దుష్టుల శిక్షించుచు తనకల్యాణ గుణా విష్కారముచేత క్రూర మాలాకారాదులను పరమ భాగవతుల గావించుచు నాశ్రిత వాత్సల్య వివశుడై సర్వలోకము జూచుచుండ యర్జునుని రథికునిగ జేసుకొని తాను సారథ్యమూని యుద్ధరంగమున నురికెనని యెరింగియు ధృతరాష్ట్రుడు తనకుమారుని గెలుపును వినగోరి సంజయుని యుద్ధవిషయమును గూర్చి ప్రశ్నించెను.

ఆప్రశ్నించు శ్లోక వైఖరిని గాంచిన నాతని యాంతర్యము సువ్యక్తము గాకమానదు.

చూడుడు—

ధర్మక్షేత్రే కురుక్షేత్రే। సమవేతా యుయుత్సవః।
మామకాః పాండవాశ్చైవ। కిమకుర్వత సంజయ॥

ఇది యాప్రశ్న శ్లోకము. ఇందు చిన్ననాడే తండ్రినిబాసి తననే తండ్రిగాభావించి కడుంగడు శ్రద్ధాభక్తులతో తనను సేవించుచు విధేయులై వర్తించు సన్మార్గనిష్ఠులగు పాండవులను అనాప్తులవలె 'పాండవాః' అనియు, దుర్మార్గులును అవిధేయులును నగు దుర్యోధనాదుల 'మామకాః' అనియు ననుటయే యీతని యవివేకమనెడు గ్రుడ్డితనమును వ్యక్తపరచుచున్నది.

అదియునుగాక 'యుయుత్సవః సమవేతాః కిమకుర్వత' యనుప్రశ్న సుస్పష్టముగా నీతని కాపట్యమును వెడలగ్రక్కుచున్నది. సాయుధపాణులై యుద్ధరంగమున నుఱికిన వీరులచ్చట నేమి జేయుదురో నెఱుంగని బాలుండునా? కథమకుర్వత' (ఎట్లు చేసిరి) యని యుద్ధరీతిని ప్రశ్నించవలసి యుండగా నేమిచేసిరని యడుగుట నిజముగ దురభిప్రాయమునే వెల్లడించుచున్నది.

అనగా— పాండవులు యుద్ధరంగమున క్లేశించి బంధుమిత్ర గురుపుత్రాది వధారూపమగు నీ ఘోరయుద్ధమేల? ఇంతకంటె బిచ్చమెత్తుకొని బ్రతుకుట మేలని రాజ్యమును నాపుత్రాదులకే విడిచి తిరిగి కానలకేగిరా? లేక యుద్ధమునే సాగించిరా? ఏమిచేసిరి? చెప్పుమని యాతురతతో ప్రశ్నించెను. కావుననే 'ధర్మక్షేత్రే' యని కురుక్షేత్రమునకు విశేషణమును జేర్చెను. కురుక్షేత్రము పుణ్యభూమి. అస్థల విశేషముచే నచ్చట నడుగిడు సజ్జనుల కవశ్యము సద్బుద్ధివృద్ధిగాకమానదు విక్రమార్కుని సింహాసనమును పాతియుండిన ప్రదేశముపై కట్టినమంచ నధిరోహించిన బ్రాహ్మణునకు సద్బుద్ధి యుదయించి

భోజమహారాజును గూర్చి ససైన్యముగ స్వాగత వచనములు బలికి యామంచదిగి యందలించదొడంగెనని వింటిమి. అట్లే సజ్జనులగు పాండవులీ పుణ్యభూమియగు కురుక్షేత్ర ప్రభావముచే నట్లగుటసంభవమేగాన 'ఎట్లుచేసిరని' ప్రశ్నించక ఏమిచేసిరని ప్రశ్నించెను.

ఈతడనేకసారులు వ్యాస నారదాది పరమర్షులనుండియు, భీష్మాద్యాప్తవర్గమునుండియు శ్రీకృష్ణుడు సాక్షాద్భగవన్నారాయణావతారమేయనియు, నాతడు ధర్మపక్షపాతియనియు, నాతడున్నచోటనే జయ మనివార్యమనియు నెఱింగియు నిట్లడుగుటకేమి హేతువని యాలోచింప నాతని యాంతరాంధ్యమే యిందులకు నిదానమని తేలును. బాహ్యాంధ్యము తల్లివలన ప్రాపరించియుండ దీనిని తనబిడ్డల యందలి కామముచే బుద్ధిపూర్వకముగ నీతడార్జించుకొనెను. లేనిచో విషయము కరతలామలకమువలె గోచరించుచున్నను తప్పించుకొనలేక తబ్బిబ్బగుట నాగ్రుడ్డితనము చేతనేగదా! ఈవిషయమే మూడవయధ్యాయమందలి కృష్ణార్జునుల ప్రశ్నోత్తరముల వలన వ్యక్తమగుచున్నది.

అర్జునుడు శ్రీకృష్ణుని—

అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః॥

అనగా— 'శ్రీకృష్ణా! ఇది పాపము. దీనిని చేయరాదని యెఱింగియు తనకిష్టము లేకున్నను బలాత్కారముగ ఎవ్వనిచేతనో చేయించబడుచున్నట్లు పురుషుడు పాపము నాచరించుచున్నాడే! ఇట్లీతనిచే నాచరింప జేయునదేమని ప్రశ్నించెను. అందులకా పరమపురుషుడు—

కామ ఏష క్రోధ ఏషః రజోగుణ సముద్భవః।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణం॥

నాయనా! అది రజోగుణ ప్రకోపమువలన బుట్టిన కామము. దీనికెంత తిండియు జాలదు. ఇదియే యరికట్టబడిన క్రోధముగా పరిణమించును. అంతయుక్తాయుక్తముల దోషనీక హింసా వ్యాపారములయందు బ్రవర్తింపజేయును. దీనిని సన్మార్గప్రవృత్తికి బ్రబల శత్రువని యెఱుంగుము. నిప్పును పొగగప్పినట్లును, అద్దమును మురికి గప్పినట్లును, గర్భమును మావి గప్పినట్లును, నిది సకల ప్రాణుల నావరించి యుండును. ఇయ్యది యింద్రియములనుమనస్సును బుద్ధినియధిష్టించి తన్మూలమున జ్ఞానము నావరించి ప్రాణులను మోహింపజేయుచుండును. దానిచే ప్రతిప్రాణియు జ్ఞాన విహీనుడై మంచిచెడ్డల నారయజాలకయుండునని సమాధాన మొసంగెను.

అట్లే ధృతరాష్ట్రుడును తల్లి దోషముచే బాహ్యాంధుడును స్వయంకృతాపరాధమగు పుత్రకామముచే లోగ్రుడ్డియు నగుటచేతనే శ్రీవ్యాసులీతనిని

"సర్వాత్మనా అంధః ధృతరాష్ట్రః"

అని సాయించిరి.



శ్రీమతి కర్రా తాయారమ్మ గారు



లంకలకోడేరు
పశ్చిమ గోదావరి జిల్లా

వీరి జన్మస్థలము పాలకొల్లునకు సమీపమందున్న లంకలకోడేరు. వీరి తల్లిదండ్రులు చతుర్థ వర్ణమునకు జెందిన ప్రసన్న శిఖామణులు. ఈమెకు బాల్యమునందే భగవానుడు భావిమహత్కార్య నిర్వహణమునకు గానోపు సంసార బంధమును విచ్ఛిన్నము గావించెను. అందుచే నీమెను బాల్యమున తల్లిదండ్రులును పిమ్మట సోదరులును గాఢానురాగముతో సాకుచుండిరి. ఈమె చిన్నవయస్సునుండి వైరాగ్య భాగ్యవతియై పంచసంస్కార సంపన్నురాలై సదాచార్య సమాశ్రయణము గావించి ప్రధాన రహస్యార్థముల నధిగమించెను. ఈమెకు భాగవతసేవయే ముఖ్య జీవితాదర్శము—దానికి ముఖ్యతావరము "అభినవ భూతపురి" యనిప్రసిద్ధిగాంచిన నరసాపురము. అందుచే నీమె యచ్చటనే ఉడయవరుల యాత్రికై విచ్చేయు ప్రపన్నపుంగవుల విడిదికై సుమారు 25 వేల రూప్యముల విలువగల నొక దివ్యభవనమును అసహాయశూరతతో మహాశ్చర్యముగ నెలకొల్పెను. అందు ఉడయవరుల తిరునక్షత్ర దివసములలో నొకతరి ప్రప్రథమ శ్రీయతిరాజ సేవా మహిళాసభను కడు నేర్పుతో నిర్వహించి ఆదర్శపాత్రురాలయ్యెను. అందే నిరంతర కాలక్షేపము నేర్పరిచెను.

అంతటితో తృప్తి చెందక కొందరి కైంకర్య ధురంధరులగు మిత్రవర్గముచే నర్థింపబడి విజయవాడకేగి యచ్చట రెండుసంవత్సరము లత్యాశ్చర్యకరముగ ధనుర్మాస వ్రతమును జరిపించి అచ్చటిస్త్రీలలో శ్రీవైష్ణవ బీజముల నాటి దోహదమొనరించెను. ఆ ఉత్సవ వైభవము చూచి తీరవలయునేగాని వ్రాయనలవిగాదు.

ఈ సంవత్సరము ఆశ్వీజమాసములో శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమువారి యాజమాన్యమున జరుపబడిన రామానుజక్రతువునకు మూలాధారమీమె నెలకొల్పిన ధనుర్మాస వ్రతానుష్ఠాన విధానమే యనుట అతిశయోక్తి కానేరదు.

ఇదియునుగాక యీ మార్చి నెలయందే యీమె విజయవాడలోని శ్రీ పారేపల్లివారి రామానుజకూటమున బాలికలకు సంప్రదాయ పరిజ్ఞానమును కలిగింపజేయ సంకల్పముతో చక్కని సంస్కృత పాఠశాల నొకదానిని నెలగొల్పి యవిచ్ఛిన్నముగ జరుగు నేర్పాట్లను గావించెను.

ఇట్టి సేవాధురంధరురాలగు నీ శ్రీమతి తాయారమ్మగారికి ఇతోధిక కైంకర్య పరంపరాభివృద్ధికై శ్రియఃపతి ఆరోగ్యాదుల ప్రసాదించుగాక.



ప్రశ్నోత్తరములు

ఏలూరు సభలో జిజ్ఞాసువులచే గావింపబడిన ఈ క్రింది ప్రశ్నలకు అధ్యక్షులగు

శ్రీ శ్రీ ప్ర. భ. అణ్ణంగరాచార్యులుగారు యీ క్రింది విధముగా

సమాధానమొసంగిరి

ప్రశ్న:— కణ్ణన్ తిరునక్షత్రమునాడు తిరువధ్యయనము తటస్థించిన కర్తవ్యమేమి?

ఉత్త:— ఏకాదశి తిథియందువలెనే అనాశువవసించి మరుచటి దినమున ఆ తిరువధ్యయనము జరుపుకొనవలెను.

ప్రశ్న:— భోక్తన్ను నిమంత్రణ చేసినపిమ్మట ఆతనిభార్య బహిష్ఠ అయినయడల ఆతని విడచుటయా? లేక ఆతనితోనే ఆపితృకార్యమును జరుపుకొనవచ్చునా?

ఉత్త:— ఆతనితోనే జరుపుకొనుట కేమియు అభ్యంతరము లేదు.

ప్రశ్న:— బ్రహ్మకపాలము వెళ్ళి అక్కడ శాస్త్రోక్త రీతిని పితరులకు పిండములు వదలివచ్చి శ్రాద్ధములను ఆచరించవలెనా? మానివేయవచ్చునా?

ఉత్త:— అబ్దికముల నెంతమాత్రమును మానరాదు. సంకల్పవిధానముతో జరిపించవలెను. అట్లు జరుపుకొనువారు సకల పవిత్రకార్యములకును అర్హులేగాని అనర్హు లెంత మాత్రమును కారు. అట్లు జరిపించనివారు పతితులే యగుదురు. వారే పవిత్రకార్యములకును పనికి రారు.

ప్రశ్న:—బ్రహ్మకపాలమున ఆత్మపిండము వేసుకొనవచ్చునా? కూడనిచో అట్టివారు పంక్తికి అర్హులా? కారా?

ఉత్త:— ఆత్మపిండము వేసుకొనవలెనని విధి మనకు లేదు. అందుచే వేసుకొన కుండుటవలన ప్రత్యవాయములేదు. వేసుకొనినను దోషములేదు. గాన అట్టివారు అన్నిటికిని అర్హులే గాని అనర్హు లెంతమాత్రమును కారు.

ప్రశ్న:—ఏకాదశియందు సంక్రమణాదులు తటస్థించిన యెడల తిలతర్పణాదులు జరుపవలెనా? మానవలెనా?

ఉత్త:— ఎట్టి సందర్భములోను సంక్రమణ ప్రయుక్తములగు తర్పణాదులు మానరాదు. జరిపియే తీరవలెను.

ఇట్లు పైప్రశ్నలకు శ్రీ అధ్యక్షులవారు తమ అనుభవమును అచ్చటి ఆచారమును బట్టియు సమాధానముల నొసంగిరి. పండితులు విమర్శించి తమ సమ్మతిని తెలిపిన ఆచరించు వారికి సౌకర్య మేర్పడగలదు.

ఇట్లు,

కార్యదర్శి.

